ఓమ్

శ్రీ [illegible]

శ్లో॥ [illegible]

శివతత్త్వ [illegible]

[illegible]

మహితం శ్రీ [illegible]

[illegible]

[illegible]

బసవపురాణము

[illegible]

శ్రీ [illegible]

[illegible]

[illegible]

పండితరత్న — ధర్మనిరత సాహిత్యవిశారదాది

బిరుదాంచితులగు

వే॥ పండిత పెద్దమఠము [illegible] ఎం,ఓ,ఎల్.

[illegible]

[illegible]

[illegible] గ్రంథమాలా ద్వారా

ప్రకటింపబడినది. వెల 75-00

[illegible]

వీరశైవసాహిత్యభాండార్

[illegible] ([illegible]) [illegible]

[illegible], నెం. 10—11.

ప్రకాశకులు

ఆం.ప్ర. వీరశైవధర్మగ్రంథమాల

కాచిగూడ, హైదరాబాదు–27.

"వీరశైవసాహిత్యభాండార్, (అమృత), నెం. 10–11

ఆవిష్కరణము తేది :–

బసవజయంత్యుత్సవ సందర్భమున,

వెల. 100/–

అంకితము

శ్రీమన్నిరంజన ప్రణవస్వరూపులైన మద్గురువర్యులు తర్క - వేదాంత - సాంఖ్య - యోగ-మీమాంసాది శాస్త్రపారంగతులు–లింగైకులు శ్రీవీరుపాక్షానందమహాస్వాములు కాదన్‌గల్లుగారి పవిత్రపాదారవిందములకు మరియు

శ్రీ.ని.ప్ర.స్వ లిం॥ శ్రీమహాంతప్పమహాస్వాములు మురుఘామఠధారవాడగారి పాదకమలములకు కృతజ్ఞతతో సీగ్రంధరాజమునంకితమొనర్చబడినది.

ప్రాప్తిస్థానము–చిరునామ–

వే॥పం॥ పెద్దమంఠము రాచవీరదేవర, M.O.L.

H. No. 3–3–139, కాచిగూడ


అమృత అపార్టుమెంటు (ప్రభాత టాకీస్) వెనుక భాగమున

నెహ్రూ హైస్కూల్ వద్ద హైదరాబాదు, (A.P.) 500 027

గమనిక :–

1884 సం॥ జనవరిలో ముద్రితమైనదానిని మద్రాసు

1994 సం॥ మే నెల హైదరాబాదులో పునర్ముద్రణగావించనైనది.




వీరశైవ ధర్మ సంస్థాపకులు జ॥ శ్రీ రేణుకాచార్యులు



శ్రీ వీరభద్రస్వామి

శ్లో॥ నమో ఉగ్రస్వరూపాయ–నమోజిష్ణ్వాదిశాత్రవే
దక్షయజ్ఞ వినాశాయ–వీరభద్రాయతేనయః (స్వేర)



వే॥ పండిత పెద్దిభొట్ల రామచంద్రదేవర
"తీర్థ" & M. O. L.

జై గణేశ   జై రేణుకాచార్య   జై గురుబసవ

ఓం

ఆంధ్రప్రదేశ వీరశైవ మహాసభ

వే॥పం॥ పెద్దమఠం రాచవీర దేవర "తీర్థ" M O L. గారిని
సన్మానించిన సందర్భమున సమర్పించిన
సన్మాన ప్రశస్తి పద్య రత్నములు

* రాజిత వీరశైవ నిజ రాష్ట్ర మహాసభ పెంపు మీరగన్
పూజితరీతిలో నడుగ భావము పొంగగ ప్రేమతోడుతన్
తేజిత రాచవీర చరదేవుని మాన్యమహోత్సవంబులో
రాజిత రీతిలో రచన రమ్యముగాగ రచింతు పొందకఁ॥ 1

* ఆర్యుడు వీరయాఖ్యునకు మానిత భామిని నాగమాంబకున్
శ్రీరుధిరోద్గరంబున ఉషోదయరీతి జనించినట్టియా
చార్యకులోత్తమా! తమరి జన్మ విశిష్టత చేతపొందెనో
గార్యులపేట నొక్క ఘనగౌరవ దీప్తిని వైభవోన్నతిన్॥ 2

* శాంభవ దీక్షనొంది శివసంపద పెంపును పొందనెంచి శ్రీ
శాంభవ సంస్కృతాభ్యసనసాధన యోగుల పుణ్యసేవలన్
సంభవ రీతిలో జరిపి శంభుని తేజము తత్వవిద్యలన్
వైభవ రీతిలో బడయు వీరుని దీక్షను సంస్తుతించెదన్॥ 3

* "భూషణ, "కావ్యతీర్థ" ఘనప్రాభవ "జాణ" యటంచులోకముల్
భాషణ సేయగా ముదముభక్తి ప్రపత్తులు పెంపునొందగా
భాషల నేర్పుతల్పు నిజభాక్తిక తాత్విక పుస్తకావళిన్
భీషణ రీతిలో నొసగు పండిత పుంగవుఁ సంస్తుతించెదన్॥ 4

* లింగ కథాప్రసంగములు లింగజనంబుల దివ్యకీర్తనల్
లింగ పురాణ సారములు లింగరహస్యములన్ మహోగ్రశ్రీ
లింగ! నీకు మానసము లక్ష్యము నీవెరుగంగరాని యా
లింగ సుతత్వమేది శివరూపము నీకు ముఖస్థమారయన్॥ 5

* చూచితి శైవపండితుల చూచితి మూర్ఖ కవిత్వ కర్తలన్
చూచితి దైవ సన్నిభుల చూచితి తాత్వికసిద్ధహస్తునన్
చూచితి వేద పండితుల చూచితి ఆగమ్య పండితేంద్రులన్॥
చూచితిగాని యేయెడల చూడ పెద్దమతేంద్రుబోలువండితున్॥ 6

* నీ పరిపాటి ఇంతగల దిట్టి విధంబని నిర్ణయింపగా
నావరదైవమైన కమలాక్షుడునైన విరించియైనవా
రోవరు యిట్లు నిన్నెరుగనోపుదు రెవ్వరు రాచవీర? నీ
రూపము సర్వమున్ వెలుగు రూపముగాదె తలంపనెవ్వడున్॥ 7

* ఫాలభాగములోని భస్మ త్రిపుండ్రముల్ భార్గవ తేజంబువ్యక్త పరుప
అంగవస్త్రములోని కాషాయవర్ణంబు గురులింగ వైరాగ్యగుర్తుదెలుప
హృదయ భాగములోని యాప్రాణలింగంబు జంగమసంస్కృతి
జాడదెలుప
మెడలోని రుద్రాక్షమాలికా ధరణంబు శివలింగ-చరలింగసౌంజ్ఞతెలుప॥

* దేవదేవుని ప్రతిరూపుదేవ నీవు రాజరాజును తలదన్ను రాచవీర
భర్గదేవేశశ్రీజోగిపేటవాస! లింగసామ్రాజ్యమేలుమూరాచవీర॥

* భక్తులను లాలింపగ, భక్తుల నిగ్రహములెల్ల భజింపదయన్
భక్తజనపారిజాతా! భక్తజనాధార నీకు భవుగు మహేశా॥

* నేటి సభయందు మేమంత నేర్పుమీర, నీదు సేవలకొక్కగు ర్తింపునీయ
పీరడై వుల "సాహిత్య సార్వభౌమ" అనెడు బిరుదునీయగ ముద
మారనందుకొమ్ము॥ 10

భవదీయుడు, కవిత్వకర్త
జానంపేట హాద్‌నగర్ బృహన్మఠ
శ్రీ లింగయ్యస్వామి M A; M.Phil
ఉపన్యాసకులు, ఉస్మానియా
విశ్వవిద్యాలయాంతర్గత నైజాంకళాశాల.

శ్రీ వత్తి మహారుద్రప్ప
అధ్యక్షులు ఆం॥ప్ర॥వీ॥ మహాసభ
శ్రీ ఏ. బసవలింగప్ప M.A; BEd
కార్యదర్శి ఆం.ప్ర. వీ.మహాసభ

ఓం

బసవ పురాణము

విషయానుక్రమణిక

ప్రథమాశ్వాసము

ద్వితీయాశ్వాసము

తృతీయాశ్వాసము

చతుర్థాశ్వాసము

పంచమాశ్వాసము

షష్ఠాశ్వాసము

సప్తమాశ్వాసము

పీఠిక

బసవ పురాణమును మొట్టమొదటవాఙ్మయ ప్రపంచమున ప్రకాశ పరచినది భాషోద్ధారకులగు చార్లెస్ ఫిలిప్ బ్రౌను దొరగారు. జంగమ వాఙ్మయము యొక్క స్వరూప స్వభావములను చరిత్రను మొదట పరిశోధకులకు ఆంగ్లమున పాశ్చాత్య పండితులకు దెల్పినది బ్రౌను దొరగారే!

వీరశైవ మతమునకు ఆధార భూతమగు కన్నడదేశమునందు వీరశైవ వాఙ్మయ పరిశోధకులందరికి మార్గదర్శకత్వమైనవాడు బ్రౌను దొరయే. వీరశైవ మత స్వరూపమును చక్కగా జీర్ణించుకొని, వ్రాసిన గ్రంథములే ఇతరులందరికి ప్రామాణికములైనవి.

13వ శతాబ్దంలో ప్రభవించిన శ్రీపాల్కురికి గ్రంథమును తర్వాత 15_16 వ శతాబ్దిలోను, శ్రీనాథుడు, పిడుపర్తి సోమనాథ కవి పుంగవులు ప్రచారము గావించిరి. 20 వ శతాబ్దంలోని గ్రంథములను వ్యాప్తిలోకి తెచ్చినది శ్రీ కాశినాథుని నాగేశ్వరరావుగారు. వీరు ముద్రించిన బసవ పురాణమునకు సుప్రసిద్ధ ఆంధ్ర పండితులైన శ్రీ బండారు తమ్మయ్యగారు విస్తృతమైన పీఠిక వ్రాసారు. కాని వీరి పీఠికలో బ్రౌనుదొరగారి పేరెత్తకపోవడం విచారకరము ప్రాచ్యలిఖిత గ్రంథాలయమునందు గల ప్రతులు :— బ్రౌను దొర వారి ప్రతులు. D. 964_65_68_69, 70.

బసవని కాలము

మాదిరాజు

దేవరాజముని | సంగన బసవన (AD_1160_1185)

కాదరస (AD_1185_1210)

కళిదవరస (AD_DIO_1235)

హాళబసిపిదేవ (AD1235_1260)

క్రీ. శ. 1160_118 ప్రాంతమునను్నట్లు నిశ్చితముగా దెలియుచున్నది.

శ్రీశైల పుణ్యక్షేత్రము, ద్రవిడాంధ్ర, కర్ణాటక. మహారాష్ట్ర ప్రదేశ ములకు సంగమము వంటిదగుటవలన నీ తెలుగు బసవ పురాణము అందరి తరులను బహుగా నాకర్షించినది. ప్రధానముగా కర్ణాటకకు తమ దేశమున జన్మించి తమ భాషయందే వీరశైవ మతమును ప్రవర్తింప జేసిన బసవని చరిత్ర తెలుగలో పురాణ రూపమున మారినిది. క్రీ. శ. 1369 వ సం॥మున దీనిని భామిని షట్పదీ వృత్తములలో భీమకవి రచించెను భీమకవి బసవ పురాణ పరివర్తనము తరువాత కర్నాటక వాఙ్మయము వీరశైవ వాఙ్మయ ముగా పరిణమింప జేసినది.

బసవని—మత సాంప్రదాయములు

అనాదిగా దక్షిణ దేశమున నెలకొని యున్న వీరశైవ మతమునకు 12వ శతాబ్దిలో బసవన్న ఒక వినూతన కాంతిని లేవదీసి సామాన్య ప్రజలలో ఒక నూతనోత్సాహమును ప్రేరేపించెను. శివభక్తి ప్రబోధనమును గావించి వీరమాహేశ్వరాచార సాంప్రదాయమును ప్రతిపాదించి వీరశైవ మతమునకు నూతన సంస్కరణలను గావించి ప్రజల హృదయములను త్వరలో చూర గొనెను. సామ్యవాదమును బలపరచి సర్వమతముల వారికిందు ఉచ్చస్థాన మును గల్పించెను. సకలమానవుల "కళ్యాణమునపేక్షించు మా కూడల సంగమ దేవుడని" చాటెను. కనుకనే వీరి ప్రచార ప్రభావమునకులోనై సమస్త మతముల వారు శివదీక్షా సంస్కారమును బడసి శివభక్తులైరి. స్త్రీ పురుషులకు సమాన హక్కులను ప్రతిపాదించి, శివానుభవ మంటపమను నొక దానిని నెలకొల్పి, శ్రీమదల్లమ ప్రభుపుల వారి అధ్యక్షతన ప్రతినిత్యము శివానుభవ గోష్ఠిని చర్చించెవారు.

సమాజోద్ధరణమునకై జంగములను చేరదీసి వారికో ఉచిత గౌరవ స్థానము నొసగి ధర్మ ప్రచారమును వారిద్వారా జేయించెను. వారిని దన ప్రాణముగా నెంచి వారికి సకల సౌకర్యములను గల్పించెను. వేయేలనిత్యము జంగమార్చన లేనిదే తాను ప్రసాదమును సేవించేవాడుగాదు. కనుకనేనిత్యము ఒకలక్ష 96 వేల మంది జంగములకు ఆహార పానీయాలతో పోషించేవారు.

"కాయకమే కైలాసమని" చాటిచెప్పి వారివారి వృత్తులను ప్రోత్సహించెను. కావున త్వరలో భారతదేశమున వారి పేరు ప్రసిద్ధిగాంచినది. వీరి కంటెను పూర్వమే పంచాచార్యులు వీరశైవ ధర్మమును స్థాపించి దానిని నలువైపులకు వ్యాపింపచేసి యుండిరి. కాని అది కొన్నాళ్ళకు క్షీణదశను పొందగా తదుపరి బసవేశ్వరుడుజన్మించి మరల ఆధర్మమునేవిరివిగా వ్యాపింపజేశాడు. పంచాచార్యుల పంచ పీఠములు నేటికిని సుస్థిరముగా నున్నవి. ఈ పీఠములు నేటికిని, శ్రీశైలములో సూర్యసింహాసనము శ్రీపండితారాధ్యులవారిది, కాశిలో జ్ఞానపీఠము జ॥ శ్రీవిశ్వేశ్వర శివాచార్యులది. శ్రీమరుళారాధ్యపీఠము ఉజ్జయిని కేదారము హిమాలయాల్లో వైరాగ్యపీఠము బాళెహళ్ళిలో శ్రీజగద్గురు రేణుకాచార్యులవారి వీర సింహాసనములు మున్నగున్నవిగలవువాటికి సంబంధించిన జగద్గురుపంచాచార్యులున్నారు. ఈపీఠములకు అక్బరు, బాబరు, ఔరంగజేబు, షాజహాను. కాశిరాజుమున్నగువారు దానములోసగిన తామ్ర శాసనములు నేటికిని వారికడ గలవు. ఈ పీఠాధిపతులు పూర్వకాలమున వైదిక ధర్మమననుసరించినట్లు వారు రచించిన వీరశైవ ధార్మిక గ్రంథములు సంస్కృత భాషలో నేటికి చాటిచెప్పుచున్నవి. వీరశైవ ధర్మమునకు 28 శైవాగమములే మూలాధారములు. ప్రబలమైన ప్రమాణ గ్రంథములు కూడా ఉన్నవి. వీరశైవ సిద్ధాంత సిఖామణి, (ఇది సర్వాగమముల సారము వంటిది) శ్రీకర భాష్యము, సిద్ధాంత శిరోమణి, వీరశైవాచార ప్రదీపిక, వీరశైవ సదాచార సంగ్రహము, లింగధారణచంద్రిక, నందీశ్వరాగమము మొదలగునవి కలవు. వీరశైవ రత్నాకరము, నీలకంఠ బాష్యము, అన్యవాదకోలాహలము, జగద్గురు శ్రీరేణుకాచార్యులవారిగీత, శతకత్రయము, శివానుభవ సూత్రము, బసవ వచనములు, శివశరణుల వచనవాఙ్మయము, వృషాధిప శతకము, చెన్నమల్లు సీసములు, బసవరాజ దేవరగరశె, నిజగుణారాధ తత్వములు మున్నగు ననేక గ్రంథాలు కన్నడ-తెలుగు-సంస్కృతము మహారాష్ట్ర భాషలలో నవి విపులముగా వీరశైవ ధర్మమును ప్రతిపాదించుచున్నవి.

కావున వీరశైవ ధర్మాభిమానులందరు తమ పూర్వీకులెంతో శ్రమకోర్చి తమతమ అనుభవాలతో ఆచరించి చూపి వ్రాసిన ప్రాచీన గ్రంథములను ఘనసార సమగ్రముగా క్షుణ్ణముగా జదివి మన వీరశైవ ధర్మమును చిర

స్థాయిగానుండుటకు వృద్ధిపరచుటేగాకుంత "స్వయం తరతి అన్యాన్ తారయతి," అనుసూక్తిమేరకు తానొక్కడే తరించుటేగాకుంత ప్రచార సాధనములతో ఇతరులను తప్పక తరింపజేస్తారని మనవి జేయుచున్నాను.

పూర్వము శుభ్రాచ్ఛయదశలో నున్నపుడు సర్వమతములవారిచే ప్రార్థింపబడి ప్రకాండ పండితులు శ్రీ పాల్కురికి సోమనాథునివంటి పండితులను గూడ వీరశైవ ధర్మములోకి ప్రవేశించారు. నేడు కొందరు మన వీరశైవధర్మ తత్వముయొక్క నిజస్వరూపమును అతి సూక్ష్మ విషయములను తెల్సి వారితో తెలిసికొనకుండానే ఇతరమతములలో ప్రవేశించుచున్నారు. ఇది మహాఘోరమైన అపచారమనక తప్పదు. దీనిని వీరశైవాభిమానులెవ్వరును సహించరు.

ఇట్లు—మీ విధేయుడు

పి. ఎం. ప్రభులింగ దేవర M A. M Phil (S.I)

ఆత్మనివేదన

ప్రాచీన వీరశైవ సాహిత్య సంస్కృతులను నేటి తరమువారు గాని, అథవా ముందుతరమువారుగాని, విస్మరించకుండా ఉండుటకై నేను నా యథాశక్తి స్వార్జిత డబ్బును వెచ్చించి వీరశైవ ధర్మమును పునరుద్ధరించుటకు ఉడుతాభక్తితో కృషి చేయుచున్నాడను. ఈ విషయమై నేను ప్రాచీన గ్రంథరచన మరియు వాటి ముద్రణకుగాను ఆర్థిక సహాయముగా అన్యుల నెవరిని అర్థించలేదు. సుమారు కొన్నివేల ధనమును వీరశైవధర్మ ప్రచారమునకుగాను అభిమానప్రేరితుడనై వెచ్చించాను.

'దాతా భోక్తా స్వయం శివః' అను సూక్తిమేరకు నాకు శివుడనుగ్రహించి సంతటితోనే ప్రాచీన వీరశైవ సాహిత్య - గ్రంథముల ముద్రణములకు బూనుకున్నాను. ప్రపథమంలో ప్రభుత్వ కళాశాలలో ఉపన్యాసకుడిగా నుండగానే"వీరశైవ ధర్మమను"పత్రికను 10 సం॥లు (1974 అక్టోబర్ నుండి 1984 సెప్టెంబర్ వరకు) నిరాటంకంగా నిర్వహించాను. ఆ తరువాత గ్రంథ ముద్రణకు బూనుకొని యింతవరకు 1. వీరశైవధర్మ భావగీతికలు. 2. ఇష్టలింగార్చనావిధిః 3 రత్నత్రయము 4. నేనెవరు? 5. ప్రాచీన వీరశైవము 6. వీరశైవ ధర్మాన్వేషణము 7. జగద్గురు శ్రీ రేణుకాచార్యుల వారి చరితామృతము 8. జగద్గురు పంచాచార్యులసంక్షిప్త పరిచయము 7. బసవేశ్వరుని తత్వములు 10 మహాజ్ఞాని చెన్నబసవన్న మొ॥గు గ్రంథములనుమరియు 11. అల్లమప్రభు విజయము 12. వీర విరాగిణి అక్కమహాదేవి. 13. ప్రతిజ్ఞా పూర్తిమున్నగుచిన్న నాటికలు, 14. వీరశైవస్వయం పురోహితము 15. షష్ఠిపూర్త్యుత్సవ సంచిక 16 అమృతోత్సవ సంచిక 17. స్వీయచరిత్ర II & III భాగాలు ఇవేగాకుండముద్రణకు నోచుకోని వీరశైవ ధర్మగ్రంథ వ్రాత గ్రంథములున్నవి. శ్రీశైలప్రభ - కన్నడపత్రికా, సావధాన, పంచాచార్య ప్రభ తెలుగు వీరశైవ దర్పణము ఇత్యాది పత్రికలలో కొన్ని లేఖలను ప్రకటించినాను. వీరశైవ ధర్మ వైజ్ఞానిక వ్యాసములను, అంతేగాకుండా ఆకాశవాణి దూరదర్శినిలోను సంస్కృతమున అమరవాణిలోను సిద్ధాంత శిఖామణిని గురించి మరియు కన్నడమున బసవేశ్వర వచన వాఙ్మయమును గురించియు

"కళ్యాణ క్రాంతియను" చిన్న డ్రామాను (నాటిక) వ్రాసియు ప్రసంగించ్చడ మైనవి. నేటికి గూడా అవకాశమును బురస్కరించుకొని వీరశైవ ధర్మమును గురించి ఆకాశవాణిలో ప్రసంగించుచున్నాను.

ఇదే విధముగా అతీవ ప్రాచీన గ్రంథమైన శ్రీ పిడుపర్తి సోమనాథకవి ప్రణీతంబైన బసవ పురాణమను పద్య ప్రబంధమును 1881 సం॥ములో మద్రాసు వీరశైవ సమాజము వారు ముద్రించిన దానిని పునఃపరిష్కరించి కఠినార్థములతో మరల ముద్రించి 1994 మే నెల 12 వ తేదిన శ్రీబసవ జయంత్యుత్సవ సందర్భములో శ్రీ మాదపుబోంతప్పగారి యధ్యక్షతన శ్రీ వీరన్న గుట్టపై ఆంధ్రప్రదేశ్ వీరశైవ మహాసభ వీరశైవ సమాజమువారు జరిపిన కార్యక్రమములో ఈ పునర్ముద్రిత బసవ పురాణమును శ్రీ లింగయ్య స్వామి జానంపేట బృహన్మఠాధ్యక్షులు M.A. M.Phill గారు ఆవిష్కరించారు.

కావున వీర శైవులందరు భక్తిశ్రద్ధలు గలవారై దీనిని అభిమానముతో గొని పఠిస్తారని ఆశించుచున్నాను. దీనినే కాకుండా మొదలు పేర్కొనిన వీరశైవ గ్రంథములను గొని వీరశైవ సాహిత్య సాంస్కృతిక ప్రచారకంతో సహకరించి మమ్మల్ని ప్రోత్సహించగలరని మనవి జేయుచున్నాను. ఈ ముద్రణలో ఏవైనా ముద్రారాక్షసములు దొరలినచో పఠితులు వాటిని సూచించిన యెడల పునర్ముద్రణలో వాటిని సవరించుకొనుటకు ప్రయత్నించబడును గాక.

నా యొనర్చిన సాహిత్య సేవ ఇట్లుండగా ఇక సాంస్కృతికముగా దానిని పూర్వపు వీరశైవ సంస్కృతిని స్థిరముగా నిల్పుటకైనా యోపికకొలది కృషిసేయబడినది. మెదక్ జిల్లా అందోలు తాలూకా అంతర్గతమైన జోగిపేట నగరమందు పూర్వము నుండి ప్రఖ్యాతి నార్జించిన మదీయ వంశ పరంపరాగతంబైనట్టి పెద్ద మఠమును గూడా అత్యంత జీర్ణావస్థలో నున్న దానికై తొబ్బదివేల ధనరాసిని వెచ్చించి పునరుద్ధరించాను. ఇది నా స్వార్థము నాశించి నిర్మించినది కాదు. కేవలము వీరశైవ ధర్మ సంస్కృతి బొత్తిగా సమిసి పోకుండా స్థిరముగా నిల్పే ఉద్దేశ్యముతో దీని నుద్ధరించాను. ఏలనన వీర శైవ సంస్కృతి ప్రచారమునకు ఇట్టి మఠములే మూలాధారములై యున్నవి. ఈ వాస్తవ విషయము నెరింగిన నేను దానిని నుద్ధరించడం జరిగినది. అందులో

స్థానిక వీరశైవ సమాజమువారు వీరశైవ ధార్మిక కార్యక్రమములను సతతము ఇందులోనే నిర్వహించుకొనుచున్నారు. అందొక శిశు బాలబాలికల పాఠశాల (అంగన్‌వాడి)గూడా నిర్వహింపబడుచున్నది. ఆ మఠమునకు శోభను గూర్చుటకై జగద్గురు శ్రీ రేణుకాచార్యులవారి విగ్రహమునుగూడ ప్రతిష్ఠింపజేశాను. తన్మఠాధికారినైన నేనుఎల్లప్పుడేదో ఒక కార్యక్రమములను శివానుభవ గోష్ఠి-సభలు-సమావేశములను నెరపుతుంటాను. మరియు ప్రతియేటా శ్రీ బసవేశ్వర జయంతి, జగద్గురు శ్రీ రేణుకాచార్యులవారి జయంతి, పురాణ ప్రవచనము, గణారాధన ఇత్యాదిసాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తుంటాను. ఏలనన తనువులు శాశ్వతమైనవికావు కావున ఇట్టి వీరశై సత్కార్యములకై నా స్వార్జిత ధనమును వెచ్చించుచున్నాను దీని నాదర్శముగా నిడుకొని మిగతా వీరశైవధర్మాభిమానులు నిస్వార్థముతో తమ తను-మన-ధనములను ఇట్టి సత్కార్యములకు నియోగించి పునీత చరిత్రులు, యశోనిధులు కాగలరని ఆశించుచున్నాను.

ఇట్లు - గ్రంథప్రకాశకులు

వే॥ పం॥ రాచవీరదేవర (తీర్థ) M.O.L. HYD

ఇం నె. 3-3-139, కాచిగూడ, హైద్రాబాదు

నెహ్రూ హైస్కూలువద్ద, 500027

శ్రీరస్తు

బసవ పురాణము

పీఠిక

శ్రీ మల్లికార్జునం దేవం చిద్ఘనం సురవందితమ్,
జ్ఞానదం సర్వభక్తానాం గుణాతీత ముపాస్మహే॥

మునియాచనయా శివాజ్ఞయా
శివభక్త్యుద్ధరణార్థమాగతం
వృషరాజశరావతారకా
మహితం శ్రీ బసవేశ్వరంభజే॥

ఇష్టదేవతా ప్రార్థనాదికము

శ్రీభసితత్రిపుండ్రకపరీతవిశంకటఫాలు జాటజూ
టీభరధారు నిర్మలపటీపటలావృతదేహు నక్షమా
లావరణాఖిలాంగు బసవాక్షతపాదపవిత్రవస్తువుఁ జి
చ్ఛోభితచిత్తుఁ బాల్కురికిసోమయ దేశికుఁ బ్రస్తుతించెదన్॥ 1

చ॥ సకలము నిష్కళంబు నయి సంభవముఖ్యజగత్ప్రపంచసా
క్షికము నసాక్షికంబు నయి జీవభిదాదివిభేదభావనా
త్మకమునుబోలె నజ్ఞులకుఁ దాఁ గనుపట్టుచుఁ దత్త్వదృష్టికిన్
సకలముఁ దానయై వెలుఁగు శాంభవలింగముఁ బ్రస్తుతించెదన్॥ 2

ఉ॥ దక్షముఖక్షయాకరణదక్షిణరక్షణదోర్యుగుండు శ్రీ
దక్షితిభృత్సుతానయనతామరసోత్సవకారివిక్రముం
డక్షయుఁ డక్షరుండు జగదాద్యుఁ డభేద్యుఁ డశేషసత్కృపారసాం
బూక్షితదృష్టి వీలోరథుం డొసఁగుఁ గాత మదభీప్సితార్థముల్॥ 3

చ॥ ప్రసవశరాసనాంతకునిపంపున మున్నవతార మొంది శ్రీ
బసవపురాణసంకథితభక్తమణిగ్రథనైకసూత్రమై
వసుమతి వీరశైవ మభివర్ధన మొందఁగఁ జేసినట్టి మా
బసవనమంత్రిఁ గొల్తు భవబంధురసింధువు దాఁటఁ గోరుచున్॥ 4

చ॥ విమలవిచారులన్ భువనవిశ్రుతవీరుల నత్యుదారులన్
శమనమదాపహారుల వశంవదదేహమనఃప్రచారులన్
హిమగిరిధీరులన్ ప్రళయహేలవిహారుల నాగహారులం
బ్రమథకుమారులం గొలుతు భక్తిఁ బదార్థరసజ్ఞతార్థినై॥ 5

శా॥ ఆశం బాసి విరక్తులై మొదల మోక్షాపేక్ష దేశాంతరం
బాశాంతంబుగఁ జేసి స్వానుభవశాస్త్రోక్తులం దాత్మిక
ప్రాశస్త్యంబు సమస్తముం దెలిసిలన్ రాజిల్లు నాపుట్టశాం
తేశశ్రీగురుశిష్యుఁ జెన్నబసవాధీశుం బ్రశంసించెదన్॥ 6

మ॥ స్మయమాయాదివికారదూరు శివపూజామాతులున్ మాతులుం
బ్రియసంభాషణభూషణున్ షడరిభీభిద్భావుకుం భావుకున్
దయ నన్నక్షరదక్షుఁ జేసినమహాధన్యాత్ములన్ భక్తితో
నయగారవ్వయగారు పాల్కురికిసోమారాధ్యులం గొల్చెదన్॥ 7

ఉ॥ హృద్గతమోహబంధననికృతనశాలి విశాలబుద్ధి నా
పద్గహనానలీభవదపారకృపాకరు ముక్త్యవాప్తికై
మద్గురువర్యునిన్ సుజనమానితచర్యునహార్యధైర్యునిన్
సద్గురుపాత్రుఁ బిడ్పఱితిశాసను సోమయదేవుఁ గొల్చెదన్॥ 8

శా॥ శ్రీమద్దేవయదేశికేంద్రతనయున్ శిష్యావళీరక్షణ
ప్రేమార్ద్రార్ద్రమనస్కు నంబునిధిగంభీరుం దపోవిఘ్నకృ
త్కామాద్యంతరవర్గశత్రు బుధలోకస్తోత్రపాత్రున్ గుణ
స్తోమున్ శ్రీపిడుపర్తివాసు బసవేశుం గొల్తు వాక్శుద్ధికిన్॥ 9

చ॥ సుకవులకన్న మున్న యవిశుద్ధుల దుష్కవులం బ్రశంస సే
యక మనవా తెఱుంగ కయినట్ల భువిన్ గవి గావ టంద్రు త
త్సుకవులు తప్పు గాంచియును దోఁచుక వారిది దప్పు నాక యొ
కగతిఁ దప్పు సేర్చి యవి యొప్పులుగాఁ గయికొంద్రు గావునన్॥ 10

శ్రీసాంబసదాశివాయనమః

బసవపురాణము - ప్రథమాశ్వాసము

శ్రీమల్లికార్జునందేవం చిద్ఘనంసురవందితం।
జ్ఞానదంసర్వభక్తానాం గుణాతీతముపాస్మహే॥ 1

ఉ॥ శ్రీభసితత్రిపుండ్ర కపరీతవిశంకటఫాలుజాటజూ।
టీభర దారునిర్మల పటీపటలావృతదేహునక్షమా।
లాభరణాఖిలాంగు బసవాక్షర పాదపవిత్రవక్త్రుఁజి।
చ్ఛోభితచిత్తుపాల్కురికి సోమయదేశికు బ్రస్తుతించెదన్॥ 2

చ॥ సకలమునిష్కళంబు నయిసంభవ ముఖ్యజగత్ప్రపంచసా।
క్షికమునసాక్షికంబునయి జీవభిదాది విభేదభావనా।
త్మకమునుబోలెనజ్ఞులకు దాగనుపట్టుచుతత్త్వదృష్టికిన్।
సకలముదానయై వెలుగు శాంభవలింగముబ్రస్తుతించెదన్॥ 3

ఉ॥ దక్షమఖక్షయాకరణ దక్షిణరక్షిణదోర్యుగుండుశ్రీ।
తక్షితిభృత్సుతానయన తామరసోత్సవకారివిక్రముం।
దక్షయుదక్షరుండు జగదాద్యుదభేద్యుడు సత్కృపాపారసాం।
బుక్షితదృష్టివీర శరభుండొసగున్ మదభీప్సితార్థముల్॥ 4

చ॥ ప్రసవశరాసనాంతకుని బంపునమున్నవతారమొందిశ్రీ।
బసవపురాణసంకథిత భక్తమతిగ్రథనైకసూత్రమై।
వసుమతివీర శైవ మభివర్ధనమొందగజేసినట్టిమా।
బసవనమంత్రిగొల్తు భవబంధురసింధువు దాటగోరుచున్॥ 5

చ॥ విమలవిచారులన్ భువన విశ్రుతవీరులనత్యుదారులన్।
శమనవదాపహారులవశంవదదేహమన ప్రచారులన్।
హిమగిరిధీరులం బ్రళయ హేలవిహారులనాగహారులం।
బ్రమథకుమారులంగొలుతు భక్తిపదార్థన్ రసజ్ఞతార్థినై॥ 6

శా॥ ఆశంబాసివిరక్తులై మొదల మోక్షాపేక్షదేశాంతరం
బాశాంతంబుగ జేసి స్వానుభవ శాస్త్రోక్తులందాత్మిక।
ప్రాశస్త్యంబు సమస్తముందెలిసిలన్ రాజిల్లునాపుట్టశాం
తేశ శ్రీగురుశిష్యు చెన్నబసవా ధీశుం బ్రశంసించెదన్॥ 7

మ॥ స్మయమాయాదివికారదూరుశివ పూజామాతులున్ మాతులుం
బ్రియసంభాషణభూషణుంషడరిభీ భిద్భావుకుంభావుకున్।
దయనన్నక్షరదక్షుజేసినమహా ధన్యాత్ములన్ భక్తితో
నయగారప్పయగారుబాల్కురికి సోమరాధ్యులంగొల్చెదన్॥ 8

ఉ॥ హృద్గతమోహబంధన నికృంతనశాలివిశాలబుద్ధినా
పద్గహనానలీభవదపారకృపాకరుముక్త్యవాప్తికై।
మద్గురువర్యునిన్ సుజన మానితచర్యునహార్యధైర్యునిన్।
సద్గురుపాత్రుబిద్దరతి శాసనుసోమయదేవుగొల్చెదన్॥ 9

శా॥ శ్రీమద్దేవయ దేశికేంద్రతనయున్ శిష్యావళీరక్షణా
ప్రేమార్ద్ర మనస్కునంబునిధి గంభీరుందపోవిష్కృ।
తాకామాద్యంతరవర్గజైత్రుబుధ లోకస్తోత్రపాత్రున్ గుణా
స్తోమున్ శ్రీపిడుపతిన్ వాసుబసవేశుంగొల్తువాక్శుద్ధికిన్॥ 10

చ॥ సుకవులకన్నమున్నయపిశుద్ధులదుష్కవులం బ్రశంససే
యకమనవారెరుంగకయినట్లభువిన్ నవిగావటంద్రుధ।
త్సుకవులుతప్పుగాంచియును దోలుకపారిరిదప్పనాకయొ
క్కొకగతితప్పసేర్చియవి యొప్పలుగాగయి కొంద్రుగావునన్॥ 11

వ॥ ఇట్లు గురులింగజంగమ ప్రశంసయుంగుకవి నిరాకరణంబును సుకవి సత్కారంబునుంగావించి సంచిత సరసార్థశబ్ద బంధబంధురంబుగా నొక్క మహాప్రబంధంబేను సంధానంబుసేయ నుద్యోగించియున్న సమయంబున. 12

సీ॥ తనకల్మి బుధచీనతాద్రికిదంభోళి తనబల్మి షద్రిపుధ్వాంత హేళి।
తనమూర్తి శిష్య హృద్వనవసంతస్ఫూర్తి తనకీర్తిదశదిశాంతఃప్రపూర్తి।
తనదాంతిసంతతా ధ్వస్తాఘవిభ్రాంతి తనకాంతిరోషపద్మముఖదంతి।
తనచిత్తమీశ్వరార్చవిధాయత్తంబుతసవిత్తమార్యలోకనుతవిత్తంబు॥ 13

తే॥ మనుచుగొనియాడ వహికెక్కినట్టిఘనుడు।
దేవనార్యునినెయ్యంపుదేవియైన।
మల్లమాదేవిపుత్రుడామ్నాయవేది।
భవ్యగుణహారిపిడుపర్తిబసవశౌరి॥ 14

క॥ నను నొకనాడాత్మాంక।
స్థునిగనుగొనిపాలకురికిసోమేశుసపే।
రనుబసవపురాణముప।
ద్యనిబద్ధత వెలయజేయ దలచితినిసుతా॥ 15

మ॥ అదివేదాగ మసారసంగ్రహము సత్యజ్ఞానసంపాదిరం।
బదిరుద్రాదిమహాపురాతనకథా వ్యాప్తంబుపాపావహం।
బదిసద్భక్తివివృద్ధికారణము ముక్త్యావాసమట్లౌనుసీ।
వదిచెప్పందగుబద్యకావ్యముగకావ్యప్రజ్ఞసేవ్యంబుగ॥ 16

క॥ ఆకృతిసోమేశుడుదా।
నైకావింపడుహృదీశుడామ్నాయవచో।
నీకోక్తభక్తిసుగతిస।
జేకొనిపోమింపనిట్లుజేసెదద్విపదల్॥ 17

క॥ ఆవేదార్థముద్విపదలు।
నీవిప్పుడుపద్యములుగనిర్మించినచో।
క్రావళి మెచ్చన్ శివకవు।
లీవిధమంగీకరింతురిష్టముమాకున్॥ 18

ఆ॥ సోముడేమిచెప్పెసోమే శుద్విపదలే
బెట్టిపద్యములుగబెనచనందు।
నన్యులనగవలదునాయయ్యశిష్యుల
మగుటమనకుచెల్లునవియునిలుప॥ 19

సీ॥ విరచించెజైమినివేదపాద స్తవం బొకపాదమునవేచయు క్తినిలిపి
హరభ క్తివైదికంబనిశ్రుతులిడిచెప్పె ప్రతిభసోమేశుడారాధ్యచరిక।
సరవిశ్రీనాధుడాచరితపద్యప్రబంధము సేసెద్విపదలుతరుచునిలిపి
యాతండుపద్యకావ్యము సేసెనైషధమంచితహర్షవాక్యములబెట్టి॥ 20

తే॥ సోమగురువాక్యములబెట్టిభీమసుకవి
గరిమెబసవపురాణంబుగణనజేసె।
గానపూర్వకావ్యముచేరగతిరచించు
వారికాదికావ్యోక్తులువచ్చినెగడు॥ 21

క॥ నీవునుసోమేశునిద్విప
దావళియర్థములు జేయుమంచులయర్థం।
బావంతయుఁగపీడక
యేవియుమున్నందులేని విడకుకుమారా॥ 22

సీ॥ చదివించినాదముశబ్దార్థసారముల్ కావ్యనిర్మితశ క్తిగలదునీకు
మనకులాచారు డై మహివీరశైవైక మార్గంబుచూపినమహితయశుని।
సోమేశ్వరునిగృతిస్వామిగానియమించి బసవపురాణంబుపద్యకావ్య
మతిఁగావింపుమీయనియానతివ్వగ కరములుశిరమునందిరవుకొలుప॥ 23

ఆ॥ మీకునంకితముగనాకాంక్షనొకకృతి
సేయు వేర్కొనాకుబాయదెవుడు।
నై నమీయనుజ్ఞమీరినడవగనెట్లు
సేయుమన్నవట్లసేయువాడ॥ 24

క॥ అనియేనువిన్నవించిన
వినిననుగారుణ్యదృష్టి వీక్షించిమహా।
త్మునిబాలకురికిసోమే
శునిగృతిపతిసేయుసకలశుభదముమనకున్॥ 25

క॥ నాకొకకృతినీదలచుట
చేకొనిసంత ము నాకుజేయుటకైన।
న్నాకృతిగురువులకిచ్చిన
నాకునుసంతసముశతగుణంబగుపుత్రా॥ 26

వ॥ కావుననీవుమాపేరనంకితంబుగా వేరొక్కప్రబంధంబనుసంధించు తలంపుజ్జగించి సజ్జన సమ్మతంబునుసమస్తశాస్త్రనిగమాగమ పురాణసారసమ్మతంబును సకలమాహేశ్వర సమ్మతంబుగా సోమేశ్వరుండు ద్విపదలునేసిన బసవపురాణంబు సోమేశ్వరునిపేరను సుశబ్దార్థసార్థమాధురీధురీణంబుగా పద్యకావ్యంబుగావింపుమని యానతిచ్చినం దద్వచనంబు శిరంబునంధరియించి జెవ్వంబూనిన శాప్తకస్యకాముఖ మందనాయమానంబగు కృతిపతిమాహాత్మ్యంబు ప్రథమకథనీయ మానంబుగావున దానివర్ణించెద నదియెట్టిదనిన 27

కృతిపతి వర్ణన

చ। హరుడొకనాడుభృంగికిటులానతియిచ్చెనుమాయనుజ్ఞమై
చరిగిధరాతలింబసవుదర్శినిబిజ్జలరాజ్యమాధురం।
ధరతవహించిమన్మహిమదద్ధరణిం వెలయంగజేయుచున్
వరుసజయించె బెక్కులుపవాదములందరు చోద్యమందగన్॥ 28

చ॥ అసదృశతన్మహామహిమ మారవితారకమైచెలంగ శ్రీ
బసవచరిత్రముఁ సకలభక్తకథామణిసూత్రభాతిగా।
వెసరచియింపుమీవు పృధివీతలికింజనినాగభృంగినం
తసమునబుట్టెబాల్కురికినామపురీవరసోమనాధుడై ॥ 29

సీ॥ లిపిలిఖింపకమున్న యపరిమితాథోఁక్తిశక్తియాతనిజిహ్వజరుగుచుండు
ఛందాదికరణాదిసరణిచూడకమున్న మదినుండుకావ్యనిర్మాణశక్తి
భాష్యసంతతులుచెప్పంగజూడకమున్న రుద్రభాష్యక్రియారూఢివెలయు
తర్కశాస్త్రాదివిద్యలువఠింపకమున్న పరపక్షనిగ్రహప్రౌఢివెలయు॥ 30

తే॥ నతనినుతియింప నాబోటికలవియగునె
జైనమస్తకవిన్యస్తశాతశూల।
కలితబిజ్జల తలగుండుగండబిరుద
శోభితుడుపాల్కురికి సోమనాభిదుండు॥ 31

క॥ ఆతడుగురువరకరసం
జాతుండై విశ్వనాథుసన్నిధికవితా।
చాతురియెరింగిబసవ
ప్రీతిగరచియించినట్టికృతులెవ్వియనఁ॥ 32

సీ॥ బసవపురాణంబు పండితారాధ్యుల చరితంబు ననుభవసారమనుచ
తుర్వేదసారసూక్తులు సోమనాధభాష్యమ్ము శ్రీరుద్రభాష్యంబుబసవ।
రగడగంగోత్పత్తిరగడశ్రీబసవాఢ్యరగడయుసద్గురురగడచెన్న
మల్లుసీసములు నమస్కారగద్యవృషాధిపశతకంబునక్షరాంక॥ 33

తే॥ గద్యపద్యములుపంచప్రకారగద్య
యష్టకముపంచకమునుదాహరణయుగమ్ము।
నాదియగుకృతులుభక్తిహితార్థబుద్ధి
జెప్పెనవిభక్తసభలలోజెల్లుచుండు॥ 34

సీ॥ ఒకనాడు శివభక్తు లోరుగంటను స్వయంభూదేవు మంటపమున వసించి
బసవపురాణంబు పాటించి విను జేళ హరుని గొల్వ ప్రతాపుడచటికేగి।
యా సంభ్రమంబేమి యనుడు భక్తులు బసవని పురాణంబది వినెదరనిన
విననా పురాణంబు విధమెట్లకోయన్న ధూర్తవిప్రుండొక కర్త చేరి॥ 35

ఆ॥ పాలుకురికి సోమపతి తుడికొడు ఘను
పెనచె మధ్యమ వస్తు పెట్టి ద్విపద।
యప్రమాణమిది యవాద్యంబు పదమన్న
సరిగె రాజు భక్తులదియెరింగి॥ 36

చ॥ కరములకర్ణయుగ్మములు గ్రక్కున మూయుచు బ్రహ్మబంధువుఁ
బొరిగొనజూచి యిట్టి ఘన మూర్ఖులు భక్తులటంట్రు వేగ బా।
ల్కురికి పురీశ దేశికున కుఁ వినుపించి తదభ్యనుజ్ఞనీ
వెరవిడిచి పుట్టుకొని వేవధి యింతమటంచు నందరుఁ॥ 37

క॥ చని పాలకురికి సోమేశుని
తోనప్పాలు పలుకు చొప్పెడ చెప్పఁ।
విని యూరకున్న భక్తుల।
కును తలవంపౌనటంచు కుపితాత్ముండై॥ 38

క॥ భవిగాని వాని తోడఁ
వివాద మొనరింప చూడ విధిలేదైనఁ।
శివభక్తి శక్తి తృణమా
నవు చేగెలిపింతు దూషణవరుం బాలుఁ 39

ఆ॥ అని ప్రతిజ్ఞజేసి హరయుక్తిముక్తుడై
లింగముద్రయెద్ద సంగడించి।
కూడగట్టినట్టి గూడారు బండిపై
గదలిపోయి రోరుగంటిపురికి॥ 40

ఉ॥ వారలువచ్చురాక పరవాదులెఱింగియునేవబుట్టినా
యూరవసించుముక్కడిల నున్మదవృత్తులమొందివాండ్రనుం।
జేరగబిల్చిచంద్రధరుచిహ్నితదేహులఁజేసియందరుఁ
బోరునమీరెదుర్కొనగ బొండనిపంచిన దుండగంబునన్॥ 41

తె॥ యెదురుగావచ్చి వారుసోమేశ్వరునకు
మ్రొక్కనంతనెయంగముల్ మొదలియట్లు।
చక్కనై లింగచిహ్నములనసహజమైన
నథిఁ వారలుగొలిచిరానరుగునపుడు॥ 42

తే॥ గవనిపైలచ్చిప్రతిమయుగరులు రెండు
నుంద గాడిగబట్టినబుఋషయుగము।
గవనిచొరకున్న సోమశేఖరుడెఱింగి
తొలగుమనివంపనవినేలతునిసిపడియె॥ 43

చ॥ అదివినిదూషకావళులు నావురియేలుప్రతాపుడుఁభయా
స్పదులయివచ్చి మ్రొక్కనగృపామతివారలగాంచిపంచియ।
మ్మదనవిరోధిభక్తుల సమాదరణంబునగొంచుపోయిసా
ద్యుదయమనస్కులై గొలుచు చుండగనుండెను గొన్నిఘస్రముల్॥ 44

వ॥ అట్లుండియు సోమేశ్వరుండు కాలత్రయవేదిగావున నాగామి కాలకౌశ
ల్యంబుయెఱింగి పిదువ ద్రిశివరాత్రి కొప్పయ్యగారాదిగాగల తమశిష్యులనందర
బిలిపించి ఈదేశంబింకతుష్కలాక్రాంతంబు గాగలదు మా బోటినియమస్థుల
కిందునికి పొందుపడదని వారితోనిట్లనియె॥ 45

క॥ ఈ రాజ్యంబునమాకిక
నారూఢిచరింపుచుండనునువుపడదుఃమీ।
కిరాజసీమలోనాక
యూరుఘటించిత్తునందునుండుండనుచు॥ 46

సీ॥ తనశిష్యుడను నాప్రతాపునిమంత్రియు నగునిందుటూరియన్నయ్యబిల్వ
బనిచినీ వెప్పుడుభక్తితో నరవత్తు మునురసర్పింతువుముఖ్యవృత్తి।
తత్ప్రీతిగామాప్రతస్థులకొకగ్రామ మిప్పించుమీధరాధీశుచేత
ననవుడునతడుమహాప్రసాదంబని యిప్పించెదొంకిపత్తిర్ధభక్తి॥ 47

ఆ॥ నందుప్రతివసించిరరవత్తుముగురును
దాముప్రేమగనదభూమికరిగి।
యచటభక్తులెల్లనతిభక్తినేవింప
గొంతకాలముండియంతమీద॥ 48

ఆ॥ వార్ధకమ్ముగదియవచ్చెనింద్రియముల
పాటవంబుడిగినమద్వ్రితంబు।
గదిదిగానబాహ్యకర్మముల్ మానిస
మాధినుందుననుచుమదిదలంచి॥ 49

క॥ నావట్టినవీరవ్రత
మేపట్టునవదలకుండనిన్నిదినంబుల్।
గాపాడిరిభక్తులికఁ
వ్యాపారముమానవలయుననితలచిమదిన్॥ 50

చ॥ కలిమలభంగచంగ శివగంగకుఁదెంగటగత్తెమిత్త్వఁగఁ
బలకలగుంటిమాయి ససమాధిరచింపగజేసిభూతిలో।
దలముగబోసియందుపయి దావసియింపుచుగావగన్నుశృ
త్యులనియముంచినిశ్చలతసుండెవృషేంద్రపదాంతరంగుడై॥ 51

ఆ॥ అప్పుడిశ్వరుడునిజాకృతిదాల్చియంత
పరమపురుషకదకునరుగుదెంచి।
రమ్ముకొనిచనియెదరజియద్రికనవిని
సోమధరుననియెసోమసరుడు॥ 52

ఆ॥ ఈసమాధిలోకులిందరునెరుగంగ
నిచ్చనన్ను శూలియితరులెరుగ।
కుండదలపువెడలికొనిపోవుజనులెల్ల
బూటకీడుపారిపోయెనండ్రు॥ 53

క॥ ననునీసమాధిదెరవక
కొనిపోయిననింతకతడుగ్రుళ్లకయున్నే।
యనికొందరితరులీనిం
దనుచెందకయుండనన్నుతగగొంపొమ్మా॥ 54

సీ॥ భవిచూడనంచునాపట్టిననియమంబు కడమగాకుండంగవుడమిజనులు
నారూపునీరూపునడుమగాంచుటదోప నాకుప్రియంబైననందిరూపు।
బటికంబుననుదాల్చి భరనిగర్భంబు నందునన్ను ధరించిసందియంబు॥
మానునట్లగనీసమాధిమీదటకొంత తడవుండిసద్భక్తితతినుతింప 55

ఆ॥ కొంచుపొమ్ము రజితకుధరమ్మునకునన్ను
ననిననట్లకొంచునరుగుశివుని।
సమ్ముఖంబునందుసమ్మదంబుననుండె
సోమతుల్యుడగుచుసోమగురుడు॥ 56

వ॥ అట్టి పాల్కురికి సోమేశ్వరునకంకితంబుగా బసవపురాణంబు పద్య
కావ్యంబు గావింపనుద్యోగించిన తచ్ఛిష్య ప్రశిష్య ప్రశిష్యుండగు మద్వంశాను
క్రమం బెట్టిదనిన॥ 57

రవి వంశాను క్రమము

క॥ సోమేశుడుహరపురికిం
దానేగకమున్నయప్పదండాధిపుచే।
ప్రేమంబుననిప్పించిన
భూమండలిదోకిపత్రిపురిశరణులలోఁ॥ 57

క॥ ధరపాలకురికిసోమే
శ్వరగురుకారుణ్యహస్తసంభవుడగుటన్।
గురుడ త్రిలింగభావాం
తరుడై శివరాత్రికొప్పనాధుండొప్పన్॥ 59

క॥ ఆకొప్పయ్యకుబుణ్య
శ్లోకుడుబసవయ్య పుట్టెసోమేశునకున్।
జోకపిడుపర్తిలోపల
బ్రాకారపుఁబువ్వుతోటబావిఘటించెన్॥ 60

చ॥ వినయవివేకభూషణుడు విశ్రుతకీర్తిశివార్చనక్రియా
జనితవరప్రసాదజలసంయుతగండతలుండుసాధువ
ర్తనుడువిశుద్ధబుద్ధి గుణరాజితమూర్తిదయాప్రవూర్తియ
త్యనఘవిచారుడాబసవ యప్రభుడొప్పుదదాత్మసంభవుల్॥ 61

ఆ॥ సోమయప్రభుండు సారదిగొప్పయ్యయు
గొండపీటి లింగకోవిదుండు।
శివునియానతియ్యబువసయ్యదేవర
యనగవెలసిరందునగ్రజుండు॥ 62

సీ॥ సకలరాజన్యమస్తన్యస్తమణికాంతి పుంజరంజితపదాంభోజయుగళు
దకుటిలాగమపురాణామ్నాయ సమ్మత శిరశ్శైవవ్రతపరిశ్రుతుండు।
బరపాకపరసతిపరధనపరమర్మ వచనాదిదురితవివర్జితుండు
పంచాక్షరీమంత్రపఠనప్రభావదూరీ కృతాంతగతరిపునికాయు॥ 63

తె॥ దసమశివలింగసంతతధ్యానజనిత
పరమసమ్మోదసంపూర్ణభావకలిత।
మానసేంద్రియవర్గుండుమహితయశుడు
కులపవిత్రుండు పెదసోమపరవరుండు॥ 64

క॥ ఆదిబ్బ్రితాపుడిచ్చిన
యాదోకిపురంబు నడుమనంకెలివడిసఁ।
మోదమునప్రౌఢిరాయమ
హీద్రై తునిచేతదెచ్చెనిందరునెరుగఁ॥ 65

క॥ శ్రీవెలయగనాసోమయ
దేవర పినసోమగురునిదేవప్రభునిఁ।
భూవినుతుంజిక్కయ్యను
కోవిదుబసవయ్యపాల కురికయ్యనగఁ॥ 66

వ॥ వారిలోన

సీ॥ శ్రీశైవశాస్త్రవిశేషాగమజ్ఞత మదిగొన్నషట్స్థలజ్ఞానపూర్తిఁ
యాగామిదజ్ఞదిగంబరనిశ్శంక వరగురుసత్కృపావర్ధితుండు।
నిఖిలరాజన్యవందితపదాంభోజుడై బరగినలోకైకపావనుండు
సకలనిష్కళరూపసచ్చిన్మయాత్మక శివలింగవినిహితచిత్తవృత్తి॥ 67

తే॥ యార్యసమ్మతచారిత్రుడసమవీర
శైవపాలకకలియుగశంభుమూర్తిఁ।
వివికాభవిపాకరహితుండువృజనదూరు
డవనినుతికెక్కె పినసోమనార్యవరుడు॥ 68

క॥ పినసోమయగురువర్యున
కునునిశ్శంకయ్యగారుకొమరయ్యార్యుం।
డునునిమ్మనాథుడునునన
ననఘులుముప్వురుజనించిరందరిలోనఁ॥ 69

క॥ వరజూందగునిశ్శంకయ
గురుపరుడత్యంతధార్మికుడునయవినయా।
భరణుడుశివార్చనారతు
దరివగఁవిదూరచిత్తుడై ధరవెలసెఁ॥ 70

వ॥ తదనుసంభవుండు॥

చ॥ అమలినవర్తనుండు కరుణామృతపూరితమానసుండుదు
ష్టమనుజదూరనుండఖిల సన్నుతసద్గుణసంఘసంగతుం,
దమితుడుసువ్రతైక పరుడాతఁడుజనావనదక్ష మూర్తియై
కొమరయదేశికోత్తముడు కుంభినిలోనుతికెక్కెల్మిక్కిలిఁ॥ 71

వ॥ తదను సంభవుండు.

సీ॥ శ్రీమన్మహాలింగసేవాసముద్భూత బరమసుఖామృతవరపయోధి
కలితచతుష్షష్టికాలశివార్చనా మహనీయనిష్ఠాసమన్వితుండు,
భవిపాకవర్జనవ్రతధితసువ్రతనిత్య పావనచిత్పూర్తిశివ్యమూర్తిఁ
శుద్ధాత్ముబిదుపతిఁసోమయదేశిక సత్పుత్రుతదష్టభాషావిదుండు॥ 72

తే॥ భవులకెన్నడుకవితచెప్పనిఘనుండు
కాంక్షలుడిగినసమలోష్టకాంచనుండు,
శాంతిదాంతిమయస్వాంతసంయుతుండు
జగతిపెంపారునిమ్మయాచార్యవరుడు॥ 73

క॥ అనిమ్మనార్యుపుత్రుడు
నానాగమశాస్త్రవేదినయవినయాఢ్యుం, 74
దానతజనబాంధవశ
ల్యానోరహమనగబసవనార్యుడు వెలయుఁ॥

వ॥ అట్టి పినసోమగురుని యనుసంభవుండు॥

సీ॥ బాహ్యాంతరార్పణప్రబలావధానత నింద్రియంబుల గెల్వనెవ్వడెరుగు
నిత్యలింగజ్ఞాననియతిమైనేప్రొద్దు నెనగుచిత్తమునిల్పనెవ్వడెరుగు,
విశ్వమెల్ల శివుండెవేరొండులేదను నెరుకగట్టిగనున్న నెవ్వడెరుగు
తనగుణంబులయందుదగుల రెక్షాలంబునెచ్చరికచరింపనెవ్వడెరుగు॥ 75

తే॥ సతతమునియమవ్రతాదివిహారనిలయు
డతడు రాజన్యమూర్ధన్యహారహీర।
కిరణవికసితపాదపంకేజయుగళు
డగుచుదేవయ దేశికుండవనివెలసె॥ 76

శా॥ ఆదేవప్రభుభార్యమల్లమయతిథ్యారాధనాధుర్యయై
ర్యోదారాఢ్యులపుత్రులంగనియె సోమాభిఖ్యనా నాకళా।
వేదిన్ శ్రీబసవేశు వారిరువరన్ విశ్వంబువర్ణింపగా
స్యోదర్యోచితకృత్యముల్ జరిపి రత్యూర్జన్స్వలోకస్థులై॥ 77

సీ॥ కలలోననైననుగల్లలాడగనేర డొరులమిన్నుముబల్కనొడబడండు
మూఖచిత్తుల వెంటబోడు చిత్తంబు రానివస్తువులకోరంగనొల్ల।
డన్యకాంతలమోములానక్తిజూడండు పరవస్తువుల కాసబడనివాడు
యేపట్టుననునీతిచేపట్టివదలండుసుతసతీవసుమోహ యుతుడుగాడు॥ 78

తే॥ మద్గురుండైన సోమయసద్గురుండు
సాధుసమ్మత సద్గుణాసక్తుడగుచు।
పుత్రులనుగాంచెసోమన్న పుడమిదేవ
నార్యుగుంటూరివీరయ్యనలఘుయశుల॥ 79

క॥ వారలలో దేవయగుణ
హారుడు శైవాగమేతిహాసపురాణో।
దారార్థన్ వేదివిమలవి
హారుడుగురు లింగజంగమారాధకుడున్॥ 80

వ॥ తదనుసంభవుండు.

క॥ అయ్యంకివీరగురునకు
నెయ్యుండును సుజనమాననీయ్యుండునునై।
యెయ్యెడగుంటూరివీర
యయ్యశివజ్ఞానభరితుడై విలసిల్లున్॥ 81

వ॥ ఆసోమేశుననుసంభవుండు

సీ॥ గురునాథుడగుపాలకురికి సోమేశుండు చెప్పినకృతులెల్ల నిప్పుడమిని
ప్రకటింపవచ్చిన ప్రత్యక్షబసవేశు డని భక్తజనములునినుతిసేయ।
భక్తిమర్మములుదప్పకయుండసద్ధర్మముల్ చెప్పిశిష్యులనురక్షింపనేర్చు
సౌనరదీక్షాబోధయనుపిల్లనైనారుకథయుబ్రహ్మోత్తరఖండమునను॥82

తే॥ నాదిగాగలశివరహస్యములు పెక్కు
శివకవులుమెచ్చద్విపదలు జేసిభక్తి।
సభల వెలయించిమించిన సజ్జనుండు
బంధుసురమణిపిడువర్తి బసవశౌరి॥ 83

సీ॥ ద్రవిడకర్ణాటాంధ్రయవనభూములబేళ్ల గౌన్నాడుపెక్కులు సన్నుతముగ
దలయెత్తినదిమొదల్ ధరగల్గుదుగార్ధి వతులచే బూజలుబడసినాడు।
గాలకంధరునిషట్కమలంబుభూజించు పంచాక్షరిజపించుబాయకెపుడు
భవిపాకవర్జితప్రవిమలవ్రతుడన్య మంత్రాంగదాహముల్ మానినాడు॥84

తే॥ కవితభవులకుచెప్పనిసవినయుండు
బంధుజనములబ్రోవబాల్పడ్డవాడు।
నిత్యజంగమపూజనాన్వితసుబుద్ధి
వశమెబొగడంగ పిడుపర్తిబసవఘనుని॥ 85

ఆ॥ అట్టిబసవనార్యుదతులశివార్చనా
రతుడుధర్మయుతుడువ్రతియునైన।
వీర్నకోటమల్లవిభుబుత్రినాగంబ
దగవివాహమయ్యెతత్పురంధ్రి॥ 86

సీ॥ ప్రాణేశునాజ్ఞకునడుగడైనను దాట దత్తమామలసేవ నర్థిసేయు
గలలోననైనను గల్లలాడదుయెప్డు పేదసాదలచాలనాదరించు
బతిభక్తిగలపుణ్యసతుల పెద్దజూచు గుణులటులగన్న దవ్వులదొలంగు
బతిసోదరుల కడభయభక్తిజూపియించుపోదంత్ర నేరాంధ్రగూడిమెలగు॥87

ఆ॥ శమదమోపయుక్తశాంభవపదభక్తి
పుత్రపౌత్రముఖ్యభూరిసంఖ్య।
పుణ్యగణ్యగాత్రిభూరిక్షమాధాత్రి। 88
నన్యగుణకదంబనాగమాంబ॥

సీ॥ ఆనాగమాంబకు నత్యంత శివభక్తి యుక్తుడౌ బసవనార్యునకు బుత్రు
లనుపమానచరిత్రులతి పవిత్రులు నల్వురైరి ధర్మార్థకామామృతములు
మూర్తుకుదాల్చెనా మొదలసోమన్నయు బాలన్న గురువన్న బసవనయును
వారిలోనను నేనవరజుండ బహుకావ్య నాటకాలంకారనటనవేది॥ 88

ఆ॥ చెప్పదొడగినాడ శ్రీబసవపురాణ
మవని పద్యకావ్యమై చెలంగ
మంజులోక్తయుక్తిమత్కులగురుడైన
పాలకురికిగురుని బతిని జేసి॥ 90

షష్ఠంతములు

క॥ ఈదృగ్విధగుణునకు నా
రాధరసోదరుదయాభరణునకుమహా।
వేదాగమచరణునకా
పాదితసద్భక్తియుక్తిపారీణునకున్॥ 91

క॥ చరలింగార్చనరతికిన్
పరమతనిర్మూన్మధామధానురపతికిన్।
వరకావ్యకృతికి జన్మతి
మిరనిర్వాపణపటుప్రవమితికిన్॥ 92

క॥ భవిపాకభవిసహోదిత
భవిదృష్టిస్పృష్టిదుష్టభవికృష్టమహీ।
భవిధాన్యభవికరద్ర
వ్యవివర్జనశీలునకు దయాలోలునకున్॥ 93

క॥ హరిదంతదంతిదంత
స్మరహరహరిశారదాభ్రశారదవిలస
త్సురతరుగగనాపగజిత
వరయశునకుచిత్ప్రభావవణిజ తమతికి౯॥

క॥ అజ్ఞానాపహరణ
ప్రాజ్ఞునకునుసకలసుకవిభావజ్ఞునకు౯
వైజ్ఞానిక సేవితునకు
సుజ్ఞానిక సేవితునకు
సుజ్ఞానికిబాలకురికిసోమేశునకు౯॥

వ॥ భక్తిశ్రద్ధానిబద్ధ బుద్ధిపూర్వకంబుగా ననేక సాష్టాంగదండప్రణామంబులాచరించి జన్మసాఫల్యంబుగా నాచెప్పంబూనిన బసవపురాణంబను మహాప్రబంధంబునకు గథానుసంధానం బెట్టిదనిన.

కథా ప్రారంభము

ఉ॥ శ్రీగిరిజాసహాయశశిశేఖరచిత్తవశంవ్రతిక్షమ
భ్మాగతకేళిగేహమయగహ్వరపూగముశంభుశాంభవ
యోగదశాప్రకాశకరణాత్మ ఘనాంఘ్రి సరోజచిహ్నభూ
భాగమురాజితాగమజభక్తసురాగముచెప్పనొప్పగు౯॥

వ॥ వెండియు॥

చ॥ సురగణసేవ్యమబ్ధిపు చుంబితశేఖరపల్లవస్థగిం
బరమసితేతరద్యుతి పిథాసురమాశ్రితసర్వమంగళం
బురుచిరభద్రనాగ పరిభూషితభూతముసై నిశేశ్వరుం
బురహరుబోల్చుచు౯రజిత భూధరమీధరచెప్పనొప్పగు౯॥

ఉ॥ మారవిరోధి యందనుప మన్యుడుభృంగియునందిగొల్వనీ
హారధరాత్మజాసహితుడై కొలువున్నెడసంగరుక్శర।
న్నారదుడైన నారదుడు నవ్యగతింజనుదెంచియంగముల్
ధారుణిమోవమొక్కి కరతామరసంబులుమౌళినిల్పుచుఁ॥

క॥ నిలిచిసమయంబెరింగిస
కలలోకస్థితులుమిగులగానబడంగా।
బలుకురతినున్ననారదు
తలపెరిగిపినాకపాణిదయదులకింపఁ

ఉ॥ వెన్నెలగాయకంటి నరవిందజసంభవుచూచెసంబయా
సన్నయెరింగి స్వీయ పతిసస్మృతిసమ్మునిహస్తసంజ్ఞడా।
యన్నియమించెయాత్మ సమయజ్ఞతకీశ్వరునిచ్చమెచ్చబ
ల్కెన్నిజదంతకాంతులు వికీర్ణములై సభనిండబర్వగఁ॥

॥శా॥ పుత్రానారదనీవుగన్న భువనోద్భూతాద్భుతశ్రేణిక
త్నైత్రాశోత్రతవిభూషమ్రోలసభివణింపంచగంగావ్యవై।
చిత్రంబొప్పగబల్కుమన్నయెడ రాజేవోద్భవత్పుత్రుడ
చ్ఛాత్రానందముకందళింపబలికెఁ క్షోణీంద్రజాజానితోఁ॥

॥తే॥ ఆవధరింపుమువిన్నపంబద్రిజేశ
లోకములనెల్లసీభక్తిలోకజెడక।
జరుగునెప్పటియట్లవిస్పష్టమగుచు
రీతిలేకున్నయదియిష్టభూతలమున॥

॥సీ॥ నిత్యశివాచారనిష్ఠాగరిష్ఠులైన పలుకరుగొందరుభక్తులతోడ
లోకప్రపంచంబులోగొందరుండియు లోకబోధనలకులోనుగారు।
మరికొందరానందమగ్నులై యున్నారు ధరకుమార్పడితమ్ముదారుమరచి
సద్భక్తియుక్తులైనజనులకుపొడచూ పకున్నారుగొందరసూసమతులు॥

||తే|| గానమీభక్తియేర్పాటుగానబడక
వడ్డు పెరుగునుగలి పెనవడువుదోచి।
యున్నయదిదానిధరణిపైనుద్ధరింప
సమయమిదిదృష్టములుప్రత్యయములుచూపి॥

వ|| అట్లైన మానవులడెందంబులగల సందియంబుడిందుపడు గురులింగ జంగమస్థలంబులు దత్ప్రసాద పాదోదకప్రభావంబులు దెలివిబొంద నప్పుడ మిగలసకలభక్తజనంబులుదావక భక్తిసంపత్తి జంబునచూరలం దేలుదురుగావున దేవ నీవు భూలోకంబునకునవతరింపవలయునన్న వినియన్నలిన సంభవునకు సభవుండిట్లనియె॥

||ఉ|| నాకునునందికేశునకు నారద వేరొకయింతలేదు వి
న్నాకరుణాకరుఁడాధరణి కన్పెడసుజ్వలభక్తియుక్తిభూ।
లోకవులోకులెల్లచిర లోకసుఖప్రదజన్మదుఃఖలుం
టాకమదయ్యభక్తికి నొపంబడిచందుఁడురెందుమోక్షముల్॥

||చ|| ఆసవినికేలుమోడ్చికుభరాత్మజపల్కు హృదీశనందికే
శునకునునీకుభిన్న దశచొప్పదకుండుటభక్తదేహివై।
వినుతికినెక్కియుండుటగొ వేరనిమిత్తముగల్గొనాకు
జయ్యనవెరిగింపయ్యహృదయంబునబమ్మిననందియంబఱా॥

నందికేశ్వరునిచరిత్ర

||క|| ఈరీతినగజబల్కన।
నారాబధరుండునారదాదులువినవి
స్తారముగనందికేశ్వరు
చారిత్రము చెప్పదొడగెసతిముదమురలన్॥

॥తే॥ సందికినినాకునించుక సందులేమి
శక్తి దేహుండనగుటనబరగునట్లు।
గాకయతనికినాకునైక్యంబువేరె
కలదుచెప్పెదవినుముదత్కారణంబు॥

॥ఉ॥ ఆదిశిలాదుడన్ముని కులాగ్రణియుగ్రపునిష్టతోడపు
త్రోదయకాంక్ష శ్రీగిరి సముజ్జ్వలనైరుతిభూమిగందమూ।
లాదులుసంబుజాహిత వదాహితదీప్తులజాఠరాగ్ని పెం
పైదగజేయుచా తప మహానతిచేసెత్రికోటివర్షముల్॥

॥తే॥ వంతయావంతలేకయావంతశిలయ
తనకునాహారముగ చేసికొనియతండు।
పెక్కుకోట్లువర్షంబులు పెద్దనిష్ఠ
మక్కుదక్కకయుండెనమ్మక్కయనగ॥

॥క॥ ఉర్వీతపమిట్లు సేయగ
బర్వినరతనతని కేను ప్రత్యక్షంబై।
గుర్వనురాగముచూపితి
చార్వంగశర్వర్యధీశ భాసురపటనా॥

॥ఉ॥ ఆమునియప్డునన్నుముదమందుచుగన్గొనిమ్రొక్కిలేచినూ
తామిమముఖా ఇలామర వరప్రదశంకరశర్వపార్వతీ।
కోమలదేహాపిమ్యదుపగూహనమోహనగేహయంచుహృ
త్ప్రేమమెలర్పనిట్లు వినుతింపశిలాదునకిట్లుబల్కితిన్॥

ఉ॥ ఇష్టమునీకునెయ్యది మునీశ్వరదప్పకజెప్పుమయ్యది
స్పష్టముగాగనీనియమశక్తికిమెచ్చితినాగజీవదు।
త్కృష్టుడుదచ్చిలాదుడటు దీనవచోగతిబల్కెదద్దయా
విష్టదనైతినొండొ కటివేడుటనాకువివేకపాకమే॥

క॥ జననుగాని హరా మీ
యానతిగలుగంగ వెరవకడిగెదమదిలో।
మానకగోరుదు భక్త్యస
మానుండగుసుతుఁ భవత్సమానుంబడయన్॥

క॥ అనవినిముని మనమునబెస
గొనుయాకాంక్షా ప్రిదీర్పగొనకొనియేను।
న్ననెరింగిమరియునతడి
ట్లనివినుతింపుచుఁ పుండరీకాక్షపాకరవదనా॥

తే॥ నీవునాకిచ్చుసుతుఁడునీదుభక్తి
లోననణువైనఁగడమైనమానకేను।
వాని తలద్రుంచివైతునియ్యానవాని
కర్థమైనీవువచ్చిననైనవిడువ॥

క॥ ఏగోరినట్టితత్సుతు
నీగూడినయేనినాసగుమిట్లిచ్చుటకుఁ।
లోగెదవేనియుగ్రకృన
నేగుమునీయిచ్చువరములేనొండొల్లన్॥

వ॥ అని యిట్లువిన్నవించిన శిలాదుని సముచితభక్తియుక్తి కేనుసుప్రమో
దించి యతనియభిమతంబు సఫలంబుచేయ నుద్యోగించి॥

ఉ॥ స్వర్గముకన్నమున్న సురసంయమిముఖ్యులులేనినాడునై
సర్గికమాముఖాంశమున సంభవమొందినశ్రీవృషంబునఁ।
న్మార్గముజూపుచుఁ త్రిభువనంబులఁ గుమ్మరుధమ్మరూపమై
దుర్గతిపాతభీతభవదూననగమున్న జమ్మృష్టషష్టమై॥

సీ॥ కృతవేళనదిభూమిజతురంఘ్రులజరించు త్రేతమూఁడడుగుల క్షితి మెలఁగు
ద్వాపరంబునఁ బమిలపై మోపు గలియుగంబున నొక్కఁ గాల నిలుచు
ధర్మంబుదానౌటతనపాదచారంబు యుగయుగంబులవారికొప్పఁజెప్ప
వెండిది య్యశంభుండనాఁ బొగడొందియాత్మవాహనమైన యీశ్వరుండు॥

తే॥ ప్రమథముఖ్యుండు గోకులపతియునైన
యాదివృషభేశుఁ జూచి యిట్లంటినిశి।
లాదునకు నందికేశ్వరుండనఁగఁ బుట్టి
వలయు నీవటుగాకున్న దెలియ వినుము॥

క॥ ఏనైన బుట్టి వలయుం
గానివరంబిచ్చిదప్పఁగా నేరను బో।
ధానూనాత్మ నినుదక్కం
గాన శిలాదునకు బుత్త్రుఁగా నియమింపన్॥

చ॥ కమలదళాక్షి యమ్ముని శిఖామణి బుత్రుబవిత్రగోత్రుమ
త్సమయశుఁ గామినొల్లమి నిజంబని బల్కిన మాత్రనాత్మలో।
బ్రమదమునొందినందియును భవ్యసమాఖ్యద్వితీయశంభుఁడు
త్తముఁడు జనించె యోనిజతదక్కి ధరిత్రిశిలాదుబుత్రుఁడై॥

ఉ॥ ఎట్టివిచిత్రమో సరసిజేక్షణ యుక్షకులేశుఁడీక్షితిన్
బుట్టఁగ దోడుదోడు తను బుట్టె మదియ్యపదాబ్జభక్తి దా।
బుట్టకమున్న బుట్టె మది పూర్వమహత్వవిచింత యట్టియా
పట్టికి బాలుదద్వసుధ భవ్య గురుజ్ఞతలెన్నియన్నఁగన్॥

తే॥ మరియు వేదాంతసూక్తిమర్మములు దొక్క
బలుకులాదిశివాచారపరతవృత్తి।
గాన మెలఁగుచు తత్పాదకమలములకు
ననయము హృదంతరంగమత్యతనిష్ఠ॥

ఉ॥ చింతయొకింతలేక శిశుసింహముపారెడుయేరులందు పే।
మంతపుగాదయుగ్మములనత్యనురక్తిని గంతదఘ్నపా।
దోంతరసీమనిల్పివిగుతా ర్థవముక్తుడునై చెలంగుచుఁ
సంతసమందిసంతతము సంయమిసేసెదపంబునయ్యడః॥

క॥ గ్రీష్మమునసతతడుచతుర
ర్చిత ప్రన్మధ్యమునదలధరిత్రినిలిపిదా।
నోష్మగమాగమములడచివి
భీష్మగతిఁ దివికిబాధభిసములనెత్తుఁ॥

తే॥ తలచువారలదెంపంబుదాపశిద
బలుకునోళ్లనులకబకబగులుచుండ।
జూడరెప్పలసురక్కుచుండ
నందియొనరించెదపమువిన్నందియపుడు॥

చ॥ ధరణివడంకెగ్రంకె ఖరధాముడువారధులింకెనష్టది
క్కులటుల్రొగ్గెమగ్ల సహిరచ్చపరాజముమేనుస్రగ్గెనం।
బరమిలమీదవ్రాలె నుడుపంక్తులు వాయువుదూలెనగ్నివి
స్ఫురణముమాఱ్ఱెపీఠె బలసూదన లోకముఖోర్ధ్వలోకముల్॥

క॥ వెండియునాశాశిఖల
గుండియలం దిగులుబొచ్చి గోపతిశాఙాల్।
పండెతపుకనుచుబట్టుగ
నుండరగడునోడివచ్చిరుపు మూరడకుఁ

ఉ॥ మిక్కిలిభీతిభ్రొక్కి పరమేష్టిముఖుల్ దలలన్కరాబ్జముల్
జిక్కగజేసియిట్లు నుతి సేసిరినన్ను సుహాస్త్రవిక్రమ।
ధిక్కరుణాతిచండిమ తృతీయవిలోచనదేవదేవమా
దిక్కటుజూడుమంచు పరిదేవనముల్ తమలోననాగుచుఁ॥

ఉ॥ శంకరభక్తవాంఛిత వశంకర పంకజపత్రనేనేత్ర
త్రాంకితపాదపంకజ నిరంకకళాపకళాపగంధవ।
త్కుంకుమపంక సంకలిత కుధ్రసుతాకుచకుంభికుంభకూ
లంకషదోర్ద్వయాంతర జలంధర సింధురమానమదఁనా॥

సీ॥ అనినన్ను వినుతించునచ్యుత ప్రముఖులగనికన్నుగవనవ్వికమలనయన
బలికితినిట్లని భ్రాంతిమానసులార యింతసంతాపింపనేలమీకు।
నందికేశ్వరు దారుణపుతపోనిష్టకు వెరచివేవచ్చుటవెట్టితనము
గాక యాతడు ఫలాకాంక్షమైనిమముల్ సలుపనేరెంచవశంభుమూర్తిఁ॥

తే॥ సిరికైననుగైకొన్న శ్రీపనీప
దంబువాణీపనీపనిదలపడతడు।
జూడజూడంగ సురిగెడుసురపతిత్వ।
మాసనేయడతండు శచీసతీప॥

క॥ మీపదవులు యననేటికి।
నాపదసద్భక్తిగానినాపదమైనఁ।
జేపట్టడతడునమ్ముం
డీపట్టునవట్టిశంకలేమిటికింకఁ॥

క॥ అనిపలికి హిమనగాత్మజ
వనరుహనేత్రాది దివిజవరులకునానం।
దినిసగఁ నిష్టదెలుపన
తనికదకేగితినియతిది తద్దయుగొలువఁ॥

ఉ॥ ముంగలనున్ననన్ను గనిముప్పిరిగొన్నముదంబుతోదసా
ష్టాంగనమస్కృతుల్ సలిపి యంకురితాంగరుహార్భృతైనుతిం।
పంగదొడంగెనిట్లని సుపర్వులపూర్వతడీయదివ్యహా
క్సంగతికిచ్చమెచ్చగగబిసప్రసవోల్లసదాస్యమండలా

వ॥ లయగ్రాహి

చ॥ అక్షయకృపోక్షితకటాక్షనిజవీక్షణ శిఖిక్షితపలక్షకమలాక్షనుతదేవా
వాధ్యక్షశరదక్షహసనక్షయసుశిక్షితమహేక్షితనవక్షణనభక్షుభితదింఖ
ద్రాక్షసపురక్షరణదక్షపరిరక్షితవిచక్షణయధోక్షభవచ్ఛక్షురురుభాసం।
దక్షనిజమోక్షకరణక్షకరణశమపదాక్షరవిలక్షణషడక్షరమయాక్షితివిదూర

క॥ ఈవిధివినుతింపగగని
వేవలసిన వరములిత్తు వేడుమటన్నన్।
దేవాళులువిననమ్మని
నావలగనుగొనుచులిశైనగుజిగురిత్తన్॥

క॥ నిన్నగనుగొంటిమణివర
మెన్నంగా నొందుగల్గునెనాకభవా।
పెన్నిధిసన్నిధినుండగ
మన్ననడుగ బోవుహీనమతులుంగలరే॥

క॥ పదవులగిడవులనేనొ
ల్లదయాపరవినుమునాతలపుదమ్మిభవ।
త్పదమలభక్తిజలింపక
బదిలంబై యున్న యదియపదివేల్వరముల్॥

చ॥ అనవినియార్ద్రచిత్తమాత్మగతిహత్తిచలింపకయుండగౌగిటన్
బెనగొనజేసినందికి నభీష్టవిశిష్టములియ్యభక్తిగో।
ట్బునకరుణించితద్వరవపుస్సుఖసంగతరాంక్షనాడు
వాహనముగజేసికొంటి వికచాంబురుహాననయమ్మహాత్మనన్॥

వ॥ మఱియునమ్మహాత్ముండు తొంటికాలంబున నాద్రివృషభాకారంబున మదియ్యవాహనంబగుట యతనికిదేటపరచి యపూర్వసర్వజ్ఞత్వంబుతో దంగూడ ప్రమధగణాధిపత్యంబు నిత్యంబుగామెచ్చియిచ్చితినప్పుడు॥

ఉ॥ అంతటకంతుమాతృధరుడంతటధాతసురాధినాధుడ
ల్లంతటదేవతానివాహ మంతటనంతటఁజాగిమ్రొక్కి శ్రు।
త్యంతవచోమచర్చికల నందరునర్థినుతింపతద్భయ
భ్రాంతియడంగబల్కెఁదిగ్మపారసమానసమాచరింపగన్॥

తే॥ అతడుతపమాచరించుటనటనంది
మండలంబనబరగెభూమండలమున।
నందుచరియింపుచుండెడినఖిలజీవ
సంతతులకిత్తుమోక్షంబుపారసాక్షి॥

ఉ॥ నందిమహత్వమంతయు వినంజదువన్లిఖియింపగల్గునా।
స్పందవిశుద్ధబుద్ధియువచశ్చయసిద్ధియుభక్తివృద్ధియుం।
చందనగంధినాగిరిజ సంతసమందుచునందిజూచిబా
లేందుకళాకలాపునకు నిట్లుబల్కెనుమోడ్పుగేలుతోన్॥

ఉ॥ ఈయనఘత్వమీచరితమింతనిరంతరభక్తిచింతయా
సోయగమీప్రభావిభవ శోభనమీసుకృతంబునీమహా।
పాయమునీవిచక్షణత భాసురకీర్తియునిట్టిమూర్తియుం।
గాయజువైరియవ్వరికిఁగల్గునెనీదయలేనివారికిన్॥

గీ॥ నీనిజాంశంబుగాకున్న నిన్నుగనుట
నగునెనీతోడనైక్యంబునగుటగలదె।
యనుచునగ్గించుగిరిరాజతనయవినగ
నారదునితోడబల్కెబినాకపాణి॥

శా॥ వింటేనారదనంది కేశునికథా విఖ్యాతినామౌనిము
ఖ్యుంటింబేర్కొనిదేవదేవయహిరాడ్గ్రైవేయనీసత్కృపన్।
పింటిన్మండనసంగసందియుసమావిర్భూతహృన్మోదముల్
నంటన్భక్తియుహర్షబాష్పములనన్నుఁయుక్తహస్తాబ్జుడై॥

'నందికేశ్వరుని భూలోకంబునజన్మింపహరుండానతిచ్చుట'

సీ॥ వినుతించునందికేశునికనుసన్న చేసన్న దయబిల్చిచెన్ను మెఱయ
తనునిముఖాలప్రసాదముకృపజేసియిట్లనియెనంచిశసర్వార్థసమితి
ప్రమథముఖ్యులకును బార్వతీసతికిని జెప్పె మునీకాదిజెప్పినటుల
నీకతంబునకానిలోకంబులందెల్ల నిగిభక్తి బథమనియెగుగణడదు
గానమానవలోకంబుకదకునేగి
నాదుసద్భక్తియచ్చటబాదుగొల్ప
వలయుబసవన్నయను పేరసలఘుమహిమ
భక్తలోకహితార్థమీవనిదలంప॥

వ॥ అట్లైనభూలోకంబున నమోఘాసామాన్యంబైన నీద్వితీయ్యాశంఋత్వం
బును నభూతపూర్వపరత్వంబును బ్రవ్యక్తంబైయుండునటుల జేయు
మని హరుండానతిచ్చినవిని.

ఉ॥ అప్పుడునందికేల్మోగిచి యాపరమేశ్వరుతోడనిట్లనెం
జెప్పినయాడిగంబు లెడ సేయక జేకొనియున్నవాడని
ట్లొప్పగజెప్పనేమిటికి సూర్యవిలోచనయందునుండినం
దప్పనదేమినీదు దయదప్పక యుండినచాలునెప్పుడున్॥

క॥ ఇందున్ననేమి వెసజని
యందుండిననేమినీపదాంబుజయుగళం
బందెయునికి సారనియం
సందిబబుడవినియతనిమిషసంభాషలను ॥

క॥ ముదమందిహరుడునందీ
బడమునిధరకనిపినిన్ను బాయను జూమ్మి
మొదలగురుడనగుచుచిదా
స్పదుజేయుచుబ్రాణదేహభరితుడనగుదున్ ॥

క॥ జంగమరూపముఁబూనిని
నుంగూడిచెరింతునీమనోభీష్టంబుల్
చెంగిచెడకుండనెప్డున
నుంగదియగ జేసుకొనినినుంగృపదెల్పున్॥

క॥ నాప్రాణముప్రాణములగు
నాప్రమధులప్రాణమైననందీశ్వరనీ।
నాప్రాణములేకమగుట
కేప్రత్యయచయములేటికినెఱుగఁగ॥

మ॥ అనితన్మ్నారదబల్కు శంకరునకుఁ సాష్టాంగవందప్రణా
మనికాయంబొనరించిహస్తయుగముఁ మస్తలింనిల్పియే।
బనివిందుంతరకంచుతత్ప్రిమథ విభ్రాజిష్ణునీశుఁడామ్రో
వనజస్థాపితుజేసినందిధరకు న్వచ్చెన్నరుల్ మెచ్చఁగ॥

వ॥ అంత నిక్కడ.

మండంగి మాదిరాజుకథ

సీ॥ తోయంబుసురనదీతోయంబులచ్చటి శిలలెల్లలింగమూర్తులుదలంప
మానవోత్తములెల్లమౌనులమొత్తము తరువులెల్లనుగల్పతరువులరయ।
లీలవిహారంబులోలియజ్ఞక్రియల్ యిచ్చాభుజక్రియాయాశ్వరార్చ
ణావధానంబెన్ననానక్తియసమాధి సతతంబుబల్కుభాషణములెల్ల
జపముగానుండుటయెముక్తిసంగమంబు
సంగమచ్చటమహిమలెన్నంగదరమె
నట్టిశ్రీగిరిపదమటనమరుచుండు
మేటిసంపదబొదలికకర్నాడకంబు॥

క॥ ఆకర్నాటకమహితులసు
ధీకర్నాటకమహీక్షితిశ్యారంభా।
లోకజనకౌతుకముసై
నాకమవనితవతరించెనాజెలువొందన్॥

గీ॥ అట్టికన్నడదేశమధ్యంబునందు
నవనియువతిసురుకుచాగ్రహార
యనుటనగ్రహారాఖ్యదనరుచున్నుఘట మెఱయు
బరగుశ్రీహింగుళేశ్వరభాగవాటి॥

ఉ॥ ఖండశశాంకశేఖరున ఖండమహత్త్వమేతానియాత్మ వే
రొండుదలంపడెన్నడుపయోజభవాన్వయదుగ్ధవాధిచం
ద్రుండుదురత్యయోరుభవ దోషవిదూరమనఃప్రచారుడై
మండెగమాదిరాజుగుణమండితపండితుడొప్పునప్పురిన్॥

క॥ ఆతనితరుణిజగద్వి
ఖ్యాతాభవభక్తియుక్తిఘనపాతివ్ర
త్యాతతసువ్రతధర్మా
న్వితయగుచుమాదమాంబనెగడెధరిత్రిన్॥

సీ॥ పతికిమారాడకబలికించునాత్మెఱుసన్నదమ్ములగన్నసంతకన్న
తోడికోడండ్రతోగూడిపేదఁగ్రాజరించు బంధులబ్రోచుదాత్సర్యమునను
సుమతులనెన్నడుగాన గేలిచూడదు పాతివ్రతలగన్నభక్తిసేయు
నాకొన్నయతిథులకన్నదానములిడు దాసులబనిగొనుదోసమెరిగి
యత్తమామలసేవ లాసక్తిసేయు
నైరమునసేమినొచ్చినసహరబలుక
దుప్పుతోతాల్మిదినింటనుండనిచ్చు
మంగళద్రవ్యరాజినేమరకబూను॥

మ॥ నిలువెల్లంగృపబల్కులెల్లనిజముల్ నేమంబులెల్లంబ్రప
ద్ధిలుసత్సేవలుశైవులెల్లపతిలంప్రీతిక్రియాధీనముల్
తలపెల్లంవరధర్మసమ్మతముచిత్తంబబ్రమత్తంబుభూ
స్థలిమాదాంబకుసీదువత్తురేషమ్ష్మాకాంతలేకాంతలున్॥

కం॥ కులమునురూపునుగుణమును
గలకాంతలలోనమున్నుగానెన్నబడం।
గలకంతికిసంతతియుం
గలుగకయెడపడియెగొంతకాలముదాకన్

ఉ॥ మత్ప్రతికూలజాలచయముక్తతకాత్మవిహీదమందిదీ
మత్ప్రతిపాద్యమాసనియమంబుననోములనోముభూవరు।
జ్ఞత్ప్రమదాయకోత్తమతనూభవలాభములేమిపుత్రసం
పత్ప్రదమేవ్రతంబోయని మాన్యులవేడుసదైన్యవక్త్రయై॥

గీ॥ ఇవ్విధంబునసుతుగోరిపువ్వుబోణి
తలపురంజిల్లపెద్దలువలికిరిట్లు।
నందినోమినతప్పదునందనాప్తి
యనినవినిమాదమాంబనోమునకుదొడగి॥

మాదమాంబ నందినోము నోచుట

సీ॥ పసపుమేననలందిపన్నీరుగలిపిన శీతాంబువులనుసుస్నాతయగుచు
కురులనుతడియార్చికూడజేతనమర్చి కీలుగంటటుపైనిగీలుకొలిపి।
పండువెన్నెలడాలుబారబట్టగజాలు వెలిపట్టుకటితటినలవరించి
మణిమయాభరణముల్మట్టువన్నెయగాగ దత్తదంగంబులదాపుకొలిపి
భస్మరుద్రాక్షలును బూనిభవదనజ్ఞ
కడుపుచల్లంగకొడుకులకన్నయట్టి
వృద్ధసతిదేవతులుతనవెంటరాగ
నందిగుడికేగెశుభసూచకములుగనుచూ

మ॥ చనిమాదాంబికనందికేశుగని సంశ్రద్ధంబుగాప్రముక్తిక్రమ
జ్ఞనసత్కృత్యముదీర్చిగంధమునసక్షయ్యాక్షతశ్రేణివు।
ష్పనికాయంబునసందమైమునుగపూజంజేసిధూపాదులిచ్చిని
వేదించిమహేశవారమువ్రతశ్రీలాభమోహంబునన్॥

గీ॥ సోమవారంబు మొదలుగా సొరిదినవది
సంబులును నోమిదశమిదినంబునందు।
మాదమాంబ తనిదుసంపదకు నధిక
మైనపూజలుగావింపనాత్మ దలచి

సీ॥ పంచామృతము నిండ పడ్డించి పిమ్మట జిడ్డువోగోష్టంబు షేకమొసగి
సనఘటంబుల నించి సనుగంధ జలముల నభిషేకములనించి యంగకముల।
దడియొత్తి మెత్తనదడిమంపువలువతో నిగుడించి పైపట్టు నెరికిగట్టి
కర్పూరకస్తూరికాకుంకుమాంకిత గంధంబు వెట్టి నక్షతలు వెట్టి॥

తే॥ పువ్వుదండలు సందిపైబొగడ నేసి
స్వర్ణకృతఫాలపట్టికా కర్ణఖురవి।
షాణకింకిణికాదులక్షీణదత్త
దంగములనిలిపి ధూపదీపాంగమొసగి॥

చ॥ పులగము పాదు జేసి నెయిబోసి గుడంబిడి దానిచుట్టు సం
వెలసిన పక్వశాకములు వ్యంజనసుమంజులభాద్యరాసులుం।
బలుచని జున్ను బాయసము బండ్లును దేనెయు బంచదారయుం
గొలదికి మీరబెట్టె సతిగోకులభర్తకు నారగింపగన్॥

గీ॥ నంది కేశునకదినట్లు నందివాహు
భక్తులకునెల్ల నారగింపంగబెట్టి।
దక్షిణలతోడ కర్ణమాత్రలను హస్త
మాత్రలను నిచ్చె సతియతిమాత్రభక్తి॥

క॥ ఈరీతి నంచె నోమిచ
రారాధన జేసి మాదమాంబకుమారా।
దారోద్భవాశదనమది
శ్రీ దేవగ నందినిట్లు ప్రీతి నుతించెన్॥

సీ॥ నందేననందీశనవనందినాథబాలేందుకళాధరుడెక్కు గిబ్బ
సర్వజ్ఞశాశ్వతసత్యస్వరూపయఖర్వమూర్తిద్వితీయశర్వయనమ
రోమకూపవిశిష్టధూమపుణ్యశరణ్య పార్వతీశశిధరప్రమథగణ్య
నాయన్ననాతండ్రినామనోంబుజహంస నాయాలరేచనాప్రాణపథము॥

తే॥ నిన్నుబోలిననుచరిత్రునినిరఘగాత్రు
పుత్రుదయనాకునిమ్ముతత్పుత్రునీదు
పేరుబెట్టుకనోరాడబిలచిపెనచి
పుత్రవతినౌదుకీర్తికిపాత్రనౌదు॥

మాదమాంబ నందీశ్వరునిప్రసాదంబు నోంచుట

చ॥ అనుచునుతింపనందిప్రియమందిప్రసాదముమాదమాంబకుఁ
జనులుగనుంగొనంగనుని సర్గపుమచ్చికనిచ్చినన్।
నరుహనేత్రినేత్రముల వక్షమునక్షరతిహత్తినాత్తికా
ప్పనధరియించియేగె శుభముల్గనుచున్నిజగేహసీమకుఁ॥

గీ॥ మాదమాంబయుమండంగిమాదిరాజు
యింటికేతెంచియుండి రెప్పంటికంటె
నధికమగువేడ్కమదిదులుకాడుచుండ
నంతనిజనందికేశుడిట్లనిదలంచె॥

మాదమాంబ గర్భంబుదాల్చుట

క॥ హరుపంపునశక్త్యార్థము
ధరపైజన్మింపనాకుతరియిదియోసుం
దరియునుతనపుత్రునిగా
స్థిరమతివరమడిగెగోర్కె దీరెనునాకుఁ॥

వ॥ అనితద్గర్భంబుప్రవేశింప.

క॥ నెలమసలెకమలనయనకు
బలుచనితనులతికెప్రీలఁబాఱెనుచెక్కుల్।
వెలిజెందిపండువెన్నెల
తళుకులనినదొడగెతనువుతత్సమయమునన్॥ 185

సీ॥ అమృతాంశుదమనాంశయతివగర్భంబున నిలచెనానాటికిఁబొలుపుదప్పె
భక్తిరుచిజ్ఞుండుబాలికకడుపున బరగెనారుచులెల్లనరుచులయ్యె
హరుకీర్తిమూర్తియైయతివెడెందంబున వెలసెనామైదీగెబలుచబారె
శీలవంతుడుకుక్షిజెల్లగాభవిపాక మొల్లదోనాగనెక్కిళ్లుబుట్టె॥ 186

తే॥ తెరవసుతురాకకునునోరుతెరచెనాగ
నావలింతలుదరుచయ్యెనభవమూర్తి।
లోననిడుకొనిసతిదృఢధ్యాననిష్ఠ
మెరసెనాకన్నుగవనిద్రదొరగదయ్యె॥ 187

గీ॥ నీలగళమూర్తిసతిమేననిలచినాగ
చూచుకంబులునలుపెక్కెసుదతిచనుము
ఘనునిరెండవశంభులోఁగావిసకతన
ఘనతతనకబ్బెనాపెద్దతనముదాల్చె॥ 188

క॥ నడుమువడియదగెవళులే
ర్పడనయ్యేకడునేరువునబడిపయ్యెనొదిటె।
గడచెనపమాసములుచ
ప్పుడుచేయకబాలుడపుడుభోగివిభూషన్ ది 189

క॥ పదినిల్చిముదితగర్భము
సదమలలింగస్వరూపసంఖ్యానసహం।
స్పదముగపద్మాసనము
బదిలపరచిభూతసిద్ధిపరుడై మరియున్॥ 190

సీ॥ కదపనూకుచును పకము బారజల్లిన భంగి నోయగ్ని బొసంగపరచె
బూదియు రాజదు పొగయదు మఱి దానుచక్కగా ముట్టించెనొక్క దివియ।
చూడదీ ప్తిదానున్న సూమందిరంబెల్ల లోకప్పుదప్పక లోనగాల్చె
యిలరాలు మోపక నీలీలతల్లుల నలయించుచు బ్రబలుగలరెయందు॥ 191

గీ॥ ననుచు వెరచి శాస్త్రవాప్తుబుత నతము
యుంచ్లనుంచ నోడియెట్టకేని
జనగి చొచ్చిరట్టి సనయంబున సుగర్భ
మందునున్న శిశువు చందమునను॥ 192

క॥ నాలుగు రేకుల సలుపగు
నాకముగటి చిను ప్తనాగము వేగన్।
మేలుకొను జేసి చిత్తము
నాత్రయసంగమము సాటించి దగన్॥ 193

గీ॥ ఆరునాలుగు నిరు సీరారు బడియు
నాదు రేకులర నలంబులన పుఱించి।
రెండు రేకుల వెలు వారు యుండరీవ
మందు దను నిల్పి సచ్చిదానందుడగుచు॥ 194

వ॥ యిట్లు అధోముఖంబులగు షట్కమలంబులు గ్రమక్రమంబున నుద్దీపంబు
లై యుండం గని అఖండధనుర్దండమండితంబైన విపశ్చిద్గమ్యంబగు
పశ్చిమమార్గంబు గొంబట్టిన యనాహతనాదంబునకు జొచ్చి మేరుశృం
గంబు ద్రొక్కి నిక్కి నటమీద నూర్ధ్వముఖంబైన సహస్రారకమలం
బధోముఖంబుగా గాంచుకొని దిప్పుం దద్దళాంతరవ్యోమ చంద్రబింబ
సుధారసపూరంబున నంటలుచు నలీలోలుండై పరంజ్యోతిస్స్వరూపం
బగు వెలుంగును విశ్వంబెల్ల వెలుంగింపుచు దానును పలుకు రాబొమ్మ
గర్భంబునం బొదగట్టినట్టి దపసిభావంబున నవ్వేలది నలరారు గర్భం
బునను నిర్వేద్యశివధ్యానానుభావంబున నిర్వికల్పుండును నిరామయుం
డును నగుచు మూడువత్సరంబులుండె నప్పుడు॥ 195

ఉ॥ దుర్భరగర్భభారమున దూలుచుతొంటివృషాధినాథుసం
తర్పవనంబుజొచ్చి మదినాటిన నొవ్వగ్రమ్మొక్క్రదుగ్యగా।
విర్భవదశ్రుపూరయయి వేసటతోనిటుబల్కె కేతకీ
గర్భసగర్భ్యకాంతియుగ కార్యమృగేక్షణనందిముందటన్॥ 196

ఉ॥ కామితవస్తుకాంక్షగల కామినినోమిననోములన్నియుం
వేములగంతనీమరుగు వేగమెజొచ్చితిమెచ్చితీవునే।
లామితిలేనిభావమున లాపరజేసెదనెట్టులోర్తునీ
కేమనివిన్నవింతు వృషభేశ్వరమామకశౌహృదవ్యథన్॥ 197

గీ॥ పుణ్యవతులైనసతులెల్లభూతలమున
నెన్నతొమ్మిదిమోచికంద్రన్నసతుల।
నల్లనల్లనమూడేడులయ్యెనకట
కన్నుమొకమేరుపడదునాగర్భమునకు॥ 198

ఉ॥ కర్కశిగర్భమట్లు నసుగానిలుబెట్టెదుగానిజూడుబా
లార్కసమానసూనుగనుస త్తైరగె త్తరిగానరాదు।నా।
కోర్కెలుదీర్చుటెల్ల వినుకుక్షిభరంబడగించుటేశుతో
దర్కగజేంద్రసంహరణ తక్కనకోరికె లొల్లనెవ్వియున్॥ 199

వ॥ అనియిట్లు నందికేశు దూరికగ్రాతాహయైయతివ గర్భభారంబున దూరం
బునడవ నోడి యాడాడనిలచి తోడినెడలజాడ తనతోడగూడినడచు
జేడియలచే దండలుగైకొనుచుమందగమనంబున ధనమందిరంబుజొచ్చె
నచ్చెలులు మచ్చికలొనర్చె శీతలోపచారంబునబభ్రాంతియడపుచుండ
నలినామోద మేదురంబగు మృదుపుష్ప శయ్యాతలంబునమేనుజేర్చి
నమర్చినచెక్కుల నక్కున చందనచర్చిచలమిర్చి భపత్త్రావృంతంబు
లన జాతశీతపోత వాతంబులను సొగయుచుండ కొందొకసేపునకు
కన్నులకునిద్రయాసన్నంబయ్యెడ॥ 200

(*మాదమాంబకు స్వప్నంబున నందిసాక్షాత్కరించుట,*)

మ॥ కలవోలేక కలకంఠకంఠికిమహూషస్వామిగాజంగమో
జ్వలవేషంబుధరించివచ్చిపలికెం వామాక్షినీ కేలనే।
గలుగంమానసతాపమున్వగయుసీ గర్భంబులోనున్నని
శ్చలచిత్తుండుమహానుభావుడుసుమీ సత్యంబుమున్మాటికిన్॥ 201

గీ॥ ఆదివృషభంబుపిదపశిలాదసుతుడు
నైననందేనుసీగర్భమందు నుండి।
యవతరించెనుభక్తిహితార్థబుద్ధి
నవునునాతనిబూనియిట్లడలనేలా॥ 202

క॥ వుట్టెడునుతుబసవని పే
ర్పెట్టుముభవనివహరిపులపింఛమణంగం।
గొట్టుముగట్టుముమరినీ
బట్టికిశ్రేయోధిరాజ్యపట్టముతరుణీ॥ 203

చ॥ అనికలలోనసందెయిటు లానతియిచ్చినమచ్చకంఠిగ
క్కునతెలివివొందినద్దెసలకుంనిజదృష్టులుజొన్పనెవ్వరుం।
గనపడకున్న నన్ను దయగావగనందియేగుదెంచె.నా
జనిసఫలత్వమొందె యనిసంతసమొందెనమందవైఖరిన్॥ 204

క॥ చెలులుతన చుట్టుచుట్టున
దలగకవినుచుండగాయథార్థతవాచా।
విలసనమున నలరంగా
నలివేణివచింపుచుండెనాసమయమునన్- 205

గీ॥ నాతిహృదయంబునందున్ననందిహృదయ
కమలమధ్యగతంబైనవిమలతత్వ।
మతనిబోధించెనిట్లనియవనిభర్త
హితవుగాబనివినుటశ్రుతియె నీకు॥ 206

శ్రీబసవావతారఘట్టము

క॥ ఆనవిని గ్రక్కున సాష్టాం
గనమస్కృతులాచరించి కరములు మౌళిం।
బెనఁగొల్పి యట్లజననీ
ఘనగర్భము సుతుడు వెడలఁగా నయ్యెడ దపుఁ॥ 207

క॥ ఆతనిలో నున్న పరం
జ్యోతిస్స్వరూపంబు శివుడు సోమగురుతోఁ।
పేతుడగుచు నచటికవుడ
యే తెంచెను విపులభాష వేషవహింపఁ॥ 208

వ॥ అట్లధోఁదయకాలంబు సండతనిలోనుండి వచ్చినయద్దెంద మౌళీ
యబ్బాలుసంగంబున సాంగంబుగా లింగసాహిత్యంబొనర్చి పిచ్చె సే
నత్తపసి వచ్చిపోయినత్రోవ యచ్చువడకచ్చటిజనంబు లిచ్చలనచ్చెరు
వంది యుండిరప్పుడు॥ 209

సీ॥ దంతపఙ్క్త్యుద్భూతధాళధళ్యంబులు వైదుతద్యుతులనువమ్ము సేయ
రాగికుండలములునై గనగ్యంబులు గండఫాళికలపైనిండిబర్వ।
ఆకర్ణదీర్ఘదృక్చాకచక్యంబులు కరుణారసాసారసరణిజూప
ఫాలస్థలన్యస్తభస్మపుండ్రంబులు ధాగధగ్యంబులుదాపుకొలుప॥ 210

గీ॥ విడిచి మార్చడగట్టినజడలనడుము
మృదునిచందంబు నెదమోపమేసగలయ।
గ్రాలురుద్రాక్షములుదాల్చి కక్షమునవి
భూతిభస్త్రికధరియించి కాలిమీర॥ 211

క॥ ఒకచేత గొడుగు సుఖరియొం
దొక చేబెత్తంబుగలయనొత్తినడాలుం।
వికసిల్లుబవిరిగడ్డము
ప్రకటింపుచు గురుడు హరునిభావముదోపఁ॥ 212

క॥ వేవచ్చియెదుటనెలకొని
కేవలకృపతోడమండిగెయమాదిమహీ।
దేవునిదేవిగనుంగొని
యావనరుహనేత్రితోడనపడిట్లనియెఁ॥ 213

శా॥ యిల్లీకప్పటిసంగమేశ్వరము నందేమర్తితోనుందుమో
పుల్లాబ్జాక్షిణిమాదనాంహ్వాయుడనై బొల్పొందుటంజేసియే।
నెల్లప్పుంబడివాయనాసుతుడుసుమ్మీయిమ్మహాభావ్యుడో
తల్లిశోకహితార్థమైబరగు నిద్ధాత్రిఁభవత్పుత్రుడై॥ 214

క॥ నానందనుజూడగమది
నానందముగడలుకొనగనరుదెంచితినా।
యానసుమీబిద్ధకులిం
గానర్పితమేమియిడినలికులవేణీ॥ 215

గీ॥ పద్మదళనేత్రిపీనికిభవభవముల
నేనుగురుడఋమీయనియానతిచ్చి।
యంతనంతర్హితుండయ్యెనచటిజనము
లితడెహరుడనికొనియాడిరటసుతుండు॥ 216

ఉ॥ కోటిరవిప్రకాశముల గుందగజేయగనత్తనూప్రభా
ఝూటముతోగుమారుడిల జన్మమునొందినమాత్రమత్యఁహ్రు।
త్కోటరమోహతామసము తోడనెనై నతమంబుబాసెన
ప్పాటసతీపతుల్నయన పర్వముగాసుతుజూచిపొంగుచుఁ॥ 217

వ॥ అప్పుడప్పురంబునంగల సకలభక్తులంబిలిపించి భక్తియుక్తంబుగా సాష్టాంగదండంబులాచరించి యర్హసింహాసనాసీనులం గావించి విభూతి విద్యంబులర్పించి దత్పాదప్రక్షాళిత బవిత్రజలంబులం బుత్రగాత్రం బుగడిగి భక్తనివహ స్పృష్టనిస్పృష్టభస్మంబు తిలకంబుగానెలకొల్పిమైనిండంజిలికించి పంచమహావాద్యంబులు దంచితధ్వానంబులభూనభోంతరాళంబుల

గీలింప నాదంపతులు సంపదకనురూపంబగు సొంపుఔెంపనక్కుమారు
నకు బసవడను నసదృశనామంబునిడిరప్పాపండు॥ 218

సీ॥ వెనుకచీకటియుంచదనకేమికళలను చూపు చొప్పనదీపంబుజూచినవ్వి
సన్నుతలింగప్రసాదమగ్నతనూని యున్నట్లుచన్నానియూరకుండు।
శివసుఖామృతమునుచేతిలోగొనుమాట్కి హస్తయుగంబొగినారగించు
శంభుపాదధ్యానశక్తిజొక్కినరీతినొక్కొక్కతఱివెరగొందియుండు॥ 219

గీ॥ దుచ్ఛసంసృతిదుప్పలదూలమోలు
విధముదోపగజేతులువిచ్చియాడు।
బ్రబలమాయాబరిపంచంబువాయదన్ను
జూడపాదంబులల్లార్చియాడుమరియు॥ 220

సీ॥ శివునిపంపుననువచ్చినపనిదడవయ్యె ననియుల్కు
గఱినుల్కుదనకుదాన
భవువాదనానందబాష్పముల్ దొరగువై ఖరిగన్నునవనీరుదొరగనేడ్చు।
భవునిబోధకుచుదిదవిలియాలించెడు ననువుననెడనెడసాలకించు
భక్తులయడుగులబడిమొరల్ బెట్టెడు బొలుపుననిలబడిబోరగిల్లు॥ 221

గీ॥ మరుగుబడ్డట్టిశివభక్తిమార్గముదల
యెత్తులాగునధరదలయెత్తియాడు।
నర్ధిబద్మాసనాభ్యాసమలవరించు
నొప్పుచొప్పడియుండగూర్చుండియాడు॥ 222

సీ॥ భవునివాహనసప్పషభంబు దానసనుబుద్ధి దోపుచుండగనేలదొంగియాడు
వీరమాహేశ్వరాచారంబుప్రోకయై నిలిచెనానొయ్యొయ్యనిలుచుచుండు।
ప్రతిభతోనాదిమార్గంబుదప్పకనుండ నడుగిడుగతిదప్పటడుగులిడును
శివుని బేర్కొనికంఠసీమగద్గదికదా నలరెనాఁబొక్కుపల్కులువదించు॥

గీ॥ బల్లిదులుజూడమాశివభక్తులనుచు
గెల్లువారెడుక్రియబారునల్లనల్ల।
నంతనతనికిసమకూడెనాటప్రాయ
మప్పుడతడయ్యెసతతలింగార్చకుండు॥ 224

వ॥ మరియు నట్లుబాల్యంబు లౌల్యంబునంగడిపి బుద్ధియెరుగు వేజరులం
బ్రాయంబుప్రాపించి శివభక్తులనెల్ల శివుండుకాదలంకు సర్వజ్ఞుండగు
ద్వితీయశంభుమూర్తిగావున సర్వవిద్యావిలాసంబులు సహజంబులై
పొటిల్లెనప్పుడు॥ 225

(*బసవేశ్వరుడు వుపనయన మక్కరలేదనుట,*)

ఉ॥ శిష్టవిచారపారగతజెందెనుమండిగమాదిరాజుగ
ర్వాష్టకమందుబుత్రివడుగాప్తులుమిత్రిలుమెచ్చగోవిదో।
దిష్టవరిష్టలగ్నమున దీర్పగనున్నెదతండ్రిగాంచివి
స్పష్టవచోమచర్చికల బాలుడుబల్కెనుభక్తిశీలుడై॥ 226

క॥ మృదుగోల్చియుజడమతివై
వడుగనిచిడుముడిపడంగవచ్చునెగురుగా।
మృదునిననిశంబుగోరియు
వెదగునరులగురునిజేయవినియముగాదె॥ 227

సీ॥ గతపూర్వజన్మ దుష్కర్మనిద్విజుచేతయారూఢపాదిత్యమదియరాదె
నిర్మలగురుకృపానిర్మితునకుకర్మ జన్మత్వముజఘన్యసరణిగాదె।
గురుపదద్వితయార్చకుండయ్యుహవ్యగ్ని దగ్ధంబుసేయుటదప్పుగాదె
పంచాక్షరీమంత్రపరుడయ్యునన్యమంత్రావళుల్ దొడుగుటయఘముగాదె॥ 228

గీ॥ శంభుభక్తులకెత్తుహస్తములుభక్తి
హీనులగుత్రాటమాలలకెత్తబోగ।
మాలలిటుగాకశివభక్తిమార్గమగునె
మరియుజెప్పెదవినుధరామరవరేణ్యా॥ 229

చ॥ అమితఫలప్రదాభవ పదార్చలకార్మికపాకరాజిదు
ష్టముగ జేసి మించి భ్రమితుండయి పూర్వకర్మపాశముల్
ద్రిమలగ యుండ నెంటి కొసదేకు వయూలదెఖాసిత త్రిపుం
డ్రముఖశివైకలాంఛను డొదంబకనేద్పు నేత్రుద్రము ప్రకుడ॥ 230

క॥ నీరిక్కిద్రాటికి జారని
వీరశివాచారదీక్షవిగతోభయక
ర్మారంభు నన్నుగర్మపు
వారాశిని ముంచనెట్లు వగచెదు తండ్రీ॥ 231

క॥ కన్నులగానక నిటబస
వన్న కువదుగెట్లు సేయునట బ్రహ్మశిరో
కృన్ని జగణవంశోద్భవు
జన్నెసన్నుదండ్రి బ్రహ్మజాతం జేయఁ॥ 232

వ॥ మఱియు జాతిగోత్రాతీత సద్గురుకరుణోదర సంజాత జాతిగోత్రక్రియా
క్రియ నెట్లు జేసెద పదియునుంగాక కులరహితుండగు యంబికాసహితు
శరణున కెయ్యది వర్ణంబని నిర్ణయించుచు నింతగాలంబయ్యె నంతరం
గంబున సంయుహంత్రుడ క్తిసర్గంబావంతయు సంతరించనిపావం
బున మదనులాపంబులు ధవడగ్నిప్రాయు ప్రవాహప్రదీపంబులై యున్న
యవి యట్లుండనిమ్మింత నుండి పడుగిడు సనుపట్టిగొడిమెల కొదంబ
రచు వెతంపసుడు సెలుసెంటుని నిసనాదిసనిగి సనయునసునయింపుచు
మఱియు నిట్లనియె॥ 233

చ॥ విను బసవన్న విప్రులకు వేదములం బడియారు కర్మముల్
వినబడుగాన నందొకటి లెక్కకు తక్కువగాకయుండ జే
సిన సతదగ్రజోత్తముడు సేయుమిసీ చుడుగాన వానికే
సినను విరోధమే శివ వశీకృతిచింద లపోసి చూడుమా॥ 231

సీ॥ మందిరుద్రగణంబునందిముఖంబాది నడువంగద ీనుపనయనమునకు
మునుపుళర్ధుడెదైవమని తారకబ్రహ్మమయమైన ప్రణవంబుమంత్రమాత
వినుమట్లకాకపట్టినపాత్రమజుబుట్టి బెట్టనసూత్రముల్ భిమపణులు
పాలాశదండంబుపద్మాక్షు క్రోలెమ్ము పంచశిఖల్ జటాపంచకంబు॥ 235

గీ॥ చారుకృష్ణాజినంబుగజాజినంబు
నొసలిమేధావిమన్మథ భసితమిదిపి।
నాకిబిక్షాటసమునాటినటనగాని
వేరెయొండనితలపవినుకుమారా॥ 236

క॥ ఈవేషముబూనకభూ
దేవుడుగానేరదెద్దితెరగై నమహా
దేవునిభక్తికివెలితియే
భావింపవుగాకబాలభావముకతనన్॥ 237

ఉ॥ కానకగన్నబట్టివని గ్రక్కునధిక్కరణంబు సేయకి
మ్మైనొడబాటు సేసినను మైకొననేరవునీవిధంబువై।
మానుసులించుకేనెరుగ గ్రక్కున నిన్వెలి సేతురప్డునీ
తోనొడగూడ మాకులము ద్రుంగగ జేసికొనంగబోలునే॥ 238

క॥ కులదీపకుడగుతనయుడు
గలిగెన్మేలయ్యెననగ గటకటకొడుకా।
కులనాశకుండవై మా
కులమునకున్ మొదల మొదలిగుద్దలికొం డే॥ 239

వ॥ కావుననీభక్తియునీవుపడ్డట్లుపడుము కడుపునబుట్టిన పట్టివిగావున వలసి
నంతయు వింత సేయక చెప్పితి మింతనుండి మాకునీకునుంబనిలేదని
నైష్ఠార్యంబులు దోపంబలికినవి బసవండు దండ్రికిట్లనియె॥ 240

చ॥ పలికెదుమాటిమాటికిని బ్రాహ్మ్యము భక్తిపదంబుగా మదిన్
దలచెదుగాక వేఱెయొక దర్శనమయ్యెనె బ్రాహ్మ్యమందునం।
దుల గురుమంత్రదైవత విధుల్ వివిధంబులు ధ్యానధారణా
కలనలు వేఱెవేఱెయటుగావున బ్రాహ్మ్యము భక్తిమార్గమే॥ 241

సీ॥ గాయత్రికగ్నిముఖము బ్రహ్మ శిరమాది రుద్రుండు శిఖ మాధవుండు హృదియు
వసువుల ప్రాణాదివాయుపంచకము యోని పర్ణముదెల్పు దానిగోత్ర।
మరయ సాంఖ్యాయనం బక్షరంబుల సంఖ్య యిరువదినాల్గు మూడెసగు పాద
ములు కుక్షులారు తలలు బాణసంఖ్యలు ననిజెప్పగాగమీయాజ్ఞికమున॥ 242

గీ॥ గాన శివభక్తికిని బ్రాహ్మ్యగతికి సకల
కర్మములు వేఱవేఱయౌ గాదొ ద్వైత।
మనగలేదెందు నదియు సాంఖ్యాయనోక్తి
దాని సాంఖ్యాయనుడు జెప్పె దద్గురుండు॥ 243

గీ॥ తాను సాంఖ్యాయనమతప్రధానకర్మ
జడుడు తత్ప్రోచ్యమానవిశ్వస్వరూప।
సహితబహుదేవతోపాస్తి సరణియైన
యట్టి గాయత్రి శివభక్తికనుమతంబె॥ 244

వ॥ మఱియు బ్రతిదిన కర్మానుసంధానంబగు గాయత్రీతంత్రంబునకు దైవంబులు నాచారంబులు జపంబులు విహితంబులుగావున సాక్షాన్మోక్షైకసాధనంబుగాదు వాదడుగుమదిమెట్టుండనిమ్ము షద్ధర్మనాతీతంబగు నగజాధినాథభక్తిమార్గంబు వినుము (విశ్వతశ్చక్షురుతవిశ్వతోముఖ విశ్వతోబాహు) వని శ్రుతినుతింప (నత్యతిష్ఠద్దశాంగుళం) బనశ్రుతుల నతిక్రమించి వెలుంగ ననాదిమధ్యనిధనంబు సచ్చిదానందకందంబగు శ్రీలింగమూర్తి యేదైవంబట్టి జగజ్జెట్టివేల్పు తేనిం జేపట్టి పంచంబుగావించుకొని తపముట్టికొల్చినట్టి భక్తులకు ముక్కంటి మూర్తి కరతలా

మలకంబు సేయుచు (నగురోరధికం) బనునిగమవచనంబు బొగడనెగడు సర్వాత్మస్వరూపుండు మానహితసద్గురుండు మంత్రం రాజంబునంబరగు షడక్షరియెమదీయమంత్రంబుజటాపటల భస్మరుద్రాక్షవిభూతి తత్వం బస్మదీయవేషంబుఘనవైరి పటల విటపిపాటనపటుకుఠారధారాయమానమానితాష్టాంగసంగతంబాత్మీయభక్తిపదంబే తదావరణపరిణతు జూచి సంతసె సకలపాపక్షయంబును మోక్షాంగనా పరిణయంబునుసగు నిది ఫలప్రాప్తి మాత్రంబు యిటమీద లింగసేవనోత్కృష్ట విశిష్టఫలమిట్టిట్టని వాక్రువ్వంధలంప దరముగాదుకావున జీవన్ముక్తికరంబగు భక్తియు బ్రాహ్మణ్యంబుఁవేరుగాని యీ రెంటికి నైకమత్యంబుయుక్తంబు గాదలంపకుమా॥ 245

గీ॥ కలవుషద్దర్శనములనగాధరిత్రి
గలసియుండునొకండొకండిలనెపుడును।
గానశివదర్శనము వేరెఘనతకెక్క
గానిజగత్కర్మపాశసంగతముగాదు॥ 246

క॥ రెండునుసమమనికొందరు
దుండగమునఁ గొవ్విపలుకుదురుదుర్మార్గుల్।
ఖండేందుధరునిభక్తుం
డొండుమతముదొడుగఁ నరకయూధమునఁబడుఁ॥ 247

క॥ అనిశ్చితులుబ్రమోయవినరే
వినియునునెట్లలవలుకవిప్రులకుదినం।
బునుదినకరదిక్పాలక
వనజాసనముఖుగొల్వవలయుఁవెలయుఁ॥ 248

క॥ కడువడిబ్రాహ్మణ్యముసద
విలియునుగొలిచిననుఁభక్తవిషయుఁడగుఁద్విజుం।
డిలభక్తుండగుభక్తున
కలవడునెట్లద్విజత్వమరయగవలదే॥ 249

గీ॥ చూతబీజంబుసుహిపెత్తుజాతిదప్పి
వేముగానేరగటులనువినుముసహజ।
లింగనిష్ఠుండుబ్రాహ్మణ్యసంగమాస
జేసిబహుదేవతాసేవజేసిచెడడు॥ 250

చ॥ కులసతియట్లనిశ్చలసకుందలక్రిందగుభక్తియుక్తిని
పుర్రిలతెరగెన్న వేశ్యగతిబొందుగసందిముఖాదికృత్యముల్।
సలిపియుశివవేషములుసన్నుతసీశ్వరమంత్రరాజముం
దెలిసియునేకనిష్టజననేరరుపౌరులపాపమెట్టిదో॥ 251

క॥ ఇలుపేల్పులనెడబాయుచు
బలువేల్పులగొలువదమకుచాటియెవ్యాసా।
దులశాపముప్రేరేపగ
దరమేసత్ఫలమునొందదపుసందముసుఁ॥ 252

ఉ॥ మాకొదబాటుగాశ్రుతిసమాహితమార్గమునిష్ఠజెప్పితిం
గాకభవత్సమాగమమెుకానొకయప్పుడునొల్లధాత్రిపై।
కాకులువెంచినంతకలకంఠముకూయునెకావుకావనఁ
మీకునుమాకునేమిపనిమిన్నకయుండుఁడుమీరుమీగతిఁ॥ 253

క॥ ఎక్కడితలిదండ్రులు
మీరెక్కడిబాంధవులుధర్మహీనులునాకుఁ।
దిక్కనుచెనయుసునారయ
ముక్కంటిగణములెయితరమూర్ఖులనొల్లన్ఁ॥ 254

క॥ పిన్నయ్యనాకుఁగక్కయ
చెన్నయ్యయుతండ్రితాతచేరమశంభుం।
జెన్నుగగొల్చుసభక్తుల
నన్నెలెడువారునాకునేడ్గడయయ్యా॥ 255

వ॥ ఇట్టివి పత్త్వంబులనేంబట్టియాడెదరేని మీరుమీయంతనుండుడయేను నాయంతనుండెదననిసహోదరియగుపద్మాంబయు దానును నచ్చోటనుండ రాదని కదలియ మంచగమనంబున ఫణిహారిమందిరంబునకు నరులువెరగంద నరుదెంచెనంత॥ 256

బసవన్న పెండ్లి మహోత్సవము

గీ॥ భాగినేయోపనయదిదృక్షాగతుండు
మాదమాంబికసయిదోడుమహితయశుడు।
బిజ్జలాధీశుబండారిప్రీతిబసవ
ధీరుగనుగొనియాబలదేవమంత్రి॥ 257

చ॥ భవికిదనూజనియ్యననిపట్టిననేమములెల్లనాతనూ
భవబసవన్నకైకొనినభాగ్యముబొమ్మనిమేనయల్లునిన్।
సవినయభంగిబెండ్లికిని సమ్మతిజేసితదాజ్ఞబట్టణ
స్థవరసుఖంబుగాశుభము సాటగబంపెనుమేటిభృత్యులన్॥ 258

వ॥ అట్లుచాటంబంచిన॥

సీ॥ కస్తూరివీధులగలయంగజల్లిరి ముంగిళ్లముత్యాలముగ్గులిడిరి
పందిళ్లనూత్నరంభస్తంభములగట్టి గద్దముల్దాపిరాడాడగలయ
బంగారుమేడలపైడికుండలుబెట్టి రందుకేతనములుపొందుపరచి
రంగడివీధులయందుక్రందుకొనంగతోరణంబులునిల్పిరూరమిగుల॥ 260

గీ॥ శోభనోల్బణమైయున్నసుభగమైన
మందిరంబునలంకరింపగజేసి।
పరమమాహేశ్వరార్చనావరవశాత్మ
డగుచుదనయాత్మజనులతోనాడెనిట్లు॥ 261

క॥ రండొంత యలవేగమపి
ల్వ్యుండెదురుసనుంత లెండులోపలికిటతో।
ద్రెండనిపండిసరతిని
ల్వ్యుండనికూర్చుండ జేయుడుత్సవయుతులై॥ 262

గీ॥ సంభ్రమంబునఁ జంగమస్వాములకును
సింహపీఠికలిడి వారి శ్రీపదములు।
గడగి పుష్పాంజలు నొసఁగి గంధధూప
దీపకాదు లొసగి భక్తి దీటుకొనగ॥ 263

వ॥ అమ్మహాత్ములకు విభూతివిద్యంబులర్పించి వారిసమ్ముఖంబునఁ సమ్మ
దంబొదవ నాపురంబునంగల సకలకవిగాయక వందిమాగధ నటీజ
నంబులం బిలుపించ వారలుం దారలెరింగిన తెరంగునం గోలాటంబు
గోలాహలకేళిక జోకలుజోకలం జెకకుండ నడుపుచుండి కొండుగడ శుద్ధ
సాళక సంకీర్ణంబుల నాలాపంబులా పాదించి తానమానంబులం జెవులకు
జవులుపుట్టం బాడుచుండి రొకపట్టున నెచ్చరికవరాకు జేయ బాంగు
భళాయని శబ్దాయమానంబుగా నుగ్గడింపుచుండిరిట్లు భక్తులు హర్ష
యుక్తులై పేరోలగంబుండి తములోన॥ 264

ఉ॥ భక్తిరసాభిషిక్తులయి బాడెడువారు పురాతనప్రథా
త్యుక్తవిశేషగీతగతి కుబ్బుచు నుబ్బుచు నాడువారు నా।
ద్యోక్తులవై దికోక్తులని యున్నతి సన్నుతి సేయువారు
దద్భక్తులగొల్వ గన్గొని ముదంబున మ్రొక్కుచు వారలుఁ॥ 264

క॥ ఈలీలనున్న భక్తుల
పాలికి బసవన్న వచ్చి పాదాంబువులఁ
దేలిదు కూలయుంగ బొగి
దాలిచిసితభసితదిగ్ధతనుడై పిదపఁ॥ 265

చ|| నుదుటత్రిపుండ్రరేఖలుమనోహరలీలధరించియౌవలఁ
మదిముదముంబ్రసాదకుసుమంబులుపూనిశరీరయష్టిజె
న్నొదవగనక్షమాలికెల సూసముగావహియించిమీదగే
లిదలుకుమెత్తఁ౦టె కటిలింగపసాయతమస్మలారముఁ|| 267

క|| ఆనందాశ్రులుదొరుగగ
మేనుసరోమాంచకముగమిన్నందగభ
క్తానూనపాదుకాతతి
దానంజేతసకుమిగులధన్యంబుగఁదా|| 268

వ|| అనియొడయలయడుగులపైబడి నమస్కరింపుచు తన యడుగులు వాడ
యలుగనకుండమడచివెనుకదాచిపుశమినప్పళించి తొడలపైమోచేతులిడి
మోడ్పుంగేలుతో కుంచితాంగుండై తన దొంటిరూపంబు దాల్చునోయన
ననిమిషుండై భక్తులంజూచుచు భక్తిశృంగార పారంగతుండై యున్న
బసవన్నంగన్నులారంజూచియేచినగతి బలదేవదండనాయకుండిట్లనియె 269

ఉ|| ధన్యుడనైతిదానని ముదంబుననెప్పుడుగంగమాంబయఁ
కన్యకదెచ్చిశంకరుగణంబులకుఁబ్రణమిల్లజేసియా|
మాన్యులయాజ్ఞనాబసవ నుంత్రికిబెండ్లియొనర్చెనన్యసా
మాన్యముగానిలగ్నమున మానవతీతతిశాసలొల్కఁగన్|| 270

గీ|| శంభుభక్తార్చనవివాహసత్క్రియలట
తదనుమతియెదలపముహూర్తంబునట్టి|
భక్తగణములసత్కృపాబలముఁటవి
చిత్రమదియనజనులువచించిరపుడు ||అదియెట్టిదనిన|| 271

క|| రక్కెవమునబ్రహ్మాండము
లొక్కటమనుపంగజేరవనోపినశరణు|
లెక్కింతురెఘనములుగా
దిక్కినగ్రహనివహచంద్రతారాబలముల్|| 272

వ॥ అనియిట్లు భక్తజనంబులాడుచుండ బసవండునిండువేడ్కఁ భక్తమండలి కభిమతార్థంబులొసంగి వసుధ సాష్టాంగదండప్రణామంబులాచరించి లేచి ముకుళితకరకనులుండగుచు మంజుభాషణములనిట్లనియె॥

బసవేశ్వరుండు నిజగురు దర్శనార్థంబు వెడలుట 273

శా॥ యిల్లీకప్పుడిసంగమేశ్వరము నందింపొంది మాసద్గురుం
డెల్లప్పుణ్ణవసియించుదత్పదయుగం బీక్షించిభావత్పద్భ్రా
గ్వాల్లభ్యంబువహించువాడసనుచుఁ గంగాంబకాత్మాగ్రజుల్
సల్లాపంబులొనర్చుచుఁ వెనుచనఁ సంతుష్టుడైయేగగఁ॥ఇట్లరుగనరుగ॥ 274

చ॥ బసవనమంత్రికన్నులకు బంధువజేసెనుదేశింకేంద్రుడిం
పెసగవసించుపట్టణ మహీశవిభూషణభక్తిభావనా।
భ్యసనసమాగతాఖిల దిగంతసద్భసితాక్షమాలికో
ల్లసదసమానజంగమ కులప్రతిపత్తియుయుక్తిభక్తియై॥ 275

ఉ॥ ఎంతమహాత్ముఁడొక్కొఁ బసవేశ్వరుడాపురిమూఁజ నాసగం
బంతటయుండియుందలప దాసతిసెమ్మదితత్పదిచద్ర్యాంధ్ర।
చింతనుజిహ్వదల్ స్తుతిని జేరిచరింపకయుండజేసిధీ
మంతులుగౌరవార్చన క్రమంబిదిబొమ్మనిసిచ్చమెచ్చగన్ఁ॥ 276

ఉ॥ అప్పురివైభవంబులు గులాధిపునంతటివానికైనవే
జెప్పనశక్యమన్న నురిజెప్పగవచ్చునెయేరులెల్లయు।
తాప్పరిపూర్ణులదుగ్ధలుసురాదుగ్ధలు తద్దనులెల్లభస్మపుం
గుప్పలుగోవులెల్ల సురగోవులునందులుకోడెలన్నియుఁ॥ 277

గీ॥ తరుచయంబెల్లరు ద్రాక్షతరుచయంబు
వనములెల్లకుసుమితోపవనములబల।
లందరునుదేవతాసుతులాడుమాట
లన్నియునుభక్తిపరిభాషలాపురమున॥ 278

ఉ॥ కల్లరియుంగృతఘ్నుడును గర్వియు గ్రోధియు దుర్మదాంధుడుం
బ్రల్లదుడుం బ్రహాసకుడు వ్రాత్యుడు లోభియు గాగడీడునుం।
జల్లరవెట్టు దిమ్మరియు జారుడు జోరుడు జాడికోరునూ।
రెల్లపరిభ్రమింప నొకదేనియు గానబడండు తత్పురిన్॥ 279

వ॥ అట్లొప్పు కప్పుడి సంగమేశ్వరునకు భక్తులెదుర్కొనజని యద్దేవదేవు మందిరాళంబుననిలిచి సాష్టాంగదండనమస్కారంబులాచరించి సముంచితపుశాణోక్తులఁ బ్రస్తుతించెనప్పుడు॥ 280

ఉ। పూర్యపుగౌరవాకృతియ పూర్వముగాధరియించి శిష్యదృ
క్పర్వముగాగనీశ్వరుడు గారము వెల్వడివచ్చి నభక్తిమై।
నుర్విపయిన్ వినమ్రడయి యూరకయున్న కుమారుగౌగిటన్
బర్వినవేడ్కజేర్చి తదభంగురభక్తికి మెచ్చి సట్లనెన్॥ 281

క॥ ఇచ్చకము గాదు వినుమిటు
వచ్చుచు బోవుచు జరించువారల చేనీ।
సచ్చరితము విని సంతస
మచ్చువడన్ దాల్తు నహరహము బసవన్నా॥ 282

సీ॥ గతకాలశివభక్తగణసమాదృతభక్తిమితిదప్పకుండగ మెలగవన్న
భస్మరుద్రాక్షముల్ భక్తిదాల్చినవారి శ్రీకంఠు గాజూడుమీకుమార।
శూలిభక్తాళి దుశ్శీలంబు గన్నను మేలుగాగైను మీకొమార
శత్రులైనను లింగసంగతులైరేని మిత్రులుకా జూడుమీకుమార॥ 283

గీ॥ పట్టినట్టి వ్రతంబు లేపట్టునందు
నించుకయు జారనీకుమీకుమార।
భక్తులెడ జాతిభేదంబు పట్టకునికి
మీరినట్టి పథంబు సుమీకుమారా॥ 284

క॥ ఆదిశివభక్తిపథమును
గాదనుదుర్జనులమృత్యుగతిబొరిగొనుమీ।
వేదోక్తభక్తిగతియి
మ్మేదినిపై వెలయజేయుమీబసవన్నా। 285

ఉ॥ చేర్పకుమీమనంబు శివశేషము గానిపదార్థమందుకం
దర్పనిఖారిచారి పరనారులమోములుగాంచికన్నుల।
ల్లార్పకుమీశివైక శరణావళిలోపలపంచకత్వముం
గూర్పకయుండుటేమిగుల గుర్వగుత్రోవసుమీకుమారకా॥ 286

ఉ॥ మెచ్చగజంగమంబుగనుమీతనుగాబసవన్న నిత్యముం
దచ్చరణంబశేషమును దత్వరతింగొనుమీనుతింపుమీ।
తచ్చరితంబునావికకు ధన్యతజెందక మోసబోకుమీ
చిచ్చరకంటిజోతికడ సేయునుబట్టినబాసదప్పినన్॥ 287

క॥ ధీమద్వరముమమరువకు
మీమదినెడకడరదలపునీమముసత్యం।
బేమాత్రమునెడపకుమీ
హేమాచలచాపుగొల్వుమీబసవన్నా॥ 288

క॥ అనిమృదుమధురోక్తులతన
తనయుబ్రబోధించినతడతని్బ్రముక్కులుగై।
కొనిగొంగిటజేర్చిముదం
బునగుడిలోజొచ్చితోంటిపోలుపునసుండెన్॥ 289

ఉ। అప్పడుజూచుచున్న జనులందరుసచ్చరుపందియుాతడే
తప్పదుసంగమేశ్వరుడు దానతనూజునకాత్మమార్గముం।
జొప్పడజెప్పిపోయి గుడిజొచ్చెనుక్రమ్మరగాకయున్నము
నిప్పరిసీతపస్వివసియింపగగందుమెమాటలేటికిన్॥ 290

సీ॥ సంగమేశునకెంపసద్భక్తుఁడో బసవన్న సంయమివేషమతిముదమున
నచ్చుగాదాదాల్చి యరుదెంచివాదించి యరుగువెక్రమ్మరసంగజారి।
యదిగారణంబుగానధినుతింపగజూడ నరుదయ్యెపుణ్యులమైతిమహిమ
యిట్టుండవలవదాపుట్టుపునకుఫలం బేట్లైనమనమున్ననేమిఫలము॥ 291

గీ॥ నల్లవో బసవన్న పినాకివాహ
యపురబసవయ్యలోకత్రయైకవంద్య।
చాంగరీబసవేశవిశాలకీర్తి
భళిరబసవకుమారసద్భక్తిసార॥ 292

చ॥ వనరుహనేత్రినిచ్చియును వస్త్రమొసంగియుబుత్త్రవండియు
స్తనకునిచెండియుఁ శివు మనంబలరించినతొల్లిభక్తులీ।
యనఘచరిత్రుడైన బసవన్ననిజస్థిరభక్తియుక్తిమై
బనిగొనుచున్నవాడభవుబట్టకబైటననుండజిత్రమో॥ 293

చ॥ అనిగొనియాడగాబసవ డగ్గుడిమంటపమధ్యభూమిభ
క్తనివహయుక్తుడై రతిత్రికాలములగ్గుమూర్తిగొల్చుచుఁ।
జనులశ్రుతీపుటంబులకు సారెకువిందువుగాగబాడుచుఁ
దినములుబుచ్చుచుండెను సుధీజనముల్దనుసన్నుతింపగఁ॥ 294

మహాస్రగ్ధర॥ బహిరంతఃపూర్ణబాస్వద్భసవసముద్రాప్రాణలింగప్రసాదా
వహపాత్రీభూతచేతో వశగతకరణవ్యాహృతిధ్వస్తమోహా।
ద్యహితోద్యద్యుష్ట్రవాదాష్యసనమదవికృత్యావిషట్కాశమేధా
మహిబాహోమాత్మజప్రేమముఖనిఖిలసన్మార్గవిఘ్నప్రపంచా॥ 295

క॥ బసవేశముఖప్రముఖ
ప్రసృమరమహాత్మయుక్తబసవపురాణా।
ద్యసమశ్రీగ్రంథనిబం
ధసమంజసవాగ్విలాసనవ్యవ్యాసా॥ 296

చామర॥ ధరాధరాత్మజాహృదళ ధామకోమలాయశా
సురాసురర్షగమ్యరమ్యశుద్ధబుద్ధిభూషణా।
చరాచరాత్మకప్రపంచసౌఖ్యదుఃఖమగ్నతా
హరాహరాపరావతారహారిభూరిసద్గుణా॥ 297

గద్య* ఇది శ్రీమత్పాలకురికి సోమేశ్వర ప్రసాదలబ్ధ
ప్రబంధనిబంధన శక్తియుక్త శ్రీపిడుపర్తి బసవ
నార్య సత్పుత్రకులపవిత్ర సోమనామధేయ శివ
కవిప్రణీతంబైన బసవపురాణంబనుమహా
ప్రబంధంబునందు ప్రథమాశ్వాసము
శ్రీసాంబసదాశివార్పణమస్తు.

✻ ★ ✻

శ్రీసదాశివాయనమః

బసవపురాణము - ద్వితీయాశ్వాసము

క॥ శ్రీమద్గురుకరనిర్మల
తామరసోద్భూతదేహదళితవిమోహా।
ధీమద్వందితసుగుణ
స్తోమోజ్జ్వలపాలకురికిసోమారాధ్యా॥ 298

గీ॥ దేవమున్నుమీరుద్విపదగావించిన
బసవచరితమేనుభవదనుజ్ఞ
బద్యహృద్యకావ్యభంగినానేర్చిన
యట్లువిన్నవింతువవధరింపు॥ 299

మ॥ ఆటకళ్యాణపురంబునందుబలదేవామాత్యుడాత్మాత్మజం
బటుభక్తింబసవన్నకియ్యబ్రమదుల్ భావంబులంగాంచియుఁ।
త్కటహర్షంబునబిల్వనంపజనుజోకఁశంకరైక్యంబుబొం
దుటయుఁబిజ్జలుడయ్యమాత్యమణిబంధుశ్రేణితోనిట్లనుఁ॥ 300

మ॥ కలడామీబలదేవధీమణినధికారంబుళాయంగన
త్యలఘుండాత్మజుడైననగ్రజనితుండైనఁహితుండైననా।
నలికస్థాపితహస్తులైపలికిరాక్ష్మాధీశుతోదేవమా
బలదేవాత్మజప్రాణభర్తగలదొప్పంజెప్పిరప్పించినఁ॥ 301

శా॥ నీరాజ్యంబుసమస్తమున్నిలుపన్నిరిద్రప్రభావుండుయో
షారత్నంబగుమాదమాంబికతపస్సంతానసస్యంబుగం।
ధీరోదారగుణుండువిద్విషవినిర్భేద్యుండువిద్యావయో
ధీరత్వోరునయాన్వితుండుబసవాధీశుండుపృథ్వీశ్వరా॥ 302

గీ॥ ఆతనిమహాత్మ్యమింతింతయనగవశమె
సకలజనులునెరుంగంగసంగమేశు।
దనకు ప్రత్యక్షముగజేసికొనియెనతడు
దగుభవద్రాజ్యమునకుప్రధానుజేయా॥ 303

బిజ్జలుడు బసవన్నను బిల్వనంపుట

చ॥ అనవినిసంతసిల్లిమనుజాధిపుడాతనిదోడితేరగా
దనహితమంత్రిపఙ్క్తి భటదంతిసమేతముగా బన్పవా।
రనుజనిసంగమేశ్వర గురుప్రఘణంబునగాంచిదీర్ఘదం
డనుతులు సేసినేర్చుననొడంబడనిట్లనిరమ్మహాత్ముతోఁ॥ 304

మ॥ పునరుద్భూతకరంబునై బరగు స్వర్భోగంబులైనఁ మహా
త్మునకుఁజీర్ణి కాకలెక్కగాకునికినేమున్నంగకార్యంబయ।
ట్లునుగాకీశ్వరభక్తియుక్తిరుచికిఁ లోకోపభోగంబునై
చునె యట్లయ్యుబరోపకారమగుటం జూవేమదభ్యర్థనల్॥ 305

ఉ॥ కావునమాదుప్రార్థనలు గైకొనిబిజ్జలురాజ్యరక్షణం
బీవువహింపరాజు ధరయేలెడునన్వచనంబగానియం।
గావలికెల్లనీవపతి వన్నియునేటికి రాజ్యపూజ్యసం
భావనకెల్లనీయవియ పట్టెడుకూటికిగర్తకర్తదా॥ 306

క॥ అనివిన్నవించుమంత్రుల
మనువులజేకొనుటభక్తమండలరక్షా।
ర్థనిజాగమనంబునకది
యనుకూలమకాదలంచియందరుగొలువఁ॥ 307

క॥ హరగణపరివృతుడైత
త్కరుణామృతవారిరాశిదాదేలుచునుం।
దరగతిబసవామాత్యుం
డరుదెంచుచునుండనంతనక్కడన్నపుడుఁ॥ 308

ఉ॥ అంచలవారిచేబసవడంతట నింతటపచ్చురాకరో
మాంచసమేతుడై వినినిజాలయముఁ బురముంబరిష్క్రియో।
దంచితభూముతై చెలగునట్లుగజేసియలంకృతాంగుడై
పంచవిధోరువాద్యములు బాయకనుండగజేసె వెండియుఁ॥ 309

ఉ॥ దంతిపదాతివీతి భటదండవతీప్రతివీరధీరసా
మంతపురోహితప్రతతి మాగధగాయకయూధపాదసం।
క్రాంతధరాతలంబదర గారతితోనెదురేగిగాంచియ
ల్లంతనవాహనంబుడిగియంఘ్రిచరుండయిపోయిముందరఁ 310

సీ॥ పరిహృతాహంకారు భక్తైకశృంగారు విశ్వామరాకారువిబుధచారు
లోకవిస్తారునలోకానుసారు జంగమగతవ్యాపారునమితసారు।
లింగగంభీరుగతాంగవికారు విమలశివాచారుద్రిమలవిదూరు
విరహితసంసారువీరావతారు దేవాచలనిభధీరుడప్రపూరు॥ 311

గీ॥ గలితసంస్కారుభక్తికఘనమయూరు
దమదనూకారుభసితరుద్రాక్షధారు।
గుణగణాధారుదుష్కృతకుజకుఠారు
హృద్గతోంకారుచర్చితశ్రీకుమారూ॥ 312

క॥ శూరుంజారుగుణాలం
కారున్వినయప్రచారుగతమోహారుఁ।
సారశివాచారుమహా
పాలుఁబిజ్జలుడుగాంచెబసవకుమారుఁ॥ 313

వ॥ కాంచి యుదంచితభక్తితాత్పర్యప్రియపూర్వకంబుగా తత్కాలోపచారంబులునిర్వర్తించి సంతుష్టుంజేసి కట్నాయత్నంబుగా బల్లనకట్టి ముందరబెట్టి తనపట్టంపుదేనుగపై నాజగట్టింబెట్టుకొని మహాంధసిందురంబు లేడున్నూరు పంద్రెండులక్షల బలవత్పదాతులుగొలువ పన్నిద్దరుప్రధానులకుం

బెస్నుద్దిగావించి యశేషరాజ్యధురంధరుంజేసి మానసోల్లాసంబుతో వసుమతీశ బసవేశులఁపురంబుఁ బ్రవేశించి రాజమార్గంబున నడతెంచునప్పుడు॥

బసవేశ్వరుని గజారూఢుంజేసి పురంబునకుదోడ్తెచ్చుట

రగడ॥ పుణ్యాంగనలును బురములగలిగిన—పణ్యాంగనలును బసవనిగనుగొన —
నలరుచువచ్చుచునతిశయమునగతి—లలినాడుదురాలాపములీగతి - వేడుక
జెరపకవినపినసన్నిట — గూడగరమ్మా కొమ్మ రోపిమ్మట — కాలిదొసగు
గాకమరలనేసన — నేలదొసగునేవచ్చినసన — యెవ్వరురాకుండేజనె
యెదనన —నవ్వనీవెంటనడచెడనేసన — నేరత మొకతెపునేగుమునీవన—
నీకాళ్లనెనేనిదొనడచెదనన — బతిగన్నను నినుబరపడెయునపుడు — బతి
బరచినగతిబడియెదనిప్పుడు — బసవనిజూచకవడతిరొపోసన—మసలక
ముసుగిడిమగువరొరమ్మన—దీక్షానిపోయినసోసమెయనుచును —సోకుము
కలకయిపొలతిరొయనుచును — దిక్కులఁజూడక తెరపరమ్మనుచు —
నెక్కడరవమేయింతినీకనుచు — పిడెబసవడు వెలదిరొయనుచును —
వాడెచూడుకులవర్ధనుడంచును — యిత్తరిసందడిచెందుగబదనుచు —
దత్తరపడకవేతరుణిరమ్మనుచు—గంటివెబసవునికమలాక్షియన— గంటి
నెమోక్షముగంటిగాకనుచు — జూచితిగదపదసుదతియటన్నను — జూచి
చూచిపోనుందనియనుచును — మచ్చికగనుగొనిమగుడెడివారలు —
హెచ్చినకట్లములిచ్చెడివారలు — శ్రీమెరయగతమచెలులునుదాముసు—
ప్రేమవిడియమన్నించెడివారును — నచటచ్చటపుష్పాంజలులిచ్చుచు—
ప్రచురంబుగనారతులిప్పించుచు — సందడికోర్వకసౌధాగ్రంబుల —
జెంగిదర్శనములుజేయుజనంబులు — పిరుహారనుచవేడ్కజనింపగ —
సొరెకుబసవేశ్వరుపినుతింపగ—రతినందొసత్రపోవుపలయగ - నరు
లకుడనుపనస్సులుదెలియగ—నలవదపందనుపోహ్యములును—బలిగొన
జాంగులకళాయసాతసులును — బాలసంగముందటలోడోనీధీరులు—ఆలన
నందికోలలపదిహారులు — సరసతనాడేపక్కజెజాడుచు — సడదముపై
కొలాటములాడుచు — నదునవాసుత్రిపురాంతకకొలువున ... వినతము

నాదెడునెలతలు చెలువున – బసిడిగీటలపాటలవారలు–పొసగ చెలువుల
గుపురిగలనారులు – జేరువబేరణిచెలగెడియింతులు – సౌరాష్ట్ర
మహేశ్వరగుడికాంతలు – నాడనాడనిలచాదెడిభామలు – గూడలి
సంగయకొలువునలేమలు – ననయము మెలపుననాదెడుబోటులు – జన
పతినాటకశాలవధూటులు – బటువగుతేజులఫౌజులపింగలి – జటు
లగతింజనుజనపతిముంగలి – గరులనెక్కి చనుగణమధ్యంబున–శిరము
నకరములు చేర్చి మ్రొక్కుచును – దరుచుమాణికపుతలువులతోడను –
కొరలుముత్యపుగొడుగులనీడను – నతమంత్రిశిరోనవరత్నంబుల–ప్రతి
బింబముగలపాదనఖంబుల – మిగులనొప్పగమీరినభద్రుసి–జగతిబొగ
డదగుసాక్షాద్రుద్రుని – భక్తివిహారువిబసవగుమారువి – భక్తిజాచితి
రెబసవగుమారుని – ననవుడు బసవనికందరుసమ్మతి – మునిమిడి
మ్రొక్కగముద్దియయొక్కతె – యలనాగరోయితదేసందీశుడు–చలియ
యీతదేశివసంకాశుడు – మగువయితనినెమాదాంబయుమును – మొగి
ఘనమగునోములచేబడసెను – తెరవయితదేబలదేవచమూపతి – నెరి
గూర్చినయీసీలవేణిపతి – జలజాక్షీతదేసంగయదేవుని – బలుకగ
జేసెనుభవదవతారుని – సతియీతదెబిజ్జలుచెనప్రతి – హితముగ
మన్ననలందినసుప్రత – యీతనిగనుగొను టేకన్నులఫల – మీతని
బొగడుటయేజిహ్వాకుఫల – మిట్టిమహాత్ముని నిప్పుడుగంటిమి – పుట్టు
వుసఫలముబొందెనుమంటిమి – యనివినుతులు సేయగవించునురతి –
ఘనపురవీధియుగడచియుభూపతి – నగరిసమీపమునకునేతేరగ –
జగతీతలపతిసంభ్రమమాడగ – బరిమితపరివృతపరిజనధీరుని – భరి
తవిచారునిబసవకుమారుని – ననఘునిదనభవనాంతరమునగై – కొని
చనిమణిమయమగుపీఠికపై – నొప్పగనునిచియథోచితములుదగ –
నొప్పగజేసెమహోన్నతిమీరగ – హస్తివాజివస్త్రాభరణములతి –
నిస్తులభక్తినివేదించియుపతి – దనపన్నిద్దరుదండేశులకును–ఘనునిగ
పట్టముగట్టి వేడుకను–బసవునికిట్టనుబల్లహుడింపుల – ననదృశనారా
జ్యమునకునాటల – పతులకునర్థప్రాణంబులకును – పతివైనన్నును
పాలింపుమునిను – నమ్మితివేయుననంబనిలేదని – బమ్మిన వేడుకబల్లి

కెడునృపుగని — సకలమోక్షరక్షకుడగునభవుని — కొకనినిబ్రోవగనో
వుడెంతపని — యరగొఱలేకిటహరగణకోటికి — వెఱచిబ్రతుకమిక
వేయుననేటికి — ధారుణీజనములదగబాలించెద — నీరధిమేరుగనిన్నే
లించెద — ననిబలికినబసవయ్యకునిచ్చిన—ఘనుడుంగరమునుగ్రమ్మర
నిచ్చిన — గొనినరపతివీడ్కొలుపువీడుకొని — యనఘుడుశివభక్తాళి
గూడుకొని — జనపతిరాజ్యముజక్కఁబెట్టుచును — ననుదినస్ఫురదై
శ్వర్యుడగుచును — లైంగికలీలాలసుబలసెఁ — జంగమభక్తవశంబున
వెలసెఁ॥ 315

క॥ ఆసచివాగ్రణిబహురా
జ్యాసక్తుండయ్యుఁజంగమాసక్తకళా।
నాసదృశాదరణంబులు
బాసలుగానుడువుపేరభక్తిఁ-యుక్తిఁ॥ 316

వ॥ అఁ యెయ్యదియనని॥ 317

గీ॥ చెలగిశివరాత్రినిత్యంబుసేయుబాస
భక్తులెల్లనుశివుడనుబాసభక్త।
జనులనెగ్గులుపట్టక జరగుబాస
భక్తులమెత్తిబలుకనిబాసమఱియు॥ 318

గీ॥ భర్గునైననునడుగనిభాసభక్తు
లడుగునర్థంబులెడపనియట్టిబాస।
భక్తులెడపంచసలులేనిబాసభక్తు
లేమివేడిననడుగిడికిచ్చుబాస॥ 319

గీ॥ తలపులకొలందిబలికెడుదండిబాస
పలికినట్టులనడిపెడుబాసపలికి।
బొంకిపోలిపోనిబాసయేవంకనైన
జలమువిడుపకజనుబాసజరుపునుచు॥ 320

గీ॥ దాసపరసతిపైదృష్టిబరుపకుండు
దాసపరధనములకాసబడకయుండు।
దాసపరనింద మెరయనిదాసమఱియు
దాసభర్గునిగొలిచెడదాసయనుచు॥ 321

గీ॥ పరులమర్మంబులొకపరిబలుకకుండు
దాసపరసమయంబులభంగపరుచు।
దాసపరవాదులనుభంగపరుచుదాస
భర్గదూషణవినకుండుదాసమరియు॥ 322

గీ॥ హరగణద్రవ్యమంటకుండలరుచుండు
దాసభక్తవశుండయుపరగుదాస।
భక్తులెట్లున్ననట్లునుబరగుజంగ
మాళిప్రాణలింగంబునునట్టిదాస॥ 323

గీ॥ పామరులవేడనొల్లనిదాసభవికి
మ్రొక్కకుండెడుదాసదుర్మోహులైన।
శివులకియ్యనిదాసదుర్భవభవాది
బాధలకగపడకుండెడుదాసమఱియు॥ 324

గీ॥ ఇంద్రియవిషయములకువెన్నీనిదాస
యమితశివభక్తిజరియించునట్టిదాస।
వేదచోదితభక్తిసంపాదనంబు
నాదిశైవంబునలరించునట్టిదాస॥ 325

క॥ శిరముట్టిదాసయునుశివ
శరణులకునుజేయుచుండుసద్దాసశివో।
విరహితమగునట్టియుశివ
శరణులకునుజేతులెత్తుసద్దాసమహిన్॥ 326

క॥ ముట్టి బట్టిన వెనుకను
మెట్టనిసద్భావాసధ మేదురమతియై।
యిట్టివ్రతములన్నియు నుడి
మట్టించెడిబాసవృషభమూర్తికిధరణిన్॥ 327

క॥ బసవేశ్వరుసచ్చరితము
బసవండేయెరుగుగాకపరమర్త్యులకున్।
వశమావాక్కునదలపగ
నశత్రగ్గిపునకునలవియౌనేకాదే॥ 328

సీ॥ పీకతోకట్టగంభీరతవెట్టిసారార్థంబుప్రోకజ్ఞానాగ్ని గాక
ప్రతినలగుండవిశృతభక్తిగండసువ్రతములపెంటమేల్కారులపెంట।
సత్యంబుకలనుప్రసాదంబుకొలనుసత్కృత్యంబుతావదుష్కృత్యమణప
వేదార్థములపాటివిద్యలకునుమేటి నాదంబుకోలుపినయముకీలు॥ 329

గీ॥ శాంతిసంపదనెలవునిశ్వపతినలపు
దాంతికలిమియనైశ్వరత్వంబుబలిమి।
నీతికోటవివేకంబునియతితేట
దయవసించెడునిల్లుభృత్యతతిజల్లు॥ 330

గీ॥ మఱియు తత్వంబుజాగసన్మహిమచేగ
సాధుసభచెన్నుసత్యైకసరణివెన్ను।
బసవలింగంబుకేవలభక్తిమూర్తి
వసగరాదనియందరుసభినుతింప॥ 331

శ్రీబసవేశ్వరదర్శనార్థము భక్తులరుదెంచుట

మ॥ వినియొక్కొక్కవ్రతంబుబట్టుకొని వేవేగందగేతెంచువా
రునుదాబట్టిననేమముల్ సడుపునారూఢప్రతిజ్ఞాండితం।
డనిదర్శింపగవచ్చువారలుబ్రబభావానూనసద్భక్తిభా
వనయోచూతమటంచువచ్చునిలసద్వైరాగ్యభాగ్యాఢ్యులున్॥ 332

చ॥ బసవనమంత్రిచేతను సపర్యలుగై కొను వేడ్కవచ్చుభ
క్తసముదయంబునాఘనునిగాంచినమాత్రసభక్తిగల్గునం।
చసదృశలీలవచ్చెదుమహాత్ములు నాబసవేశనామతీ
ర్థసలిలమాడవచ్చుజనులిద్దరలోవలనెందుజూచినన్॥ 333

సీ॥ కరితురగాందోళవరరథారూఢులైవన్నె కెక్కుమకుటవర్ధనులును
నఖిలాంగసంగరుద్రాక్షముద్రితులును విరచితవస్త్రోపవేష్టితోరు।
జాటజూటులునుకక్షకరస్థగళభాగయుత్తమాంగప్రముఖోరుచారు
పదవినందలిముగ్ధబాలేందుధరులునుసన్నుతావృతులనుసంయములును॥

గీ॥ సకలభవిపాకవర్జితాచారయుతులు
భవిసహవాససంసర్గభాషణాది
విరహితులునీశ్వరధ్యానవిశ్రుతులును
వసుధబసవన్నఁజూడంగవచ్చువారు॥ 335

క॥ లింగంవిలీనేంద్రియులును
లింగాంగవివేకయుతులులీలాధృతనా।
నాంగులునేక వేషులు
సంగనబసవన్నజూడజనుదెంచుఘనుల్॥ 336

వ॥ తదనంతరంబ సంబంధసుస్థితియందు నునిచి నియమాదికనిష్ఠాపరులకు ప్రియవస్తు సందోహంబులర్పించియుంచ నియమించి వినవక బస వండు సద్భక్తిధాజ్యపూజ్యస్థితింజేయు సమయంబున॥ 337

మ॥ రసవంతంబులుగాగనోధనపదార్థంబుల్ ప్రదికాలంబులన్
బసవాధీశుడుబోనగావెచలసంపన్భక్ష్యముల్ గొంచువా।
రసతీగేహములందేయుండుపిటమారధ్వంసిభక్తాళిసం
ఖ్యసహస్రంబులునాల్గుమూడులన నన్నంబెట్టువర్ణంబుగన్॥ 338

వ॥ అని భక్తులాశ్చర్యంబునొంది యానందింప రుద్రాక్షముద్రితు లాదిగా గల సకలశశికళాధరుభక్తుల నిష్టార్థసంతుష్టులంజేయుచుండె నట్టియెడ॥ 339

చ॥ బసవకృపాకరోదరజ పావన విగ్రహుడక్క నాగమాం
బసుతుడు భక్తియుక్తిరసప్రాణపదంబగువాడు దేశికో
క్తసరణిషట్స్థలంబులను దప్పకయుండగగన్నధన్యుడీ
వసుమతిలోనచెన్నబసవండునుతింపనొప్పునేప్పుడుఁ॥ 340

ఉ॥ లింగమయాఖిలాంగుడురులింగగతాత్మమనః ప్రవృత్తిని
స్సంగుడుజంగమప్రియుడు సారగుణాభరణుండుసత్కృపా
సంగపదాంతరంగుడరిషట్కనికృంతనశాలిశీలుడు
తుంగపురాతనాచరణధుర్యుడవార్యుడు వేదవేదియుఁ॥ 341

ఉ॥ త్యక్తశుభాశుభక్రియుడప్రాప్తపుసర్వవిభ్రముండుని
ర్ణిక్తశివైక్యమర్మదరరీకృతజంగమలింగభక్తిస
ద్భక్తకృతప్రమోదుడనుభావిసదాబసవేశదేశికా
సక్తమనస్కుడై యతనిసచ్చరణంబులుభక్తినిత్యముఁ॥ 342

క॥ సేవింపుచుగొనియాడుచు
భావింపుచుహర్షబాష్పపరివృతదృగ్గ్రా
జీవుండై జీవగుణము
బోవిడిచిపరాత్మనిష్ఠబొంగుచునుండుఁ॥ 443

క॥ స్వప్రాణలింగలింగియు
తత్ప్రాణద్వితయనిరదనిపుణియుమనో
జ్ఞప్రాదుర్భవదనుభవ
ధీప్రాప్తుండగుచుసన్నుతింపగవెలయుఁ॥ 344

చ॥ రమణపిపీలికాపనచరద్భయసీతినతిక్రమించికా
కమధురసత్ఫలంబుగతిఁగ్రక్కుననముక్తతఁజెందిగౌరవాం।
ప్రమమహితభక్తిసారహితకిల్బిషగుహ్యతమఃప్రసాదబో
గమునసపారవశ్యముసగ్రాలుచుసోలుచునుండెవెండియుఁ॥ 345

గీ॥ లింగదేవుండప్రాణంబులింగజంగ
మత్ప్రసాదప్రపూరంబునసుశరీర।
మమలతరభక్తినియమంబుహరగణాసు
భవసుఖంబుధనముచెన్నబసవన్నకునూ॥ 346

క॥ శివునకుప్రాణంబగుచును
సవిశేషత్రివిధశేషసద్రుచియగుచుం।
బ్రవిమలజంగమభక్తికి
నివాసమగుచుఁ శుభైకనిలయంబగుచుఁ॥ 347

మ॥ అతివాఙ్మానసశంభుతత్త్వగతిపర్యాలోచనాసక్తిని
ర్జితునస్తోక వివేకుఁజన్న బసవేశుంబ్రస్తుతింపంగనే।
రితరంబేతదుదారభక్తివిధి స్వశ్రీదేశికేంద్రుండుద
త్ప్రతిభావైభవమాతఁడుఁదెలియుదుర్దాంతాత్మయోగంబుఁ॥ 348

ఉ॥ గాయకకోటులున్నటులు గావ్యకళావిదులుఁరసజ్ఞులుఁ
న్యాయనయాదివాదులును సాంగకవేదవేదాంతవేద్యులుఁ।
ధీయుతమంత్రులుఁబసవ ధీమణిగన్నొనరాగభూతలం
బాయతితోడదొడ్డ గెదపయ్యెఁగనానుతికెక్కెఢిక్కలిఁ॥ 359

వ॥ ఇట్లు భక్తులసనుదెంచుమార్గంబుల కస్తూరిసలికిన విస్తారవితర్దికలపై రంగుమీరక్రొత్తముత్యంపు రంగవల్లులబెడంగును ముఖశమకుట మణిముక్తాఫలాది భూరితోరణ స్తంభంబులసంభారంబులును-సందడిగొను నందీసమేతకేతనంబుల సంఘాతంబులును-సస్తోపవ్యాసహస్తాకృతిగ్రాలు ప్రాతపురాణ బంధబంధంబుసందంబును-నుడుపథంబు

దొడుకునడ పందిరులచందంబును వెలిగొడుగుల పడకంబును-దత్వ
వితాది వాద్యంబులచోద్యంబును—నాకసంబద్రువఘూర్ణిల్లు వందిమాగధ
వాక్యంబుల సౌఖ్యంబును-నంతకంత కగ్గలంబుగా జేయించుచు-భక్తాసక్తి
మది నంకురించి పెరుగంగ నభంగలింగ సంపత్ప్రభావంబు మెరసె
యీశ్వరభక్తుల నెదుర్కొనుసమయంబున-హర్షోత్కర్షసంగతాంగ విక్రి
యాయుక్తుండనై తి-భక్తులం జూచి యుప్పొంగియుప్పొంగి భయభక్తి
యుక్తంబుగా భక్తాంఘ్రి పాదపద్మంబులకు జక్కసాగిలంబడి
మ్రొక్కిమ్రొక్కి యక్కరదీరక భక్తపాదరేణు పటలపర్యంకంబుపై
బొరలిపొరలి భక్తదయామృతధారలో దొప్పదోగిదోగి భక్తదివ్య
శ్రీపాదోద్రేకపాదోధిమధ్యంబునందేలితేలి-భక్తహిత మహితవస్తు సమ
ర్పణ పర్యాసంపదవ్రాలివ్రాలి-జంగమపరతంత్ర తాకృతగత సమభ్య
ర్చనారతి సోలిసోలి ణక్తనిర్మల నిత్యప్రసాద సేవాహేళాకరత్వం
బునం గ్రాలిగ్రాలి-భానురవచోవిలాసంబున భక్తసమస్తవంబు నోరారం
జేసి చేసి — భక్తకథాలతప్రధానంబు జుట్టుముట్టుకొన్న గాంధర్వరస
ప్రవాహంబు గ్రోలిక్రోలి — దరహసిత వికసితాస్యుండై భక్తులా
లోకింప నింపుగా తదాస్థానరంగంబున జేలంగుచు నాడియాడి — భక్త
పదభక్తి పారవశ్యంబున జొక్కిచొక్కి — భక్తజనప్రార్థితసారక
ప్రాణమనంబులు వినయంబుతో నొప్పంగించియొప్పగించి పరమ
తత్వార్థద్విభక్తముఖ్యుల దత్వబోధపాదోధిక నిధానమధ్యంబున మునిచి
మునిచి నిర్మలభక్తి సంపత్కామధ్వంసి భక్తుల ప్రవిమలభక్తి సంప
దలం దేల్చితేల్చి — వెండియు కామోపభోగ లోలులసంగనారత్న
రాజులఁ బూన్చిపూన్చి — వస్త్రాభరణ ధనధాన్యకాంక్షుల వస్త్రాభరణ
ధనధాన్యంబులం దనిపితనిపి — రాజోపచారంబులుగోరు మారారి
భక్తులకు రాజోపచారంబు లొసగియొసగి — అష్టవిధవిశిష్ట భక్తికియా
పురహరభక్తుల సాష్టాంగభక్తినర్చించియర్చించి — గురునాథుని భక్తిని
బద్ధశుద్ధబుద్ధి నిట్లనివినుతింపదొడంగె॥ 350

క॥ శాశ్వతసద్గుణశ్వరగ
విశ్వేశసదాప్రసాదవేదాంతమయా।
శాశ్వతకైవల్యదశ
క్తేశ్వరగురునాథనిన్ను నేనుతియింతుఁ॥ 351

క॥ ఆద్యంతరహితనానా
విద్యాత్మషడోద్భనావివేకాగతిపా।
పోద్యత్తిమిరవిభాకర
సద్యోమోక్షప్రదాయిసతతముగొల్తుఁ॥ 352

క॥ అవివేకతిమిరసంహా
రవికారదశిష్యశీర్షరాజితహస్తా
భవసంచితప్రాఘతతీ
నివారణధురీణనిన్ను నేనుతియింతుఁ॥ 353

క॥ విశ్రితభక్తజనాంత
ర్వ్యశ్రాంతిమదాశ్రమప్రవిష్టమనోజ్ఞా।
విశ్రాంతగురుడకృపాయ
త్తాశ్రితహృదయేశనీపదంబులుగొల్తుఁ॥ 354

వ॥ ఇట్లనేకవచోమచ్చర్చికల జన్నబసవండు నిజదేశికుండగు బసవరాజుం బ్రస్తుతింపుచుండె నాసమయంబున॥ 355

| సంగమేశ్వరుడు అల్లమప్రభువవు తారమున శిష్యుండగు బసవేశ్వరులఁ జూడవచ్చుట, |

చ॥ మనసిజవైరిమూర్తి యసమానయశుండు శుభాశుభక్రియా
జననజరామృతిప్రభృతి షడ్విధభూరివికారమారుడా।
ర్యనుతుడు వెండియుఁ సమహితాహితకాంచనలోష్టదుఃఖసౌ
ఖ్యనుతినిగర్హణుండు విగతాంగగుణాదియతీంద్రియుండునుఁ 356

క॥ దానప్రతిగ్రహాదివి
హీనుడుమానావమానహేయోధేయో।
ద్ధానకృతిధానమధా
ధినేతగమానసుండుధీనిధిమరియుఁ॥ 357

క॥ సంకల్పవికల్పహృదా
శంకాతంకాంతరుదితశాత్రవవిజయా।
లంకారుడింద్రజాలస
మాంకూరజ్జగతవిభ్రమాతీతుండుఁ॥ 358

క॥ పరమపదానందామృత
పరవశమానసుడుముక్తభాసురదేశుం।
దురుతరగాంధర్వకళా
పీరసుడుఘనకారుణాత్తపీష్టాబ్జుండుఁ॥ 359

క॥ అశరీరశరీరధరుం
దసదృశశబ్దాత్మకుండునాఖ్యాభిఖ్యా।
వశగతుడభావిసద్భా
విశమదమాన్వితుడుద్వైతవిద్యాధికుడుఁ॥ 360

క॥ ముల్లోకంబులభక్తికి
నెల్లయగుచునెగడునంతరిజ్యాయోగ।
ప్రోల్లావాసమనత్స
త్పుల్లాబ్జుండల్లమనుప్రభుండచ్చటికిఁ॥ 361

క॥ లింగేచ్ఛానుసరిక్ప్ర
యాంగుండుగరస్థలస్థితాపోజ్యోతీ।
లింగాలింగచ్ఛిద్ర
క్సంగవరవశుండునగుచుఁజనుదెంచునెడఁ॥ 362

క॥ ఇదియేరుపల్లమిదిమి
ట్టిదిగట్టిదిచెట్టుతోఁ ప్రయిదియనుశంకం।
మదిబెనగనీకనడవగ
నపవర్తై యవియయోలకరుగఁ నరుగఁ॥ 363

వ॥ ఈదృగ్విధప్రభావంబునకుఁ జనంబులు మనంబున నచ్చెరువంది యమందానందంబునం గరారవిందంబులౌదలలందాపుకొలిపి యనల్ప వచోమచర్చికలంగొనియాడుచుండు బసవనిభక్తి రసప్రపూర్ణార్ణోరాశి వెల్లివిరిసివోడు వందదియ్యవిధి పరంపరాసంప్రాపిత సద్వస్తు వాస్తవ్య పాత్రంబగు నహిత్రంబునుంబోలె విజయంజేసినా॥ 364

గీ॥ మణిపరీక్షావిదుండై నవణిజుకడకు
దివ్యరత్నంబుచనుదెంచునవ్యలీల।
బ్రభువుదనుజూడగారాగబసవరాజు
సంగమేశ్వరుసందపొసంగ గాంచి॥ 365

శా॥ ఆనందాశ్రులుగన్నులందొరుగగానందంచదంపప్రజా
మానీకంబులొసర్చిగద్గదగళుండై సన్నుతుల్ సేయుచుఁ।
నానాకారవిచిత్రరత్న రచనా సవ్యోరుసింహాసనా
సీనుంజేసినప్రభవాంచరుచిముంచిప్రాంతకప్రక్రముఁ॥ 366

సీ॥ ఒడలజీవముగల్గియునులేనిహాని నెన్నడుగల్గియునువర్తనంబులేని
వానిగన్నులపేర్వులై నలువందేడు వానిలింగమెప్రాణమైనవాని।
జేతనుండరుచినిచేష్టితంబగువాని ఖ్యాతిలేకయునతిఖ్యాతివాని
భాషలమీరినపరమభాషలవాని తలపులమీరినతలపువాని॥ 367

గీ॥ హీనగుణుడయ్యుగుణములనిచ్చువాని
ప్రణవయుతుడయ్యునేర్పడబరగువాని।
బ్రభువుసద్భక్తియుక్తుడై బహువిధముల
బూజజేసెనుబసవన్నబుధనుతుండు॥ 368

క॥ లింగకతూర్యస్వనములు
నింగియు నేలయు నుముట్టి నీరాజనము,
ప్పొంగుచు నిచ్చ పురస్థలి
రంగుగ బంగారు పళ్ళెరంబిడియందుఁ॥ 369

ఉ॥ పాయసముల్ పదార్థములు ఒప్పును దేనియు భక్ష్యలక్షలుఁ
నేయిని పిండివంటలును స్నిగ్ధవు దుగ్ధములు బళ్లెరంబులో,
జేయిదరాక యుండ నెడ జేసి వెసన్వెస దొడ్డదొడ్డక
ల్లాయతి తోడ జేసి బసవన్న వర్ణిభూత్వము జేతికియ్యగఁ॥ 370

గీ॥ సురియచము దయ్య జేకళ్లశూలపాణి
యందికొని యారగించిన యట్ల ప్రభువు,
బసవరాజయ్య జేకట్ల మెసవ మెసవ
నెల్లవారికి వెఱగయ్యె నెట్టులనిన॥ 371

క॥ లక్షయు నెనబది వేలుస
లక్షణులగు జంగమంబులకు జేసిన భ
క్ష్యాక్షయ సంగ్రహమంతయు
నాక్షణమ భుజించు బసవదధిఁాంబెట్టన్॥ 372

ఉ॥ దానికి నాత్మలో బసవ దండవిభుండు దలంకకాత్మదే
హానుపమోపహారము మహారతి నర్పణ నేయబూనిత
ద్దీనిధి భక్తిపాత్రక నతిత్వరితంబున భక్తియుక్తిసం
ధానపరాయణుండగుచు దాసవసింప దలంచుమాత్రలోఁ॥ 373

చ॥ బసవసదండనాయకుని భక్తికినిష్ఠకు నల్లమప్రభుం
డౌనవం మెచ్చి భక్తతతి హూయనుచుం గొనియాడుచుండసు,
ల్లసదసదృక్కృపాలహరి లాలితలోల కటాక్షవీక్షణ
ప్రసరణపాత్రు జేసికొని బాపురెయంచు చలించసిక్రియఙ॥ 374

గీ॥ బాపురే బసవన్న సద్భక్తపాల
బాపురే బసవన్న సద్భక్తిలోల
నల్లవో బసవన్న యానందమూర్తి
నల్లవో బసవేశ్వరానవ్యకీర్తి॥ 375

చ॥ అమృతమునందు జెల్లు విమలాకృతి మన్మణి గర్భమందుదీ।
పము చెరుకందు సత్ఫలము పైడికి కమ్మ దనంబు చందన।
ద్రుమమున పువ్వుచిత్తరువు రూపున జీవము పైడిబొమ్మ ప్రా
ణము జనియించునట్ల జననంబు వహించితి వీవు పుత్రకా॥ 376

సీ॥ నాదుబసవదండ నాయకబసవయనాదిబసవయసంఖ్యాతబసవ।
భక్తులబసవయాప్రమథేంద్రబసవనముక్తీశబసవనాముద్దుబసవ।
సంగమబసవప్రసాదదజంగమ సద్బసవన సత్యసమితబసవ
పండితబసవనాభండారుబసవసౌభాగ్యంబుబసవసంపదలబసవ॥ 377

గీ॥ సత్యయుతబసవనిత్యత్వబసవ
సంవిదుజ్జ్వలబసవవృషభములబస
వధికజపనబసవధర్మపథికబసవ
విషధరునిబసవబహువివేకబసవా॥ 378

గీ॥ నందికేశ్వరుబసవసానందబసవ
తత్వజనములబసవతత్వజ్ఞబసవ
సిద్ధసాధ్యప్రసిద్ధప్రబుద్ధసిద్ధ
జనవినుతచర్యసౌందర్యసారబసవా॥ 379

క॥ బసవయ్య బసవబసవన
బసవేశ్వర బసవరాజ బసవకుమారా।
బసవప్రభుండ బసవన
ప్రస్ఫురమర నామాంకలింగ భవభయభంగా॥ 380

క॥ ఒడలెల్ల నోళ్లువన్నికి
నొడలెల్లను గాళ్లుపారు వుదకంబునకుఁ౽।
నొడలెల్ల శిరముగాలికి
నొడలెల్లను భక్తిమహిమయోగిబసవుకుఁ౽ 381

సీ॥ బసవాయనినఁజాలుఁబాసలొందేటికి బశువులకైనను బ్రబలుభక్తి
బసవాయనినఁజాలుఁబరికించిచూచిన బశువులకైనను భక్తివొడము।
బసవాయనెడిభక్తవరులఁజూచినమాత్ర బశులకైననుభక్తిపుట్టు
బసవాయనెడిభక్తవరులఁజేరువఁజెంత మసలుజెంతువులకునెసగుముక్తి॥ 382

గీ॥ బసవరోయన్న మాత్రబల్పులుకులేల
ననమలోచనునకునైనఁనలరుభక్తి।
బసవరోయన్న జాలునెబ్బంగినైన
గరళమైనను నమృతంబుగాకయున్నె॥ 383

క॥ బసవాయన్ననుకులిశము
కుసుమంబౌవెన్నెలయునగుంగార్చిచ్చుఁ౽।
బసవన్నాయనశాత్రవ
విసరంబునునాత్మబంధువిసరముగాదే॥ 384

వ॥ ఇట్టిలింగైక్యసౌఖ్య కేళీలోలయుక్తియు జంగమప్రాణానుసంధానశక్తి
యును భయప్రసాదసంయోగోపభుక్తియు త్రిభువనంబుల నితరుల
కున్నదేయని యనేకభంగుల బ్రభువభినుతింపుచుండ బసవండసదృశ
భక్తియుక్తుండై భయోభయోభివందనసందోహంబందందగావించి నిటల
తటఘటిత వికంకట పటుతరకరపుట విభ్రాజితుండై యాప్రభువు
నుద్దేశించి॥ 385

ఉ॥ భక్తజనావనప్రవణ భావపరాపర శుద్ధభక్తికృ
న్ముక్తిసతీసహాయశశిమూర్తిసమస్తకళాఙ్గశాంభవా।
వ్యాక్తనభక్తజంగమ ధరాధరసంగతశృంగవాసనా
రిక్తశరీరమగ్నత వరేణ్యశరణ్య దయాపయోనిధీ॥ 386

గీ॥ నీకునారగింప బెట్టనేనెంతవాడను
నయ్యుహరునివనిత నమరదొల్లి।
హరగణావళులకు ననుచుజేసినవిందు
చిట్టిగణముగొనియె నెట్టులనిన॥ 387

గౌరీదేవి హరగణములకు నారగింపబెట్టుట

శా॥ కైలాసంబునదొల్లిశంకరుడు శంకంగింకరుల్ గొల్వఁగే
శీలోలుండయి యుండుచున్నయెడనాశీకాసనస్తుత్యశ్రీ।
శైలేంద్రాత్మజ భర్తకొల్వునకు వాంఛఁవచ్చి వీక్షింపుచో
ప్రోలఁసర్వ గణంబులుఁ శివుని సారూప్యాకృతింబోల్చుటఁ॥ 388

క॥ త్రినయుండీతండనినుత
గణమదియని మదినిదెలియగాలేకవిచా।
రణమునగు నగజగనియా
క్షణమగణంబులువిస్పష్టశర్వాకృతులై॥ 389

సీ॥ సామజశరభోష్ట్ర శార్దూలముఖులును గుక్కుటవనచర గోముఖులును
మహిషాశ్వసారంగ మార్జాలముఖులు గేసరివరాహవిహంగసర్పముఖులు।
ద్విముఖచతుర్ముఖ త్రిముఖైకముఖులు నవముఖపంచముఖ సహస్ర
ముఖులు
లంబోష్ఠలంబాక్ష లంబనాసికులును లంబోదరులతి లంబకర్ణు॥ 390

గీ॥ అజగజాభీలకఋర్త్యలు విజయకఋర్త్య
వీరఘంటన కఋఁలేకకఋర్త।
లౌనయబహుళముఖులు బహుతనువులును
బహుపాదులునిట్టులబహుముఖులు॥ 391

క॥ బహుకర్ణులు బహువర్ణులు
బహుబాహులు బహుపదులును బహురూపధరుల్।
బహుజిహ్వలునై నమహా
మహులంగని మానసోద్యమానసయగుచు॥ 392

చ॥ అతులనిజాకృతిం బొలుచు నాత్మపతింగని మ్రొక్కి వేడ్కన
న్నుతులొనరించి సంహృతమనోభవతావక భృత్యకోటిస।
న్మతికి వికీర్ణ మానస సమానసలీసశరీరులై రి త
త్ప్రతిభకు మెచ్చు వచ్చె హర తద్గుణకోటికి పిందుపొందుగ॥ 393

ఉ॥ పెట్టెదనంచు భూతగణ బృందము ముందర బెట్టి జెప్పి తా
నెట్టన నింటికేగి ధరణీధ్రజయత్నమునన్ మహాసభో।
హట్టతలంబు సంసపుధి కాతలదత్వము లందు బందిరుల్
వుట్టగజేసి యబ్జభవభూరితరాండ చయంబ ఖాండముల్॥ 394

క॥ కావించి వివిధబక్ష్యా
న్నావలి నిండంగజేసి యమరద్రుమసం।
భావితఫల వల్లవములు
దావులు దొలకింపగాధ రస్థలి దాల్చెన్॥ 395

క॥ ఘృతదధి దుగ్ధాహారర
స్రపతతీ ఘృతక్షీరదధిరసాలరసంబా।
తతులనిడి నదులముంచెన్
సతివాసన గట్టిరసరసాయన చయముల్॥ 396

వ॥ మరియు చింతామణిమయా భిత్త్యంతరంబుల ననంతపదార్థంబుల
నూనంబులుగా నిర్మించి నిలిపి సురభిసురతరు బహూసహస్రజన సస్రాస
భూత నిజకటాక్షవీక్షణ విక్షేపమాత్రంబున విచిత్రతరవస్తు సంఘంబుల
సంఖ్యలుగా నుపాదించుచుండె నా సమయంబున॥ 397

ఉ॥ ప్రమథగణాధిపుల్ ప్రమథ బాలకునొక్కని బిల్చియంబగే
హమునకునేగియోగిరములౌటయు గామియుజూచిరమ్మనా।
హిమనగజాత్మజాంతికమహీస్థలికిఀ జనిబాలకుండుస్వా
గమననిమిత్తముఀదెలుప గౌరిగణంబుల దోడిదెమ్మనెఀ॥ 398

ఉ॥ పోకులలోవుచుఀవరవు బోయెద నాకొని పోవజాలనా
మీకలదాయొకింత తనయాకలివీరగ నన్నమన్ననా।
లోకశరణ్యబాలునవి లోలుశివార్చన సేయజేసికూ
రాకలునోగిరమ్ములు జయావిజయాదులు దానుబెట్టగఀ॥ 399

చ॥ సరసరలింగపూజనము సల్పిపదార్థ చయంబునోదనో
త్కరముగలింగమూర్తికవధానముతోడ సమర్పణంబుజే
సిరుచిరభక్ష్యభోజ్యములు చిత్రవిధంబునకళ్లమేరుభూ
ధరములయంతలంతలుగదప్పగయుండగజేసిమ్రింగగఀ॥ 400

చ॥ సకలపురాతవావళికి జాలగజేసినయంతవట్టు
నట్లోకశిశువారగించుటనగోద్భవనివ్వెరగందిప్రాణనా।
యకుకదకేగినీగణమహాత్త్యమునీవ యెరుంగుదంచునూ
రికెతలవాల్చియున్న మకరధ్వజమర్దనుదల్లనవ్వుచున్॥ 401

ఉ॥ చిట్టిగణంబుగౌరవవిశేషమునీకువిచిత్రమయ్యెనా
యట్టిడికైనమామకగణాళిమహత్త్వమెరుంగబోలద।
ట్టిట్టనలేక వేదములు నెంతయభీతినుతించుండగా
దట్టమమేయమక్షరమమత్యర్త్యమపారముపాయశూన్యముఀ॥ 402

క॥ ఆతతగతి శ్రుతులునసం
ఖ్యాతసహస్రాణియనగ నాప్రమధులనే
రీతినుతింపగవచ్చున
ధాతనమతిదన్నుబోలదదఘగమజియుఀ॥ 403

ఉ॥ అజరులజేయు లక్షరులు యాద్యులమౌద్యులచెంచలాత్మకుల్
త్రిజగదభీష్టదుల్ పటులు దివ్యులు సేవ్యులుభవ్యులవ్యయుల్।
ద్విజులణిమాదిసంయుతులువేద్యవిదుల్ నిరవద్యులుత్తముల్
గజగజసింహులప్రతిమకాయులు శూరులువీరులెల్లెడన్॥ 404

ఉ॥ లింగశరీరసంభవులులింగమయాంగులు లింగసన్నుతుల్
లింగసమాశ్రితాత్మకులు లింగగతాసులులింగవర్తనుల్।
లింగమహానుభావులును లింగసమర్థులు లింగాశాసనుల్
లింగగభీరమానసులు లింగవినోదులు లింగసంగులున్॥ 405

క॥ లింగావధానయుక్తులు
లింగాత్మసుఖైకసంఖ్యలింగవ్రతులున్
లింగాభిమానరూపులు
లింగవిహితచేతనులును లింగప్రియులున్ 406

క॥ సర్వశుభోదయయుక్తులు
సర్వాధిపతుల్ సమస్తసంపత్పూర్ణుల్।
సర్వజగత్కారణములు 407
పార్వతి నేనగ వేరెప్రమథులును వేరే॥

క॥ మత్కాయము తత్కాయము
తత్కాయమునాదునిత్య తనువద్రిజనీ।
హృత్కమలంబునగనిత
త్సత్కారముసేయుమెపుడు సంభ్రమమంబంగిన్॥ 408

ఉ॥ ఈగణకోటియందొకని యిచ్చనుబద్మభవాండభాండముల్
వేగమపుట్టునిల్చుజెడు విష్ణువిరించి పురందరాదులున్।
జాగులబెట్టుచుండుదురు సంపదనొప్పజనింపజేతలె
క్కాగజయానవాగవిని గౌరినవిస్మయ యౌచునుండెనన్॥ 409

బసవేశ్వరుడు సంగమేశ్వరులగు నల్లమప్రభును స్తుతించుట

క॥ ఏనాసికునుభోజన
మానందముబుట్టబెట్ట నెంతటివాడఁ।
ధీనిధిసతతోదితలిం
గానుభవప్రభువయభవ యగణితమహిమా॥ 410

క॥ భావాతిగోచరులస
ద్భావోపేతాంతరంగ భవభయభంగా।
కేవలముక్తిదసంగయ
దేవశరణుశరణు దేవదేవస్తుత్యా 411

క॥ అని బసవడు వినుతింపగ
విని ప్రభువానందమొంది విపులకృపావా।
ర్ధినిమగ్నుజేసిస్వర్గా
వనిరుహమణులతనియింట పరువుల్లగుటఁ॥ 412

గీ॥ వరములియబోవకదవగావగచితనదు
సత్ప్రసాదంబుకృపజేసిసంతంబు
వలయునన్నట్టివస్తువుల్ దలచుమాత్ర
వచ్చిముందట నిలువంగ వరములొసగె॥ 413

చ॥ పలికినమాటపాటియయిపాటిలబట్టినమన్నుబంగరై
వెలుగగముట్టినన్ బయలవేగమయాకృతిదాల్పజెయ్యవే।
నిలుకడగాగమార్కొనిన నీలగళున్ గెలువంగజంగమా
యలసడికోర్కులెంగిక మహాక్షయసంపద లిచ్చుమచ్చికన్। 414

మ॥ పరమతత్త్వవిచారణాభిదసుధా పాదోధిలోదేల్చిదు
ష్కరమాయామదమోహమత్సరతమః కాండంబుఖండించితం॥
గురదేహేంద్రియ ముఖ్యవైరిజయమున్ గోప్యంబుగాజెప్పిత
న్పరతత్త్వాత్మకుగాగదెల్పియుక్రియా పారీణుజేసెన్ వెసన్॥ 415

ఉ॥ అంతటమీఁదలింగమును బ్రాణమునైక్యము బొందుసందుపె
దాంతరహస్యబాహ్యముల నాబసవన్నకు జెప్పెనంతటా।
భ్యంతర యోగలక్షణములన్నియు జెప్పియుకాలకాలని
భ్రాంతిసదల్పియంతరము బాహ్యములింగ మయంబుకాదనున్॥ 416

క॥ ఘనతత్త్వాంబుధిలోఁదన
మనసున దరిగొంతవైచి మర్థింపగసం।
దనుదయ మొందినశివత
త్త్వనిగూఢామృతము పొదమువలె నెఱుగింపఁ॥ 417

గీ॥ వుప్పుముడియనీరు నుంచినవిధమున
గప్పురమునసనగ్ని గప్పినట్లు।
వనధిలోనబడిన వడిగండ్లవానచం
దమునబసవఁడుండెదానులేక॥ 418

క॥ ప్రభుపుచరిత్రము భక్తుల
సభలఁ జదివినను విన్నసద్యశ్శ్రేయ।
శృతమును లింగాంగసుఖా
నుభవంబులు నిందుసందునుంజేకూరుఁ 419

దొంగలు వంగకాయలు లింగాలుగట్టుకొనివచ్చుట

సీ॥ వెండియునొకనాడు దండసాధుఁడు జంగమారాధనము సేయునవసరమున
దొంగలువచ్చిరా వంగనూహించియ లింగలాతనిమందిరాంగణంబు।
ద్రొక్కరామినెఱింగి గ్రక్కునకొక్క కొంగులుచించి నట్టియాగుడ్డలందు
వంగకాయలుజుట్టి వలనుగాధరియించి లింగసన్నిహితులలీలజొచ్చి॥ 420

గీ॥ బసవనామాత్యుఁగనిభయభ్రాంతినొంద
నతడుగన్నుల నవ్వెమీకలుకలేల।
లింగవంతులుగానియ లింగులకును
శూలిభక్తులయిండ్లేల జొరగవచ్చు॥ 421

వ॥ కావున మీరందరు శివభక్తులు యింక నొండుశంకలువక్కి గ్రక్కున గూర్చుండి శివార్చనలుదీర్చుకొసందనిన నుల్లంబులు ఝుల్లననొండొరుల్ మొగంబులు బెగడిచూచుకొనుచు పందినిబట్ట జనుదెంచి పందికి చిక్కుట వెరపింపంబోయి వెరచినవిధంబయ్యెఁగదా మనపాలిటిదైవంబు యీజాలిగడిపెనేని బ్రతుకుటలేకున్న చచ్చుటగాని మగుడిత్రోవగాన మని కృతనిశ్చయులై కూర్చుండి॥ 422

చ॥ సరసరలింగసమ్మతుల చాటునచేతులు సాగసాచికం
దరమువనున్న గ్రంథులు పదంపడి వీడిచిచూడనప్పు।
డచ్చెరువుగలింగమూర్తులయి చెన్నువహించెను వంగకాయలి
ద్దరబసవన్న భావ సముద్రగమహత్త్వము జెప్పనేటికిన్॥ 423

కుంచము శివాలయంబగుట

ఉ॥ అట్టిదెగాదెమున్ను వ్యవహారముబోయిన చోట లింగము
న్నట్టిశివాలయంబుగన వచ్చుకయుండుట దోటివర్తకుల్।
కెట్టిమహాళజాడక భజింపగవచ్చునె యంచుగుత్సితుల్
గుట్టుగగుంచమున్నిలిపి గొబ్బుననందరు సంభ్రమంబునన్॥ 424

గీ॥ కొండగోగుదెచ్చి కుంచంబుబూజించి
కాలకంఠునిగుడి గంటిమనుచు।
దోడిబెరికెనట్లు దోటాకనిపోయిచూ
పంగభక్తుడలరి భక్తియుక్తి॥ 425

క॥ జోహారువెట్టివలగొని
బేహారియుపీటికలరి ప్రీతిగుడుచుచున్।
హీహీమామల్లనస
మ్మోహంబునకుంచము నక్కుమొక్కి భజించెన్॥ 426

ఉ॥ కుంచముగొంచురండతని గొల్చి భుజించెనుగంజగిత్రటలుఁ
మంచిగ గొల్చుకుందమది మల్లనయాకలి యక్కరల్ వెసఁ।
ద్రుంచగజాలు దైవమని తోడివణిక్కులు లింగమూర్తిదూ
షించినగంగ పీనులను జేతులుజేర్చి సభర్చనోక్తులఁ॥ 427

క॥ ఛాకుక్కలారా పాషాత్
శ్రీకంఠుని లింగమూర్తి జడనాడగజ।
న్నేకుంచంబని నమ్మికగా
కన్నన్నిటు రండుకంద్రు గాక మహేశుఁ॥ 428

క॥ అనితోడియఖుగునందరి
గొనిపోవగగానయ్యెగుడిశిఖరంబుఁ
ఘనగోపురసాలంబుసు
మునునిల్పినకుంచమభవుమూర్తివహించెన్॥ 429

గీ॥ నందిముందరసున్నట్టి నాగహారు
గాంచిదూషకులౌదలల్ వాల్చినిరి।
యమ్మహేశుండుబల్లేశుడనగవెలసె
నతడుబల్లేశు మల్లయ్య యనగవెలసె॥ 430

భక్తులు యీశ్వరుని ప్రభావములు చూపుట

సీ॥ వెండియుగోట కోటండసునొక గొల్లమేక పెంటికయతాష్పుడుడుదసకు
ననుచుబాలన్నియునందుపైబిదుకంగగని తండ్రికోపించికాలదన్న
హరుదన్నదెట్లని యతదల్లిగొడ్డంట నడచినదలద్రెళ్ళిపుడమిగూల
జనిపుండరీకమస్తకముదుగ్రించినయట్టులిందిట్లుగొట్టుంద్రునందతనికి॥ 431

గీ॥ వరుసగైలాసహర్మ్యైకవాటకోటి
ప్రక్కలైకూలె నాకుతారమ్ములెదుర
విఘటపనాటుకీలయోవింతయనగ
మున్నుపెంటికశివలింగమూర్తిగాదె॥ 432

ఉ॥ బాపురె బ్రహ్మధీరు వరభావసుజొన్నలరాశిలింగమై
యీవిపులంచలర్పరె మహేశ్వరుభక్తులభావమీకజ।
న్మావసదంబుగాదె బసవన్నమహోన్నతభక్తియుక్తిస
ద్భావనతస్కరుల్గికీశభక్తులునౌట విచిత్రమెత్తరిన్॥ ౪౩౩

క॥ కపటశతంబులనైనం
గపర్దిలాంఛనముపూనగామస్మసజ
త్కృపనగు మోక్షముశాత్యే
నపరీహా సేనయసవి సంగనుపలదే॥ ౪౩౪

క॥ అచ్చెరువచ్చెరువనగా
మ్రుచ్చులనచ్చులుగజేసి ముదమారంబ
ర్ద్రోశ్ఛయమువెసవారల
కిచ్చియనిపెముజ్జగంబు లెరుగఁగసరగన్ ౪౩౫

జొన్నలరాశి ముత్యములగుట

ఉ॥ జంగమలింగమొక్కదివసంబునునాబసవన్నయర్థిన
ర్వ్యంగమునాచరించు సమయంబుననచ్చటికేగి కాంచిమా
లింగముముంగలన్ దినములెక్కకుముక్కనముత్తియంపుమ్రు
గ్గుందగబెట్టనేమము దదర్థమునీకడకేగుదెంచితిన్॥ ౪౩౬

క॥ పదిపుట్టులముత్తియములు
గదలకనిమ్మన్ననట్లు కాసిమ్మనుచున్।
సదమలలింగపసాయిత
ముదమునజేబట్టి దృష్టిముంగలిఁబరపన్॥ ౪౩౭

గీ॥ కట్టెదుటరాశివోసినయట్టిజొన్న
లన్నియును ముత్తియములైన నల్లనగుచు।
నిట్లుపదిపుట్టులను సంఖ్యయేలమీరు
వలసినన్నియు గొంచుపొమ్మలఘుచరితా॥ ౪౩౮

క॥ అనిబసవడువిజ్ఞాపన
మొనరించినజంగమయ్యయనుహర్షమునం।
దనవలసి నన్ని పెరికెల
గొనిచనియెను మందిరమునకుఁ వెసమఱియుఁ॥ 439

మొరటద వంకయ్యగారి కథ

క॥ మొరటదవంకయ యనియెడు
హరుభక్తునిగదకుజంగమయ్యయొకండు।
ద్దరగతినడురేయరుదే
రచించియదార్థపూజరాజద్భక్తిఁ॥ 440

గీ॥ అతనిచేబూజగైకొనియయ్యగారు
వంకదేవయ్య వినుముమా వ్రతము దినము
నొకమొదవుబాలుబిల్వపత్రియులేక
లైంగికావసరంబు చెల్లదటుగాన॥ 441

క॥ అరుదెంచి నాడనీమం
ందిరంమందైననుమదయ దేహార్చనకుఁ।
దొరకునా వస్తువనీ వే
దొరకింపమినీకుమేము దొరకముబనపఁ॥ 442

క॥ అనిహరభక్తుండయ్యా
రనువేరొరునడుగనేను గ్రామాంతరమే।
గనుగొన జాలింకనునె
ట్లనియూహాపోహజేయు నవసరమందుఁ॥ 443

గీ॥ శంకలెల్లనుడిగి వంకయ్య చమయింట
గొడ్డునందు పట్టి కొరటయందు।
బాలుబత్తిరియును బచయుదుసనిభక్త
గణముదలచి కుండ గడిగితెచ్చి॥ 444

ఉ॥ దోహనమాచరింప నవదుగ్ధముదొరపు ధారలై స్తన
వ్యూహముసందుడిగక్కని యూర్జితమద్దుటి గుర్పబ్రతము॥
త్సాహముతోడగొసి పురసంహరుభక్తున కిచ్చె భక్తుడుఁ
స్నేహితభంగిలింగమును సేవలదేల్పెజగద్ధితంబుగఁ॥ 445

ఉ॥ చెప్పికొనంగవృద్ధతతి చేతనువిందుము గానియన్నినీ
చొప్పునదృష్టిమాత్రమున జొన్నలువన్నెకునెక్కు ముత్యముల్।
గుప్పలుగాగజేసినయ కుంఠితభక్తుల గానమిద్దరఁ
నిప్పరినిట్లుజేసె బసవేశుడు యీశుడుగాడెచూడగఁ॥ 446

| సంగమేశుండు మాయవేషంబున బసవేశ్వరులను |
| మూడవగన్ను వేడుట |

సీ। ఆసిభక్తమండలి హర్షించికొనియాడ నట్టులబసవండు నభవభక్త
సమితి కోరినయట్లు సమకూర్పగాజూచి సంగమేశుండు బసవనమంత్రి।
వేడంగమదిలోన వేడుకబుట్టుడు జంగమభక్తి బొసంగదాల్చి
కడువేగమునవచ్చి పొడగనిమూడవ కన్నువలయునిమ్ము గగలకన్య॥
447

గీ॥ సరసనాయత లింగవసాయతంబు
హస్తమునబట్టియెరుగుదు నయ్యనీదు।
మాయలనుచును ముకురంబు దాయబట్టి
చూడుమున్నవి కన్నులు శూలిమూడు॥ 448

క॥ అననయ్యభవుండద్దము
గనుగొని సలికాక్షమందు గానగనపుడుం।
దనుదానె సిగ్గుపడిపో
యినిరాకృతి యగుచుబసవ డిట్లనిపలికెఁ॥ 449

గీ॥ ఓడకోడకు నిల్వుమో రోరిసంగ
గటకటాయిట్టి వందలు గలరెయందు।
యెరగవేనన్ను సత్య మహేశులిండ్ల
బిరుదుమాకిది నడుగ నిన్నారులభంగి॥ 450

సీ॥ తవనిధినినువేడ దానయ్యయనువున సిరియాలుగతిసుతు జీరనొల్ల
కనకవృష్టినడగ కరికాలుచందాన నడపింపబడినముల్ నంబియట్ల
గుండయ్యగతిగోర మిండప్రాయంబేను స్వర్గాపవర్గాదిసౌఖ్యమొల్ల
భూతేశభక్తులు భుజియించిడించిన యాప్రసాదముగలదారగింప॥ 451

గీ॥ నట్టిసంపదగలగంగ నంతకన్న
నధికసంపదగలదె నిన్నడిగికొనగ।
నీవుసుఖివౌటమీభక్త నివహమెపుడు
మానకభవన్నియోగముల్ బూనెగాదె॥అదియట్లున్నను॥ 452

సీ॥ అఖిలభక్తాత్మనీ కభిషేకమొనరించు నతడుమాకోటకోటయ్యగారు
కరకంఠమీమాల కరిపుష్పదంతాఖ్యుదరిదివ్యూజారికన్నప్పదేవు।
డిద్దెగట్టెడిదిమా యిందిరేకవ్వయు సమినంచిటివ్వెలమచ్చువాడు
మృడనీకుభూతిపెట్టెడువాడౌచయపక్షడభవసర్వేశయమరవంద్య॥ 453

గీ॥ మలయజంబేఱమూర్తినీకలదువాడు
ఘనుడుమాయోహిళయ్యనీఘంటువాడు
ఆరతులవాడువరదసోమప్పగారు।
లీలవంటకట్టెలవాడుమౌళిగయ్య॥ 454

గీ॥ శూలివడినీకునీవాడుచోళవిభుడు
వెండియడబాలమాచిరుతొండంబి।
స్వామిశాసనమునది మాసంగళవ్వ
పళ్లెమిడువాడుకరికాల పార్థివుండు॥ 455

క॥ పరమేశ్వరమాహాన్నయ్య
గరమరుదుగ నెంచగరిగె కావడివాడౌ।
గిరములపరినసలతడు
స్థిరమతి చెన్నయ్యయమల దేహుడుమీకుఁ॥ 456

సీ॥ ఆరగింపగబెట్టు నదివీరచోడవ్వయడపంబుగాడు రేచయ్యగారు
పేరుబడ్డప్రసాది బిబ్బబాచయ్య వైద్యుండుమీకును నమిత్తాండిగారు।
జియ్యమాకళ్ళిదే వయ్యమీవెట్టిడు శర్వపురోహితుల్ సామవేది।
గురుడమీపౌరాణికుడు మాయిభట్లు మీహాస్యకరుడు కళియంబగారు॥
457

గీ॥ ప్రభువవాగీశ నయనారు పాఠకుండు
వెండికవిరాజు శ్రీపతి బండితయ్య।
బండితుడు మల్లికార్జునపండితయ్య
మరియు మీవేణువాడుమా మాదిరాజు॥ 458

క॥ హరమీనాదజ్ఞుడుక
క్కరరదేవుడుగేసి రాజుగరణముదండే।
శ్వరుడు జగదేవుడుగణే
శ్వరుడుప్రధానుండు ప్రభుడసత్ప్రభుటభవా॥ 459

క॥ ఇరవంతుడుగజసాహిణి
నెరిజేరమయయశ్వ సాహిణియుజోడవిభుం।
వరలేనియోగి మరిప
ల్మరునేకాంతంబువాడు మారామయయుఁ॥ 460

సీ॥ గురుడబల్లహుడుమీ కుంటెనసఖినంటి శంకరదాసిబట్టంకకాడు
దొరయనేణాది నాధుడు వెంకమంచయ్యసుంకిడు బంకేశు బంకవిభుడు।
సురియచౌడయ్య మీసురియపట్టెడునా తడిలగులచ్చి రియారుహేళగిండు
మదనారిమాబెద్ద మహాదేవిమీదాది మారుద్రబశుపతిమంత్రవాడె॥
461

గీ॥ యభవమీసువిధానకళ్లయ్యగారు
స్వామిశివరాత్రిసంకయ్యజాలవాడు।
చెలిమికాడు భోగయ్యదాసిండుదాస
మయ్యమీటచ్చ మాకిన్నరన్నగారు॥ 462

గీ॥ మరియుమడివాలు మాచయ్య మడివాలుమాదవిభుడు
నాధదివిటీడు కడమన నంబికోట।
వెల్లనిడువాడుగోడలమల్లవిభుడు
ధండికుమ్మరికుమ్మరగుండవిభుడు॥ 463

గీ॥ దేవమీవేటకాడు మా తెలుగుజొమ్మ
ఘనుడుమహిళహాళబ్రహ్మయ్యగమ్మరీడు।
దండికీలారి చండేశ్వరుండుమీకు
గుఘుడబల్లేశమల్లయ్యకొట్టుకర్త॥ 464

క॥ కొట్టరు కరణముమీకుఁ
గోట్టరుబాచయ్యగారు గోవులబిదుకుఁ।
నెట్టనమొరటద వంకయ
ఘట్టిగగౌడగూచిపాలు గాచుఁనీకుఁ॥ 465

వ॥ ఇట్లు సకలనియోగంబులవారును మీరలై యుండ నాకు నేగొరంతయు
లేదు నీదుమనంబున కెయ్యదియుం బ్రియంబై యుండు దానినిచ్చెదన
డుగు మీయర్థంబు యదార్థంబుబొందిన డెండంబు దల్లడిలిన బ్రకృతి
పల్లటిలినని య్యానసీబ్రమధులానయని యనేక ప్రకారంబుల బసవండ
సమవిలోచనుంగొసరికొసరి భక్తిపరవశుండై పలికె వెండియు॥ 466

సీ॥ కాలకూటము కుత్తుకకురాకయటమున్న రాకాశిపల్లెలు వొక మొదల
గౌరీవివాహంబు గానికాలంబున బ్రహ్మండములుగాన బదనినాడు।
యిరునాల్గుమూర్తులు యలమిదాల్చకతొల్లి హరివిధుల్ వుట్టని యట్టియద
సత్యాదిగుణముల జన్మించుటకునాది బుధ్యాదిసృష్టికి పూర్వమునను॥
467

గీ॥ యెన్ని చూడంగ భర్తవీవేనుబంట
కళవళించిసబోనియ్య కాలకంఠ।
యనుచుహరుతోడ మాపంకమాచరించి
విజయమొందెనుబసవయ్య విశ్వమెరుగ॥ 468

—బిజ్జలరాజుకు బసవేశ్వరులు యీశ్వర—
— ప్రభావంబుఁజూపుట. —

ఉ॥ వెండియునొక్కనాడుపృధివీవరకొల్వున దండనాయకుం
డుండుచునిర్నిమిత్తమున నోడకుమోడకు పంచునేలపై।
గుండువడంగబట్టుగతి గొబ్బునజేతులు జాపజూచిభూ
మండలభర్తనవ్వి యసమంజసవాక్కుల నప్పుడిట్లనుఁ॥ 469

క॥ గోరంత బూదిబూసిన
బోరునగొండంతవెట్టివాదమునసెడివా।
చారంభము నిజమయ్యెను
ధారుణినీయందు బసవ దండాధీశా॥ 470

క॥ తలకెక్కిన భక్తిరసము
నిలవంగానీకయిట్లునిన్నే చెనునీ।
కొలువెల్ల జూచినగజే
తులురిత్తకురిత్తసాపుదురెయెవ్వారుఁ॥ 471

క॥ జగదీశు డిట్లుపలుకగ
నగుచుఁబసవండు నిజగుణస్తుతిదోషం।
బగుననియూరక యుండిన
నగుసభయనిపలికెనిట్లు నరపతితోడఁ॥ 472

క॥ త్రిపురాంతకేశు గుడితూ
రుపునారామడిను బురవిరోధికినెలవై।
కపిలేశ్వరమని వెలయుం
దవసియొకండమ్మహేశునకుసద్భక్తిఁ॥ 473

గీ॥ పుడమివెలయు నన్నూరుపుట్లపాల
మజ్జనంచార్పగాలువమాట్కిపాలు।
వీదులెల్లంగపారంగవిపులభంగి
నంఘ్రిసంఘర్షమునబంక మయ్యెనధిపా। 474

చ॥ ఆనంగరంబులోమధితమమ్ముచుకాళవబోయనోయనం
గానుతికెక్కుగొల్లసతికాలుధరాతలిజీరువారగా।
నానెరిపేరుగ్రుచ్చిబసవాయననీచెయిసాచియిష్ట
మ్మానినినెత్తిపైకడవమానుగబట్టితిగూలకుండగన్॥ 475

గీ॥ అనుచుగొల్లెతరూపంబునాస్థలంబు
బసవరాజయ్యచేవినిబల్లహుండు
పిలిచితెప్పించియడుగనాభీరనారి
సెప్పెబసవయ్యదనతోడజెప్పినట్లు॥ 476

గీ॥ జెప్పియంతటబోకయాచెలువతనదు
కాలిరొంపియుజేతిపంకంబుజూపి
యీతనిమహత్వమునకిదియేంతపెద్ద
యేరుగవేశంభు భక్తులయిద్ధభక్తి॥ 477

క॥ నరవరమున్నరువదిము
గ్గురిలోమును పెన్నదగిన గుణనిధిధరణిం।
దిరుచిత్తంబులుదనగా
బరగుంగరకంఠుభక్తిపరతంత్రుండై॥ 478

ఆ॥ అతడువానకాంమునలదొక్కదినమున
పుష్పపత్రములకుబోయికోసి
కొనుచువచ్చుచునుండివననిధితటమున
కాలుజారనేలగూలబోయి॥ 479

ర॥ విరులొలుకకుండబువ్వుల
కరడిగబదిలముగబట్టికడువేగమునన్
స్థిరచిత్తంబుసనాధా
శరణంబనుమాత్రభక్తశంభుడువుట్టెన్॥ 480

వ॥ అవ్విధంబున బసవేశ్వరుండడుసుతోనం బడకుండ నన్నుంబట్టెనని
సభాసదుల సమక్షంబున నా క్ష్మాధ్యక్షునకెరుగించి యింతియకాదు
వినుమని యుదంచితవాక్యంబుల నిట్లనియె॥ 481

సిద్ధరామకృతియను భక్తుని ప్రభావము

క॥ ఒకదినమున నేసొన్నలి
గకుఁబోయితినచటిభక్తగణమెల్లనుభా।
క్తికగోష్ఠినుండనచటికి
ధృతినప్పుడుసిద్ధరామకృతియేతెంచెన్॥ 482

క॥ ఏతెంచినగనిసంతో
షాతిశయంబులనుభక్తులత్యుద్ధతులై
ఏతెంచియాసనముపై
నాతనిగూర్చుండజేసిప్రాంజలులగుచున్॥ 483

గీ॥ పలికిరిట్లనియతనితోభక్తులెల్ల
విన్నపంబవధారువివేకసార।
శుద్ధకరమూర్తిలోకప్రసిద్ధకీర్తి
శుద్ధసద్గుణగణధామసిద్ధరామా॥ 484

సీ॥ అభినవశ్రీగిరియనుపురినిర్మించిశ్రీమల్లికార్జునస్వామిదెచ్చి
యందుప్రతిష్ఠించియఖిలతీర్థంబులుమూర్తివంతంబులై మొలవజేసి।
దివ్యకాంతారముల్ దేజరిల్లగజేసిసంయమీంద్రులలోనబరగినావు
సేయించినాడవుక్షితిమీదనన్నపానంబులుముట్టవెన్నండుమరియు॥ 485

గీ॥ సహజమకుటంబునళినలోచనమునమర
నొడివినీడయునడచినయడుగుగాన।
రాకయుండంగ దిరుగుదులోకములను
నీదుయోగమహత్వంబునెగడభొగడ॥ 486

ఉ॥ ఇంతియకాదుమీరుపరమేశ్వరునిత్యముఁబూజసేసిపూ
జాంతమునందుయోగికమహత్వముఁబ్రమదేంద్రలోకమ।
ర్త్యంబులకేగితాత్వికమహానుభవాంబుధిదేలియాత్మలో
డేవిధినాక కొన్నిదినము లేనియుసుఁఖం।
బావంతయుగానకతన
భావంబుననిట్లుదలచెభక్త్యోత్కటుడై॥ 781

క॥ ఎక్కడివెట్టితనంబిది
యక్కటకటయడవిలోనియాకునునలుపఁ।
ముక్కంటితెవులుమాన్పనె
ద్రక్కననేనౌషధంబుగాకజాణిగినఁ॥ 782

క॥ అనినిశ్చయించిభక్తుడు
దనప్రాణంబునకు నలుగుతఱిని మహేశం।
దనుబత్యశాకృతినా
త్రమోలన్నిటిచెప్పమధతతులుంగొలువఁ॥ 783

క॥ మనసిజమదనానుడానా
ట్యనిమిత్తాండినిగృపాసుధాంబుధిలోఁదే।
ల్చ్చవినుఁ మెచ్చితినడుగుము
మనీషితార్థమననదఁడుమాషతికనియేఁ॥ 784

క॥ సర్వజ్ఞశర్వశంకర
గీర్వాణార్చితపదాబ్జగిరిజాధవసౌ।
మ్యార్వాచనకళేబర
ఖర్వినదయనాదువిన్నపమువినుమనుచుఁ॥ 785

క॥ తావకదివ్యశరీరం
బీవిధిమువ్వంకతైనయి త్తెరగువినంగా వలతు।
ఠోగమోసహా
జావస్తయొనాకుదెలియ నాసతియిమ్మా॥ 786

క॥ అనివిన్నవింపవినినా
ట్యనిమిత్తాండికినిశంబుడమనాదినినా।
ట్యనిమిత్తమునేదాల్చిన
యనఘాకారంబు బుత్రకావినవయ్యా॥ 787

క॥ ఏమున్నునాట్యమాడం
గామదిరతిపుట్టిదమరుగమువాయింపం।
భూమిలయమొం
దెచరణాలోఁవ్యమమునకునెత్త్రదుల్లెనుడుకులమెల్లఁ॥ 785

క॥ వినుతమహోద్రేకాన్విత
ఘనవేషాటోపమునసుగాకజహరిము।
ఖ్యనిఖిలలోకులుయడవడ
గనరాదయ్యెడలజడల ఘట్టార్భటికిఁ॥ 789

క॥ గంటలమువ్వలరవళికి
గుంటతనయ వెరచితన్నుగూడగ।
మరిమిన్నంటెడుకరతాడనములు
గుంటుబరచిదిశలనవలకుందరమంగన్॥ 790

క॥ గుట్టపుటూర్పులజలధుల్
గిట్టింబడబాగ్ని యారెగేలిగతులకున్।
మెట్టంబచఘట్టననిల
యట్టిట్టెసీతిపథమునవలంబించెన్॥ 791

క॥ దిరదిరదిరిగినిలవది
క్కరులిరు నాలుగును జావకట్టన్రెళ్ళన్।
ధరజాగిథక్కారించిన
గిరులారునునొందధూళికిందులదూగెన్॥ 792

క॥ పొందుగ ప్రమదంబూదిన
గ్రిందజరత్కచ్ఛపంబు గిజగిజనానం।
గ్రిందజటపటుహతినర
విందభవాండంబుతత్వవిసరముద్రుంగెన్॥ 793

క॥ వడినాదన్ భూషణఫణి
గడురోజన్నేత్రవహ్నిగనలజడలపైన్।
ముడిచినక్రొన్నెలగరగిన
దడయకయయ్యమృతధారతలదిగజారన్॥ 794

క॥ విసువకదాల్చినబ్రహ్మ
దిసురాసురపరుల కతలదీరిన పేరుల్।
మసలకయమృతపుసోకున
వెసనసువులురాల్చి శరణువేడుచుమరియున్॥ 795

క॥ బొబ్బలువెట్టుచువార్చుచు
నుబ్బునజతగీతతతులనొగిబాడుచునా।
గుబ్బుగనారతివేళకు
గొబ్బునరతిసాలగింపగురుహర్షమున్॥ 796

క॥ ఆరుదుప్రమథవరేణ్యులు
జూడంగాతాండవంబుసురుచిరముగనీ।
యీాడితరూపంబెవ్వరు
వేడుకమైకంద్రుడువారివేడ్కోనుభవముల్ 797

క॥ అనియానతిచ్చియానా
ట్యనిమిత్తాందిని మహేశుడనురాగముతో।
దనపురికిగొనుచుజనియెన
తనచెరితమువిన్నముక్తిదప్పదుమరియుఁ॥ 798

శ్రీకాళహస్తికన్నప్ప కథ

క॥ శ్రీమద్దక్షిణకైలా
సామలనామమున కాళహస్తివెలయుద।
త్సీమాంతికమునబల్ల
గ్రామంబుదమూరనంగగలదప్పురిలోఁ॥ 799

ఉ॥ ఎప్పుడు బాయకుండు పరమేశ్వరభక్తిపయఃప్రయోధిగ
న్నప్పయొకప్పువేటమెయినాటవికావళి గూడిపోయితా।
జప్పుడు సేయకొక్కతరుసన్నిధిదాపుననుండు వేళక
ప్పెప్పలుప్రాల్పజెప్పవెదనందరతో జనుదెంచినంతఁ॥ 800

చ॥ హరుడుతపస్వివేషమునసాతనిముంగలనిల్చియంతసు
స్థిరమతిజౌకమందునిచిశ్రీకలశస్థివారిధారబా।
సురముగ దోచిఫాలముననొప్పుగభూతిధరించిపుత్రయీా
తెరపునబొమ్మకాంచెదవు తీవ్రనిజాంగముదివ్యలింగముఁ॥ 801

క॥ అది ప్రాణలింగము సుమీ
విదితంబుగనీకు నన్న వినిలేచిముదం।
బొదవినమదినలుదిక్కులు
వదిలముగాజూచ నొక్క ప్రాఙ్ చెరువున్నఁ॥ 802

క॥ ఆకాలి త్రోవనాతం
దేకాంగితనేగిశంబు పేక్షించిభళీ।
నాకలనిక్కము యయ్యెగ
దాకంటే వేశికంటిధన్యుడనైతిఁ॥ 803

క॥ వాయువమౌక్తిక పావ
కతోచనుగనుగొంటి మిట్టిలోకో నిజం।
బై చెల్లెనాకుగలగా
నాచక్కటిగంపగొంచునరుగఫలించెన్॥ 804

మ॥ అనుచుంగన్నప్పదేవుడీశునకుసాష్టాంగ ప్రణామంబున
య్యనగావించియు తండెపోసిజము మత్ప్రాణేశుడీ యీశుని౯ వనముఖ్య
బునసునుంచి చనగా నాయంబేనా ప్రోలిఁ౦।
గొనుచుఁవేచనిపాక గట్టుదునుసంకో
చంబుగాకుండగన్॥ 805

ఉ॥ రాసనిసట్టుకొట్టినసు రాజసలాపుని బుజ్జగించినె
త్తైసను బట్టివేదుకొనియైసనుబుద్ధులుజెప్పియైననే।
మైసను నిచ్చిప్రోలబడియైసనుపల్లెకుగొంచువోకనే
బోనని ముగ్ధభక్తుడహి భూషణుతోసనుగ్రీకనుంబునన్॥ 806

సీ॥ ఇక్కదయుడవిలో నొక్కండుసు సుంతగతమేమిచెప్పవేకాలకింత
గొరగులుమ్మెత్తప త్తిరిపూజసేయంగమరులెత్తివచ్చితోమారవైరి।
యేవిధితంబళ్లతో పాదపుటచితోకత చెప్పుమల్కచక్కంగచేత్తు
పరుసనందడి ద్రొక్కువడలేక సిరిగిరివిడిచి వచ్చితివోఏపిసమునకుసు॥ 807

గీ॥ గాకమాదరచెన్న య్యఁగలసితనుచు
నిన్ను వెలియనవచ్చితో సీకునింత।
వలపటికినొక్క వనితగా పలసివచ్చి
తొంటితపమిప్డు సేయంగదొడగితివియో॥ 808

చ॥ పలుమరు నీవునంబబడివల్లకఁద్రిమ్మరలేకదాగగా
వలసితొలంగివచ్చితివొ వారిజగర్భుడుతొంటికై వడిఁ।
మెలకువదప్ప వేట మెయినేడునుశిక్షయొనర్పవచ్చితో
మలహరనన్నుఁబ్రోవనసమాదరణంబునమెచ్చివచ్చితో॥ 809

ఉ॥ ఎచ్చటనుండి యిచ్చటికినేగెదునీ వ్రతుకెట్టులీవనిం
బచ్చుగజొచ్చియెన్నికకుమాసమునయ్యెను నెక్కు గిబ్బని।
న్నిచ్చటఁద్రెళ్లగావైచియెక్కడికిఁబరువెత్తెజెప్పునే
జేచ్చేరబట్టితెచ్చెదను శీఘ్రమశీతమయూఖశేఖరా॥ 810

క॥ ఒదలసగము గొన్నగజయు
యడవడగనరాదుమాటలెన్నియునేలా।
యెదరైన నెవ్వరునునె
క్కడివారెవ్వరికమేలుగాలముసరియే॥ 811

గీ॥ కటితటంబునగట్టిన గోచిపాత
నొలుపబడితివిట్టులొంటితిరిగి।
చంకబొక్కసముసుసడలినలదికనైన
కొండలందుదిరుగ నుండువీవా॥ 812

చ॥ ఉరగము నిస్మృగింబులునుండునసంఖ్యమునీవనిన్వని
చరులునినుం గనుంగొనిన జావగనే యుదుదెంటికింబరా।
త్వరయిటులుండమాయెరుకుపల్లెకువచ్చిననెల్ల సౌఖ్యముల్
వరుసగగల్గునెట్లనిననాగవిభూషణనిన్ను నెచ్చెదఁ॥ 813

క॥ అడవులనుచిరయలపా
లొడిపిలిపాయసముతేనెయొడుముల సేతుల్।
కడుమంచివెదురుటోగిర
మెదపకమాయింఢ్లనుండునివి యెన్నండుఁ॥ 814

వ॥ మరియునట్లు గాక మీమనంబునకునభిమతంబగునేరుచులుంగరగుడ్లుదర చుగలవీవిపినంబున బ్రెవులుమాడంజావనేల చచ్చిమీదవచ్చుఫలంబు పుచ్చుకొనువారెవ్వరు దేవాతావక చరణంబులకు శరణుజొచ్చెదనిచ్చట వాసిపదంగదే యనుచుంబాదాక్రాంతుండై నంగనియాకంతుసంతాపకారి విననియట్లమిసిమంతుండుగాక మూకభావంబున నున్నగన్నప్పతన మనంబుననిట్లనివితర్కించె॥ 815

ఉ॥ ఎన్నిదినంబులుఁబలెమహేశునికన్నములేకయాకటఁ
బన్నముబడ్డవాడొపురభంజనునూరకసారెకునెైవుల్సన్నెలుబో
వజీరబనిలేదుసదామిషమూలకందముల్
కన్నుమునుంగదెచ్చియిడిక్రమ్మరబిల్చెనగానిబల్కునే॥ 816

క॥ అనిమనసిజహరనాహో
రనిమిత్తముభక్తవరుడురయమునవనికిం।
జననప్పుడతనియెదుటఁ
గనుపట్టునుదనుజులుమృగకాయంబులతోఁ॥ 817

వ॥ తన్మృగవృత్తాంతంబెట్టిదనినా॥ 818

సీ॥ అతిసౌందర్యమహాకాయులను దైత్యవర్యులుజీమూతవాహనుండు
శిబియుగిరిముఖుండుశివునకుదమమేనులపిఁంపనేరకయన్యనిధుల।
దేహముల్ చెగటార్చెసాహసయుతులు నాసవిశేషకీర్తిబాజనతగాంచి
వోయిరాగతిమాకుబోవంగనేలని హరుగూర్చిబాసతవంబాచరింప 819

గీ॥ హరుడు ప్రత్యక్షమై దైత్యవరుల మెచ్చి
బ్రహ్మవిష్ణ్వాదిదేవతాపదవులైన।
స్వర్గ మోక్షంబులైన ననుసరగనిత్తు
నడుగుమనవుడు వారు సాష్టాంగమెరగి॥ 820

సీ॥ మాజలంధరుని చేమానంబు వోలసినయా జనార్దను పదంబడుగనేల
మాగజాసురుని చేమడసిన వాగీశ్వరత్వంబు మాకుగోరంగనేల।
మాతారకుని చేవిధూతత్వమొందిన యింద్రత్వమాసింప నెంతమాకు
అట్లునుగాక వ్యాఘ్రాంధకాద్యసురులు పగతులైనీ చేతబడసినట్టి॥ 821

గీ॥ ముక్తినీ చేతభక్తిమై యుక్తిగొనుట
చోద్యమే పోన లెండేలయాద్యమ
హితదివ్యమగాంగ దేవాదిదేవ యనఘ
విన్నపంబొండు వినవయ్య విశ్వనాథా॥ 822

మ॥ వరమొండొల్లము మాశరీరములు దేవా మీకు నాహారమై
పరగంజేయుట యొండెకాని యనఘ పాలాక్షుడా దైత్యులం
గరపద్మంబులడాయబిల్చికొని వేగంగా గజహస్త్యంతిక
స్థిరమీరల్ మృగజాతిబుట్టుడు మహాధీరండొకండచ్చటన్ 823

క॥ మిము జెండివండియామాం
సము మాకొసగంగనతనిసద్భక్తికి మే।
మమితోత్సాహితసాహా
రముగామిముస్వీకరింతురయము సజనుడా॥ 824

క॥ అని హరుడానతిచ్చెన్
విపదనుజులు గజహస్తినిసన్నస్థలులం।
జనియించితమ్మునెవ్వరు
గనకుండన్మెలగుచుంతగన్న పగదకట॥ 825

క॥ డాయంగవచ్చినంగని
యాయయ్యయుహర్షమొందియామృగములదా।
నేయంగనవియునసువుల
బాయఁగనయామిషంబుబక్వము సేయఁ॥ 826

క॥ చిచ్చురకోలలుగ్రచ్చర
దెచ్చియొకటిమీదనొకటిదిరముగగొలిపెఁ।
వెచ్చులపుట్టగద్రచ్చగ
జిచ్చుపొడమెదానగాలిచెంజవిగాగఁ॥ 827

వ॥ అదియట్లనిన॥ 828

సీ॥ మంచిమాంసంబుశోధించిపంచినమాడ్కి ఖండించిపుడకలకాడగ్రుచ్చి
నిప్పులపైఁద్రిప్పిద్రిప్పిపాకంబుగావ్రేల్చిమూర్కొనియునువ్రేలకున్న
మంటకడ్డముపట్టిమరియుబక్వంబైనజపిజూచిదొప్పలుసంతరించి
చిరుతయు[illegible]ంబుఛిద్రంబుమొరకునుగారాకుగాకుండగూరజేసి॥ 829

గీ॥ చూచియింపారిసొంపారి సొబగుమిగిలి
యున్నబిల్వశాఖలుగొన్నిగోసి
తనదుజుంజాతతులమీదనునిచికొనుచు
నరిగెమొగలేటికాయయ్యయరిగియందు॥ 830

గీ॥ రెండుపుక్కిళ్లతోయముల్ నిండబట్టి
యడమచేజాపి శరములుబిడికిలించి।
యున్నకరమునబొలనించియున్నదొప్ప
సవధరించుఁ కన్నప్పదిపుటవచ్చి॥ 831

శా॥ చెప్పంగాలునదొంటిపూజదొలగించన్నోటిలోనీరుగన్నప్పం
డప్పుడుమజ్జనక్రియమహాహర్షంబునంచీర్చెబా।
గొప్పంజుంజురుమౌళి పత్రములు పూజోల్లాసిగాజేసిచే
దొప్పన్ దెచ్చినమంచిమాంసమొసగెందోషాధిరాణ్మౌళికిఁ॥ 832

క॥ అనయంబునిట్లుగన్న
ప్పనిరగ్గళభక్తిబ్రమథపతిగొల్వంగా
మునుగొల్చుదపసియాభో
జనములుగుడిలోనగాంచిసక్రోధుండై 833

సీ॥ అవిత్రమయ్యెశివాలయంబని నవ్యపంచామృతంబునబంచవదను
సదనంబుతోగూడస్నానంబుగావించి పాదోదకములనుపరమభక్తి
వేదోక్తగతిజల్లివెండియుబూజించివేగుండిమ్లేంచ్చునివిధముగాంచి
నేగినదపసియుద్వృత్తుడై యక్కటయెట్లుచూడగవచ్చునిట్టినిష్టబూజ
చెప్పగాలబోద్రోచిపుక్కిటి 834
నీటిమజ్జనంబునెరయదీర్చి
యెంగిలైనమాంసమెన్నంగనై వేద్య
మిచ్చుచున్నవాడుహెచ్చిపీడు॥ 835

ఉ॥ ఏనుదపస్వినిందుమృగహింసుడుయోగ్యుడుగాడుపీనితో
మానకనాకుబోరననీమానినద్రోహముసంభవించుము।
న్నేనుగునొక్కలూతవధియింపదెయిచ్చటమచ్చరంబున
న్నేనునునేడుపీనిగడు నేర్పుననూర్పులకట్టిబాపెదఁ॥ 846

వ॥ అనుచునతండాదంతిదంతువాయసంవాదంబెట్టిదనిసఖండశశిమండనుం
డెండంగాలెడుచెలదియఖండాకండపరశుపరిభాగంబుసందనతంతు
సంతానంబునకుంజుట్టునుం జుట్టినమ్రాకులం బ్రాకినతృణగుల్మలతాప్ర
తానంబునంబు లాధారంబుగావించికుని కడునిల్చిమంటవేదియుంగ
పోతంబులునుం విరచించితదగ్రంబున శిరంబుత్పాదించి ద్వారబంధం
బులుసోరణగండ్లునుం బోరుతల్పులునురమ్యంబులుగా నిర్మించిపరపుం
దప్పనిగొప్పకరవీరముకుళంబులనేకసంఖ్యంబులాడుగేహాళబంధంబు
లునుసంధించి శతదళదశశతదళ కమలరాజివిభ్రాజితప్రభూతపూజా
బంధబంధురానేకరచనానిచయంబుగావించి చెలందిత్రిసంధ్యలగానం
ధకారిననేకభక్తితాత్పర్యంబులగొల్చుచుండెనాసమయంబున॥ 837

మ॥ కరియచ్చోటికివచ్చితంతురచనాకౌశల్యముం గాంచికో
పరసావేశముతోడనీశ్వరునిపైబాదుట్ట సంధించెనే।
పురువోయంచు నిజక్రవచ్చలన సంభూతోరువాతంబుచే
హరుపైపాదురు వోవదట్టి ఘనతుండానీతపానీయముల్॥ 833

చ॥ హరునభిషిక్తుజేసికరియౌదలదెచ్చిసకల్వలంసితాం
బురుహములంబురాంతకుని బూన్చిత్రికాలమునిట్లుగొల్వనా।
తురమతిలూతమత్కృతివిఘాతమునొందగ జేయుద్రోహినే
నరసివధింతునంచుగుడికంతటనింతటబూన్చియుండగన్॥ 839

గీ॥ గజముచనుదెంచిగోపించుకరణిగాంచి
తంతువాయంబుదన దానియంతరంబు।
గొంతయైనను జూడకదంతికరము
వెంటదలకెక్కిదొలిచియాద్విపముఁజంపె॥ 840

ఉ॥ ఎప్పుడుగాలకంధరుడహర్పతికోటి సమప్రభుండుగ
న్నప్పవిముగ్ధభావముననన్యభక్తియునిస్పృహత్వముల్।
జెప్పకజెప్పినట్లెరుక సేయదలంచితపస్విప్రమోలదా
నెప్పటిలాగు శూలిధరియించెను మోమునమూడుగన్నులున్॥ 841

క॥ అందునొకకంటనుదకం
బందంద్రసవింపుచుండహరుడుండగనా।
కందర్పహరునిమీదను 842
తందరసుతుడటకువచ్చితగనీరుమిరెన్॥

క॥ తలపైపత్త్రిరిహరుపై
దులిపిపలలపూర్ణమైనదొంతిశివునిముం।
గలనిడియర్పింపదృగ్గలములు
పత్త్రిఁమునింగి గారగదొడగెన్॥ 843

వ॥ ఇట్లుగారుకన్నీరునిలువంగన్న ప్పహిఘుషణునకెత్తించిన యంతర్ధార
యుంటోలె మంగళంబై చెలంగెనట్లునుంగాక పిశంగతుంగోత్తమాంగ
రంగంబునంబొంగుగంగాతరంగిణీమృగాదపాదాహతిందొలంగిపాదో
దకంబై మతంగజభుజంగనపాంగోదకంబులింగోదకంబై యిట్లుత్రివి
ధోదకంబులుం ద్రిపుణయను మేనప్రతిమలంబై యొప్పెనప్పుడు ప్రసా
దికింద్రివిధూదకంబును బొందబాడియకదాయనంగసంగవై రిసర్వాం
గంబులుం బ్రుంగుండగుచునుండెనప్పుడు॥ 844

క॥ అగ్గలమయ్యెనుకన్నీ
రిగ్గజదనుజాంతకునకునిఖనోయనుచుఁ!
దగ్గరినేత్రముగనుగాని
బెగ్గలిగన్న ప్పశివునిపేర్కొ నివలికెఁ॥ 845

సీ॥ కటకటాయిదియేమికర్జంబుగలిగెనోనిటలాక్షనీకంటనీరుగార
నిందవినిగౌరినీరై ననాడును దడిగాదునిన్నుసుధాకరాంక
జనకుచేదనయునిందునిమించు నప్పుడునేడ్పునెరుంగవహీశభూష
చీరచించుడువిప్రపారమారడిబెట్టకారింపగన్నీరు గానవభవ॥ 846

గీ॥ రాలరువ్వంగగన్నీరురాదునీకుమన్ను
మోవంగ రాలదుగన్నునీరు
పరసతికిగాగభంగంబుపడెడువేళ
రాలవశ్రులునేడేలరాలెనీశా॥ 847

క॥ అనయంబున్నిట్లునేడ్వ
బనియేమీయాలిసుతులబాసిదసదపులం
జనవలసెననుచునేడ్చెదొ
ఘనలోకములొకడుబ్రోవగావలెననియో॥ 848

చ॥ మఱియును నాకటింగడుపు మండగ నుండగలేక నేనినుం
మఱచెదనంచు నేడ్చెదొ పవాసంబుఁ బస్మృగరాజియాగినన్
వెఱచెదనంచు నేడ్చెదవొ వేసవిసీవని పాటకోప
నరిముఱిబల్లెకుంజ నితిసంకదలంచుక నిట్టులేడ్చెదో॥ 849

గీ॥ చెడ్డపురువుముట్టజీవంబుపోకకు
పొగిలిపొగిలి కంటబుట్టెదేసి।
సిరుగారసిట్టునీ వేడ్చెదో హర
కలదె నీకు నేడ్పు కారణంబు॥ 850

చ॥ కలిగినజెప్పవేయనుచు కౌంగలి శంకరుసప్పళించున
ప్పలమును గంగనేమియిసబు త్రుడనేగలు గంగసంచున
శ్రుతులుదుడుచుచు శివాయటులఁజూచినసీ సరిలింగముల్ నినుం
బలుమరు నవ్వరాతగులబాసియు బాయటంచు నాత్మలన్॥ 851

క॥ ఈరీతిబలిక్కప్ప్రఁదయును
నూరార్చుచు నెవ్వఁడేటి కూరకుతంత్రి
యూరకు నాప్రాణేశా
యూరకు నాయన్న యనుచు నొగబుత బలుక్కన్॥ 852

గీ॥ ఉమ్మరికెయింతయేటికిసుడుసమనుచు
రొమ్ము ననుశంభు నేత్రోదకమ్ము లొత్త
నెసగుముద్దతకంటిలోకసవుగాగ
దాసతలపోసిశోధించు తన్నయసము॥ 853

ఉ॥ ఆంసకులంగ పర్దిసచలాంబకనుముని త్రిపట్టియా
లింగముకంటిలోనెరసు లేదుగదాయని కాగనూదునా।
ల్పంగొని గుడ్డుపైని పుడు గ్రక్కున బెట్టుసుమీదయం పిదా
నంగటిచీరదోగినమసంబునగుంచుచు నుండు వెంచియున్॥ 854

క॥ కనుగొల్కొదనదుప్రేలిడి
గొనకొనియె త్రినను గనుంగొనగారుజలం
బనికడకనొ త్రినంగొ
ల్కొనగారుందొంటియట్లుకీలాలంబుల్॥ 855

క॥ కొలుకులు రెండును రెండం
గుళులనదుమ నేత్రమెల్లగొలుకులగతియై
జలజలజలములువొలుకగ
గొలుకులనాకన్నునదుమగూడంగడలన్॥ 856

క॥ పింజిచ్చిగారుచుండగ
నంజుచుగన్నప్పహరుదృగశ్రుజలముని
ల్వంజేయకకడుపొగలుచు
బ్రాంజలియైమ్రొక్కులిడుచుబడిబడిలేచున్॥ 857

క॥ ఆకటకటాయనుహరుజూ
ట్టుకజుట్టుకతిరుగుభ్రమనిటునటువోమదిన్
వికలతనొందున్గన్నే టికి
గారణమరయుచురియుడెందములోనన్॥ 858

సీ॥ ఆనందబాష్పములని వితర్కింతునాహర్షచిహ్నంబులేదాననమున
గరుణాకటాక్ష వీక్షణవారియందునాజల్లనై యుండవుష్టములుగాని,
ఘర్మజలాసారకలవుమ్మదమెయన్నగన్నులబొదమునేఘర్మజలము
దుఃఖంబు ప్రేరేపదొరగునీరందునారెండుకన్నులగారకుండుటెట్లు॥ 859

గీ॥ గంటినేమేని రోగంబుగ్గలబోలు
దప్పవోకయొమరికోడిరెప్పవిధమొ
నొవ్వియోపొరగప్పెనొపువ్వుగంటి
పోటోతటీగన్నో మాదయోబుద్ధిదలప॥ 860

గీ॥ మైలయోయీవిధంబుదుర్మానసగతియె
కాకయుండొకయక్షిరోగంబొపేని
కేమిచేయుదుమందుమాకెరుకలేదు
నామనోనాథనాయన్ననాదుతండ్రి॥ 861

క॥ ముక్కంటివనుచువెరతురు
నిక్కంబుగనీకుద్రిభువనీజనులిటునీ
కొక్కెడచిహ్నముబుట్టిన
లెక్కింపనెసురలునిన్నులేశంబైనన్॥ 862

క॥ నీకంటిమంటపడసిన
యాకాముండాదియైనయర్థివరులెల్ల
న్నీకంటివార్తవిన్నంగ్రీ
కంటన్నగుచునీకు గీడుదలపరే॥ 863

గీ॥ ప్రాణప్రదమైనతలపైన బాసిపోదె
యంగహీనులగన్నంతసంగసలకు।
రూపవంతుండవిపుడుగురూపివైన
పల్చగాజూచినవ్వరెటక్కులైన బనలైనులేదు॥ 864

క॥ మునుహరికినయనమొసగిన
మనసిజహరుమహిమ యెందుమదసెనొకాపొలం।
బునవాబులుమృగములగా
స్నసలుపుపట్టిల్లినామనంబెట్లోర్చు॥ 865

ఉ॥ ఎవ్వరితోవచింతుదుదినెవ్వరుయేమియొనర్దురాత్మలోనె
వ్వ్యాధినింతవంతధరియింతు ధరింపకనేమిసేతునిం।
కెవ్విధిబోదుపోకమరియేమనియీదెసజూతుమాటలింకెవ్వియునేల
మందుబరమేశునింటికినేనెరుంగదు॥ 866

వ॥ అనిహర్షించి॥ 867

క॥ నీకంటికిమందగునే
నాకంటికికంటెమిగులనవనతభక్తి।
న్నాకన్నుమందువెట్టెద
నీకంటంగారునీరునిలువంజెలువఁ॥ 868

వ॥ అనికన్నప్పదనకన్ను కనుగీటినంతలో భల్లంబునంబెగిల్లంచి పంవదను
కంటిపైదనకన్నుసమర్పించెనప్పుడు॥ 869

శా॥ ఆనేత్రంబునగారునీరుడిగెదేవాధీశుడాకంటిసీ
గ్గానవ్వచ్చినజూచిమందహసనాభ్రాజన్ముఖాంభోజుఁడై।
యానిష్టాపరచక్రవర్తిదనకన్నర్ధేందుకోటీరుక
న్నుఁనైక్యమ్ము బొందియుండుటకు నాహోపుట్టితానిట్లనుఁ॥ 870

క॥ శ్రీకంఠునిదాకంటికి
జేకొన్నసదౌషధంబుచేరువనుండఁ।
నా కేలవగవననితన
డాకంటికిదాడిపెట్టెదగ్గరితెగువఁ॥ 871

క॥ తనజెప్పుగాలశంకరు
గనుగొనకుంగురుతుగాగదియించిమనం।
బునశంకలేకడాక
న్నునుబెరుకగపోవగామనోవేగమునన్॥ 872

శా॥ అత్యధ్యక్షనిజప్రచారుడుహరుండాసక్తిమైనత్తరిం
బ్రత్యక్షాకృతినిల్చిపిల్చిభళీరామాయుష్మకన్నప్పయా।
కృత్యంబేటికినంచుచత్కరములత్తంజేతులంబట్టిన
న్నిత్యుంగన్గొనవచ్చెగన్నపకుదృష్టిరేజముందేజమున్॥ 873

గీ॥ హరుడుగన్నప్పచేగొన్నయంబకంబు
మరలనిచ్చెనుయాకింటిమారుతనకు।
కన్నొసంగెనొయనగనాకాలకంఠు
సవ్యనయనంబునిరునాక్షణమునిలిచె॥ 874

ఉ॥ కన్నపకన్నులేహరువికన్గపయాహరుకన్నుదమ్ములే
కన్నపదేవుగన్నులటుగామినిజంబగునేనిదెల్పయా।
పన్నగభూషుకన్నులగబంధములుబ్బినయట్లయిప్పుడీ
కన్నపకన్నులందొరగుగారణమేమిసహర్షబాష్పముల్॥ 875

చ॥ హరుడుపురత్రయంబులదురంటగజూడగమూడుగన్నులం
దొరగినవారిబిందువులునూత్నవిభూషణభాతిదాల్చెనా।
నరుదెకృపాసమన్వితదృగంతనిరంతరనిస్సరజ్జల
స్ఫురణముచిత్రహర్షణమునుబొందగజేయుటయెల్లవారికిన్॥ 876

ఉ॥ అంతటనంతటన్సురసురాగ్రజముఖ్యులుమ్రొక్కుచున్భయ
భ్రాంతతమస్తకస్థలవిరాజితహస్తసరోజులౌచుద్రై।
యంతవచోమచర్చికలనర్ద్రిబశంసలుసేయభూనభో
భ్యంతర మంతయుఁ మునుగనానాధక్కలు మ్రోయుచుండగన్॥ 877

గీ॥ కుసుమవర్షంబుభూమిపైగురియుచుండ
బ్రమథులొప్పగగన్నప్పభక్తిగతికి।
హరుడుప్రత్యక్షమగుటయునటమున్న
ఘోంచుకొనియున్నతపసిహర్షించికాంచి॥ 878

గీ॥ మ్రొక్కిగన్నప్పదేవునిమ్రోలనిల్చి
యతనిసద్భక్తిమార్గంబునభినుతించి।
నీకునెగ్గుదలంచిననీచునన్ను
గావరక్షింపుమనిబల్కెగరుణబుట్ట॥ 879

చ॥ శివుడనసీవనంగమఱిఁజెప్పఁగనున్న దెభేదమిట్టిమా
గ్ధవిభవముఁ మహత్వమును సంచితసాహసగౌరవంబుని।
ఋప్పవినరులందు గల్గమి ప్రభూతమశాస్త్రదాగమత్రయీ
నివహముఁబొందునెందయిననెట్టనపిందుమెయిట్టిచిత్రముల్॥ 880

క॥ నల్లవొనల్లవోయనుచున్బిల్లపతిఁంద
పసివాగడనివ్వెరపడుచుం।
దల్లిభవానియుగనుగొని
బల్లవితమనస్కుఁడగుచుభక్తుడుభవుడుఁ॥ 881

వ॥ అన్యోన్యనిరీక్షణంబు సేయుతఱింబరస్పర నయనంబులొక్కనవత్రైదొరసి తెరసియొండొంటితోనంటిచేకొని యొండొంటిచూపులొండొంటిలోపల చొచ్చియైకమత్యంబువడసె పంచవదనుకన్నులుచంచురేని కన్నులతోడునీడలోకాకలో కేశుకన్నులుకన్నప్పకన్నులసయిదోళ్లో మఱియునీకరకంఠుకన్నులుకన్నప్పకన్నులకు గావించినమించుటద్దంబులోలేకకన్నప్పకన్నులువన్నగధరుకన్నులప్రతిబింబంబులో యట్లనుంగాక భవునయనంబులుకన్నప్ప నేత్రధరిత్రీజలంబులబాయు కొమ్మలోయదియునుంగాకకన్నప్పకన్నులు శంకరనేత్రగుప్తాంకురంబులొ వెండియుఖండపరశునేత్రంబులుకన్నప్పనేత్రనాళీకంబులులోకనాయకాలోక నానోకహఫలంబులోపౌనఃపుణ్యంబునంగన్నప్పకన్నులువియన్నదీధరునికన్నులయి నీలగళుకన్నులుకన్నప్పకన్నులఁగనుపట్టుయన్నాల్గుంగన్నప్పనయనాంబుజంబులోకాకయన్నాల్గుశంకరునేత్రపంకజంబులోయననువుగా దాల్చియుండెనంతియకాదు॥ 882

చ॥ అనలవిలోచనంబునకు నవ్వలిక్రిందట తుండుఘాయనీ
శునినయనద్వయింపగులజూచెడుముగ్ధునిదృగ్యుగంబుతో।
జెనగొని నాలుగయ్యెపురభీకర నేత్రములట్లనాలుగై
కనబడెనీశుదృష్టిబెనగఁబడికన్నప రెండుకన్నులుఁ॥ 883

ఉ॥ అన్నెరికన్న పేశ్వరుననన్యగ వీక్షణలొచుదమ్ముదా
రున్నతితోడజూచుకొనుచున్న తెరంగరయంగనప్పుడా।
ప్పెన్నిజదృష్టిచేద్రిపుటి పేరడగించిని జైక్యసిద్ధిగై
కొన్నయఖండచింతయనిగూఢత రెండయియుండె నానిలఁ॥ 884

క॥ నాలుగుకన్నులకాంతిఁ
ఫాలవిలోచనముకాంతిఫలియించెనికం।
గాలునెయేగతిజూచిన
నోలిపురత్రయముమగుడనుద్భవమైనఁ॥ 885

గీ॥ చెరుకువిలుకాడు నెమ్మేనుమరియుదాల్చి
మచ్చరించినగాలుండుమచముదిప్పి।
క్రమముదప్పినదొల్లింటికరణివారు
గాలుదురెశూలియేకంటగడగిచూడ॥ 886

క॥ యుగయుగములనిటపైయా
నగధరుడేకంటజూచిసంగాలునెయి।
జ్జగములుమున్నికన్నున్నగజాసురహరుని
నుగ్రనయనుండండ్రే॥ 887

ఉ॥ అన్నియునేలనాటికిబురారికిపన్నగయాదయాంటకం
బున్నశిరాలువిందునకునొప్పునెచిత్తముచిత్తజారికిం।
గన్నపయూవిలోచనముకాలముసండగ నుందనీశుభూ
ధృన్నిలయుండులోనగునె పెద్దయు వేదకభ్రూణహత్యకుఁ॥ 888

సీ॥ నాదేపినాకికినయసంబుగల్గినజూచునేనిమ్మవ్వసుతునిచావు
హరునకీయమృతయాక్షిముస్నండిన నణచుచేనంచెన్నయక్షియుగము
నీనేత్రము స్నిశుడెఁసినబాలుని బోవంగనిచ్చునేపుట్టిదొడుక
సీయక్షిదొలియున్న వేయుసుసేటికిహరుడుదయాకరుండసగమసడె॥ 889

గీ॥ యితనినేత్రంబుమున్నున్ననిందుమౌళి
యధికసౌందర్యయుతుఁడునానవనిజనఁడె।
యిట్టినేత్రంబుమున్నుగన్పట్టియున్న
నెట్టికాంతలమెచ్చునేయీశ్వరుండు॥ 890

ఉ॥ కన్నపనేత్రపంకజముగల్గఁగఁ జేసుడుసర్వసౌఖ్యసం
పన్నత నుండెగన్నప్రవిభాస్వరపాదముపాదరక్షసో।
కన్నిజభక్తవత్సలునిగానుతియింతురుకంతురుకంతువైరిని
న్నెన్నుఁగచెప్పుసోకిజనసేవ్యతజెందెను మౌళిచంద్రుడుఁ॥ 891

శా॥ ఈ చెప్పించుకదన్నుసోకుటఁగదాయీగంగదాతీర్థమై
భూచక్రంబుననన్నుతింపబడియుంబూర్వంబునఁబ్రహ్మదా।
నీచెప్పున్నగనుంగొనండెగిరి జాధీశస్ఫురన్మస్తకం
బీచెప్పీఁడు దాల్పబట్టి విభుడయ్యెఁ దేవతాజాతికిఁ॥ 892

క॥ హరిగాననిచరణముగల
హరుభక్తులపాదరక్షహరిసూనుడుదా।
నరసికనలేనిశంకరు
శిరమునకాభరణమయ్యెచిత్రముగాదె॥ 893

ఉ॥ చెప్పెడిదేమియీయెరుక జెప్పుమహత్వముచిత్రరూపదం
బప్పుడుసోకశూలిభువనావలియందుప్రసిద్ధుడయ్యెఁసీ।
యొప్పులకుప్పుపుక్కిటపయోకణముల్దడియంగఁబట్టముఁ
ముప్పురముల్జయించినమనోభవశత్రుడునిత్యుడౌటయుఁ॥ 894

గీ॥ ఇతనినిర్మాల్యముధరించియిందుమౌళి
నిర్మలుండయ్యెనితనివినిర్మలప్ర।
సాదభోగంబుకతననుజననమృత్యు
రహితుడయ్యెనుగిరిసుతా సహితుడీలను॥ 895

తే॥ మృడుడు కన్నప్పవేషంబు గుడుచునాడె
వేదశాస్త్రవివేకవీథి గడచె
హరుడుఁ గన్నప్పయుచ్ఛిష్టమారగించి
విధినిషేధాద్వయాతీతవృత్తుడయ్యె॥ 896

గీ॥ లింగదేవుండు గన్నప్ప లింగిగాన
నంగమంతయు నత్యుత్తమాంగమయ్యె
హరుఁడు గణపాలు చేతిలింగాంగియయ్యె
నంబి చేభక్తుడయ్యెఁ బనాకపాణి॥ 897

వ॥ ఇప్పుడే కన్నప్పచేత సన్నుత సర్వాంగ ప్రసాదియయ్యె ననంగ శాస
నుండనియనేక ప్రకారంబుల భక్తానీకంబాకాంక్ష వినుతింప జగజ్జనంబు
విస్మయంబంద నిందుధరుండందంద గన్నప్ప దేవునిం గౌఁగిటం జేర్చి
చతుర్వర్గఫలంబులాదిగాఁ గలవరంబులెవ్వి గావలసిన నడుగు మనుడు చి
రునవ్వుం దనముగంబున నిగురొత్తం జేతులెత్తి యాచిత్తజారికిం జోహరు
వెట్టి యిట్లనియె॥ 898

క॥ ఎఱుఁగ న్మోక్షంబులవే
రెఱుగ న్వాంఛితము లెఱుగనే వేడేలా
గెఱుగుదు నెఱుఁగుదు మఱియును
మఱియును నెఱుగుదు నిన్నుమారవిరోధీ॥ 899

ఉ॥ కొవునసీవరంబులును గాయజసంహరి యుల్లసీకృపా
ప్లావితదృష్టి నాపయి నిబాయక యుండఁగఁ బాదుకొల్పినా
భావము దృష్టిదృక్చరణపంకజసంకరమై చనంగనీ
వేవరమన్న గన్నఁ బశుపిశ్వంబుం దొసగెం దదిష్టముల్॥ 900

క॥ కన్నప్పకు నభీష్టము
పన్నగధరుఁ డొసఁగె సత్కృ
పాలోకనసంపన్నుని గావింపుచు నా
కన్నప్పయు హరునికెదురుగా నిల్చె వెసన్॥ 901

క॥ ఈలీలఁ దోడననన్యో
న్యాలోకనతత్పరాత్ములై కాశిహస్తిలో
బాలాక్షుడుగన్నప్పయు
హేలాగతినున్న వారలిపుడుఁ బుదమిఁ॥ 902

గీ॥ నేఁడుఁ గన్నప్పపుటక్కిటిని టశివుని
మజ్జనంబాడ్పుచున్నారు మరియు నతని
పూజచేసినపువ్వులభూతపతికి
నతని శేషంబు పెట్టుదురభవునకును॥ 903

క॥ కన్నర్పించుటనవనిం
గన్నప్పయనంగఁ బరఁగె ఘనవై భవుఁడై
సన్నుతికెక్క నతనికథ
విన్నం జదివినను ముక్తివేగమ గల్గుఁ॥ 904

తే॥ ముగ్ధశశిఖండజూటుండు ముగ్ధభక్త
వరులఁ గృపనేలునీరతివసుధ ననుచు
బసవదండాధిపుడు ముగ్ధభక్తకథలు

చెన్నబసవన్న వినుచుండఁ జెప్పుచుండె॥
తే॥ క్షితిని ముగ్ధులకథలిట్లు చెప్పఁగథల విధము నయ్యెఁ గదా
యనివికసితాత్ములై చుశితికంతుకథలఁ బ్రసర్తినగుచు
ననచెభక్తులకును బసవన్న మొక్కె॥

చ॥ మును పినవేపురారిగణముఖ్యుఁడిలం గళియంబనాయినా
రను శరణుండు మిమ్ము హరహంబు సునే సుముగా సగించునా
యనుపురశంభుతుల్యులగు నార్యులమిమ్ము సగింపఁగల్గెనా
మనుటకు సంశకంపఁ బరియన్యతయొద్ది యటంచునుబ్బుచుఁ॥ 905

క॥ అవిరళభక్తిసుఖపయో
ర్ణవముం దేలుచును బసవన ప్రభుఁడు సుభ
క్తవరులు పేరోలగమై
సవిశేషానుభవమందజరగగనంతఁ 906

వ॥ మఱియును॥ 907

సకలేశ్వర మాదిరాజుకథ

క॥ పెద్దలకుఁ బెద్దమరి పె
న్నుద్దులకును నెల్ల మొదలి యొద్దిధరిత్రిన్
బుద్ధులప్రోకవిబుధసం
పద్దీనిధి సుభగమితసుభాషానిధి యున్॥ 908

క॥ సుమనోనురాగయుక్తుం
డమలినచిత్తుండు గుణగణాన్వితుఁ డకలం
కమహితదానకళావి
త్తమతియు వీణాప్రవీణతాదుర్యుండున్ 909

శా॥ యమనియమాసనవ్రతపరాయణవృత్తి దురంతసంసృతి
భ్రమశమనైకసంస్మృతియపారకృపానిధినిర్గతార్తియా,
గమనిగమాంతచక్షుఁడు జగన్నయతత్త్వవిచారపారగుం
డమితశమాదిషట్కయుతుఁ డార్యశిఖామణి నాఁ గనిద్దరన్॥ 910

గీ॥ మనుచునుండును సకలేశ మాదిరాజు
దచ్చరిత్రము మిగులఁ జిత్రము ధరిత్రి,
నెట్టులన్న నతండిలయేలు నంబె
యను పురము రాజధానియై యలరుచుండ॥ 911

క॥ వితరణవివేకరూపా
ప్రతిహత విభవములఁ దనకుఁ బ్రతిలేక సుఖ,
స్థితిరాజ్యము సేయనతని
మతి చిక్కెను లింగజంగమప్రతిపత్తిన్॥ 912

వ॥ చిక్కిన నతండు దక్కిన సత్కృత్యంబులుడిగియు నురాజభరు రాజోపచారం
బుల ఘడియ ఘడియ దప్పక పుష్పపత్ర విచిత్రరచనానిచిత పూజా
మందిరాంతరంబు నర్చించి యగ్గించునప్పుడు ముప్పదిరెండు రాగంబు
లకును బ్రశస్తంబగు రావణహస్తంబును బ్రహ్మవీణయు లావణ్య
వీణయుఁ గైలాసవీణయు నాకాశవీణయు బినాకవీణయు సారంగవీణయు

గూర్మపీణయు గౌరీపీణయు గిన్నెరపీణయు జనకవీణయుననునివి
యాదిగాఁగలవీణలందు ముప్పదిరెండు రాగంబులను శ్రుతులుందప్ప
కుండఁగూర్చియోజించనది యునయ్యింంచు విల్యానినొంచిన పంచవద
ననకేరాగంబుమనోనురాగంబు నాపాదించునారాగంబునకు పీణవిన్యా
ణంబుగాధ్వనియింపనప్పుడ వ్వరమేశ్వరుండా పీణయుపాణిపద్మంబున
బాదుకొల్పి మొగచాళంబును సవతాణంబునుం దాళపట్టెయుంగ ర్తరిబో
ళవణియు సారణయును మృదుమధురస్వరంబుల ముట్టుచుగట్టువట్టిపతి
చిత్రంబిగురొత్తనవధారు సకలేశయవధారునిత్యకళ్యాణయవధారు
ప్రాణనాయకా నాదప్రియాయనుచునారాగంబుతానాలపింపనభి
ముఖుండై సప్తస్వర సంభూతంబులగు నిరువదిరెండు శ్రుతులంగూర్చి
కావుళనారాటయుక్తంబుగా జౌదళంబను శారీరంబున సనిబద్ధపద్ధతినా
ళతింజేసెఁ గ్రమ్మరగమకసప్తకంబు సంధిల్లనల్లసమంద్రమధ్యమతాళం
బులయలంఘితంబులునిగుడశుద్ధనాళసంకీర్ణంబులు మెఱయదేశి
కుమార్గంబువెలయశ్రుతి మధ్యవిళంబితలాళమానంబులనూనంబులుగాఁ
జూపి ధాతువులునంగంబులునుజాతులరీతులునుందపకొత్తనిబద్ధ
రూపంబున వైళంబుదాళంబు సాళిపెళ్యాపెల్లి జాయియనుజాయియు
చితమొయ్యారంబుభంజళంబునుఖచరంబును పషమంబునుగ్రహమోషం
బులును ఫజిపణియురవణియునుభరణిమితాయినిజవణానివలంబని
చయవైధనమునిగీతసుధాయినగీతంబును విశ్రగ్రహిత్రితయంబును
నంశుకలవితగాడంబులునురాగకౌకునుంబొచ్చగాడంబును దేశికాకును
సిందువుకరుణాకౌకునునఖకర్తరియునుహిళువాయియును దవహరణంబు
మను వాయిగుండాగుండియుభ్రమరపలయునుగురడి మోడామోడియు
నుద్రు వాళంబుతిక్యాయిహోయిలుజొక్యాయియాదిగాఁగల రాగంబుల
పాయంబులంబొరయకుండ దేశాక్షిధన్యాసిమలహరి రామక్రియలత
సారంగనాటగుజ్జరిమేఘరంజీవేళాపుళిమాళవశ్రవరాళి కాంభోజిగౌళ
పంచకంబు బంగాళంబుగురంజిభైరవిద్వయంబును పళిభంజరంబు
గుండక్రియకాశికదేవక్రియమధ్యమావతిదోడివసంతంబును నాదిగాఁగల
రాగంబులయందుబురుషరాగ స్త్రీరాగంబులరసిలక్ష్యలక్షణ యుక్తం
బులును చకార యుక్తంబులుసునాద గంభీరంబులునునూత్నసౌరోక్తి
జాతంబులునునగుగీతంబులును బాడుచుండు సమయంబున॥ 913

క॥ తమకముతో నిఖలవాది
త్రములును మ్రోయంగ జన పరంపరసంతో।
షమున నటియింప హరగణ
సముదాయముఁ గాంచి మొక్కె సద్భక్తిమెయిన్॥ 914

ఉ॥ పాయక యిట్లహర్నిశము భక్తుఁడు లింగసమర్చనాపయ
స్తోయధి నోలలాడఁగను శోభితరాజ్యరమాసుఖంబులై
నాయతచిత్తవృత్తియొకయప్పుడు ప్రాలకయుండెనున్నెడం।
గాయజవైరి సేవకనికాయము గన్గొని పల్కె సీగతిన్ 915

క॥ మల్లరుసన దొల్లిమహీ
వల్లభుఁ డీకీర్తి రాజ్యవైభవము మది।
న్నొల్లక శ్రీగిరికరిగిమ
హోల్లాసత నచటయోగ యుక్తుండగుచున్॥ 916

క। ఆగిరిబిల్వవనంబున
యోగంబును శంభుభక్తియోగంబును జె।
న్నైగరిమంబుగ నొందుట
బాగొప్పఁగ వినియె శంభుభక్తుల చేతన్॥ 917

చ॥ వినిసకలేశమాదిపృథివీపతియంతయు వేగ శ్రీనగం
బునకును జేరి మల్లరుసు ముప్పిరిగొన్న ముదంబునంగనుం।
గొనుమతి శ్రీపతి వినుతకుధ్రవిశంకటకూటకోటులన్
ఘనతరపుణ్యతీర్థములఁ గామిత సత్ఫలదస్థలంబులన్॥ 918

ఉ॥ స్ఫాటికపర్వతాగ్రముల బాసురశృంగములన్ మునీశసం
ఘాటజకోటులన్ గుహల గోరగసంకరభీమ భూములన్।
హాటకపర్వతాగ్రముల నవ్యమణీమయశైలవంక్తిపు
ట్యాటవులన్ నదీతటుల నాశ్రితభూరిశిలాతలంబులన్॥ 919

క॥ పాతాళగుహలఁ బ్రచ్ఛ
న్నాతతపురభూములందు నారామములన్
ప్రీతిఁదగు గుహాంతములఁ బ్ర
భూతవనజసరసనివహభూభాగములన్॥ 920

క॥ గిరిశేఖరనిస్వరని
ర్ఝరచయములదృష్టిమాత్రసాక్షాన్మోక్ష
స్ఫురకరుణారామంబుల
వెరవారఁగమరియుబరుసవేదులఁగనులన్॥ 921

క॥ అంతంతనిల్చినిల్చియ
మూంతకునేకాంతనిష్ఠనర్చింపుమన
త్యంతఁరతినతఁడుబిల్వవ
నాంతరముంజేరవచ్చెనచ్చటజూడన్॥ 922

క॥ రుద్రాక్షమహీరుహములు
రుద్రాక్షమహీధరములురుద్రాక్షగనుల్।
రుద్రాక్షనదీనదములు
రుద్రాక్షమయంబమరియురూఢిన్‌జూడన్॥ 923

క॥ భసితధరిత్రీధరములు
భసితమహీరుహచయంబు భసితపుగనులున్।
భసితంబునదులునదములు
భసితామయంబగుచునచటభాసిలుమరియున్॥ 924

క॥ లింగధరాధరపంక్తులు
లింగధరిత్రీజరాజిలింగాకరముల్।
లింగనదంబులునదులును
లింగమయంబగుచుఁగొంతలెక్కచనంగన్॥ 925

క॥ జంగమశిలోచ్చయంబులు
జంగమపృథ్వీరుహములు జంగమలతలుఁ
జంగమతృణగుల్మంబులు
జంగమతీర్థములగములు సన్నుతికెక్కఁ॥ 926

క॥ సల్లాపశైలజాలము
సల్లాపఫరాజరాజి సల్లాపలతల్
సల్లాపగుల్మసంతతి
యెల్లెడఁ గనుపట్టుచుండు నీక్షింపంగఁ॥ 927

ఉ॥ గాయకకుంభినీధ్రములు గాయకభూరిమహీరుహావళుల్
గాయకగుల్మసంఘములు గాయకసద్వ్రతతీప్రతానముల్।
గాయకవిస్ఫురన్మృగనికాయము గాయకపక్షిలక్షలుఁ
గాయకగూఢపాత్రలును గాయకబంభరనింబపంక్తులుఁ॥ 928

ఉ॥ నాట్యమహామహీధ్రములు నాట్యమహామహిజాతసంఘముల్
నాట్యలతావితానములు నాట్యమహోరునికుంజగుల్మముల్।
నాట్యమృగవ్రజంబులును నాట్యకలావిదనేకపక్షులుఁ 929
నాట్యబలీముఖాళియును నాట్యవిశారదవానరంబులుఁ॥

సీ॥ జ్యోతిరశ్మదులు తృణజ్యోతులు కాష్ఠాంగజ్యోతులు పైకరాడ్జ్యోనేతిషములు
జలశిలోచ్చయములు జలవృక్షచయములు జలవిహంగంబులు జల
మృగములు
బహురూపశిలలును బహురూపవృక్షముల్ కొమరారు బహురూపగుల్మలతలు
శివరూపనదులును శివరూపగిరులును గొమరారు శివరూపగుల్మలతలు॥
930

గీ॥ ఖేచరాద్రులు ఖేచరక్షితిరుహములు
ఖచరగుల్మవితానంబు ఖచరలతలు
ఖగసరూపశిలాకుంజనగలతికలు
హర్మ్యమయగిరి తరుగుల్మ హారిలతలు॥ 931

క॥ మృగరూపవృక్షకులమును
మృగరూపశిలావళులును మృగరూపలతల్
మృగరూపగుల్మపంక్తులు
బొగడొందెనుబిల్వవనముపొంతన్మరియుఁ॥ 932

సీ॥ నరరూపశిలలునునరరూపవృక్షముల్ కొమరారునరరూపగుల్మలతలు
సురరూపగిరులునుసురరూపతరులునుగుములైనసురరూపగుల్మలతలు
చూతవృక్షములుప్రసూతవృక్షములునుజాతశైలములుప్రసూతగిరులు
గంధర్వవృక్షముల్ గంధర్వశిలలునుఁపేరులేనిగంధర్వగుల్మలతలు॥
933

గీ॥ నీడలుదిరుగకుండెడునిత్యతరులు
నీడలుదిరుగకుండెడినిత్యగిరులు
నీడబొడఁగానరానిసాన్నిధ్యతరులు
నీడపొడఁగానరానిసాన్నిధ్యగిరులు॥ 934

క॥ దూరముననీడదోఁచుధ
రారుహములుశైలములునుప్రమాకులుగిరులుఁ।
మారక్రీడయొనర్పఁగ
భోరునజన్మించుబాలభూరుహగిరులుఁ॥ 935

క॥ వృక్షములుగొన్నిగొలువఁగ
వృక్షనిచకాయంబునెక్కివిసపసరతితో।
నీక్షితిపైఁజనుసంబర
వృక్షంబులుగిరులునెక్కివిహరించునొగిఁ॥ 936

ఉ॥ ఎక్కఁగనుంగొనఁజగములేడునునేడును దేటతెల్లగా
నెక్కొనగాఁనవచ్చునవనీరుహపంక్తులనట్టులద్రులుఁ
ద్రుక్కకయెక్కి యెక్కడకుఁద్రొక్కక యుద్యమమాచరించినఁ
జక్కఁగ గొంచునక్కడకునాగుద్రుమంబులునట్టియద్రులుఁ 937

సీ॥ ఎక్కఁ దలంచిన నేరూపమైనను గక్కునఁ జేయు ధరాజగిరులు
నగము మృగంబును నగపక్షిజంబును నగము నగంబును నగము విటపి,
ఫలవృక్షములఁ బాటిఁ బరఁగు శైలంబులు గొంకలక్రియ గరిగొనగిరులు
నొక్కొక్క ఘడియకు నొక్కొక్క ఫలములరాలుచు ఘడియా రసారములను॥
938

గీ॥ మఱియు నొక్కొక్క ఘడియకు మంజులీల
చెలఁగ పసిఁడి ఘడియార శిఖరచయము
మొదలు నఱకినఁ గ్రమ్మ రసముకుదరులు
మొదలు ద్రెంచినఁ గ్రొమ్మల నటుకలతలు॥ 939

గీ॥ పారవైచినఁ గ్రమ్మరఁ బారుదెంచి
యచ్చటననె లకొనియుండు నశ్మములును,
రవియుదయమందయుదయించి దివికిఁ బెరగి
రవిడిగఁగ డిగ్గిపోవు ధరాజగిరులు॥ 940

సీ॥ నాలుగువాకిళ్ల నవిగానుపించుచు నాలుగు కొమ్మల నాల్గు చరుల
నడుమెక్కి చూడంగ నగరంబు గన్పించు శ్రీశైలతరులు శ్రీశిఖరగిరులు,
గంగాదిస్నానాలకాంక్షమై నేతెంచి యెక్కిన నగములయెల్ల యపుడు
పాతాళగంగలోపలఁ దానమాడించు గంగావనీజాత గాంగగిరులు॥ 941

గీ॥ మఱియుఁ దమలోన నారయంగ మంటపాదమి
వరుస దరికొనికాలెడు తరులు గిరులు
క్షీరవృక్షావళులు నతీరగిరులు
క్షీరపూరిత దీర్ఘికల్ క్షీరనదులు॥ 942

వ॥ చనియెక్కిన నష్టాపష్టినదులంగ నుపింపడితరులు గిరులును వెలయు శ్రీగి
రి మఱియును॥ 943

క॥ దధిఘృతయుతవృక్షంబులు
దధిఘృతయుతపర్వతములు దధిఘృతనదులున్
దధిఘృతతటాకంబులు మఱి
దధిఘృతదీర్ఘికలు నమరుఁ దత్ప్రాంతములన్ 944

క॥ అమృతమయపర్వతంబులు
నమృతమయావనీరుహములునమృతతటాకా।
క్రమనిర్మలసమభూములు
నమృతోజ్జ్వలదీర్ఘికలునునయ్యెయ్యెడలన్॥ 945

క॥ కనకమయపర్వతంబులు
గనకమయావనీరుహములుగనకమయతటా।
కనివహములుగనకోజ్జ్వల
ఘనదీర్ఘికలునుబథమునఁగానగవచ్చున్॥ 946

గీ॥ కనకమృగములుకనకోరగములగములు
గనకపక్షులుగనక భృంగములుగనక।
కుంజములుగనకలతికపుంజములును
గనకరేణువుల్మరికనకంపుటిసుము॥ 947

క॥ కనకమయహర్మ్యపంక్తులు
గనకోజ్జ్వలగోపురములుగనకప్రాకా।
రనివహములుగసకపుమ
ళ్లనునెల్లెడలఁబిల్వవనములోఁగనుపట్టున్॥ 948

చ॥ మణిమయపర్వతంబులును మంజుమణీమయవృక్షవాటులున్
మణిమయగుల్మకూటములునవ్యమణీమయమల్లికాళియున్
ప్రణుతననీనరత్నమయపర్వతరత్ననికుంజవల్లికల్
గణుతికినెక్కి పెక్కెడలఁగానగవచ్చును శ్రీనగంబునన్॥ 949

సీ॥ ఒకమ్రాఁకుచూడంగ నొకకొమ్మశోకంబునొకకొమ్మసురగి
యునొకటిపటము
నొకకొమ్మకురువకంబొకకొమ్మక్రముకంబునొకకొమ్మఘనసారమొకటి
చెరుకు।
నొకకొమ్మచందనంబొకకొమ్మదిలకంబునొకకొమ్మచంపకమొకటిదాని
యొకకొమ్మమందారమొకకొమ్మవకుళంబు నొకకొమ్మశ్రీఫలంబొకటి
పొన్న॥ 950

గీ॥ యగుచుఁ బెంపారు నొకమ్రాని యందుఁ బూఁచు
నొక్క పుష్పంబు విరజాజి యొకటి మల్లె
యొక్క పుష్పంబు చామంతి యొకటి గోఁగు
యొక్క పుష్పంబు కరవీర మొకటి కలువ॥ 951

సీ॥ ఒక పండు సహకార మొక పండు జంబీర మొక పండు నారంగ మొకటి యనఁటి
యొక పండు నేరేడు నొక పండు వెలఁగయు నొక పండు ఖర్జూర మొకటి యీఁద
యొక పండు దాడింబ మొక పండు మోవియు నొక పండు గంగరేఁ నొకటి పనస
యొక పండు మాలూర మొక పండు ద్రాక్షయు నొక పండు తుమికయు
నొకటి నెమ్మి॥ 952

గీ॥ మఱియు మొదలొకటై యుండి మ్రానిమీఁద
పెక్కు రూపములై యొప్పు భూమిజములు
వెండియును వృక్ష మొక్కటై యుండి పెక్కు
వర్ణముల నొప్పు బహువృక్షవాటికలును॥ 953

క॥ ఒకదిక్కు నలుపు దెలుపును
నొకదిక్కుఁ గపోతవర్ణ మొకదిక్కు సుసొం
దొకచో మాంజిష్ఠంబును
నొకచో రక్తమయి నొప్పుచుండు నగాళిన్॥ 954

గీ॥ కొంత విద్రుమమును మఱి కొంత ద్రాక్ష
కొంత యేలకదాంబూలి కొంత మఱియు
మూల మొకటయ్యు బహురూపములు ధరించి
వలను మించుచు నుండెడు వల్లరులును॥ 955

వ॥ వెండియు లింగాంగగణంబులకు నేకాంగడ వడి వడ తెంచి సుడిగొని కసవు
దుడుచు మారుతంబులును మఱియు మందాకినీ మౌళి మందిరాబంధ బృం
దంబు సందంబులు గా సందులు గలయ సమ్మార్జనంబులు శేయు స్వల్ప

వర్షంబులును చెరుకుదిండిజోదుంగలకుమంటలుగమియుమిక్కిలికంట
గండగింపుగాకయింపుగా గ్రక్కునగ్రుక్కునసృక్కగొన్నచుక్కల
రాచతాల్పుగేహంబులకుమచ్చికవచ్చిమజ్జనంబార్చుతీర్థంబులును
ఇంద్రచందనమందార కుందారవింద కుందముకుంద మందిరశతానంద
సంకాశమహేశునగంబు సొంగంబుగానంగ రాగంబుదలకొల్పవచ్చింద
నాగంబుల పూగంబులునుకుంజరదనుజభంజనునకంజలిపూర్వకంబు
గామంజుల ధూపంబులర్పింపవిసువకవిసవినంజనుదెంచు ధూపవసు
ధారుహంబులనివహంబులను సచ్చిదానందకందంబులును నిందుధర
లింగసందోహంబులకమందాను రాగంబులననీ రాంజనంబులిచ్చి
వచ్చుపియచ్చరరమణిశ్రేణివిభ్రమంబుగైకొని చనుతృణకాష్ఠజ్యోతిసం
ఘాతలబులునుచిరుతొండనంబిచిత్తంబొత్తి చూడవెండిపసినిసువుంగూర
గావించి యారగించిన పంచాస్యమూర్తులకు ఫలహారంబులు సేయు
ఫలవృక్ష పుంజంబులసమాజంబులనుఖండశశిమండనులింగమంథలికిఁ
బండినవేడుక విడియంబులు సమర్పించి కముక్రప్రముఖసాలంబుల
జాలంబులునుగన్నులపండుగైయుండువెండియు॥ 956

క॥ తమతమపేళ్లనుశివలిం
గములఁబ్రతిష్టించివృక్షగణములువృక్షే
శమహేశనమోయనివృ
క్షములుగొలుచువృక్షలింగసంఘముమరియుఁ॥ 957

క॥ గిరులుగిరిగహ్వరమ్ముల
హరునిల్పిగిరీశశరణమనుచుగొలుచున
ట్లురగమ్ములుమ్రుగనాయక
శరణమనుచుఁమ్రుగేశలింగసంఘముగొల్చుఁ॥ 958

క॥ ఖగనాయకశరణమునుచు
ఖగములుజనుదెంచిగములుగములయి వేడ్కఁ
ఖగలింగములభజింపుచు
నగణితభయభక్తిమెలఁగుననవరతంబుఁ॥ 959

క॥ ఉరగాలయమునసురగము
లురగేశ్వరశరణమనుచురుమతిఁ గొల్చుచుఁ
శరణంబతిశయమునమున
గరముగొల్చులింగములస్వకస్థలులందుఁ॥ 960

క॥ జలనాయకశరణమనుచు
జలజాకరసంఘములునిజస్థలులందుఁ
జలలింగములనుగొలుచును
న్నిలనిట్టులఁ దీర్థములనిజేశులగొలుచుఁ॥ 961

క॥ మునినాయకశరణమనుచు
మునిలింగంబులనుగొలుచుమునితతిశబరే
శనమో యనుచునుశబరా
ళి నిజనివాసములశబరలింగముఁ గొలుచుఁ॥ 962

చ* ఉపమకుమీర ఘోరమగునుగ్రతపంబొనరించుదాపసా
ధిపులునుమీఁదబుట్టలిడదేహముగానఁగరాకగట్టుల
ట్లుపరమతాకృతిఁ వెలుగునట్టి మునీంద్రులమీఁదవృక్షము
ల్నిపుణతమొల్వవృక్షములలీలనగ్రాలుమునీశ్వరాళియుఁ॥ 963

క॥ శిలలననఁగ పెనఁగి పెనఁగి
శిలలగతినిబొలుచుమునులు శిరములువిడి మే
నులుమునుఁగబెరగినీలా
ద్రులచెలువము దాల్చియుండు రూపితమునులుఁ॥ 964

గీ॥ పరమకాష్ఠతిభావనాపరతఁ దగిలి
ధరణికాష్ఠంబులట్టులఁ బరఁగుమునులు
మవిఁదలలుమూపిపదములుదివికిఁ జాచి
దేయుఁ బవలునుదపమాచరించుమునులు॥ 965

సీ॥ ఒరగాలు పెనపెనిధరణిపై మోపుకి తపమాచరించెడు తాపసులును
పంచాగ్నిమధ్యభూభాగంబులవసించి తపమాచరించెడు తాపసులును
జలపత్రఫలకందశాకమూల ఫలాదులై తపంబులు సేయునట్టిమునులు
వృక్షముల్ వెట్టంగ భక్ష్యముల్ భుజియించి యక్షయకాయులై యలరుమునులు 966

గీ॥ పర్వతములిట భిక్షముల్ పరగఁగొనుచు
నిర్వికల్పసమాధులై నిలుచుమునులు
మరియు జలకేళి వనకేళి మరగి తిరుగు
చందురందుల నెందును యువయువతులు॥ 967

క॥ వలచి స్వయంభూలింగా
ర్చలు సేయఁగ నచటి కతులసంఘము లొలుచుఁ।
జలకన్యలు బిలకన్యలు
జలపురుషులు బిలపురుషులు జరగుదురచటఁ॥ 968

ఉ॥ గండమృగంబులున్ శరమృగంబులు శారభపుండరీకపే
దండములున్ మహోరగవితానములున్ ఫణిభుగ్ద్విజంబుభే।
రుండములం స్వజాతిభవ రోషములన్విడఁబాసి యర్థిమై
నొండొరుఁగూడి యాడుచునుండును బిల్వవనాంతరంబునన్॥ 969

గీ॥ అట్టిబిల్వవనము మహత్వాశ్రయము
గనివినుతి సేయుచును దముగాంచి వేడ్క।
వినయుఁడై వనంబెల్లను వెదకి కొనుచు
వచ్చు సకలేశమాదిభూపాలునెదుట॥ 970

గీ॥ మల్లరుసుగాంచి యాయయ్య మనసుఁజూడ
దలఁచి దివిషువినిండంగఁ దనువు పెంచి।
యతఁడు నడతెంచు త్రోవకు నడ్డముగను
లీలఁబవళించె దెరువెందు లేకయుండ॥ 971

వ॥ అట్లుండుమల్లరసుఁగాంచిమాదిరాజిట్లనివితర్కించె॥ 972

ఉ॥ అక్షయకారుఁడై వెలుఁగుఁసెట్టి యతీంద్రుఁడోయట్లుగాకర
క్షాక్షితిభృత్త్రాయితై యఁగుఁగాకిధరాతలిప్రావలియున్నరు।
ద్రాక్షనగంబొఁశాంభవనిరామయతత్త్వమొచిత్రమోసద
ద్యక్షతఁగ్రాలుజ్యోతియో పథంబునకడ్డము వడ్డదీక్రియన్॥ 973

కం॥ అనితలపోయుచునటయిట
జనరామికిమాదిరాజుసవిచిత్రుండై।
కనియెదనిపుడీయగ్రం
బనిచనియెనుశిరముధెసకునై మూఁడేండ్లున్॥ 974

చ॥ చనిచనియుత్తమాంగమునుచక్కటిగన్గొనలేకమున్నసా
ద్వసజయుగంబు పైఁబడకతాసిటవచ్చుటదప్పటంచుఁజ।
య్యనినిరునాలుగేండ్లరిగియంఘ్రిసమీపముగాసకచ్చటయం
గనుఁగొనలేకయంతభయకంపితుఁడై రతిసన్నుతింపుచున్॥ 975

శా॥ సాష్టాంగైకనమస్క్రియల్ సలిపి యేలాసినిజాంగంబుసు
ద్దిష్టాగమ్యముఁజేసియెంచుడు భవద్దివ్యస్వరూపంబువి।
స్పష్టాకాలముగాఁగ గాంచెదనసంఖ్యాకత్వంబెనాబోటికిన్
శిష్టాచారభవత్పదద్వయముదర్శింపంగరక్షింపవే॥ 976

వ॥ అనియనేకప్రకారంబులం బ్రస్తుతింపుచుఁదత్పార్శ్వంబున నొదలుగెదపి
తద్దిదృక్షంబక్షద్వయపరిమిత కాలంబలోలభావంబున లేపకున్నమాది
రాజుఁమల్లరసుం గనిపుల్లసితహసితవక్త్రుండై యిట్లనియె॥ 977

మ॥ వినుమాదన్నభవన్మనోద్రఢిమమున్ వీక్షింపమేమీవిధం
బునవర్తించితిమీవుసాహసివి మమ్ముంగంటివేలెమ్ములె।
మ్మనుచున్గౌఁగిటఁజేర్చిగూర్చికొనలింగాభ్యర్చదీర్పించిచ
ఘ్యునఁబెట్టెందన సత్ప్రసాదముతఁడాహ్లాదంబునంబొందఁగన్॥ 978

క॥ అనుపమతత్త్వానుభవాం
బునిధిందేల్చుచును గొంతప్రొద్దుజరపినిం
కనుగొన్ని దినములవనిం
బనుపడఁగానుమనఁగవలయువాలాయంబుఁ॥ 979

గీ॥ ఇట్లుమల్ల రుసొనతినిచ్చుటయును
మాదిరాజయ్యపినియెట్లుబోదునయ్యొ
పెన్నిధానంబుగనియును పేదవిడిచి
కూలిసేయంగబోవునేకూళుఁడగుచు॥ 980

క॥ విమలగుణాకరసీపద
కమలంబులుగంటినట్టికడుధన్యుడనై
తిమరలఁజననననితఁడౌక
నిమిత్తమునఁగానిచనమినిశ్చయమనుచున్ 981

ఉ॥ మల్లరుసప్పుడుల్లసితమానసుఁడై యొకదుమ్ము పెట్టువాఁ
టిల్లఁగఁజేసినీవిటుకడింది సమాధినిమాదిరాజవ,
త్రిల్లుమటంచుఁదాను యొక క్రేవకునై చనిజాతిమాలఁగా
గొల్లనిరూపుఁగై కొనియె గొబ్బుననాతనిమోసపుచ్చగన్॥ 928

సీ॥ పురపువేళ్లనుపృథుపాదంబులునుగుజ్జు జిఱుతొడలునుదొప్పచెవులుబీర
నరములుముడిబొమల్కురుముక్కు మెడయును దక్కురొమ్ముబరుదు
ప్రక్కలట్ల
కాయకన్నులునుల్లిగడ్డంబు జుంజురుపల్లవెండ్రుకలునుసల్లమేను
ప్రాకువట్టినపండ్లుపెద్దచేదోయియునూచకాళ్లునునట్టిపిపుఁసమర॥ 983

గీ॥ కటిఘటించినతిత్తియల్గత్తినుచ్చుఁ
గోకలునుజూడుగావునుజోకమీరఁ
గాలిదంపరవెంట్రుకల్దూలియాడ
దొడ్డమొలగచ్చజారంగదోఁపికోనుచు॥ 984

క॥ ఈలీలఁ బెట్టునురిమిరి
యాలోకింపుచును గుక్కరాఁ బిలుచుచుఁ
నట్లోలిఁ గరిక్కవిడుచునొరి
గాలంన్ని లుచుండునడచుఁ గరములమరియుఁ॥ 985

క॥ గొడ్డలియుఁ గూటికుండయు
దొడ్డగుపరిగమ్మ తుమ్మదుడ్డును నెడ్డం
బడ్డటిమేఁకపిల్లల
నడ్డముగా నొక్క చంకనలముకపురియుఁ॥ 986

క॥ ఆజాడ నిలిచి మెకముంఁ
గూడంగాఁ దప్పవాట్లు గొఁనుచును వెసగా
జూడఁ మాద ప్రభునకు
నీడ యగుచున్న పొదల నెలపున కరిగెఁ॥ 987

గీ॥ అరిగియందుగాయలన్నియు రాలిచి
యంతఁ బోక యతని యంగమునకు
నడ్డమైన కొమ్మ యర గొడ్డియపు గొల్ల
గొట్టెన తఁడు గనలి కోపగింప॥ 989

ఉ॥ కొట్టుడు గాంచి మావరసు గోపసుడై చెడు గొల్లయీవసిం
బుట్టవె పేకు గొట్టమది భూజము లీగతి మాకు సీదయై
సట్టికుజంబు గొట్టనెటులా డెగరంబిక నోరి గొల్లయి
ట్టట్టుచనంగ సీక తెగటార్చె దసుర్చెదరుట్క్రశానునిన్॥ 990

ఉ॥ చూపిని యప్డు పుల్లరును చప్పుచు బాపుట పస్విబాపునా
దేవర పాపివంచునను దిట్టతి కోపులు పాపులుఁ ధరిత్రి
వలయంబునందు గల రేనిసుబోలర దేలయేను బా
పావృతకవృత్తి నయ్యేదగృ్యానల దగ్ధులు పాపదగ్ధులుఁ॥ 991

గీ॥ స్ఖలదమర్షగ్రహోగ్రనిర్ఘాతములను
గుల్లకలకలుగాదెహృత్పుల్లబసము
యిద్ధకోపానలజ్వాలనింకిపోదె
ప్రస్తుతోచితకమలమరందధార॥ 992

గీ॥ ఉత్కటంబైనకోపాగ్నియుక్కచేసి
నలగదేసచ్చిదానందజలరుహంబు
సద్విచారంబుసొంపొవిజ్ఞానపెంపొ
ధ్యానజృంభణమోయిదితపసుగుణమొ॥ 993

క॥ నాకున్నొట్టఁగభూజము
లీకాననఁలేయనుచునేలాజెప్ప
న్నీకునుగూర్చుండంగా
లేకున్నవెయీవనస్థలిఁమరితరువుల్॥ 994

క॥ ఇట్టిప్రశాంతాత్ములుధర
బుట్టుదురెయెందునిన్నుబోలదపసులే
పట్టునఁగలరిఁకనిన్నుఁ
ట్టిట్టనిబలురంతుజేయనేటికివినుమా॥ 995

ఉ॥ భూరినదీప్రవాహమునఁబోయెడినల్లనిఋక్షభల్లముఁ
గోరుపదంబుగాఁదలఁచి కూడఁగనీఁదినయాతకానిఁద
ద్ఘోరమృగంబుబట్టగనికూలగతుండుత్యజింపుమన్ననా
సారెకువాఁడువిట్కొలుపఁజావఁగనిచ్చునెవానినెమ్మెయిన్॥ 996

క॥ అసరణిపీచసంసృతి
బాసియుబాయంగలేనిబద్ధునివిషయ
వ్యాసంగముదాదొలఁగక
మోసపరచుదానిగొల్వమొదలన్వలయున్॥ 997

క॥ పొంగుచునంగనబిచ్చురు
కంగాబోవుచునుజీరగాలెడిననిపై
కొంగాసరించునట్టుల
సంగముడిగికోపముడుగజాలయతికిన్॥ 997

గీ॥ సన్యసించిచనుచుఁ దనసతులసుతుల
నాప్తులకునప్పగించుమూఢాత్మనట్ల
కాదెసంసారమొల్లకకానకరిగి
రాగదోషంబులుడుగనియోగిలాగు॥ 998

క॥ కడునలుకనూతిలోనం
బడితెప్పలువెదకుమూఢుపగిదియకాదె
దేవడిసర్వమువిడిచియుభ్రమ
పడినెలవాసించుడపసిఁబాటియెదలపన్॥ 999

గీ॥ బాసలేటికివేయిజెప్పంగవెట్టి
దెలిసెరోకలిదెండు వేదలసుసమురఁ
జుట్టుకొనియెదనన్నట్లుజూవెత్యక్త
సంగసంయమి యాసఁబాయంగలేమి॥ 1000

చ॥ పలుకులునేటికిన్చెరుకుబందియమందొకయానెచిక్కినన్
గెలువకయోడినట్లుకడునేర్పుమెయున్నయిదాఁటదింత్రిణీఁ
దళతలమంతదప్పినధఃపతితుండగునట్లసంసృతిం
దొలగినయోగియాసమదినూల్కొనియుంచుకయుండెనేనియున్॥ 1001

చ॥ అనిముదలింపుచుండదనిజాకృతిదాల్చినమల్లికార్జునిం
గనుగొనుమాదిరాజుభయకంపితుడై తలవాంచిసిగ్గునం
గనుఁగవమూసిబాష్పములుగారఁగనేడ్చుచునాకునేడుభ
క్తినియతినేడజొచ్చినను గేవలతామసమాయవాయునే॥ 1002

క॥ గతమతిచైతన్యక్రియ
లతిశయముగఁగల్గియుండుసంతకుసుగ్రియా
స్థితియెట్టులనడుపక
నతిక్రమించుననుచూరమగుహరుకృపయుఁ॥ 1003

క॥ అదియెట్టులగసుగాయయె
పదరిపుడుకజెందుఁగాకపందగునెమహే।
శుదయయులేకిటులఁజిద
భ్యుదయముగోరిననుభక్తియుక్తిదొరకునే॥ 1004

గీ॥ కటకటానన్నుఁబోలెడుకర్మికెందు
నిస్పృహతగల్గదనుచునెన్నివిధములను
దన్నునిందించికొనెడిమాదనసునవిని
గాంచిమల్లరుసతిభక్తిఁగౌగలించె॥ 1005

క॥ కాకర్మదూరకర్ములు
మాకడకీరీతిరాసమర్థులెనినుభూ
లోకమునకనుపగామే
మీకృత్యముపన్నినారమింతయసుమ్మీ॥ 1006

చ॥ వసుమతికేగుకారణమువస్యమునున్నదివిన్ముచెప్పెదం
బ్రసవశరారిపుననుభక్తుడుభక్తివివర్ధనార్థమై
బసవడనంగభూస్తలముపైనవతారమునొందెతత్సఖో
తెల్లసితుని సంగతింబడి తొలంగక చిత్రపు గేళిఁదేలుచుఁ
భూస్థలముపైనవతారమునొందెఁదత్సఖో॥ 1007

క॥ పరమశివాచారప్ర
స్ఫురణంబునఁబొందజేయుచుంబాచాశ
త్సురుచిరసమఁలిద్దలపై
చరియింపగఁవలయుఁబరమసంయమితిలకా॥ 1008

గీ॥ ఇప్పుడార్యా టయేఁబదియేఁడులయ్యె
క్ష్మాతలికినేఁగుదెంచియింకనుబదేండ్ల
కేనరప్పించుకొనెదనిన్నిట్లుగూడ
నేడునూరేండ్లుజనగలేదిందునునికి॥ 1009

వ॥ కావుననీవునేటినుండియునిచ్చోటనయుండుమనిసట్టుకొట్టకకట్టడిది
నంబులుంగడచునంతకుంబుడమినుండి యఖండసంవిన్మయుండవై
వెండియుమాకడ నుండఁగలవాఁడవిప్పటికినిచ్చకు మెచ్చువరంబులిచ్చె
దంబుచ్చుకొనిచనుమనినమాదిరాజుగరపయోజంబులుమోడ్చిమల్లరు
సుతోనిట్లనియె॥ 1010

క॥ స్త్రీయంద మేపరస్త్రీ
యాయువనన్మాయకదినిజాలయమునుర।
శ్రీయన్ననద్రువముని
శ్రేయసమీశ్వరునిపదవిచెల్లునెకోరఁ॥ 1011

క॥ ప్రాణేశ్వరయితరవర
శ్రేణిన్నేనొల్లనెరుగ రేయనినికట।
క్షోణింబడిశరణనిక
ల్యాణంబునకేగెబసవనామాత్యుకడఁ। 1012

ఉ॥ అంతకమున్నయాబసవదాసకశేశ్వరుమాదిరాజధీ
మంతుడుసంగమేశ్వరునిమధ్యమునిఁబొడగాంచిలేచియా।
ద్యంతికభక్తియుక్తిమెయిదండనమస్కృతులాచరించిత
త్స్వాంతముసంతసిల్లనుపచారపరంపరలాచరింపగఁ॥ 1013

క॥ వాత్సల్యంబునబసవని
సత్సంగత్వానుభవానుసంధానంబున
నౌన్నత్యకస్వమందియాత్మమహోత్సుకుడై
మాదధీరుడుండెంధరణిఁ॥ 1014

క॥ ఆమాదిరాజుచరితం
బీమహిచదివినను విన్న నీహితవస్తు
స్తోమంబు లోదవు భక్తశ్రీమంతుల
రగుదురిది ప్రసిద్ధము జగతిన్॥ 1015

స్రగ్ధర॥ ద్వైతాద్వైతాఖిలాస్త్రద్వయసముదితభేదతిరా ప్రభేదేద్ధా
తతశ్రీపీరశైవాధిగమనిపుణధీధీరపూర్వేశభక్త
ఖ్యాతస్ఫీతాంగలింగైక్యమతమహిమనిష్కాసితాద్వైతవాచా
చాతుర్యాజ్జీవజీవేశ్వరతరమతాజ్ఞాతృదత్సత్సమూహా॥ 1016

క॥ భృంగిరిటగోత్రసంభవ
జంగమలింగార్చనావిశారదవల
త్సంగీత శాస్త్రపారగ
గంగోత్పత్తిప్రకారకావ్యధురీణా॥ 1017

పృధ్వీ॥ చతుర్నిగమసారవాక్సరణియుక్తసత్కావ్యని
ర్మితప్రణవశిష్యకామితవిశిష్టముక్తిప్రదా
జితస్మరవికారభాసితమనఃప్రచారమహా
ధ్యుతవ్రతచరిష్ణు తాత్యపితసర్వపాపప్రజా॥ 1018

గద్య॥ ఇతిశ్రీ మత్పాలకురికి సోమేశ్వరగురుప్రసాదలబ్ధప్రబంధనిబంధన
శక్తియుక్తశ్రీపిడర్తి బసవ నార్యసత్పుత్ర కులపవిత్ర సోమయ నామ
ధేయశివకవిప్రణీతంబైన బసవపురాణంబను మహా ప్రబంధంబునందుఁ
దృతీయాశ్వాసము॥ 1019

—o— —o— —o—

చతుర్థాశ్వాసము

మడివాలు మాచయ్యకథ

శ్రీభసితవికసితాపఘ
నాభరణవరాక్షమాలికాంచితబసవే।
శాభిఖ్యాసంతతనుత 1020
శోభితముఖపాలకురికిసోమారాధ్యా॥

గీ॥ దేవమీరుమున్నుద్విపదగావించిన
బసవచరిత యేనుభవదనుజ్ఞ
బద్యహృద్యకావ్యభంగినానేర్చిన
యట్లువిన్నవింతునవధరింపు॥ 1021

గీ॥ మరియుధరనొప్పుమడివాలుమాచధీరుఁ
దనగనరలేని హరుభక్తుడతులజంగ।
మార్చనాసక్తచిత్తుండన్యాయనిష్ఠు
రప్రగల్భోక్తిహరుడువీరవ్రతుండు॥ 1022

చ॥ స్వవశగతాఖిలేంద్రియుడుశాంభవనిష్ఠుడుసుప్రతిష్ఠితా
త్యవిరళకీర్తిమండనుడపాస్తపునర్భవమార్గవృత్తిస
త్యవిమలతానియామకదయాంబుధిచిత్రకచప్రవృత్తశా
త్రవనివహుండునిహ్నుత జరామరణుండునయోనిజాతుడుఁ॥ 1023

క॥ భాషాపాలకుడురజక
వేషావృతరుద్రుడజరవిగ్రహుడుజగత్తోషకరహరభక్తి
విశేషస్థానంబువెలుగజేయుదివియయ్యె॥ 1024

వ॥ అట్లప్రతిహత ప్రభావుండై యొప్పరిగెయను పురంబుసంబురబంజన
భక్తపదపంకేపహస్మంజులషట్పదుండై యుండుసమయంబున॥

క॥ బసవన్న భక్తివారిధి
యసలారఁగనిండికౌతుకాస్పదమగుచుఙ
దెసలందునిట్టిపొడువఁగ
నసమానుడుమాచశోరియతిహర్షితుశాడై॥ 1026

క॥ జంగమదీక్షమదినిను
పొంగగనీబసవమంత్రిపుంగవుచేతన్
సాంగసపర్యలుగొనుచుఙ।
జంగమకోట్యర్చనములుసలుపుచుబురిలోఙ 1027

క॥ ఉండుచుసనివ్విధమునసహి
మండనుసద్భక్తవితతిమాసిసకోకల్
నిండారువేడ్కఁగొనివే
రొండకరేవునకునుదకనుత్సాహమునన్॥ 1028

క॥ చనిచేతులకసివోనుది
కినిగుడ్చియునునవియొపేసికేలనెండ।
య్యనసంధించుకసద్భక్తనివహధౌతాంబరములుదా
లిచ్చితోవన్॥ 109

ఉ॥ తారధరాధరంబుగతిదాజనుదెంచుచుపట్టణంబులోవారలుశంబు భక్తతతి
వస్త్రములంటక
పొందుదవ్వుగా।
దూరకుడంటుకొన్నఁబొడుతుంబడనంచునుజాటుకొంచుఘం
టారభటియుతుండయినిజాలయసీమకునేఃగునాక్కఁడున్॥ 100

క॥ చనితసతెచ్చినమడుగులు
నునుపుంగఘటించి గడెలునూల్కొలుపునెదం
జనిజంగమంబడుగగొ
బ్బునమ్రొక్కుచునిచ్చునెట్టింబైనఁ॥ 1031

క॥ ఆకోకలుదుకవైచిన
శ్రీకంఠునిభక్తులడుగజీఁడుముడిపడక।
య్యాకొండనియందిచ్చును
ప్రాకటముగశంభులింగభక్తకినియుకిఁ॥ 1032

క॥ ఈవృత్తాంతంబంతయు
శ్రీవరశరుభక్తదితతిచేవినిబసవం
డావిర్భవదద్భుతుడై
వేవిధములఁబ్రస్తుతింపవినిసద్భక్తుల్॥ 1033

క॥ కొనియాడిరట్టియప్పుడ
తనినవిరళశంభుశక్తితత్వమునేకా
కినిరూఢభక్తిభాషయు
వినియరుఁగుదుమిట్టినిష్టవినమెన్నండుఁ॥ 1034

క॥ ఈ చలమీబలమీపి
రాచారంబీమహత్వమనితరసులభం।
బీచారుభక్తిమడివా
ల్మాచయ్యకుగాకనీతరనరులకుగలదే॥ 1035

వ॥ ఈక్రమంబుకనుతికెక్కియక్కళ్యాణంబునంగొండొకకాలంబుండియుం
యొక్కనాడు॥ 1036

ఉ॥ కోకలు గొంచునింటికడకుంజను దేరగ ద్రోవనొక్క రుం
డేకడ కుంజనంగనెదయించుకలేమినిడాయవచ్చెడుఁ
చాకలరేడువానిఁదెనిపజంపఁగఁట్టణంబులో
లోకులుగుంపుగూడినరలోకపతింగనిపల్కిరీక్రియన్॥ 1037

గీ॥ పార్థివేశ్వర వినుమునీ పట్టణమున
దుండగపు జాకియొకఁడుభక్తుండననుచు
ద్రోవయిచ్చెనందెట్టిదొరలకైన
ద్రోవదలగించిననునెట్టిదొరలనైన॥ 1038

ఉ॥ అంతియకాదు దేవ వినుమారజకాగ్రణియాగడంబుగ
ట్యంతరసీమఁగట్టినకరాసియుఘంటకఁగేలజాటువీ
థ్యంతరమందునెల్లరనునంటకుఁడంటినఁబొడ్తుమిన్న నా
టింతునటంచుదత్పటుకటీరక ఠోరకుఠారధారకుఁ॥ 1039

చ। తలకిపురంబులోసగముదల్లులుబిడ్డలచేతబట్టుకిం
దుఁమనకేలచావననిదూరముపోయిరియున్నవారికం
గశలఁజరింపఁదీరెఁబురిఁగట్టిఁడియా
గలుకలుపుట్టెనింకగటకంబునునామడివాలుపాలగున్॥ 1040

ఉ॥ ఏమివిచిత్రమోపసరమేనుగుర్రముబండిమున్నురా
నేమియునాతనింగదియవెన్నఁడునేదొకవింతవాడుఁము।
న్నిమిడిమేలమేమియునునెవ్వరిచేవినకుంటజేసితా
నామడివాలుదగ్గరియెనంతటనింతటసంతకేఁగుచుఁ॥ 1041

ఉ॥ చేరినమాత్రలోఁబోడిచిచిమ్మెసుమీదికివానిబొందియా
చేరువఁగానరాదుదివిఁజిక్కెనొరక్కసిచాకిమెక్కెనో
భూరమణీమణీరమణపుట్టినయట్టియనీతినేఁడునో
ధారఁగవిన్నవించితిమనంతరకార్యమెఱుంగమేమియున్॥ 1042

క॥ అనిజనులువిన్నవించిన
వినిజనపతిబసవదండవిభుఁజూచిమహో
గ్రనిరూపఁగసిమసంగుచు
ఘనగర్జితరవముచెలఁగఁగానిట్లనియెన్॥ 1043

క॥ ఏకొరఁతయులేకుండఁగ
నీకళ్యాణమునబ్రజలనేబ్రోవంగా
గోకడుపుడుచాకిక్రొవ్విస
మాకులతంజెందఁజేయనగునేజూడన్॥ 1044

ఉ॥ చాకికినింతయేలవిరంబులుసపౌరులతోడనేరిగైఁ
కోకవధింపనెట్లుదనకుంజనుభక్తుడేయైనఁజారిపౌరులే
వాక్కనినిప్పురంబ్రతుకువారలుమూఁకలుగాఁగముట్టినం
గోకలుబ్రిగ్గునేధరణిఁగ్రొత్తలుగావెతదీయకృత్యముల్॥ 1045

క॥ పురిలోపలఁబురిజనులకుఁ
బరజనులకుఁదిరుగఁబాసెఁపరదేశుఁలకుం
బురితెరువుచుక్కెదురై
చొరవేళంబాసెనెంతచోద్యముచెవుమా॥ 1046

ఉ॥ ఎంతటిబల్లిదుండుమును పెన్నడుచేటు నెరుంగకుంట
నంతకునేఁగుదెంచునెడఁజంపెనుతన్నటుముట్టెనంచుని
ట్లంతయొనర్పవాడుదనునేమనిదిట్టెనోమదా
క్రాంతతఁజాకిరక్కసునికైవడిబ్రమింగెడివాఁడొలోకులన్॥ 1047

ఉ॥ పాడిదొరంగిచాకిశివభక్తుడనంచు పురంబుపా
డుగా నోడకచంపఁగానిఁకనుయుండెడిజంగమసజ్జనౌఘముల్।
గూడగమానవచ్చునని గొంతాహితమైన పురోహితాళితో
నాడితదభ్యనుజ్ఞ బలియామికవర్గముతోడనిట్లనెన్॥ 1048

గీ॥ చాకిజంపునేమోచనుదేకుడిటకుర
గాక్రమింగినతనిగ్రక్కెనేని।
రండుబొండటంచు రయమునబలుకప్ప
ద్వీశుజూచిబసవడిట్టులనియె॥ 1049

క॥ లోకులకాకరుపులువిని
చాకియనియదేలసారెఃకుననసారెగన్।
జాకియెయతండుసాక్షాత్
శ్రీకంఠుండుగాకనిట్లుజెడనాడుదురే॥ 1050

క॥ కులజుఁడునకులజుఁడాతడుకులమొకటియులేకయెన్ని
కులములనతడీ ।
యిలనవతరించినశ్రీ
గళుఁడాతడుగానసత్వగతుఁడెట్లనినన్॥ 1051

సీ॥ అజాకదనవమాత్రమరిఁదాలిచిబిక్షలడిగినతొంటిబ్రాహ్మణుఁడతండు
మహితాపవర్గసామ్రాజ్యపట్టణమునకు యోగ్యతగలక్షత్రియుండునతడు।
సమలవపుర్వహిత్రములనువార్ధిలోనుడుగకత్రిప్పువైశ్యుండునతడు
సత్క్రియారంభసస్యంబులదరిగోసి
తొరనవ్వీనులుషశూద్రుండునతఁడు॥ 1052

గీ॥ యాదిశక్తియుపానదామైచెలంగ
నాదబిందుకళలుగారణముగాఁగ।
వేద్కబ్రహ్మాండభాండముల్ విపిధములుగ
వాడనేర్చినకుమ్మరివాఁడునతడు॥ 1053

చ॥ సరహరిగోలుగాలముగనాగకులేశుడుద్రాడుగాఁగబృ
క్కరిపతియెఱ్రగాహరివికీర్ణమహాస్థియెచివ్వగాగజే।
సిరతియుగాంతహర్తనెడజీర్ణవయోకమఠాఖ్యమీనముఙ్
దెరువ్వకుదెచ్చుదేవరవిదేయుడు నాతడు యేన్నిచూడగన్॥ 1054

మ॥ జనికూప స్థితజీవజీవముల పైఁ జ్లలంగ శారీర
జన యంత్రంబు ఘటించి దాని దిరిగించఁ గాయు క్తి జింతించి
త్రనకర్మాభిధ గోగణభ్రమణ సాంగత్యంబు సంధించి మిం
చిన వ్రదంగియు నాతఁడున్ ధరణిలో జింతింపఁగాఁ వెండియున్॥ 1055

గీ॥ అచ్చులగు వారి నారగొను నట్టు కల్ల
యచ్చులుగ నూకుయగు సాలియతడు సుమ్ము।
జీవమను లోహమును జ్ఞానశిఖిదహించి
పనికి దెచ్చిన కమ్మరియును తండు॥ 1056

సీ॥ హరిణమై విహరించు నజుని శిరమ్ము నుద్రుంచిన యా శబరుండు నతండు
హరవిధుక్రిమికీటకాది పశువుల నెల్ల బొదలగా చెడి గొల్లబోయఁ డతడు।
కపట నాటక సూత్రకారుడై ప్రకృతి వికృతులార్చు వెండిడు నతడు మరియు
కులశైలములు నూకి జలము లల్లన చల్లి పొలము దేరఁగఁ జాలు బోయ యతడు

గీ॥ విశ్వమేకార్ణవంబైన విష్ణువిధుల
కోక జేకొని యుదికెడు సాకి యతడు
భక్త వస్త్రంబులిప్పుడేర్పడగ నుదుకు
నట్టిమడివాలు మాచదేవయయు నతడు॥ 1058

వ॥ అట్లన్నియుం దానయైన మహానుభావునకు నొక్క కులంబు సంగలదె లోకుల
కోకలు నూరఁ[illegible]కెం బోలె చేకూటికందుకఁ చాకిచాకి యనిని రాకరించిపలు
కనీ కెట్లు వచ్చుదచ్చారిత్రంబు సవిచిత్రంబ ప్రమత్త చిత్తంబున వినుము నియి
ట్లనియె॥ 1059

చ॥ నరహరి పుండరీక హరినాక విరోధుల మేనికృత్తులం
బరములుగాగ దాల్చు హరు భక్తులకోకలుగాని యొర్లయం।
బరములు చేత ముట్టడని ముంచి గఘట్టన సేయు వేళనే
శరణులు వేడ నెద్దయిన సంతసమందుచు నిచ్చునట్లయె
వ్వరిపరిదానముల్ తనకు వైచిప వారలకిచ్చు నిచ్చలున్॥ 1060

ఉ॥ అన్నియు నేటికిన్వలువ చంచుజం పెనుజంపబంపినన్
మిన్నక చంపెడు ఘాతుదనునీవకడున్వడినె త్తిపోయినం।
బన్నగ వ్రేలుజూపదరమాకుటిలాత్ములు దన్మహత్వసం
పన్నతఁగానపెదురభిమానముమానుముమానవేశ్వరా॥ 1061

చ॥ అవ్వ విని బల్లహుండు బసవన్న గనుంగొనియుగ్రుడై ౘమహా
ఘనుదవెకారణంబులును గాథలువన్నక యూరకున్నఁ జా।
లు ననితడీయ్యము న్న దరి లోఁగొన హాత్మభటాలిజూచి యా
యనచనుదెంచుమార్గమున కడ్డముగామద దంతిరాజమున్॥ 1062

క॥ నిలిపికొనిమీరుతోలఁగక
నిలిచియతడుడాయ దవనిలుతొలగనిపై
కొలుపుండుగంధనాగము
బొలియింపుండ తని ప్రజలపొచ్చెమువాయన్॥ 1063

వ॥ అట్లయ్యనంతకాంకుండత్యంతకుపితస్వాంతుండై సామంత మావంతు
లమదదంతి సమేతంబుగాజంపంబంప నయ్యంతకాంతభక్తచింతితార్ధ
సంతానంబగు మాచయ్యవెనుచనుదెంచునిరర్గళమార్గంబరి కట్టగోటం
గట్టా యిత్తపడియట్టిట్టకదలక యెట్టకేలకుమనంబుఘట్టిపఱచుకొని
యుండిరట్టియెడ॥ 1064

చ॥ పటపటలంబుగుంజుకొనిభక్తుడువచ్చుచుదవ్వుదవ్వునం
దటుకునగాంచెభాషితజనప్రభసైనికమధ్యభాగమున్।
తటతటకర్ణయుగ్మకరగండవిఖండితపద్మపూగమున్
గటయుగళాంతరాళగతగైరికనాగముగంధనాగమున్॥ 1065

ఉ॥ ఆనేరినట్టహాసములునార్పులురోదసిముట్టఁజేసిక
య్యానకుగాలుద్రవ్వుచునిభాగ్ర్యముడగ్గరలైంగికానుసం।
ధానముతోడబల్కెసురనాధునిభద్రగజంబుమానవా
ధీనతజిక్కిదుఃఖపడునేనుఁగుగున్నకుసంచలింతునే॥ 1066

ఉ॥ సైనికులార మీరిచట జావఁగనేటికిఁ బొందటంచు ఘం
టానినదంబు సేయ మదనాగము మావటి పాఱఁ బోవనెం
త్తైసను బోవనీక గజయంతలు దంతిమరల్చి నూకఁగఁ
గోనలసవ్విఘంటియును గోకలలుంగయునింగి సేప్పచుఁ॥ 1067

క॥ సమరాంతరమునఁ జేతులు
సమరుచ యంతల వధించి సరసర వేదం
డము తొండంబును గర
దండమున నువడిబట్టి క్రొత్తైనలి నలిగాఁగఁ॥ 1068

వ॥ అట్లు గొట్టియు నంతట బోవక భీకరాకారుండై పినాకి భక్తానీకంబు గోకలు
దుకు చాకలరేఁడు కోద్రేకోద్రరసా సముద్రుండగు వీరభద్రుండు నర
సింహునం జలిగుంజలి యాఁకి దివికి వైచు వడువున బొడవుగా నెగర వైచి
పుడమి నింబడనీక నడుమ నెడచేతం బెడచేతం దట్టుచు గందుకంబునం బో
లె గొండాక విడిసుడు వీధి నెగుర వైచుచు క్రీడించు మఱియు నట్టహాసంబులా
కసంబు ముట్టం జేసి బేశికంటి కరటి నిశాటపాటనం బొనర్చు గతి హెచ్చి
ప్రచ్చి వందర లాడు వెండియు పుండరీకాక్షుని కోలెమ్ము ఖండశశిమండనుండు
విరిచిన విధమున నెమ్ములు విరిచి తుమురుగా మొత్తి మోదరలాడు గ్రమ్మరమా
లకు మాంసంబును గొడగరికి దోలును పనికి రాకుండ నా వేదండంబు జెండి
వైచి త్రోవదొలంగ నిబాసకు వెలితిగాకుండ ద్రోవపోవగ బావజవిజయు భక్తు
లెల్లను ల్లసిల్లిరి యనంతరంబ॥ 1069

క॥ ఎవ్వడు నా పైనేనుఁగు
గ్రోవ్వన బురికొలిపె వాని గొట్టక నాలో
నెవ్వగ మానదు హేమ్మన
నవ్వార్త విభుండు విని సమాకులమతియై॥ 1070

గీ॥ బసవరాజయ్య చెసజూచె బరమహర్ష
వారిపూరిత నేత్రుడై వసుమతీశు
తోడ నిట్లను వలదన్న ద్రోపు నేసి
చంపబం పంగవలసెని చలము బలము॥ 2071

క॥ నామాటలఁ గొంబట్టక
భూమీశ్వర చెడుగుజనుల బుద్ధులు వినఁగా
నీమానము దూనికయును
సామజమునుబోలసెద్రోహసంగతివెలసెన్॥ 1072

ఇరవత్తునికథ

సీ॥ ధరణీశ వినుతొల్లి ద్రవిళమండలమున గరయూరిచోడభూవరునిరాజ్య
మునసరవద్దడిమువ్వురిలోపలనిరువత్తుఁడననొప్పునీశుభక్తుఁ
డపగతసర్వసంగపరిగ్రహుండు వేదాగమశివపురాణార్థవేది
షడ్విధలింగార్పితావధాన వినోదిసంతతజంగమార్చనసుశీలు॥ 1073

గీ॥ దనఁగసురుచిరపరమానురాగుండగుచు
వెలయుమిగులచెడనివిభవములను
బ్రకటవీరశైవభావనాపరతంత్రు
డనఁగయతఁడునెగడుయెవ్వనమున॥ 1074

మ॥ రతిరాణ్మర్దనభక్తిలోలతభయభ్రాంత్యాదులన్ మీరివి
శ్రుత వేదాగమ శాస్త్రచోదితలసద్రుద్రాక్షభస్మాభిరం
జితగాత్రుండయి నేమమొక్కటి వహించెఁ శంభుభ
క్తాళికిం బ్రతికూలత్వము సేయువాండ్ర నవిచారత్వంబునం జంపగన్॥

క॥ అనియతిప్రాణపదముగ
దానడుపుచుప్రమథభాషితపురాణకథా
ర్థానుభవవిశారదుఁడన
మానుగవిహరింపుచుండుమానవనాథా॥ 1076

క॥ ఈలీలనామహాత్ముఁడు
గాలంబవలీలగడపగానొకనాఁడా
చోళమహీపతిమదగజ
మాలానముదురుము సేసియాపురవీథిన్॥ 1077

క॥ విడివడికటయుగమున మద
జడధారలుగారగానశంకితవృత్తిం।
బుడమిపదాహతివడవడ
వడకఁగనడతెంచుచుండెవడి నట్టియెడన్॥ 1077

క॥ ఒకశివభక్తుఁడు శివపూ
జకుఁబుష్పములపచయింపజనులెవ్వరులే।
వకమునుపతోఁటలకుబో
వకకాదనినడకకున్నవారితమతియై॥ 1078

వ॥ గృహంబు వెలువడిగవనిఁగడచిమృడునర్చింపంగడివోనిపుష్పములు
శోధింపఁదనకన్నిచ్చకువచ్చుపూఁదోఁటలు సొచ్చియచ్చటంబెనుగాలితాఁకు
తేఁకులుచినిగిఁనచ్ఛిద్రపుష్పంబులును సుడిగాలింగడివోయితొడిమలుసడలి
పుడమింబడి యున్నస్వయం పతితపుష్పంబులును బుష్పశరవైరిపూజకు
భాజనంబులుగావని మనోహరంబులైతావులు మెలగింపుచుం
గన్నులకింపు పుట్టింపుచునించుకించుకవికసింపన ద్యోగింపుచున్నసజ్జి
కంబులుసజ్జనిండశోధించు కొనిశివపూజనలాలసుండై యనాలస్యంబు
సందనసదనంబునకుం బునరాగమనంబున॥ 1079

చ॥ విడివడివచ్చుచోశపృధిపీవరమత్తగజంబుభక్తునిం
దొడిఁబడఁగూడిముట్టితన తుండమునంగబళించిమీదికి।
న్వడినెగురంగవైచిరదసద్వయమొగ్గియుసమ్మహాత్మకీ
గడుపునఁగొమ్ముగ్రుచ్చికొనగన్నులనిల్చెసుప్రాణభారముల్॥ 1080

తే॥ ప్రాణవిశ్లేషజనితతాపమునఁ బట్టఁ
దశివ! ప్రాణేశ! శంభూ! మహాత్మ! యనిన
యెలుఁగు విని యుర్వ్యదాండారి యిది మహేశు।
శరణపలు కని యాత్మ నిశ్చయము చేసి॥ 1081

శా॥ స్క్రోధంబున లేచి యిల్వెడలి జంఝూవాతసంచారుఁడై
యాక్రందం బది యేమి టంచుఁ జని యత్యుగ్రంబునం గాచె దం
తిక్రౌర్యంబును భక్తుపాటుఁ గని దోర్దీప్యమానాసిధా
రాక్రాంతంబుగఁ జేయుఁ జిమ్మెఁ గరిదానాంధ్యంబు పంధ్యంబుగాఁ॥

ఉ। ఏనుఁగురక్కసుండు పరమేశు నెదిర్చి సభాతిఁ గన్నులం
గానకదంతి దంతిమనఘస్మరభక్తునిమీఁది కేఁగ నా
ధీనిధికోపవహ్ని మదిఁ దీవ్రముగాఁగ మహాయుగాంత కే
శానపరావతారుఁడయి సల్పెను దా ఘన సింహనాదముఁ॥ 1083

ఉ॥ అంతట మీఁద దంతిఁ దెగటార్పఁగఁ జేరె మహేశభక్తుఁడ
ద్దంతికరాగ్ర మాత్మకరతామరసంబునఁ బట్టి యీడ్చి మా
వంతుని గూల్చి వానిమెడ వామపదంబునఁ ద్రొక్కి కుంభికుం
భాంతరసీమ వ్రక్కలుగ హస్తకుఠారికఁ గొట్టెఁ గొట్టినన్॥ 1084

చ॥ కరి సురహేతిఘాతములు గ్రక్కునఁ దాకినఁ ద్రెళ్లు నామహీ
ధరమునుబోలెఁ గూలె ధరఁ దద్విధ మంతయు జూడ భూమిభృ
ద్వరుఁడు జనాళిచే నెఱిఁగి తచ్ఛివభక్తునిఁ గాంచి తత్పదాం
బురుహయుగంబుపై నెఱఁగి బోరన లేచి లలాటహస్తుఁడై॥ 1085

చ॥ కటకట భక్తునిఁ గఱము కాఱియపెట్టె నజాచ్యుతాదులు
న్నిటలదృగాప్తభక్తులకు నిక్కము సాటికి రారటన్న నే
మిట పశు విద్ధి నీల్గునెడ నెక్కుఁడుచింత; యిఁకేను జచ్చుటే
సట యగుఁగాక తత్కృతికి సామ్యము సేసిన నోరు వోవదే॥ 1086

ఉ॥ ఏనుఁగు శుద్ధజీవ మది యేమి యోఱుంచును దాని నేలు స
ద్దానిఁ దలంప ద్రోహి నని తాత్త్వికదృష్టి నెఱింగి ఖడ్గసం
ధానితహస్తుఁడై ద్వాదశనామకభక్తుని మ్రోలఁ గంధద
ళనము సేయఁ బూన గణలోలుఁ దలోలకృతార్థభావుడై॥ 1087

ఉ॥ కుత్తుకపాఁపతేఁడు పలిగుబ్బలిరాచకుమార్తె మేనిలోఁ
బొత్తు మనంగఁ బెన్మసలి పొమ్మన శూలము కేలఁ గ్రాలఁ బ్రా
బత్తులమొత్తముల్ గొలువ పన్నెలవెన్నెలపూవుతేకుదా
ల్పత్తిజి నిర్వ్యబత్తునికి నచ్చపుమే న్పొడమాప వెండియుఁ॥ 1088

క॥ శంకరు నంకూరత్క్రరు
ణాకింతదృక్పంకజాతుఁడై చోడని నా
త్మాంకాగతుఁ జేసి భవ
త్కైంకర్యము మన్మనంబు దాఁ పెట్టికొనెన్॥ 1089

క॥ ఇరవత్తుతోడ ననియెను
వర మీవచ్చితివిజోడవరుఁడును నీవుఁ
వెలపకయడునుండిచ్చెద
నతిముతివర మేమియైననని హరుఁడనఁగన్॥ 1090

ఉ॥ కోరికలేమియేనియును గోరిక యిర్వ్వతు సన్నుతింపఁగఁ
దారకరాజశేఖరుఁడు దార్ఢ్యముగాఁ దదభీప్సితార్థముల్
మీఱ ధురంధరం బయిన ముక్తియు భక్తియు నిచ్చ భక్తునిఁ
బోరస జీవితోద్భరితభూరిశరీరునిఁ జేసి వెండియున్॥ 1991

క॥ దంతిప్రతిశించితద్గజ
యంతకుఁ తకునుమున్నె యినువృతొసంగిభూ
కాంతునిభక్తుని గైలా
సాంతస్థునిఁ జేసె శంభు డంచయునెఱుఁగన్॥ 1092

వ॥ అట్లు చోడభూపాలుండు 'భృత్యాపరాధస్స్వామినోదండః' యను
ప్రాక్తనసూక్తి చిత్తంబున హత్తుకొలిపి తన దంతితప్పు తనతప్పుగా
నిశ్చయించి శిరంబు ద్రుంపం దెంపు సేసె నన్నసీన్న తప్పం జెప్పఁ
గొలందియే? వలదన్న నామాట గీటునంబుచ్చి భయంబులేక వంచితి
నవి పతికిం జెప్పె వెండియు బసవదండేశుం డతనికిట్లనియె॥ 1093

బాపూరు బ్రహ్మయ్యగారి కథ

సీ॥ బాపూరు బ్రహ్మయ్య భక్తాగ్రగణ్యుండు
వీరమాహేశ్వరాచారయుతుఁడు
గాఢమాహాత్మ్యుం డఖండితశక్తుండు
ధైర్యసంపన్నుఁడు శౌర్యధనుఁడు
మంగళభక్తిక్రియాంగభాషాంగుఁడ
వార్యశౌర్యుండు సద్వాక్యరాశి
యుత్తమోత్తమవృత్తి నుండు సర్వంసహా
తల మేలఁ బొగడంగ వెలయుచుండి 1094

తే॥ యతఁడు జంగమలింగపాదారవింద
సేవనాసక్తిపరతంత్రచిత్తుఁ డగుచుఁ
బెక్కులగువువ్వుఁదోఁటలు పెట్టి మొదటి
కోడి కూయంగఁ బువ్వులఁ గోయుకతన॥ 1095

తే॥ సరగఁ దోఁటల కరిగి పుష్పములు గోసి
కొని మరలివచ్చి దండలు గూర్చి భక్తు
లకు సమర్పించునదియుఁ గాయకముగాఁగ
దాని విరచించు పంగమతర్పణములు॥ 1096

వ॥ ఇట్లు సేయుచు॥

ఉ॥ వర్తిలు నమ్మహాత్ముఁ డొకవాదముపట్టున గట్టిగా జగ
త్కర్త యుమానునోహరునిఁగాఁగఁ బ్రతిష్ఠయొనర్చి యల్లగో
భర్తకుఁ బుల్లపుల్లమును బన్నుగ మేపెను జొన్నలడా శివుఁడా
మూర్తివహింపఁజేసి పరముక్తా బలికించె సకించనాత్ముఁడై॥ 1097

క॥ ఒం దేమియతండొకభూ
మండలపతివిమతన్నృపతిమండలముపయిఁకా
దండెత్తి చనుచు విడిదల
నుండెన్బాపూరసైన్యయుక్తుండగుచున్॥ 1098

వ॥ అట్లుండి యాప్రోలి కనతిదూరంబునఁ బ్రాగ్దిశాభాగంబునఁ దాను వ్యా
ళంబులు విడిపింపం బాదపథక్లాంతిపశ్యతోహరంబులు నతిమనో
హరంబులు నగు మందసమీరంబులు గ్రందుకొనఁ బుష్పవాటికాని
కటంబునం బటుసంఘటితమంటపప్రాకారమందిరాంతర్మందిరంబు
లతి సుందరంబులుగా నియోగించి యున్నెడ॥ 1099

శా॥ ఆరాజన్యవరేణ్యుపట్టపుగజం బావిర్భవద్దానవా
ర్ధారామండితమై మహానిగళబంధంబుల్ వడిం ద్రెంచి కుం
భారూఢుం డగు మావటీని గయికో కట్లంతట న్వ్రైచి ఘీం
కారంబు ల్చెలఁగంగ దండుకలయంగాఁ గ్రుమ్మరుం గ్రమ్మఱన్॥

ఉ॥ సీదకు నుల్కి నుల్కి పడ నింగికి నెత్తిన వాలువాల మ
ల్లాడఁగఁ గూడ ముట్టి మనుజావలిచట్టలు చీఱవైచి యా
జాడఁ గలంచు రాజమదసామజముం గని బ్రహ్మశౌరి యా
డాదని మానసంబునను నప్పుడు నెప్పటిరీతి నేగఁగన్॥ 1201

సీ॥ కరిఁ డాయఁ జనుదెరఁ గాంచి బ్రహ్మయ్య యిం
దెందు వచ్చెదవని సందడింప
సందులు ప్రిదిలి యాసందున నిల్వక
వెనువెనుకకు భయావిష్టమగుచుఁ
గరము శిరంబునఁ గదియించుకొని చని
ఘననదీతీరభాగంబునందు
ఘీయంచుఁ గూయుచుఁ గిలి మూర్ఛలో మున్గి 1202
జీవంబు విడువఁగ మావటీలు

ఆ॥ భీతియుక్తులగుచు భూతలపతిఁ గాంచి
మస్తకస్థలస్థహస్తులగుచు
భద్రగజముచావు బ్రహ్మయ్యమహిమయుఁ
జెప్పి రెల్లజనులు శిరములూఁప॥ 1203

మ॥ ధరణీశాగ్రణి విన్ముభక్తుండొకఁ డేతద్గ్రామధాముండు శం
కరపూజాకుసుమార్థ మొక్కెడ యుషఃకాలంబునం దేఁగి భా
సురభంగిం గుసుమంబు లెత్తికొని కొంచుం బోవునావేళను
ద్ధురలీలన్ గజముం ధరన్ జమురెసద్దోర్దండచండాహతిన్. 1204

క॥ అని తనమావంతులు చె
ప్పినవినిజనవిభుఁడు మిగులఁ బ్రీతుండై యా
ఘనుఁ దనగజమే గతినేఁ
చౌనొయని బ్రహ్మయ్యకడకుఁ జేరన్నరిగెన్॥ 1205

చ॥ అరిగి తదీయపాదముల కర్థిమెయిన్ దగ మ్రొక్కి లేచి య
క్కరికృతదోష మింతయును గావుము కావుమటంచుఁ గ్రమ్మఱన్
శరణము సేయఁ జూచి జననాయకు సంతసవార్ధిఁ దేల్చి త
త్కరటికిఁ బ్రాణమిచ్చె గణగణ్యుఁడు బ్రహ్మయ యిమ్మహీతలిన్॥

వ॥ ఇట్లు బాపూరిబ్రహ్మయ్య శరణుఁ జొచ్చి యప్పార్థివుండు కృతార్థుండయ్యె నిట్టి సజ్జనభక్తులచరితంబు లిజ్జగతిపై నపరిమితంబులు గలవవి యట్లుండ నిమ్ము వారలనైజవ్యవహారంబు శరణన్నఁ గాచుటయు మార్కొనఁ బోరి గొనుటయుం గాన బిజ్జంభూనాయక మాచయ్య యనంగఁ జేనలకలియుగ రుద్రుండుగాని మర్త్యమాత్రుండుగాఁ డతని శరణుఁ జొచ్చితేనిం బ్రతుకవచ్చు నాకుం గానవచ్చినకార్యంబు నదియపోదమని బసవఁడు వసుమతీశునకం జెప్పినవినిజనవిభుండు వేఱొండుమతంబుగానక లజ్జావనతవదనుండై కొండొకసేపూరకుండె నసంతరంబ బసవని దెసఁ జూచి నీవు చెప్పినదే కార్యంబు కదలుమని యతని పజ్జన తానుం జనుదెంచి మాచయ్యం గాంచి యతిదూరంబున సాష్టాంగం బాచరించి లేవకున్న నెఱింగి బసవండు మాచయ్యగారిం జేరి యభివందనపురస్సరంబున నిట్లనియె॥

బిజ్జలరాజు మాచయ్యకు శరణు సొచ్చుట

తే॥ వలదువలదని వారింపఁ జలముసేసి
ముక్కుగ్రక్కునఁ గోల్పడ్డ మూర్ఖుబంగి
యంతడాయంగ రానోడియతఁడు నమ్ర 1208
కాయుఁడై యున్నవాఁడు నీకరుణఁ గోరి॥

ఉ॥ పిచ్చుకమీఁదనేల సురభీకరపాశుపతంబు వైవమీ
యిచ్చకురాకయుండ నతఁడెంతటివాఁడు భవద్దృగగ్నిచే
వెచ్చగుచుండ లోకములు వింతయె; నాకు భవన్మహత్త్వమీ
వచ్చి మఱుంగఁ జొచ్చు నృపవర్యునిగావఁ దగుంగృపానిధీ॥ 1209

చ॥ అనిబసవన్న వేఁడికొనసట్టుల కాకనిమాచశౌరి య
మ్మనుజవరేణ్యులెమ్మని సమాదరణంబునఁ జెప్పిపంపిచ
య్యనమృతహస్తియెమ్ములను నట్టయుఁ బొట్టయుఁగూడఁబట్టి భూ
జనములుచూడభూతి పయిఁజల్లికరిం బ్రతికించె వెండియుఁ॥ 1210

తే॥ నాఁటితొలినాఁడు చంపిన నరునియస్థి
యాకసంబున నుండంగ నాక్షణంబ
భువికి డిగజార్చిలోకు లద్భుతము నొంద
వాని యసువులు నొసఁగె భూనాయకుండు॥ 1211

వ॥ ఇట్లు సజ్జనసంజీవితంబైన కుంజరరాజంబు రాజకుంజరంబున కిచ్చిన
నతఁడు నామధ్యందినమార్తాండమండలంబునుంబోని చేగంటఁదొంటి
యట్ల కరంబునకుంగర మనురాగంబునం జనుదేరఁగ జాటుకొనుచు
విజనివాసంబునకుం జనియె బసవండు మాచయ్యపాదంబులుగొలిచి
యాయయ్య మఠంబునకు సచివారిచేఁదా నగ్గింపించుకొని తననివాసంబున
కేతెంచెనంత మాచయ్య యెప్పటియట్ల సంతతసత్క్రియాలీల నడుచు
చుండుం గొన్నిదినంబుల కొక్కనాఁడు॥ 1212

తే॥ బసవరాజయ్య యరలేని భక్తివేర్మి
నందఱికి గీత మఱిముఱి నానతియ్య
నొదయలొగిదాని మాచయ్యయొద్దఁబాద
వినిమహాగ్రతావృత్తిచేతనుగలంగి॥ 1213

క॥ అనియంతఁబోక శివశివ
యనుచుఁ శబ్దగ్రహములహస్తాబ్జయుగం
బున మూసికొనుచుహాక
ల్లినాథాచెల్లదీనులే శివభక్తుల్॥ 1214

క॥ అవినీతుఁడు గాకీగతి
శివభక్తులదైన్యయుతులఁ జేయఁగఁజన్నే
భువిఁదానదాతననికోఁ
తివిధంబునవెక్కిరింపఁ దేకుఁవనెడదే॥ 1215

క॥ దోషంబుగాక భక్తులు
రోషింపఁ దీనివింటె రోఁతయ్యోడి నీ
భాషలు గీషలు వదలుము
దూషకనినుఁజూడఁదగదుదుర్జనవర్యా॥ 1216

మ॥ అని మాచయ్య స్వకీయకాయకముఁ జేయంబోవ నీవార్తభ
క్తనికాయంబులచే నెఱింగి బసవక్ష్మాపత్యమాత్యుండు భీ
తినిమగ్నాశయుఁడై కలంగుచుఁగడుఁ దీనాననాభోజుఁడై
చనియెన్మాచమనీషి యున్నెడకుభాస్వద్భక్తసాహాయ్యుఁడై॥ 1217

వ॥ ఇట్లు చని యమ్మహాత్మునిపాదాంతికంబున నొడలుగడపి యిట్లనియె॥

క॥ ఆక్రాంతాహంకారుని
నక్రమసత్యతరయుక్తనాగస్మృతిని
ర్వక్రాభావోవేతుని
నక్రోధుఁ దుర్జనుని నసమ్యక్కాముస్॥ 1219

క॥ దుర్భావకు నయభక్త్యా
విర్భావవిహీనుజిద్వివేకవిదూరుఁ
నిర్భాగ్యుఁ నశౌచునిదు
ర్గర్భుననుంగాచికొనవె కరుణా॥ 1220

తే॥ నాల్గులక్షలు నఱువదినాల్గువేలు
గీతములు సెప్పుటది యేపగింపు గన్న
యట్టులయ్యెను నిపుడు నీ మౌననమినిఁ
బా యనవె యో యనకయున్న సంగమేశా॥ 1221

క॥ అని తను నిందించుకొనుచు
ఘనదైన్యముగానఁబడఁగగణుతింపంగా
వినియునువిననివిధంబున
ననుపమశౌర్యుండుమాచనార్యుండనియెన్॥ 1222

క॥ కడు నధముఁడఁ! క్రొవ్వితెమా
మృడుగణము లధములె నీవు మేటివె యకటా
యడిగెడువారలు లేకయ
బడుగైతివె మజ్జ బాపుబాపురె త్యాగీ॥ 1223

సీ॥ అట్టియాచకుల నెందైనఁ గందుముగాని
యిట్టిత్యాగులఁ గాన మేయుగమునఁ
బాసలిన్నియు నేలబసవయ్య! నీవిచ్చు
నేనికగున్నలు నెట్టుకోక
లట్టిగట్టము గద్దె లవనిఁ బచ్చనిమిన్ను
నీకుటిలపునాతు లేమి ప్రాఁతి
మాదేవుభక్తుల పేదతికంబులో
గరిమచూపుదు నని కరయుగమున 1224

ఆ॥ సదమలోకంబుసంధించి చల్లిన
తత్క్షణంబులెల్ల ధర మరకత।
నీలపుష్యరాగనిర్మలవైడూర్య
విద్రుమాదిరత్నవితతు లయ్యె॥ 1225

క॥ ఉద్యత్తద్రత్నద్యుతి
ఖద్యోతుం డపుడు గేలు ఖద్యోతముగా।
జోద్యం బందిరి జనులన
వద్యున్మాచయ్యఁ జూడవచ్చెన్నృపుఁడున్॥ 1226

తే॥ పిరువారనకందఱువేగవచ్చి
చూచుచుండంగ మడివాలుమాచశౌరి।
చాయగురిసెను బ్రమథప్రసాదపుష్ప
వర్షమందఱునాత్మలోహర్షమొంద॥ 1227

క॥ బసవని నభిమతఫలముల
నసలారఁగఁ దనుప నీశుఁ డభ్యర్చితుఁడై।
యసమశరరూపుఁడాతం
డసమానుఁడు మాచశౌరియపుడొప్పారెన్॥ 1228

క॥ చెన్నార జంగమావళి
మున్నిట లింగావతారమున మాచయభ।
క్త్యున్నతిశివుఁ డెఱుఁగఁలే
కెన్నేనియు రూపముల్ వహించినభంగిన్॥ 1229

తే॥ అట్టి జంగమసత్స్వభావ్యంతరమున
దొట్టియున్నట్టి రత్నంపు దిట్టలుండు।
హరునిభక్తుల బండారి నన్నయట్లు
బసవరాజయ్య మిగులఁ జూపట్టుచుండె॥ 1230

వ॥ వెండియు బసవండు మడివాలు మాచయ్యంగారల శ్రీ చరణారవిందములకు సాష్టాంగపరంపర లాచరించి చేరఁబనుదెంచి యుదంచిత వాక్యంబుల సన్నుతించి శరణువేఁడుచు దేవనీమహత్త్వంబుఁజూడ నెంతటివాఁడనో సంగమేశ్వర నీవు శంకరుండ వేను గింకరుండ నీవు నిర్మలుండవు ఏ దుర్మలండ నీవు సుజ్ఞానివి ఏ నజ్ఞానిని నీ వమృతాంగుఁడ వేవిషాంగుండ నీవు మహాదాత వేదీనుండ నీవు పశుపతి వేప శువ నీవు త్రైలోక్యచూడామణి వే నిర్భాగ్యచూడామణి నిట్టిదుర్గుణరాశియగు నాయందు సద్గుణలేశంబు వెదకం గలదె? మద్గర్వపర్వతంబు భవదఖర్వకృపాగీర్వాణాయుధంబున గీఁటునంబుచ్చి యపరాధశతసహస్రంబులు సైరించి రక్షింపవే! వేయునునేల జగదాశ్చర్యచర్య మడివాలు మాచనార్య యని యనేకప్రకారంబుల విన్నవింప విని బసవనిం దన కౌఁగిటంజేర్చి కారుణ్యార్ద్రోరాశి నోలార్చ నప్పుడచ్చటి భక్తులు తమలో నిట్లనిరి. 1231

క॥ వినవయ్యలింగమందై
నను గలుగవె కోపమును బ్రసాదము కొంచెం,
బునకుఁగదఁ జనదిలనువా
రును వాయింపఁగ గ్రహింపరు గదా యెందుఁ॥ 1232

తే॥ అంతకంటెను గదము యేయాత్మభృత్యు
నారయ కూరక చేపట్టుదురె మహాత్ము,
లట్లునుంగాక మాలిన్య మపనయింపఁ
గార చీరల కలుగునె చాకి యెందు?॥ 1233

క॥ అట్టిదివో బసవయ్యం
బట్టుట మాచప్రభుండు బహువిధములఁదా,
ధట్టించి దుర్మలముపోఁ
దట్టి విమలతత్త్వవిజ్ఞతం బొందించెన్॥ 1234

చ॥ పనిపనిఁ గాఁపఁగాఁప నవభర్మము వర్ణన కెక్కు బొల్చిచం
దన మొగి నెంత రాఁచినను నవ్యసుగంధము నిచ్చులీలఁదు।
త్తునకలు చేసినం బెఱుకు తొల్లిటికంటెను దీపు చూపుచా
ట్పునఁ దుది ముట్టెమాచనవిభుం డారయఁ బసవన్నభక్తియుఁ॥

చ॥ అసమశరారిభక్తులిటు లంచు నుతింపఁగ మోట్పుఁగేలుతో
బసవనమంత్రి యున్కి గని భవ్యచరిత్రుఁడు మాచశౌరి యో।
బసవ యహంకరించినను భక్తి ఘటిల్లునె శంకరోక్తిభ
క్తిసరణీయే యహంత పరిక్షింపవె తొల్లి పురాతనాళిలోఁ॥ 1236

శంకరదాసయ్య కథ

తే॥ జడయశంకరమను మహాస్థానమందుఁ
దనరు భక్తుఁడు శంకరదాసి యనఁగఁ।
గాల గతి కర్మ ముఖ్యేంద్రజాల మూల
నిర్మథనశౌరి భాక్తికమర్మ వేది॥ 1237

సీ॥ జన్మజరామరణోన్ముక్తకాయుండు చిన్మయానందవశీకృతుండు
రౌద్రమహోద్రేకరంజితాపరవీరభద్రుండు ప్రత్యక్షపాలదృష్టి।
దండితాజాండడోర్దండ తాండవమండితాడంబరుఁడు మనోహారియశుండు
విలసితసంసారతలగుండు గండండు ప్రచ్ఛన్న వేషసంపన్నుతుండు॥

తే॥ గోపితాష్టవిభూతియై కుశలబుద్ధి
బొంతలును గంతులును గుట్టి పోగుఁ వెట్టి।
యంగడిని విక్రయం బార్ప ననుపు దినము
గాయకం బేను మానికల్ కలుగుచుండు॥ 1249

క॥ ఎక్కక తఱుఁగకగాయక
మక్కజముగనేనుమాన్కెలబ్బఁగదినముల్।
స్రుక్కక జంగమకోటుల
కెక్కుడు రతినందచేయు నిష్టాన్నంబుల్॥ 1240

దేవర దాసయ్య జూడవచ్చుట

క॥ ఈసరణి జంగమార్చన
దాసియొనర్పంగఁజూచు తలఁపున వేడ్కన్।
భూసురపతితో దేవర
దాసియనుచుఁదెచ్చి మ్రొక్కఁదగఁగోష్ఠిమెయిన్॥ 1240

సీ॥ ఒక్కఁడంతతఁడపందయుండిపెద్దొక్కనితననగరమున కంత ప్రేమమున నేఁగి
సదయుండువోలె విచారించి కటకటా యీగకుతడవు లే దింటిలోన
శంకరదాసయ్య సద్భక్తిమహిమయు లింగసమర్థత్వసంగతియును
నింక నెన్నటి కంచునెడఁదలోవగచుచుఁబ్రకటించిదుగ్గళవ్వకును జెప్పి॥

తే॥ తగిన గంపెఁడు కొలు చంపి దాసి చూచి
దయఁదలఁచి పంపెఁ గొలుమను దాసమయ్య।
యింతయును మేలు నాకేమి యిందు కింక
నేమి యడిగినఁ దమకు మా కియ్యం గలదె॥ 1242

చ॥ కొలుచన కిచ్చెఁ దొల్లియొకకోరతపస్వికిఁ గొల్చు దెచ్చి యే
మిల మము వేఁడునో తమకు నెక్కడ నున్నవి యిన్నియంచుఁ బి
డ్కాలి గదియింపఁ గంపెఁడును గేల నడంగెను దానిలోననే
తలఁకుచుఁజిక్కెఁ దక్కిననిధానము నంద యడంగె సర్వమున్॥

ఆ॥ కొలుచు గృహములోనఁగొనిపెగలేవయ్యొ
బాడువాటెగాదెనాడనా।
దాసివడసినట్టి తవనిధిశంకర
దాసమయ్య దివియ దలఁగెనపుడు॥ 1244

క॥ పరిభవభవశోకంబున
దురపిల్లెడు దాసిఁ జూచి దుగ్గవ పలికెన్।
ధరఁగలబాడబువలెఁద
చ్ఛరణునకుం గొలుచుపంపఁ జనునేసికున్॥ 1245

క॥ శివశరణుల నిలుకడ గన
బువిలో నీవశమె గజము పుక్కిటపట్టం।
గ విచారించెదు నమ్మా
నవులకు బ్రతుకంగఁ గలుగునా యెందైనన్॥ 1246

క॥ మృడుఁడు ప్రసన్నాత్ముండై
యడుగుము వరమన్న నడుటసఁ ణకించుట-ఱ।
ప్పుడమిజనులెల్ల నెఱుఁగరె
కడపట భక్తులమహత్తు గానఁగవశమే॥ 1247

సీ॥ చేయుకాయక మింత చెదరక మందిరంబం దుండ జంగమం బందమెంత
యెక్కుడు దఱుఁగవు నేనుమానికలెట్లు జంగమకోట్లకుఁ జాలు బెట్టు
లింగమదర్థులలేము లేమనవచ్చు వెండియునాయయ్య విపులభక్తి
లోకత్రయంబునఁ బ్రాకటంబుగఁ జేయవలసిప్రత్యక్షమై యలికనేత్రు॥

ఆ॥ డడుగువరమటన్నఁజిడిముడిపడకస
స్మితముఖాబ్జుఁ దగుచుశివమహేశ
కర్తృకర్తనాకుఁగర్తవైనీవుండ
వేఱెవరముగలదె వేఁడికొనుగ॥ 1249

ఉ॥ ఏమియు వేఁడకున్నఁ బరమేశ్వర నీమది సిగ్గుపుట్టునో
కామమభీష్ట మిచ్చురతిగల్గిన రేపటియట్లు నూదికిన్
దూమునదాత్రిదారమిడ నూత్నవిలోచన మిమ్మటన్న నా
కామవిమర్దియిచ్చె నళికంబున మిక్కిలికన్ను నవ్వుచున్॥ 1250

వ॥ అట్లు హరుండిచ్చిన బిచ్చపుకన్ను వరదేవ దోర్గర్వ పర్వతవజ్రంబగు
టయు శంకరదాసయ్య శంకరేతరసర్వమతనిహంతయై యహంక
రించిన శివద్రోహుల నిటలతటనటోత్కట చటులాగ్నిజ్వాలాపట
లంబునఁ బలువేల్పులం జిటచిటవ్రేల్చుచుఁ గపాలంబులం బటపటఁ

బసలంజేయుచు వెఱవేల్పు పేరుకొన్నమాత్రంబ వేల్పంగ మఱికొందఱు వేల్పులు వెల్పడిపోయి శివుని మఱుఁగులు సొచ్చిరి తక్కినశొల్పులు వెచ్చనూర్చుచుం గరంబు లొదలలంగూర్చి జోహారువెట్టినంగాంచి ప్రతిదినంబును మువొద్దునాడిగములు సెయిందనిన నవ్వేల్పులు బడుగుపనులైసం జేసి బ్రతుకుదమని నిశ్చయించి. 1251

సీ॥ మసలక ముంగిటి కసవులు వోనూకు
కోసకామారకో ల్లాడిమాడి
నెట్టన కొట్టంబు నిత్యంబు పుట్టెఁడు
దంపంగ బ్రోలకో దానిమఠము
చుట్టును జాలఁగాచుచునుండఁ బెదపోడి
కట్టెలు మోపంగ గాట యట్టి
పశువులఁ గావంగ భక్తితోఁ గటకంబు
మైలారుడుగొడుగు పుమతఁబట్టి॥ 1252

తే॥ రేపకడలను మేటివాం డ్రేటిదాతి
నూరగింపంగఁ గీర్తులువొ్పంగి వెలుఁగఁ
దసరి తక్కినబొంతరదైవతములు
నోలి నొక్కొక్కపనులు సేయుచును గొలువ। 1253

క॥ కాలములయోగపీఠము
లాలోనష్టాదశములు నప్పనమిడిసి
యాలయపశుసకమ్ములపని
లోలతఁగడుఁజిక్కిజక్కులునుభయిజీయింపన్॥ 1254

వ॥ ఇట్లు నరదైవంబుల మువ్వెట్లుంగొను దాసమయ్య మహత్త్వంబువిని జగదేకమల్లుండను రాజుల్లంబున ససహ్యాత్వంబు వహించి పళ్యల్ల లాటుచేఁ గృపీటియోనికపాలి మెప్పించి ఫాలాభీలనేత్రంబు వడయుట నిక్కంబగునేని॥ 1255

ఉ॥ ఈహరిముందటన్ నిలిచి యించుక కంపము లేకపోయినన్
సాహసిదాన పొమ్మనుచుఁజక్కఁగఁ దత్పురమధ్యమందు ను
త్సాహముతోడ నుక్కునను శౌరి రచించి తదీయదేహము
న్లోహమునందునన్ బొదిగినూత్నముగా ధరనిల్పి నిత్యమున్॥ 1256

చ॥ అలకక రేయునుం బగలునర్చన లిచ్చుచుఁ గొల్వదాసియా
స్థలమున కేఁగుదెంచి పురసంహరుభక్తులు సతసిల్లఁదా
నలరుచు లెంకవానిగతి నగ్గుడితల్పులు దీసిచూడనా
జలజదళాక్షవిగ్రహము జర్జరితత్వము నొందె వందుచున్॥ 1257

ఆ॥ అంతకన్నమున్న హరిమీఁదిమోహంబు
శరణువేఁడవచ్చుకరణి నరిగి
చరణయుగము చేరననుదేరదాసయ్య
విష్ణురూపుమాపె విశ్వమెఱుఁగ॥ 1258

చ॥ పరసమయావళుల్ పగిలి పాఱఁగ మిక్కిలి యుగ్రుఁడై మహే
శ్వరు శరణాగ్రగణ్యుఁడగు శంకరదాసయ లోకవంద్యుఁడై
ధర మనుచున్కి నీకు విదితం బిఁక నే నెఱిఁగింప నేల: శం
కరునకునైన భక్తులలుగన్ వశమే యెదురుండ నిమ్మహిన్॥ 1259

తే॥ భక్తసద్గోష్ఠి నేప్రొద్దుఁ బాయకున్న
భక్తియును భయమును గల్గు భక్తులకును
భక్తసద్గోష్ఠి నేప్రొద్దు పాసి యున్న
భక్తి భయములు రెండును బలుచగావె॥ 1260

చ॥ ఇల నిది యెంక వింత హరుఁడే యరుగన్ జదువంగ బెట్టినన్
గల మతి యంతయున్ జెడినకైవడి యయ్యేను వట్టిగుట్టు మా
టలఁ బనియేమి రమ్మని తటాలున వందుచు వచ్చి యిర్వురుం
బలుమఱు దాసమయ్య పదపద్మయుగప్రణతుల్ ఘటింపుచున్॥

ఉ॥ కావవె జియ్య భక్తజనకల్పక శంకరదాసమయ్య మ
ద్దేవ తలంపఁగా దెసయు దిక్కును నీవ కదయ్య మాకు సం
చావిపులాతలంబుఁ దను వంటఁగఁ గ్రమ్మఱ మ్రొక్కి నిల్చినన్
బావనమూర్తి గాంచి పరిభావపరోక్తుల దాసి యిట్లనున్॥ 1261

సీ॥ అక్కట మీ రెవ్వరయ్యవో దుగ్గవ్వ
దాసి దేవయ్యగారా? సరేను
మీసరివారమె మీకిట్లు రాఁ జన్నె
యిట వచ్చుటకుఁ గార్యమేమిగలిగె
నెచ్చటి కేనియు నేఁగుచు నున్నారొ
హరహరమము మఱవరు గదయ్య
మీయట్టి ధైర్యమానసులును శరణులు
గలరె? యీభువియందుఁ గానుపింప॥ 1262

ఆ॥ రిట్టిభక్తియుక్తి యిట్టినిర్గర్వము
నిట్టిభయముగలదె యితరులకును
బాపుదాసమయ్య బడుగులాధారంబ
బాపుదాసిభక్తపరులభాతి॥ 1263

ఉ॥ మాకిపుడేమి దెచ్చితివి మచ్చికమీఱుఁగ నీశ్వరయ్యకున్
గోక యొసంగి గైకొనిన కొల్చును గాదెలలోన నిండవే
వేకొనిరాపుగాదె?; నిజవిశ్రుతసంపద లెందుఁ బోయెఁ?; దె
మ్మీకలమాత్రమే బ్రతుక మీకృపచాలదు గాక మాపయిన్॥ 1264

తే॥ కాసుపీసంబువిషువంగఁగట్టికొనఁగ
నోసరిల్లినధనమిందు నుండనోపుఁ
ద్రవ్యమాయనిదేవరదాసిచేతఁ
ద్రవ్యఁజేయంగ జంగమాస్థానమందు. 1265

చ॥ పుడమిపయిఁ ఖనిత్రమటు పూన్పఁగ దానిపసిండి సిక్కులై
వెడలఁగ నక్కజంబొదవి వేగమ దానియు దుగ్గళవ్వయుఁ
గడుఁగడుభక్తిఁ దత్పదసకాయమునంబడి లేవకున్న న
ప్పుడతని గాంచి శంభుగణపూజ్యుఁడు శంకరదాసి యిట్లనున్॥ 1266

క॥ ఓలింగూలికిఁగొలుచిడి
చేలముగై కొంటయీగి చెల్లింవక నీ
వేలాగునసాకెదవని,
ఫాలాక్షునిడాఁగు మంత పనిగాకున్నన్॥ 1267

సీ॥ ఇంకొండుదడవైన నిచ్చి పుట్టెఁడుపందు
ముమకఁ గ్రమ్మఱఁబడి యుమటుగాక
కుడిచినకట్టిన బడుగల నైనను
నినుచుడి ముమ్మడి ధనము గొనుము।
కాదేనిఁభేదల సాదలచేదీవ
నలయందు మేలుగాఁగలదు పొమ్ము
బడుగుబత్తుల కాళ్ళపైఁబడ్డఁ గలుగునే
కుడువంగఁ గట్టఁగ విడువముడువ 1268

తే॥ నేది కాదేని విడువుము పాదయుగము
పేదలము మటన్నఁబోవునే లేదటన్న
నిన్నియును జెప్పి చూపంగ నింకనేల
లెండు చెప్పెద నొకమాట యొండు లేల॥ 1269

క॥ ఈపసిఁడిమ్మృత్తుకైనను
వేపెరికలఁబట్టికొనుచువిచ్చేయుఁడు నా
నీపగిది నానతిచ్చిన
నావయునిఁక నేద్దిత్రినయనా యని మఱియున్॥ 1270

క॥ అతిగర్వాంధునినాగ
శ్రుతసాహస్రోపయుక్తశరణార్థి సనుం
బ్రతిపాలింపవె యనుచును
నుతియింపఁగ దాసి కరుణ నూల్కొన్న మదిన్॥ 1271

క॥ హరుభక్తులు కీర్తింపగ
నిరుపుర లేవంగ నెత్తియీతఁడె కరుణా
శరనిధి నోలారిచి యా
దర మొసఁగెను నెప్పటట్లుతవనిధియలరన్॥ 1272

తే॥ అట్లు వెడలఁగ దాసి యహంకరింప
హరునిఁ జేకొన్న తవనిధి యణఁగిపోయె
భక్తుఁడేపట్టునను గర్వయుక్తుఁడైన
భక్తినిర్వాహ మొందునె బసవ మతియ॥ 1273

నిమ్మవ్వ కథ

మ॥ ధర నిమ్మవ్వ యనంగజరిపూద్యత్ప్రీతికృత్సత్క్రియా
నిరతాత్మీయగునోంబుజాత విలసన్నిర్వాణపీఠవ్రతా
చరణోపేత చరాచరాభవసమర్చాయత్త సంసారదు
స్తరమాయాజితవృత్తియైమను మహత్త్వస్తుత్యయై నిత్యమున్. 1274

చ॥ హరశరణాలియిండ్ల కసవుంబు ప్రియఁబుసు నర్ఘ్యపణ్యముల్
బరువడి మోయుచుం గొడుకు భక్తగృహమ్ముల నాలఁగావఁగా
దొరికినకాయకంబుననె ధూర్జటిభక్తుల కిష్టితాన్నముల్
నిరతము సేయుచుండు ధరణీస్థలి నాసతి యిట్టు లుండఁగన్॥ 1275

సిరియాలుని కథ

మ॥ సిరియాలుండనఁ గాంచికానగరిలో శ్రీకంఠభక్తాగ్రగ్యత
త్పరుఁడై నిత్యము నేగు రయ్యలకు నిష్పన్నాన్నమర్పించు భా
సురభక్తిన్ని యమంబుగాఁగహరుఁ డాశుద్ధాత్మ సద్భక్తిలోఁ
దరయం జిత్తములోఁ దలంచి కుహనాయత్యాకృతిఁ వచ్చుచోఁ॥

క॥ చరలింగాన్వేషణత,
త్పరుఁడై యేతెంచునట్టి తత్కపటహరుఁ
దెరువునఁగనుఁగొనికరములు 1277
శిరమునఘటియించివినుతి సేయుచుభక్తిన్.

సీ॥ పదపద్మములమీఁదఁ బడి లేచి నాస్వామి
మనుఁడని, నిత్యనేమంబు దీర్ప
విచ్చేయుఁ పింటికి విశ్వకుంటుంబి నా
విని తపోధనుఁ డిట్టులను నతనికి।
ననఘ మాయిచ్ఛ సేయఁగనను వగునేని
మాకింతకటె సమ్మతము గలదె
యని సమ్మదం బంది యాసిరియాలుని
సదయాత్మ నతికృపాస్పదునిఁ జేసి॥ 1278

తే॥ పెక్కువెరవుల నరమాంసభిక్ష యడుగ
వరద మీచిత్తవృత్తికి వచ్చునట్టి
సర్వలక్షణసద్గుణసహితుఁడైన
యొక్కపుత్రుండు మాయింట నున్నవాఁడు. 1279

క. నరమాంసము విలువంగాఁ
బొరుగిండ్లకుఁబోవవలదు భూతేశ్వర మీ
యరుదైనవ్రతోద్యాపన
గురుమతిజేయింతుక్షణము గొమ్మనిమతియున్॥ 1280

తే॥ భక్తిఁ మ్రొక్కి తపసి నొదఁబఱచి యింటి
కరిగి తత్కార్యసరణి యాత్మాంగనకును
మెల్లమెల్లన నెఱిఁగింపఁ బల్లవోష్ఠి
వెలవ నేటికిఁ జెప్పఁడు వేగ యనిన॥ 1281

వ॥ అనవుడు నాయతిశ్రేష్ఠుఁడు తనతోడ నాడిన విధంబును దానొడంబడి వచ్చినక్రమంబును జెప్పె నప్పుడు॥ 1282

ఉ॥ ఒజ్జలయింటిలోఁ జదువుచున్న కుమారకు సంగళవ్వ వి
ద్వజ్జనమాన్య పిల్చుకొని తాఁ జనుదెంచినఁ జూచి దంపతుల్
పజ్జకు వేగ రాఁ దిగిచి సంశయ మింతయు లేక హేతిచే
వెజ్జగు యోగిపారణకు వే వధియించిరి కూర్మినందనున్॥ 1283

ఉ॥ చిత్రజసన్నిభుం గొమరు సెట్టియు బోటియు నొక్కకుత్తుకై
కుత్తుకఁ గోసి నెత్తురును గుండెలుఁ గండలు పేర్చి వెందియుఁగా
మెత్తనిమాంసముల్ పసుపు మెంతి మరీచము జీరకాదులుఁగా
మెత్తి ఘృతంబునం జవులుమీఱఁగ వండిరి నిండువేడుకన్॥ 1284

వ. అట్లు వండి॥ 1285

సీ॥ తడవయ్యెఁ రాఁడని తపసివేడెము పెట్టి పద్దపా చెల్లనిష్ఫలతనొందె
నని శివార్చనమున కప్పుడ దయసేసి బోనాలు నానాలు భుక్తిశాల
దొంతులు పెట్టించితొయ్యలికెఱిఁగించిమాయజంగముపిల్వఁబోయికాంచి
భస్మతాంబూలంబు భక్తిముందఱఁబెట్టి చిందెవిడిచిమెడ సందివైచి॥

తే॥ మూఁడు దండంబులను బెట్టి మోడ్చు కేలు
ఫాలపట్టికఁ గదియించి భవ మహేశ
భక్తవత్సల విచ్చేయు భక్తశాక
పాకములు చల్లగాకుండఁ బారణకును॥ 1287

వ॥ అని యిట్లు సంతవినయపూర్వకంబుగా విన్నవించి విజయంచేయించుకొని
వచ్చి నిజనికేతనమాసీతికేతకోదరంబునం బాదప్రక్షాళనంబు గావించి
సముచితాసనంబుపై నుంచి॥ 1288

క॥ శివలింగార్చన దీర్చఁగ
శివయోగికిఁ బట్టఁ జేసి సెట్టిసతి తనూ
భవుఁ జంపినపొలగూరలు
నవనవశాల్యన్నమును మనఁ బ్రమదముతోఁ॥ 1289

క॥ వడ్డింపం గని యాయొఱ
గొడ్డియపుండపసి కన్నుఁగవ గిఁటుచు నీ
యిడ్డపదార్థంబులలో
బిడ్డశిరోమాంస మెద్దిః పెట్టరు మాకున్॥ 1290

వ॥ అట్లునుంగాక 'సర్వస్య గాత్రస్య శిరః ప్రధానం' అని నిగమంబులు
మ్రోయుచుండం బ్రధానాంగంబు వంచించిన నకించనులు మీ యింటి
వంటకం బన్నఁదల కంటగించుచున్నది యనిన॥

ఉ॥ తాపసుఁ డట్లు పల్కవిని తానును మానినియుం బ్రభూతభీ
వేపితగాత్రులై శరణు వేఁడుచు డగ్గఱి కేశదోషసం
ప్రాపిత మేటి కంచుఁదలఁ బాకము సేయక యుంటి మంత మీ
బాపము లేనిచో నిపుడ పాకముచేనుక వేగ దెచ్చెదఁ 1291

వ. అని యతిశీఘ్రంబునఁ దెచ్చి నివేదించిన సెట్టి నీయట్టి నిరూఢభక్తు
లీభూమిం గలరె ఖళిర నన్ను నెంచఁగవచ్చునని మఱియు నిట్లనియె॥

క॥ ఈసరణి నన్నదానము
సేసిరె మున్నెవ్వరైనఁ జెలఁగి పదిష్టా
ర్థాస క్తియిఁకనొకటివిను
మా సులభము దాన నాదుమదిరంజిల్లఁ॥ 1293

వ॥ అది యెద్దియనిన నీవు మాదాపటను మేము నీవెలపటనుంగూర్చుండి
సప్తార్చిర్లోచనార్చనంబులుదీర్చి సరసరఁ బ్రసాదానుభవసల్లాపకేళి సలు
పుచు జీరక మరీచ రామఠ హరిద్రార్ద్రిక కుస్తుంబురు దధిపయ
స్సర్పిస్తైల లవంగాదిసంభారసంబాధితంబులగు భవత్తనూభవ నవపలల
పదార్థ సార్థకంబు నీయంగనయగు తిరువెంగనాది వడ్డింపం జవు
లవధానంబున వక్కాణించుకొనుచు నీవును నేనును భక్తి భుజియింప
వలయునట్టుసేయ నీకుం గూతకున్న మాకొడఁబాటుగాదు కంటి
మంటితిమని కొడుకు మాంసంబు గొంట యిష్టంబుగాక యున్నయది
కనుగంటజూచుకొనుము నీవు నన్ను మీయిచ్చ చెల్లించెద క్షణముం
గొమ్మని యప్పుడొప్పం జెప్పితి విప్పుడిట్లు దప్పిన నీవిచ్చినక్షణము
నీవ కొనుము పోయివచ్చెద నని లేవ నుద్యోగించినం గాంచి సెట్టి
బిట్టుల్కిపడి భయభ్రాంతుండై నితాంతకాంతిని శాంతాయమానంబగు
నిజకాంతాననంబుఁ జూడ్డ నాచేడియ యొడయనికి నిట్లనియె॥ 1294

క॥ అనుమానమేల సాక్షా
న్మనసిజసంహరునిమోళి మాన్యముగతి గొ
బ్బునఁదాల్పవలయురార
మ్మనితాపసి యెదమవంక నాత్మప్రియునిన్॥ 1295

క॥ వినివేళితుఁజేసి శివా
ర్చనఁ వెసఁజేయించి పక్వశాకావళు లం
గనవడ్డింపఁగ రాఁజూ
చినెపము వేఁడొండుదలఁచి శివుఁడిట్లనియెన్॥ 1296

చ॥ అతిథులఁ బూజ సేయుసమయంబునఁ బుత్రులుఁ దారుఁబొత్తులన్
రతి భుజియింతు రేల యిటు రాక భవత్సుతుఁ డెట్లు నీకు నీ
హిత మగు భోజనంబు? సుతహీనులయిండ్ల భుజింపకుంట మా
వ్రతమని చెప్పమా మఱితురా శివభక్తుల జంగమోక్తులన్॥ 1297

వ॥ ఇట్లుం గాక 'అపుత్రస్య గతిర్నాస్తి' యని నిగమంబులు విడుపక
చాటి పిలుచును మాబోఁటిసంయములు సంతతిహీనులయిండ్లఁ గుడువ
కక్కురితిం గుడుపనాసింతురే? మాకింతలేసి పంతంబులాడికొనం బని
యేమి? మీకుం గుమారుండు గలఁడేని దోడ్కొని రండు లేకుండిన
నూరకొని యుండుం డేమేగివచ్చెద మన విని వీఁపు విరిగినట్లైనంత
మారాడనోడకఁ బుడిమిపైఁబడి మ్రొక్కి గ్రక్కునలేచి లోఁచేవ దెచ్చి
కొని యెట్టకేలకు సెట్టి యిట్లనియె॥ 1298

ఉ॥ మీరును నానతిచ్చితిరి మీనియమస్థితి మాకునుం గలం
డౌరసుఁడాతనో చదువ నంచును బోయెనొ వచ్చుదాక మీ
రూపకయున్నఁ జల్లనగు నోరెము గూరలు నారగింప మీ
శ్రీరుచిరప్రవాదము భజించెడిఁ గాక సుతుండు వచ్చినన్॥ 1299

మ॥ అనుచుం గ్రమ్మఱ మ్రొక్కి భక్తవరు నిల్లాలి న్నిరీక్షించి యో
వనజాతేక్షణ మేము పిల్వ మనబిల్వన్ రాదె లోకంబునన్
జనకుల్ పిల్చిన రాకయుండ్రె తనయుల్ నల్గిక్కులన్ నిల్చుచో
మును నిచ్చోవినుచుండు చీరుమని శంభుండాడఁగా నామెయున్॥

క॥ మారాడవెఱచి యాజగ
దారాధ్యుఁడు చెప్పినట్ల యయ్యైరెసలన్
నారీమణి నిలిచినిలిచి
నోరారఁగ నిట్లు తనతనూభవుఁ బిలుచున్॥ 1301

సీ॥ పూర్వజన్మార్జితభూరిదుష్కర్మాళి కుదురణఁగించునాకొడుక రార
దక్షిణాధీశుని దర్పంబుఁదెగటార్చు దక్షుండవైన నాతనయ రార
భయదపశ్చాద్ధర్మబావిదుఃఖంబులఁ బరిమార్పఁగల్గునాపట్టి రార
ఉత్తరదిగధీశ్వరోపాత్తసఖ్యుని వశవర్తివైన నాశిశువ రార 1302

తే॥ స్వర్గసౌఖ్యాధికపదస్థ త్వరగ రార
దండధరదండఖండనోద్దండ రార
ప్రకటసంసారపాశమోచకుఁడ రార
విత్తపత్ని సుతాసక్తివిముఖ రార॥ 1303

సీ॥ దివిజలోకేశ్వరాధికదేవదేవుండు వరదుఁడై నాఁడు నావడుగ రార
అంతరాంతరమూర్తియగు తపస్విపరుండు సంతసంబందనాస్వామిరార
ఘోరనిస్సారసంసారపయోరాశిపార మొందించునాపట్టిరార
అర్ధేశసఖపిఖుం డగుయోగివేశంబు కోరి భజించునాకుఱ్ఱరార 1304

గీ॥ దివిజకాంతాయుతామృతయువతి నన్నుఁ
గవయ నున్నది సన్ముక్తికాంతరార
సారెసారెకు మీతండ్రి సవ్యబాహు
వదురుచున్నది వేగ మాయన్నరార॥ 1305

క॥ హేళియుఁ బడమట వ్రాలెసి
దాలా రాఁగదర యుత్తరంబేల జను
ర్జాలోన్మూలనశాలి వి
శాలయశుం డైసతపసి సంతస మొందన్॥ 1306

తే॥ కాంచికాపురబాలాగ్రగణ్య రార
యనుచు నలుదిక్కులను నిల్చి యాలతాంగి
కలమృదూక్తుల నాశ్లేషకవివిధమున
సుతుని బిల్చెను నిజమది సూచకముగ॥ 1307

వ॥ ఇట్లు పిలుచుసమయంబున॥ 1308

సీ॥ కూఁకటి నుదుటిపై గుండ్రమింతలు వెట్టఁ
గుండలంబులు రెండు గునిసియాడఁ
గాళ్ళపైఁ దండెలు ఘల్లుఘల్లని మ్రోయ
మొలనూలిమురిపెంబు గులుకరింప
శ్రీకరం బగురావిరేక నొసలఁ గ్రాల
దుబకుత్తుకన్ బులిగోరు తూఁగఁ
జూపరుల్ కీర్తింపఁ దాపసి వీక్షింప
విధి గ్రక్కదలఁగ నివ్వెఱఁగు పొదలఁ 1309

వ॥ అటులఁ జూచి॥

క. చీకుక్క ముట్టెసాక్షా
చ్ఛ్రీకంఠుని కనుచునియతిఁ జేసిన రసవ
త్పాకం బనుకొని తనతల
పైకడవ కడంక డించి భవనములోనజరన్॥ 1321

క॥ తొడికిలి తినెవీఁడెక్కడి
కొడుకుశివద్రోహియనుచుఁగొట్టిజరన్॥
వడి నీడ్చి గాడిలోపలఁ
బడవై చెంబరుల కెఱుకపడకుండన్॥ 1322

ఉ॥ చచ్చినబాలుపైఁ గసవుఁ జయ్యనమాఁటుగఁ దీసి పుత్రుపై
మచ్చిక మాని శంభునకు మానిని క్రమ్మఱ నన్న ఖాద్యశా
కోచ్చయముల్ రచింపఁగను నుష్ణవిలోచనుఁ డావెభక్తిసం
పచ్చరితంబు దెల్పుమతి భక్తునితోడుత నొయ్య నిట్లనున్॥ 1323

సీ॥ చిఱుతొండ చూచితే చెలువభక్తిమహత్త్వ
మేలోకమున గలఁ దిట్టినిష్ఠ
మన కారగింపంగ నని పాయసాపూప
శాకాన్నముల నెల్ల జోకఁ జేసి
మైమజ్జనమునకు మలహరార్చనకును
జాలవు జలమని సరగఁ గడవ
వనిత మూఁపునఁ దాల్చి చనియెను బావికి 1324
సర్వేశఁ దత్పుత్రుఁ డాలఁగాచి॥

తే॥ మిగుల నాఁకలిగొని వచ్చి మగువఁ బిలిచి
తల్లిఁ బొడఁగాన కల్లన యిల్లుఁ జొచ్చి
యొక్కబూఁదియ పుచ్చుక యక్కజముగఁ
దించు నుదకంబు యష్టియుఁ గొంచు రాఁగ॥ 1325

చ॥ వచ్చి తదీయయాత సుతువంకఁ గనుంగొని యీశ్వరాన్నముం
బుచ్చిన కుక్కముష్టితిని పుత్రుని నీల్గఁగఁగొట్టి గాడిలోఁ
జెచ్చెరవైచి పీన్గుపయిఁ జెత్త ముసుంగుగఁద్రోచి క్రమ్మఱన్
మచ్చిక వండెడిన్ మనకు మానితషడ్రసపాయసాన్నముల్॥ 1326

వ॥ అని యట్లప్పరమపురుషుండు పురుషరత్నం బగునాచిఱుతొండనం
బికి నాయంబవృత్తాంతతం బంతయు నెఱింగించి యతని కరదండంబు
హస్తావలంబనదండంబుగా నూఁతగొని లేచి నిలిచి మాటపరాకున
నాతమ్మికంటి దమ్ముం గానకుండ నిశ్చయించి నడికి యవ్వాడుగు వడి
యున్న గాదికడకు నడతెంచి కైటభదమనుండు కిటి యయ్యును
గానలేనిశ్రీచరణంబెత్తి చెత్తఁబాయునొత్తిచూపఁ గొత్తయైయున్న చిన్ని
శవముం జూచి చిఱుతొండనంబి చిత్తం బాశ్చర్య కౌతుకాయత్తం
బయ్యె నవ్వడప్పడంతి గప్పినచొప్పు తప్పకుండఁ గప్పి చప్పుడు
గాకుండ నెప్పటిపట్టునకువచ్చి నిద్రించుగతి నున్న తదనంతరంబ॥

చ॥ రమణి మహారసాన్నములు గ్రక్కునఁజేసి మహేశమూర్తిక
త్యమలతరాప్సులన్ జలక మార్చి మడుంగగు వస్త్రమిచ్చి ర
మ్యమహితపీఠమం దునిచి యాత్మసదాశివలింగనిర్విశే
షముగ సపర్య లిచ్చి యుపచారము లెల్లను దీర్చి మీఁదటన్॥ 1328

వ॥ వాసంతరమా ప్రథమాగమ సౌభాగ్య యోగ్యతాహంకారాద్యం కరణ
కారణ ప్రతోష భూతాభిసర్ధిత పలాశిసముద్భూతంబులై ప్రభూత
మరకతచ్ఛాయాదాయాదులుం బోలెఁ బచ్చనై విచ్చలవిడిం బెచ్చు
పెఱిగి విస్తారపత్రంబులం జిత్రంబులు పుట్టం గుట్టి యవ్వాలుఁగంటి
పైన పట్టుంబులైన బచ్చపళ్లెరంబు వెట్టి పంచామృతంబులు ముట్టించి
సమంచితపంచభక్ష్యంబులుం బాయసాపూపసూప సద్యోఘృతంబులు
మిలమిలమనుచుఁ దలచెదరలోపాయ చిక్కక మెతుకు మెతుకునం
బొందకుండ గరగరగావార్చిన వెచ్చని శాల్యన్నంబునుం గుస్తుం
బురు ముఖ్యసమస్తసంభారసంభావితంబులగు పదార్థంబులుం బాలుం

బచ్చళ్లు గిచ్చళ్లు నంబళ్లు రసాలంబులుం బరిపూర్ణంబుగా వడ్డించునెడ
నాయొరగొడ్డెపు జంగమం బంగనం గనుంగొని యాత్మమ్మికంటి తన
పట్టిం బొరిగొంట యెఱుంగనియట్ల యిట్లనియె॥ 1329

సీ॥ ఇంతి! నీపుత్రుఁడు సింతపము న్నిందు
వచ్చి యాఁకటకి నోర్వంగలేక
యిమ్మా యనుచుఁ బిల్చి యందు నింటను జూచి
కానక పెడలె నాకంట నింత
కెంత డెస్సెనో యొంటి నెక్కడి కేగెనో
కరుణలేనట్టి ఱాకటిగుండె
దాన వెట్టైతివో తడవవు సుకుమారు
నిటుగాని మెచ్చఁడే యిందుధరుడు॥ 1330

తే॥ సుతులఁగని పెంపమే మేము సౌరది తొల్లి
యింట మేల్కూడు వండిసయెడల శిశువు
లుండఁ దారు భుజింప నుద్యుక్తి సేయ
నహహ చేయాడునే యెట్టియతులకైన॥ 1331

తే॥ కసికరం బింత లేక యోకాంత మాకు
నేల వడ్డించితివి పదార్థాలి యెల్ల
పసినిసువులుండఁ గుండువంగఁ బాడి గాదు
మసల కతిశీఘ్రమునఁ బిల్వుమా కుమారు॥ 1332

వ॥ అనవుడు భక్తురాలు పరహాసముతో ససు నాఁడుదాన నే
నని నిసు బేలఁ జేసెదివె హా! కటకటంత ద్వితీయమాయ నా
కు నివుడు క్రొత్తయే కథలకుం బనిలేదు జుణంగరాదు ప్రౌ
ఢ్ఢన భుజియింపు నన్నుఁ జెఱుతొందనిఁగాఁ దలపోయ కాత్మలోఁ॥

క॥ బూమె లిపి యెల్ల జెల్లునె
ప్రేమిడిమై యేను మేపువయె పిదాసం॥
గామి యెఱుంగవె కటకట
యేమీ యిటు లాడిరంత నిదియుసు గౌన్నె॥ 1334

మ॥ సుతుఁ జంపన్మఱి పిల్వ స పౌసఁగు సత్పుద్రంపుఁ గైలాసనం
గతియే నొల్ల సుతుండుతాను స్వకృ తాగ స్త్రత్వతీర్థికారమై
మృతి బొందెం బిలువంగఁ గూడ దిఁక ద్రోహి న్వాని నించాడ న
య్యతినంజూచి శిరంబువాంచ జిఱు తొండాఖ్యుండు లజ్జోన్నతిన్॥

వ॥ మఱియును నతండు నిర్భరనిరంతరశోకభీకర మకరాలయగర్భ నిర్మగ్నమానసుండును జింతాచితానలసంతప్తాంతరంగుండును నిర్మలో పేతుండును నిశ్చేష్టితుండునునై యుండెనంత ఖండశశిమండనుండు నఖండనిజభక్తమండనాయమాన యగునా భక్తురాలి భక్తిదార్ఢ్యంబునకు మెచ్చి మచ్చరించిన సురాసుర సంయమీశ్వరులకు పుచ్చెకంటులపై మచ్చికలు హెచ్చించి విచ్చలవిడి రచ్చలకుం దెచ్చి పచ్చి సేయుపచ్చి విల్తుని రొచ్చుముచ్చమునింగించిన చిచ్చరకన్ను నెన్నొదుటను యెక్కిన గబ్బిగిబ్బం ద్రొక్కనిచోట్లఁ ద్రొక్కించి యక్కజం బొందించునేయని మువ్వన్నె పట్టపుట్టంబు పిఱుందపట్టినను గీర్వాణులం బూర్వగీర్వాణులం బంచబంగాళము గావించి యుదంచితరాహ్వా నంబునం బఱతెంచినం గాంచి యించుకేనియుఁ గొంకక కరంబుఋం దబళించి గ్రహించిన కరాళకాలకూటకృపీటయోనిం గంధరా పీఠనం నను నినన్య సామాన్యం బగు నక్షరాకారత్వంబున నజహరిప్రముఖ నిఖిలబర్హిర్ముఖులకుం దలకుటగుట దలపి తలంపునంబోలెఁ దాను నక్షరాకారస్వరూపంబునకుం దలకట్టక దడకట్టినం గనుపట్టి కరిపాఁప నెట్టెంబును జుట్టున జటామకుటజూటాస్థలంబునను జతుర్దశభువనభవ నాంతరాళంబుల నఖండతరబ్రహ్మాండభాండంబులం బదార్థసార్థంబులు నింపార వడ్డించి వార్చి కుండలీకృత మండలీమండలేశ్వరు గణమండ లీశిం బండువ గావించు మంచుగుబ్బలి రాచవారికుమారి వామసమ

భాగంబు గదియ నొడువుముదంబున నాల్గుభుజంబులైనవి చతుర్భు
జంబులు దాల్చి ప్రత్యక్షంబై నిలిచినం గనుంగొని యాయంగన
యిట్లనియె॥ 1336

మ॥ ఇది యేమయ్య మహేశ పెద్దం గుణం బీచందమే జాఠరా
గ్ని దహింపం జనుబాల కేడ్చుతనయుం నిస్సారపిణ్యాకపిం
డదయై యే డ్పుడిగించి పొపుసతిజాడ న్నుమ్మనే విడ్చి పో
యెద నన్నుం జనరాదు సంశయములే డీయర్థమం దింతయున్॥

ఉ॥ పూనిక ప్రాణముం దనువుఁ బొంది పొసంగి యభిన్నభావసం
ధానము నొందియుండుగతి దప్పని జంగమలింగరూపముల్
మాని భ్రమైకహేతుబహుమాయపురూపులు దాల్ప నవ్వకుం
డ్రే నిను నన్ను భక్తులు రతికృతివస్తు విరక్తులిత్తఱిన్॥ 1338

క॥ ఈచంద మిట్లు దాల్పక
యాచందంబునన యున్న యప్పుడు నిన్నుం
జూచితినేపోల వెలితియె
యీచిక్కులఁదగులుకొనఁగ నేటికినీకున్॥ 1339

తే॥ మూఁడుకన్నులపై మఱి మూఁడుకన్ను
లుండ నవిలేకయుండిన నొక్కరూప
యుక్తులైనను నరరూపయుక్తులైన
గురుసరూపులు కారె సద్గురుకరజులు॥ 1340

తే॥ కళవళింపకు మూరకకాలకంఠ
వెఱవ కే నిన్ను వీక్షింప వేఱు గాగఁ
నేచి గుండయ్యకును బ్రాయ మియ్యఁ బోవు
నాఁడు లేనట్టి మెడకప్పు నేఁ డిదేల? 0341

సీ॥ ఆదిభోగయ్యగృహాంతరాళమునకు నేగౌరితోడుగా నేఁగి తీవు
దాసిచే పరవస్త్రదానంబు గైకొన్న నేచంద్రకళదాల్చి యేఁగి తీవు
మానకంజారినిర్మలమందిరమునకు నేవృషేంద్రము నెక్కి యేఁగితీవు
సామవేదుల యజ్ఞశాలాంతరములకు నేఫాలదృక్కుతో నేఁగితీవు॥

తే॥ నిన్ననీచిరుతొండని నిలయమునకు,
నేచతుర్భుజములతోడనే గిటీవు
సెప్పమాయలుశివదేవ సేయకిచట
నీదువేడబములుచెల్లనేరవభవ॥ 1343

క॥ ఏనటనలు చూపిననినుఁ
బోనియ్య; భుజింపవేని భూతేశ్వర నీ
యాన నిజమన్నఁజిఱునగ
వాననమున నంకురింప నౌఁగాకనుచున్॥ 1344

వ॥ కూర్చుండి లింగార్చనదీర్చి నిమ్మవ్వ దెమ్మలుగాఁజేసిన విందుపొందు
పడ నారగించి పంచవదనుండు చిఱుతొండని రక్షించి తొల్లి కాటకోట
చండేశాదులు తంత్రుఁబ నాపుల నుద్దండప్రవృత్తి నడప నొండు విచారిం
పక గడికండలుగాఁ జెండి మామకసాక్షాత్కారంబున వారల మగుడం
బడయరె యదియుంగాక ముస్ను చని వస్నగధరు శరణులలోన॥

నరసింగ నైనారికథ

క॥ భూరమణీకరార్పిత నవ
హారం బగుద్రవిడసీమ కధియకుఁడౌ
ధీరుఁడు నరసింగమునై
నారను రా జాతఁ డొక్కనాఁ డత్యర్థిన్॥ 1346

ఉ॥ దేవియుఁ దాను మేరుజగతీధరకార్ముకుఁ గొల్వఁబోవ నా
భావజవైరి యర్థణకుఁ బన్నుగ నేర్చినపుష్పరాశిలో
భూవిభుదానయొక్కటియు పుచ్చుకమూర్కొన దానిఁగాంచి యా
పూవులవాఁడు కోసె నృపపుంగవునంగనముక్కు గ్రక్కునన్॥

శా॥ కోసింగోయని యామెతోడివనితల్ గోయంచు భూపాలుతో
నాసర్వంబును విన్నవింప విని రా జాదేవపూజారితో
నీసర్వజ్ఞత యింతమాత్రమ భవానీపార్శ్వమౌ పువ్వుపే
రాసం దీసిన చేయిముట్ట దునుమ కాహా ముక్కుమున్గోయుదే॥ 1348

క. శివభక్తిరీతి యెఱుఁగని
యవివేకివి నిన్ను నేమియనఁదల దనుచున్
భువనేశుం డచటికిఁ దన
లవలం బిలిపించి యెల్ల నరులు వినంగన్॥ 1349

శా. ఓసీ యన్నన నిన్ను నీ వెఱుఁగలే కొక్కింత పుష్పంబు పైఁ
జే సాఁపంగఁదలంచి నట్ల యిపుడుం జేఁ సాపుమా చూతమం
చా సమ్రాట్టనినంత భార్య కరముం జాఁపంగఁ జేకత్తిచేఁ
ద్రాసం బొప్ప బ్రకోష్ఠముం దునుమె నంత న్నేను బ్రత్యక్షమై॥

తే॥ తునుకలై యున్న కరములు తొలుతఁ గోసి
నట్టిముక్కును నక్కాంత కపుడ యొసఁగి
తనకు సామీప్య మెసఁగఁ గైకొనడెఁ యచటి
జనము లచ్చెరువందుచు సన్నుతింప॥ 1351

ఉ॥ వెండియు నొక్కచోటఁ బృథివీపతిపట్టపుదేవి దిట్టయై
దండిగ నున్న కొట్టరుల ధాన్యము లన్నియు మెచ్చ పెట్టుచున్
మండుచు భర్త యాత్మసతి మార్కొని గర్భిణి నాక ఖడ్గహ
స్తుండయి వ్రేసికై కొనఁదె సుందరిప్రాణము ముక్తిమత్కృపన్॥ 1352

ఉ॥ తప్పొనరించినట్టి సుతుఁ దన్వి మహాద్భుతభక్తియుక్తయై
చప్పుడుగాక యుండఁగ వెసవ్రేసఁ జంపునుగాక యేను ద
న్నిప్పుడు నైజమూర్తినయి యిచ్చెదవే వర మన్న నొల్ల దా
యొప్పులకుప్పయౌ తనతనూభవు నైనను గోర దేమియున్॥ 4353

చ॥ అడిగినఁ జంపి పిల్వ మన నాత్మజు బిల్చితి రీరలేమి మే
మడుగక చంపెఁ బిల్వ మన నట్టిదికాదని పిల్వదయ్యె ని
ప్పుడమి ననేకులిట్టిగణపుంగవులుండ ఘనుండ నేననం
బెడతలపట్టి తేరఁజన బెట్టితి నందు నహంత యట్టులన్॥ 1354

చ॥ అని సిరియాలు నెమ్మది నహంకృతిపాయఁగఁ బల్కి శంకరుం
దనుపమవత్సలత్వమునఁ బ్రాణము లాయమ పట్టి కిచ్చి తా
రసగము చేర రమ్మన హరప్రభు సేవయ చాలు ముక్తులో
ల్లననుచు నుండె నిమ్మన యిలాస్థలి సత్క్రియ లాచరించుచున్.

తే॥ హరుఁడు సిరియాలుశెట్టి దా నంతమాత్రఁ
బోవ నియ్యక చెయి చేతఁ బొదివిపట్టి
రమ్మనుచు జంగమాకృతుల్ నెమ్మిఁ దాచ్చి
యట హలాయుధపురమున కరుగునపుడు, 1356

హలాయుధుని కథ

క॥ అల్లంతట గని మ్రొక్కి హృ
దుల్లాసముతోడ నవరసోచితకృత్యం
బెల్లను గూరిచి సుఖకర
సల్లాపంబులను బ్రొద్దు జరపుచుఁ బలికెన్॥ 1357

సీ॥ ఎంతదవ్వులనుండి యేతెంచితిరొ పదా
లస్యము దోఁచెడి నాస్యములను
హరమూర్తులార మీయాగమనమున స
న్మన్నింపనోకాక మఱియుఁ గలదొ
యని విన్నవించిన విని జంగమాకృతిఁ
దనరు శంకరుఁ డప్పు డనియె నృపతి
బసవయ్య భక్తిదర్శనము కారణముగాఁ
జరియించు జంగమోత్కరములోన॥ 1358

తే॥ నర్థిఁ జరియించుచుందుము హరునిభక్త
వరులు మాకును గతి మమ్ము వారు తమదు
ప్రాణలింగంబు లని కొనియాడుచుండ
వారిబడి వాయ మెవ్వ డవార్యలీల॥ 1359

సీ॥ తిరునీలకంఠుండు వరకొంపపతియును
గరికాలచోడండు నరియు మయ్యె
యలయచంగుళిమారఁ దేణాదినాథుండు
చేరమశ్వపచయ్య చేదిరాజు
వాగీశనైనారు వరకీర్తిసోమాసి
మారుండు పిళ్ళనైనా రసంగఁ
గలుగు వీరలు మున్నుగాఁగల సద్భక్త
వరులచేఁ బూజలు వరుసఁ గొన్న॥ 1360

తే॥ వార మీడాడ యని చెప్పవలదు ధరణి
నేము చొరనట్టి హరుభక్తునిలయ మెందు
లేదు మమ్మెఱుంగనివారు లేరు భక్తు
లెన్నఁ డెన్నఁడు మానుష వెఱుఁగ రొరులు॥ 1361

క॥ విను మెట్టివారి మెచ్చని
ఘనభక్తులు మమ్ము మెచ్చఁగానుండిరి మ
మ్మును రూపుగఁజేసిన వా
రును నీశ్వరభక్తవరులు రూపింపగఁ॥ 1362

క॥ నాదగు బ్రదుకనఁ జిత్రం
బాదిఁ జనియించినది నిరాళపురం బే
ప్రోదియులేకయ పెరిఁగితి
నేదినమును దల్లిదండ్రు లెవ్వరొ యెఱుఁగన్॥ 1363

సీ॥ తలయంటియమ్మ వ్వజలమార్చిననుఁబెంపఁబెరిఁగితిఁగొన్నా ళ్ళుబిడ్డయట్ల
రెంబావిభోగయ్య కేలిచ్చినడిపింప నడుగిడనేర్చితిఁ బుడమిమీదఁ
బడివసులకు సంబి పలుమారుపిలువంగనడువంగనేర్చితి నాడికముగను
జెన్నయ్యపొత్తునఁ జెయ్యార భుజియించినెరయభుజింపంగనేర్చికొంటి॥

తే॥ దాసమయ్యకతంబున దప్ప కెపుడు
కోకకట్టుకొనఁగ నేర్చికొంటి మఱియు
మానకంజారియాత్మకు మారికొప్పు
గోసిజడగట్టనేర్చితిఁ గొప్పువెట్ట॥ 1365

ఉ॥ అంతట యౌవనాభ్యుదయ మందుటఁ గన్గొని బల్లహుండు సీ
మంతిని నోర్తు మాకును సమర్పణఁ జేసెను ముద్ధ్వయార్థమై
యెంతయు వేడ్క మొన్న యధరేశుఁడు ముమ్మడివల్లు సేసె న
క్రాంతము కాంతకు న్వలసి రాగిలుచుంటిమి దక్షవాటిలోన్॥ 1366

తే॥ మొన్న సిరియాలునింటికి ముదముతోడ
నరిగి కన్నకుమారుఁ డీశ్వరుని గూడు
కొనియె నా మేలుగిల్లు నిక్కువము గాఁగ
నీకుఁ జెప్పక యేరికి నే గదింతు॥ 1367

ఉ॥ స్తోత్రము గాదు నిక్కమొక సుద్ది హలాయుధ విన్ముకంచిలో
గోత్రము వారి నందఱిని గూడుక వేడుక రాజతాద్రికిన్
యాత్ర యొనర్చుచుండె సిరియాలుఁడు వారలతోడఁగూడి త
త్పుత్రుఁడు పోయె సిద్ధరణిఁ బుట్టెదరే యిఁక నట్టిభక్తులున్॥ 1368

క॥ ఆతనిమదిలోఁ దరయం
జేతోజాతహరుఁడు నైజశిష్యులఁ బంపన్
బ్రీతిఁ జెఱకురస మాశివ
దూతలడుగనొసఁగిదానదూర్జటి గెలిచెన్॥ 1369

సీ॥ అంతటఁ బ్రోక వృషాంకుండు కంచిలో
నిఱువది యొకదినం బించుకైన
వెలువనివానలు చలమునఁ గురియింపఁ
బదివేలు జంగమప్రభువు లెపుడు
పాయకుండెడు మహాపట్టణంబున జంగ
మొక్కండు నుండక యొడిసిపోయి
రప్పుడు సిరియాలుఁ డధికక్షుధార్తుఁడై
జంగమాన్వేషణాసక్తి నూరుఁ 1370

ఆ॥ గలయఁ దిరిగి యెందుఁ గానక యింటికి
వచ్చునెడ హరుండు వరతపస్వి
వేష మొప్పఁ దాల్చి వే వచ్చి సిరియాలు
కొడుకు నడుగఁ దనకుఁ గూడ దనక॥ 1371

ఉ॥ బాసురశాకభాతిఁ బరిపక్వము చేసి సుతు న్మహీధరే
ష్వాసున కర్థితోడ నిడి సర్వజనంబులు చోద్యమందఁగా
నాసుతుఁ గ్రమ్మఱం బడసి యాప్తులు మిత్రులు దాను గూడఁగై
లాసము చుఱుముట్టె శశిలాంఛనుఁ గాంచి రెయిట్టు లెవ్వరేన్॥ 1372

వ॥ అప్పుడు మేముం దన్మందిరంబందయుండి కన్న కార్యంబుగాని విన్న మాత్రంబుగాదు మచ్చరంబున నొకళ్లొకళ్ళ మెచ్చక హెచ్చుగుందులుగా భక్తిభాష లుచ్చరింపవచ్చుంగాక యిట్లు సేయవచ్చునే యని యనేక ప్రకారంబులం బెచ్చువెఱిగి సిరియాలుం గొనియాడ హలాయుధుండు కుహనాజంగమలింగంబుతో నిట్లనియె॥ 1373

చ॥ శివశివ యేమి చోద్యములు సెప్పెద వీశుఁడు రక్కసుండె మా
నవపలలంబు మెక్క; మదనద్విషభక్తుఁడు పుత్త్రుఁ జంప భ
క్తివిరహితుండె మీ రొదయ దేవర లాడిన బొంకు లిట్లు మా
కవిహిత మంచుఁ గాక విననైనను గూడునె యీదృశోక్తులన్॥ 1374

క॥ అని యాసర్వము మిథ్యగ
మనమునఁ దలపోసి పల్కు మానవనాథుం
గనుఁగొని వినుము హలాయుధ
యనుమానము మాని హరగణావళితోడన్॥ 1375

సీ॥ సతుల నిచ్చినవారు శతకోటికోటులు
సుతదాతలకు నన్న మిదియు లేదు
తమ్ము నిచ్చినవారిఁ దరముగా దెన్నంగ
నిట్టుండ లేదన నెట్లు వచ్చు
హరుఁడు భక్తుల మనం బరసి చూడఁ దలంచి
యడుగఁ గానివి యెల్ల నడుగుచుండు
నంకిలిలేకిత్తు రల్ల సద్భక్తులు
సిరియాళుఁడును సుతు శిశువు వేఁడఁ 1376

ఆ॥ బెట్టె నమ్మవేని ముట్ట విచారింపు
ధరణి నూరనూరఁ దచ్చరిత్ర
గద్యపద్యకావ్యకలనఁ బాటలు లీల
జరుగు మిగుల భక్తసభలయందు॥ 1377

ఉ॥ ప్రాకృత సంస్కృత ప్రభృతిభాషల నాటకసంవిధానముల్
జోక నొనర్చి సూత్రధరసూచితపాత్రులు పెక్కుభంగులం
గైకొనవచ్చి యాడుచును గ్రమ్మఱఁబోవుచు నీక్రమంబునన్
లోకములోనివాఁడ నవలోక మొకర్పవె తచ్చరిత్రముల్॥ 1378

ఉ॥ ఏమిటి కిన్ని చెప్ప మనుజేశ హలాయుధ యెల్లదిక్కులన్
భామలు బోళ్ళ రోఁకటులఁ బాడకయుం చొదయుండు చెప్ప నా
భూమిపుఁ డంతయున్ విని ప్రభూతతరాగ్రహయుక్తచిత్తుఁడై
హైమవతీ సహాయు సిరియాళుని జుల్కఁగఁ బల్కు నీక్రియన్.

చ॥ మదిమది నుండి యెట్లు పరమాంసము వేఁడును గాక శూలి, తా
నదియతఁ డల్లి రక్తసిక్తయుతుఁ సుతు నెట్టులఁ జంపె జెల్లఁబో
మదివిరోధి యేల దయమాలిన దానవుఁడయ్యె నయ్యయా
ముదిమి ఘటిల్ల మైమఱచి మోసము నొందెను నాపినాకియున్॥ 1380

ఉ॥ ఆమిష మన్న భక్తవరులంటరు చేతుల నష్టమాంసముఁ
బ్రేమముతోడ నీశునకుఁ బెట్టుట యెట్టులు వట్టియాసమైఁ
గోమటిబుద్ధి సేసి సుతు గొంతును గోసిరిగాక లోకమం
దిమెయి నెవ్వరే నడచిరే శివభక్తులు దీని మెత్తురే. 1381

ఉ॥ భక్తుని చిత్తవృత్తిపరపాపము చూడఁ దనూజు వేఁడినఁ
యుక్తము దాన నేమియని యుక్తకరుండయి పుత్రుఁజంపను
దుష్క్రియొనర్చునంతటన యుక్షపతాకుఁడు నిచ్చ మెచ్చునా?
యుక్తికిఁ జూడఁ గోరినటు లున్నది పన్నగధారి తత్సుతున్. 1382

మ॥ చిఱుతొండండు నిజంబు భక్తుఁడయినన్ శ్రీకంఠుఁ దర్థింప న
త్తఱిఁ దుంద్రించిన తుమ్మదుడ్డుపగిదిం దా నుండి చే సేతఁ బెం
పర బాలున్ వధియించునే తమసుతుం డైనన్ మహేశాంకితుం
డురు తేజోపరమూర్తినాక గతశంకం జంపఁగాఁ గూడునే. 1383

తే॥ ఎదిరియింటిచిచ్చెయిలఁగాల్చును
గానస్వగృహవహ్ని గాల్ప
యన్యలింగవంతుఁదున్మి పాపముగల్గి
తనయునింత పట్టుదునుమలేఁడె॥ 1384

క॥ వెలిదుఃఖము వెలిపుచ్చిన
నలువునసుతుఁజంపె తానునడుమనఁజూణిగెన్॥
నలిఁబ్రాణమున్నఁగోపటి
భళిరాబలుసోకు నమలి బ్రతిపెదననుచున్॥ 1385

చ॥ అకట మనోజవైరికి నరామిషఖండము కాని యొండు కు
త్తుకకును డిగ్గకున్నను సుతుఁ జంపుటయేపరక్తి? న
మ్మిక గల భక్తుఁడేనిఁ దనమేను సవార్థముఁ జేసి పెట్ట కొం
డొకరిని జంపు పెట్ట మది నూహ యొనర్పఁగ హింస గాదొకో॥

వ॥ అట్లనుంగాక చిఱుతొండండు దన్ను వంచించి తనయు నొప్పించెనను నిందం బొందనోడి నందనుం బిలువు మను సుందరిం బనిచెంగాని యప్పు డర్పించి తిరిగి పిలుచుట భక్తికిఁ బాడి గాదని పలుకలేఁడయ్యెఁ బంచవదనుండు నరుదెంచి యర్థించి పసినిసువుం జంపించె మ్రింగన గొంటి యయ్యెంగదె యనుసడికి జడికి జడిగొడు వెడలెంగాక కడుపార నారగించెనే యట్లు సెట్టియు నాగట్టుపట్టి పెనిమిటియు వట్టిరట్టున కొడి గట్టిరి కావున భక్తుల మ్రింగ వచ్చిరక్కసుండను చుక్కలరాజు తాల్పును భక్తులఁ జంపం బాల్పడండు వీరిచారిత్రంబు విచిత్రకథా సూత్రంబుగా సభలం బదుపం జెప్పు మూఢులు ననంఖ్యాతమహాప్రమథ గణంబులకు వెలివెలి సుండో యని హలాయుధుండు సక్రోధుండై కర తాళనాస్ఫాలనపూర్వకంబుగా మంటమ్రోయించె నప్పుడు. 1387

ఉ॥ అంతటఁ గంతుహంతకుఁడు నాసిరియాలుఁడు తత్కృధాగ్ని క
త్యంతభయంబు నొంది యెదురై నిలుచుండఁగ నోడి పార్శ్వ భూ
మ్యంతమునందు నిల్చి హృదయంబులు ఝల్లనఁ దల్లడిల్లుచు
భ్రాంతులపోలె నొండొరులఁ బాయక చూచుచు నున్నయిర్వురన్॥

వ॥ హలాయుధుండు గాంచి జంగమంబు లగుట మునమ్మున సారెకు మన్నింపవలసెం గదా యింకఁ గ్రింప నాడినమాటలకుం దప్పు నింత నుండి చిఱుతొండని ఖండశశిమండనునివార్త కీర్తించితి రేని మీరును వారిలోని వారలేకాని మాభక్తులవంటివారు కారు నుండీ యనినమా రాడ నోడి మనసిజారి గిరికుమారిం దలంచిన॥ 1389

సీ॥ కటితటంబున వింతకావిఁబెట్టినచీరమోఁకాళ్లు మునుగంగ మోపికట్టి
పైఁజీరవిక యిర్వంకకుచంబులు పొదివి గళమ్మునఁ బొందుపఱిచి
నన్నంపురుద్రాక్షసరములు జమిలిగాసందులమణికట్టులందుఁదాల్చి
నడుమ రుద్రాక్ష లుండంగఁజేసినరాగి కమ్మలుకర్ణయుగ్మమునఁదాల్చి॥

తే॥ జడలతురుమునఁ బైబట్టనిడి ముసుంగు
నుదుటఁ గలయంగ భస్మంబు మెదిపిపెట్టి
సంగళవ్వ ద్వితీయయై స్మరవిరోధి
రాణి చనుదెంచె జంగమురాలికరణి॥ 1391

తే॥ భక్తిభామిని జంగమభామభాతిఁ
దాల్చి చనుదెంచి యట వచ్చు తన్విఁ జూచి
యాహలాయుధుఁ డెదురేఁగి యర్థి మ్రొక్కి
తోడుకొనివచ్చి మిగుల నుత్సుకతతోడ॥ 1392

క॥ కాలోచితసత్కార్యము
లోలిం గావింప నన్నియును గైకొనియా
నాళీకనయన తద్భూ
పాలునితో నిట్టు లనియెఁ బటుతరఫణితిన్॥ 1393

క॥ కమలజకమలాక్షులుతమ
రమణులముఖపద్మమునను రంబుననుగ్రవం
దెమలకయుంనిననన్యుల
గమియింతురుకాంతలందుఁగలవేగుణముల్॥ 1394

క॥ కలనైన నన్యపురుషుల
వలనెఱుఁగదు గిరిజయట్టివారమ యేమున్
మలహరు భక్తినిరంతర
నిలయాత్మల మింతవట్టు నెఱుఁగు నృపాలా॥ 1395

ఉ॥ నీవు మహేశుభక్తులకు నీయొద లాదిగ నేవి వేఁడినన్
లేవన కిత్తు వంచు ననసీవర భక్తులు చెప్పుచుండఁగా
వే విని వచ్చినార మతివేగమునన్ మన మిచ్చి మీఁదఁ మా
దీవన లొందవే త్రిజగతీసుత భూరియశా హలాయుధా॥ 1396

వ॥ అని వెండియు॥ 1397

సీ॥ మహితశివాచార మార్గరక్షణశీల సహజైకలింగనిష్ఠావిలోల
ప్రకటసంవిద్భక్తిభాస్వత్సుధామంత్రయతులప్రసాదపాత్రైకగాత్ర
హరలింగజంగమాభ్యర్చనశృంగార సత్యగంభీరవాక్సార ధీర
దక్షుండ మోక్షవిద్యాపండితుఁడ బాపునెట్టనశరణుండ నిర్మలుండ

తే॥ యనుచు నగ్గింప విని యాహలాయుధుండు
లాలితప్రీతి నమ్మకుఁ గేలు మొగిచి
సకలభక్తుల వెన్కనై జరుగు నన్నుఁ
బ్రస్తుతించిన నోర్తునే పరమసాధ్వి॥ 1399

క॥ ఏ నియ్య నెవ్వఁడను నో
మానిని! హరుభక్తవరులమహిత కృపాసం
ధానమ యొసఁగెడు భవది
ష్టానూనపదార్థసమితి నడుగుము తల్లీ॥ 1400

చ॥ అని విని యమ్మహేశ్వరి హలాయుధుఁ గన్గొని యేను బార్వతిన్
విను సిరియాలు! యియ్యదియు నిక్కము భర్తృవిహీనలై ధరన్
జనుసతులన్ మహేశపదసారసభక్తి నియుక్తచిత్తవృ
త్తిని నగుటం దలంప జగతీతలపూజ్యలు గారు గావునన్॥ 1401

ఆ॥ తప్పులెల్ల నిప్పుడొప్పులుగాఁగొని
యతిదయాంబురాశివైనఁ జాలు
నక్షయైకభిక్ష యదియగు; మాకును
బ్రీతిపురుషభిక్ష పెట్టుమనుచు॥ 1402

క॥ కట్టర్మిలితోడుతఁ గృప
బుట్టఁగ హిమశైలరాజపుత్రి పలుక నా
సెట్టియు సతియుఁ దల లిల
ముట్టి హలాయుధుని మ్రోల మ్రొక్కుచు నిలువన్॥ 1403

ఆ॥ ఆహలాయుధుండు సభవభక్తాళియు
శీతకిరణధారి సెట్టిఁ జూచి
దయదలిర్పనభయదానంబుకృపసేయఁ
బరమహర్ష మొందిభర్గుఁడపుడు॥ 1404

ఉ॥ కుత్తుగఁ గప్పు కొప్పుపయిఁ గొంచెపు మైమరుమేన మామ గ్రొ
న్నెత్తురు బొట్టు లుట్టిపడునే యని చారల చీర కాశమై
హత్తినకొండచూలి నొస లంటిన పంటలబొట్టు నొప్పనా
బత్తునిముందట న్నిలిచె బత్తులతేఁడు కడంగతోఁడుతన్॥ 1405

చ॥ కొలకొలమంచు నచ్చటికి గుంపులు గూడుక రెండువేల రు
ద్రులు గణకోట్లు ముందటను మ్రొక్కుచు భక్తులు సందపింప వె
న్క లలితభంగి సెట్టియును గాంతయుఁ బ్రస్తుతిసేయ దవ్వులన్
జలకదళాక్షపద్మజులు సందులగొందుల నిల్చి కొల్వఁగన్॥ 1306

ఉ॥ తుంబురు నారదాదులు ప్రతోషముతోడుతఁ బాడ దేవతా
ర్యంబులు మ్రోయుచుండ సిరియాలుసుధీకరికాలముఖ్య కా
వ్యంబులు దండిగాఁ జదువ నర్థిహలాయుఁధుఁ దమ్మహేశు పా
దాంబురుహాంకభూమిఁ దను వంటఁగ మ్రొక్కి శిరస్థహస్తుఁడై॥

మ॥ ప్రమదావిర్భవద్రసపూరములు ధారావాహికస్ఫూర్తి నా
త్మముఖాంభోజము దొప్పదోఁగఁగ సముద్యద్గద్గదధ్వానసం
భ్రమరోమాంచదరస్మితంబుల బహిర్భక్తిప్రపంచంబు వ్య
క్తము సేయంగ నడంబభక్తయుతుఁడై కన్పట్టు నాభూపతిన్॥ 1408

ఉ॥ కాంచి సునోజహంత దన కౌఁగిటఁ జేర్చి హలాయుధుండని
శ్చంచల మైననిసహజసాహసశక్తికి భక్తినిష్ఠకున్
మంచిగ మెచ్చితిన్ గనుక మంజుమణీమయపుష్పకాలిపైఁ
గొంచక మీరు మచ్చునికి గొబ్బున రండనుచుం గడంకతోన్॥ 1409

ఆ॥ ఆహలాయుధాఖ్యుఁడసురక్తితో నేలు
నవపురముల భక్తనివహములను
గొనుచునరిగెరజతకు ధరంబునకు నాన్ప
పాలుతోడఁగూడభర్గుఁడపుడు॥ 1410

క॥ సిరియాలు సెట్టి గర్వము
పరిహారముఁ బొందఁజేయుపనికై హరుఁడి
ద్ధరపై హలాయుధాఖ్యుని
చరితము నుతికెక్కఁజేసె సత్సభలందున్॥ 1411

క॥ కావున సమస్తదుష్టగు
ణావసథం బైనగర్వనవమణులను లో
దావుకొనియున్న భక్తులు
భావంబులగూడికొండ్రె బసవకుమారా॥ 1412

మిరుమిండనని కథ

తే॥ మఱియు సద్భక్తిమహనీయమండెనుండు
వెలయు మిరుమిండనైనారు విపులకీర్తి 1413
సతతజంగమపూజనాసక్తవృత్తి
దూరమారకృతాంగవికారుఁ డగుచు॥

క॥ శాపానుగ్రహ సామ
ర్థ్యోపేతుఁడు శుద్ధశైవయుక్తాత్ముఁడు దు
ర్వ్యాపారదుష్టదళనుం,
డాపాదితశిష్టరక్షణాభరణుండున్॥ 1414

వ. అనుచు జగతీపతిముఖమండనంబునం బొంగి చెంగొండ యనుపుర
వరంబునం గాఁపురం బుండుచుఁ గుండలీకృతకుండలి నుద్దేశించి నెల
నెలశివరాత్రినేమంబు ప్రేమంబునం గైకొని యేకడమయు లేకుండఁ
బ్రండ్రెండు వత్సరంబులును నడపి పదుమూఁడవ వత్సరంబునం జెల్లి
తిరువారూరి కఱిగి యందలి భక్తసందోహంబున విశిష్టేష్టగోష్ఠినిష్ఠులై
యుండు సమయంబున. 1415

క। వాల్మీకిమహేశ్వరు
సేవించెడు వేడ్కఁ దోనఁ జిగురొత్తంగా
వేవేగఁ బరమవాచ్యం
బావసథము వెడలి నంబి యప్పపీఠిన్॥ 1416

చ॥ వరిజనసంచయం బుభయపార్శ్వములం గెడఁ గూడి కొల్వ న
ద్విరచితగద్యవద్యమయవిశ్రుతకావ్యము లగ్రభూమి ను
ద్ధురగతిఁ బాఠకుల్ చదువ ధూర్జటి చారుకృపోపలబ్ధసు
స్థిరత గురించి తాపసులు దీవన లీయఁగ నిచ్చ మెచ్చుచున్॥ 1417

క॥ తమరాక తెలియదిందిం
ధిమియనిమద్దెళలుమ్రోయదెమలకవల్ తా
ళములొత్తితమ్ముఁజూచిన
ప్రమదంబునమ్రొక్కినటులుపాత్రులునడవన్॥ 1418

ఉ॥ గాయకులుం గవీశ్వరులుఁ గాంతలు భట్టులు సద్గుణాంకముల్
పాయనివేడ్కలన్ బహుళభంగులఁ బ్రస్తుతి సేయ సానడే
హా యని పల్కు వేత్రకరయూథము డగ్గఱి యుగ్గడింప బా
గ్యాయుత మూర్తియై వలసిసర్థము లర్థుల కర్థి నిచ్చుచున్॥ 1419

చ॥ పదనఖకాంతి భూయువతిభాస్వదురోజయుగాంతరస్థలీ
పదకనిరుప్తరత్నజప్రభావిభవంబుఁ దృణీకరింప సం
గదముఖసద్విభూషణవికాసము దిక్కరికుంభమౌక్తికా
భ్యుదయము గ్రేణి సేయఁగ వపుర్ద్యుతి హేళిని గేలి సేయఁగన్॥ 1420

మ॥ స్థిరతంతాంతవితాంశుకాంతివితతుల్ శృంగారలక్ష్మీముఖాం
బురుహావర్శములీలఁ గ్రాల నయనప్రోద్యద్ద్రుమల్ శంభువ
త్సరసీజస్ఫురణంబునన్ వెలుఁగు మస్తస్థాయిమాణిక్యభా
సురకోటీరము మేరుశృంగముగతిం జూపట్టి శోభిల్లంగన్॥ 1421

తే॥ హరకృపోరుమదాటోపశరధిమగ్న
మానసుం డయి యన్యంబు మఱచి నంబి
ధరణిలోపలఁ గల విటధర్మ మెల్ల
నేకరూపంబు దాల్చెనా నేర్పు మిగిలి॥ 1422

సీ॥ పసిఁడిబొందియుఁ గోల పసనారఁ జేపట్టి
విసరి విసరి బయ ల్వేసికొనుచు
నడుగులు తఁడబడ నట్టిట్టు ద్రొక్కుచు
సొక్కుచు సోలుచు నిక్కికొనుచు
భుజము లంకింపుచుఁ బొంగి యంగం బెక్క
డిగఁ జూచుచును రానినగవు నగుచు
సంగడికాంద్రతో సరసంబు లాడుచుఁ
బొలఁతిభావము తలపోసికొనుచు॥ 1423

తే॥ సీధ చూచుచు నీల్గుచు నిల్చినిల్చి
చనుచు నెట్టెటివారిని సరకుగొనక
చిట్టకంబులు సేయుచు చెంత నున్న
యుడుపు లెల్లను దాఁ గాంచి దొడిగికొనుచు॥ 1424

తే॥ ఇట్లు చనుదెంచి నంబి యయ్యిందుమౌళి
గోపురాంతస్థు లయిన భక్తులకుఁ జేతు
లెత్తి మ్రొక్కక స్రుక్కక యించుకేని
లెక్కసేయక గుడి సొచ్చి యక్కజముగ॥ 1425

చ॥ తనపడి వేఁడ నంబి నటఁ దాఁ గని యామిరుమిండనాయనా
ర్గపలుచు వీఁడిదెవ్వఁ డహికంకణపట్టణదిగ్గజదిబులం
గనియును గానట్టు లతిగర్వితుఁడై నుడి సోఁచ్చె; నీదృశుల్
మనమునఁ గానఁగాఁగలరె మూకభక్తమహత్త్వ మింతయేన్॥ 1426

క॥ హరుఁ డలిగిన భక్తుల ద
త్పరతం గాచెదవు గాక భక్తులలుగ నా
హరుఁడా? కాచెడివాఁడీ
వెరవిఁడినీక్షణమయిచట వెడలింపుఁడనన్॥ 1427

వ॥ అప్పు దగ్గుడి తంబడివడుగును గడువడి నేతెంచి యామిరుమిండ
నయనారి యడుగులం బడి పాదంబులు శిరంబునం దిరంబుగా నిలిపి
యిట్లనియె॥ 1428

శా॥ దేవా! మీర లెఱుంగరే యితని కీదేవుండు తా నిత్యము
న్వేవే నిష్కము లిచ్చు భక్తివిధి కెంతే మెచ్చియో గానవి
ద్యావైచిత్రికి మెచ్చియో యెఱుగ మేతద్భృత్యముఁ జేయ ని
ష్కావాప్తుల్ ఘటియించు; నీతనిసుతుం డంచుఁ దలంచుఁ మదిన్॥

క॥ మన్నించు ముద్దు సేయుం
జెన్నారంగఁ బెంచినట్లు సేయు విటత్వం
బెన్నఁడు నెడతెగకుండుం
బన్నగభూషణుఁడు నితని బడవనికాఁడై. 1430

తే॥ పెద్ద మన్నించుఁ గడుఁవడు ముద్దు సేయు
నతని విటధర్మ మీడేర్ప నాత్మఁ దలఁచి
శూలి సురతానురాగవిస్ఫూర్తిహేతు
భూతనానార్థలాభవిభూతిఁ దనువు॥ 1431

చ॥ అతనికి నాపెకు న్వలపు లత్యధికంబులుగా మిథోగుణ
స్తుతు లొనరంగఁ జేయును విదూషకునట్టులఁ దత్క్రియోచితో
క్తితతులఁ దేల్చు నాగరికకృత్యముఁ దాలిచి పీఠమర్దక
ప్రతిభ హరుండు నంబి పడిప న్లొనరించు సమంచితాకృతిన్॥ 1432

క॥ అని పూజారియుఁ జెప్పగ
విని మిరుమిండనయినారి విశ్వేశునిచే
దినమును వేమాడలువడి
గొనునానంబియితఁడామిగుల మేలయ్యెన్॥ 1433

వ॥ ఈతని బగితియు నితనింగూర్చిన యాతనికూర్మియు, జ్ఞాతుండుగాక
మాచ లిచ్చి నంబికిం గూర్చు శంభుండు నసంఖ్యాతమహాగణంబులకు
వెలివెలి సుండోయని మిరమిండనయనారు యక్కడనున్న ముక్కంటి
భక్తులక్కజం బంద ఘంట వేయించెనప్పుడు॥ 1434

ఉ॥ గోపురమధ్యభాగమునఁ గొల్వాయి యుండిన భక్తకోటిహృ
త్కోప మెఱింగి యిందునికి గూడదు రమ్మని హస్తసంజ్ఞ న
గ్గోపహయుండు నంబిఁ గడు గొబ్బునఁ జేరఁగఁ బిల్చి పూర్వవా
గ్వ్యాపృతు లుజ్జగించి సకలాకృతిఁ దాల్చి సభీతికంపుఁడై॥ 1435

క॥ భక్తపరతంత్రతయు భయ
భక్తినియుక్తియును నంబిభావంబునకున్
వ్యక్తము సేయురతిం ద
ద్భక్తసమక్షమునమెలఁగి భయపడినగతిన్॥ 1436

చ॥ తనపెడతప్ప నంబికరతాపుసంబుఁ బట్టఁ జేసి
క్తినివహ మున్నఁ గన్నరగి కట్టెదురం జనుభీతినొంది యు
య్యన జలదారిదిక్కునకునై చనునప్పుడు నీశుఁ దేరికిన్
వినఁబడకుండ దీపముంఁ వెన్కన యేఁగెను బ్రముచ్చులాగునన్॥ 1437

ఉ॥ మూలల కోసరిల్లుచును ముంగల వ్రేలెడు పుష్పమాలికా
జాలము క్రేవఁ దారుచుసు సన్నముగా నొకయూర్పు వుచ్చుచుఀ
లాలితభక్తికీలితశిఖాతతి చేతుల నూఁతఁగొంచు వా
చాలజనోపసంజనితసాధ్వసుఁడై యులు వాలకించుచున్॥ 1438

సీ॥ తలుకున డెందంబు తటతట నదరంగ
నలుకుచు గర్భగృహంబు వెడలి
పోరి తల్పులయందుఁ జేరి జాలకముల
తూటుల వెంబడి తొంగితొంగి
చూచుచుఁ దొలఁగి నిలుచ్చు వెళ్ళిపోవంగ
వెఱచుచు నచటన వెలువడంగ
నోడుచుఁ జలనంబు నొందుచు సందడిఁ
గలసి పూజారులఁ గన్ను మొఱఁగి॥ 1439

తే॥ భక్తవితతులఁ జూడంగ భయము పుట్టి
చెయ్యి మొగమున కడ్డంబు చేసికొనుచు
ప్రుక్కి చక్కన సుకనాసి సొచ్చి వెడలి
గుడివెనుక కేఁగి వెన్కదిక్కునను గొనుచు॥ 1440

వ॥ మఱియును॥ 1441

క॥ మగుడి మగుడి యాలించున్
బెగడి బెగడి నడుచు భయము పెక్కన దిక్కుల్
దగ నిక్కినిక్కి చూచుఀ
దిగులు కుడుపు నేర మెట్టిధీరుస కైనన్॥ 1442

ఆ॥ తొంగితొంగి పోపఁ దొడరి పోవఁగ నోడి
చెంగిచెంగి పోవుఁ జెట్లవెంట
వంగివంగి పాఱు వరభక్తమండలి
భక్తిఁ దెలుప శివుఁ దశక్తుఁ డగుచు॥ 1443

వ॥ అట్లు చనముందట నున్న కలుకోటయం దొక్క చతుష్కోణపాషాణంబు పదాంగుళిం గోటవిటంకంబునను దూటించి నేలం గూల్చి యాగండికను దూఱి యేరికిం గానరాకుండ నతిశీఘ్రమనంబులఁ గ్రోశమాత్రం బరుగ ముంరట॥ 1444

సీ॥ ఫలదళప్రాచుర్యబంధురశాఖాప
ఘటితమధ్యందినార్కప్రభంబు
పుల్లపుష్పామోదమల్లీమతల్లికా
వేల్లితాశోకాదివృక్షచయము
సహకారకిసలయాస్వాదమేదురకల
కలకంఠకులకుహూకారయుతము
మకరందరసపూర్ణమహితపద్మజాత
సురభితకాసారవరజలంబు॥ 1445

తే॥ నధ్వగశ్రాంతిపశ్యతోహరమరుత్కి
శోరసంచారసంజాతశుకసుఖంబు
బహులతాగుల్మభూమిరుద్భరిత మగుచుఁ
గాన నొప్పారు నొక్కయుద్యానవనము॥ 1446

లయగ్రాహి ?— ఈయిలఁ గలద్రుమము లీయెడనఁ గూడె నని
పాయక నుతింప నను వై యిరులు గ్రమ్మన్
రాయకులకర్ణతతు లేయములుగా నళులు
మ్రోయుచు గుళుచ్ఛముల చాయల నటింపం
గాయజునివాజులకు దాయము లనం దగిన
యాయతరసాలముల తోయములు గ్రాలన్
శ్రీయెదలి యూరట కుపాయమయి చెన్నలరు
నాయుపవనంబు జననాయకుఁడు సొచ్చెన్॥ 1447

తే॥ చొచ్చి భ్రమిషనిలీలను శూలపాణి
యూరొకో యిది యటుగాక యుగ్రవనము
యూరు నడవియుఁ గా కిది యుపవసంబొ
యూరు గా కిది యేమైన నుండవచ్చు॥ 1448

వ॥ అనుచు నొయ్యన నవ్వనాంతరాళంబు దరియం జొచ్చి చనుదెంచిన
త్రోవచొప్పు దప్పించి చప్పుడుగాకుండ వేఱొండుమార్గంబునఁ జనిచని.

మ॥ అలకాధీశసఖుండు కన్గొనియెఁ గూలాభ్యర్ణభాగోద్భదా
మలకాశోకరసాలపాటలముఖక్ష్మాజాగ్రశాఖావస
త్కలకంఠాసితకంఠపాండురగరుత్క్రౌంచోరుసంచారసం
చలదుత్ఫుల్లలతాంతవాటికణికాసారంబుఁ గాసారమున్॥ 1450

వ॥ కని తదీయరామణీయకంబునకు మనంబు ఘనంబగు వేడుక వెల్లి
మునుంగుచుండ. 1451

ఉ॥ చందన పారిజాత హరిచందన సాల రసాల జాల మా
కంద మాదూక చంపక వికంకట కంటక పూగ తింత్రిణీ
తిందుక ముఖ్యభూరిజగతీరుహపంక్తులు దాఁటి మాగధీ
కుంద వివర్ణ విద్రుమ నికుంజనికాయము త్రేవఁ బోవుచుఁ॥ 1452

శా॥ చక్షుశ్శ్రోత్రవిభూషణుండు గనియెం సంఫుల్లసన్మల్లికా
ద్రాక్షాముఖ్యలతాప్రతానకపరీతస్ఫీతశాఖాశిఖా
దక్షాణీచర దధ్వసీన వితతాధ్వశ్రాంత్యపాయక్రియా
ధ్యక్షంబై కనుపట్టినట్టి యొక సంతానాఖ్యధాత్రీజముఁ॥ 1453

వ॥ కని తనవిడిచివచ్చిన గుడియ కా పుదిలోనం దలంచి ముందరికందువ
కడు గిడక సంశయాన్వితచేతస్కుండై యిట్లని వితర్కించె. 1454

ఉ॥ ఈవనమధ్యమందు నిది యేమియొకో గుడియొక్కొ కాక దే
వావసిథంబొ మీఁదఁ బెలువారుచు నున్నది పైఁడికుండలో
భూవినుతాకృతిం బోలుచు భూరితరస్ఫురదగ్రశాఖలో
లోవెలుఁగొందు నల్లయవి లోలతరం బగు రత్నదీప్తులో॥ 1455

క॥ కుసుమితలతాపరీత
ప్రసృమరగుల్మములు మూఁడు నదలికవాఁడ్ఱా
వెస రచియించిన పుష్పా
వసథంబులలీలఁ గానవచ్చెడు నిచట॥ 1456

ఉ॥ అచ్చపువేడ్కతోడ మనుజావలిక్రేవలఁ జేరి కొల్వంగా
హెచ్చిన దివ్యభూజపతి కీవనదేవత పీపఁ గ్రొత్తగాఁ
బచ్చనిపట్టుపుట్టములు బాగుగఁ గట్టిన యాఁవట్టముల్
మచ్చరికింపఁజాలు వనమధ్యచలత్కదళీదళాపళుల్॥ 1457

వ॥ కావున నిది కల్పవృక్షం బగుట కనుమానింపం బనిలేదని మనోజ
వైరి యమ్మహీజంబుక్రింద మకరందబిందుబృందస్యందాదిశీతలేం
దూపలోపశోభితవిస్తారవితర్ది కాంతఃపతితప్రసవాస్తరణస్థల సుఖా
సీనుండై నంబిముఖంబు చూచుచు దట్టంపునిట్టూర్పులు నిగుడించుచు
బ్రతుకు జీవమా యని కర్మము నురమ్మునం దడివికొనుచు మొగం
బునం బుట్టిన చమటబొట్టులు గాఱ నఖశిఖరంబులఁ దిగిచి పాఱ
మీటుచుం గదళీపలాశజాలజాతవాతపూతసమాగమంబున కాహ్లాదం
బందుచు నార ఘనసార చందన మందార పూగపున్నాగాది మేది
నీజకుసుమవాసనల కాసపడుచు బహుళపరిమళమిళిస్మధు కరప్రసవ
విసరపరాగంబునకు శిరోభాగంబు సాపుచు నమృతకరశేఖరుం
డమృతమయాంగుఁ డయ్యును గమనవశంబునం బొడమినయుపతాపం
బపనయించుకొని యున్నసమయంబున॥ 1458

ఉ॥ నంబి మనంబునం గల ఘనంబగు గర్వము వీడుకొల్పి కం
పంబు భయంబునుం బొడమ మారవిమర్దను(జేరి యయ్య నీ
కుం బని యేమి యిట్లొదిగికొంచు రయంబున(**బాఱితేఱ** నా
నంబికి నంబికాధవు(డు నచ్చినమచ్చికతోడ నిట్లనున్॥ 1459

క॥ భక్తులప్రాణము నాదే
భక్తులదేహము మదీయభాసురతనువే
వ్యక్తిగ(జేసినయస్మ
ద్భక్తోపాసనమె నాయుపాసన మఱియున్॥ 1460

క॥ మద్భక్తనుతియ మన్నుతి
మద్భక్తునిగర్హణంబ మద్గర్హణ మ
స్మద్భక్తుల భజియింపమి
మద్భజనయు నిష్ఫలంబు మదినూహింపన్॥ 1461

క॥ స్థావరజంగమపూజలు
గావింప(గవలయు సమముగా జంగమపూ
జావిరహితునకు స్థావర
సేవయునిష్ఫలమెయనివచించున్ శ్రుతులున్॥ 1462

క॥ భక్తైకదేహమూర్తిని
భక్తప్రాణుండ నఖిలభక్తాశ్రితు(డన్
భక్తజనవత్సలుండను
భక్తపరాధీను(డ(గడు భక్తికి(గర్తన్॥ 1463

బాణుని కథ

క॥ అది యెట్లన్న మహేశ్వర
పదభక్త్యాసక్తవృత్తి బాణుం డన(గా
నుదధిపరీతమహీస్థలి
సదయుండై యేలు సాధుసమితి నుతింపన్॥ 1464

చ॥ దినమును వేయుమార్లు నియతిఀ మము నర్చనఁ దేల్చుచుండఁ ద
క్కినఁ తనధర్మకర్మతతికిఀ దెర పేమియు లేమిఁ గాంచు బా
ణునకుఁ గరంబు లేము పదినూఱులు పూజలు దీర్చు నాతఁడున్॥
గొనుకొని యొక్కమూర పదినూఱులు పూజలు దీర్చు నాతఁడున్

క॥ ఈవార్త విన్న శివభ
క్తావళి తద్దర్శనార్థ మరుదేరంగాఁ
గేవలతత్సుఖతరగో
ష్ఠీవశుఁడై మెలఁగు నచలచిత్తుం డగుచుఀ॥ 1465

క॥ ఈపగిది నున్న నర్చా
వ్యాపృతి కెడగలుగదనుచుఃద్వాస్థునిలీలఀ
లోపలి కెవ్వరివిడువక
కాపుండుఁ బ్రసాదమతఁడుగై కొనుదాఁకఀ॥ 1466

కరికాలచోడరాజు కథ

వ॥ వెండియు ముదిగొండ యను పురిఁ గరికాలచోడమండలేశ్వరుండు వేరిఁగట్టి దిట్టవెట్టం గడంగి యిల్లాదిగావెట్టి వట్టినం బిట్టవ్వభక్తికిం గట్టువడి వెట్టితట్టలు మోపం బోవఁదే యదియునుంగాక॥ 1467

సీ॥ సత్కార్థమగుస్వామిభృత్యసంబంధంబు దిగఁద్రావి శంకరదివ్యచరణ
కంజాతయుగళంబు గందునోయనెడుభయంబింతయును లేకనంబి
వేశ్యకు నవుడుపలుమారు కుంటెన పనుపంగఁదగదని నారింపఁదారువేఱ
నొకనినైనను నొనర్పక యూరకున్నార సీలిరువాలూరి యీశుతక్కు॥

ఆ॥ లనుచు నాగ్రహించి యావార్త దనమ్రోల
దడఁబడుచు పదఁగఁ బొడుతు ననుచు
కసిమసంగుచున్న గరికామదేవుఁడు
కద లెఱింగి యేన కదలిపోయి॥ 1469

క॥ ఆకలినామగణేశు న
నేకవిధుల గుస్తరించి యాపురి భక్తా
నీకముతో జగడింపక
యేకంబై నడవఁజేయనే జగ మెఱుఁగన్ 1470

వ॥ అన్నియు నేల, చెయ్యొగ్గి మీతాతచేత మాతాత యాయతిచూపికొన్న
బ్రాఁతతప్పు సెప్పమియుంగలదే యని యడిగినం గడపకయోడమి
యడం గూర్చుటయు బడిసనులు సెప్పం బాఁటిపాటి చేయుటయు
మిక్కుటం బగునీభక్తినిమిత్తంబకాదె కావున నీవు నేఁడు మాభక్త
గణసముక్షంబున సహకరించి నిలువ నెండటివాఁడవు 'సంసర్గజాపాప
గుణా కభవంతి'యను చదువు సార్థం బయ్యె నీతోడిసాంగత్య దోషం
బున మాకును మాభక్తులకును నెరవరికంబు పుట్టెనని యిట్లు పెక్కు
దృష్టాంతబులు కంతుహంత నంబికిం బ్రవ్యక్తంబుగా నిజభక్తమాహా
త్మ్యంబు తదీయభవ్యాచరణంబులు తేటతెల్లంబుగాఁ జెప్పిన విని నంబి
యప్పుడు॥ 1471

క॥ నయమును బ్రియ మత్యధికవి
నయమును భక్తియు భయంబు నాటుకొనంగా
స్మయమానదూరసద్భ
క్త్యనయముఁజూపుటకు హరున కానతుఁ డగుచున్॥ 1472

క॥ సద్గురుమూర్తి సమస్తజ
గద్గీతవిశాలవిశదకలితశశాంగా
హృద్గత మగుగర్వమడఁచి
సద్గతిఁజూపితి కృపారసమువెల్యాఁటన్॥ 1473

ఉ॥ ధన్యుఁడ నైతి భక్తసముదాయము లున్నెడ కిప్డు పోయి హృ
ద్దైన్యము వోఁవఁగా నభయదానము వేఁడుఁచు జేరితిస్మనో
మన్యు వడంగ సన్నుతులు మాటికి మాటికిఁ జేసి మ్రొక్కి మూ
ర్ధన్యకరద్వయుండ నయి తత్కృప గానక మాన నెమ్మెయిన్॥ 1474

ఆ॥ ఆడిపాడియైన నడుగులం బడియైన
గెంటులేనియట్టి బంటులీలఁ
బనులొనర్చియైనఁబడయుదుఁదత్కృప
చూడు పేదుసుతునిశుద్ధభక్తి॥ 1475

వ॥ అని యచ్చోట సుందరుండు భక్తాభిముఖుండై యడుగడుగునకు సాష్టాంగ దండంబు లిడుచుఁ దాళంబు లొందొంటితోడం గ్రంగు గ్రంగుమనం దాఁకించి నమస్కరించి తత్కాలానుకూలరాగంబు ననురాగంబుతో మహాభక్తచరితంబులు సర్వభరితంబులుగాఁ దిరు పాటలు సేసి యొక్కొక్కభక్తుని మహత్త్వంబుఁ బ్రత్యేకపణుతులం బొగడం దొడంగె నది యెట్లనిన॥ 1476

ఎఱుమూరితిగారి కథ

మ॥ ఘనభక్తిం దనప్రాణలింగమునకుం గాలంబుల న్మాటఁ జం
దనపంకం బనురక్తియుక్తుఁ డయి నిత్యంబుఁ సమర్పింపఁగాఁ
దనయర్థంబు తదర్థమై చనుడు గంధం బెందు సంపాదనం
బొనరం జేయఁగలేక యిట్లు మదిలో నూహించె నిర్మోహుఁడై॥ 1477

చ॥ కలుగఁగ నేల భక్తిరతికల్మియ నమ్మినకల్మి గాక చం
చలతరసుస్థితిన్ ద్రవిణసంగము కల్మియె నామనంబులో
పల దృఢభక్తి లేమి దలఁపంగ సమస్తము లేమినింత దే
హలలితవృత్తిచే నియమ మారడివుచ్చిన శూలి మెచ్చునే॥ 1478

మ. తనువెల్ల న్నవచందనంబువలె దాతం బీసి యర్పింతున
త్యనురాగంబున నెత్తురుం బడిన దేహభ్రాంతి గిస్పక్షన
న్వెనుక న్నిగ్గులుదేఱిన మెఱుఁగు లున్నిద్రంబులై యుండకు
న్ననువిచ్ఛాయత నొందినన్ మొదలిగంధం బట్ల కాకుండినన్॥

క॥ కం పొందుగతి వలచినను
గెంపించుక గడమయైనఁ గ్రియగడమైనన్
సొంపుగఁ బాయఁగ నురిలిన
పొందక యున్నఁ జెలువమెక్కకయున్నన్॥ 1480

తే॥ మఱి కద శివుఁడు మాసందు మాట పలుకు
లిప్పు డతిముఱి నాడంగ నేటి కనుచు
సరగ వలపడి మోచెయి సానమీఁదఁ
గదియఁగాఁ జేసి లింగోదకములు వోసి॥ 1481

చ॥ మనమునఁ గొంకు లేక యసమానముదంబునఁ దీసి చారుచం
దన మరు దొందఁగాఁ బడసి దక్షమఖారికి నర్పణంబు సే
సి నరులు చూడఁ జూడ సవిశేషవిమానము మీఁద నెక్కి శం
భుని పురి కేఁగినట్టి యెఱుమూరితిబంట్లకు బంట నయ్యెదన్॥ 1482

కడవలనంబి కథ

సీ॥ తనప్రాణవిభునకుఁ దప్పక దినమును
గడు నర్థితోడ నఖండదీప
ములు వేయు వేయ్యేసి ముట్టింపుతన్నిమి
త్తమున నర్థం బెల్ల సమయుటయ్యె
ననుచు మాన ముడిగి తనువు నివేదించు
తఱి యయ్యె ననుచుఁ గుంతము లన్ని
దఱికొల్పి వెలుఁగు వే దగఁ బెట్టి శంకరు
మూఁడు మెచ్చులు మెచ్చ ముట్టఁ గొలిచి॥ 1483

ఆ॥ జనులు చోద్యమందఁ జారుపుష్పకమున
నంగజారిపురము నరిగినట్టి
ఘనమహాత్ముఁడైన కడవలనంబికిఁ
బనులు సేయునింటి బంటుబంట॥ 1484

గుగ్గులకళియారి కథ

చ॥ దినమును బ్రాణదేవునకు దీనతమై మహినాక్షి ధూపముం
బనివడ మూఁడువేళలను భక్తిసమర్పణ 'సేయ నాత్మరా
మనసిజమర్దనుండు గగనాటులతోడుత నిచ్చరీతిగన్
మనసిజమర్దనుండు గగనాటులతోడుత నిచ్చరీతిగన్॥ 1485

తే॥ తిరుపరుండామయనునూరదేవదేవు
డగ్రభూమికినైబ్రాలనప్పురంబు
లేలభావించునట్టి భూపాలపరుఁడు
పెక్కులాగులఁజక్కఁగాఁబెట్టలేక॥ 1486

ఉ॥ తల్లడ మందుచున్న యెడఁ దా రతి నచ్చటి కేఁగి నాకు మీ
రొక్కల్లలుగాఁగ నిగ్గుగల గుగ్గులధూపము దెచ్చియిచ్చినన్
దొల్లిటియట్ల చక్కఁగను ధూర్జటి నిల్పెద నన్న నమ్మహీ
వల్లభుఁ డట్లు యత్తు ననవైశమ గైకొని శూలిపాలికిన్॥ 1487

చ॥ చని యొకపట్టుచీర గడు సాఁచి శివుం దగులంగఁ జేసి చ
య్యన నొకవాలు రెండుగడలందుఁ జెఱుంగుల రెండుగట్టిత
ద్ఘనకరవాలముం దనదు కంఠమునం దిడి నిశ్చలాత్ముఁడై
వెనుకకు నీల్గునంతటన విశ్వకుటుంబుఁడు మందహాసుఁడై॥ 1488

తే॥ నిలిచి ప్రత్యక్షమయి జనావలి నుతింపఁ
బహుళనానాపునర్భవభ్రాంతు లడఁచి
కరుణఁ గొనిపోవ హరసమ్ముఖంబునందుఁ
బరఁగు గుగ్గులకళియారి బంటుబంట॥ 1489

అరిపాలుని కథ

క॥ వెండియు నరిపాలుఁడు తాఁ
బండినరతి రాజనంపుఁబ్రాలోగిరమున్
జందేశున కర్పించుచు
నుండఁగ ధనమెల్ల మెల్లనుడివోవుటయున్॥ 1490

సీ॥ వేఱొం డుపాయంబు వెదకి కానంగలేక
కొడవలి గదియించుకొని యతండు
కూలి రాజనములఁ గోలువఁ గట్టడఁజేసి
కొని తననేమంబు గుతలవడక
నుండంగ నడుపుచు నుండఁ గూలియుఁ బుట్ట
దయ్యె నయ్యెడ నతం డైదు నాళ్లు
నిట్టుపాసంబున నెఱి నున్నచోనెట్ట
కేలకుఁ జేరెఁడుగింజ లపుడు॥ 1491

తే॥ సంభవించుడుఁ గైకొని సంభ్రమమున
నడచివచ్చుడు ధర మ్రొగ్గిపడుట బియ్య
మంతవట్టును నెరయపాలైనఁ జూచి
హరహరా యని యాత్మనిట్లని దలంచె॥ 1492

తే॥ ఎట్టకేలకు దొరికిన యీపదార్థ
మీశ్వరుని కియ్య లేదయ్యె నింక నాకు
బ్రతుకు రోఁతని సంశయభ్రాంతు లుడిగి
రొండికొడవలి మెడఁ జేర్చి నిండువేడ్క॥ 1493

క॥ తలకోయ దిగిచి మెడఁగొడ
వలి బెడఁకకయుండఁబట్టి వడిముడిచిపదం
బులఁదిగిచి తఱుగఁదడవు
మలహరుఁ డన్విష్టఁగాంచిమచ్చికతోడఁ॥ 1994

చ॥ ప్రమథులు చుట్టుఁ జ నిలువఁ బార్వతి సొము ...లంకరింప సం
యముబు సభాంతరంగముల నారసి కన్గొన రూపు చూపి భా
వితరణజన్మదుఃఖముల వీడ్కొనఁజేసిన సందు నిత్యభా
వమునఁ జరింపుచున్న యరిపాలునకు న్ననుఁగైన భృత్యుఁడౌ॥

అడిభత్తనయనారి కథ

వ॥ మఱియును సప్పాండ్యపు వలంబునందుఁ గలభక్తుఁడొకండు కాయక
ముల లేమియు నెఱుంగమిం జేసి వలయెత్తి నీటిలో వైచి యందున
మొదల వచ్చినట్టి మీనును శివప్రీతిగా నీటిలోపల విడుచునేమంబుగా
వెనుకఁ జిక్కినట్టి మత్స్యంబుల నంగడిఁ బోకార్చి యయ్యర్థంబున
జంగమార్చనంబు సలుప నొక కొన్నిదినంబులు జరుగునంతట॥

తే॥ ఒకనాఁడేంత కేమియుఁ జిక్కకుండి
వేఁటవేసట గల్గింప విసికి డస్సి
నాఁటిమఱునాఁడు వలగొని వేఁటకరుగఁ
దగిలెఁ దొలితొలి పైఁడిమత్స్యంబు॥ 1497

ఉ॥ ఎప్పటియట్ల హాటకమహాద్రిధనుష్కమనఃప్రియింబుగా
నప్పలలోనఁ బోవిడిచి యవ్వల నివ్వల వైవనిప్పుడుఁ॥
దప్పక తాన రా విడిచి దవ్వుల రేవునకేగి వైచినన్॥
జెప్పెడి దేమి తాన వలఁజిక్కిన విస్మయ మావహిల్లఁగన్॥ 1498

ఆ॥ దాని విడిచి మఱియు దాపలవైచినఁ
దగులునదియ విడుచుదానిదాని
తగులు విడువ నాటిపగలెల్ల నిమ్మి నె
పట్టువడఁగఁ దలఁచె భక్తుఁడిట్లు॥ 1499

మ॥ హరసంప్రీతిగ నేను ముం విడిచి యాత్మార్థంబుగాఁ గ్రమ్మఱన్
హరియింపన్ హరుభక్తులైన సగరేహా యంచు నీరాత్రియుం
డి రయం బొప్పగ నెల్లిరేపకడఁ జాతీనంబులం బట్టవి
ష్టరకర్ణాగ్రనదీసరస్థ్సలులకున్ డాయంగ నేఁగం దగున్॥ 1500

అడిఘట్టదసయ్యనాయని కథ

వ॥ మఱియును సప్పాండ్య్రమండలంబునందుఁ గలభక్తుఁడొకండు కాయకములతేమియు నెఱుఁగమిం జేసి వలయొత్తి నీటలోఁ బైచి యందున మొదల వచ్చినట్టి మీనును శివప్రీతిగా నీటిలోపల విడుచునేమంబుగా వెనుకఁ జిక్కినట్టిమత్స్యంబుల నంగడిఁ బోకార్చి యయ్యర్థంబున జంగమార్చనంబు సలుప నొక కొన్నిదినంబులు జరుగునంతట॥

తే॥ ఒకనాఁడేంత కేమియుఁజిక్కకుండి
వేఁటవేసట గల్గింప విసికి డస్సి
నాఁటిమఱునాఁడువలగొని వేఁటకరుగఁ
దగిలెఁదొలితొలిపైఁడిమత్స్యంబు॥ 1497

ఉ॥ ఎప్పటియట్ల హాటకమహాద్రిధనుష్క్రమనఃప్రియింబుగా
నప్పలలోనఁ బోవిడిచి యవ్వల నవ్వల వైవనిప్పుడున్॥
దప్పక తాన రా విడిచి దవ్వుల రేవునకేగి వైచినన్॥
జెప్పె డిదేమి తాన వలఁజిక్కిన విస్మయ మావహిల్లఁగన్॥ 1498

ఆ॥ దాని విడిచి మఱియు దాపలవైచినఁ
దగులునదియవిడుచుదానిదాని
తగులు విడువ నాటివగలెల్లనమ్మినె
పట్టువడఁగఁదలఁచెభక్తుఁడిట్లు॥ 1499

మ॥ హరసంప్రీతిగ నేను మున్ విడిచి యాత్మార్థంబుగాఁ గ్రుమ్మఱన్
హరియింపన్ హరుభక్తులైన సగరేహా యంచు నీరాత్రియుం
డి రయం బొప్పగ నెల్లిరేపకడఁ బాతీనంబులం బట్టవి
ష్టరకర్ణాగ్రనదీసరస్థ్సలులకున్ డాయంగ నేఁగం దగున్॥ 1500

ఆ॥ సచివుఁ బార్వతీశశాసనధరుఁ జేసి
బలముతోడఁ గూర్చి బంపనతని
దాఁకి పోరిలో నతనిమేసి భస్మంబు
గని 'నమ శ్శివాయ' యని భయమున॥ 1506

క॥ కరవా లల్లంతటవై
చిరయంబున చేర వచ్చి శ్రీచరణసమీ
పరసాస్థలిఁజాఁగిలఁబడి
శరణనుమనుజేంద్రుఁజూచి సచివుఁడుకడఁకన్॥ 1507

క॥ అటు పోయినఁ బోరాదని
తటుకునఁగరవాలుదిగి చితలఁదెగ వ్రేయన్
బటుశక్తిభక్తిపుష్పో
త్కటదామకమగుచుఁబొలిచెఁదత్కంఠము పై॥ 1508

క॥ హరశాసననిష్ఠాత
త్పరతకు నీశుండు మెచ్చి ప్రత్యక్షంబై
వర మోక్ష మొసఁగనీక్షితిఁ
బరగిన యేణాధినాథుబంటులబంటన్॥ 1509

చేదిపల్లభు కథ

క॥ వెండియు రుద్రాక్ష భసిత
మండను రుద్రుండెయనుచు మన్నింపంగా
భండనమున జాఱిన వర
మండలపతు లతనితోడి మచ్చరికమునన్॥ 1510

ఉ॥ భూరిబలప్రతాపభుజభూషణు లం బడుము ప్పురన్నిగూ
ఢోరుతరాసులన్ హరసమున్న తచిహ్నలఁ జేసి పంపుడున్
వారలఁ గాంచి భక్తినిఁ బ్రణామ మొనర్పఁగ దాఁచియున్నతీ
వ్రాక్రూరతరాయుధప్రతతిఁ గ్రుమ్మఁగ నెత్తురు గ్రమ్మనప్పుడున్॥

చ॥ కలఁగక వారి సన్మతిఁ గానక కేవల సద్గుణస్వరూ
పుల కెటులట్లు మ్రొక్క నహిభూషణుఁ డంత నిజస్వరూపత
న్నిలిచి కృపార్ద్రచిత్తుఁడయి నిత్యపదం బొసఁగం గృతార్థుఁడై
చెలఁగెడు చేదివల్లభుని కొలువుండెడు భృత్య భృత్యుఁడన్॥ 1512

కనయూఁచోడని కథ

సీ॥ శంఖులాంఛనధారి శంభుస్వరూపుఁ గాఁ
గను బాసగా భూమి మనుచునుండి
పరమండలంబులపై దండు వంగంపఁ
దలలు ముప్పదిబండ్లఁ దఱిగి తేర
నందులో నొకతల యధికరక్తార్ద్రమై
చిడిముడిగతిఁ గానబడుటఁ బెగడి
జడతలకును దనముడితల యద్భుంతు
నని తనలఁ ద్రుంచి యాశిరంబు 1513

ఆ॥ మీఁదఁ బెట్టఁ శివుఁడు మెచ్చి ప్రత్యక్షమై
మోక్ష మొసఁగ మిగుల ముదముతోడ
ధరఁ జరించినట్టి కనయూఁచోడని
పరపుఁబనులు సేయువానిబంటు॥ 1514

కలియంబ నయనారికథ

సీ॥ పనిసేయ బతిమాలి, బానిసకొమరుండు
చని లింగధారియై జంగమాలి
గూడ వచ్చినచరాంఘ్రుల కర్ఘ్యపద్యముల్
బోయుచు సతి వాని బొలుపుఁ జూచి
మన సిరియకగారి మల్లండు వీనినిఁ
గానవె కా లేల కడిగె దనుచుఁ
జులకగాఁ బలుకుచు జలము బోయకయున్న
శంకరమూర్తి నిశ్శంకవృత్తి 1515

తే॥ నాలిఁ గొను బెట్టులని తనయాలికేలు
దోయి ఖండించి హరకృపాదుగ్ధవార్ధి
వెల్లి గురియించి మోక్షంబు కొల్లవెట్టి
పరగు కలియంబ నయనారె బంటుబంట॥ 1516

ఇరవదాండి కథ

ఉ॥ జంగమలింగపూజనము సత్తుగ సల్పుచు నుండ శూలి త
జ్జంగమలింగవేషమునఁ జయ్యన వచ్చి విభూతి యిచ్చి యు
ప్పొంగుచు గోఁచిపాఁతయును బొంతయు దాఁచుకయుండు మిట్లు నే
సంగడి కేఁగివత్తునని యప్పుడు మాయము సేసి క్రమ్మఱన్॥ 1517

ఉ॥ బొంతయు గోఁచిపాఁతయును బోరన తెమ్మని వేఁడ మందిరా
భ్యంతరభూమి దాఁచినవి యచ్చటఁ జెచ్చెరఁ జూచి కాన క
త్యంతసమాకులాత్ముఁ డయి యల్లన డగ్గఱి గోఁచిపాఁతకుఁ
బొంతకు నెత్తు కెత్తనఘ నూతనవస్త్రము లిత్తు నిత్తఱిన్॥ 1518

ఆ॥ అనుచుఁ దాసుదెచ్చి యాతనిబొంతయు
గచ్చడంబునొక్క కడనమర్చి
కడమవంక నింటఁ గలపెక్కువలువలు
పెట్టితూఁచ సవతుగిట్టకున్న॥ 1519

చ॥ కని తనయింటఁ గల్గు కనకంబును సప్యతరాంబరంబులుఁ
గొని చని త్రాసుతట్టపయి గొబ్బున నెక్కిన మెచ్చి శంకరుం
డనఘ గణేశరూపుఁడయి యాసతియిచ్చిన భక్తియుక్తుఁడై
యనయము నుండు నయ్యిరవదాండి కనుంగగు భృత్యభృత్యుఁడన్॥

దంగుళిమారయ్య కథ

సీ॥ సకలసంపదలును జంగమార్థంబుగా సమయించి పేదయై జరుగుచుండ
నయ్యెడ శంకరుఁ డర్ధరాత్రంబున వానలోఁ దడియుచు వణఁకికొనుచు
వచ్చినఁగని పాకవిచ్చి మంటలు పెట్టఁ జలిపోయెఁ గాన నాఁకలి జనించె
నన్నంబు కావలె నన్నను దొలునాఁడు విత్తనవిత్తులు పెఱికి తెచ్చి॥

ఆ॥ వెచ్చఁ జేసి దంచి వెలఁదియుఁ దానును
బాకయత్న మపుడు జోకఁ జేసి
యీశుకరుణ గన్న యల్ల దంగుళిమార
నామధేయునకు నునను గుబంటు॥ 1522

గణపాలుని కథ

సీ॥ భువి నొక్కరుని దనభువినుండ నీయక శివలింగధారులఁ జేయు, దాని
కొదఁబడకున్న వేదోక్తులబోధించు, నాదిసృష్టియుఁ గ్రమంబరయఁ
దెల్పుఁ గాదన్న నర్థంబు గన్ను దనియనిచ్చు,
యుక్త్యంతరంబుల నొప్పఁ జెప్పునెంతఁ జెప్పినఁ
గంతుహంతభక్తుండుగా నొల్లని ప్రల్లదు ద్రుళ్ళదూల॥ 1523

తే॥ మెక్కవధియించు నిదియ మహేష్టనిష్ఠ
గాఁగవర్తింపఁ దద్వ్రత గౌరవంబు
చూదనీశుండు వెలమని చొప్పుదాల్చి
వచ్చి వాకిటనిల్చి భూవరవరేణ్య॥ 1524

ఉ॥ కానుక కట్నమందు నొకకాసును జిక్కదు సుంకసూత్రముల్
మానక కొన్ని పెట్టితివి మాపయి నిల్వయు లేదు వెట్టి యెం
తైనను జేతు నిట్టి సను నారడిఁ బెట్టఁగ నేలయూరక
యొడ్యానలనాథ నాదుమొర యుల్లమునం బరికింపు నాపుడున్॥ 1525

ఉ॥ వాకిటికాడ కాఁపిడినవారల నేగతిఁ గన్నుఁద్రొమి నీ
వీకడ కేఁగుదెంచి తిపు డేటికి మాటలు వేయుఁగాని వి
న్మా కలకాలము౯ సకలమాన్యముఁ జేసెదఁ గాని వేగనా
ర్యాకలితాంగసంగతుఁడవై మనుమా యనుమాన మేటికిన్॥ 1527

సీ॥ అనివిని యూర మున్నలవాటులేదు మావంగడంబునలేరులింగధరులు
బత్తిమాకచ్చదు బత్తులుమనరన మనుప మాభారంబు మఱియునీకు
ధనమిత్తుపురమిత్తుఁదగురాజ్యమునునిత్తునొడఁబడుమనినఁ దానొల్లనను
కాతఖడ్గముచేత జళిపించి తలఁద్రెళ్ళవేసియు వేయమి విశ్వభర్తృడు

తే॥ యర్థిఁబ్రత్యక్షమైవరంబడుగు మనిన
వరదనీయిచ్చువరములు వలదునాకు
భక్తుఁడవుగమ్మరమ్మని భర్గుఁబ్రాణ
లింగుఁజేసిన గణపాలు లెంకలెంక॥ 1528

కుమ్మరగుండయ్య కథ

తే॥ మఱియుఁ బెనుబెట్టుపురియందు మహితభక్త
పరతఁ దిదునీలకంఠేశు వరగృహమున
కరిగి సేవించి యింటికిఁ దిరిగివచ్చు
త్రోవఁ జీఁకటిలో నొక్క తోయజాక్షి॥ 1529

క॥ తల గడిగి చల్లయెంగిలి
జలములు మైఁజిలుక శర్వ శంకరయనన
ప్పొలఁతి వినివచ్చి తత్పద
జలజంబుల కెరఁగి యాత్మసదనంబునకున్॥ 1530

క॥ పిలుచుక చని యభ్యంగా
దిలలితసత్క్రియలు భక్తిఁదీర్చి యతనిలో
పలియలుక దీర్చి పంపుడు
నలువునఁదనమందిరంబునకుఁ జనుదేరన్॥ 1531

క॥ ఆరీతి సతఁడు తడసిన
వారవధూయుక్తుఁ డగుచు వర్తిల్లుటఁ దా
నారసి తత్పతి పెనిమిటిఁ
జేరంగా నియ్యఁదయ్యెఁ జిట్టాకులకున్॥ 1332

క॥ మానిని లేదిటు రమ్మని
పోసీయక కొంగుఁ బట్టబోవ నలుక లోఁ
బూని తిరునీలకంఠుని
యానసుమీ నన్నుఁ బట్టినన వినియతఁడున్॥ 1533

క॥ ఘననిష్ఠ నాన మీఱక
జనులెఱుఁగక నెనుబదేండ్లు సరిముదిసినచో
ధనదసఖుఁడుజంగమలాం
ఛనుఁడై చనియతనిచేత సత్కృతుఁడగుచున్॥ 1534

ఉ॥ కప్పెరఁ దాచుకుండు మిటఁ గ్రమ్మఱ వచ్చెదనంచు నేఁగి యా
కప్పెర మాయఁజేసి యడుగంగ సతీపతు లర్థినుండుచో
నొప్పుగఁ జూచి కాన కటనో యని భీతి వడంగనంత నా
తిప్పబిడారుజోదు పలుదిక్కులఁ బెట్టుచుఁ బల్కె నీగతిన్॥ 1535

క॥ మాయలు సేసినఁ బోవఁగ
నీయం గప్పెర గ్రహింపరేని యిరువురుఁ
జేయుడు శపథము లేదా
నాయంబునకైన రండు నాబడి ననుడున్॥ 1536

క॥ రమణియు రమణుండును శప
థమునకు నొడఁబడ్డ జనవితతి చూడఁగ గుం
డములో ముంపుడు నెగసిరి
కొమరుంబ్రాయకతోడఁ గోమలిపతియున్॥ 1537

ఉ॥ పమ్మినవేడ్కతో నడుపు భావజవైరి ప్రసన్నుఁడైన శీ
ఘ్రమ్మున ముక్తిముక్తులయి కొంతయుఁ దాసుఁ దదభ్యనుజ్ఞమై
నిమ్మహి నెన్బదేండ్లు సుఖియించి సుదక్ష పాసుఁజేరఁగన్న మా
కుమ్మరగుండయ ప్రభునకుం బరిచర్యలు సేయు భృత్యుఁడన్॥

పూసలనాయనారి కథ

ఉ॥ వేసటలేక శంభుగుడి విక్రమచోడఁడు పైఁడిగట్టు గౌ
రీసహితుం బ్రతిష్ఠ యొనరింపఁ గనుంగొని తాను నట్లనా
యాసత నాత్మగట్టు మదనాంతకు మెచ్చఁగఁ జేసికొన్న యా
పూసలనారినారి పెనుపొందు భటాలికి భృత్యభృత్యుఁడన్॥ 1539

సీ॥ ధరరాజ్య మొల్లక దరుముడి ధరియించి
పదము గూరిన తిరుపాలుబంటఁ
దిరునావకరుశుని కరుణ నీశ్వరు నిర
వెఱఁగి కొచ్చిన చిరుకురిపిబంట
ధర రోహిణియుఁ దాను కృప వడసిన
తిరువూరితిరుమూలదేవుబంట
సతతభక్తార్చనాసక్తచిత్తుం డయి
పరగిన చిరుపులి బంటబంట॥ 1540

తే॥ సడిసనిపి దీనముఖమాడ మృడునిచేతఁ
గొను చిఱుతనయనరి బంట్లకును భటుండఁ
జన్న యిపుడున్న భక్తులచదువు బంట
నింక శివుఁ గొల్వఁగల భక్తు లిండ్లబంట॥ 1541

క॥ ఈలీల భక్తచరితము
లోలిం దిరుపాట లమర నొనరించి వచో
లాలిత్యమొదవ వినుతులు
వాలాయము సేయు నవనవప్రేమమునన్॥ 1542

క॥ అంతంత సాఁగిలంబడి
యెంతయు రతి దండవినతు లెన్నం జేయం
గొంతవడి హస్తములు మ
స్తాంతరమునఁజేర్చి మ్రొక్కు నక్కజ భక్తిన్॥ 1543

వ॥ వెండియు మీదూత మీబంట మీడింగరీఁడ మీబిడ్డమీవన్న మీలెంకవాఁడ మీదంతి మీవాఁడ మీధర్మకవిలె మీదాసానుదాసుండ మీరె దిక్కు దెసయు నైననుఁ గావరే యని యనేకప్రకారంబులం గరుణపుట్ట నిట్లు గొనియాడుచు నంబి నంబికాధవభక్తకదంబంబున భయంబు వేఁడు కొనుచు డాయం జను దెంచునప్పుడు పంచశరహరుండునుం బొంచి పొంచి యతనివెనుక నంతట నరుదెంచుచుండె నాసమయంబున॥

చ॥ తము నభయంబు వేఁడుచు ముదంబున వచ్చెడు నంబిఁ గాంచి నె
య్యము దళుకొత్త నందఱును నాతని గైగొని వెన్క వచ్చు శ్రీ
హిమకరఖండమౌళి కెదురేఁగి నమస్కృతు లాచరింప నా
శమనవిరోధి తచ్చరణసంఘముఁ జూచి కృపార్ద్రచిత్తుఁడై॥ 1545

క॥ అరలేని భక్తియుక్తుఁడు
మిరుమిండనిధృతికి మిగులమెచ్చియపుడయం
దఱుఁగైలాసంబునకును
గుఱుతుగఁగొనిపోయె నంబికుతలములోనన్॥ 1546

క॥ ఎప్పటియట్టుల శివకరు
కవ్వలి నోలాడుచుండ నటు గాచుచుఁ జె
న్నొప్పెడు భక్తి గర్వము
దప్పునో కాదొ బసవదండాధీశా॥ 1547

చ॥ అని మడివాలు మాచవిభుఁ డాదిమభక్తుల సత్కథామిషం
బున బహునీతిరీతులును బుద్ధులుఁ బెద్దగఁ జెప్పి గర్వముం
వెనుకకుఁ ద్రోచి కన్నులకు విందొనరించెడు దివ్యహారముల్
పనివడ వచ్చినట్టి హరభక్తుల కందఱి కిచ్చి మచ్చికన్॥ 1548

క॥ బసవన్న వీడుకొల్పిన
వెసఁబాదాక్రాంతుఁ డగుచు వీడ్కొని సద్భ
క్తసముదయసమేతుండై
యసమానసనోనురాగుఁడగుచుంజనియెన్॥ 1548

క॥ నరనాథుఁడు పురజనులును
హరుఁడీతఁడ తప్ప దనుచు నౌదలఁగరో
త్కరములఁజేర్చుచునరిగిరి
పరగెణమాచయ్య తొంటిభక్తికినిష్ఠన్॥ 1550

క॥ ధరలో మడివాల్మాచయ
చరితము చదివినను విన్న శంకరభక్తి
స్థిరతయు దృష్టాదృష్టో
త్కరవాచాసిద్ధి ముఖ్యకలన వహించున్॥ 1551

మహాస్రగ్ధర :— రసనాగ్రస్థానకృత్యత్పృవిమలశివశాస్త్రస్థితాశేషగోప్యా
ర్థసమిత్యానిష్క్రియాతిప్రచురవచనసంధానసై పుణ్యభాస్వ
ద్బసవాధీశాదినానాప్రమథగణమహాప్రాభవోద్యత్కథాంచ
ద్రసవద్భవ్యప్రబంధగ్రథనవిధిమిషాకాంత్రసిద్ధాంతతంత్రా॥ 1552

క॥ ధర హసనచంద్రి కారుచి
పరికల్పితసకలభక్తబంధుచకోరా
వరశిష్యహృదయకమలా
కరమధ్యవిరస్ఫురాంఘ్రికంజాతయుగా॥ 1553

మా॥ అతులితగుణహారా హారికీర్తిప్రపూరా
శ్రుతిసుతమతవర్తీ శుద్ధవిజ్ఞానమూర్తీ
నుతజనసురభూజా నవ్యకైవల్యబీజా
వ్రతవితతిశరణ్యా వాదిజైత్రాగ్రగణ్యా॥ 1554

గద్య॥ ఇది శ్రీమత్పాలకురికి సోమేశ్వరగురుప్రసాదలబ్ధప్రబంధ నిబంధన
శక్తియుక్త శ్రీపిడుపర్తి బసవనార్యవర్య సత్పుత్ర కులపవిత్ర సోమయ
నామధేయ శివకవిప్రణీతం బైనబసవపురాణంబను మహాప్రబంధం
బునందుఁ జతుర్థాశ్వాసము॥ 1555

పంచమాశ్వాసము

శ్రీరుద్రభద్రపదపం
కేరుహమకరందపానకేలీలోల
స్ఫారాంతరంగమధుకర
సూరిస్తుత పాలకురికిసోమారాధ్యా॥ 1

ఆ॥ దేవ మున్ను మీరు ద్విపదగా వించిన
బసవచరితయేను భవదనుజ్ఞఁ
బద్యహృద్యకావ్యభంగి నానేర్చిన
యట్లు విన్నవింతు నొక్కఁడు మనుఁడ నానాకళాభిఖ్యతన్॥ 2

కిన్నర బ్రహ్మయ్య కథ

మ॥ పురభిద్భక్తిపరాయణుం డఖిలభూభూతానుకంపాశ్రయుం
డురువీరవ్రతనిష్ఠుఁ డప్రకటభక్త్యుద్భాసితుం డుర్వరా
తరుణీనూతనదర్పణం బసంగ నందంబైన పోడూరఁగి
న్నరబ్రహ్మయ్య యనంగ నందంబైన పోడూరఁగి॥ 3

క॥ లోకైకపూజ్యమూర్తియు
లౌకికవర్తనుఁడు విగతలౌల్యశివాచా
రాకరుఁ డఘటితఘటనక
ళాకౌశలుఁడఘవిఘాతలక్షణుఁడగుచున్॥ 4

క॥ కాయకము లనేకంబులు
సేయంగా నేర్చుకతనఁజేసి ధనంబుల్
డాయఁగ నవిజంగమలిం
గాయత్తంబుగను జేయునతఁడహరహమున్॥ 5

వ॥ ఇట్లు నానావిధంబుల నార్జించిన యర్థంబునిరర్థకంబుగాకుండ జంగ
మలింగ సేవాపరాయణుండై యుండి యతం డొక్కనాఁడు॥ 6

ఉ॥ కిన్నెర మేళవించుకొని కిన్నరనారదముఖ్యులంతక
న్న న్నెరవాదినా నతఁడు నాగవిభూషణు మ్రోల మీటుడుం
గిన్నరబ్రహ్మదేవుఁడను కీర్తికి నెక్కఁగఁ జేసి మాదయన్
జిన్నము నొక్కపాతికయు జీవిత మిచ్చు దినంబు నీశుఁడున్॥ 7

చ॥ జనులు నుతింప నిట్లతఁడు శంకరుఁ జేకొని నిత్యజీవికా
ధనమును గాయికార్జిత ముదారతఁ జిక్కకయుండ జంగమా
ర్చనములు నిత్యకృత్యముగ సల్పునెడన్ బసవన్నభక్తివా
సనలు మహాప్రవాహగతి సర్వదిశావలి ముంచి మించినన్॥ 8

తే॥ బసవరాయనిఁ జూడంగ భక్తితోడఁ
జనియెఁ గిన్నరబ్రహ్మయ్య సంభ్రమమున
నతనిరాకయు బసవన్న యంతకన్న
మున్న గనియెను దనలింగమూర్తియందు॥ 9

వ॥ కని యట్లు తనుంగొన వచ్చినకిన్నరన్నకుం గతిపయపదంబు లెదురం
జనుదెంచి పొడఁగాంచి దండప్రణామంబు లాచరించి సముచితో
పచారంబుల సంభావించి యతనికింబాదోదకప్రసాదంబు లిచ్చి భక్తి
సేవించిన సవిశేషంత్త్వానుభవంబునందగిలి యుండె॥ 10

క॥ ఈలలి నిష్టాగోష్ఠిం
గాలము చనుచుండఁగా నొకానొకనాఁడా
ప్రోలం ద్రిపురాసురహరు
నాలయమున కరిగి కిన్నరయ్య కడంకన్॥ 11

వ॥ అద్దేవదేవు గోపురాంతమునం గూర్చున్న సమయంబున॥

చ॥ విటుఁ డొకరుండు పండు గని వేశ్య కొసంగఁగఁ గండ్రకొవ్వునన్
బుటుబుటువైన పెన్గొఱియపోఁతునకున్ వెల యిచ్చి యట్టునన్
వడి ఘటియించి యీడ్చుకొని వచ్చునెడ న్నడువీథిలోపలం
బుటుకునఁ ద్రాడు ద్రెవ్వ నది పోయె శివాలయభూమిలోనికిన్॥ 12

ఉ॥ పోయినఁ బోవనీక యది పోయినపట్టున శంకరాలయం
బాయతిఁ జొచ్చివచ్చు విటు నల్లన కన్గొని కిన్నరయ్య బొ
ప్పా యిటు రాక నిల్వుమిది ప్రాణభయంబునఁ జొచ్చె దేవతా
నాయకు భవ్యమందిరము నాయము గా దిఁక దీనిఁ జంపఁగన్॥ 13

సీ॥ ఇనుమడి వెయ్యైన నిత్తుగా కిఁక దీనిఁ
జంపంగ నియ్య నిశ్చయము వినుము
జడులైన విడువరు శరణన్నఁ గావక;
మృదుభక్తులకు నెట్లు విడువఁ దగును
జరజీవులకు నెల్లఁ జావును నొప్పియుఁ
జర్చించి చూడంగ సరియ కాదె
నీకు దీనినిఁ జంప నేమంటె దీనికి
జచ్చొత్తికాక నీయబల కనుచు॥ 14

తే॥ పట్టి చల మేల నాతోడ వసుధమీఁద
ద్రవ్యమున కెక్కు డగుపదార్థంబు గలదె
యల్పతరమూల్యమైన నీయలికినప్పు
డిత్తు మాడైనఁ గైకొని యేఁగు మనిన. 15

క॥ వెడనవ్వి బొప్పఁ డప్పుడు
జడుఁడై యాకిన్నరయ్యసన్నిధిఁ బలికెన్
గుడిఁజొచ్చిన మడిఁజొచ్చిన
విడుతురె గొఱియలను వెలకువిలిచినవారల్॥ 16

వ॥ అంతకన్నమున్న యక్కాంత యున్న వృత్తాంతంబు నాద్యంతంబుగా
విని యంతరంగంబున సంతాపచింతాక్రాంతయై యున్నయది గావున
వానికట్లనియె॥ 17

చ॥ పడపడ యిల్లు వెళ్ళి విటపంతము డించితె? తోడివారు న
వ్వెద రను సిగ్గులేక నిలువేల్పుల కేర్చిన మేటివంట న
మ్ముదురె ధనాశఁ జేసి కడు ముష్కరులైనను; నెన్ని చూడఁగాఁ
జదుకము వీథులందు వెదఁ జల్లఁగఁ బంపుదు నే ధనావళుల్॥ 18

తే॥ ఇస్సిరో యిట్టి విటభావ మేల నీకు
దుస్సి కట్టుము పనిలేదు దొంతరలకు
మానవతి నొటఁ జాలు నీమన సెఱుంగ
మానమున కూన మగు నిన్ను మానకున్న॥ 19

ఉ॥ రమణులలోన నెన్నఁడు పరాభవ మొందని నాకు నిర్నిమి
త్తమున నవజ్ఞ పుట్టె; మఱి దాని కిఁకం బడ నేల మీరు బే
రమునన యింటివారలకు గ్రాసము పెట్టఁగ నోపు నందు లో
కముల జనంబు లాడుకొనఁగా వినఁగావలెనెం గులంబులోన్॥ 20

ఉ॥ వన్నెయు వాసియుం గలిగి వారవధూటులలోన నెల్ల న
త్యున్నతి మన్న నాకు నొక యొచ్చము వచ్చెను దీని కింక నే
నెన్నఁడు పాచికొందు నలి యెంతయు వందిరి వీనిఁ బిల్వకు
న్నన్నను మెత్తు రందఱును నా సగబాటును బాయు నంతటన్॥ 21

క॥ అని తరఁచే బొప్పి యిప్పుడ
చనుమిఁక నీతోడిపొందు చాలునసుచు న
వ్వనిత నిజంబుగఁ బలికిన
విని వాఁడు వియోగదుఃఖవివశుండగుచున్॥ 22

చ॥ ననుపు దలంచి యిచ్చిన ధనంబు ఘనం బన కంగజాస్త్రవే
దనఁ బరిమాలునో యసిర తప్పును నల్పము నాక యాత్మలోఁ
గనికర మింత లేక యప గ్రహప్కృన దక్క గఁజేసిలే యిసీ!
వనితల నమ్మి సొమ్ము దగవా మగవానికి జాఱవైవఁగన్॥ 23

క॥ వెలయాలిపొందు సత మని
కలకాలము మన్నవారు గలరెధరిత్రిణ
దెలిసియుఁదెలియఁగనీయదు
వలరాయనిమాయయెంత వారికినైనన్॥ 24

క॥ నీవంటిదయాయుక్తుని
నేవెంటను వెదకికొనమె యెన్నండును? మీ
శైవంబగు గుడి చొచ్చిన
జీవం గావంగ నింత చింతింపు మనున్॥ 25

తే॥ తడవు సేసిన లంజె చిత్తమున నొండు
విధము గా నెంచి కోపించు; వేగ నరుగ
వలయు నని కిన్నరయ్య కేల్వడిచి పట్టి
కొన్ని యొఱపులు ధనకాంక్ష గొణిగె విటుఁడు॥ 26

సీ॥ పెద్దెద వెల యనిబిగిచిన నీ పెద్ద యిట్టిదయాపరుం డెచట గలఁడు?
చరజీవులకునెల్లఁ జావునునొప్పియు నొకసమానంబని యుబ్బుమీఱ
యిప్పుడాడినమాటతప్పఁగఁదాల్చునె? మానిసివెల వేయుమాడలైన
నొసఁగియీగొఱియనింపెసఁగంగ విడిపించికొనకమానండికఁ
బొమ్మటన్నఁ 27

తే॥ బోవుచుండఁగ నోరోరి పోకు మనుచు
వెలయుమాడలు దెప్పించి వేగ యిచ్చి
యింక బొంకిప నేఁబోవనియ్య సుమ్ము
విడుతు నచ్చొత్తి యిప్పుడు వృషభ మనగఁ॥ 28

తరల॥ అనుడు బొప్పఁడు నవ్వు దప్పని కాత్మ నొప్పి ధనంబు గొ
బ్బినను గైకొని లంజెయింటికిఁ బోయిపోయి తలంచె ని
ట్లనుచు నిష్కము లెన్ని యిచ్చిన నంగనామణి వేఁటఁ దే
వనుచు రోసిఁ దోడిపల్లవు లందఱున్న దను నవ్వరే॥ 29

తే॥ వేఱె యొకవేఁట గ్రక్కున పిలచికొనుచు
గాని లంజయింటికిఁ బోనటంచు
మరలి మఱియంతకన్నను మంచిగొఱియఁ
గొనుచుఁ జనియెను వేద్కలు గొనలుసాగ॥ 30

ఉ॥ ఓమదిరాక్షి యోలలన యోగజగామిని యోలతాంగి నీ
కేమిటి కింత వంత ధన మిచ్చెదఁ దెచ్చెద గొఱ్ఱెమందలం
బ్రేమముతోడ వేల్పులకుఁ బెట్టుము గట్టుము బట్టుపుట్టముల్
భామలు మెచ్చ వెచ్చ మిడి పండువ దండిగఁజేయు మీవునున్। 31

వ॥ అని యిట్లు వాఁడు తన్నుఁబాయలేక ధనదానప్రధానంబుగాఁ బలికిన
విని యమ్మత్తకాశిని విత్తదత్తచిత్తయై యత్తఱిన్ మెత్తంబడక బొప్ప
నిందవృక చూచి యిట్లనియె॥ 32

క॥ వేల్పులకు నిన్నగొఱియలఁ
గోల్పడి వచ్చితివినిన్ను గూడకయున్నన్
దల్పడ నాడుదురు జనుల్
వేల్పులు మాకడ్డివెట్టి వెఱతురుమిగులన్॥ 33

క॥ నెమ్మది నాఁతోగూడి సు
ఖమ్మున నీకుండ మనసుగల దేనియు నీ
వమ్మినయాగొఱ్ఱియక్
క్రమ్మనఁ గొనిరమ్ము పొమ్ము గ్రమ్మఱననుడున్॥ 34

క॥ కామాంధుఁడు గావున మీఁ
దేమియుఁ దలపోసి చూడ నెఱుఁగక వేశ్యా
వ్యామోహముఁ దల కెక్కఁగ
దీమసమునఁ బోయె గొఱియఁ దెచ్చెద ననుచున్॥ 35

తే॥ ఇట్లు చని వాఁడు త్రిపురాంతకేశు నగరు
సొచ్చి కిన్నరబ్రహ్మయ్య చూడచూడ
గొఱియఁ బట్టంగఁ బోవుడుఁ గుపితుఁ డగుచుఁ
బలికె నాయయ్య యిట్లని ప్రస్ఫుటముగ॥ 36

ఉ॥ పట్టుకు పట్టు కింక వృషభం బది; మాడలు చెల్లినప్పుడే
పెట్టితి లింగముద్ర యదె; బీరము పెంపునఁ బట్టి తేనియుం
గొట్టుదు నీశిరంబు ధరఁ గూలఁగ మాబసవన్న యాన చే
పట్టులఁ గాచు టెల్ల శివభక్తులకుం బిరుదంబు గావునన్॥ [నలుగు

తే॥ బొప్ప! చప్పుడు సేయకపొమ్ము బ్రతుక
వలతువేనియు ననవినివాఁడు
పెఱికెఁ; బెఱుకుడు సేయకపొమ్ము బ్రతుక
తల దునిసి పశుపతిగుడి వెలువడి పడ॥ 38

సీ॥ ఆడి తప్పినవాని యల్లకాయము గుడి
యందుండ రాదని యుప్పు దట్టె
తివియించి యగడతఁ ద్రెళ్ళించెఁ బోరుబు
చోద్య మందుచుఁ దారు చూచుచుండ
నంతంత బొప్పని యాప్తులు మిత్రు లా
ద్యంతముల్ విని మఱి యవనిపతికి
మొర పెట్టికొనిఁ బోయి మ్రొక్కి ముందర నిల్చి
చెప్పి రిట్లని తమ తప్పు దాఁచి 39

తే॥ చిత్తగింపుము దేవ మాచిన్నవాఁడు
గొఱియ పోవుటఁ ద్రిపురారిగుడికి నరిగి
పట్టఁ బోయినఁ దలతెగఁ గొట్టెఁ గిన్న
రయ్య యనునొకశివభక్తుఁ డచటి నుండి॥ 39

క॥ శక్తిగల శంభుభక్తుల
శక్తుల బురజనుల నిట్లు చంపిన నిఁక నే
యుక్తిం గననేర్తుము పురి
భక్తుల, మననిమ్ము మమ్ముఁ బంపు మెట్టైనన్॥ 40

చ॥ అనవుడు బిజ్జలుండు బసవన్నఁ గనుంగొని కోపవహ్ని చేఁ
గనలుచుఁ బల్కె మీకు మఱి కర్తలు లేరని తప్పులేని భూ
జనములఁ జంపఁ జన్నె పురసంహరు భక్తులు విస్ఫురద్దయా
ధను లని పెందు మింత టుచితాపులు లేరు ధరాతలంబునన్॥ 41

క॥ అనరాదుగాని గొఱియల
పని మీకుంగలదెయూరఁ బ్రజలకుమీచే
మనుగడలు పాసెమీవ
ర్తనములు తొల్లిటివి యనుచితంబులుగావే॥ 42

క॥ బాలుంజంపుజ శ్రీకరుఁ
గాలందన్నుటయు మాంసఖండములిడుటల్
జాలఁగారువ్వుట కులములు
గోలుపడుటతండ్రి శిరముగొట్టుటమఱియున్॥ 43

తే॥ తన్వి నిచ్చుట మొదలుగాఁ దమరి దొరల
వైన ధర్మంబు లందురు నెదిరిదొరల
వపు దధర్మంబు లండ్రు మీయాగడములు
వసుధ నేలంగ మా కింక వశముగాదు॥ 44

వ॥ కావున మీకొలంది గొడ్డుతనంబున బిడ్డలం బంపెడువార లీరాజ్య
మంతయు నింతనుండి మీర యేలుండన విని బిజ్జలునకు బసవన్న
యిట్లనియె॥ 45

మ॥ ధర్మమార్గము శంభుభక్తులు తప్ప రెప్పుడు విన్మ దు
ష్కర్మశీలుఁడువోలె భావన గాన కూరక పల్కఁగా
ధర్మవే యవుగాము లారయ దండనాథులఁ బంపుమా
నిర్మలాత్ముఁడు కిన్నరయ్య యనీతిఁ జంపఁగ బాలుఁడే॥ 46

తే॥ వినవలయు నెవ్వ రేమి చెప్పినను మొదల
నదియు నిజ మన కవ్వల నరయవలయుఁ
గాక 'యెద్దీనె నన గాటఁగట్టు' మన్న
కరణిఁ బలికినఁ గార్యంబు గాన నగునె?॥ 47

క॥ అని విని బిజ్జలుఁ డౌఁగా
కని తనమంత్రులను బిలిచి యోగాములు చ
య్యనఁ గనిరండని పనిచినఁ
జని రాత్రిపురాలిగుడికి జగపతిమంత్రుల్॥ 48

మ॥ చని యమ్మంత్రులు గాంచి రెంతయును బస్తారోరుభూభాగమం
డనభూతోన్నతగోపురాంతరలసన్నానామణిట్టిమా
వనివిస్తారవితర్దికాంచనలీవాస్తవ్యునిం గిన్నర
య్యను రుద్రాంఘ్రిసరోజభక్తుని గాతాహంకారు నిర్నిద్రునిన్॥ 49

క॥ కన్నంతన మ్రొక్కుచు వా
కిన్నరబ్రహ్మయ్యఁ జేరి కృపఁగనిమఱిభూ
భృన్నిజమంత్రులు పలికిరి 50
యిన్నాయిదియేమి హింస యర్హ మెనీకున్॥

వ॥ మఱియు రాగదోషంబులు నాత్మ నేవెంట నంటని నీవంటి గెంటులేని

ముక్కంటిభక్తుఁడు సంసారిసరిచేసి హింసకుం జొడంగునే యిట్టి వట్టిసడి నీకెట్లు వాటిల్లె నదియునుంగాక లోకనిందితంబయి నటవిట మనీషా ప్రసంగంబునకుం గల దది యట్లుండనిమ్ము మమ్ము బిజ్జలుం నది గాన మారాజన్యున కేమని విన్నవింతు మన సన్నరపతిమంత్రు లకుఁ గిన్నరన్న యిట్లనియె॥ 51

ఉ॥ బూటక మేటికిఁ విను॑డు బొప్పఁడు నీపురవీధిలోపలం
ద్రాటను గొట్టె నీడ్చికొని తాఁజనుచో విదనాడి చంద్రమో
జూటునిమందిరాంతరముఁ జొచ్చెను జొచ్చుట గాంచి వాఁడు న
ప్పాటన చొచ్చి పట్టఁ గని పల్కెతి నిట్లని యేను వానితోన్॥ 52

క॥ గుడి సొచ్చె నింకఁ జంపక
విడుపుము గాదేని దీనివెలఁ జ్ఎపిన
న్మడిముమ్మడైన నిత్తున
నుడు వాఁడిట్లనియెనన్నునుం గనుఁగొనుచున్॥ 53

క॥ నే యిచ్చియైన దీనిని
నీయన విడిపించుఁగాని యిఁకఁ జంపంగా
నీయఁ దనితలఁచి మాడలు
వేయిమ్మన నిడితి జనులు విస్మయమందన్॥ 54

ఉ॥ అత్తఱి వానితోడ నిటులంటి, ననుంబడి వచ్చి యాత్మలోఁ
నిత్తునటంచు; నెంచ కిదె యిప్పుడు దీనికి లింగలాంఛనం
బొత్తుదునన్న నప్పటికి నొప్పి పదంపడి వచ్చి యాత్మలోఁ
దత్తరపాటుతోడ శివధామములోపలి గొట్టెఁ బట్టుడున్॥ 55

ఉ॥ పట్టుకుమన్న వాఁడు తనపై నొర దూసిన వానిమస్తకం
బట్టకుఁ బాయఁ గొట్టితి యథార్థము; తప్పు దలంపుఁ దేరిదో
యిట్టుల నౌట కింతటికి నీత్రిపురారియ సాక్షి యెవ్వరిం
బట్టిన దృష్ట మేర్పడఁగఁ బల్కఁగఁజేయుదు నీయుమేశునిన్॥ 56

సీ॥ అన విని మంత్రులు నాశ్చర్యమును బొంది
చని మహీపతికిఁ జెప్పిన నతండు
నద్ధిర బత్తుండు విద్దె లాడెడుఁగాక
విందు మే మున్నిట్టి వేడబములు
బత్తుండు త్రిపురారిఁ బలికింతు నను చెల్లఁ
గపటమో నిక్కమో కానవలయు
నని బిజ్జలుఁడు సర్వజనసమేతంబుగాఁ
జనుదెంచె నా శివస్థానమునకు॥ 57

తే॥ బసవఁ డప్పుడ కిన్నరబ్రహ్మశౌరిఁ
గాంచి తత్పాదకమలయుగ్మంబుమీఁదఁ
బడి కడిందిగ లేచి సద్భక్తియుక్తుఁ
డగుచు నపుడు నాయయ్య నిట్లభినుతించె॥ 58

సీ॥ శృంగారములకిలు శివుచేతికరవాలు
మంగళంబులమన్కి మానమునికి
విజయంబుత్రుళ్లు వివేకసంపద పెల్లు
నీచగుణముజేత నిష్ఠయూఁత
సత్యంబుబాతి యాస్థానంబుజోతి ది
వ్యతరోజు ప్రత్యయావళులరాజు
యోగంబుమనుగని రాగంబుఖనియు నా
గమములతల్లి హర్షములవెల్లి॥ 59

తే॥ పరమశాంతతత్ప్రోగు సద్భక్తిబాగు
దాంతిపెంపు ప్రతాపవిశ్రాంతిసొంపు
కేవలుండె తలంపఁగాఁ గిన్నరయ్య
యవని నని సూక్తులను బసవన్న యనుచు॥ 60

వ॥ ఇట్లు కీర్తించుచుండునప్పు డప్పురశాసనుగోపురంబుకడ నాపురంబునం
గల సకలజనంబులు పురోహితామాత్యభృత్యసామంత సీమంతినీజనం

ఖులును జనపతిసమేతులై యందఱు నందంద సుందదింపుచు నయ్యిందు
శేఖరు నెలుంగు వినంగలవార లై యుండి రటమున్న నగ్గుడితమ్మడి
వడుగు కుంచెకోల దొలంగించి తానునుం బొడనూప నోడి యేడ
కేనియుం జనియె నాసమయంబున॥ 61

ఉ॥ సన్నపునవ్వు వెన్నెలపసం దొసరంగ మెలంగి లీనమై
కన్నర విచ్చి శంకరునిగా మది దిక్కున దృష్టిఁ జొన్పుడుం
గిన్నరబ్రహ్మశౌరికి నకిల్బిషమూర్తికి రెండుతల్పులుం
బన్నగరాజకంకణుడు పాయఁగఁజేసెను భక్త్యధీనుఁడై॥ 62

తే॥ చెప్పవిందుము తొల్లిదాసికినిశివుఁడునేఁడు
తెఱచెదఁల్పునునాఁగనందఱము
కిన్నరన్నకతంబునఁగన్నులారఁ
గంటిమిఁకశివుఁబలికింపఁ గలఁడితండు॥ 63

వ॥ అని యిట్లు చూపఱులభినుతింప సభపున కభిముఖుండై హర్షంబుతో
నిట్లనియె॥ 64

సీ॥ మనసిజక్రీడాంతమునఁ జెయి పైవైచి వనితపాలిండ్లు నీవని తలంచి
పిలచిననోడకంబిక ప్రియంబునుబొందఁ బ్రతిశబ్దమొసఁగిన పార్వతీశ
దాసమయ్యచనువాదసమయమునఁజీమలోపలఁ బలికిన గోపవాహ
బాపూరిబ్రహ్మయ్యభక్తినిష్ఠకుమెచ్చి జొన్నలనిలిచి యోయన్న యభవ॥

తే॥ పలుకవేనేడునాబారిబాతితన్న
పగిదిహస్తంబుశస్త్రంబుపరుజులోన
గీలుకొనఁజేసియఖిలభక్తాలిఁద్రోచి
హరునిసమ్ముఖమునగిన్న రయ్యనిలిచి॥ 66

క॥ తారధ్వనితో నోఁత్రిపు
రారీ యని పిల్చుటయు మహాశైలవ్య
త్యారవములొనరననోయని
తారకసంహరుఁడు పలికెఁ దత్సమయమునన్॥ 67

ఉ॥ ఆపరమేశు ఘోషము మహాప్రళయప్రతిఘూర్ణితార్ణవో
ద్దీపితభూమిభృత్కృతిగతిం గడుఁ బ్రేవ్వక మ్రోయ లింగని
ష్ఠాపరతంత్రభక్తజనఘోషమె దక్కఁగఁ జారు లెల్ల మూ
ర్ఛాపరిభూతులై రఖిలసత్త్వసమాజము తోడఁ గూడఁగన్॥ 68

వ॥ వెండియు॥ 69

చ॥ ధరణి వడంకెఁ గ్రుంకె హిమధాముఁడు వారిధు లింకె నష్టది
క్కరు లటు మ్రొగ్గు మ్రగ్గె నహికచ్ఛపరాజము మేను స్రగ్గె నం
బర మిల వ్రాలెఁ జాల నుడుపంక్తులు వాయుపు దూలె నగ్నివి
స్ఫురణము మానె వ్రీలె బలసూదనలోకముఖోర్ధ్వలోకముల్॥ 70

వ॥ మఱియు నంబుజసంభవుండు దలకింపఁగంజనేత్రుండు శంకించెనప్పా
టను నెఱుంగక పళ్ళెల్లలాటుభక్తకోటు లాటలం గాలంబు లొక్కా
గతిం గడుపుచుండ నయ్యహిభూషణుఘోషంబు మ్రోయందొడంగి
యేదహోరాత్రంబు లయ్యె నించు కేనియుం గొంచెంబుగాక లోక
భీకరం బగుచున్న నాదంబు భూజనోపకారార్థంబుగా మాన్పందలంచి
బసవన్న కిన్నరబ్రహ్మయ్యె నిట్లని స్తుతించె॥ 71

సీ॥ సజ్జనశృంగార సత్త్వైకవిస్తార భూతసంస్తుతివార దుష్టదూర
సిఖిలోపకార వినిర్జితాహంకార శంకరాకార నిశ్శంకసార
కారుణ్యపూర యకల్మషాత్మశరీర మంగళాకార సన్మహిమహార
జగదేకవీర విశ్వనుతసాధాచార సుగుణవిస్తార యశోవిహార॥ 72

తే॥ భక్తమందారపరిహృతభవవికార
యంచితాంబుధి గంభీరయత్న్యుదార
రాజధరభక్తసహకార రాజకీర
గతమనోజవికార సంగవిహార॥ 73

వ॥ ఇట్లు వినుతించి పంచముఖభవార్భటిసందర్భంబు శీఘ్రంబుమాన్పవే
యనవుడుఁ గిన్నరయ్య॥ 74

క॥ బసవనిచే మ్రోయుచు దర
హసితసికసితాస్యుఁడగుచు నట్టిట్టనకా
కుసుమశరహరుని గన్గొని
మసలక హోయన్నమాత్రమానెరవంబుల॥ 75

క॥ తొల్లింటికంటె కటకము
నల్లదొ యన నుల్లసిల్లె నరనాథునకుల
దల్లడముడిగెల లోకము
లెల్లను మున్నిట్టులట్లయెలమివహించెల॥ 76

వ॥ అప్పుడు॥ 77

క. సుప్రజ్ఞుఁడు కిన్నరబ్ర
హ్మప్రభునకు బిజ్జలుఁడు మహిం జాఁగిలి దం
డప్రణుతిఁజేసిలేచి య
తిప్రియమతి నిట్లు సన్నుతింపఁ దొడంగెల॥ 78

సీ॥ నీయాజ్ఞఁదల మోచి నీలకంఠుఁడు పల్కె
మన్నఁ బల్కెను వలదన్న నుడిగె
లోకము లల్లకల్లోలముల్ చేసియు
నిలిపితి మఱియును నిమిషమాత్ర
నీ మహత్త్వ మెఱుంగ నీరజాసనముఖ్యు
లంతవారికి నగమ్యం బనంగ
నజ్ఞాతులము సమస్తాపరాధులము మే
మే మెఱుంగుదుమయ్య మీమహత్త్వ 79

తే॥ మరయ లోకంబులకు నెల్ల హర్త వీవ
భర్తవును నీవ తలపంగఁ గర్త వీవ
కావునను మమ్ము నీకటాక్షమునఁ గాచి
యభయదానంబు కృపసేయుమయ్య ఱియ్య॥ 80

తే॥ మాకు వసనేల బ్రహ్మాదిమర్త్యకోట్ల
కును దలంపంగ నీవె దిక్కును దెసయును
నగుట గంటిమి మము నీట నద్దుపాల
నద్దు మఱి యన్య మెఱుఁగని యార్తజనుల॥ 81

చ॥ అను మనుజేశ్వరుండు వినయంబు నయంబును భక్తి యుక్తియు
బెనఁగొనఁ గిన్నరయ్య మదిఁ బ్రీతి వహింప నుతించి వెండి మ్రొ
క్కనఁ గనియల్ల నవ్వి శివశంకరులం గని భీతి నొందుచుఁ
మనుమని వీడుకొల్పి నరనాథుఁడు నేఁగె ప్రజాసనాథుఁడై॥ 82

క॥ నరపతియు నరులు గని య
చ్చెరువొందఁ బొప్పవిని సజీవితుఁగాఁజే
సి రఖిలభక్తులు బసవం
దరుదారఁగ నంద కిన్నరయ్యయునడిగెఁ॥ 83

క॥ మున్నింటికంటె శివభ
క్త్యున్నతుఁడై కిన్నరయ్య యుండె ధరిత్రిం
బన్నుగ నతనిచరిత్రము
విన్నంజదివిననుసఘమువిడ్కొను మఱియుఁ॥ 84

చ॥ అభినుతకీర్తి జంగమసమాహితనిష్ఠుడుఁ లింగసంగతా
నుభవుఁడు సాద్భుతవ్రతుఁ డను త్రిశుభకర్మసంచయుం
డభయుఁ డపాకృతాఘుఁడు మహాత్ముఁడు నాఁగలకేతబ్రహ్మయ
ప్రభుఁడు పొగడ్తకెక్కను ధరాతలిలో సమధర్మలోషుఁడై॥ 85

కలకేతబ్రహ్మయ్య కథ

క॥ లింగాభిమానయుక్తుఁడు
సంగతజంగముల సత్ప్రసాదానుభవుం
డంగీకృతలింగైక్యుఁడ
భంగుఁడు సద్యోవిముక్తివధపథికుండన్॥ 86

క॥ మొగి దక్షుని తలకొమ్మనఁ
దగి సకలతఁదగరుకొమ్ము దానరహరి పెం
పగు కంకాళములీలం
జిగిబిగువులుమిగులఁగలుగు చేవగుగుడియున్॥ 87

క॥ రెండుకరంబుల మెఱచుయు
నుండం గలకేతవేషయుక్తుం డగుచున్
ఖండశశిధరుని భక్తుల
యిండులకనుదినమునరుగు నిట్లుపలుకుచున్॥ 88

సీ॥ పరసమయావలిఁ బడిదాఁకఁగల రుద్రు
నిటలాగ్నితగరు ముంగిటికి వచ్చె
నన్యమతాబ్దంబు నిలిపి పెరికిపెట్టఁ
గలవీరభద్రదిగ్దంతి వచ్చె
నిమ్మహితలిఁగల యెల్లభక్తులయిండ్ల
విందైననిజకలి పీఁక వచ్చె
నలరుమహాప్రమథుల ముద్దు చనుదెంచె
దుగళవ్వ ముద్దుపుత్రుండు వచ్చె॥ 89

తే॥ సంగళవ్వానుజుండు డాయంగ వచ్చె
నమ్మలా రక్కలా రని హర్ష మెసఁగఁ
బలికి నగియించి దిన మిర్స గొలిచి తెచ్చి
భక్తకోట్లకుఁ దృప్తిఁ దప్పక యొనర్చు॥ 90

వ॥ ఇట్లనవరతజంగమలింగసేవాయత్తచిత్తుండై యుండునెడ॥ 91

క॥ ఒకశివభక్తుం డతఁడు
న్నకడకు నేతెంచె దవ్వు నడచి మిగుల డ
స్సి కళేబరంబు గ్రుస్సి ప
దకమలములు బ్రవ్సి దీనదశ దోఁపంగన్॥ 92

తే॥ ఇట్లు చనుదేరఁ బని సీకు నేమి గలిగె
ననుచుఁ గల కేతబ్రహ్మయ్య యడుగుటయును
భక్తుఁడును దనరాక యేర్పడఁగ జెప్పఁ
దలఁచి బ్రహ్మయ్య విను మని పలికె నిట్లు॥ 93

ఉ॥ నంబికి శంకరుం డనుదినంబును మేల్బడి నెట్లు నట్ల ని
త్యంబును గిన్నరయ్యకుఁ బురారి దయం బడి వెట్టునంచు లో
కంబులవారు చెప్పికొనఁగా విని యాయనఁ గాంచి నాఁడు తే
మిం బడి మార్చికొందు నని మేకొని వచ్చితిఁ బ్రోవ నొచ్చితిన్॥ 94

క॥ ఆమేటిఁ గన్న యంతకు
నామదిఁ గల తృష్ణ చెదదు నా కతని మఠం
బేమెయినుండును దూరం
బేమాత్రముగలదు చెప్పవేయననతఁడున్॥ 95

తే॥ ఇదియు నొకదొడ్డగాఁ జేసి యిచట నతని
నేల చెప్పెద వుడుగు చేకూలికాని
కూలివాంఛకు రాసిఁ జేకొనఁగ నొరుల
కొసఁగ వశమగుఁ గాదని పొసఁగ వినవె॥ 96

క॥ అంగజమర్దను ధనవాం
ఛం గొలిచి ఫలంబు వడసి సరిచేసుకు పో
వం గలవారికిఁ గలుగునె
లింగనిరంతరసుఖంబు లేశం బైనన్॥ 97

తే॥ ఫలము లాసించి కొనుచు నేభక్తుఁ డభవు
పదవులు గిదవులును నిత్యపక్ష నేమి
కరముల్పొంతి మహేశు నిష్కామనిష్ఠఁ
గొలువ నేర్చిన లింవసంగులకు నెందు॥ 98

వ॥ కావున నీవు ధనంబునకై ఘనంబయిన యాయాసంబు నంది యంతద
వ్వరుగనేల నీకు నెంతధనంబువలయు నంతయునిత్తు నెత్తుకొనిపొమ్మని
తనచేతిగుదియగంటతోడఁ ధాకించినఁ గనకంబు థాతె. 99

ఉ. తంగెడుపువ్వు లేర్చి వసుధాస్థలి రాశిగఁ బోసినట్లు చూ
డం గర మొప్పు నప్పసిండి దగ్గఱి భక్తుఁడు గట్టికొన్న చే
లం గడు నర్థిఁ గట్టి తనలావున కగ్గల మైన మోపు మో
వంగ వశంబు గాక బసవప్రభువాకిట మోపు డింపుచున్. 100

సీ. బసవనిఁజేరంగ వెసఁజనితనపోయి వచ్చుటాదిగఁబూస గ్రుచ్చునట్లు
కడువేగమునఁజెప్పికలకేతబ్రహ్మయ్యయొసంగినయర్థముకొనొక్కనికిని
మోపంగవశముగాదీవొక్క పరిచారు ననుపుమన్న నుబసవన్న చోద్య
మందుచు భక్తమహత్త్వమిట్టిదికదా యేమనవచ్చువా రెట్టులున్న

ఆ. ఘనతరంబు నైన కలకేతవిద్యల
యయ్యయావి దలఁప నమరధేను
భూజ భూధర ప్రభూతచింతారత్న
రాజి కెల్ల మిగులఁ దేజరిల్లె. 102

క. అతఁడెంతఘనుఁడొ గాకు
న్నతలీన్ మనకిన్నరయ్య నడకకదమగా
మతిఁ దలఁచి పలుకవశమే
యితరులకునతండసంగమేశుఁడుదలఁపన్॥ 103

వ॥ అని నిశ్చయించి యా కలకేతబ్రహ్మయ్యఁ గనుంగొను వేడ్క మదిం

బెనఁగొనుచుండ భక్తుసర్గంబు మోవంగల పరిచరునిఁ బిల్చి కిన్నర
బ్రహ్మయ్యద్వితీయుండైన బసవం డామహాత్మునిం గనుంగొని॥

క॥ గ్రక్కునధరణిఁగిలఁబడి
మ్రొక్కి కరాంబుజయుగంబుమోడ్చిశిరముపై
నెక్కొలిపిఁ బ్రస్తుతింపఁగ
నక్కలకేతయ్యఁగాంచి యపు డిట్లనియెన్॥ 105

సీ॥ బసవ మాకిన్నర బ్రహ్మయ్యఁ బోలంగఁ
గలరె భక్తులు ధరావలయమందు
నొదయనంబికిఁ బొల్లి బడివెట్టు శివుఁ డిప్డు
బడివెట్టుఁ గిన్నరబ్రహ్మయకును
బడి గొనుటయు హరుఁ బలికించుటయు వారి
కోరికయో గాక మారవైరి
ముట్టంగఁ గొలుచుట కట్టుండ వలయునో
వట్టిమాటలవారి కెట్లు దెలియుఁ॥ 106

తే॥ గటగటా నిష్ఫలంబుగాఁ గాలగళుని
నింతకాలంబు గొలిచియు నేము ప్రేమ
నొక్కపాతికయును గన నెక్కమైతి
మరయ భవుఁడీ నెఱుఁగునె దన్నడుగకున్న॥ 107

క॥ ఇట్లు శివపూజచే నం
బట్లుగఁ గావించి ఫలము నార్జింపంగా
నెట్లగుమాబోంట్లకుఁ బలు
పాట్లంబడికుందిధబ్బు పద యఁగగునటన్॥ 108

సీ॥ పున్నెంబుమాలిన పొదవల మే మెల్ల
నెన్నిక కుండంగ నేమిఫలము
బసవ మాకిన్నరబ్రహ్మయ్య హరుఁ బలి
కించినాఁ డనియునుఁ బంచవదను
గిరి కేఁగి మరల నీక్షితి కేఁగుదెంచినాఁ
డనియునుఁ జూడంగ నవనిఁ గలుగు
వారెల్ల వత్తురు వ్యయమున కర్థంబు
చాలునో చాలదో చాలకున్నఁ 109

తే॥ గిన్నరయ్యకుఁ జెప్పి యిట్లున్న భంగిఁ
దోలిపంపు మిటకు వేనవేలు బండ్లు
మనసిజారియొసఁగు ధనమునకుఁ దోడు
కొంత ధన మిచ్చినను మాకుఁ గొఱఁతలేదు॥ 110

క॥ శంకర దాసయ్యకనుఁగు
లెంకలకును మాకుధనము లేదని మదిలో
శంకింపవలదు బండ్లం
గొంకక పుత్తెమ్ము పొమ్ము గోమిల సంఖ్యల్॥ 111

క॥ జలిబిలి కాయకములచే
నలవడ నార్జించి పాఁతినట్టి ధనంబుల్
కొలఁదికొకయింత గలదని
కలకేతవిభుండు పదడు కరమునఁబట్టెఁ॥ 112

వ॥ పట్టినమాత్రంబునఁ బదడు మెఱుఁగుబంగారంబై కనుపట్టుడు విస్మ
యంబంది బసవన్నయుం గిన్నరయ్యయు సంభ్రమంబునం గుంభిని
మీఁదంబడి మ్రొక్కి లేవకున్నం గని కలకేతబ్రహ్మయ్యయు॥ 113

ఉ॥ హెచ్చిన ప్రేమతోడ బసవేశుని గిన్నరబ్రహ్మదేవునిం
గ్రుచ్చియుఁ గౌఁగిలించుకొని కూర్మి చెలంగఁగఁ గిన్నరయ్యకుం
సచ్చిలఖండలైంగికుల సద్గతివర్తిల్లు కేలు చూపుడుం
జెచ్చెర వెండియు న్నతులు చేసిన నిర్వుర గారవింపుచున్॥ 114

తే॥ అపుడు కలకేతబ్రహ్మయ్య యాత్మమంది
రమున బసవన్న కిన్నర బ్రహ్మవిభుల
శంభుపూజలు సేయించి సముచితోప
చారములఁ దేల్చి వీడ్కొల్పఁ జనిరివారు॥ 115

క॥ భువి నెప్పటట్లు కలకే
తవిభుఁడు మను చుండె భక్తితత్పరుఁడై త
త్సవిశేషమహిమవిన్నఁ జ
దివినజనులుముక్తులౌటదెల్లము మిఱియున్॥ 116

మోళిగమారయ్య కథ

మ॥ నగజాధీశ్వరభక్తభక్తి పరిపూర్ణస్వాంతుఁ డత్యంతశు
ద్ధగుణాధారుఁడు నిష్ప్రపంచమతి తత్త్వజ్ఞాని యంతస్సప
త్నగుణోన్మూలనశాలి విక్రమధురీణప్రజ్ఞుఁడై యొప్పు మో
ళిగమారయ్య సదింధనాహరణ కేళీలోలచేతస్కుఁడై॥ 117

తే॥ అతని లింగైక్యనిష్ఠయు నతనిజంగ
మార్చనారంభరీతియు నతనికాంతి
యంత యింతని చెప్పంగ నలవిగాదు
భూమిఁ జూడంగఁ బ్రచ్ఛన్నరుద్రుఁ డతఁడు॥ 118

సీ॥ అనయంబు నతులఘోరాటవులకు నేఁగి
మోపెఁడు కట్టెలు మోచితెచ్చి
యంగడి విక్రయం బార్చి నిత్యంబును
జంగమారాధనల్ సలుపుచుండు
రసరసాయనములు బసవన్న నగరున
నానర భుజించియు నొక్కదినము
ఒకపూఁట జంగమయూథంబు మోళిగ
మారయ్య మహనీయమందిరమున॥ 119

ఆ॥ నారగించి రతఁడు నభవుభక్తివిభూతి
బెగడువడక యట్లు వెట్టుచుండ;
నొక్కనాఁడు బసవఁ డున్న చోటికిఁ జని
యెలమి జంగమంబు లిట్టు లనిరి॥ 120

ఆ॥ బసవ నీగృహంబు రసరసాయనములు
నతని నగరిఁ గాఁచు నంబలికిని
సాటిగావు; మాకు జంగమార్చకు లట్టి
వారు గలరె యెందు వసుధలోన॥ 121

క॥ వినుమొకతూమెఁడు దొరకెడుఁ
దనకాయకమంత భక్తతతులకు సంతు
ష్టినిఁజేయు నెంతచిత్రము
వినియున్మన్నెఱుగమనిన విని బసవుండున్॥ 122

వ॥ ఆటకుం జన సలితకుమున్నే తత్కాంత ధరణాత్రి గావించిన యడు
గుల కర్ఘ్యపాద్యంబులు దెచ్చినం బుచ్చుకొనక యచ్చటం దామసించిన
మచ్చంబు వట్టి తన్నోరు లెఱుంగుదురోయని గ్రక్కున శివార్చన
స్థలంబునం గూర్చుండి॥ 123

క॥ అమ్మమ్మ రమ్మ మాలిం
గమ్మాఁగొనియున్నవాఁడు గక్కునలెమ్మా
తెమ్మా వడ్డించి పదా
ర్థమ్మని శివపూజ వేగిరమె దీర్పంగన్॥ 124

తే॥ ఇట్లు విడియుట భక్తురా లెఱుంగకుండ
నడచి యమ్మకు శరణార్తి యాచరించి
సదమలాత్మీయలింగప్రసాద భోగ
మర్థిఁగావించియును బలకాంగుఁ డగుచు॥ 125

సీ॥ నిఱుపేదవాఁడు పెన్నిధిఁ గన్నలాగునఁ
గన్నుల హర్షాశ్రుకణము లురల
నేఁడుగా భవరోగనివహౌషధం బబ్బె
నేఁడుగా నాభక్తినిష్ఠ పండె
నేఁడుగా నాయింట నిల్చెఁ గల్పకుజంబు
నేఁడుగా ముక్తిసన్నిహిత మగుట
ఈభక్తనివహ మంతితగ నంతట
దోషంబులెల్ల నిర్ధూతములగు॥ 126

తే॥ నితఁడు చరియించు సీమలోఁ దిరుగు
జంతుసంతతిభాగ్య మింతింత గాదు
ఇతనిగృహధూళి నొసల నొక్కింత యుంట
వేయునేల నతనిభక్తి శృద్ధిబొందు॥ 127

ఉ॥ ఈతనిమందిరంబున మహేశ్వరుఁ బూన్చి భుజించెనేనియుం
బాతకకోటులన్నియును భస్మములౌ నటు లబ్బకుండినన్॥
భూతములైనఁ దద్భవనభూరిసరోంబువు లానఁ గల్గియు
ద్ధూతములై చనున్ బహుళదుర్భవసంగతపాతకావళుల్॥ 128

వ॥ అని యిట్లు బసవఁడు మోళిగమారయ్యమహత్త్వంబు మనంబునం దలపోసి యాహ్లాదించుచుం జనియె నంత మధ్యాహ్నం బగుటయు లింగధ్యాననిరంతరుండై యట మారయ్యయు॥ 129

శా॥ కాలాతిక్రమణం బొకానొకయెడన్ గాకుండ లింగార్చన
ల్లీలం దీరిచి జంగమావళికి నోలిం దృప్తిఁ గావించుటల్
వాలాయం బగుటం దదర్చనవిధిన్ వర్తిల్ల నెల్లప్పుడుం
బోలెం గట్టెలు గొంచు నాత్మనిలయంబులం జేరఁగా వచ్చుచున్॥

తే॥ అతనియంగన యెదురుగా నరుగుదెంచి
మోపు డింపుచు శీతలాంబువులఁ బదము
లర్థితోడఁ బథశ్రమ లడఁగఁ గడుగ
నతఁడు లింగార్చనానక్తుఁడై కదంగి॥ 131

క॥ వదికముపాటున బసవం
డిడిపోయిన విడెలుగాంచి యెక్కడివివి యి
క్కడికెవ్వరరుగుదెంచిరి
తడయక వినుపింపుమనుడుఁదరుణివరునితోన్॥ 132

తే॥ అయ్య యొకయయ్య యిటమున్న యారగించి
యతిరయంబున విచ్చె సె నదియకాని
మీఁది పనులింక నాకు నేమేని తెలియ
వనుడు మారయ్య బసవయ్య యగుట యెఱిఁగి॥ 133

సీ॥ కడునర్థసంపద గలిగినభక్తులు
బడుగుభక్తులఁ బ్రోవఁ బాడిగాదె
దాతయై యీరీతిఁ దాఁ బ్రోవఁగాఁ గాదె
బ్రతికియున్నార మిప్పట్టణమునఁ॥
దనబిడ్డ లని మమ్ముఁ దలఁచి వచ్చుట చాల
దే మాకు మాలింగ మిచ్చినట్టి
కాయకంబునఁ గూఁట గడుచుచున్నది గాన
మాద లేటికి నని మమత దక్కి 134

తే. యపుడు తనమందిరమునకు నారగింప
వచ్చియున్నట్టి జంగమవరులలోన
నిద్దరయ్యల కవి రెండు నిచ్చి భక్తిఁ
గడమయెడయల పాదముల్ కడిగి ప్రీతి. 135

ఉ. జంగమపాదతీర్థములు చల్లినమాత్రాన యేమి చెప, న
మ్ముంగిట నున్న కాష్ఠముల మోపు కడానివసింది యయ్యె నా
మంగళమూర్తి మోళిగయ మారమసీషి యశేషజంగమా
లింగితవేది యై విరియ లెత్తులు తున్కలు చేసి కాష్ఠముల్. 136

వ. ఇట్లు వేయేసిమాడలయెత్తుగా ఖండించిన రంగైన బంగారునక్క
లక్కడ జంగమలింగంబులకు సమర్పించినఁ గైకొని సంతుష్టాంతరం
గులై బసవన్న యున్న చోటికిం జని యంతవృత్తాంతంబును నతని
కెఱింగించి యిట్లనిరి 137

క. మిక్కిలి జంగమనిష్ఠయు,
నిక్కపులింగాభిరతియు నెఱి నిచ్చెడిచో
నెక్కువయు మౌళిగయ్యకుఁ
దక్కఁగ లేదెందునట్టి ధన్యుండుగలఁడే॥ 138

సీ. అని యిట్లు కొనియాడ విని బసవం డుల్కి
పడి యేఁగి మారయ్య పాదములకుఁ
జాఁగిలఁబడి మొక్కి శరణాగతత్రాణ
కావవె నన్నని గణుతి సేయ
నన్నన్న యి ట్లేల యానతిచ్చెదవు నే
నన్న దేమేనియు మున్న గలదె
బడుగు భక్తుల కెల్లఁ బ్రాపైన యీనిన్నుఁ
గడచన్న భక్తులు గలరె భువిని 139

తే. మహిని మాఁబోటిభక్తుల మనికి నునికి
నీదుపై నీకతంబునఁ గాదె మున్ను
వినియు నెఱుఁగము మాదల విడియ లనక
కనుఁగొనంగ నయ్యె నేఁడు నీకారణమున 140

వ. అని మారయ్య మఱియును॥ 141

క॥ తడయక నా కిచ్చినరతి
మృదుభక్తులకెల్ల నిత్తు మెత్తురు నిన్నుఁగా
మడివాలయ్యమనుమలము
విడువకమము నడిపికొనుము వేయునునేలా॥ 142

క॥ బాపురె భాగ్యప్రాపణి
బాపు కృపామంత్రగాత్ర బాపురె వరదా
బాపురె కీర్తిసతీశా
బాపురెయని యల్లసములుపలుకబసవఁడున్॥ 143

చ॥ కనకమహామహీధరము కాకిగుణం బరయంగఁ జూచునే
యినుముగుణంబు దా నెనయునే పరుసం బిల; నేను దుర్గుణిఁగా॥
వినుతగుణాళి నీవు; జనవిశ్రుత నాయెడ సద్గుణంబులె
దని సొలయంగ నీకుఁ దగునా? యని శోకసమాకులాత్ముఁడై॥ 144

తే॥ వినఁగఁ గల్గునె వెలివాఁడు వేదఘోష
ముర్విఁ జిత్యగ్నిలో హవిర్హోము మున్నె
యలరి యుండునె కుంపటి నంబుజంబు
గతవివేకుండ నాయందుఁ గలదె గుణము॥ 145

వ॥ అని యిట్లు బసవండు దీనాననుండై మఱియు మారయ్యపాదంబులపైఁ
బడిన నతండు॥ 146

ఉ॥ ఎత్తి కవుంగిలించికొని స్వేచ్ఛగ నా బసవేశు జంగమా
యత్తు నిజానుకంపకు దృఢాలయుఁ జేసి మృదూక్తిరీతిఁ ద
చ్చిత్తముభేద మార్చుటయుఁ; జేరి నుతింపుచు మారశౌరికి
జిత్త మెలర్ప మ్రొక్కి బుధసేవితుఁడౌ బసవయ్య యేఁగఁగన్॥ 147

కన్నదబ్రహ్మయ్యగారి కథ

క॥ శ్రీరమణీయుఁడు మోళిగ
మారయ్యయునెప్పటట్ల మనుచుండెను ద
చ్చారిత్రము వినఁజదువ న
పారాత్మసుఖోపలబ్ధి పరగునుమతియుణా॥ 148

మ॥ ఉదితాత్యద్భుతవర్తనుండు చరలింగోపాసకశ్రేణిలో
మొదలం జెప్పఁగ నొప్పు వీరనియమాంభోరాశి భక్తిక్రియా
స్పదుఁడై శంభుఁడ యాతఁడై పరగె నాఁజన్నట్టి ధన్యుండు క
న్నదబ్రహ్మయ్య ధరం జరించు బహిరంతర్యోగసంపన్నుఁడై॥ 149

క॥ తర్పితగురుచరశంభుఁడు
దర్పితసంసారమదవిదళనుఁడు చరలిం
గార్పితతనుధనుఁడు గరీ
శార్పితనానార్థజాతుఁ డతఁ డిట్లెసఁగున్॥ 150

సీ॥ బలపంబు కత్తియునొలుకులబూదియుఁగ త్తెరయిసుమునక్షతలుపీఁకఁ
గావిచీరయు సెలగోలయు వాటెలు మంత్రకాటుకముండ్లబంతి త్రాడు
కొంకినారసమును గుక్కల వాకట్టు నసితాంబరంబు నొంటట్ల చెప్పు
లాదిగాఁగల చోరసాధనమ్ములు పూని సూచ్యగ్రమునుగూడఁజొన్ప
రాని॥

తే॥ యంధకారంబునందు జారాంగణములు
చేరి వారలయులివుఁ జెప్పార నరసి
గడెలకదవలిగోడలకందువలను
గన్నములు పెట్టుఁ దన కది కాయికముగ॥ 152

వ॥ ఇట్లు కన్నంబు లిడి జంగమార్థంబుగా సర్వంబు దెచ్చుటకై పిచ్చలవిడి నిచ్చలు మెచ్చులుగల గచ్చునిలయంబులైనను జొచ్చునెడ నవి యును భక్తభవనంబులై యుండెనేనియు భక్తితాత్పర్యకలాపంబుతో దీపంబు సంధించి తత్పాదపద్మంబులపయిం బడి మేలుకొల్పి వారల పాదోదకప్రసాదంబులుం గొని శరణార్థి సేసి మీయిండ్లవరవుండఁ గన్నదబ్రహ్మయ్య యనువాఁడనని యెఱింగించి వెడలిచను; నట్లుం గాక లోభంబున నిహపరసుఖానులాభంబులకు దూరులైనం జొచ్చి యందులం గల సకలపదార్థంబులు దెచ్చుకొని ద్రవ్యంబుగా నొనర్చి హెచ్చుమీఱ జంగమార్చనంబు సేయుచుండు; నిట్టుండి యుక్కనాఁడు॥

ఉ॥ జంగమమూర్తులింటికి ససంఖ్యులు వచ్చినఁ గన్న మేయఁ బో
వంగఁ దలంచి యెప్పుడు దిషం బనికొంకక యర్థ మొండుచో
టం గలుగంగ నేరదు; తటాలున బిజ్జలు సర్థ వేశ్మ కే
గంగ ధనంబు లబ్బు నని కన్నదబ్రహ్మయ నిశ్చితాత్ముఁడై॥ 154

క॥ కన్నఁపు ముట్టం గొనిగొఱ
కన్న దబ్రహ్మయ్య యవనికాంతునిసగరిం
గన్నంబిడఁగాఁజని బస
వన్నం గనుఁగొనఁగఁ జనియె నిప్పురపథిన్॥ 155

వ॥ అట్లు కనుంగొని సాష్టాంగదండప్రణామంబు లాచరించి యున్న బస వన్నకుఁ గన్నదబ్రహ్మయ్య యిట్లనియె॥ 156

సీ॥ పట్టుముకత్తియు బలపంబు కాటుకబరిబెయుఁ; గన్నంబు వైవఁబోవఁ
బ్రత్యుత్తరంబీనిబాన గావున నతం డుచితంబుగాదన కొనరఁ బలుకఁ
గానిమ్ము రమ్మని కన్నంపుముట్లుదాఁగరముసధరియించి కిరము వేడ్క
ననుపరియునుబోలె నాయయ్యవెనుకరానిద్దరునుగలని యెపురనున్న॥

తే॥ నగరుసొత్తెంచి తనభవనంబుఁజూచి
కన్న మేయంగఁ బదడు బంగార మయ్యె
బండరువుఁజొచ్చి కన్నదబ్రహ్మయయును
శీగముల్ గొట్టె పిఱుగంగ బీరముగను. 158

క॥ పెట్టెలలోపలి సొమ్ములు
గట్టుక విచ్చేసె నచటఁ గావలిగా మున్
పెట్టిన రక్షకు లొకరి
స్పట్టఁబదుగు రేఁగి రవనిభర్తకుఁ జెప్పన్ 159

తే॥ చనిమహీకాంతుఁ గాంచి రక్షకులు మ్రొక్కి
సకలవృత్తాంతమును జెప్పఁ జనవిభుండు
బసవఁ డిప్పుడు నాబారిఁ బాటె నంచుఁ
గసిమసంగుచు నౌడులు గఱచికొనుచు॥ 160

శా॥ చెల్లంబో కడుఁ జిన్నవాఁడనక నాచే నార్జితంబైప శ్రీ
కెల్లం దీర్పఁగ దిద్ద నన్నిటికిఁ దన్నే కర్తఁ గావించినం
జెల్లం బొమ్మని ప్రల్లదుండగుచు నాచెన్నారు బండారముల్
గొల్లాడం బసవండు మే లనుచు రుద్ఘూర్ణితవన్నేత్రుఁడై॥ 161

క॥ పట్టపగలిట్లు కన్నము
పెట్టింపఁగ నేల నిజము బేటెత్తెగదా
యెట్టిపనికైన నడిగిన
నట్టిట్టన కీనె వలసినంత ధనమ్మున్॥ 162

క॥ ఇతఁడుశివభక్తిరహితుఁడు
మతిమాలిటుచోరవృత్తిమదినెంచెనుగా
ఎతసిఁదవలసుశిక్షని
క్షితితేశ్వరుఁడప్పుడు ధనముకొట్టెడికేఁగెన్॥ 163

వ॥ చని యక్కన్నంబువాకిటనున్న కనకంబుగనుగొని నివ్వెఱపడి కో
పం బుడిగి బసవనమంత్రితో బిజ్జలుఁడి ట్లనయె॥ 164

క॥ ఎక్కడిపసిండిప్రోగిది
యెక్కడికన్నంబు దొంగ లెక్కడివారల్
పెక్కులుమాయలు పన్నగ
నెక్కడనే చితివిచెప్పవేయనసతఁడుఁడా॥ 165

సీ॥ వినవయ్యపృథివీశవీరమాహేశుండుప్రత్యక్షరుద్రుండుప్రకటబలుఁడు
భక్తుండు కన్నదబ్రహ్మయ్య నాఁగలాఁ దతనివర్ణింపంగ హరునకైన
నలవిగాదతనిపదాంగుష్ఠయుగళంబు గణుతింపఁగల్పవృక్షములకూఁత
యామహామహునిదివ్యకాటాక్షకోణంబు కావుధేనువులకుఁగన్నయిల్లు

తే॥ నా యమేయుని మృదులచిత్తాంబుజంబు
దలకఁకుండెడుఁ బట్టుచింతామణులకు
నతని హస్తాంబుజస్పర్శ మరసి చూడ
వేయు నేటికిఁ బరుసపువేదిగనులు॥ 166

వ॥ అని మఱియును॥

సీ॥ అతఁడు ద్రొక్కినచోటులతిముక్తి భూమికయతని ప్రసాదంబున మృత
సారమతనికోపంబు సంహారకరణకాల మాతనికరుణ సత్యాపవర్గ
మణిమాదిసిద్ధులు నాతని తొత్తు లట్లయ్యెనునాయయ్య యతులనిష్ఠ
నియమంబుఁ బన్నుగానిక్కంబునన్నంబుఁ బెట్టునర్థముగానిముట్టనొల్ల॥

తే॥ డిదియ మార్గము భక్తి నెట్లైనఁ గూడు
ననఁగ వలదని పెక్కు దృష్టాంతములను
బసవరాజయ్య యొదఁబడఁ బలికి మఱియు
మనుజపతి విస్మయం బంది వినుచునుండ॥ 170

క॥ ఈధరభక్తుల నడచిన
దే ధర్మ మధర్మమైన నెట్లున్న 'న ధ
ర్మో ధర్మతాం వ్రజే' త్తను
శ్రీధరశరుపలుకు సకలసేవ్యం బగుటన్ 171

క॥ వాదేలపొందములు మును
జూదంబునఁగాదె చెడిరి సువ్రతుఁడై యా
జూదమునదమునినారమ
హాదేవుంగనఁడె లోకమంతయునెఱుఁగన్॥ 172

తే॥ మఱియు వేటాఁడి రాముడు మడఁతిఁ గోలు
పడియెఁ గన్నప్ప వేఁటమై శివునిఁ గలిసె
హింస మాండవ్యమునికిఁ గొఱ్ఱెక్క వలసె
దానఁ బండేశ్వరుఁడు ప్రసాదంబు వడసె॥ 173

క॥ ధరఁ బరసతులం దగిలిన
నరనాయకు లెల్లఁ జనిరి నరకంబునకుం
బరవనితాలోలుండై
హరుఁ గూడఁడె నంబివలుకు లన్నియు నేలా॥ 174

తే॥ బొంకి పంకజగర్భుం దపూజ్యుఁ డయ్యె
బొంకి చిఱుతొండఁ డరిగెను బొందితోను
గొఱియ ద్రుము చ్చని యాశూద్రకుండు నఱుకు
వడి యెదురు నడిచి మహేశభక్తుఁడయ్యె॥ 175

వ॥ మఱియు 'రాజ్యాంతే నరకం ధ్రువ' మ్మనువచనంబుమీ రాజ్యాం తంబున జోడండు చేరమరాయండు ముక్తులైరి వారందఱు నట్లుండ నిండు కన్నదబ్రహ్మయ్య మాహాత్మ్యం బెఱింగించెద వినుము॥

క॥ ఏవడి భక్తుల కన్నము
గావలెనని వత్తురింటికడ వినిచుం దా
బోవుంగన్నముఁ బెట్టఁగ
భావింపఁ డుభయము రాత్రిపగలిది యనుచున్॥ 177

తే॥ కన్నమిడి భక్తులిండ్లైనఁ గడచిపోవు
నితరులిండ్లైన ధనమెల్ల నెత్తికొనుచు
నఁగివారలఁ బుణ్యులై వరగఁ జేయు
భువికివచ్చినపాత్రన పురుషుఁ డతఁడు॥ 178

ఉ॥ ముట్టిన వస్తుసంఘములు ముస్కొని త్రవ్వినమన్ను సంఘములన్॥
మెట్టినయట్టిపట్టులును మేలిమిబంగారులై చనంగ నీ
పెట్టెలసొమ్ములాసపడి పెట్టిన కన్నము నేఁడు నిన్నుఁ జే
వట్టఁగ వచ్చుఁగాక; ధర బ్రాఁతియె బ్రహ్మయకుం బదార్థముల్॥

వ॥ ఇందులకు నీడెందంబు సందియం బందెనేని నీబండారంబు లెక్క వక్కాణించెద విను దృష్టంబుఁ జూడు మొకటి సహస్రంబై యుండ కుండినం గొఱంత పెట్టు మనుటయు బిజ్జలుం దట్లసేసి బసవన్న పలుకునుం వింతంబు నొక్కటియైన మిక్కిలి నక్కజపడుచుండె నిట బ్రహ్మయ్యయుఁ బదార్థంబు గొని నిజమందిరంబున కరుగునంత॥

క॥ ఆతనితరుణీమణి యెదు
రేతెంచి నమస్కరించి యెంతయు భక్తిన్
జేతిధనంబును సాధన
జాతంబును నందుకొనియెఁ జయ్యననతఁడున్॥ 181

ఉ॥ జంగమలింగమూర్తులకుఁ జాఁగిలి మ్రొక్కి శివార్చ దీర్చిఁ
త్మాంగనవంటినట్టి రుచిరాన్నము షడ్రససంయుతంబుగాఁ
బ్రొంగుచుఁ బెట్టి భిక్షఁ గొనిపోవఁ దలంచిన వారికెల్ల భ
క్తిం గనకాంబరాదు లొసఁగెం; బరితుష్టి వహించి రయ్యలున్॥

క॥ ఈరీతి జంగమార్చన
పారము నొందించుచుండె బ్రహ్మయ్య తదీ
యోరుమహత్త్వముఁ జదివిన
ధారుణిలో విన్న జనులు ధన్యులు మఱియున్॥ 183

ముసిఁడి చౌడయ్యగారి కథ

చ॥ అసమదృగాప్తభక్తలసమలదర్పణ మిద్ధవీరశై
వసుఖతరాధ్వవర్తి ఫలవర్జితసత్క్రియుఁ డుల్లసద్యశుం
దసదృశవీరభద్రసముఁ దక్షయవీరసాంబురాశియౌ
ముసిఁడిచమూవిరాజితుఁ డమోఘపరాక్రముఁ డొప్పు నెప్పుడున్ 184

క॥ శాపానుగ్రహసామ
ర్థ్యోపేతుఁడు విమలవిద్యయుక్తుండజ్ఞా
నాపాకరణధురీణుఁడు
దీపితవిజ్ఞానధనుఁడు ధీశాంతుండున్॥ 185

క॥ సంసారభ్రమపటలీ
ధ్వంసనుఁ దవ్యక్తపాణి స్వసమయభస్మో
త్తంసజనాధారుఁదఘఘ్న
శంసుఁడు శ్రౌతప్రలోకసాక్షియతండున్॥ 186

వ॥ మఱియు నతండు సంసారితలగుండుగండం డను నరుదైన బిరుదంబు నంబరగుచుం దెరువునం జనునెడ బడబాగ్ని యద్దం బైనను సత్క్రియలు పాయక నలుపునట్టునుం దప్పనిబాసఁగాఁ జేసికొని ముసిఁడి యనుపురవరంబున నుండు చుండి యొక్కనాఁడు॥ 187

చ॥ వసుమతి పేరు వారన కవారణగా బసవన్నభక్తివె
క్కసముగఁ జెప్పఁగా నతనిఁ గాంచురతిన్ జవుఁడయ్యభక్తసం
ఘసహితుఁడై వెసం జనుచుఁ గన్గొనియెన్ ఘననకాననంబు పెం
పెసఁగుచు నవ్వనంబున ననేకము లుండు ముసిండివృక్షముల్॥ 188

క॥ అవి ఫలభరితము లగుచున్
దివిషద్గిరినికరభంగి నింగి తొడుకఁగా
శివభక్తులు గని తత్ఫల
సవిశేషాస్వాదసుఖము శంభున కొసంగన్॥ 189

క॥ మదిఁ దలఁచి ముసిఁడి చౌడయఁ
గదియంగా నేఁగి భక్తగణ మిట్లనియెన్
ముదిరిన ముసిండిపండ్లను
హృదయేశున కిచ్చికొనఁగ నిష్టము మాకున్॥ 190

సీ॥ అని భక్తు లందఱు నానతిచ్చిన విని
సస్మితవక్త్రుఁడై చౌడనార్యుఁ
డావృక్షమును డాయ నరిగి కరాసిఁద
న్మూలతలంబులఁ దిలుకొలిపి
భక్తుల దెసఁ జూచి భవ్యాత్మ రార మీ
రారగింపుం డన్న వార లలరి
యమృతాంశుధరునకు నర్పించి తత్ప్రసా
దముఁగొని భక్తులు ప్రమద మంద 191

తే॥ ముసిఁడిచౌడయ్య యనుపేరు మొదటి దయ్యె
నేఁడు మొదలుగ సార్థమై నెగఁడుఁ బొగడ
ననుచు భక్తులు వినుతింప నచటు గదలి
చనియెఁ జౌడయ్య కళ్యాణమునకుఁ బ్రేమ॥ 192

తే॥ అపుడు బసవయ్య ముసిఁడి చౌడయ్యరాక
సంగమేశ్వరునందుఁ బొసంగఁ గాచి
యెదురు నడతెంచి సాష్టాంగ మెఱఁగి తోడి
కొనుచు నేతెంచె మందిరంబునకు నతని॥ 193

వ॥ అట్లు చనుదెంచి ముసిఁడిచౌడయ్యకు సమంచితోపచారంబులం బరి
తోష మొనరించి నిత్యంబును సంగమేశ్వరు నారాధించునట్లు ఒన

వం దసదృశభక్తి నతనిం గొలువనతండు కళ్యాణంబున భక్తాళికెల్ల
నెల్లయై పరగి మహోల్లాసంబున వర్తిల్లుచుండి యొక్కనాఁడు॥ 194

ఉ॥ శైవమతార్యు లెల్ల విలసన్మతి దీవన లిచ్చి పుచ్చ సం
భావితుఁడై సమస్తశివభక్తులతోఁ జనుదేరఁ బెండ్లికిం
బోవుచుఁ జౌదశౌరి వరభూరిచతుష్పథమందుఁ గాంచె ని
ర్జీవతపస్విదేహము పరేతధరాస్థలిఁ గొంచుం బోవఁగన్॥ 195

క॥ కని యాతపస్విదేహ
వన లందక యితఁడు నావివాహంబునకుం
జనుదేరక నే నేమని
చనువాఁడన్నిలువు మనుచుసరభస మెసఁగన్॥ 196

చ॥ తనకరవాల మప్డు కరతామసంబునఁ బూని పాముఁబో
పిన గతిఁ దోఁపుచుండ జళిపించి భూజావళి సాఁగఁదీయ నం
తన మొన చూపి చిమ్ముచు మదంబున నార్చుచు నాశవంబుఁ జే
ర నరిగి చౌదశౌరి తపరాజునటిఁ శరణార్థి నావుదున్॥ 197

క॥ ఆతపసియు నాక్షణమున
చైతన్యుండగుచు మునిఁడి చౌదయ్య శుబో
పేతుఁడవగుమనిదీవన
లాతతమతినిచ్చెఁ జూరు లచ్చెరువందన్॥ 198

చ॥ అపుడు మునిండిచౌదయయు నాతపసిం గదియంగఁ బోయి నీ
వెపుడు వృషేంద్రవాహనుఁడ వేటికి లోకులు నవ్వ నిట్లు తు
చ్ఛవునరవాహనంబుపయిఁ జన్నె? చనఁ డిగుడిగ్గుమంచుఁ ద
త్పరిపదము పట్టి దట్టుఁడయి రమ్మన నమ్ముని సన్మితాన్యుఁడై 199

క॥ ధరకు దిగనుటికి యాచొ
దరసుందపరాజు నిర్జరాశ్లేషవరం
పరలఁబరితుష్టుఁజేసెఁ
బురజనములు విస్మయంబుఁ బొందినుతింపన్॥ 200

వ॥ ఇట్లు సద్యస్సంజీవితుండయిన తపస్వివర్యుం డవార్యవీర్యంబునం బెండిలికిం బురోగమనుండై చనుచుండఁ జౌదరాయండు పురంబు వెలువడి పొలిమేరవటవిటపి తోఁటల నడుమం బలువేగంబున నేఁగు చున్న సమయంబున॥ 201

ఉ॥ గోవులఁ గాచుబాలకులు కొందఱు ముందఱ గుంపు లేర్చిక్రీ
డావశులై యొకళ్లొకరి డిగ్గఱి కొట్టుచు దారిపట్టుచుఁ
స్వావధిభూమి వెల్వడినయంతన గోవులఁ జెందఁదోలుచుఁ
గోవులప్రోలిత్రోవఁ జని గూడఁగఁబాఱుచు గ్రహ్మెతింపుచున్॥ 202

క॥ ఈవిధమున నాడిడి బా
లావలిలోపల నిరువుర కవిధినిమిత్తం
బై వెదజగడము పుట్టిన
నావా దుడిగింప బాలురంబుతమలోన్॥ 203

క॥ మాకును మీకును సవ ధీ
గోకులపతిమఱి; మేరకును దప్పితిమేఁ
గోకులపతి యాన యనుచు
నేకగ్రీవంబుఁ బలుక నెట్టెట్టనుచున్॥ 203

సీ॥ చౌడయ్య రయమునఁ జని బాలకులఁ గని
రండని వాండ్రఁ జేరంగఁ బిలిచి
యామట్టి గోకులస్వామి యెట్టయ్యె మీ
రెన్న పన్న తెఱంగు గలిగెనేని
వినిపింపు మనవుడు విని వాండ్రలోపలి
ప్రేబొత్తిపెయ్యల పెద్ద యొకఁడు
తమతాతచేతని దావింటి నను మాకు
మాతాత చెప్పె నీమట్టివిధము 205

ఆ॥ వినఁగ మీకుఁ జాల వేడుక గలదేని
విను మటంచుఁ దాను విన్నభంగిఁ
జెప్పఁ దొడఁగె నామునింది చౌడయ్యకు 206
నెల్లవారు వినఁగ నిట్లువాఁడు॥

ఉ॥ ఇచ్చటఁ దొంటికాలమున నేడుదినంబులదాఁక వీఁకమై
హెచ్చిన మచ్చరంబున వృషేంద్రయుగం బొగిఁ బోరి కొమ్ములన్
గ్రుచ్చి యొకండు నేరఁబడఁ గ్రుమ్మి వధించి యథేచ్ఛ నేఁగ నా
చచ్చినబోఁతుఁ బాఁతి రిటశైవులు దానిసమాధిమీఁదటన్॥ 207

చ॥ దెసల నలంకరింపఁగల దీర్ఘప్రశాఖలతోడి మట్టిపెం
పెసఁగును దత్ఫలంబు దిన నిప్డుడు మాంసమురీతి నుండు ర
క్తసదృశ మందుఁ బాలు నటు గావున నీవసుధాస్థలిం జనుల్
బసవమట్టి యందురని బాలునిచే విని చౌడనార్యుఁడున్॥ 208

చ॥ బసవనిచావు వింటి నిట పాసి చనంజన దింకఁ బెండ్లికిన్
బసవఁడు రాకతా సనుడు భక్తులు మట్టుల రక్తముండునే
పొసఁగవు ప్రాఁతవార్త రవి పోదము రమ్మన నల్లనవ్వి యా
పసిఁడియుఁ జౌడరాయఁడనె మోమునయందుఁ గరంబుఁ జేర్చుచున్॥

ఆ॥ క్రొత్త యేమిర ప్రాఁ తేమి గోకులేశు
చావు విన్నప్డు పడయుట చౌడ గాక
పంప ముడిగిన మాటలు పనియుఁ గలదె
యనుచుఁ బెదవేళ నార్చి యాయయ్యె కడఁగి॥ 210

క॥ తనచేతిహేతిమొస నా
ఘనవటమున సావటంబుగా నూదిఁవేసఁ ॥
జనుదెమ్ము వెడలినందెన
యనుచుం జమునార్యుఁ జీరనాబనవండున్॥ 211

వ॥ అలమున్న వటంబుపగిలి మిగుల బిగువు చెడి బీటఁలెగయ వటవిటపి నేలకుంబెల్లగిల్లుచుఁ జటచటత్కారంబులు దోరంబులుగాఁజూపరుల డెందంబుల నానందంబు నచ్చెరవునండంద సందడింపనందుండి యన్నిందిపోఁతు దరికందువునకు హుంకించి లంఘించి ఘణిల్లుఘణిల్లు మని నిశ్శంకమై రంకెలు వైచుచు నటలించి నిలిచి నిలిచి॥ 212

సీ॥ వాల మల్లార్చును గాలుద్రవ్వును నేల
గ్రోడాడుఁ గొమ్ముల నీడ కుల్కు
నింగించు లంఘించు నంగంబు లెంచు న
వ్వటము మార్కొనఁ బోవు వడిగఁ బఱచు
గర్జించు నెగయు మొగంబెత్తి మూఁతిని
విరియించు దెసలన్ని యురిమి చూచు
గదురుచు వెదరుచుఁ గంటగింపుచుఁ జూచు
నంతలో నఱచుఁ జల్లార్చి నిలుచుఁ 213

ఆ॥ గుఱుచజరిగ లిడుచుఁ జీఱు లెదఁబెట్టుచుఁ
జెరలు వొడుచుఁ గెలఁకు లరయుఁ దన్ను
నెల్లవారు చూడఁ బుల్లుగఱచివైచు
వెనుక మరలి సాకికొను దినంబు. 214

క॥ కొమ్ములొరగించుకొనిశి
ఘమ్మునఁజనుఁబొంగుమూకఁగనిబుస్సనుచుం
జిమ్ముందొమ్ములమిక్కిలి
గుమ్మరునూకిరలు కొట్టుఁగుతల మ్రుదువఁగన్॥ 215

తే॥ చౌడవిభుఁ జూచు నెంతయు సంతసిల్లుఁ
దపసి వెనుకొను మైత్రిచందమ్ముతోడఁ
బసపుటక్షతలును దొంటిబాసికంబు
గంధమాల్యసుగంధముల్ గదలుకొనఁగ॥ 216

క॥ గళమున ఘంటలు మువ్వలు
నులియంగా నింతచెల్వొనొలయంగా నా
పులతెఁడు తనదు ముందట
నిలిచునచౌదయ్యహర్షనియుండగుచున్॥ 217

తే॥ దృష్టిదోషంబు వాయ నందికి నివాళు
లిచ్చి మెడఁ గౌఁగిలించుక తచ్చరణము
లర్థితోడుతఁ గడిగి పుష్పాంజలులు ర
చించి ధూపదీపాదుల నిచ్చి పిదప॥ 218

ఉ॥ నేయిని బాలునుం గడుపునిండ సమర్పణఁ జేసి నంది! వి
ధ్యేయము నీవు పెండ్లి కటు సేయవయేనియు నీవ సాక్షి యేఁ
బోయెడివాఁడఁ గా ననుచుఁ బుంగవుతోఁ జవుఁడయ్య పల్కుడుం
బాయనివేడ్క నందియుఁ దపస్వియు ముందరగా నటింపుచున్॥

క॥ నడవఁగఁ గనుఁగొని జనములు
కడు విస్మయ మనుచుఁ బొగడఁగా దోషితుఁడై
మృదుభక్తు లలరఁ జౌడయ
తడఘక వడి నేఁగి ఘేఁగఁ దాఁ గట్టెదురన్॥ 220

మహాస్రగ్ధర :— కనియెం గల్లోలమాలాఘనరవబధిరీకారితాంతర్దిశ౯ భా
వినటచ్ఛేదచ్ఛటాళి న్విలసితసలిల౯ విస్ఫురత్ఫేన మజ్జ
ద్భం.భేక౯ భోగి సక్రోతమఠ చిలిచిమగ్రాహ సందోహస౯ స్వ
ర్ధునికిం బెన్నుద్దిహూద్దారుపనది వినిర్ఘాత మేదిన్యఘౌఘన్॥ 221

మ॥ అది యభ్రంకషవారిపూరయయి డాయం ఘోరమై యున్నఁ జూ
చి దరస్మేరయుతాన్యుఁడై కదిసి శస్త్రిం గేలఁగీల్కొల్పి భీ
తిదవాక్యంబులఁ జాడ ఖారి నది నుద్దేశించి పల్కెం బథ
ప్రదవై భక్తుల నీ వెదుర్కొనఁగ నేఁ గాంతుం ద్వదాటోపము౯॥

సీ॥ ఎఱుఁగవే తొల్లి నీహృదయేశు మదమార
నొక్కయ్య చేపట్టి గ్రుక్కగొనియె
మఱచితే గజ్జెషమసనయ్య నీరెండు
పాయలఁ బఱపిన భంగపాటు
తలఁప వెట్లు ప్రసాదిదాసయ్య భవి పుట్టి
యెక్కఁగ నీయుక్కు దక్కు సేఁత
వెదవంత యిది యేల వెల్లి చూపెదవు చా
లఱఁగుము త్రోవ యిమ్మనకమున్న॥ 223

ఆ॥ నీరుపాయ యిచ్చి నింగికి నుప్పొంగె
దివిజగంగచేత భవునిమహిమ
వినఁగ నేఁగె విధమున హద్దిర
చూచువార లెల్లఁ జోద్యమంద॥ 224

క॥ నిట్టపొడిచి నిలిచిననాఁ
డట్టుఁడు చౌడయ్యయిదియుఁదప్పగమదిలోఁ
బుట్టునొయని పాతాళము
పట్టినగతిఁ బూర్వఖాగపాదము లఱఁగెన్. 225

వ॥ నీటనడుమ ప్రవేసిన రెండుగా వనుమాట బూటకంబు గానట్లు నట్టేరు మిట్టలు మిఱ్ఱులు గావించి గట్టుపట్టిపట్టుకొమ్మన జగజెట్టివేల్పులం జేపట్టు కుంచంబు గావించుకొన్న భక్తులం జూచి యట్టిట్టనక కట్టిన పుట్టంబులతోడన బొట్టనప్రేళ్లను పదములుం దడిగాకుండం జనుచుండఁ జౌడయ్య ముందర నడుచుచుండ నాభక్తు లందఱు నానందంబు నొంద॥

చ॥ గతులకు నాడుచుం గడవ గంతులు వైచుచు నిల్చి నిల్చి య
ద్భుతముగ నార్చియార్చి పెడబొబ్బలు పెట్టుచు మిన్నుముట్టుచుం
గుతలము గ్రుంగ మెట్టుచును గొబ్బునఁ బాఱుచుఁగూడఁ జీరుచుం
జతురతఁ బాడుచున్ ముసిఁడిచౌడయఁ జూచుచుఁ బ్రస్తుతించుచున్॥

క॥ అందఱిముందరఁ దపసియు
నందియు నందంబుగాఁగ నడువఁగనత్యా
నందమునఁ బొందిభక్తుల
సందడిముడిపడఁగ ముసిఁడిచౌడయ యరిగెన్॥ 228

వ॥ అట్లు నది దాఁటి యవ్వలిదరి నిలిచి మీఁదటిప్రదేశంబుననిట్టవాడిచి గట్టువలె నున్న నదిదెస పాటించి చూచి లోకంబు లెల్ల వెల్లిముంపక త్రుళ్ళడంగి మెల్లనఁ జనుమని నది వీడ్కొని తానును ఘనమనః ప్రమోదంబునఁ బరిణయంబునకుం జని వైవాహిక క్రియ క్రియాలోపంబు గాకుండ సమాప్తి గావించికొని కల్యాణకటకంబునకుం రాగమనంబు సేయునెడ ముందర నడతెంచు తపస్వివృషభంబుల వృత్తాంతబులు విని పురజనులు జయజయ ధ్వనులు నభోంతరాళంబులు నిండఁ గొనియాడుచుండ నాచౌడయ్యు కల్యాణకటకంబునకు సొత్తెంచి యాజూషి మార్గంబు తఱియం జొచ్చునట్టియెడ॥ 229

ఉ॥ బాల యుకస్తు పంకశశిబాలపచంబులపోల్కిఁ ద్రావాల మే
ధాలయ నానతిం గని శతాయువు గమ్మని యానతిచ్చి లీ
లాలసవృత్తి నాత్మభవనాంగణముం దఱియంగ నేఁగ భ
క్తాలి భజింపుచున్ మొదలియట్టుల నుండెను జౌడనార్యుఁడున్॥ 230

తే॥ మొక్కి దీవస ల్వడసి యాముదితయును ని
జాలయంబున కరిగె సఖ్యాలిఁ గూడి
తత్తలోదరి మఱునాఁడు మిత్తినొంద
దానితల్లియుఁ దండ్రియు దల్లడిల్లి॥ 231

వ॥ మానంబు దూలి విమానంబున నప్పేడియ నిడికొని యుడువీథిఁజని
చని చౌడయ్యయున్నెడకుం జని దాని జననీజనకు లిట్లనిరి॥ 232

క॥ నిన్న భవత్పదయుగళిక
నెన్నుదు రౌరయంగ మ్రొక్కి నెఱిదీవసల
త్యున్నతిఁ గన్నతలోదరి
కిన్నేఁడు ఘటిల్లెఁజావు కృపదలఁపవొకో॥ 233

క॥ నీదీవనలుం దప్పిన
నేదీ గతి మాకు ననుచు నేడ్చుచుఁ దచ్చి
పాదములు విడువకున్న ద
యోదయుఁడై చౌడయయు నియుక్తుండగుచున్॥ 234

సీ॥ తొలుఁ తొలుఁదసివాంత్రోవ కడ్డమువచ్చియవనిపైదింపించియందలంబు
నొరవోవఁదొట్టియందున్న బాలికఁజూచిశివ! లెమ్మనిపేరఁజీరఁదడవఁ
గట్టులుతెగిపోవఁగా నీల్గుచును నిద్రమేల్కొనుబాలి నమ్మలఁతలేచి
సంభ్రమమెసంగఁ జౌడయ్యగారి శ్రీపాదద్వయమునకుఁ బ్రణతిఁజేసె

ఆ॥ నటకమున్న యమ్మృగాక్షితల్లియుఁ దండ్రి
మ్రొక్కి చౌడనార్యుఁ జక్క నాఁగి;
యసమశౌర్య నిన్ను నభినుతింపంగ మా
తరమె మృతజనప్రదానసనిపుణ॥ 236

ఉ॥ ప్రాణముప్రాణమైన సుతప్రాణము లిచ్చితి; నేటినుండి మా
ప్రాణము సొమ్ము నీయదియ బంటులఁగా మము నేలి దుర్భవ
శ్రేణి యడంచు మంచు నతిఁజేసినఁ గైకొని లింగసంతత
ప్రాణులఁ జేసెఁ జౌడయ కృపాయుతుఁడై యటఁదల్లి ముప్పురన్॥

వ॥ అట్లు చేసిన మఱియును॥

క॥ తత్సమయమునకుఁ గడచిన
వత్సరములుదక్క మీఁదవచ్చెడు శతసం
వత్సరములయాయుష్యం
బుత్సుకుఁడై మువ్వురకును నొసఁగెంబొసఁగన్॥ 238

ఉ॥ అప్పుడు నీరు వారనక యప్పురిలోఁ గలవార లెల్ల నీ
చొప్పునఁ బ్రాణదానమును శూలియుఁ జేయఁగలడె? యీతనిం
జెప్పినచోట నొండులను జెప్పఁగరాదని ప్రస్తుతింపఁ దా
నెప్పటియట్ల భక్తగతి కెల్ల యనం బవుఁదయ్య యున్నెడన్॥ 239

క॥ తొడసూడువాడకుఱ్ఱల
జడల గొరగలును ముసిండిచొడయమగుడం
బడయునటెయట్లుచచ్చినఁ
దడయకమనమిప్పుడవ్విధముగ నవలయున్॥ 240

ఉ॥ అన్యనరుల్ తదీయమహిమాభ్యతఁ గానఁగలేక లోకసా
మాన్యునిగాఁ దలంచి యొకమారు స్పృజించి పరాభవించినన్
మాన్యతమాలి పోవునని మానసవీథుల నెంచి యొక్కచో
తన్యములేని గోనె నొకతాపసవేషము వెట్టువారలై॥ 241

చ॥ పదరుచు గోనెచించి శివబాహ్యులు కుట్టిరి కాళ్లు గాఁగఁ బే
రుదరము గాఁగ వక్షముగ నున్నతబాహులు గాఁగఁ గంధరా
పదముగ ముక్కుగా వెడఁదఫాలముగా నవి యన్ని తున్కలున్
గదియఁగఁ జేయ దట్టమయి కానఁగ నొప్పెడునప్పు దండఱున్॥

సీ॥ గోనియ సేసిన మానవాకృతికిని
బొంతంబుగా లోసఁ బూరి నించి
బూది మైనింపంగఁ బూసి మీఁదఁ ద్రిపుండ్ర
ములు దీర్చి జన్నిదంబు లమరించి
పెట్టుజడలు వెట్టి పుట్టగోఁచి యమర్చి
వలయుచో రుద్రాక్షములు ధరించి
పలువన్నియల యోగపట్టిక సవరించి
మువ్వ యొక్కటి పాదమున ఘటించి 243

తే॥ క్రింద నరివొత్త సవరించి రిత్తసెజ్జ
వస్త్రముఁ బొదివి గళమున వరుసఁ గట్టి
నియతిఁ జంగమముద్ర లన్నియు నొనర్చి
యితరు లెవ్వరుఁ దమకృత్య మెఱుఁగకుండ॥ 244

క॥ ఈవిధికృతకపుశవముం
గావించి పురంబుకట్టకడఁ బాడుగుడిఁ
వేవైచివచ్చి తమకపుఁ
జా వల్లాడార నాదసాగిరి; మదిలోఁ॥ 245

తే॥ అక్కటా! పాడుగుడికాడ నొక్కతపసి
శవము దిక్కులే కున్నది జంగమయ్య
లచట కుడుపంగఁ గట్టలే దనుచుఁ జేర
రెవ్వరును; నిత్యమే! ప్రాణ మేరికేని॥ 246

క॥ మనకైనఁ జూడఁగా గా
దనుచును దరుమంపుగట్టియైనను బెట్టం
జనుచనుఁ దని చౌదయ్యకు
వినఁబడుమాత్రముగఁ బలికె వేగమె ధూర్తుల్॥ 247

క॥ బ్రిమ్మరులఁ దమకుఁదోడుగఁ
దమ్మళ్ళం గపటతపసి తాఁబిలిచి విమా
నమ్మొకటి గట్టి యాపై
సమ్మాయశవమ్ము నునుపనాయతపడుచున్॥ 248

ఆ॥ ఈతఁ డీడ సిగ్గి యెన్నినాళ్ళయ్యెనో
చేరరాదు కంపుచేత; ననుచు
ముక్కుపట్టుకొనుచు ముట్టరోయుచు విమా
నమ్ము మీఁద నాశవమ్ము నిలిపి॥ 249

క॥ నెఱి దొరలచే విమానం
బరుదుగ నెత్తించి చౌదనార్యునివరమం
దిరమొరుసుకపోవఁబనిచి
పరసమయులు వెనుకనగుచుఁబఱ తెంచునెడన్॥ 250

చ॥ అసదృశవీరుఁ డాచవుఁడనార్యుఁడు కన్గొని యంతవట్టు న
న్యసమయకైతవంబ యని యాత్మ నెఱింగియు సస్మితాస్యుఁడై
బిసరుహసంభవాండములు వేద్క నదంప సృజింపఁజాలు భ
క్తసమితి కెంతపెద్ద యిది దా నని భక్తపదాహతాత్ముఁడై॥ 251

క॥ బోరన కైతవశవముం
జేర నరిగి గాంచి జనులు చిత్రమనంగా
నీరూపమునకుఁ బ్రాణశ
రీరమువడఁజేయువాఁడఁగృతులిలమెచ్చన్॥ 252

మ॥ అని చౌదయ్య విమానముం గనియుఁ దోఁకల్లార్చి ఓట్టార్చి నీ
వనుమాంటబునుబాయఁబెట్టి చనుదెమ్మా తాపసా యంచుఁ బి
ల్చినమాత్రంబునఁ గట్లు దుస్కలుగ సజ్జీవాంగుఁడై లేచి చెం
గన భూమిం బడి కుప్పిగంతు వయిచెం బ్రాణిప్రజం బుల్కఁగన్॥

వ॥ ఇట్లు మునిసిందిచౌడయ్యముందరగా నందఱు నచ్చెరువంది విమానంబు డిగ్గ నుఱికి యక్కఁ డవసి మునిఁడిచౌడయ్య పాదపయోజంబులకు భక్తిశ్రద్ధానుబంధుండై దండు తెలం గెఱుంగ భవత్పాదరక్షారక్షణాధ్యక్షం జేసి రక్షింపవే యని యనేకప్రకారంబులఁ బ్రార్థింపనతనిఁ బరిగ్రహింపం దలంపు సేసి లింగసంగతుంజేసి కలిపి తనయతులితంబగు నత్యున్నతి ననుకరింపఁ గృతకంబు పన్నిన యన్యమతుల హతులంజేయ మతిందలంచి యతికుపితుండైన చౌడయ్యంగని యా బెడుగులు పుడమిపై నడుగు లిడ వడంకి నోళ్ళఁ దడిలేక పొడివడంబడ నమ్మహాత్ము నడుగులకడ నొడళ్లు గెడసి యిట్లని ప్రస్తుతించిరి॥

సీ॥ అసమానవీర్య చౌడార్య మాకెల్లను దిక్కును దెసయును దేవ నీవ
కానియన్యములేమిఁ గంటిమిమంటిమిశరులమజ్ఞానపుంజముల మనఘ
యపరాధవంతుల మనక రక్షింపవే శరణాగతత్రాణ కరకృపాణ
యనుచు దైన్యముదోఁపనన్యులు సంస్తుతుల్ సేయంగవినిదయా
సిందుభర్త॥

ఆ॥ యాభర్తరక్షణుండు నగుచు నాచౌడయ్య
తోంటిలాంఛనములు తుడువఁ జేసి
వారి నెల్ల లింగవంతులఁ గావించి
వసుధ నెప్పటట్ల వఱలుచుండె॥ 256

క॥ మునిఁడిచవుఁడయ్యచరితము
వసుమతిఁఆదివిననువినినవ్రాసినఁగలుగుం
గుసుమశరహరునిభక్తియు
నసదృశవై భవశుభోదయంబులుఁ బెలుచన్॥ 257

సురియ చముఁడయ్యగారి కథ

శా॥ శుద్ధాంతరికరణప్రచారుఁడు గతశ్రోత్రాదిపంచేంద్రియా
బద్ధవ్యాపృతి నిర్మలాత్ముఁడు దయాపాథోనిధానుండు స
చ్ఛ్రద్ధానుష్ఠితశైవపూజుఁడు గళత్సంసారబంధుండు ప్ర
జ్ఞోద్భూతాంగవికారుఁ దష్టవిధభక్త్యుద్భాసనసత్క్రియుఁ॥ 258

క॥ లైంగికమర్మజ్ఞుఁడు భయ
లింగాధిష్ఠోవభోగి లింగాంగుఁ డస
త్సంగాదిదూరుఁ డిలలో
గంగాధరుఁడనఁగ సురియఘనుఁడొప్పుబువిఁడా॥ 259

వ॥ మఱియు నతండు కారణపురుషుండు గావున మాయాక్రపంచితుండు గాక 'రసాఽభక్తస్య జిహ్వాగ్రే' యను పురాణవచనం బవలంబించి యాకళ్యాణంబునం దనవరతంబును గురులింగభావంబులఁ జరలింగంబుల నారాధించి॥ 260

శా॥ స్వాయత్వాయసపూపసూపసుషమాసంపన్న రాజాన్న పా
నీయంబుల్ చరలింగపాత్రములలో నిండార వడ్డించి తాఁ
జేయం జేయని గూర్చి యొదలపయిం జెందించి, చెల్లింపరే
మాయామోహవిదూరులార యనుచుం బల్మారు ప్రార్థింపఁగన్॥

క॥ ప్రార్థన గైకొని జంగమ
సార్థం బారోగిణంబు సలుపఁగ శివపూ
జార్థంబుసురిచౌదయ
యర్థింగూర్చుండి సత్క్రియలుసలుపునెడన్॥ 262

సీ॥ తపనవారికిఁ జేయి తడియకయటమున్న
హర్షాశ్రులు దొరంగు హరునిమేనఁ
బుష్పముల్ కమలముల్ పూన్పకయటమున్న
హరునిపై నలరు హృత్సరసిజంబు
నగ్నిలోపల ధూప మర్పింపకటమున్న
లోకసద్వాసన పూని భవుని
కారతు లెత్తకయటమున్న యంగజ
హరునకాత్మజ్యోతి యలరఁజేయుఁ॥ 263

తే॥ బహుపదార్థార్పణంబు చొప్పడక యున్నఁ
బ్రాణముపహారమై శంభుభరితుఁ జేయు
నిట్లు బాహ్యాంతరముల నిష్టలింగ
మంద చెన్నొంది నిత్యలింగార్చ దీర్చి॥ 264

క॥ నైవేద్య మిచ్చుతఱి నా
శైవవరుఁడు ప్రాణమునకు సరినోరగోసెఁ
నావడి సురివేదికినొక
క్రేవం బెట్టుకొని శూలికిం బ్రియ మెసఁగన్॥ 265

ఉ॥ లింగమలింగతర్పణము సల్పెడిరీతిని బళ్లెరంబు నిం
డంగ రసాన్నముల్ కడుఁ దటాలునఁ బెట్టియు జౌదశౌరిచే
తంగొని కళ్కుఁ జేసి గిరిధాముస కియ్యఁగఁ జేయి సాఁచి యా
యంగజవైరి యందికొను నప్పటి కప్పటి కప్పదార్థముల్॥ 266

ఉ॥ చేతికిఁ జేయి సాఁచి శశిశేఖరుఁ డాచవుఁదయ్యయింట సం
బ్రీతిఁ ద్రిసంధ్యలందుఁ జరబృందముఁ దాను భుజింపఁ దద్వ్యయ
ఖ్యాతలసత్త్రపహారయుగళాభ్యవహారము సేయుచున్ ముదా
స్ఫీతమనోంబుజాతుఁడును వీతభయుండును నయ్యె నయ్యెడన్॥

వ॥ ఇట్లు తొల్లియు శంకరుఁడు కింకరవాత్సల్యంబునఁ దనభక్తభవనం
బుల నారగించు నని విందు మదియెట్లనిన॥ 268

సీ॥ పలకల నేరిన పాకం గుబాలు ము
న్నూటయిర్వదిపుట్లు నూతనంపుఁ
గడవలఁ బోసి శాకములు ముప్పందుము
మిరియాలు చెల్లింగ వరుస వండి
పళ్లెరంబులలోన భక్తితో వడ్డించి
యాయుధహస్తుఁడై యవల నిలిచి
యారగించెడిచప్పు డాలకించుచుఁ గరి
కాళ్లచోడండును గాలకంఠుఁ 269

ఆ॥ దతఁడు వినఁగ బాఋహో యని నమలును
ఙప్పరించు నుమియుఁ బిప్పిపోవ
స్వాదుతోడు మాను సేదదీర్చుక త్రేఁచు
ననఁగ మున్ను విందు మదియుఁ గాక॥ 272

క॥ మాదరచెన్నమనీషి స
మాదరమునఁ దొలిదినంబునం బలి తనజి
హ్వాదరపాత్రికనొసఁగమ
హాదేవుడుఁ స్వీకరించెనంతయు మఱియున్॥ 273

సీ॥ వీరచోడవ్వ దాక్షారామమున మున్న
తా నారగింపంగఁ దనకు మిగులఁ
బవియైన గడి యెత్తఁజాలక యాపాత్ర
దాసిచేతికి నిచ్చి తడయ కనుప
నది వోయి మాయక్క యనిపె నీపులగంబు
భీమేశ నీ కన్నఁ బ్రీతిఁ జూచి
నాకోర భీమేశుఁ డందుకొని భుజించి
గుడివెలుపలఁ దద గుడుక వైచె 273

ఆ॥ ననఁగ విందు మిప్ప డండఱుఁ జూడంగఁ
సుఁరియచౌడనార్య కరముకళ్లు
హరుఁడు గొనుచు నునికి యద్భుత మని భక్తు
లభినుతింపఁ నాతఁ డతిశయిల్లె॥ 274

క॥ సురియచవుఁడయ్యచరితము
వరమతిఁ జదివినను విన్న వ్రాసిన లింగ
స్ఫురదురుదయాప్రసాద
స్థిరజంగమలింగనిష్ఠ చేకుఱు మఱియున్॥ 275

తెలుఁగు జొమ్మయ్యగారి కథ

చ॥ కలిమలవర్జితుండు పురహరస్మరభక్తివిభూతిభూమి చి
ద్దళితశుభాశుభక్రియుఁ డుదంచితము క్త్యుపయోగకారణం
బలఘుతరప్రసాదమహితానుభవాద్యవధానశాలి ని
స్తులయశుఁ డొప్పగుం దెలుఁగుజొమ్మయ వీరరసాంబురాశియై॥ 277

క॥ శుద్ధశివాచారుండు ని
షిద్ధజనాపేతబుద్ధి శివపదనిష్ఠా
బద్ధాంతరంగుఁడు జగ
త్సిద్ధమృగవ్యాధరూపశివసదృశుఁడున్॥ 278

వ॥ మఱియు నతండు సర్వజీవదయాపరుండును శివభక్తిపరతంత్రుండును
లోకహితార్థుండును నసమానదానపరాక్రముండునునై కళ్యాణంబునందు
లింగజంగమసమారాధనాసక్తుండై యుండునంతకమున్న॥ 279

క॥ కందరచరచారణచర
బృందం బగుశ్రీగిరీంద్రపీఠంబున నా
నందమునఁ బొందుచు శివా
నందుండనుమునితపంబునకుఁ గూర్చుండన్॥ 280

సీ॥ అంఘ్రినఖశ్రేణు లవని వ్రేళ్లను బాఱె
గరరుహంబులు మేను గమిచికొనియె
మొలకలు పెరిఁగియు మొగిమెయిం బొదవినఁ
దపసిమై సీలాద్రి కుపమ యయ్యె
నతనిశిష్యుండు శాకాహారియై గురు
సేవ సేయుచుఁ బాసిపోవకుండె
సంతట గంధర్వు లంగనాసక్తులై
యాత్రితో నాక్రేవ నరిగి యరిగి॥ 281

తే॥ తెల్లనై మౌనితం గల తెరువు దోఁప
నల్లనై మీఁద గనుపట్టి యుల్లసిల్ల
నల్లయది యేమియో యని యరసి దూర
మగుటఁ దెలియంగలేక యిట్లని కడంగి॥ 282

క॥ శిలయొకొ శిలయగునేఁ దీఁ
గలు చుట్టునుసీ క్షితిరుహమునకువలదే
యిలదప్పదిదియుఁగడుముది
యెలుగెందుంగదలలేకయిటవసియించున్॥ 283

వ॥ అని పలుకు గంధర్వదంపతుల గురుదూషణభాషణంబులకుం గలు
షించి యమ్మునిశిష్యుండు గంధర్వుల కిట్లనియె॥ 284

ఉ॥ నాగురునిం దపశ్చరణనైష్ఠికు మికు జరన్మృగం బనం
గాఁ గత మేమి ఖేచరగణత్వము మిమ్మట చేసెనే ధరి
త్రీగతులై మృగాకృతి జనింపుడు పొందన నంబరేచరుల్
మూఁగుచుఁ దప్పజేసితిమిలోఁగొనికావుమటంచు మ్రొక్కుచున్॥

క॥ గర్వమునఁ గన్నుగాన క
ఖర్వుని నీగురుని జేటుగాఁ బల్కుమి కా
శర్వుండుసాక్షి మాగం
ధర్వత్వము దీనికుడుపఁదగునే యనుడున్॥ 286

ఉ॥ తప్పదు నాదుశాపము విధాతృలిపిక్రియ దప్పెనేనియున్
జెప్పెడిదేమి పొం దనినఁ జేతులు మోడ్చుక శాపమోక్షణం
బెప్పటికో పెఱుంగ గదియింపవె నావుడు వారి నందఱన్॥
దప్పక చూచి యిట్లనియె నమ్మునిశిష్యుఁడు మీర లందఱున్॥ 287

శా॥ కళ్యాణాంతికభూమిఁ బుట్టి పెరుఁగంగా దెల్గు బొమ్మయ్య యా
శూల్యారాధనచక్రవర్తి మిముఁ ద్రుంచుక్ వేఁటమై నపుడై
కల్యంబుల్ వెడవాయుఁ బూర్వపదసాంగత్యంబు గా కీశసా
కల్యంబుం గనఁ గాంతు రన్నవిని యాఁగా కంచు గంధర్వులుక్॥

ఉ॥ ఆతఁడు చెప్పినట్టి వనితాఖచరుల్ సకుటుంబులై మృగీ
జాతి జనించి యెన్నటికి శాపవిముక్తికిఁ దెల్గుబొమ్మయం
బూతుము నాఁగ నచ్చటికి బొమ్మయయుం జనుదెంచె నద్రిజా
మాత భజింపఁ బత్తిని నమర్త్యులడెందము లుల్లసిల్లఁగక్॥ 289

తే॥ అపదు గంధర్వదంపతు లతనిఁ గాంచి
యితఁడు బొమ్మయ్య గాకున్న నేల మనకు
హృదయసమ్మద మయ్యె నింకేల పల్కు
లనుచు మృగరాజి యరికట్టుకొనియె నతని॥ 290

వ॥ అందొక పెనుమెకంబు బొమ్మయ్య మొగంబుఁ జూచి మహాత్మా యేము గంధర్వులము నీచేత శాపవిమోచనశరజాతవాతంబునం దాఁకక మాకు గగనగమనం బగపడదు గాంధర్వపదం బెదురుచుక్కై యున్న మీహృదయంబున నదయుండవుగాక మాపై వేఁటవెడలి మాయొదను గాదనేని కెడపి శాపంబువాపవె పాపంబనక 'ఏత త్సర్వం' అనునది సత్యంబడుటకొక యడియాలంబు గలదు విన్నవించెద నవధరింపుము॥

క॥ క్రమమున నీచేఁ దెగినమృ
గములెల్లఁ ఘనవిమానగమనంబులలో
కములెల్ల జూడఁగ్రైలా
సమునకు నేఁగంగ నీదుసంశయముడుపక్॥ 292

ఉ॥ నాకము నీడుగాక గగనంబునఁ గ్రుమ్మరుచుందు మెప్పుడున్
మా కిది శాపమా మునికుమారకుచేత వరంబు గాక వ
ణ్యాకర బొమ్మవీర భవపత్త్రహతిన్ గణగమ్యమారజి
ల్లోకము లీలఁబోలె నపలోకముఁ జేసెద మీక్షణంబునన్॥ 293

క॥ కావునఁ దడయక మముఁ దయఁ
బ్రోవు మనుచు మృగము లొగినిఁ బొగడఁగ నంచే
హావస్థ యుడుగ బొమ్మయ
భావంబునఁ జూచి కాంచెఁ బరమార్థముగాన్॥ 294

వ॥ ఇట్లు దివ్యజ్ఞానాంజనరంజితం బగుచు నతీంద్రియవ్యాపియగులోచూపున
గంధర్వులవృత్తాంతంబు సిద్ధాంతంబుగా భువనోపకారకారణ పురు
షుండు గావున నాఁటికిం గోసిపత్త్రికి చాలించుకొని చయ్యన మరలి
చని మఱునాఁడు బొమ్మయ్య వేఁటవెడల నుద్యోగించి 295

సీ॥ పచ్చపట్టునుగట్టి బంగారునీరు చెంగలకొన బోయనిగ్గులు ఘటించు
నట్టితువాలంబు గట్టిగాఁ దలఁ జుట్టి పచ్చనిపట్టుకుప్పసము దొడిగి
నల్లింటనల్గింటఁ దెల్లముత్యము లిడి కుచ్చులై యుండంగఁ గ్రుచ్చినట్టి
పచ్చలసరు లిరువక్కియలను వ్రేలఁబడ భుజంబులు పీడి పదగఁవైచి॥

తే॥ హారదనరత్నమణికాంతు లలరునట్టి
యంగుళీయకకంకణహారుచారు
హంసకాంఘ్ర్యంగుళశీభూషణాళి యగుచు
వేఁటకాండ్రను బిలిపించి వెలయఁ బలికె॥ 297

క॥ ఆటవికులార కల్యా
ణాటవుల న్వేఁటలాడ నరుగఁగవలె నీ
వ్వీటఁగలవార లందఱు
దాటినగతి రండటన్న సంభ్రమయుతులై॥ 298

సీ॥ కటితటంబున సీలికాసెలునలు వొందనామీఁదము పెన్పదలనుఁజూప
నెడమచేతులుదిండు మెడికంబులై యుండఁ గుడిచేతఁగుక్కలగొలుసులమర
వీపున దొనలచే నోపారఁగా మన్నెగాఙ్ఞను గప్పినప్రేళ్ల మీఱఁ
దలలపైఁదరముళ్లునఱకొత్తఁగా దండికడియముల్ సందులఁగడలు
కొనఁగఁ॥

తే॥ ఒలగొలుసులు సిటెలు ఒందిపోటు
వలలు సురులును బొనులు బలులబండ్లు
వేఁటయిఱ్ఱులు దుప్పులు వేసడములు
లావుకలు డేగలును మొదల్గాఁ గలుగు॥ 300

క॥ సాధనవర్గముతో నా
ధీధనుఁడొమ్మయ్యఁ బిలిచి దిగదిగన మృగ
వ్యాధులు నడచిరి గడచిరి
భూధరములుగొన్ని వెంటఁబోయెడిత్రోవఁ॥ 301

వ॥ ఇట్లు తెలుఁగుబొమ్మయ్య యనేకమృగయమృగపరివృతుండై చనిచని॥

ఉ॥ బాలశశాంకశేఖరుని భక్తుఁడు ముందరఁ గాంచెఁగాంచనో
త్తాలరసాలసాలవటదంతశతార్జునసర్జనాగహిం
తాలతమాల సేలుబహుతాలకుటన్నటపాటలాక్షకు
ద్దాలకదంబనింబసముదగ్రము నుగ్రమృగాటనాటవిఁ॥ 303

వ॥ కని యవ్వనంబుఁజొచ్చునెడ నచట నిచ్చలు విచ్చలవిడిఁ బచ్చికలు
మేసి పూసరించిన జింకలబింకంబును నీరువట్టినపట్టుపట్టులు ముట్టి
యలం గ్రుచ్చి ముస్తాభక్షణంబు గావించికొని ఘింకారంబుల గగనం
బగలించువరాహంబులసముత్సాహంబును గంధమందంబున నొండొం
టికి వ్రట పెట్టని దిట్టతనంబునం బోరుకాఱుఁబోఁతులరీతులును గండ
గండూతి పాయం గొండలగండశిల లురలఁ గొండాడు గంధసింధుర

బృందంబులయందంబులును వన్నెలు పకియుంబడఁ బచరించి కన్నుల మసరుగప్పి గుప్పగుప్పునఁగుప్పించు దుప్పులయొప్పును నిచ్చకువచ్చు మెకంబులు పులుమెసవి బలసినట్లుండు పుండరీకంబులును గంభికుంభసంభృతపటల పారణావసానంబున మొయిళ్ళకెగసి పిపాస వాసికొనుకంఠీరవంబుల యకుంఠత్వంబును గన్నులకుం గౌతుకాదానం బనూనంబు గావించుచుండ నావేఁటకాండ్రు బొమ్మయ్యయను మతంబున వెలివారు చుట్టియెదనెదబిరుదుగల జాగిలంబులతోడిబెదరు విలుకాండ్రదప్పట్టుల మొగంబులఁగట్టివలంబడఁగొట్టి ముట్టుకొని తెరలకు లోనుసేసి యొయ్యనమెత్తమెత్తనబొమ్మయ్యయున్న గొత్తుకుఁ దార్చిన నతండు నేర్చినబాణంబుల బాణాసనంబునం .గూర్చియార్చి యేసిన నవి యనువులంబాసి మృగత్వం బుడిగి వైహాయసగమనంబు గైకొని విమానంబులపైనుండి బొమ్మయ్యకుజోహారువెట్టుచు నరుగుచుండె నంత నతనివెంట వచ్చిన వేఁటకాండ్రేటునకుంబూని వానినేయం దొడంగిన నవి తద్ధనుర్నిర్గళన్మార్గణమార్గంబులకు నందక తప్పుదాట్లు గొనుచు నొకండునుం దగులుపడక యున్న నమ్మృగయు లాశ్చర్యంబులం బొంది యస్మదీయాస్త్రనైపుణిఁ దృణీకరించి గొలుసులు నదరినం గెసరి పైకొను కుక్కలకుం జిక్కక చెంగుచెంగున లంఘించి బొమ్మయ్యచేతన చచ్చి గగనగమనం బందుచున్న యవియవి కారణజన్మంబులుగాని యన్యమృగంబులు గావు తత్పూర్వకారణం బీకారణపురుషుండు బొమ్మయ్యకాని యొండెఱుంగనోపండని కొనియాడుచుండ బొమ్మయ్యయుఁ బ్రతిదినంబు నేడేడు మృగంబులం జంపి శివపురంబున కంపె నయ్యెడ॥ 304

క॥ ప్రతిదినమును బోరుటు నర
పతిసహితముగాఁగ వచ్చి ప్రస్తుతు లేసఁగం
గృతదర్శనులై పోవఁగ
శితికంఠుని భక్తసమితి చెలఁగుచుఁ జూడన్॥ 305

సీ॥ పృథుగురుధ్యానమ౯ భిండివాలమున సం
సారపంచాస్యంబు సంహరించి
శరణావలోకముద్గరమునఁ బూర్వసం
చితకర్మ మను యష్టి చిందివైచి
గుర్వాజ్ఞ యను కత్తిఁగొత్తమ్మ పూర్వాశ్ర
మం బను పుండరీకంబు నొంచి
సుజ్ఞాననామకక్షురికవాడికచేత
నజ్ఞాన మను వరాహంబుఁ జంపి॥ 306

తే॥ భక్తియను తోమరమునఁ బ్రపంచమాయ
యనెడు మనుఁబోఁతు బొడిచి నిత్యప్రసాద
మనెడు పెనువింటి నశంబు లనెడు హరిణ
రాశిఁబడనేసి మఱియుఁ జిత్రం బనంగ॥ 307

తే॥ అమలతరశైవవాచకమను కఠారి
చేసి లోకపుంజం బను చిఱుతగండు
గం డడంగించి భాభోక్తిదర వధించి
యీషణత్రయ మను పేరియలుగు మఱియు॥ 308

క॥ హరుమహిమను వట్టంబున
పరవాదిమృగాళిఁ జంపి పరగినయత్యం
తరమృగయాశీలునకురు
ధరమృగముఁ జంపనిదియతథ్యముతల్పవన్॥

వ॥ అతఁడు మహిం జరించునెడ సంశ్రీసరోరుహయుగ్మఘట్టిత
క్షితి శ్రుతిఁ బొందు సూక్ష్మతరకీటపతంగపిపీలికాదిస
త్ప్రితతికి ముక్తిగల్గు నిఁకఁ దత్కరముక్తశరప్రవాహసం
స్థితమృగరాజి శంభుపురిఁ జెందుట కచ్చెరు వంద నేటికిన్?॥

క। అని బసవఁ డిట్లు పొగడఁగ
విని ధరణీశాదిపౌరవిసరమ్ము మను గీ
ర్తనములు సేయఁగఁ గటక
మ్మున నాజొమ్మయ్య యుండె భూనుతుఁ డగుచున్॥ 311

క॥ పూజ్యుఁడగు తెలుఁగుజొమ్మయ
ప్రాజ్యమహత్త్వంబు విన్నఁ బఠియించిన నా
నేజ్యాకృతి తగశివసా
యుజ్యంబును బొందు భక్తియుతుఁడై మఱియున్॥ 312

స్రగ్ధర : రాజద్రాజీవజాండప్రజబహిరబహిర్వ్యాపిరూపాదినానా
వ్యాజానుక్తస్వసంవేద్యపరశివకళాయత్తతాళప్రహస్తాం
భోజాతోద్భూతశిష్యస్ఫుటతరతనుయుక్పూర్వజన్మార్జితైనో
రాజభ్రాజిష్టుసాహ్యత్ప్రతిరయమవు రారాతిదీక్షాతిదక్షా॥ 313

క॥ గురులింగజంగమార్చా
పరిణతకణప్రచార భవ్యాధారా
హరిణాదృక్స్వత వసు మో
హరహిత భాసప్రకార హరగిరిధీరా॥ 314

మాలిని॥ సకలనిగమవేదీ శాంభవాధిక్యవాదీ
ప్రకటగుణకలాపా భక్తహృద్దేశదీపా
వికసితసుతిపద్మా విశ్వభక్తాత్మసద్మా
సుకవినికరమాన్యా శుద్ధసంవిత్సుమాన్యా॥ 315

గద్య॥ ఇది శ్రీమత్పాలకురికి సోమేశ్వరగురుప్రసాదలబ్ధ ప్రబంధ నిబంధ
నశక్తియుక్త శ్రీపిడుపర్తి బసవనార్యవర్యసత్పుత్ర కులపవిత్ర సోమయ
నామధేయ శివకవిప్రణీతం బయిన బసవపురాణం బను మహాప్రబంధం
బునందుఁ బంచమాశ్వాసము 316

షష్ఠాశ్వాసము

కంఠ భక్తజనవా
రాకరసితకిరణ వైదికాభవ సద్వ్యా
క్త్రాకల్పక శివవినుత
శ్లోకోజ్జ్వల పాలకురికి సోమారాధ్యా॥

ఏకాంతరామయ్య కథ

ఆ॥ దేవ మీరు మున్ను ద్విపదగావించిన
బసవచరిత మేను భవదనుజ్ఞఁ
బద్యహృద్యకావ్యభంగి నా నేర్చిన
యట్లు విన్న వింతు నవధరింపు॥

తే॥ అవని వెండియు వెలయు నేకాంతరామ
నామకుం డొకభక్తుఁ డుద్దామబలుఁడు
భవ్యశివసమయప్రతిపాలకుండు
జైనమతమేఘపటలజంఝానిలుండు॥

మ॥ స్వవశీభూతదశేంద్రియుండు భవిసంస్పర్శాదిముక్తుండు దు
ర్భవభీవర్జితుఁ డస్మమార్గహరముద్రాపీఠభద్రుండు శై
వవిశుద్ధాధ్వచరుండు శంభుపదసేవాసావధానుండు కీ
ర్తివిశాలుండు రహస్యభక్తిరతి ధాత్రీపావనాకారుఁడున్॥

క॥ వీర్యఘనశౌర్యమహితౌ
దార్య సుంగాభీర్యవినుతధైర్య క్రమసం
ధుర్యుఁడన నెగసి దినమున
హార్యధనుర్ధరసమర్థనాసంతరమున్॥

క॥ ప్రమథేంద్రలోకమునకుం
బ్రమదంబునఁ జని తదఘ్రిపంకరుహద్వం
ద్వమునకునమస్కృతులు సే
సిమహేష్టతనిష్టగోష్ఠి సేయుచునుండున్॥ 6

ఆ॥ అట్టు లుండియుండి హరసపర్యాకాల
మరుగుదేర నవనికరుగు దెంచి
లింగపూజనంబుసాంగంబుగాఁ జేసి
మఱియునరుగుగోష్ఠిమగ్నుఁడగుచు॥ 7

వ॥ ఇట్లు ముప్పొద్దువచ్చుచుం దోవుచు నచ్చటచ్చటికి నెద్దుగుంది
యిచ్చ వచ్చినట్లు సంచరించు సమయంబున॥ 8

శా॥ భావత్ప్రొద్భవమానమర్ది నిజసద్భక్తిం బ్రహ్మాద్యార్ధమై
యీవిశ్వంబున కన్న నంది బసవాధీశాఖ్యఁ గళ్యాణమం
దావిర్భావము నొంది భక్తివివశుండై నట్టి తద్భక్తిస
ద్భావాంభోనిధి యుబ్బి వెల్లివిరిసెన్ ద్యావాపృథి వ్యంతయున్॥ 9

ఆ॥ బసవమంత్రిఁజూడభక్తినేకాంతరా
మయ్యకటకమునకు నరుగుదెంచి
తనదురాకబసవదండేశుఁ డెఱుఁగక
యుండనున్న యంతనొక్కనాఁడు॥ 10

సీ॥ చెప్పుకాళులతోడ శివమందిరంబొక్కజైనుండుసొరఁగఁదాలోననుండి
యేకాంతరాముఁడాలోకించియోరోరి యీపాతకమునకు నెట్టియవధి
గడపఁజొచ్చితి తప్పుగలదని చెప్పులువిడిచిసాఁగిలిమ్రొక్కు విశ్వపతికి
గాకున్న యమదండఘట్టన తప్పదు ధృతిఁజెప్పుకాళ్ళ నిల్చితివ యేని॥

ఆ॥ శంకదక్కి నిడుసంధులు ప్రిదులంగ
నఱికివైతు నన్ను వెఱవ కతఁడు
దిక్కుగలిగెనేఁడు ముక్కంటిగుళ్ళకు
నింతయాగ్రహింప నేలవినుము॥ 12

క॥ గుడివసతియె వేల్పులకును
నొడయఁడు జైనుండు నుడుగు లుడుగుము గాదేఁ
బడయుము దల యిచ్చి మగుడ
మృడుఘనతయు నీదుధృతియు మెచ్చఁగవచ్చుఁ॥ 13

శా॥ ఈలీలం బరవాదిపల్కు విని యయ్యేకాంతరాముయ్య దు
శ్శీలుఁ వీని వధించు టెంతపని మచ్ఛీర్షంబు ఖండించి స
ల్లాలిత్యస్థితిఁ గ్రమ్మరం బడసి లోలద్వృత్తి జైనాలి ని
ర్మూలోత్పాటన మాచరింతు నని మూర్ధుం జూచి తా నిట్లనెన్॥ 14

క॥ శిర మిచ్చి పడయు టిది య
చ్చెరువె పరవాది వినర శివభక్తజనో
త్కరమహిమ మహాకాలుఁడు
హరునకుశిరమిచ్చి పడయఁడాంబూరఁ॥ 15

క॥ ఆ వార్త విని యెఱిఁగి శివ
దేవున కిచ్చినశిరంబు తిరుగఁ గొనుట పా
పావహ మని కటము లదర
వావిరి గోవిందభట్ట వాఁడితనిష్ఠఁ॥ 16

క॥ తనదుదలదఱిగినిష్ఠం
ద్రినయనుఁబూజించి సూఁడుదినములఁమీఁదఁ
జనులెఱుఁగ వేఱేయొకతల
ఘనరతిఁబడయండె పెక్కుకథలేమిటికిఁ॥ 17

సీ॥ అది విని యొకభక్తుఁ డపహాస్య మొనరించి
యహహ మూన్నాళ్ళన కళవుఁ డచట
లేక తా నెదనుండెనో కాక చచ్చెనో
యనుచు మొరటదవంకయ్య శంక
నఱిముఱిఁ దనతల యట్టకుఁ బాపంగ
నప్పుడు మొలవంగ నదియుఁ దఱుగ
మఱియును దఱుగంగ మఱియును మొలవంగ
మొలచెడు తలయునుడులుచుదలయు 18

ఆ॥ తఱుఁగకుండె నతఁడు తఱుఁగనిభక్తిమైఁ
బూన్చుతలయుఁ బూన్పుఁ బూనుతలయుఁ
బూన్చినట్టితలయుఁ బుట్టినతలయును
బుట్ట నున్న తలయుఁ బుట్టుతలయుఁ 19

క॥ తఱిగిన దఱుఁగని తలయుం
దఱుఁగకయును హరునిఁదాన తార్కొనుతలయుం
గలకంఠుఁ బొదవు శిరమును
వదలుచు హరుమీఁదివంక వ్రాలెడు శిరముల్॥ 20

గీ॥ కన్నులార్చుశిరము గాదనుశిరమును
నులికియులికిపడుచు నొరగు శిరము
నాశలద్వయమును నార్చునట్టి శిరమ్ము
ననుచు నౌను మాటలాడు శిరము॥ 21

క। బొబ్బలు వెట్టెడి శిరమును
గబ్బితనంబున నుమేశుఁ గలయుశిరము పె
ల్లుబ్బుసద్రుద్రొక్కెడు శిరమును
గొబ్బుననగినాల్కలర్థిఁ గోయుశిరముల్॥ 22

క॥ హరువెక్కిరించు శిరమును
బురహరుఁబాడెడు శిరంబుభూలేశ్వరుతోఁ
బరిహాసమాడు శిరమును
స్మరహరుదీవించుశిరము శరణుశిరముగా॥ 23

చ॥ వదిగొని యాశ్వరుం దెగడుపక్త్రము నవ్వెడుమోముశాస్త్రము
ల్చదివెడుమస్తకంబు పురసంహరుఁ దాఁకెడును త్తమాంగముల్
మదనవిరోధితో మసలి మార్కొనుశీర్షము సాధులీలలన్
బదములు నాడు మౌళియును బాపు భళా యనునట్టిమూర్ధముల్॥ 24

తే॥ పందబా యని జంకించి భవుని బలుకు
శిరము నట్టుల హరునిఁ బూజించుశిరము
నగుచు గుడి బిక్కటిల్లెడు నంగజారి
విస్మితుం డయి యందఱు వినఁగఁ బలికె॥ 25

క॥ ఓరోరి వంకముక్కన
నూరుపు నెళ్ళవిఁక నేల యోడితి నన్నున్॥
వారక వేడెముబొంతురె
వీరభవా భక్తిజాడ విన నావశమే॥ 26

మ॥ అనుచున్ శంభుఁడు వంకతం దెకర ముత్యాస క్తిమైఁ బట్టి త
ద్ఘనశీర్షంబులు స్వీయకాంగమున సంతర్ధాన మొందింప స
న్మనమం దెంతయు శంక దక్కి శివుతో మాపంకమై గెల్చె న
న్న నిఁకం జెప్పెడిదేమి భక్తిగతి జైనా నీ కగమ్యంబురా 27

వ॥ అది యట్లుగాక భీకరాకారు లయినయేడుగడవారలం బాలురం దోలిన
శూలిభక్తులమహిమ వినుము॥ 28

తిరునావుంక్కసి కథ

క॥ తిరునావురక్కసీ యనఁ
దిరముగ భూవలయమున నుధృతినుండు జినో
త్కరుఁడన్మునికిని గడుని
ర్భరతరము గ శూలకుట్టుగ్రక్కునఁ బుట్టెన్॥ 29

క॥ అనాప్పికోర్వఁజాలక
జైననరుఁడు మిగులనొగిలి సంకటమొందం
గానతనితోఁ దబుట్టును
దానచటికివచ్చి కని యతని కిట్లనియెన్॥ 30

క॥ ఈమంత్రతంత్రములలో
నామాలములందు నిదిదొలంగదు బ్రతుకం
గామదిఁగలదే నభవ
శ్రీమంత్రము మఱుగుసొరుము శ్రీఘ్రమ తొలఁగున్॥ 31

క॥ శివభక్తానుగ్రహమున
శివభక్తుఁడ వయిన శూల చెడుటయ కాది
ష్టవిశిష్టఫలములనునీ
వవశ్యముగ శివునిబంట వయ్యెదవనుడున్॥ 32

చ॥ అపరిమితప్రమోదమున నానతి భక్తుల సంస్మరించి మం
త్రపఠనపూర్వకంబుగను రక్షధరించిన మాత్ర శూలకు
ట్టుపశమ మొంద నివ్వెఱఁగు నొందుచు నమ్ముని యమ్మృగాక్షికిన్
నిపుణత మ్రొక్కి నీకతననిల్చె నిఁ కిప్పుడు నాదుప్రాణముల్॥ 33

వ॥ అని యతం డాత్మ నొండుఁ దలంపక శశిఖండమండనకృతాభ్యనుజ్ఞుఁ
డయి యూపగలూ రను పురవరంబున కరిగి యందు॥ 34

ఉ॥ పంకజమైన పంకజముఖాతి రతిఁ వెలివాడలోన ని
శ్శంకత నుండు ధన్యుఁడగు శైవపయోద్భవుఁ గాంచి పాదప
ద్మాంకతలంబునఁ బ్రణతుఁడై జినముఖ్యుఁడు నిల్వ సంవిధా
ద్యంకరణుండు గాంచెఁ గరుణార్ద్రకటాక్షనిరీక్షణంబులన్॥ 35

వ॥ అనంతరం బాజైనగురుం డాకుమారు గురుచరణభక్తిపరుంగాఁ జే యనాయత్తపడి కరుణావలోకనమాత్రంబునఁ బురాకృతదుష్కృత పంకంబు పొంకం బింకంజేసి బిసకుసుమసంభవశ్వేతప్రశస్తలిఖితం బులుగ శిఖిశిఖాసితభసితంబు నొసల నొసపుగాఁ బెట్టి భక్తిసం పత్తికిం బట్టంబు గట్టి శివతీర్థసంపూర్ణకలశపుణ్యోదకాభిషేకపూర్వ కంబుగా లింగసంస్కారం బొనర్చి పాంచభౌతికశరీరంబునుం బాపి యంచిత శివ హస్తమస్తక సంయోగంబుల ధరించి యంలింగమంగళ క్రియాకలాపదేశంబున నిత్య సత్వ ప్రసాద సంగతాంగుం జేసి వాయు ప్రాణగుణంబులం బొసఁగుపఱచి లింగప్రాణసంగనిష్ఠా గరిష్ఠుం జేసి శుద్ధచిన్మయజ్యోతిరుద్భాసకంబును నిబద్ధబుద్ధివిషా శకంబు నైనసిద్ధమంత్ర ప్రపంచంబుఁ బ్రసిద్ధంబుగాఁ దెల్పి లేపల జీవన్ముక్తిహేతుభూతం బయిన మహనీయ శివ రహస్యార్థంబుగా నెఱింగించి స్వీయదయావ యోధిఁదేల్చి సద్యోముక్తికరభక్తియుక్తి సంవేత్తం గావింపం దిరునావు రక్కరసియుం బరమశివాచార పారవశ్యంబున॥

మ॥ హరభక్తవ్రతతిం గనుంగొనిన సాష్టాంగ ప్రణామంబులఁ
విరచించుఁ స్మర జిన్మ హూత్సవము చెల్లింపంగఁ బంపుల్మణి
స్ఫురణాలంకృతి వస్తు వాహనములం బూజించు హృద్వ్యాప్తనూ
వరకృత్యంబులు సేయు శంకరదద్వంద్వార్చనాదీనముల్॥ 37

తే॥ భూతిరుద్రాక్షధారణోపేతపూత
గాత్రుఁడై శైవసత్క్రియల్ గడుపుచుండ
జైను లందఱుఁ గని యన్యసమయుఁడయ్యె
వీని నేసుంగుముందిల వేయవలయు॥ 38

చ॥ అని జిను లమ్మహామహుని నప్పుడ పాశనిబద్ధుఁ జేసి వై
చిన నది ముట్టనోడె మదసింధుర మామహిమాఢ్యుఁ భక్తునిం
గొనియును డీకొనంగలదె? ఘోరవిషం బిదిరి త్రవోక త
ద్ఘనవిష మేమి సేయు? పురఘస్మరసేవకు నెవ్విధంబునన్॥ 39

క॥ జ్వలదగ్ని జ్వాలలలో
పలఁ ద్రోయుడు వహ్నియౌరభయదాఽలజి
హ్వాలుచిదిమినహరుభక్తుని
క్రాలదియెజిగియెజిగికాలుకొనునేశిఖియున్॥ 40

వ॥ అట్లు యెన్ని దుర్నిమిత్తంబులు పన్నియు నయ్యంతకాంతకు భక్తున
కుం గృతాంతాలయంబుం జూపనోపక యితం డలిగినఁ దమకుఁజావు
దొలఁగు నుపాయంబు గలుగదని జనము లందఱు తదేయదివ్యపా
దారవిందంబులకు శరణుఁజొచ్చుడు హెచ్చినమచ్చరంబుపెచ్చుము
చ్చుమునింగి తొల్లిటిలాంఛనం బెల్లం బల్లటిల్ల భస్మరుద్రాక్షాది పంచ
ముద్రాముద్రితులం జేసి రౌద్రోద్రేకంబునఁ బ్రతిమలవిటతాటనం బార్చి
వసదు లన్నియు వచ్చి వందరలాడి జైనసమయ కోలాహలబిరుదంబు
గై కొనియెం గాదె మాతిరునాపురక్కసి వెండియు॥ 41

క॥ జలములముముంపుడుబహుజల
ములతనికిఁ జానుదఘ్నములునయ్యేసరి
జ్జరధరుకింకరు జములలు
చలములునొందింపఁగలవె? చర్చింపంగన్॥ 42

తిరుపదంబారి కథ

క॥ ఓరీ చెల్ల తిరుపా
రూరన్ మారారిభ క్తియుక్తుఁ దిరువదాం
డారి యననుండు నాయన
చారిత్రము వినుము వృద్ధజైనులచేతన్॥ 43

సీ॥ అతండు జాత్యంధుఁ డొకట రాఁబోలేమి నభ వాభిషేకార్థమంగజారి
గుడిచెంతనొకబావి యొడికంబుగాఁద్రవ్వ గుద్దలితట్టయుఁగొంచునేఁగి
త్రవ్వుచుఁదద్వాపిదరినొక్కగసికయు లోనొక్కగసికయుబూనిపాఁతి
యారెండినొక త్రగ్గమనువుగా బంధించి దానివెంబడి బావిలోనిమన్ను॥

ఆ॥ వెలువరింపుచుండ ఖలులు జైనులు గాంచి
విఘ్నములు ఘటింప వెఱవ కతఁడు
త్రవ్వ గనికయుగముదగ్రతఁ బెఱికి త
ద్గుణముఁ ద్రెంప నతఁడు కుపితుఁ డగుచు॥ 45

క॥ మృదుచేత నపుడ కనుఁగవ
వదసి జనుల నెల్లఁబదలుపఱచి వసదులం
బదఁద్రోయింపఁదెమున్ని
ప్పుదమినిరువదాండి దుష్టపుంగవమటియున్॥ 46

పిళ్లనైనారునకుఁ బార్వతి పాలిచ్చిన కథ

సీ॥ శ్రీకాళి యనుపురి శ్రీకంఠునికుమారు
నంశంబుమూర్తియై యలరు ననఁగ
నొకశివ బ్రాహ్మణు నుదవనితంబున
నలిఁ బుట్టెఁ బిళ్ళనైనా రనంగఁ
బెరుఁగుచు నుండంగఁ బ్రేమతో నొకనాఁడు
చంకఁ బెట్టుకపోయి సరసిదరిని
సుతు డించి తద్వారి సుస్నాతుఁ డగుచుండ
నవ్వేళ నుడువీథి హరుఁడు నుమయు 47

తే॥ మహితమణిమయదివ్యవిమాన మెక్కి
చనుచు సరసీతలంబున సంచరించుఁ
బాలకుని గాంచి జగదంబ ప్రాణనాథు
తోడ నిట్లను ననుకంప తొంగలింప॥ 48

శా॥ అల్లాబాలుఁడు మామకీనసుతుఁ డట్లాడంగఁ బాడంగ నా
యుల్లం బెల్లఁగరంగెఁ జన్నుఁగవఁ బాలుబ్బెఁ దదృశాదృ
గ్వాల్లభ్యంబు ఫలింపఁ బాల్గుడిపి యా కన్నొత్తుసందాఁకఁ దే
రల్లాడింపక యుండుమీ యని పతిం బ్రార్థించి తా నర్భకున్॥ 49

శా॥ చేర న్వచ్చి కవుంగిలించుకొని తచ్ఛీర్షంబు మూర్కొంచు జ
న్మారణ్యోరుకుఠారధారలుగ స్తన్యంబుల్ పిచండంబు నిం
డారంగాఁ గుడిపించి వెండియును దివ్యద్భర్మ పాత్రంబుతో
క్షీరంబుల్ దయివారఁగాఁ బిదికి యిచ్చెఁ బాలుపై మచ్చికన్॥ 50

క॥ ఈరీతి గౌరి తత్సుతు
గారవమున శంభుబత్తుఁగా శాంభవదీ
క్షారూఢిఁ జేసి శంకరు
తేరిపయికి నేఁగె నంగుదేరు మొగముతోన్॥ 51

తే॥ అంతలో నీళ్ళఁ గ్రుంకిన యాద్విజుండు
స్నానకృత్యంబు సకలంబు సరగఁదీర్చి
సరసి వెల్వడి వచ్చి విస్ఫారదివ్య
గాత్రదీధితియుతుఁడైన పుత్రుఁ గాంచి॥ 52

క॥ ఓరీ సుత! చన్నిచ్చిన
వారెవ్వరు నీకు నిటకువచ్చి; వఱలు బం
గారంపుఁ గోరయును నీ
క్షీరంబులు నేడ గలిగె శీఘ్రమచెపుమా॥ 53

క॥ ఇచ్చటి కెవ్వరు వచ్చిరి
చెచ్చెర నెచ్చటికిఁ జనిరి చెప్పుమ లేదా
చచ్చెదు నానే ననుచుఁ
విచ్చలవిడిజన్నిదమున స్రేయంజొచ్చెన్॥ 54

వ॥ అప్పుడాబ్బాలుండు॥ 55

ఉ॥ కన్నులఁ గాఱునీరు సెలకట్టఁగఁ దాళులఁ గ్రమ్మ దుగ్ధముల్
సన్నపుఁ జెక్కులం గలవిషాదము ఖేదము మోముఁదమ్మిపైఁ
జెన్నొలయంగఁ గోర దలచేతులఁ గప్పుచుఁ జూచి యవ్విధ
నన్న యదేల నన్నదఁచె దల్లదెమింట రథంబు గంటివే॥ 56

సీ॥ అద్ది శంభువిమాన మందుండి యయ్యాళు
కడ మనుకాంత యిక్కడికి వచ్చి
ప్రమథలోకాధీశు బడి వాయకుండెడి
యింతి యిచ్చోటికి నేఁగుదెంచి
తరుణచంద్రవతంసు దాపరిచుట్టంబు
కరుణావతంసయై యరుగుదెంచి
యసమాక్షుకడనుండి యంచితాంబుజపత్ర
సమనేత్ర యిచట పాదములు మోసి 57

తే॥ కాలకంధరుకడనుంచి కంబుకంఠి
యింతకన్నను మున్నిట కేఁగుదెంచి
పత్యురశ్చందనాంకనభాస్యురోజ
యుగ్మ యగునొక్కయుగ్మలి యొయ్యఁ బొలిచ॥ 58

సీ॥ ఉరగేంద్రహారని యూరుపీఠికనుండి
వరరత్నహార మివ్వలను బెట్టి
నమ్మహాక్షపతాకు నర్ధాంగమునసుండి
శాంకరి యిప్పాటలంకరించె
నురుజటాజూటాంకు నొదలిలో సాఁబాలు
వరమణిమకుట యిద్దరకు వచ్చి
ముల్లోకములతేని ముందరిదెసనుండి
యెల్లలోకములకుఁ దల్లి యిటకు॥ 59

తే॥ వచ్చి కడుపారఁ జన్నిచ్చి స్వర్ణపాత్ర
పాలు పిదికిచ్చి మచ్చిక గిలుకొనఁగ
సింగి ముసు నిల్పి వచ్చిన సీలగటని
గూడఁ జనుచున్న యది యదె చూడు మనిన॥ 60

క॥ ఆవిప్రుఁడప్పు డాశ్చ
ర్యావిహితమనస్కుఁడై మహాదేవునకుఁ
దేవికిఁ బ్రణమిల్లి స్వకీ
యావాసంబునకు సుతసమన్వితుఁడగుచుఁ॥ 61

క॥ చనుదెంచి సతియుఁ దానును
ననుపమసుఖలీల నుండ నగజాపీన
స్తనపానశక్తిఁ గలిగెఁ 63
ఘనతరసర్వజ్ఞతాధికం బగుసిద్ధుల్॥

క॥ రేపకడ గుడికడకు న
ప్పాపఁడు చనుదెంచిబహుళభంగుల నుబ్బుఁ
దీపితమతి నుతియింపఁగ
నాపార్వతి మెచ్చి యిచ్చె నాపాపనికిఁ॥

క॥ సురియయు సువర్ణతాళముఁ
గరుణనొసఁగభక్తినమ్రమగతిఁ గైకొనితుం
బురునారదాదిగదితో
త్కరముల మీఱంగఁ బాడెఁగఱకంఠుకడఁ॥ 64

తే॥ బాలునకు మెచ్చి యిచ్చె శ్రీకాలనాథుఁ
డవనిఁ బ్రతిలేని హేమసింహాసనంబు
చెల్వ నొప్పగు ముత్యాలచత్రంబు
వెలిగొడుగులును నక్షయం బగు నిధియును॥ 65

సీ॥ పరమేశుఁడొసఁగినపసిఁడిదండలయందలం చెక్కి ఘనవైభవంబుతోడ
బౌద్ధచార్వాకాదిపరసమయములకు ధూమకేతు వనుచు భూమలీలఁ
గాహళల్ మ్రోయంగనోహటింపకచనియుత్తుంగచోదనియుగ్రభక్తుం
గావించితన్ను సౌగతసహస్రయుగంబుగొలువంగనాబౌద్ధకులముగాంచి

ఆ॥ యందు రెండు వేలునభవ భక్తులఁజేయ
వారుదన్నుఁగొలిచివరుసనడవ
శైవభక్తిచేత జైనమతస్థుల
కెన్ను గానుపింపఁ జేసి మఱియు॥ 66

సీ॥ మథురాధినాథుని మహిషి శంకరభక్తి
యగుట తత్సమ్మతి నచటి కరుగ
నా ప్రోలి జైన బౌద్ధాదు లందఱుఁ గూడఁ
జనుదెంచి నృపుఁ గాంచి మనుజనాథ
జ్ఞానసంబంధి నాఁగను నొక్కబాలుండు
వేదబాహ్యసమయవితతిధూమ
కేతువునాఁ గ్రొవ్వి యేతెంచె మనపురి
వెడలింపవలయు నా విని వింథుండు॥ 67

తే॥ పలికె నుత్తుంగచోళభూపాలవరుని
దేశికుం డఁట యతని నుద్వృత్తి మెఱయ
నూర కూ ర్వెడలింపంగ నుచిత మగునె
వాదమున వారినోడింపవలయుఁ గాక॥ 68

క॥ అన విని జైనమునులు పదు
నెనేమిదివే లొక్క మొగిన యేఁగియు నబ్బా
లునితో నొకఁడైనను గీ
ర్త్యాన నోపకపోయి రానతనను లగుచుఁ॥ 69

వ॥ అట్లతనిచేతం బరాభూతులై యపాయభీతులైన జైనపిశాచు లమ్మ హాత్మ మందిరంబున నర్ధరాత్రిసమయంబున నగ్నిం దరికొల్ప నది యును దదుదవసితం బాహుతిఁ గొననోహటించి ముందర నిల్చినం గదియం బిల్చి యోరిహవ్యవాహ మదీయగేహంబు దాహం బొనర్ప వచ్చితె మెచ్చితి నిన్ను మున్ను మాపీరపద్రుం పచ్చుద్రదళోద్రోద్రే కంబున జిహ్వలు గోసి విహ్వలుం జేయునపుడు తప్పినొప్పి మిగులు ముక్కిప్పుడు చెక్కించుకొనఁ దలంచితె? దానికి మంచిదయ్యె మీ జనులశక్తియుక్తిం గనియెదు గాని యీప్రోలిభూపాలు మేను సొచ్చి తాపంబు హెచ్చింపు మీతప్పు గాచితి; వే చనుమన ననలంబు మహా

ప్రసాదంబని యతనియనుజ్ఞ శిరసావహించి యతనియెడ కేతెంచి॥

సీ॥ అనల ముజ్జ్వలరూపమై వచ్చి భూపాలు
నుపతాప మొందింప నోర్వలేక
నేలమంచంబునఁ గూలంగఁ దత్సతి
నుపతాప మొందింప నోర్వలేక
నేలమంచంబునఁ గూలఁగ దత్సతి
మంగయ క్కరసి యమ్మందలేశు
సమ్మతిఁగా జ్ఞానసంబంధిఁ బిలిపించి
విపుల మోపఁగ మ్రొక్కి విన్నవింప
మూఁగి జైనుల మొత్తముల్ వినఁగను నిట్టు
లను నాఘనుండు పిశ్శనయనారి॥ 71

ఆ॥ యిందులోననెవ్వఁడేనియు నీరాజు
నొదలితాపముడుప నోపువాఁడు
కలఁడె యనఁగ మానఁగలము మేమనిచెప్పి
జనులు రాజుకడకుజేరవచ్చి॥ 72

మ॥ తిరునీ రప్పుడు స్వీయమందిరమునన్ దెప్పించి పంచాక్షరీ
వరమంత్రంబునఁ గూర్చి తద్ధరణిభృద్వామేతరాంగంబునన్
వరుసన్ జల్లిన ఝల్లునన్ వదలి తద్వామాంగముం గూడ నా
వరభాగంబున నిమ్మడించెఁ దనుతాపం బైన నాజైనులున్॥ 73

క॥ మానక వార్మంత్రింపం
గా నినుమడియైనకరణిఁ గాసఁగ నైనన్
భూనాథుఁ డపుడు కడుదీ
నానన్యుఁడై యిట్లుపలికె నందచు వినఁగన్॥ 74

క॥ శ్రీరమ్యనేత్ర గొబ్బున
నారోగ మణంపవే ఘృణాపాత్ర లస
చ్చారిత్ర పిళ్ళనయనా
రీ రంజితగాత్ర హిమగిరిసుతతనూజా॥ 75

మ॥ అని నానావిధదీనవాక్యతతులం బ్రార్థింప భస్మంబుఁ ప
య్యనఁ బై జల్లి కరంబుఁ ద త్తనులతం హత్తించి ముమ్మారు మే
నును దాఁకన్ రుజాతోన మున్నుగల మేనుంబోయి సౌందర్యపాం
ద్యనిరూఢోక్తికిఁ బాత్రుఁడై జనపతుం డాజ్ఞానసంబంధికిన్॥ 76

మ॥ తనవామాక్షియుఁ దానుఁగూడి ధరపై చంద్రప్రమాణంబు ల
త్యనురాగంబున నాచరించి యుచితోద్యత్సత్క్రియల్ సల్పఁ గై
కొనుచున్ జైనులఁ జూచి యింక మము మారోగ్యశక్తిమీకున్న నం
దునకైనం జనుదెండు మీప్రతిభ వేతూలింతు రాఁజాలినన్॥ 77

క॥ అనియో జైనులు మాటలఁ
బనిలేదిఁక మాకుమీకుఁ బ్రతినవినుఁడుమ
జ్జిన శివనామములనుజీ
ట్లను వ్రాసిహుతాశముఖము నమరఁగవైవన్॥ 78

ఆ॥ అందు నెవరిచీటి యగ్నిఁ గాలకయుండు
వారె గెలిచినట్టివారఁ లనఁగ
నవనినాథుఁ జూచి యాజ్ఞానసంబంధి
దానికేమి భక్తిన్యాన మగునె॥ 79

సీ॥ పసిఁడితో నొకకుక్క పిల్లు దూచినపత్రఁ
బసిఁడికి నయ్యెమ్ము పాటి యగునె
పాలకావడికుండ బరవున కొకవంక
తాలు పెట్టిన తాలు పాలసరియె
మలయజం బొకవట్టిమ్రాఁకుతోఁ బడికట్టి
తూచిన సద దానితోడి దగునె
శివమంత్ర లెక్కతో జినమంత్రలెక్కయుం
గూర్చిన నది దీనికొలఁది యగునె॥ 80

ఆ॥ యనితలంచి చీటి యప్పుడుశివయను
నక్షరములు రెండునైదునేండ్ల
శిశువు వ్రాయు వారిచీటియు నదియును
మానవేశుఁ డగ్నిలోనవైచె॥ 81

ఆ॥ అట్లువైవఁ బూనినంతనే సురసుర
కమలె జినులచీటి ప్రమథనాథు
పేరిమంత్రలెక్క వారిజహితుఁగన్న
కమలదళము భంగిఁగానఁబడియె॥ 82

క॥ తలచచ్చితొఁకచావక
మెలఁగెడుగతిజినులుమఱియు మేకొనిముమ్మా
ర్గలకొని గెలిచిన గెలుపని
దొలుతటిగతిఁజీట్లువ్రాసిదు స్తరభంగిన్॥ 83

క॥ కావేరీమధ్యంబున
వైవంగా నేటి కెదురు వచ్చినమంత్రం
బేవిజయలెక్కపోయిన
దేవిఱుగుడులెక్కయనుచుఁ దెగునబల్కన్॥ 84

క॥ వినిశైవాగ్రణి ధరణిపుఁ
గనుఁగొనికోమటినిబొడువఁగానింకొకమా
ర్గనుబొడువు చూతుఁ గానీ
యనుగతి జారినను నిడురనవనీనాథా॥ 85

క॥ ఓడినవారల సందఱు
చూడంగాఁ దప్తలోహశూలంబులనో
నాకడతివియింపుము నృప
చూడామనియనుడు రాజుసుముంఖుడచుఁకన్॥ 86

క॥ జనపతియుతముగ నదికిం
జని తన్మధ్యమున రెండు సరిగా వైవన్
జినలెక్క యొరవోయెఁ
మనసిజహరుమంత్రలెక్క నది కెదురెక్కెన్॥ 87

క॥ ఈయిల జినుల భ్రమించెడు
మాయలు మంత్రములు శంభుమంత్రముతో నీ
డే యని పొగడఁగ నానృపుఁ
బాయనిహర్గమున శంభుభక్తుం జేసెన్॥ 88

వ॥ అట్లు చేసి పదునెనిమిదివేల జైనమౌనులం బొదివిపట్టితెపించి మున్ను
గలసిరియా అనుమహాత్ముండు సేయించినయినుపతొట్టులం గాల్పించి
యందుల నందఱందివియించి యిద్ధరణిం బినపూరు మహత్త్వంబు
ప్రతిష్ఠించుట వినుటలేదె! పెక్కు లేల ప్రేలెదు? జైన! వెండియును
వినుము॥ 89

నిడుమూరుని కథ

మ॥ నిడుమారుం డన నొక్క భూపతి భవానీహృదభక్తుండు నె
ల్లెడఁ దా నేలెడునట్టివేల జినులం గాఁపుండఁగా నియ్యెడ
య్యెడ దక్కం ధరణీతలంబు జినభూయిష్ఠత్వముం బొందఁ న
ప్పుడ తద్భూపతి యట్ల జైనసుయమై పోయెం జూమీ సర్వమున్॥ 90

మ॥ అని చింతింపుచు నున్న భూరమణుఁ గొల్పించి సంబంధ బో
డని స్వాబ్ఛాత్మునిఁ జేసి జైనునినరూపక్రోధుఁడై యిట్లుచో
ట్లను దింపించె నసంగఁ దా విని యనల్పం బైనహర్షంబునం
జనసంఘంబులఁ బిల్వఁబంచి పలికెం జిత్తంబు లూటాడఁగన్॥ 91

క॥ మీ రింతకాలమును శ్రు
త్యారంభము లుడిపి యోజనాంతరశాస్త్ర
స్వైరమతంబుల మాప్రజఁ
గాఱియఁ బెట్టితిరి వరము గలుగద యుండెన్॥ 92

క॥ శ్రుతిబాహ్యులార సన్నుత
మతిహీనమనస్కులార మహిఁ బశుకర్మా
న్వితునొకనిని సర్వమునకుఁ
బతిగాఁదలఁతురు దలఁపరుపశుపతివరమున్॥ 93

క॥ పొసఁగని శూన్యపుబోధలు
బసవడిభస్మములె; కాని పాతకులారా
మసలుచు నద్వైతోక్తుల
నసమరక రచింపుచుండు నంత్యజులారా॥ 94

క॥ సదమలవిజ్ఞానము త్రో
వదొలఁగి యజ్ఞానబోధవారధిఁ ద్రెళ్ళన్
మదిఁదలఁపుచుండు ద్వేషా
స్పదులగు మీనెత్తి బంత పడ్డట్లయ్యెన్॥ 95

క॥ అదియెట్లన్నన్ శంకరు
సదమలభక్తుండు జ్ఞానసంబంధి యనం
బొదలుచుఁ బాండ్యక్షితిపతి
సదనంబున కరుగుదెంచి సత్కృతుఁడగుచున్॥ 96

సీ॥ సకలప్రమాణదృష్ట ప్రత్యయంబులఁ
గాలకంధరు జగత్కర్త గాఁగ
సుప్రతిష్ఠ యొనర్చె సుగతాతిమతముల
పేళ్లెల్లఁ దుడిపించి పెద్ద పిన్న
లెల్లరఁ బట్టించి యినుపతొటులఁ బెట్టి
యుపొండుభూపాలు నపుడ యభవు
భక్తునిఁ గావించె; బ్రతుకంగ వలతుఁ రె
ల్లరు నిట్టి మామారవైరిదైన॥ 97

ఆ॥ కొలుపు నెలమితోడ గొలువక వచ్చినఁ
గాలినట్టి యన్నశాలములను
దలలు క్రిందు గాఁగ బలిమిమై దివియింతు
ననుచు ఖడ్గహస్తుఁ డగుచుఁ గడఁగి॥ 98

ఉ॥ ఈనిడుమారభూమిపతి యింపలరఁ గాల్చెను యిప్పుడుకొలఁ
మానక గ్రుచ్చు నిందు కనుమానము లేదని యాక్షణంబులో
మానినభీతి జైనమత మొల్లక ధైర్యము పెల్లగిల్ల నై
వానుగులైనఁ గాంచ వినవా మును సంవిదసర్వ యర్హతన్॥ 99

క॥ ఓరీ జినః మఱి వినరా
శ్రీరమ్యుం డగుచు నల్ల చెల్లని తిరువా
రూరన్నమినంది యనం
గా రాజిలు సువ్రతంబు గడఁపుచునెపుడున్॥ 100

వ॥ ఆ వ్రతం బెట్టిదనిన॥

క॥ ఊరెల్లఁ దిరిగి యాజ్యము
దీరత నార్జించి వేయుదివియలు దినముల్
మారారికి నర్పించుచు
నీరీతి వ్రతంబుఁ బట్ట నేపారంగన్॥ 101

చ॥ జడమతితోడ నప్పురము జైనుఁడు మొత్తమునిచ్చి యిప్పుడున్
మృదుశరణుం డితండు, యితనిం బుత సుంచిన యుంచు వేఁడి యొం
డెడ కెదరింపఁగావలయు నెయ్యది గొని పుంచుఁ దా
రుడుగక పెక్కు చందముల నూహయునేర్పుచుఁ బల్కి రందఱున్॥

తే॥ ఆలపాడుశిలో నతఁ డిడుదీపంబు
దీపములు వేయు ముట్టింగఁ జాపలమున
నేయిఁ బోయకుఁ డీ యన్నఁ బోయ రట్ల
నూర నెయి పోయకుండిన నుండఁ దతఁడు॥ 103

క॥ అనినిశ్చయించియాజ్యము
తనికిం బోయకుఁ దటంచుఁదమపురికెల్లన్॥
వినుపింపనేయి యొకరయి
ననుబోయకపోవఁ బ్రాణనాథునితోడన్॥ 104

చ॥ మృడుపురమెల్లఁ ద్రిమ్మరిన మేలిఘృతం బొకయింతరాదు మే
న్విడుతును నిత్యదీపములు వెయ్యిటిలో నొక టారెనేని; నీ
యడుగులయాన యన్న నతఁ డాతనిదార్ఢ్య మెఱుంగఁగాన న
ప్పుడు నిజరూపు దాల్చుకొని పోయెనమిత్తుని యగ్రవీథికిన్॥ 105

వ॥ అట్లు ప్రత్యక్షమై హరుండు నందికిట్లనియె॥

క॥ మును వరదసోముఁ దర్ష్యం
బున దీపములెత్తినట్లు భూనుతమన్మ
జ్జనవాపినీట దీపము
లొనరింపుము నీవ్రతం బసూనతఁబొందున్॥ 106

క॥ నీయను వెఱఁగకయి ట్లొ
న్యాయముఁజేసినజినాలయంబుల పశువుల్
మాయంబయ్యెడుమనిహరుఁ
డాయతమతినానతిచ్చియరిగెన్సరగన్॥ 107

క॥ హరుఁ డానతిచ్చినట్టులఁ
బరమానందంబుఁ బొంది భక్తుఁడు దీపో
త్కరమున్వాపిజలంబులఁ
బరగింపుచునుండెభక్తిపరవశుఁడగుచున్॥ 108

ఉ॥ అప్పుడు జైను లిండ్లఁ గల యావులు నెన్నగొడ్డులుం
దుప్పునఁ దూల జచ్చి ధర దుప్పుడు రాలినరీతిఁ బోయినం
దప్పుడు నమ్మహాత్మునకుఁ దప్పొనరించుట నింత పుట్టె నం
చప్పరమేశభక్తుకడ కందఱుఁ బోయి నమస్కరించినన్॥ 109

క॥ అసదృశకరుణాలోలతఁ
బసులకుఁ బ్రాణంబులిచ్చి బౌద్ధజనులకుఁ
వెస శి[illegible]కరం
బొసఁగుటముచు వినవె జైనయోరిదురాత్మా॥ 110

సాంఖ్య తొండని కథ

సీ॥ వెండియు విను సాంఖ్య తొండండు నాచోడ
మండలంబున శాంతమంగ యనఁగఁ
బరగుపురంబున బౌద్ధు లండఁజు జనిం
చినబుద్ధి పెంపున విరతఁ దగుచుఁ
దొలి మేనితనతపఃఫలమున శివతత్త్వ
నరవాసనావంశపరతఁ బొదలి
భక్తుఁడ నైనను బ్రదుకంగనియ్యరు
భక్తుండఁ గాని నా బ్రతుకదేల? 111

ఆ॥ యీశ నీదు భక్తిహీనుగర్భంబున
నన్నుఁ బుట్టఁ జేయఁ జన్నె యిట్లు
మఱచితే మొకాకమలదారులిండ్లను
మలవిముక్తులెట్లు మెలఁగువారు॥ 112

క॥ ఆమద రెండామడ నీ
సీమఁ శివభక్తి పేరుఁ జెప్ప రిఁక వినం
బో మెన్నండును వినమది
యే మున్నొనరించినట్టి యెనరినఫలమో॥ 113

క॥ పండిసరతినినుఁగొల్చుచు
నుండు నుపాయంబుగాన కురగాంకితజౌ
ద్ధుందనయియెట్లు శ్రుతిజా
హ్యుందనగుదున నెడిచింతయుడివోదెపుడుఁ॥ 114

వ॥ అట్లుగాన నెట్టిన జైన బౌద్ధ చార్వాక దుష్పథంబులు మూఁడును వేద
బాహ్యంబులు గావున వాని నిర్మూలనంబుగావించు నంతకు నంత
కాంతక నిన్ను ముప్ప్రొద్దు మూఁడేసిజాల దువ్వంగల నదియ నా
వ్రతం బనియట్ల సేయుచుండె, నయ్యెడ॥ 115

మ॥ అది యేనాళ్లను వారలేనికిని జూడన్ రాక యూటాడు నె
మ్మది నయ్యేనుదినంబులుం గడపి యామర్నాటిరేపాటఁ బం
చదినాశ్మంబులుం రవ్వఁగాఁ దలఁచి చంచద్భంగిఁ బాషాణముల్
వెదుకం జొచ్చెను లెక్క పెట్టుకొని యావిర్భూతఖేదంబునన్॥ 116

ఆ॥ ఇట్టులే యేరి యెన్ని బాల్వేసిన
నీవు తెమలి పడవు భావజారి
వేసివేసి యేను విసికితినిఁకనొండు
చాలుననుచుఁ బెద్దచావుబాయి॥ 117

వ॥ ఎత్తి నెత్తిపై వేయనున్న కన్నెఱింగి॥

చ॥ అది హరుఁ డాత్మహస్తమున నల్లటు వోవఁగఁ దట్టి సంయముల్
హృదయపదంబునం గను మహేష్టనిజాకృతి మ్రోల నిల్చి వేఁ
డెది భవదిష్టమైన పద మిచ్చెద మెచ్చితి నన్న నాతఁ డ
మ్మదనమదాపహర్తకు సమాదరణంబున మ్రొక్కి యిట్లనున్॥ 118

చ॥ హరి విధు లంతవారు భవదాదియు నంతముఁ గానలేని శ్రీ
యురుతరలింగమూర్తివి సమున్నతసన్నిగమాంతకావ్యము
ల్వ్యవసగ నిట్టివాఁడ వనలేవు నినున్; ఘనలింగమూర్తి శా
స్త్రరుచిరవేదముల్ వెదకఁజాలవు నీనిజలింగరూపమున్॥ 119

చ॥ సనకసనందనాదిమునిసంఘము యోగిశక్తిఁ జూడఁ ద
స్మసముల కందరాని పరమం బగు చిన్మయచారులింగమూ
ర్తిని గురుశేషవాసుకి సరీసృపకీర్తితకీర్తి లింగమూ
ర్తిని నిన్నుఁ గంటి మంటిఁ గలదే మఱి యిష్టము వేఱ వేఁడఁగన్॥

సీ॥ మల్లెమొగ్గలవేయు మదనునిదేహము
వేఁడిగాఁ జేయుట పాడి గాదె?
బాలశశి చిన నన్ను నోలిఁ బాలించితి
కరుణారసాకరకలితబుద్ధి
హితము సహితమును నుతియును నిందయు
స్మరహర నీ కొక్కసరియ కాదె?
భక్తవత్సలతఁ బరాత్పర భవ భర్గ
ముక్తివల్లభ దయామూర్తిమూర్తి 122

ఆ॥ వగుట మున్ను నిన్ను నగ్గించు మలహణుఁ
దట్టు లపహసించి యమ్మెనయును
నొక్కరీతి నిన్నుఁ దక్కంగ గొంఱెరె కా
వున మహేశ నిన్ను మనుప వేఁడి॥ 123

క॥ ఈబాయి పావురాయిగ
ధారుణి నీగుళ్ళ నెల్లఁదగ నిల్వఁగ మా
రారీ యనుగ్రహింపన
నారాజధరుండు పుడమి నట్టుల నడపెఁ॥ 124

క॥ మనమున నలుగుచు శ్రుతిబా
హ్యనరకకూపాయనంబు లగు మీమతమే
ఘన మని మొఱఁగెడుబెడుగులఁ
దునుముట వినవాక్కొ సాంఖ్యతొండఁడుజైనా॥ 125

కోపూరు బ్రహ్మయ్య కథ

క॥ కోపూర మఱియు బ్రహ్మయ
నా వినుతికినెక్కె శంభు నమ్మె నశరణుం
దావీటిలోనఁ గల జై
నావలికిం దనకుఁ దర్కమైనం దెలుచుఁ॥ 126

క॥ హేతూదాహరణాదుల
నాతులువల గెలువవార లంతఁ బొక
త్యాతతముగ నొకవటభూ
జాతంబుం జూచి శంభుశరణునితోడన్॥ 127

చ॥ పలికిరి వెండియును జినులు పత్రము లన్నిట నిమ్మహీజమున్
నిలువున నీఱుచేసెదవొ నీఱుగ మే మొనరింపఁ గ్రమ్మఱన్
మొలవఁగ జేసెదో యకట నొక్కట నిల్వుమటన్న నవ్వ న
వ్వొలయముఁగ మాకుఁగాల్పఁగనయు క్షముకాల్పుఁడు మొల్వఁజేసెదన్॥

చ॥ అన విని మంత్రతంత్రముల నావటభూజముఁగాల్చి రజ్జినుల్
మనమున వారిమంత్రములు మందులు మాఁకులు చీరికైనఁ గై
కొనకయ భూతిచల్ల నది గొబ్బున నెప్పటియట్లయుండె; నుం
డిన నది గాంచి మీజినులు డించిరి పంతము లంతమీఁదటన్॥ 129

క॥ కోపూరివసరు లన్నియు
వావిరిఁ జెరిపించి జైనవర్గంబులు వా
పోవఁగ జముపురికనుపం
దే? వినవే! బ్రహ్మధీరుఁ దేవున జైనా॥ 130

దేవరదానయ్య కథ

క॥ ధరమఱియు బొట్లచెరువనఁ
బరగుంబురి; జినులుతామువది వేల్గొలువన్
గర మొప్ప నొక్క జైనుం
డురుమతి దేసింగుబల్లహునకుంగురుఁడై॥ 131

క॥ సప్తతి శతజినవసదులు
గుప్తంబుగఁ జేసి నృపతికుంజరునకు న
త్యాపుండపోలెజి సం
తృప్తి యొనర్పుమని బోధదినముం జేయున్॥ 132

క॥ దేసింగఖల్లహాఖ్యుని
శ్రీసంగళదేవి పార్వతీపతిభక్తో
ద్భాసితమతియుత దేవర
దాసయకతిభక్తయగుచుఁ దామనుచుండున్॥ 133

వ॥ అట్లుండు నది తనపతి యర్థానర్థబోధాయచిత్తచిత్తుండై దుర్వృత్తి వర్తించుచుండంబునుం బొట్లచెరువునం దచ్చెరువుగా నేడునూర్లువసదులుగట్టి యనల్పగర్వనిర్వాహకుండై యొక్కజైనుండు భూజానికి గురుఁడై యిరువదివేవురు శిష్యులం గూర్చుకొనియున్నవాఁడన్న సంగతియు నెఱింగించి స్వామీ విన్న యదిప్రొద్ద యుద్ధురాత్ముల వెంపడగింప విచ్చేయవలయునని తన గురుస్వామియగు దాసయ్యగారికి విన్నవించి పుత్తెంచిన సమ్మహాత్ముండును నాక్షణంబునను కదలి పొట్లచెరువునకు వచ్చుసమయంబున॥ 134

చ॥ తెరువునఁ బెక్కువిఘ్నములు తెప్పునఁ బన్నిరి యర్థబాధముల్
వరుసన వాని నన్నిఁటి నవారణ సూకుచు బెక్కుసేయు కు
ద్ధురగతి నేఁగుదెంచుడు వధూమణి దండసమన్స్రియాపరం
పర లొనరించి తత్కృపకుఁ బాత్రత నొందె సమందవైఖరిన్॥ 135

ఆ॥ ఉచితసత్క్రియాదులొనరించి యూరిలో
నిమ్ముగలబిడారమిచ్చి పంప
నాతఁడుండనట్టు లయ్యూరిజినులెల్లఁ
గూడిపోయి రాజుతోడ ననిరి॥ 136

క॥ శితికంఠభక్తుఁ డిందు
న్నతతిం గలహంబుపుట్టు నరనాయక యు
ద్ధతులు జినులసకుఁదనఁ ద
న్మతపక్షంబునన్నృవుండుమానినికనియెన్॥ 137

క॥ పతి చన్నగతియచనఁ దగు
సతికిఁ సతిపతులువేఱుజాడలఁ జనునీ
వ్రత మేయుగంబునం గల
దతివా॥ నీకేల వారి నారాధింపన్॥ 138

క॥ ఏనాఁటిబుధులు సతి పీ,
రా॥నీకుం గురులు వీరి రయమున మరలం
గాననుపుజినులు వినినఁ
మానిని మీగురులకుం బ్రమాదమువచ్చున్॥ 139

చ॥ అన విని కోపదీపితముఖాంబుజయై నృప వీరి రాక మీ
జినుల నడంపఁగాని మఱి చిక్కనకార్యము లేదు భర్తకుఁ
వనితకు నొక్కజాడన చనందగు నంటివి శిష్యదేశికుల్
చనుదురే వేఱుమార్గములఁ సాములు మెత్తురెః శాస్త్రసిద్ధమేః 140

సీ॥ నావివాహమునాఁడు నీవు చేసినబాస నీవతలంచుకో నృపవరేణ్య
దానిఁ దప్పెదవేని తరుణి నిం కోర్తు నీయిచ్చకువచ్చినఁ దెచ్చికొమ్ము
విడువుమునన్నును నుమ్మృడునిగా నన్యంబుద్రోడుక నీమదినాడంబరదు
పెలుచఁ
గాదేని నాడింపు వేదశాస్త్రపురాణవాదతర్కంబుల వారి వీరి॥ 141

ఆ॥ నంచు సంగళవ్వ మించిపల్కుచు సతి
కుహకజనుల నెల్ల గుంపుగూర్చి
వారివలపటను నవంబైన రత్న సిం
హాసనంబు పెట్టి యందుమీదఁ॥ 142

చ॥ తనగురునాధు జైనఘనదర్పవిదారణు నుంచి భక్తిన
వ్వనరుహపత్రనేత్ర గురువర్యపదాబ్జము లొత్తుచుండఁ ద
జ్జినులకు మంత్రతంత్రములఁ జేష్టల నింద్రమహేంద్రజాలసా
ధనముల మాయకంబులను ద్వైతమ తేతరుశూన్యభాషలన్॥ 142

క॥ వాదించుజినుల నెల్ల న
నాదరమునఁజూచి సభికు లౌదల లూఁపఁ
వేదాంతము సిద్ధాంతము
గా దౌనని పెనఁగు శ్రుతిని కాయములందున్॥ 144

క॥ భాట్టప్రభాకరంబులు
నట్టుల వైశేషికంబునఁ న్యాయంబుఁ
నెట్టనమీమాంసులునను
నట్టిమతమువారు జిహ్వ నాడుచునుండున్॥ 145

క॥ ఊహ ప్రతిజ్ఞాహేతూ
దాహరణోపనయనిగమనాద్యవయవయు
గ్వ్యాహారసుప్రయోగము
లాహా నిరుపాధికంబు లనివచియించున్॥ 146

తే॥ పక్షధర్మత్వ మట్లన పక్షసత్వ
మొగి విపక్షనివృత్తియు నగు నబాధి
తవిషయంబును బ్రతిపక్షతావిరహిత
మయిన పక్షముఁ జేపట్టి మఱియు నచట॥ 147

క॥ అవ్యాప్త్యసంభవముల న
తివ్యాప్తియులక్షణములఁ దేదకయుండఁ
సవ్యపదబంధుసంయు
క్తవ్యాహారముల జినవదనములు మాయున్॥ 148

క॥ విజిగీషుభారతీబ
ల్బజములఁ బోసీక సత్సభాపతియుఁ దై
నిజపరపక్షద్వయ జహ
దజహల్లక్షణాళి నరుల నదములగదుముఁ॥ 149

వ॥ ఇట్లు లప్రతిహతప్రభావుండైన యబ్బలియందు రామనాథుండు స
ర్వకర్త యనియు నతండ సర్వమయుండును సర్వేశ్వరుండును స
ర్వంబు ననియును శ్రుతిస్మృతిపురాణసమ్మతంబుగా నీయర్థంబు నిర్వ
హింపఁగలవాఁడ నిది యౌఁగా దని వాదింప సమర్థుండు గలఁడేయని
పల్క విని జినులిట్లనిరి. 150

క॥ ఎక్కడితర్కంబింతయు
ముక్కంటియె యంటిలోకముల గుడికే౯
మ్రొక్కఁగ వ్రాసెను మీవా
రక్కటి కిరువురయికొల్తురా గుళ్ళకద౯॥ 151

క॥ సకలంబునందు శంకరుఁ
డకలంకత నుండునట్టి యాశంకరుఁడా
సకలమునకుదేహముజీ
వకళ యొయాత్మయొవచింపవలయుందెలియ౯॥ 152

క॥ అనిజినులుపల్క దాసయ
విని యాదిప్రశ్నమునకు వినుఁడుత్తరమీ
జినపతియే రాష్ట్రముసె
ల్లను నన రాష్ట్రికృతి౯ మెలంగుటకాదో॥ 153

క॥ సర్వంబునందు నట్టుల
సర్వేశుఁడు సుగుణగణవిచారితవృత్తిం
బర్వి చను నన్న మాత్రన
సర్వంబునయం దతండు సంకీర్ణుండో॥ 154

తే॥ ఆదియుఁ దా నీశ్వరాద్వైత మట దలఁప
నద్ది మఱియును సర్వ మద్వైత మగును
నఖిలమునకు నియామకుం డైనహరుఁడు
నవల నియమింపఁ గర్త లేఁడనుట గాక॥ 155

కం॥ గుడికేఁగి శంభుఁగొల్చుట
యుడుగవలయునన్న ప్రశ్నకుత్తర మిదిము
న్నుడుపతికాంతయుఁదక్కం
బుడమిశిలలు వెన్నెలకునుబొంగికరఁగునే॥ 156

సీ॥ అన్నిశిలలమీఁద వెన్నెల గలుగదె
కలుగంగ నం దేమి కలదు ఫలము
ప్రాణపదముగా మిఁ బ్రవహింప వటుగాక
చంద్రకాంతులతోటి చంద్రికయును
నొక్క టొక్కటికొఱ కుత్సుకత్వము దాల్చు
నారీతి సర్వజ్ఞుఁడైన శర్వుఁ
డారీతిగా నుండి యపుఁడు సర్వదా
భక్తునిచిత్తంబు పరఁగఁగరఁగు॥ 157

తే॥ నట్లుచేయును సమకళలౌటఁజేసి
కరుగుఁగాకన్యచిత్తముల్ గరగవగుట
నఖిలమునులింగ మధ్యంబునందులేదె
కలుగఁగా నేమిశంకరుఁగానకున్న॥ 158

కం॥ శరణునికొఱకై పురసం
హరులీలయు శరణుసదుదయంబునునాశం
కరుని కొఱకయట్లయ్యును
నిరుపరయనురక్తి విశ్వమెసఁగుచునుండున్॥ 159

తే॥ మొదవు తనయదియును గాఁపు మొదవుప్రాణ
పదము, సత్యంబు తదుభయప్రపమటమునను
బ్రతుకుకాపట్ల లింగతద్భక్తమధన
మంద యఖిలంబు మనుఁబ్రాణ మతనికతఁడు॥ 160

తే॥ స్వాతివర్షంబు జగతిపై వఱలు నెందు
బలసి ముత్తెమ్ముగాదు తజ్జలమె కాని
యాస్యముల విచ్చు చిప్పల నలరు, నుభయ
సంగమున మణి యగు భక్తుభంగియట్ల॥ 161

వ॥ కావునం గావలులగు మీకు లింగైక్యస్నేహసాంగత్యంబు తెలం గెలుంగఁబోలదు విధిత విరత వ్యవహార ధక్కారభటికముఖరముఖ ముఖు లగు మీయెడ లింగమదన సముద్భూతస్వానుభవగమ్యనిర్మలను ప్రసంగంబు దొడంగం బనిలేదు, అది యట్లుండనిమ్ము సచరాచరునకు శంభుఁ డంగమో జీవమో యాత్మయో యంటి రావ్యంగ్యంపుఁ బ్రశ్న కుత్తరంబుగా నిచ్చెద వినుండు॥ 162

సీ॥ అంగంబు పూర్వకర్మాంశావశేష మట్లింగంబు సుఖదుఃఖసంగతంబు
నంగంబుపుణ్యపాపాలయభూతమయ్యంగంబు శివుఁడుగాదదివినుండు
జీవుండు శివుఁడని చింతింపరాదు దుర్మలుఁడు జీవుండు నిర్మలుఁడు
శివుఁడు దుష్కర్ముఁడాత్ముండు నిష్కర్ముఁడీశుండు సకలుఁడాత్ముండు
నిష్కలుఁడు శివుఁడు॥

తే॥ పరగ జీవుండు పశువు తత్పతి శివుండు
జీవుఁ డవిముక్తకోశుండు శివుఁడు ముక్తుఁ
డాత్మ యాసన్నబాహుభవ్యం డభవుఁ గభవుఁ
డీశ్వరుఁడు శాశ్వతుం డాత్మశాశ్వతుండు॥ 164

వ॥ వెండియు జీవుండు సంసారి శివుం డసంసారి డశుద్ధుండు శివుఁడు శుద్ధుండు జీవుండు సందేహి శివుండసందేహి గావున జీవుండు దేవుండు గాఁడువాదం బంతట పోపనిండు వినుండా యపరమాత్మ పరమాత్మ యనుట యది సిద్ధాంతంబై యుండునది యెట్లనిన॥ 165

తే॥ ఆత్మ భూతేంద్రియాత్మకమై వెలుంగుఁ
గాన నీత్మయ పరమాత్మ గాఁడు; వినుఁడు
ఖండసూక్ష్మత సకలంబు కపటనటన 166
సూత్రమునఁ ద్రిప్పు చైతన్యమాత్ర శివుఁడు॥

సీ॥ నూవులలోపలి నూనియయటులఁ గాష్ఠంబులోనున్న కృశానుకరణి
ఘనశిలలంబొల్చు వినుముపోలికగను జలఘటంబందునఁ జంద్రునట్లు
నేత్రపద్మములందు నెగడురూపముభాతి క్షీరంబులో ఘృతాకారమట్లు
వరగ నద్దంబులోఁ బ్రతిబింబమనువున రత్నసంతతిలోని రమణలీల॥

తే॥ ఘటపటాదులలోని యాకాశభంగి
స్ఫటికశిలలోని ప్రతిధ్వనిక్రమము మెఱసి
మందు నర్థంబుక్రియ మహేంద్రాదిగుహల
సమితిలోని ప్రతిధ్వనిక్రమము మెఱసి 168

తే॥ యణువునకుఁ దాన యణువయి యాశివుండు
ముల్లు గుట్టను దెఱపిలే కెల్లకిడలఁ
దానయై యుండు నఖిలచైతన్యకోశుఁ
డీశుఁ డఘనాశనుండు రామేశుఁ డనిన॥ 169

సీ॥ ఈయఖిలమునందు నీశుఁడౌ నతనికి
జీవులకైన విశేష మెద్ది
శివుఁడు నిత్యుండును జీవు లనిత్యములు
జీవుల యందున శివ్వుడు లేఁడొ
శివుఁడు దైవం బదె యవి యదైవంబులు లొ
జీవులయందున శివుఁడు లేఁడొ
శివుఁ డదె పశుపతి యవియెల్లఁ బశువు లొ
జీవుల యందున శివుఁడు లేఁడొ 170

తే॥ హరుని గుణమందు నొకటైన నంటవలదె
యనుచు జాతి ప్రయోగంబు లొనరఁ జేయు
జైనసంఘంబుతోడ నాశైవవరుఁడు
పలికె బయిపయి యుక్తులు చెలఁగ నిట్లు॥ 171

క॥ నూనియనల రెడుదివ్వెయు
నానూవులుపోయనలరునా? చెప్పఁడయా
నూనియగుణంబు నూవుల
లోనున్నదె యెందునందులోపలలేదే?॥ 172

తే॥ హరుని గుణ మేల యఖిలంబునందుఁ బొందు
లీల నీశ్వరుఁ డెం దేల లేకయుండుఁ?
బద్మపత్రంబు జలములపగిదిఁ బొరయ
నట్టులని యుండు నట్టుల యంటియుండు॥ 173

క॥ తిలనికరంబులఁ దైలము
గలుగుం దీపములయందుఁ గలుగనియట్లన్
మలహరునందు సమస్తము
నిలుచునుగా కతఁడునిలుచునే చెప్పుఁడీరల్॥ 174

క॥ ఈ హేతురీతి నన్నిఁట
నూహించుకొనుండు యుక్తినుత్తరముల సం
దేహముడఁగ నఖిలంబున
నాహరుఁడుండియునుతేనియ త్రైలింగునకున్॥ 175

క॥ పంచాకసతి ... ియామిత
పరమధనాదులను మిగుల వ్యక్తంబై పై
సరియఁగఁగానిప్పంచుపరా
త్పరవస్తువయనఁగనొప్పఁ బరశివకళతాన్॥ 176

గీ॥ కలుగునాకళ జ్ఞానికిఁ గలుగు నెందు
నట్టు లజ్ఞాని కనఁబోవ నగపడండు
సర్వమునయందు శర్వుఁ డీజాడ నునికి
చిత్రమే సర్వశాస్త్రసంసిద్ధ మిదియు॥ 177

చ॥ అన విని జైనమౌను లవహాస్యము చేయుచు మంచివయ్యొ నీ
శునకును సర్వగత్వ మటు చొప్పడఁ జెప్పితి కాన నెట్టిదై
న నదవవచ్చునే ధరఁ గడిందిగ వెండియు మాత్ర వీడ్వ స
జ్జనముల కెట్టిచో టది విచార్యము నయ్యెడు మాకుఁ జెప్పుడా॥ 178

సీ॥ అన విని దాసయ్య యలుగుచు మీ కిది
వింతయే యైనను వినుఁడు శివుఁడు
లేఁ డని దబ్బరల్ ప్రేలు నీచాత్ముల
నడితల మెట్టి యేనడుతు మేము
హరుఁడు లేఁ డని పల్కు నధములనోళ్ళలో
మట్టి పెట్టక విడుతుమా జగానఁ
గింకరిపదకుంట బొంకంగ నేర నా
రెండుతావులు దక్క నొండునెడల॥ 179

ఆ॥ భావజారి లేని పట్టించుకయు లేదు
తలఁప సకలజగము తాన యయ్యు
నాసమస్తమందు నంటియు నంటని
నిర్గుణాత్ముఁ డగుచు నెగడు హరుఁడు॥ 180

వ॥ వెండియు జన్యజనకభావంబున సకలంబుపుట్టించుచు సకలంబు నందుఁ
దాఁ బుట్టనియట్టిదిట్టయు నతండు నిత్యసత్యస్వభావంబున సకలజ
గంబున నడుపుచు దా నడంగ నిత్యుండు నతం డాధారాధేయన్యా
యంబున నఖిలంబు నెడలేకయుండియును లిప్తుఁడుగానివాఁడునతండు
డు నియమనియామకప్రకారంబున సకలంబు నిజాజ్ఞాప్రభావంబునఁ
బాలించుచు సర్వోత్కృష్టుండు నతండు సకలంబును స్వేచ్ఛాను

త్రంబున నిలిపి వికృతంబు వోకార్చు విజ్ఞానమయుండునతండుమఱియు
నతని నిజస్వరూపంబు వినుఁడు॥ 181

సీ॥ కలిగి యంతటిలోన కలుగకుండెడివాఁడు
కలఁడన్న వారికిఁ గలుగువాఁడు
తలఁపుల మీఱిన తత్త్వస్వరూపంబు
తలఁచువారలయింట నిలుచువాఁడు
కొలఁదికి మీఱిన గుణగణంబులవాఁడు
కొలఁ దెఱింగినవారిఁ గూడువాఁడు
వలపింపరానట్టి వలపులుగలవాఁడు
వలవఁ బాయనివారి మెలఁగువాఁడు॥ 182

తే॥ గానఁగారాని రూపంబు గలుగువాఁడు
చూచువారికిఁ దనరూపుఁ జూపువాఁడు
పట్టవచ్చినఁ బ్రభఁజూపి ఫరగువాఁడు
రట్టి పట్టఁగఁబయ లగుభాతివాఁడు॥ 183

సీ॥ వినికికి మిగిలిన వేషంబుగలవాఁడు
విన్న యంతనలోన వెలుఁగువాఁడు
దృష్టికి మీఱిన తేజంబుగలవాఁడు
పూనిచూచిన వెలిమేనివాఁడు
వాసన గడిచిన వృత్తంబుగలవాఁడు
వాసనతోఁగూడ వఱలువాఁడు
చవుల నన్నిఁటి మీఱు సారంబుగలవాఁడు
చవులఁ బాసిస యట్టి ప్రసన్నమూర్తి 184

ఆ॥ యగుచు మెలఁగునాతఁ డట్ల వాఙ్మనముల
వశముగాని భక్తవత్సలుండు
శక్త్యతీతుఁ డగుచు సడిసన్న మూలింగ
దేవుమహిమ దెలియ మీవశంబె॥ 185

వ॥ వెండియు వినుండు రామనాథుండు సమస్తంబునం గలఁడను నట్టియ్యు భక్తిహీనులకుఁ బొందరాదనుటయును సందియంబులేదు వివాదమాత్రం బైనందులకు వలదు వలసినదృష్టప్రత్యయంబులఁజూపెదఁజూపునొప్పు దురే యని యపుడ చూడుండనిన విని జైనులు నతను నెవ్విధంబున నైనఁజావఁజెఱుపకున్నఁ గాదని నిశ్చయించి తత్క్షణంబ తక్షకవాసుకి కర్కోటకాదుల మెచ్చక ద్రావి నాలుకలుంగోయు క్రూరసర్పంబు నొక్కఘటనంబునం దెచ్చి ముందలం బెట్ట రామేశ్వరుండు సర్వగతుం డయిన నందు నుండవలయునుగదా యుండినని యిందు లేకున్న మా రామయ్య సర్వగతుం డగునె? యీఘటంబునందు జూపెదం గాక యని దాసయ్య కృతప్రతిజ్ఞుండై నూతనపురాతనభక్తుల పాదస్మరణ పూర్వంబుగ నక్కుంభంబుఁ జేరవచ్చి నిర్భయుండై నిలుచునప్పుడు॥

మ॥ ఘటగర్భస్థితి కాలజిహ్వగ ముదగ్రక్రోధమై వేఁడుచుం
బటుఘోషంబున మ్రొగ్గుచుం బడగఁ దద్భాండంబులోఁ గొట్టుచుం
జటులాకారతరోఁ జూచుఁ జెఱియు దంష్ట్రల్ నూఱు చున్నఁ గ్రూలు
త్కటవేగంబునఁ గోయుచుం బ్రకటితాతథ్యంబుతో నుండఁగన్॥

చ॥ సర్వగతుండు సవ్యయుఁడు శర్వుఁడు, తల్పదభక్తియుక్తు లు
ర్వర నుత్తముల్ శివుని నొల్లనివారలు పాతకాత్ములంచుఁ
సర్వజనంబులు న్వినఁగ సాటితి నందు ఘటంబులోపలం
గుర్వనురాగుఁడై కరము గొబ్బున బట్టి మహోగ్రనాగముం॥ 155

తే॥ పట్టి వెడలంగఁ దివియ నప్పాము పటుల
కోటిఖరకరతేజంబు గెందువబుచు
కాంతి దిక్కులఁగప్పు లింగస్వరూప
మగుడు దాసయ్యహస్తాబ్జమందు నంత॥ 156

సీ॥ అప్పుడు జయజయ యని జనంబులు పల్క
సంగళదేవి యౌత్సుక్య మొంది
గురునాథు నెగ్గింప సరనాథుఁ డాదిగాఁ
గల జైను లెల్లను గడు భయమునఁ
దల్లడం బందుచు ధరఁ జాఁగి మ్రొక్కిన
నాదాసమయ్యయు నాకృతఘ్ను
బల్లహు శివలింగభక్తునిఁ గావించి
జైనుల గెల్చిన శక్తి వెడక॥ 190

తే॥ యుత్తరం బిచ్చి గెల్చిన యుత్తరేశుఁ
డనఁగ నాస్ఫటికేశ్వరునందు నిలిపి
పసదు లేన్నూఱు దప్పించి వైచి జినుల
కొసఁగఁడే దాస శివదీక్ష యోరి జైన॥ 191

నాచిదేవయ్య కథ

తే॥ మారుడిగె యను పురమున మనెడు హిరయ
నాచి దేవయ్య యనఁగఁ బినాకిభక్తుఁ
డొప్ప నతఁ డప్పురంబున నున్న జినుల
నెల్లఁ బొరిగొనునంతకు నీశ్వరునకు॥ 192

సీ॥ ఉపహారమీసంబు శపథంబుగాఁ బల్కి
యప్పుడ యప్పురం బతఁడు వెడలి
పదిదినంబులలోన పంద్రెండు వేలు భ
ర్గునిభక్తవర్యులఁ గూడఁబెట్టి
వారును దానును దారుణముగ దాడి
వెట్టి యప్పురమున ముట్టవిడిసి॥
భిడుగుబాఁపఁడు బట్టు పరదేశి యాదిగా
వెడలుండు పురిజైనవితతి దక్క॥ 193

ఆ॥ ననుచు నెల్లవారు వినఁగఁ జాటించిల
గ్గలకుఁడగ్గలగనుగాంచి యంచు
దేరసుఁ సూడు శారేలుపడిభక్త
సైన్యసమితి నిలిపి సంభ్రమమున॥ 194

శా॥ పోకం దారిజినప్రతానముల సంక్షోభింప వెన్నాడి కే
శాకేశింబరిమార్చి కొందఱను శస్త్రాశస్త్రిభంజించి ఘో
రాకారంబులు దాల్చి కొందఱను బాహాబాహి మర్దించి చీ
కాకై పోవఁగఁ జేసి రాజినుల సత్యాశ్చర్యశౌర్యాఢ్యులై. 195

వ॥ అట్లహతులై యరులనుఱుమాడి తచ్ఛిరంబులు దామ తఱిగి సవ్యకరంబులం బట్టుకొని దక్షిణకరంబులం గరవాలంబులు వెలుంగ నెలుంగు నింగిముట్ట బిట్టార్చుచు హతశేషులైన జైనులం దెగటార్చుచు నటుదిరుగుచుండం ముమ్మొంగాంచి పిఱికిగుడియలపాషండులు మూర్ఛిల్లిపడి వాపోవం జూచి యేచియాడుచుం గ్రిదయుంబోలెనాలంబనాలంబనాస్యంబునం జేసి వేయును నేడ్నూరు వసదులు జైనప్రతిమల తలలుం దులిపి వెల్లార్చి యొక్కొక్కలింగంబు లెక్కం బ్రతిష్ఠించి యాపదుపురశిరంబులు నట్టలపైఁ బెట్టినమాత్ర వారలు జగజట్టులనఁ బ్రమథపట్టభద్రులై రినాచి దేవయ్యమహత్త్వంబు చిరకాలప్రవర్తితంబుగాదు, యిదియు నెఱుంగవె? యివి యిట్లుండనిమ్ము సాటివేల్పులని మీరుపాటించి కొలుచు మేటివేల్పులపాటులం బడు పశువులగు మిముం బలుచు మాభక్తులకు నిదియు నొక్కచోద్యంబె? యనుమితపంచార్వత వెండియు వినుము.

సోమన్న కథ

క॥ ధరమఱియు నుహుళిగిరి యఁ
సురచిరమగు పురమునందు సోమన్న యనం
బరఁగుఁ ద్రికాలజ్ఞుండై
హరభక్తుం డతనినిష్ఠ యరుదెట్లనినన్॥ 197

తే॥ భక్తి ముప్పొప్పిద్దు లింగసంస్పర్శనంబు
సలుపు నియమంబు గైకొని జరుపుచుండ
నంతఁ దనకన్నులకునొప్పి యావహిల్ల
గుడికిఁ బోలేక మూర్ఛాళ్లు కుదువకుండె॥ 198

ఉ॥ తా నొకరుండు దక్కఁగను దత్పుర మెల్లను గింపచార్హతుల్
గాన ననహ్యతం గదిసి కన్నులు నొచ్చినఁ బస్తు లుందురే
మీనిటలాక్షు నొద్దికిని మేమయినన్ నినుఁ గొంచుపోదు మిం
కైనను రండు శంభుగుడి కల్లనపోద మటంచు వంచవన్॥ 199

క॥ సురపొన్న వసదిలోనికి
హరుభక్తునిగొంచుఁబోయి యదె మీదైవం
బురుభక్తిఁగొల్వుమనఁ దన
కరములఁ జననాదుముట్టఁగడువడిబుడకన్॥ 200

క॥ శ్రీలింగమూర్తిలీలం
గ్రాలఁగముమ్మారు మ్రొక్కఁగా నవ్వి జనుల్
వేలెమ్మ జినుఁడు మెచ్చెను
మాలోసనొకండవగుచుమనుమిఁకనైనన్॥ 201

క॥ అన విని సోమన్నగినిసి
జినునికి గినునికిని నేను జెయ్యెత్తుదునే?
జినుగుజనులార సాక్షా
ద్ఘనశాంభవలింగమునకుఁ గాకియ్యేదలన్॥ 202

క॥ పాపాత్ములారయిటగుడి
లోపలికరుదెంచువిషమలోచనమూర్తిం
జూపెదననికసువ బువ్వుం
బాపికొనుచునక్షియుగముబలిమింధెఱవన్॥ 203

ఉ॥ అంతకమున్న యంతకమందాతఁడిచ్చిన నాదరూప మిం
త్రింతలు వ్రయ్యలై పడఁగ నీడితరూపముఁ బాపెఁ బచ్చిలా
వ్యంతరపుండు నేఁడును వదాలయసీమను సోమనాథుఁడై
కంతువిరోధి యుండుటయుఁ గాదె నిదర్శన మెల్లవారికిన్ ॥ 204

తే॥ అట్లు సోమన్న భక్తికిహరుఁడు మెచ్చ
జినులనెల్లను సోమన్న చెనకివైచె
నైన దీనికిమీజినేశ్వరుఁడు సాక్షి
యవనిముంజేతికద్దమునకద్దమేల॥ 205

వైజకవ్వ కథ

క॥ ధరమతియు బరివశిగెయను
బురఁబరఁగు వైజకవ్వ పురహరభక్తి
స్ఫురదంతరంగయాయమ
వరుఁడాదిగఁ బౌరులు జినవర్తననడుపన్ ॥ 206

క॥ ఆతరుణివరుఁడు జినులకుఁ
బ్రీతిని నొకనాఁడువిందుపెట్టుటకుఁ బదా
ర్థాతిశయంబుగఁ బాకం
బాతతమతిఁ జేయనని యనర్హతసమితిన్ ॥ 207

క॥ పిలువఁగఁ బోయిననాతని
నెలఁత పదార్థములఁ జూచి నిష్ఫలముగఁ బా
హ్యులకిడకమున్న యిటరా
వలదేయొకఁడైన భక్తవర్యుఁడు వేగన్ ॥ 208

మ॥ అని చింతానలతప్తచిత్తయగు నయ్యమ్మ ... తపో
ధనవేషంబున శూలి నిల్వఁ గని తాత్పర్యంబు ...
త్యను రాగంబులు సందడింగొనఁగ ... ంగ ...
ర్చి నిజాంగంబు తదంఘ్రిధూళి ... సముత్పాటితన్ ॥

క॥ తదనంతరంబ తపసిం
దదనములోపలికిఁ గొంచు చని భక్తిం ద
త్పదపద్మంబులు కడిగి త
దుదకంబులు గ్రోలి యాసనోజ్జ్వలసీమన్॥ 210

క॥ ఉపవిష్టుం జేసి కదలి
విపులపలాశంబు వైచి పెసవెసఁ బరిప
క్వపదార్థసార్థ మపుడా
గపటతపస్వికిని వనియఁగా వడ్డింపన్॥ 211

క॥ సద్దలు సేయుచు నాయెర
గొడ్డియ పుంపపసి చవురుగొట్టుచు మఱియున్
వడ్డించు హసుచుఁ గుడుచుచు
సడ్డాదిద్దములు పలుకునంతటిలోనన్॥ 212

క॥ ఆతరుణీపతి వచ్చెడు
నే తపసి యద్భుతోద్యదైన వెలఁదిం గనివై
నీ తగవా యటు సేయఁగ
నాపతసింహాపు మెందు నడఁచితికడఁకన్? 213

ఉ॥ ఓ సులచేలు గాసి పడి యావక చూపుము దేఱిమాసఁగాఁ
గాని తపస్వికిం గుడుపఁగా నిది నెన్నఁడు నిట్టిదిట్ట వే
మైనసు గారణంబు గలదా? తపరాజుకు నీకుఁ గాక యు
న్నే సిటు దాఁప నేమిపని యెమ్మెల బూడిదె గొట్టుజంగమున్॥ 214

క॥ ఆలపి నమ్మిసనాయిలు
నేలం గలిపితివి చెల్లునే సతి కితరా
జ్ఞాలంఘన మిఁక మాటలు
చాలుచు బదమనుచుఁ గీలుసమ్మెటవైవన్॥ 215

ఉ॥ దానికి నేయుమిన్ వనితతత్తర మంచక యిందుశేఖరున్
ధ్యానము సేయుచుండఁ దనుఁ దాఁకక యప్పురిగుళ్ళ నిళ్ళ నెం
దైనను నున్నయార్హతుల నందఱుఁ దాకఁగఁ దొల్లు నెత్తె నె
మ్మేనులరక్త ముట్టిపడ మిక్కిలి స్రుక్కుచు నిచ్చ మెచ్చుచున్॥

క॥ ఉలికులికిపడుచుఁ గెలఁకులఁ
గలయం గనుంగొనుచు వెన్ను కాలఁగను గరం
బుల నొడ్డికొనుచు నచ్చట
తొలగంగాఁ గాంతుఁ గొనుచు దొప్పునఁ బడుచున్॥ 217

క॥ లేచుచు నొకరొకరి మొగముఁ
జూచుకొనుచు భ్రాంతు లగుచుఁ జుఱ్ఱునఁ దాఁకన్
'హా! చెడితి' మనుచు నెత్తిని
వాచఱచుచు వసదు లెక్కి వసుధ కుఱుకుచున్॥ 218

క॥ సందులు గొందులు దూరుచుఁ
గుందుచు మొఱ వెట్టికొనుచు గోడు గుడుచుచున్
గ్రిందులు సొచ్చుచు వెఱపె
ల్లుం దురపిల్లుచును దిక్కులొగిఁ గనుఁగొనుచున్॥ 219

క॥ పఱచుచు నొక్కరుఁ డొక్కని
మఱువులు సొచ్చుచు నొదళ్ళ మంటలు మండం
జెఱువుల మునుఁగుచు వృక్షము
లఱిమఱిఁ ద్రాఁకుచును విహ్వలాశయు లగుచున్॥ 2-0

క॥ జినువెనుక రేఁగిడాఁగుచు
మునుపటి తపుకర్మపు ఫలములఁదలఁచుచుఁజ
చ్చినవైల మేలనుచుఁదమ
జిననాథుఁడు చచ్చెననుచు ఛీఛీయనుచున్॥ 221

క॥ పెట్టెలవెంబడి నెత్తురు
పుట్టంగాఁజూచి వెచ్చనూర్చుచు శిరముల్
చెట్టులఁదాఁకించికొనుచు
నట్టిట్టనరాదిమూర్ఛ లందరి మఱియున్॥ 222

వ॥ తొల్లిపిట్టవ్యక్తై పిట్టారగించి రాచవెట్టికిం బోయిన గుట్టుపట్టి పెనిమిటి దిట్టతనంబునం దిట్ట నెత్తిం బెట్టికొని గునిసిగునిసియాడుచుం బాడుచుఁ జోలుచు నాలంబుసేయుచుఁ బని సేయ నీవిధంబు గనుంగొని యంగణాలవారు వడుగుకదం బొమ్మని చాటుచాటున ద్రేయుద్రేట్ల తనిందాఁకక చోడమహీపాలుని సకలనియోగంబుల వారిందాఁకఁగతి వైజకవ్వమీదం బడుద్రేటు వైజకవ్వందాఁకక యఖిలజనముల నిర్మాలనమ్ముగతి నొక్కొక్కటి వేయుముఖంబులై తాకఁ నానొప్పి కోర్వలేక॥ 223

సీ॥ ఆచార్యమునిపోయి యగడతలోఁగూలె
శ్రీచంద్రముని పోయి చెఱవు గూలె
నర్హమునిపోయి యడవియందున డాఁగె
క్షపణేంద్రమౌనిమంచమునఁ దూరె
విపులేంద్రముని కుంచవిడిచి పర్వునవెళ్ళె
రాజేంద్రమౌనిమూర్ఛను మునింగె
నాజైనకులగురుఁ దంతతెల్వి దొరంగె
నట్టు లందఱుజడియంగ నందు॥ 224

తే॥ జైనకుల సంభవుండు వైజకవఁ జూచి
ధీగరిష్ఠుండు దలపోసె దేవదేవు
మహిమ గాఁబోలు నిది యేల మగువఁ గొట్ట
వద్దనుచు మాన్పి యడ్డంబు వచ్చెనంత॥ 225

చ॥ వెలువనియంపవానజడి వేగమ దేల్చినజూడచాటిపె
ట్టులు పొలివోవ జైనులు గడున్ వెఱఁగందిరి వైజకవ్వ ని
ర్మలశివభక్తినిష్ఠ మతి మానుగఁ గాంచియుఁ గాకున్నయ
ట్లలమటఁ బెట్టి తీజినుల నందఱ నాత్మలఁ గంది కుందఁగన్॥ 226

వ॥ అంతియకాదు వెండియును 227

చ॥ జినులకు మీఁదుకట్టిన విశేషపదార్థము మున్న యొక్కట
క్షున కిడు వారినెమ్మదికి దూరమువైతివిఁ కెన్నిభంగులన్
నిను సన నేమి నిశ్చయము నీదెస మ్రొక్కును జేటువచ్చుఁ జ
క్కనఁ జను మేదకైన ననఁ గాంత నిశాంతముఁ గోని కేఁగుచున్॥ 228

సీ॥ వెనుకనెన్నం జిల్లువెదలి యెఱుంగమి నడుగులు దడఁబడ నడచినడచి
యేతెంచుచును వీధి నేడ్తెఱ నొకవసదిని జనునాసతిఁ దిష్టఁగాంచి
జైనాలయము శివస్థానంబు దాఁదొల్లిగాంచి యెఱుంగని కారణమున
నది శివాలయముగా మదినెంచి హరశర్వశాంకర ప్రాణేశ శరణమనుచు॥

ఆ॥ మోడ్పుగేలు ఫాలమునజేర్చుకొని గుడి
చొచ్చుమాత్ర లోనశూలపాణి
జైనరూపుమాయ శతఖండలుగఁ బడ
భ్యంతరమునలింగభాతి వెలసె॥ 230

క॥ అలింగమూర్తిఁ గనుఁగొని
యాలింగనమాచరించి యంగము నేలన్
వ్రాలఁబలు మ్రొక్కుమ్రొక్కుచు
ఫాలాక్షునికరుణగాంచెఁబతి వ్రతయై॥ 231

క॥ పతిశంకర భక్తిపర
హితుఁడై విడిచినసతియు మహేశ్వరుఁగొల్చెన్॥
వెతమాని సద్గతికిఁజను
సతి శుభపదంబునిదియ యదియెట్లన్నన్॥ 232

క॥ ముని ముని భాషులు నాలా
యనియును ననసూయయును మహాదేవుని నొ
ల్లని తమపతులం దొరంగి శం
భుని గొలిచియ కాదె కనిరి మోక్షము మతియున్॥ 233

దిలకవ్వ కథ

చ॥ ఇల దిలకవ్వ నా వెలయు నింతి మహేశ్వరపాదభక్తికిం
దొలఁగని భర్త పొందుఁగను ధూర్తశిఖామణి వాఁడు భార్యపై
నలిగి వధింపువాఁ డయిన నాసలియుం బతిఁ గాంచి మారజి
న్నిలయముఁ జొచ్చి డాఁగె రజనీకరశేఖరు వెన్కదిక్కునన్॥ 234

క॥ వెను వెంటన పెనిమిటియుం
జనుదెంచి మహేశు వెనుకఁజక్కటియైడాఁ
గినపని తకొంగు హస్తం
బునదిపియుడుఁబురుష భావమునఁగనుపట్టన్॥ 235

క॥ శివభక్తినిష్ఠ యిట్టిది
భువిలో నన వింద మెపుడు బుధజనములచే
సవిశేషభక్తి వైజన
నెవమునఁగననయ్యె మనకనిరి సద్భక్తుల్॥ 236

క॥ జైనతతులెల్లఁ దనపుర
జనములు జేయనుచువేడ్క జయ పెట్టఁగనా
జినులు వెఱగంద వైజ
స్యా నుతించిరి సంచితార్థవాగ్వైఖరులన్॥ 237

క॥ ఆవైజవ్య వినిర్మల
భావంబున నుదయమౌట బరివశిగెపురిఁ
దేవుండు వైజనాథుఁడు
నా వెలసె నసంగ మును పినవె హీనజినా॥ 238

క॥ చన్నమహాత్ముల శౌర్యము
లెన్నాఁగలవు చెప్పనేల నేటికి లేఁడా?
పన్నగధరుండు; ముదిసిన
తన్నిర్మలభక్తిమహిమ తఱిగెనె చెపుమా॥ 239

క॥ చిటిపుటి మీసమయములుడు
పుటకంతటివారలవయుఁ బొమ్మనవలది
ప్పటికిమదిఁజాలుదుము త
త్పటు చరణస్మరణబద్ధబాహుల మగుటన్॥ 240

తే॥ అన్నుగొని మీమతమ యాది కాది యనుచుఁ
జెనఁటిజను లబ్బురమున వాదునకు మమ్ముఁ
బిలిచి మారొ్కనఁ గాదని గెలిచి వచ్చు
టెఱుఁగవే? యన మఱియు వాఁడిట్టు లనియె॥ 241

చ॥ గతబహుభాషణంబులన కాల మొగిం గడవంగ నేల మీ
మతమె యనాది యందు బ్రథమంబు ప్రమాణముచూపి మమ్ముల
జ్జితులుగఁ జేయు మనింధము సేయ సశక్యమయేని మౌనము
ద్రితముఖత న్వసించుటయ ధీరవిచారము నాకుఁ జూపగన్॥ 242

చ॥ అని విని రామతందె యథకాగ్రహుఁడై వినగోరి జైన మీ
ఘనజిననాథమందిరము గగ్గులకాఁ దయి యల్లమీఱినే
ఘవితల ప్రయ్యఁగూలుటయు మమ్ము నిదర్శన మట్లు గాంలమిఁ
మనసిజవైరిబంటవె యన న్విని జైనులు సట్లకారసల॥ 243

ఆ॥ వారుఁ దాను హరుని వసదికి మరునాఁడు
వచ్చునంతలోన వసది జైన
ప్రతిమరూపు నూఱు వ్రయ్యలుగాఁ గూలి
యున్న జనులు వెఱఁగునొంది రపుడు॥ 244

క॥ నిలువక పదునేడును జిన
నిలయం బీ ప్రోలి నట్లు నిఖిలార్హతుల౯
మునుమిడిజయించియిటువినుఁ
దనియయ్యేకాంతరాముఁదర్థింబలికె౯॥ 245

క॥ ముదిలంజ తొల్లిదనకు౯
నిదురకుమాడ యనులీల నేతొంటికథల్
చదునంగఁబడవె యామొర
టదవంకయబంటనాకుడాఁగఁగనగునే॥ 246

తే॥ నేడ శిర మిచ్చి క్రమ్మఱ నేడ పడయు
టిదియుఁ జిత్రంబె? యోరి జైనాధముండ
యిపుడు శిర మిచ్చి యేఁగించి యేడునాళ్ళ
మీఁదఁ బదయుదు శిర మూరు మెచ్చి పొగడ॥ 247

మత్తకోకిల॥ ఓరి జైన భవద్గురూద్వహు లెల్లఁ బోవఁగ నొండె నీ
యూరిజైనసనివాస మొండెను నుండకుండఁగఁ జేసి మా
ర్గారి కొల్చెడు జైనమూర్తుల రూపు మాపిన గాక మి
మ్మీరసంబున నేమి చేసిన నేమిపెద్దఱికంబు నా౯॥ 248

క॥ జినులాతని కొడఁబడికడు
ఘనముగనొకవంక మూఁకఁ గట్టినిలిచి ర
ట్లాబసవన్నయుఁదద్భ
క్తనివహమునురామంతందెకడఁగొలువుండె౯॥ 249

క॥ భూనాయకుండు నొ౦కవఁ
దానిలియుఁ జూచురతినతని పార్శ్వములఁ
న్మానుగ నిలిచిరి ప్రజలిల
యీనిసగతిఁ జూడవచ్చు చున్నట్లట్టి॥ 250

సీ॥ అఖిలజనంబులు నాశ్చర్య మందంగఁ గత్తిపుచ్చుక యుంచి గానరీతి
చిన్నినవ్వుసమోము చెన్నగ్గలింపంగ భక్తగణములకు భక్తిమొక్కి
యిరుగు బెగ్గిలనార్చి యనిఁగుత్తుకనమర్చ్చ క్రమ్మికడా చేత నెమ్మిఁ బట్టి
యాసురం జస్థియు నదిమియొ౦దలబట్టఁ బాపిడావలిచేతఁ బట్టికొన్న॥

తే॥ బసవఁ డేకాంతరామయ్యఁ బ్రస్తుతించ
నఖిలభక్తులు ఘియని యార్వఁ దొడఁగి
రవనినాథుండు తలయూఁచి హస్తయుగము
ఫాలపట్టికఁ జేర్చె నపారలీల॥ 251

క॥ పౌరులుజయవెట్టఁగ వా
ద్యారవములుమిన్ను ముట్టు న్రుయ్యఁగనుటు
ట్యారంభసంభ్రమంబులు
భూరిగతిం జెలఁగఁ గటకపురవీథికలన్॥ 252

క॥ కుడిచేత శాతఖడ్గము
నెడమకరంబున శిరంబు నేపారంగా
నడుగులుమితిగీతములకుఁ
దడబడకుండంగనడుచుఁ దత్తత్ స్థలులన్॥ 253

క॥ తాలాప్యాలాపసము
కాల మెఱిఁగి ప్రొద్దుచుంచఁగాఁ గాళ్ళపంబు
వ్రాలి శిర ణనుచు నిల్చుచు
నోడెఁజ బెదబొబ్బ లిడుచు పలా యనుచున్॥ 254

క॥ భూకాంతుఁడు వెఱఁగందఁగ
నాకళ్యాణమున నేడహములు మెఱసియ
వ్యాకులతఁ దొట్టి హరుగుడి
వాకిటికిఁ వచ్చి యెల్లవారుఁ వినఁగన్॥ 256

క॥ ఏకాంతవీరుఁ డపగత
లౌకికవర్తనుఁడు కర్మలంపటరహితుం
డేకాంతరాముఁ డప్పుడు
లోకాంతముగాన జైనలోకముఁ బలికెఁ॥ 257

క॥ జినులార నాయొనర్చిన
ఘనతరమగు ప్రతినచెల్లఁగద యని మొదలిం
చి నిరూఢశక్తినందఱుఁ
గనుఁగొనశీర్షము కబంధకముపైఁ బెట్టెన్॥ 258

తే॥ ఒక్కదెస కొకయించుక యొరిగి యుండ
నట్టిశిర మట తోడుత నదికికొనియె
హరుఁడు దైవం బనుటకు నేకాంతరాము
శిరము గుఱియైననంతయుఁ జెన్నుమీఱదున్॥ 259

క॥ ఏకాంతవీరుఁడపగత
లౌకికవర్తనుఁడుకర్మలంపటుఁడగుటఁ
ఏకాంత రాముచరితము
లోకాంతములయ్యె మూఁడులోకములం॥ 260

క॥ ఘనపాతకుల కుతమ్మం
గనరాదని యిట్లు పెద మొగంబిడియనొ యం
చును జనులు పొగడి జయలే
ఖనరేశుని చేతికిచ్చి కళవళపడుచున్॥ 261

తే॥ భక్తసమోత్రిల సొగిలఁబడ్డ జినుల
యశికఫలకంబులం దెల్ల నచ్చు మెత్తి
యార్చి పెడబొబ్బ లిడుచు భక్తాశిజైను
లంచితంబుగ నాప్రోలియంద యునిచె॥ 262

తే॥ సంగమేశ్వరనిర్వి శేషంబు గాఁగ
బసవఁ డేకాంతరామయ్య భక్తిఁ గొల్వఁ
బరమతత్త్వానుభవగోష్ఠిఁ బాయ కతని
పాల వసియించియుండె విశాలవృత్తి॥ 263

క॥ ఏకాంతరాముకథ విన
నాకాంక్షం జదువఁబాయు నహిమృగవహ్ని
ప్రాకటవిషజలరోగ
వ్యాకులబాధలు సుఖమ్ము లగు హరుకరుణన్॥ 264

షోడ్డలదేవు బాచనార్యుకథ

తే॥ వెండియును నొప్పు నిమ్మహీమండలమున
ధీరచిత్తుడు షోడ్డలదేవు బాచ
నార్యుఁ డంగజమర్దనౌదార్యశౌర్యుఁ
డతని నుతియింప నెవరికి నలవికాదు॥ 265

క॥ నిర్గతనిఖిలేంద్రియ ష
డ్వర్గోద్భవదుర్గుణాపవారణచణుఁ డం
తర్గతసతతవిరాజ
ద్భర్గపదధ్యానకరణ పారీణుండున్॥ 266

క॥ ఉగ్రొంటక సద్భక్తగ
ణాగ్రణి సదనుగ్రహుండు నాగ్రహకరణో
దగ్రతరశౌర్యుఁడనఁగ స
మగ్రకృపాంభోనిధానమునఁ బనుపఱియున్॥ 267

క॥ దుర్భావరహితచిత్తుఁ డ
గర్భావిర్భావమూర్తికలితుఁడు దృఢధీ
నిర్భరనియమాశ్రితుఁడుపు
నర్భవభయభంగరంగసవ్యాశయుఁడున్॥ 268

క॥ శాంతిని శాంతస్వాంతుఁడు
దాంతపదవ్యంతరంగదారుణుఁ డగజా
కాంతచరణ భక్తిశ్రీ
కాంతుఁడు కాంతాదిమోహగతిదూరుండున్॥ 269

క॥ పరదేవ మదాంధకరటి
హరి పరదైవాంధకారహరణార్కుండుఁ
బరదైవతరుకుఠారము
పరదైవాంభోధికుంభభవుఁడన వెలయున్॥ 270

సీ॥ నందికేశ్వరదేవు నవ్యసర్వజ్ఞత భృంగినాథుని యేకలింగనిష్ఠ
వీరభద్రస్వామి విపులరౌద్రరసంబు భృగుదధీచ్యాదుల పృథులశక్తి
గౌతమాదిమునీంద్ర ఘనతార్కికప్రౌఢి చారుపాణినిశబ్దశాస్త్రకలన
యాదిగాఁగలసారమంతయు నొకచోటఁ గూర్చి పేర్చినవేడ్కఁ
గురువరేణ్యుఁ

తే॥ డవని షోడ్డలదేవు బాచయ్యఁ జేసెఁ
గానినాఁ డిట్టిమహిమ లోకమునఁ గలదె
రూఢిఁ జూడంగఁ గలియుగరుద్రు డీతఁ
డనుచు జను లర్థిఁ గీర్తింప వినుతి కెక్కె॥ 272

సీ॥ సిద్ధాంత వేదాంత శుద్ధవ్యాఖ్యలఁ దదసంగతంత్రతాత్పర్యములను
మునిభారతస్మృతిమూల శాస్త్రంబులనాది పురాణముఖ్యార్థములను
న్యాయవైశేషికాద్యఖిల శాస్త్రముల నిరుక్తిలక్షణవాక్ప్రయోగములను
జాతిజచ్ఛలజల్పవైతండికోక్తులఁ బంచావయవవాక్యపంచములను 273

తే॥ ప్రతిఘటించినవాదుల ప్రతిభ దుల్చి
సకలసంభవ సంస్థితక్షయములకును
నాదికారణుఁ డీశుండ యని ప్రతిష్ఠఁ
జేసి జినసమయులఁ గొట్టివేసి మఱియు॥ 274

సీ॥ పార్వతీనాథుండు పశుపతి తక్కిన వేల్పులెల్లను బశువిసరముగను
ప్రతిసాధనమొనర్చి పాంచరాత్రవ్రతాచార్యులముక్కులు చెక్కుఁజేసి
యద్వైతులనుహతాహతిగ వీగఁగఁదోలివిద్వేషచార్వాకవితతినడఁచి
సర్వేశుచక్రియ నుర్విఁబ్రతిష్ఠించి భక్తియుక్తుండయి వరగుచుండి॥

తే॥ ప్రతిదినంబును సౌరాష్ట్రపట్టణమున
కరిగి శివరాత్రిఁ జెల్లించునర్థితోడ
నట్టి దిన మేఁగుదెంచుఁడు నవనినాథు
ననుమతంబునఁ బోయెద నంచు వచ్చి॥ 276

క॥ జననాయక సౌరాష్ట్రం
బున జాగరణంబుఁ జేసి పునరాగమనం
బొనరించెద వేవేగమ
యన బిజ్జలుఁ డిట్లుపల్కె నాతనితోడన్॥ 277

క॥ పనిచాల గలదు నేఁటికిఁ
జన దాకొట్టురువులెక్కఁ జవిది తుదఁ బ
ట్లనువేయింపఁగ వలయుఁ
జనునే యిరుదెసలకొల్వు సాగింపంగన్॥ 278

క॥ జాలింతలంజగతి మా
యాశిగమును శంభుభక్తియుక్తియు నడువఁ
బోలదు మాకొలువింతట
దాలించితివేని చనుము స్వచ్ఛందుఁడవై॥ 279

క॥ కాదే సౌరాష్ట్రింపుమ
హాదేవుఁడు వచ్చెనేని యచ్చరింపుము వో
రాదివ్పని దప్పింపను
నాదరమతి లేఖ వ్రాయు మనవిని మదిలోన్॥ 280

క॥ పరవాదుల దుర్బోధల
నరపతి పోవకు మనం జనక నిలిచి మహీ
వరుఁడుముదలించిపలుకఁగ
నరుగుటమౌర్ఖ్యంబుగా దెయతఁదన్నగతిన్॥ 281

క॥ నృపుఁడాడినట్ల సౌరా
ష్ట్రపతియ యిచ్చటికి వచ్చుఁ జనుదేకున్నం
గృపసనుదనయున్న కడకు
నిపుణతఁ గొనిపోవుఁగాకనియతి చెలిచునే? 282

మ॥ అని నిశ్చింతత నున్న యాఘనుని డాయన్ సోమనాథుండు చ
య్యన మహేశ్వరుదూతచందమున హస్తాబ్జంబునన్ నందికే
తనమున్ వ్రాసినలేఖయున్ వెలయు నుద్యల్లీల నేతెంచి ధా
న్యనికాయ్యాదికకర్మలన్ మెలఁగు బాచామాత్యు కెంగేలికిన్॥ 283

క॥ ఆలేఖ యిచ్చి సౌరా
ష్ట్రాలయుఁడిచ్చటిఁకి దానయరుదెంచుచు జం
ఘాలగతిం జనుమనినను
వాలాయము చేసి పంప వచ్చితి ననుడున్॥ 284

క॥ ఒకపూఁటలోన యిచటికి
నకుటిలగతి వచ్చునాసమాగమమునఁ బా
యకయుండెడు నాపెనుగా
దెకొలుచుతివియింపు మాప్రదేశమునందున్॥ 285

క॥ ప్రత్యక్షం బౌ నని యతఁ
దత్యక్షతమై వహింప నది గని వారల్
సత్యముగ సోమనాథుం
దత్యనురాగమున నచటి కరుదెంచఁ జూఁడి॥ 286

ఉ॥ రావణు మెచ్చి పోనిగతి రాకటునిల్వఁడు రావణుం డనఁ
గా విలస త్తపోబలుఁడుగాని శివైక్యుఁడు గాఁడు శూలిక
క్కావళి పెట్టుఁజెట్టగుఁ దదన్యులకుఁ సులభుండు గాఁడు ముఁ
పోవఁడె భక్తవత్సలత నూల్కొన గుండయ యుండు ప్రోలికిన్॥ 287

క॥ పడిహారిచందమున నీ
కడకుఁ జనుదెంచినతఁడ కాఁబోలు జూమీ
మృడుఁడటు గాదేభూమిం
బడి కనులకదృశ్యమౌ ప్రభావముగలదే॥ 288

ఆ॥ వచ్చి లేఖ చేతి కిచ్చి బాచార్యుతో
నెల్లి సోమనాథుఁ డిటకు వచ్చు
ననుచు నానతిచ్చి యంతర్హితుం డయ్యెఁ
శంభుఁ డనుట కేమి సంశయంబు॥ 289

వ॥ అని యిట్లు కల్యాణకటకంబునం గల సకలజనంబులు నుగ్గింప నగ్గలం
బయి క్రమ్మఱ సమ్మదాశ్రుకణసందోహంబులం గపోలఫలకంబు
నలంకరించుచు శిరసావహించి పురంబిష్టసౌభనాటీక్షణంబు గావింపం
దగువారలం బనిచి బాచరాజయ్య యుచితకృత్యంబులం జరపుచుండ
నినుం దస్తశిఖరశిఖరాగ్ర ప్రసరీతసాహస్యంగుడుచున్న సంభ్రమ
ప్రమోదంబు లాననాంబుజంబులం బొడసూప నాపట్టణంబునం గల
యసంగమదళంకర్త క్రీపుంగవులును బసవండును సమ్ముఖపండువ
యయియుండి యాటలం బాటలం గాలంబు గేల గతి గడుపుచున్న
సమయంబున॥ 290

మహాస్రగ్ధర : అదె వచ్చెన్వచ్చె నాదివ్యపథముదెసఁ భైరావళుల్ దృష్టి
చొవ్పన్॥
మదమాద్యత్సప్తవార్ధ్యున్నతరవగతితో నాకవాద్యస్వనంబుల్
చదలన్ మ్రోయంగసౌరాష్ట్రపతియుఁగదఁకంజయ్యనన్ గాదెక్రిందన్
విదళద్భూభాగుఁడౌచు న్నెగడెఁ బెగడెనల్ దిక్కులోలిన్ వదంకన్॥

సీ॥ సిద్ధరామయగారు శ్రీశైలమునకుఁ దా
నరిగి ప్రార్థనఁజేసి యాత్మపురికి
శ్రీమల్లికార్జునస్వామిఁ గొంపోయిరి
గాని యీబాచప్రధానుకరణిఁ
దనయున్నకడకు గొబ్బున నీశు రప్పింప
నేరరై రిపు డితం డూ రెఱుంగ
బోరన రప్పించె సౌరాష్ట్రసోమేశు
నిష్ఠనైష్ఠికు లెందునేని గలరె?॥ 292

తే॥ యని నుతింపంగ విని బిజ్జలావనీశుఁ
డరిగి చాఁగిలఁ బడిమ్రొక్కి నతనిమంత్రి
వర్గమును భటవర్గంబు వరుస మ్రొక్కి
బాచవిభుఁ బ్రస్తుతించె నాబసవరాజు॥ 293

ఉ॥ కొట్టరులోని గాదియలు గొబ్బున నుబ్బున నేలమట్టుగాఁ
గొట్టి కనద్ఘనస్ఫటికకుట్టిమభూములఁ జేసి పై మణీ
ధట్టసువర్ణశోభితసుధామము ప్రేమ నమర్చి చుట్టునం
బెట్టును గోటగోపురము పెద్దగఁ దీర్చె నిమేషమాత్రలోన్॥ 294

తే॥ అవని పోడ్డలదేవు బాచయ్య నడత
భక్తి శెల్లను నెల్లయై పరగ నన్య
సమయకోలాహలుం డని శైవు లతనిఁ
బొగడ విని సైఁప కొకనాఁడు భూవిభుండు॥ 295

వ॥ పరవాదిజనంబులు కొందఱం గూడుకొని ప్రతాపనారాయణపురంబున
బ్రాకారగోపురోపశోభితంబుగా నొక్క గుడి గట్టించి యందు గో
విందప్రతిష్ఠఁ గావించి మంచిముహూర్తంబున బ్రతిష్ఠ సేయ ననురా
గంబున నఖిలనియోగంబులుం గొలువ దా నచ్చోటఁ గొలువవచ్చి
యున్న యన్న రేంద్రుం డందఱం జూచి బాచిరా జిచటికి రాని కార
ణంబేమి? తా శివభక్తుండ ననియో యుమ్మహోత్సవంబు నిల్లు తెలం
గెఱుంగఁడో యెఱింగి లెక్కసేయఁడో మా కొలువు చాలించెనో యేల
యిట్టియుద్యోగంబునకు రాకుండునే యని యాగ్రహించి పలుకు
బిజ్జలునకు బసవం డిట్లనియె॥ 296

క॥ చెప్పినయుడిగము సేయక
తప్పించెనొ బీరమునను దలఁగి చనియెనో
తప్పేమిచెప్పు మాతని
నిప్పుడు కోపించి మించి యిట్లాడుటకున్॥ 297

క॥ కరలింగనిష్ఠులగుశివ
శరణులు పరదైవవితతశరణములకు ప
త్తురొ చొత్తురొ కన్నులఁజూఁ
తురొ చెవులను వింద్రొ వారిత్రోవసడుతురో॥ 298

ఆ॥ హరుని యెడమువంక నద్రిజ యుండంగ
నచట దక్కదక్షిణార్ధమునకు
భృంగినాథుఁ డేకలింగంబు వెలుఁగంగ
మ్రొక్కె ననఁగ నింకఁ జెప్పనేల॥ 299

శా॥ ఘంటాకర్ణుఁ డనంగ శంకరుని భక్తశ్రేష్ఠుఁ డొప్పుండు మున్
ఘంటల్ వీనుల నంటఁ గట్టుకొని తద్గంభీరరావంబు మి
న్నంటన్ మ్రోయఁగఁ జేసి యాదవ! నన్యద్రాఖ్యముల్ విందఁగా
వింటం జేర్పక భక్తియుక్తిని మనండే ధాత్రిపై వెండియున్॥ 300

తే॥ అవని నరవత్తుమువ్వుర కార్యుఁడగుచు
వెలయు మాహేంద్రమంగళ మనుపురమున
నెలమి లింగైక్యనిష్ఠావిశిష్టుఁ డగుచు
నతని నియమంబు జెప్ప చోద్యంబు వినవె॥ 301

మ॥ తనమ్రోలన్ బరదైవనామము సముద్యల్లీలఁ బేర్కొన్న నె
వ్వని నైనం దలద్రుంచి వైచు నియతిన్ వర్తించుచుండంగ నా
తనిగేహంబున నొక్క బ్రాహ్మణుఁడు రుద్రం బాస్థ వల్లింపుచుం
జనుదేవర క్షుధవిప్లుతుం డగుచు 'బిక్షాందేహి' యంచున్ వేసన్॥ 302

ఉ॥ అక్షయసంప్రమోదయుతుఁడై గృహి గావున భైక్షకాంక్షికిన్
భిక్షము దాన కొంచుఁ జని పెట్టఁగ నొల్కుడు నన్యదైవనా
మాక్షరముల్ వచించెను ధరామరముఖ్యుఁడు దాని కల్గిత
త్కుక్షికరస్థలస్థగితగుర్వగు దర్వికఁ ద్రవ్చఁ జచ్చినన్॥ 303

చ॥ అది గని విప్రు లెల్లఁ దగవారడిఁ బోవను భిక్షకున్ నిజా
స్పదమున కేఁగుదెంచిన ద్విజున్ ముని కన్నము గల్గె నేని భి
క్ష దయను బెట్టఁగా వలయు నల్లరయుండిన లేదు పొమ్మనాఁ
గఁ దగవు గాక యిట్లు మిడుకంబడివాత వధింపవచ్చునే?॥ 304

ఆ॥ అవని బ్రాహ్మణో 'నహంతవ్య' యనుసూక్తి
చెప్పఁ జేసె వేద మొప్పుజదువు
నవనిదేవుఁ జెప్ప సరియగు యనుచిత్తుఁ
డతఁడు ధన్యుఁ డగునె? యక్కటకట! 305

చ॥ అని మది దూరగా వగచి యందఱుఁగూడి ధరాధినాథుఁ జే
ర నరిగి చెప్పినన్ విని ధరావరుఁ డాయనఁ బిల్వఁ బంచి వి
ప్రుని నిటులేల చంపితివి? బుద్ధివిహీనత నేను తప్పవఁ జే
సె నతఁడు తప్పు కల్గినను జెప్పుము గాచెదఁ జెప్పవేనియున్॥ 306

చ॥ నరసర నిను నేఁ జంపెద నన్నఁగా
నరవరుఁ గన్గొని నవ్వెలయంగా
నరయం బల్కెఁ భయం బించుకయుం
బొరయని నెమ్మదిఁ బొంపిరివోవన్॥ 307

తే॥ చంపితిని నిక్క మెట్లైన చంపఁదగిన
యట్టి తప్పును జంపిన యవ్విధంబు
శంభుఁడ యెఱుంగు నన్నుఁ గావఁ జంపఁగర్త
యతఁడు గాకేల మీచేత హతుఁడ నగుదు॥ 308

క॥ అన విని జనపతి యింక ని
తనితోఁ బలుమాటలేల ధాత్రీసురుచా
వునకుఁ సరిగాఁజంపుం
డనవుడునా రెకులు గొంచునరుగు తెరువునన్॥ 309

చ॥ హరు నిలయంబు గాంచి దరియం జని యోహర భూవిభుండు దు
ర్భర మదమత్తుఁడై పరమపాతకుతో సరి చంపఁబంచె న
న్నరకదురాత్ముతోడ సరి నాకును జావఁగవచ్చునచ్చొ యీ
శ్వర యనుచుం గరద్వితయ సంభృతతాళము లిచ్చుచుండఁగన్॥

వ॥ అప్పు డయ్యమరాజు లింగనిష్ఠ కంగజారి యిచ్చ మెచ్చి॥ 311

తే॥ అన్యదైవాభిధానదు రక్షరములఁ
బలుకు టవితోడ సను మహాభక్తు నెట్లు
సాటిసేయంగఁ దగు నంచు మేటికరుణఁ
దనదు వక్షంబు తొరజొరుమనుచుఁ జెఱచె॥ 312

చ॥ అరియమలింగగర్భము మహాద్రవమదంనబునఁ జొచ్చి యుత్తటిన్
నరపతి సేవకాళి యహినాయకభూషునురంబుఁ జొచ్చె నం

చురువడిఁ గూడ రాఁగఁ గని యుగ్రునిలోపలఁ జొచ్చువేగ నం
బరము చెఱంగుమూరెఁ దహిమండను వెల్వలఁ జిక్కె గ్రక్కునన్.

క॥ నరవర మా శివభక్తులు
వెరవిండిపరదైవములను వివనొల్లమికిన్
గుఱిగాదెయర్యమాఖ్యుని
వరదివ్యాంబరముగానవచ్చుటమఱియున్ 314

వీరశంకరయ్య కథ

క॥ మనుజేశ వీరశంకరుఁ
డన వెండియునొక్క భక్తుఁడవని వెలయందు
ద్ఘనచరితమువినుస్వప్నం
బుననైననుగొలువఁడతఁడుపరదైవములన్. 315

క॥ తలఁపఁడుముట్టడుతోడం
బలుకండిదియనీతిగాఁగఁ బట్టినడను నా
తలఁపొకబౌద్ధునినంటం
గలఁగని మేల్కాని విచారకలితాత్ముం డై.

తే॥ అంటఁగారాని బౌద్ధుని నంటుకొన్న
తనువుఁ దలపోయ కుక్కముట్టిన ఘటంబు
దానిఁ గాల్చుట యెందును దగునుగాదె
యనుచుఁ గృతనిశ్చయుం డయి యాక్షణంబ. 317

ఉ॥ శ్రీనగసీమ కేఁగి యతిశిష్టతరం బగుహాటకేశ్వర
స్థానమునన్ జ్వలజ్జ్వలనతత్త్వమహాయసపాత్రలోన నా
సీనత నొంది వెండియు నశేషతరాయుధకృత్తగాత్రుం డై.
భానుజవైరిసత్కృపకుఁ బాత్రతం గాంచె నవంచకస్థితిన్. 318

క॥ కావున భూవర పరదై
వావలిఁ జూడంగ వినంగ నంటికొనఁ గ మా
శైవులకు గానివానిని
నీవిశ్వం బెల్ల నెఱుఁగ నేటికిఁ జెప్పన్॥ 319

శి: లెంక మంచయ్య కథ

సీ॥ మఱియును శివలెంక మంచయ్య యను కఱ
కంఠభక్తుండు శ్రీకాశిలోన
మనుచుండు ననుదినంబును మఱి తన వగు
పదిౘ్రెళ్లు ఖండించి భక్తియుక్తి
ముప్పొద్దుఁ బూజించి ముదమునం బరయు భూ
జనులు విస్మయ మంది సన్నుతింప
నట్లు గొన్ని దినంబు లధిగమింపఁగ నంత
నభవ భక్తావేశ మంగవించి॥ 320

తే॥ శంక దిగఁద్రావి పరవాదిజనుల ముక్కుఁ
గోయఁగను డెక్కె మెత్తించి గోపవాహుఁ
డీశ్వరుఁడ కర్త పీరమాహేశ్వరోరు
పదమ యుత్తమ మని నిల్పఁబసులు గనలి॥ 321

క॥ వడిజనిచక్రగదాధరు
గుడికడఁ బెనుగుంపుగూడి కూర్చుండి ముదం
బడరఁగ వాదంబునకు
న్మృడుభక్తునిఁ బిల్వఁబంచి రుద్యద్యుములై॥ 322

క॥ పిలిచిన మంచి దయ్యొ యని పెట్టయు లేఁ డొక పంచసాహస్రయుం
దలరు జపంబునం జనుడు సస్మితుడై పదశాస్త్రపద్ధతుల్
వెలయంగఁ నెత్తి మార్కొనిన వేసర కండలు కన్నియుక్తులం
పొలయఁగ జెప్పి గెల్చి నిగమోక్తులు సాధులుగాఁగ దేల్చుచున్॥

తే॥ అట్లు గెల్చినఁ బరవాదు లంత లోక
చదువులు గిదువులును నింకఁ జాలు దృష్ట
మొక్కటైనను జూపఁగ నోపుదేని
గెలుపు నిజ మన్న మంచయ్య గెలుపునట్లు॥ 324

క॥ మీ విష్ణుని దనయంతన
మావిశ్వేశ్వరునకుఁ నమస్కృతి సేయం
గావడి నడిపించెదమీ
గావలయును జూడు మన్న కథలేమిటిన్? 325

వ॥ అని పల్కి యాశివలెంక మంచన పంచశరహరుశరణులశరణంబు లంతఃకరణంబున స్మరణంబు గావించి యవ్విరించిజనకు నుద్దేశించి యి ట్లనియె॥ 326

క॥ ఓరోరి కృష్ణ విశ్వా
ధారుం డగువిశ్వపతికి దండముఁ బెట్టం
గా రారమ్మన నప్పు డ
వారణ గుడివెడలెఁ బుడమి వడవడవడఁకన్॥ 327

ఆ॥ అట్లు వెడలి మంచనారాధ్యునకు మ్రొక్కి
యతనివెంట నడుచు నబ్జనయనుఁ
జూచి పరసమయులు గ్రుక్కుచు నక్కట్ల
వడ నడిచిరి లచ్చిపతి వడుండ॥ 328

క॥ హరుభక్తిసంయుతుండై
హరి నీగతి విశ్వనాధు నగ్రమునకు ను
ద్ధురగతినడిపించుకపో
యురయంబున మ్రొక్కఁజేసెనిలనురమటంన్॥ 329

ఉ॥ 'శివభక్తః ప్రభుర్మే' అనుమాట యోటుపడకుండఁగుండలీమండలేశశ

యను మంచలిపండితులు పంచినపనిసేసి బ్రదుకు నని వచ్చి భక్తిఁ
జిచ్చఱకంటికి మ్రొక్కి యక్కడన చక్కఁ జాఁగిలంబడి లేవకచిక్కి
యుండుట నేడునుం దెల్లంబ కాదె వాదులు నెత్తసత్తువలేక చూచు
చున్న వారు గావున॥ 330

క॥ హరునకుఁ బ్రతిలేమికి నా
హరిరూపమ సాక్షి భక్తులలిగిన జడుఁగుఁ
ర్చినయేని బ్రతుకుహరియిం
ద్రదరవిసుధాకరులకు వినుధరణీనాథా॥ 331

ఉ॥ శంకరదాసినా నపరశంకరమూర్తిగలం దతండు కో
పాంకిత దృష్టిఁ గన్గొనిన యాక్షణమాత్రన యన్యదైవముల్
బొంకముదూలి ప్రయ్యలటు పృథ్విపయిం బడు నిట్లు ధాత్రి ని
శ్శంకత సంచరింపఁగ నసహ్యత బల్లహుసమ్ముఖంబునన్॥ 332

క॥ జగదేక మల్లఁడనువాఁ
డగణితమాయాబలాఢ్యుఁడై తొడరిన న
జ్జగతీశుఁడు దత్సమయులు
దిగులుకుడువమిగుల కోపదీపితుఁడగుచున్॥ 333

క॥ ఫాలా భీలాంబక భవ
కీలావళిఁ బర్వనతఁడు కినిసి కనుగొనఁ
నేలం గలయదె యచ్చట
నీలాభ్రనిభాంగుమేను నీరై పెలుచన్॥ 334

క॥ చూఁడగగన తెరుముట్టము
పాడై యిదినేడునునికి ప్రత్యయముడురాట్
చూడామణి భక్తికి మీ
కీడెందుచు లేదు నీ పడెరుగుడు నృపతీ॥ 335

వసంతతిలకము॥ ఈరీతిమాట లింక నేటికి జాచనారా
ధ్యారాధభక్తిగతి యంతయు నేడుజూడం
గారాదె తొల్లియుం గారులు పల్కఁగా నా
సౌరాష్ట్ర నాయకుని జయ్యనదోడితేడే॥ 336

క॥ కొట్టరువునఁ దావక భట
దట్టములకుఁ బళ్ళ పరిమితం బనుదినముం
బెట్టించు గాని లెక్కలు
పెట్టఁడువ్రాయడు వారి పేరొక్కండున్॥ 337

తే॥ కవిలెనిండ బంచాక్షరీగణనవ్రాసి
తవిలియేదియు నడిగిననను తప్పక తఁడు
వెరుసుదప్పకఁ జెప్పనవ్విధమునీవు
నెఱిఁగియుండంగ నేజెప్ప నేటికధిప॥ 338

వ॥ ఇటమీది పనులును జిరకాలంబున గనియందు గాకేల మిట్టిపడయెద
వని బిట్టులిక్క బసవం డీవృత్తాంతం బంతయు విన్నవించి పంచిన విని
వాదంబన్న ననాదరంబున నాకదకుంబోక యున్కికాదని కదలివచ్చి
యచ్చటనున్న భక్తులకు మ్రొక్కి మొక్కలుండై నిలుచున్న బాచి
రాజుం జూచి యేచినయాగ్రహం బుద్రేకింప నాభూపాలుండతని
కిట్లనియె॥ 339

తే॥ అఖిలలోకాధినాయకుఁడైనయట్టి
హరిప్రతిష్ఠకు నీయమాత్యప్రజంబు
వేడ్కఁజనుదేర నీవేలవెళ్ళనిట్లు
చెల్లునేయని విని కోపశీలుఁడగుచు॥ 340

ఉ॥ పుట్టుచు గిట్టుచున్ వెతలఁబొందుచు వందుచు దుర్భవాబ్ధిలోఁ
జుట్టలు పెట్టుచుం దిరుగుఁ జుల్కనివేల్పులఁ జూచి నీవు యిం
కెట్టు నృపాల కర్త యని యిప్పుడు పల్కితి కర్త గట్టురా
పట్టిమగండు గాక మఱిభర్తలు కర్తలు లేదు పీరిలోన్॥ 341

క॥ కర్తలకుఁ గర్త యగుసు
త్సూర్త మహేశుం డొకండ కర్తవ్యదశా
కర్తల హరునకు సరి యని
కీర్తించిన వారినోర క్రిములుదొరుఁగవే॥ 342

తే॥ ఎల్లెడల 'మరు హర్తా మహేశ్వర' యను
విష్ణువాక్యంబు చదివియు వినియు మఱియు
వరుస హరి గిరిసజు సురలు గిరలు
కర్త లని పల్కునట్టి మౌర్ఖ్యంబు గలదె? 343

క॥ జనికర్త బ్రహ్మ యగునే?
తన తరి మొలపింపలేక తానుండునె? స్థి
త్యనుశాసనుండు హరియే
నినఁదన సుతుఁజావకుండ నిలపఁగవలదే॥ 344

శా॥ జినబుద్ధుల్ పరదైవతంబులె? త్రయీసిద్ధాంతసూరుల్ పశు
త్వనిరూఢుల్ ప్రతిమాకృతుల్ నిజమహత్త్వావర్జితుల్ తీవ్రతఁ
ఘనమత్తేభము వెన్నడించినఁ జొరంగారాదు తజ్జైన బౌ
ద్ధనివాసంబులు ధాత్రిమీఁద నిదె ప్రత్యక్షంబు వీక్షింపఁగన్॥ 345

తే॥ మాయదైవంబుగా దనుమానమేల?
యదియ దైవం బగుడు మాయ యనఁగఁ దగునె?
హరజ్ఞ్యాలు హరు సధికారు లమ్మురుపును
వేదబాహ్యులు కర్తలే? వీర లెల్ల॥ 346

క॥ ఆయేవురు కర్తృత్వం
బేయెడ ధరియింపలేమి నీశుఁడు కర్తృ
త్వాయతనము దర్శనములు
నీయుఖనిరుమూఁడ యనుట నిది యు నెఱుఁగరే? 347

క॥ వినుఁ 'డేక ఏవరుద్రో'
యను శ్రుతు లీశ్వరునిఁ జెప్పిన ట్లసతనిఁ జె
ప్పనెనిగమ్ముల దైవము
లనజనపదహృతముల 'ఏట సానోముఖు చేన్॥ 4.8

క॥ క్షితి దైవమేని మలమూ
త్రతతికి నెలవగునె జలము దైవంబే నిం
దతమగునె యిట్టిపాటల
యతివరు నరచేతిగుంటయందును నగునే॥ 349

సీ॥ అనలంబుదైవతంబగునేని సర్వభక్షుండనఁజనునె? భూమండలమునఁ
గరువలిదైవంబు గాఁ నింతమేనియు దిక్పతియై యొక్కదెసనయున్నె?
యాకాశమదిదైవమందమేనియుఁ బ్రళయంబునొందునె ప్రమదాళిచేతఁ?
గమలా ప్తరిపులదైవములనవచ్చునె? సంతతాటనపరిక్షయయుతులను॥

తే॥ నత్మ యింతటికిని గర్త యయ్యేనేని
సౌఖ్యదుఃఖంబులకుఁ జిక్కి జరుగుచున్న
యిన్నియును దైవములు నయ్యేనేని యొకటి
జన్య జనకత వెలయఁగా జనన మందె॥ 351

సీ॥ కాకయింతకుఁ గర్త కర్మంబయ్యేనేఁ గర్మంబుజడ మదిగాదు కర్త
యెల్లనచెయ్యి యేమేనిఁజేసినవాని కర్మంబు పఱచునో కర్తగలఁడొ
లేదన్నఁ ద్రిపుటియు లేకపోవలయునుగలఁడన్నఁగర్మంబుకర్తగాఁడు
ఘనకర్మఫలమునునను భవింపఁగఁజేయు హరుఁడు కర్మాదీశుఁ
దతఁడకర్త

తే॥ కర్త కర్మమ యగునె? మఖంబుఁ జేసి
దక్షు నీదేరకుండునో తండ్రిశిరము
గొట్టి నట్టెనయా కోట కోటనికిని
హరుని జేరంగవచ్చునో యరసికొనుఁడు. 353

వ॥ 'అవశ్యమనుభోక్తవ్యం కృతం కర్మ శుభాశుభం' బనువాక్యంబు కర్మా
నుభవావశ్యకత్వసూచకంబుగాని కర్మ కర్తృత్వసూచకంబుగాదు
అట్లునుంగాక 'ఏకఏవరుద్రోనద్వితీయో' యని శ్రుతికోటిచాటుంగావు
నఁగర్తలకర్తమదనమదహర్తయగు హరిపురస్సరసుర లతనియావ
రణంబునం బనిపేనికొలిచియుండు పశువులుగాని పశుపతులుగారు ని
యంతృయంత్రణాపారతంత్ర్యంబునం గార్యకారణప్రవర్తితులై య
వాంతరకర్తలై చెప్పినఁ బనులఁజేయువారు చెప్పినపనులకుం దత్ఫ
లంబులకుం గర్త లగుదురే? కర్తలుగామికి మర్త్యంబునసూరసూర
సకలజనంబులకు విస్పష్టంబుగాఁ దెలిసియుండునది చెప్పెదవినుండు॥

మ॥ త్రకోకిల, గోరఁ బోవఁగ గొడ్డలేటికి గోపహాసులట్టులఁ
సారసాక్షముఖామరుల్ పరిచారికాకృతిఁ గొల్చు చు
న్నారొ వారల గళ్ళ చుట్టు పినాకి నొక్కఁడు చెప్పెనఁగ
న్నారొ చెప్పుడ యట్టు లేల? యుండు తల్లి చెలుంగఁగాన. 354

వ॥ అట్లునుం గాక॥

సీసమాలిక:—

అప్రతిమాకారుఁ డగులింగమూర్తిఁ
  బ్రతిచరించెడి హరిహయుఁ డెనయొ?
నిర్మలనిత్యనిష్కర్మదేహునకు సు
  దుర్మలదుష్టదుష్కర్ము లెనయొ?
శుద్ధప్రబుద్ధానిరుద్ధదేవున కప్ర
  సిద్ధజోద్ధాశుద్ధజీవులు సరియె?
చావుఁ బుట్టువులేని దేవదేవునకును
  వగఁజచ్చి పుట్టుదైవతము లెనయె?
బ్రహ్మమాయాకారపశుపాశభర్తకు
  బ్రహ్మవిష్ణుపురోగపశువు లెనయె?
శంకరునకు విష్ణుకంకాళధరునకు
  శంకితులై చనుదెలర తగునె?

ప్రళయంబు నొందించు పరమేశునకును ద
త్ప్రళయభీతులు వేల్పులన్న లెనయె ?
మునిగణార్చితపాదవనజాతయగునకు
మునిశాపహతుఁ డగుపిసుఁ గెనయె ?
యఖిలలోకార్చితుం డగులింగమూర్తికి
నర్చించు నర్చకు లమరు లెనయె ?
నొసట మూఁడవకన్ను నొనరించు హరునకు
రెండుకన్నులవేల్పుతండ మెనయె ?
హాలాహలాగ్ని సంసారసాహసునకుఁ
హాలాహలాగ్నిదగ్ధాంగు లెనయె ?
త్రిపురదారవభంగనిపుణవిక్రమునకుఁ
ద్రిపురదైతేయబాధితులు సరియె ?
యంధకముఖ్యదైత్యమదాపహరునకు
నంధకాద్యసురభయార్తు లెనయె ?
హరికమలజకపాలాస్థిభూషణునకు
హరికమలజముఖ్యాసురలు సరియె ?
యావిర్భవింపని యట్టియభవునకు
దేవకీపుత్రాదిదివిజు లెనయె ?
యఖిలంబు లోఁగొన్న యట్టిలింగమునకు
లింగమధ్యస్థులౌ లైంగు లెనయె ? 355

తే॥ యెలమి సర్వేశునకు నసర్వేశులెనయె ?
రమణసర్వజ్ఞుతో నసర్వజ్ఞులెనయె ?
భూమిషోడ్డలదేవుతో సోమనాథు
తోడసరివత్తురే వేల్పుగూడగొడ్డు॥ 356

వ॥ వెండియు హరసర్వేశ్వరభవపరశివపరమేశ్వరపశుపతి శ్రీమహాదేవాది నామంబులు తక్కినవేల్పుల కొక్కనకైననుంగలవె యంతియకాదు 'తద్విష్ణోః పరమంపదం' బనవిష్ణునకుంపరంబైన పదంబసియును

'వశ్యంతిసూరయ' యనఁ గృతార్థులిటిమహాదేవుని భావంబులం గాంతు రనియును వేదంబు నాపాదంబులు సాదరంబుగంబల్కఁ వినియును గుమతులయి యసచ్ఛాస్త్రంబులఁ జెప్పంబడ్డచందంబుననో కుక్కపాలు దొక్కలం బోసినదోషంబుననో నాముమేసినమోసంబునం బొడమిన మతిభ్రమణంబుననో గాని కొందఱు మందభాగ్యులు సద్గతిబాహ్యులు నగువేదబంపు బాడబులు దేవతాతారతమ్యంబులు దప్పఁ జెప్పుదు రవనీశ వారల ప్రకారభాషణంబులు వినం బనిలేదు విడువుమని మఱియును॥ 357

తే॥ హరికి నపునర్భవత్వము నచ్యుతత్వ
మును నిజంబుగఁ గల్గిన మనుజనాథ
శైవవరుఁ డను భృగుమౌనిశాపమునకు
బుదమిఁ బదిమార్లు తానేల పుట్టుఁ జెపుము॥ 358

సీ॥ నామంబు 'విష్ణో పితామహ' యనఁ బితా
మహునిగుదంబున మాధవుండు
తోడ జన్మించి యదోక్షజుఁ డమనాను
మవనిలోఁ బ్రఖ్యాత మయ్యెఁ గాదె
యిది యేల? యదితికి నింద్రానుజుండు నై
జననంబు నొందఁడే శార్ఙ్గపాణి
బాదరాయణుఁ డనఁ బ్రభవింపఁడే శౌరి
ద్వాపరంబున నెల్లవారు వినఁగ॥ 359

తే॥ నియ్యుగమునందుఁ గృష్ణాఖ్యుఁ డయ్యెఁ గాదె
విష్ణునిలయంబునందు దద్విష్ణుపదముఁ
గోరి భజియించువారికి మారవైరి
యొసఁగు విష్ణుత్వ మొందుచు రొక్కరొకరు॥ 360

ఉ॥ ఎక్కడ వ్యత్యయున్న యగు నీహరిబన్నము లిన్ని బాములుఁ
నిక్కము కానివా? బలిమి నింద యొనర్చుటకా? నరేంద్ర యీ
వాక్కుల సాక్షి యొక్క ముని వక్షమునఁ దన్నిన నొచ్చి మచ్చయై॥
యక్కనఁ బాయ దెప్పుడు నరాధిప వెండియు విన్ము చెప్పెదన్॥

మ॥ తగ దుర్వాసుఁడు రుక్మిణీయుతముగాఁ దన్ను న్వడి న్బండి పె
న్గొగలం గట్టి కశాభిఘాతములచే నొప్పించుచుఁ వీఁపుతో
లెగయం గొట్టుచు బండి యెక్కి దిశలం దీడ్పించుటల్ ద్వారకా
నగరం బెల్ల నెఱుంగుఁగాని నృపతీ నామాటలే కాదిలన్॥ 362

తే॥ ఉపమ నుపమన్యుముని మహాతపముఁ జేసి
పాలమున్నీరు శివుచేతఁ బడసి క్రోలు
నపుడు నొడబడి యాదినారాయణాఖ్య
గళమునను బధ నుమియఁడే శేకరించి॥ 363

సీ॥ హరిని జలంధరుం డసురాక్షనేశ్వరుఁ
డలయించి చంపఁడే యంబరమున
జలజనేత్రుఁడు జరాసంధునాజిని నోడి
కాపించి కొనఁడె దుర్గములగముల
నిఖిదైత్యముఖులు కైటభమర్దనుని బఱ
పరె పలుమారులు బవరమునను
మృగజాతి చండాల మగుగార్ధభమునఁ బ్రా
ణము పట్టి మనఁడె యానవ్యశార్ఙ్గి॥ 364

తే॥ చక్రమున వైనవే పొంగి చక్రమపుడు
విఱిచివైచి దధీచిత న్వెన్నడింప
బెగడువడి యెఱుంగక యుండఁ దెగువఁజేసి
పాఱిపోవండె వెన్నుండు పంచి యగుచు॥ 365

క॥ సురబలము నసురబలముల్
పొరిగొన విష మారగించి పరిహరుఁ డవ్విర
బురుడ ఘ నిచ్చె మెచ్చిన
హరిమగటిమి పొగడఁదగిన దయ్యోను గాదో॥ 366

క॥ బలి గిట్టి భూతలం బి
మ్ములఁగొన్న యఘంబువలన మురవైరియుభూ
వలయంబు గోలువడి ఘనె
జలధిపొరఁగ వలసెఁగాదె జనులెఱుఁగంగన్॥ 367

తోటకము॥ అలికిఁ దా ద్వ్రిజహత్యకు లోనై
నేల గలంతయు నెమ్మి భ్రమింపం
గాలము నిండిన గ్రక్కునఁ బోఁడే
వ్రాసిన నెవ్వగ రాముఁడు భూమిన్॥ 368

క॥ పోటరివిష్ణునిమాయ
న్నాటకమున కేలబ్రమసినారో ఋషులు ఘో
రాటవి నొక్కనిషాదుని
యేటున నీల్గండె లోక మెల్లనెఱుంగన్॥ 369

సీ॥ వెన్న బ్రుచ్చిలిపోయి బ్రేతల నెలయించి
రం కాడఁడే శౌరి శంకలేక
నందికేశుఁడు తన నాసానిలము వెంట
నీడువం డాతండె క్రీడఁబాఱ
హరి తాన దైవంబు నని పలిక్కెఁయుపకుంగ
మూర్తిఁ గానఁగలేక మోసపోఁడె
హరుఁ బెక్కుయుగముల నాత్మజా నర్థించి
కొలువఁడె మేఘమై పుధరధరుఁడు॥ 370

తే॥ మత్స్యమునుఁ బఱిమార్చి మామారవైరి
యంత్రసంతతిఁ దలఁ దాల్చినట్లు జరఠ
కమఠకరటికపాలంబుగాదె హరుని
హారలతికాంతధారాళంబునందు వెలుఁగు॥ 371

క॥ శరభాకారంబున నర
హరిఁ జిత్రవధం బొనర్చి యాతనిచర్మం
బరుదార హరుఁడు దాల్చుట
శరభాధ్యాయంబునందుఁ జదువఁగవినరే॥ 372

ఉ॥ అంగజవైరిహస్తమున నాదివరాహము ఘోరదంష్ట్రి యొ
ప్పంగఁ దివిక్రమాస్థి పురభంజనుహస్తసరోజమందు ఖ
ట్వాంగముభంగి నుండు దనుజారిశిరంబు శివాంగమందుఁ గా
సంగఁబడంగ శౌరినయనంబు మహేశ్వరు కాల వ్రాలఁగన్॥ 373

క॥ వనజాక్షు దైవమనఁగా
వినవచ్చునె హరుఁడుమున్న విష్వక్సేనుఁ
ఘనశూలంబునఁ బడఁబొడి
చిన నింకెత్తినఁదదగ్రసీమనె యుండున్॥ 374

క॥ అత్తఱిఁ గలకేతనిగతిఁ
నెత్తురుపఱపఁడె మహీశునిసమక్షమునఁ
సత్తుంగనింతయుఁగ నిప్రే
మెత్త హరిం గర్తగాఁగ మఱికొందఱిలన్॥ 375

క॥ సమధికరౌద్రోదేక
క్రమమున రుద్రుండు హరిహరాంతరం బని వే
దములు మొఱవెట్ట విష్ణుని
సమయించుట హరిహరాఖ్య శంభున కయ్యెన్॥ 376

క॥ పన్నుగ 'యజ్ఞస్య శిర
శ్ఛిన్నం' బనిశ్రుతులు మ్రోయ శ్రీకంఠుఁడుదగ
క్షోన్నపుష్పేషం బొరిఁగొని
జన్నంబున వెన్ను శిరముసరిద్రుంపండే॥ 377

ఉ॥ ఆదిమహాధ్వరంబున మదాంధమునన్ మురవైరి మస్తక
చ్ఛేదము నొందఁడే హరునిచేత నతండె యసంగ నేల గ
ర్వాదియు లెవ్వ రాగజహరోపహతాత్ములుగాక యక్షుఁ డీ
మేదినిపైఁ దృణం బిడిసి మించి సురార్చితు లెత్త జాలిరే॥ 378

ఆ॥ మించి యహమించినట్టి విరించుమించు
పంచమశిరంబు ద్రుంపఁడె పంచముఖుఁడు
హరిణమై కూఁతు వరియింప నజునిశీర్ష
మభవుఁడేయఁడె తెగ మృగనాధుఁ డగుచు॥ 379

ఉ॥ ఆతని మానసాత్మజుఁ డహంకృతి సంగతి నున్న నుష్ట్రసం
జాతుని జేయఁడే శివుఁడు సత్యవతీసుతుఁ డాత్మహస్తసం
జాతము మీఁదికెత్తి ధర శౌరియ దైవత మన్నఁ దద్భుజం
బేతెరు వయ్యెనో మునులు చెప్పరె యాశివచేతసంబులన్॥ 380

భుజంగప్రయాతము॥ అమేయావలేపాఢ్యుఁడై రావణాఖ్యుం
డుమాదేవి కింపింప నుప్పొంగి కైలా
సముఁ జా మీఁదికెత్తంగ సర్వేశుఁ డంగు
ష్ఠము న్మొత్తఁడే భీతి సంక్షోభ మొందన్॥ 381

తే॥ మలహరునితోడ మెండొడ్డి మారుఁడుసరి
కంతుఁ డేటేటఁ గాలంగఁ గానరాదె
కాలుసేతులకై చంపెఁగాదె శూలి
శూలమునఁ గ్రుచ్చి యిచ్చల సురలు దలఁక॥ 382

సీ॥ దక్షుఁడు క్రొవ్వినం దలగొట్టుటకు సాక్షి
మేషశీర్షము పెక్కుభాష లేల
యఖిలలోకాక్షుండ నగును దా నన భృగు
కన్నులు గెలఁకడె కాలగళుఁడు
శివదూషణము సేయఁ జెవిఁ బడ్డ భద్రుండు
పూషుపండ్లును బోవఁ బొడిచెఁగాదె
యతిసత్యమున జగత్ప్రాణుండు దా నన
గాడ్పుకాళ్లను నఱుకంచె హరుఁడు॥ 383

తే॥ ద్రోహి దక్షునిచే నాహుతులు గ్రహించి
కుడిచి బాహులు జిహ్వలు గోలువడఁడె
యగ్ని యనిమిషపతి చెయ్యి నదితిముక్కు
చెక్కఁడే వీరభద్రుండు చక్కఁగాఁగ॥ 384

క॥ అమృతకిరణుఁ జరణంబునఁ
జమరఁడె విధిభామముక్కు స్వాహా స్తనము
న్నిముషంబునఁ గోయఁడె య
జ్ఞమునకుః దమరాక మిగుల సఫలత నొందన్॥ 385

వ॥ వెండియుఁ గండగర్వంబునం దిండికై యజ్ఞభూమండలిం దండతండం
బులై యుండుదుండగపువేల్పులం జెండివైవండె యంతియ కాదతం
డెల్లలోకంబుల వెల్లిముంపు తలంపునం బఱతెంచు గంగాకల్లోలిని
నల్ల నల్లన కరపల్లవాగ్రంబుసంగబళించి జగద్రక్షణార్థంబుగా మౌ
ళింగీలింపఁడెమఱియు సర్వసర్వంసహాచక్రధురీణా సహస్రభూషితంబగు
శేషఫణిమణిముద్రికంగావించి చిటికెనవ్రేలందాల్పండెయదియునుంగాక
మింటిదెస నొండొంటిఁగూడక మగ్గుటవడి పొదగట్టు కట్టఁడిరక్కసుల
పట్టణంబులు మూఁడునొక్క పెట్టునంగట్టువింటనంటుకొనం గెంటులేని
తమ్మికంటి తూపుముల్కి మంటపాలు గావింపఁడె యదియునుంగాక
యుదధిమథనసమయసముద్భూతప్రభూతచేతో భీతిమూలంబగు హాలా

హాలంబు జంబూఫలంబు ద్రిమింగఁగ త్రిమింగఁడె యంతియకాదు అంధక
మంథనుండు రుజలంధరవ్యాఘ్రజటాలాసురాదులఁ బెంపడ మొత్తి మోద
రలాడండెయిం తేసి పనులకుంగతుహంత గావలదతని చిఱుతగణం
బొక్కండైనను బుండరీకభవాండంబులు దివియం బెట్టం జాలు నట్టు
గావున మాదేవుఁ బోలువేల్పు లెందునులేరు భూరమణ యింకొండుఁ
జెప్పెద నాకర్ణింపుము॥ 386

చ॥ హరుఁ డొకరుండు నిత్యుఁడు మురాంతకముఖ్యు లనిత్యు లౌటకుఁ
గరియఁగఁ గాదొ కంసమురఘస్మరవ్యాగ్రపదాస్థి మస్తకో
త్కరధరణంబు దా నదియ కాదె తలంపఁగ జ్ఞానకంబు శం
కరుఁడ తదీయసంహృతికిఁ గారణయౌటకుఁ గర్తయౌటకున్॥ 387

తే॥ అవనినాయక యుపమన్యుఁ డగుమునీంద్రు
చేత శివదీక్ష వడసె రాపీవనేత్రుఁ
డింద్రనీలంపులింగంబు నిష్ఠభక్తి
సజ్జ నిడికొంచు మ్రొక్కుదు శ్రద్ధతోడ॥ 388

చ॥ హరిహరు వేయి తామరల నర్చనసేయఁగ నందు నొక్క వం
కరుహము దక్కువైన దనకన్నుఁ బ్రియంబునఁ బెల్లగించి త
చ్చరణముఁ బూన్ప విష్ణుఘనసాహసభక్తికి నిచ్చమెచ్చి శం
కరుఁ డొసగండె చక్రమును గన్నను ముందటి యుష్టియుండఁగన్॥

వ॥ మఱియు మత్స్యావతారంబున శ్రీవత్సలుండు లంకాద్వీపంబునఁ
గంకణీకృతవాసుకిమత్స్యేశ్వరనామంబునఁ బ్రతిష్ఠయొనర్చి పేర్చిన
నిష్ఠఁ గొలువండె కూర్మావతారంబునం గూర్మనాథుఁడొర పాపనిఘ
ప్రాంతంబున న్నిల్పి భక్తియుక్తుండై భజియింపండె రామావతారం
బున రామచంద్రుండును శ్రీరామనాథు సేతుబంధంబుపై సంస్థాప
నంబుఁజేసి యుపాసింపఁడె యింతయేమున్న నానాఘంటు సత్యాంత
తాత్పర్యంబున క్షీరారామంబున రామేశ్వరు నారాధింపఁడె ద్వార
వతి నొరంతప్రొద్దు గోవిందేశునిని వేశితుంజేసి యనుసక్తి సేవింపండె

వెండియు సలంపూర బ్రహ్మేశ్వరుం బాదుకొల్పి పూజలుసలుపండె యట్ల యింద్రుఁడు నత్యంతతాత్పర్యంబున నింద్రేశు నెడపటని భక్తిం బూజింపండె వ్యాసుండు మహోల్లాసంబునం గాశివ్యాసేశ్వరుం బెట్టి నెట్టన దాస్యం బొనర్పండె వారు వీరనక సకలమును మనుదేవదానవాదు లాదిగా వారణాసిఁ దమతమ ప్రేళ్ళలింగప్రతిష్ఠలు చేసి యాసక్తిఁ గొలుచుట తేటతెల్లంబగాదె కావున భావభవభంజనుండు దక్క నొండొక్క వేల్పుల కెక్కడి కర్తృత్వం బేద యుపాస్యత్వం బతండ యర్క్కడుండై యభిమతార్థదాతయగు నిది సకలశాస్త్ర పురాణాగమనిగమ సింసిద్ధంబు॥ 390

తే॥ అట్లుగాకవిష్ణుఁడై ననువిధియైన
నేరి కేమి యొసఁగి తీర్పితార్థ
మమరమనుజదనుజయక్షోరగాదుల
కీశుఁడియ్యకున్న సీప్సితములు॥ 391

సీ॥ అక్షియుగంబున నర్చింపఁ గాశిదా
సునకుఁ గన్నులరాసి సొరది నొసఁగె
ననురక్తి శివనాగమయ్యకు బ్రతిసోమ
వారంబు కన్నులు వార కీఁడె
భానుని సేవింపఁ బోనికుష్ఠ మడంచి
వినుతదేహము మయూరునకు నిచ్చె
బాణుఁ దప్పడు కరపల్లవంబు నఱుక
నతని కప్పుడ యీఁడె యంగజారి 392

తే॥ దండఁగీర్తింప హరిచేత దలంఁగనట్టి
నేత్రరోగంబు హరియించె చిత్ర మనఁగ
దూప మొసఁగినఁ జేఘంటతోడఁ గూడఁ
గొని చనఁడె యోహిళయ్యయుఁ దనదుపురికి॥ 393

క॥ అవనిం దేవరదాసికి
దననిధి యొసఁగండె బాస దప్పమికీ మహో
త్సవుఁ డగుచు మిండప్రాణం
బవలీలఁగులాలగుండయాఖ్యునకీఁడే॥ 394

క॥ కరికాలచోడ పురమునఁ
బరగింపఁడె పైఁడివాన ప్రమథులు వెఱఁగం
ద రయంబునఁ దగనెక్కెఁడు
సిరిగద్దియ యొసఁగె బసవచేరమచేరన్॥ 395

క॥ మును నిమ్మవ్వకుఁ గానే
డ్డినములు తనపురి గవనులు దెఱపింపఁడె చ
య్యన బొమ్మయ చేఁ బచ్చిన
వనమృగములఁ గొని చనండె స్వపురంబునకున్॥ 396

తే॥ మార్చితోభయకర్మకు మారపాల
ఘూర్జరుని తంత్రయుతముగాఁ గొని చనండె
యట్టులే పిళ్ళనయనారు ననుమహాత్మ
గ్రామసహితంబుగాఁ దన్నుఁ గలపికొనఁడె॥ 397

సీ॥ వరగొండ పెరుమాటి నరులెల్ల నెఱుఁగంగ
గొనిపోవఁడే తార కుధరమునకు
మ్రోలఁ బాడఁగ మెచ్చి తాళంబుగూడ శం
కరుఁ గొనిపోఁడె స్వపురమునకును
షోడశగణముల సొరది పీఠంబుల
నిలుపండె నేడు నిశ్చలత నుంద
విటెరనగణముల పీఠభక్తికి మెచ్చి
కైవల్య మొసఁగఁడె గారవమున॥ 398

తే॥ పొంచిమృగమునకై నిద్రఁబోవకున్న
చెంచునకునీఁడె శివరాత్రిసేవ ఫలము
చన్నభక్తుల కథలెట్టి వెన్నియైనఁ
గలవువానిన యేటికి గణుతిసేయ॥ 399

క॥ హరునకు సరిగల రనుటయుఁ
బరగఁగ నేకాత్మవాదపరతయు హరి నా
హరమయుఁ దనుటయు నజ్ఞత
యిరునాలుగు మూర్తులును మహేశుఁ డనుటయున్॥ 400

క॥ దష్టమనుష్యుల లోకో
త్కృష్టమహాభక్త సంతతికిఁ బోల్చుట త
త్కృష్టతరోక్తులు వినుటయు
సృష్టింబాతకములనుచుఁ జెరరుశిష్టుల్॥ 401

తే॥ పిలువఁ బంపంగ నిటకు రావలసె నేమి
పని గలదు చెప్పుఁడన్న భూపాలుఁ డన్య
మతుల మోములు చూడ నయ్యతగు లపుడు
తలలు వంచిరి పెదవులు దడిపికొనుచు॥ 402

క॥ గా మడఁచి నట్టు లందఱు
మే మఱచి వచింపలేక మిన్నక తమతో
మోములు చూచెడివాదుల
కామహిపతిగాంచి లజ్జితాననుఁడయ్యెన్॥ 403

తే॥ క్రొవ్వడఁగి తార్కికులు కుక్కగూసి దప్ప
దెచ్చికొన్న విధంబైన దిక్కుమాలి
బాచరను మర్త్యమాత్రుఁగాఁ బలుకఁబోక
ద్రోహ మాతండు ప్రత్యక్ష రుద్రుఁ డగును॥ 404

క॥ కొలువును దిక్కుల వెలసెఁ
బిలబిలతార్కికులుఁ దాను బిజ్జలుఁ డేఁగెఁ
మలహరు భక్తులు బసవఁడు
సలఘుఁడు బాచయయు నరిగి ర్యారులు పొగఁడన్॥ 405

మ॥ ధరణిఁ బోర్దలదేవుబాచయ విచిత్రంబైన చారిత్ర మె
వ్వరు సద్భక్తసభాంతరాళములలో వాక్రువ్వఁగా వింద్రు వా
రరయంగా విన రంతకప్రథితవాహద్విట్పటత్కంధరాం
తరసీమాద్భుతరజ్జుబంధవిలుఠద్ఘంటాఘనాత్కారముల్॥ 406

స్రగ్ధర : బసవశ్రీనామధేయా పరిమితమహిమా ప్రాణలింగాంతరంగా
బసవ శ్రీపాదపాద్మభవయుగళసద్భావనాసక్తచిత్తా
బసవ శ్రీమత్ప్రసాదప్రచురరససుధాపానసంపూతదేహా
బసవ శ్రీలింగదత్తోల్బణకరణగుణప్రాణదేహాభిమానా॥ 407

క॥ వేదపురాణాగమసం
పాదితసుతసూక్తిరచితబసవకృతిసుధా
స్వాదనపర సంతతస
మ్మోదితశివభక్తిజాల ముక్తిపిలోలా॥ 408

మాలిని॥ శమదమయుతవృత్తా సద్వ్రతాయత్తచిత్తా
యమనియమసమేతా హారిపుణ్యప్రభూతా
సమదతులమహీపా సర్వచిద్వ్యస్తపాపా
సమహితమహిమాఢ్యా సంతతోద్భూతమౌఢ్యా॥ 409

గద్య : ఇది శ్రీమత్పాలకురికి సోమేశ్వరగురుప్రసాదలబ్ధనిబంధనశక్తియుక్త
శ్రీపిడుపర్తి బసవనాచార్యవర్యసత్పుత్రకులపవిత్ర సోమయ నామధేయ
శివకవిప్రణీతం బైన బసవపురాణం బనుమహాప్రబంధం బునందు
షష్ఠాశ్వాసము. 410

సప్తమాశ్వాసము

నందికేశ్వరపద
ధ్యానాదీనాంతరంగ డంబవిరహిత
జ్ఞానాంబిక నిర్మూలిత
సూనాశుగ పాలకురికి సోమారాధ్యా॥ 1

శివనాగయ్యగారి కథ

ఆ॥ దేవ మున్ను మీరు ద్విపదఁ గావించిన
బసవచరితయేను భవదనుజ్ఞఁ
బద్యహృద్య కావ్యభంగి నానేర్చిన
యట్లు విన్నవింతు నవధరింపు॥ 2

చ॥ మఱియును భక్తధీమణి సముంచితకీర్తిధనుండు భక్తులం
దఱుఁ గొనియాడుచుండ మను ధన్యుఁ డిలన్ శివనాగుమయ్య నా
వఱలు నుదారమూర్తి బసవప్రభుచేఁ బ్రణిపంతు లందుచుం
దఱుఁగని భక్తివృత్తిమెయి నిష్ఠఘనాంబుధి నోలలాడుచున్॥ 3

క॥ కడువేడుక నతఁ డుండఁగ
బుడిబుళ్కం బోవ నట్టి భూసురు లెల్ల
న్వడిఁ జనిబిజ్జలుఁ గనియె
ఘ్కుడుమచ్చరికముననిట్లుగూసిరి పెలుచున్॥ 4

మ॥ వీను భూపాలక పెద్ద భక్తు లనుచున్ వేవేలచందంబులన్॥
వినుతించున్ బసవండు వారిఁ గనినన్ వే మ్రొక్కు వారుంచిపో
యిన యుచ్ఛిష్టము తోడనే గుడుచు దా నిట్టిట్టివాఁ డయ్యు స్వ
చ్ఛనిచదంబున నిన్ను డాయఁజనుదెంచుం జేయు సిద్ధాంతముల్॥ 5

ఉ॥ వారు పురంబువీథులను వచ్చుచుఁ బోవుచుఁ గ్రొవ్వునఁ మముం
జీరికి నైనఁ జేకొనరు సెంబలి సెంబలి నారు మానినీ
మార మహీశ యీపురము మాలలపా లయిపోయె నింక నా
చారము వర్ణభేదములు సాఁటి యేగతి సిద్ధుమేదికిన్॥ 6

తే॥ రాష్ట్రకృత పాప మెందును రాజుఁ జెందు
రాజకృతము పురోహితరాజిఁ దగులుఁ
గాన నెఱిఁగింపవలసెఁ దత్కర్తృజనుల
శిక్ష యొనరింప కీవున్నఁ జెందునిన్నుఁ॥ 7

క॥ అనవిని జనపతిమనమునఁ
గనలుచు బసపయ్యఁ బిలువఁగాఁ బంపుడును
ఘనునిశివనాగమయ్యం
దనయందలమందునుంచి తోఁబరిచరుఁడై॥ 8

క॥ కడతేరఁ గాంచి విప్రులు
కడమయొకింతయునుమూలఁ గలుపంగానీ
కడకతనిఁదోడుకనిదెవ
చ్చెదుమదిభయమింతలేక శిబికముమీఁదన్॥ 9

తే॥ నీవు చూడంగ నీరీతి నేఁగుచెంచు
వాఁడు మాబోంట్లనెఱుఁగునే వసుమతీశ॥
శంక లేక యతఁడు వర్ణసంకరంబు
సేయుచున్నాఁడు దన కట్లు ప్లు పెట్లు॥ 10

క॥ అని పల్కు విప్రవర్గము
దనబడి నడతేర నతఁడు తనమోసలఁబొ
చ్చినఁగాదనియరిగి వెలిఁ
జనపతిగొలువిచ్చియున్న సమయమునందున్॥ 11

చ॥ నడకగ డాయవచ్చి శివనాగమనీషికి నాసనంబుగా
మడిచి నిజాంగవస్త్రము సమాదరణంబునఁ బెట్టి భూపతిన్
బొడఁగని పిల్వనంపితివి భూమిపతీ! పని యేమి? నావుడున్
గడుఁ గలుషించి బిజ్జలుఁడు కన్నుల నిప్పులు రాల నిట్లనెన్॥ 12

క॥ ఆదినవద్వయవర్ణవి
భేదంబులు లేవె? నేఁడు పేర్కొన్నవియే?
వేదములు చెప్పనమ్మిక
గాదే? కటకంబు మాలఁ గలపం జనునే॥ 12

క॥ నీతలన పుట్టెనే? వృష
కేతనహరభక్తి యిట్టి కిల్బిషమునకున్
భీతి జనింపక యెట్లవి
నీతులు మీ రున్నఁగురియునే? వర్షంబుల్॥ 14

క॥ పందునె మీరుండినభూ
మండలి మోమోటకతన మఱియొం దనకి
ట్లుండుటగాకనవిని బస
వందుపలికె నధిపుతోనవార్యుండగుచున్॥ 15

తే॥ మనుజనాయక గొడగరమాచనాఖ్యఁ
జెనఁటి నుత్తమవంశజం జేయఁదలఁచి
స్వర్ణ ధేనుగర్భమున నవ్వనిత నునిచి
దాని నిండఁగ ముగ్ధదుగ్ధములఁబోసి॥ 16

తే॥ పోయెఁ బూర్వాశ్రయం బంచు భూతలేశ
యట్టి గ్రామాంత్యజకు మ్రొక్కి యంతఁ బోక
దాని యుంగిలిదుగ్గముల్ ద్రావి రదియుఁ
గాక యద్ధేనువును గడికండలుగను॥ 17

సీ॥ పంతంగఁ దఱిగెడుపడుపునఁ జెండుచునొండొరుఁ ద్రోసియుబ్బుమీఱి
పలశసోమాదులబలగంబుభాగంబు వెనుకచట్టలు బ్రహ్మవిదులపాలు
వాల మధ్యయనంబు వర్గంబుసంశంబు కోలెమ్ము వేదవిత్కోటిసొమ్ము
పిఱుఁదు ప్రభాకరభట్లయాధీనంబు నురము షడంగాల యొజ్జ సొమ్ము॥

తే॥ ప్రక్క వ్యాకరణమువారిపాలు మాంస
తొలకలును జిల్లిగడ్డ త్రేదులవశంబు
వక్క ముక్కలు పరదేశివరులపాలు
శిరముపలలంబు తార్కికవరులపాలు॥ 19

తే॥ అనుచు గోహత్యఁ జేసిన యట్టియుంర
మాల లీద్రాటమాలలు పుఱియుఁ బచ్చి
మాలలును వింద్రమాలలు మానవేశ
వినఁగఁ బొసఁగునె పో యెట్టి వెట్టితైన॥ 20

క॥ వేదంబు లాది నెంచుం
జోదితమును జాతిధర్మసుగతులు తద్వే
దోదితములొ నొకాపైన
మాదరమునఁ జెప్పుమంటివవ్వింధపెనుమా॥ 21

తే॥ వేదచోదితజాతులు వేలయు రెండు
ధరఁ బ్రవర్తనముసు నివర్తనము గాఁగ
వసుస భవకర్మజడుఁడు ప్రవర్తకుండు
ప్రకటశివసంస్కృతుఁడు నివర్తకుఁడు చూవె॥ 22

తే॥ సకలవర్ణంబులందును శంభుభక్తి
వితతివర్ణంబ యొక్క డుర్వీతలేశ
భాగ్యహీనుఁడు చేపట్టఁబడిన లోష్ట
మైన గతిగాదె భక్తిహీనులకులంబు॥ 23

క॥ హరుమారటవిగ్రహములు
హరుభక్తులులోకముననరాకృతులై యీ
ధరఁదోఁతురుగావున నర
వర తన్మాహాత్మ్యమెఱుఁగవచ్చునెమీకున్॥ 24

మ॥ కరికిం బంది సమానమే? హరికిఁ గుక్కల్ సాటియే? హేళికిన్
వరఖద్యోతము లీడె చందురునకున్ నక్షత్రసంఘాతముల్
సరియే క్రందలు గంగకున్ బ్రతియె వెచ్చల్ వార్ధితుల్యంబులే
యరయంగా శివ నాగమయ్య కెనయే యుర్వీశ యీబాడబుల్॥ 25

క॥ సురభికి మారదుప్పులు
సరియనఁగాఁ దగునెదేవసాలముతోడన్
బొరయునెబచ్చలిహరహర
పురహరశరణులకు దుష్టభూసురులెనయే॥ 26

తే॥ ఒక్క శివభక్తునకుఁ గోటి యుర్వీసురులు
పాటి గారని శ్రీపతి పండితయ్య
పచ్చడంబున నిప్పులు పట్టఁడే య
నంతపాలాక్షు సత్సభాభ్యంతరమున॥ 27

క॥ శివదేవుని సద్భక్తుల
భవనంబుల మెలఁగునట్టి భషకంబులకున్
వివరింప సాటిగా రీ
యవనీసురు లవనినాథ యది యెట్లన్నన్॥ 28

కల్లిదేవయ్యగారి కథ

తే॥ అల్లహాసరళ పురాంతరమునయందుఁ
గల్లిదేవయ్య నా నొప్పు ఘనయశోధ
నుండు రుద్రాపరావతారుండు గాని
కనుఁగొనఁగ మర్త్యమాత్రుండు గాఁడతండు॥ 29

క॥ ఉరగ మొకటి చప్పరమునఁ
బరమేశ్వరుగేహసీమఁ బాయకయుండుఁ
బరదేశులు నిద్రించిన
సరభసముగఁ బట్టి కఱచి చంపుచునుండన్॥ 30

క॥ అదిచూత్మము గాకనిస
మ్మదమునఁజని మదనసుతను మందిరమందుం
గదురంగఁజొరఁగ వూయని
పదమాయహి గఱచి చచ్చెఁ బ్రజలరుదందన్॥ 31

క॥ కరుణాకరుఁడగుటను నీ
యురగమునకు ననుపులొసఁగి యుద్వసుతింపం
గరమర్థి నీశభక్తి
స్థిరమతి మనుచుండఁ గొన్నిదివసంబులలోన్॥ 32

చ॥ తమ గృహదాసి యెప్పటివిధంబున బాసను గొంచు సర్షప
ణ్యములకు నేగుఁచో నొక ధరామటుచే తను సోఁకఁ దాసి బాం
ద మచట వైచి పెంచిక లఁటంచు విభూతివిభూషితాంగియై
క్రమమున వేఱె నూత్నఘటిఁ గైకొని క్రమ్మఱసిటి కేగఁగన్॥ 33

చ॥ అది గని యాపురంబు ద్విజు లందఱుఁ గందిరె సంత్రొవ్వుభూ
త్రిదశుఁడు తన్నుఁ జోఁకెనని తెంపున దాసి ఘటంబు వైచి భా
స్వదమలభస్మభావితనువల్లికయై మఱి యొండు భాండముం
ముదమున సంతరించుకొని మూఁకలు సోఁకక యూర కేఁగెడిన్॥ 34

తే॥ అగ్రవర్ణుల కితరుల నంటరాదు
గాక యితరుల కంటఁగాఁగాదె ద్విజున?
కిట్టిధర్మంబు లిలఁ బుట్టనేమి యనఁగ
వచ్చు ననుచును భూసురవర్గ మపుడు॥ 35

చ॥ కలియుగరుద్రమూర్తి గతకల్మషవర్తను గల్లిదేవునిం
బిలువఁగఁ బంచి యిట్లనిరి మీపరిచారుల నాగడీలఁగాఁ
బలక రొకష్టఁ బాముటకుఁ బ్రాణములిచ్చిన నాద మేము ని
న్నిలకడఁ గంటి నాఁటికిని నేఁడ మిముం గనుఁగొంటి మిప్పురిన్॥

సీ॥ మంచివారని మిమ్ము మన్నింతు మేము మీ
క్రించు బోయతనమ్ము గొంచె వఱచెఁ
చంపువిప్రుఁడుగాఁడు సాక్షాద్వసిష్ఠుని
వంటి యుత్కృష్టవిద్వత్తముండు
వ్రేదులవారి దామోదరవఝ్ఝలు
జోదు త్రివిక్రమ సోమయాజి
సమిధల కీగుళ్ళ సంతుల నేఁగంగ
నాత్రోవ దా నుదకంబులకును 37

ఆ॥ జనుచునుండ వారిసవ్యకరము దన్నుఁ
దాఁకె ననుచు మీదు దాసి నెత్తి
కడవ వేసి భస్మకలితాంగియై నూత్న
ఘటము కొంచునేఁగె నుదకములకు॥ 38

క॥ హీనుల ముట్టసదేల
స్నానము చేయంగ వలయు సద్విజులకు నెం
దైనను విప్రులు ముట్టిన
హీనునకును స్నానకృత్యమెచ్చటఁ జెప్పెన్? 39

తే॥ నీతిచందంబొ యిది ధర్మనియతిలాగొ
వేదచోదితమో పురాణోదితంబొ
బూటకంబులొ యిదియు నెచ్చోటనైన
చెల్లునే? భక్తులకు నిట్టి ప్రల్లదములు॥ 40

తే॥ తగవు గాదని కాక మీదాసిపుట్టు
మాన్పరే యెప్పుడును పెద్ద మంచి గాదు
పుడమి ఉల్లంఘింపగా నిట్లు నడువఁ దగునె
యెదురెదుర మిమ్ము నేమందు మింక ననిన॥ 41

శా॥ ఆవాక్యాల్ విని వల్లిదేవుఁ డింకఁ నేలా సంశయం? బంచు భూ
దేవానీకముతోడ నిట్టు లనువాదింపంగ రా కుర్విణుం
డావిప్రుల్ మదగాఢిదాసికిని ముట్టంగ రామి నిక్కంబు ని
క్షావాసస్థితకుక్కు రాశికిని మిమ్మంటంగ రానెట్టిచో॥ 42

వ॥ అట్లునుంగాక 'బ్రహ్మణి చరతీతి బ్రాహ్మణః' యనంగ మీకుఁ బ్రాహ్మణ్యం బెక్కడిది? మీ రిట్టివారలేని పరబ్రహ్మశబ్దంబు న ర్థంబుపన్యాసింపుడు చాలు, పరమేశ్వరుం డనఁ బరమాత్ముం డనఁ బరబ్రహ్మమనం బరమపదుండగు సాకారుండ కానియొంటొరుండు కాఁడు వినుండు పరశబ్దం బుత్కృష్టపదంబు కావునఁ బరమేశ్వరునందు వర్తించుఁ గాని తక్కిన హరి విరించి ప్రముఖనిఖిలబర్హిర్ముఖుల యందు వర్తనంబు గాదు వేదశాస్త్రార్థవాదంబులు దామోదరాది త్రిపతంబుల నెల్ల జీవాత్మలుగా వక్కాణించుఁగావున ననస్థసామాన్యుండవు కాకుండ బ్రహ్మం బందుఁజరించువారు మాయామానాదు లిట్లులు వెండియు ఖండశశిమండనుఁ డనునా ప్రవాక్యఘంబులు 'బహోధిపతి బ్రహ్మణోఽధిపతిః' అన వినియును బ్రహ్మచ్యుతాదులం బరదైవంబులుగా సంభావించు మీయం దనిందితంబైన బ్రాహ్మ్యంబు పొందువడదు రుద్రముద్రాభిముద్రితులరైన జాతిశూద్రత్వంబును శైవనిర్మోక్షం బెనసియు శశిరుద్రుల నొల్లని ప్రల్లదుల మిమ్మెట్లు ముట్టవచ్చు? మీతో నేజాతి మాటలాడఁ గూడు? మృడునిటదృష్టుల మీరు నెన్నిచోట్ల బెట్టువట్టి గట్టు పెట్టుకొని నట్టువెట్టకయోగా దనం గలిగితిరేని నొంచుఁడీ యని యనిర్వాచ్యంబుగాఁ బలికిన విప్రు లిట్లనిరి॥ 43

ఉ॥ అక్కట యెట్లు మమ్ము శునకాలికిఁ దక్కువఁజేసి యీసభ
బక్కసఁ బల్కె తప్పులకు పంతము నొక్కటిగాఁగ వేదమం
దెక్కడనైన యోర్పతిసమేతముగాఁ జదివింతుఁగాక మీ
కుక్కలచేత నాడి కదకుం జనరాదు సుమయ్య భక్తుఁడా॥ 44

ఆ॥ దాస్త్రియమునకు దాసిని చిలిపించి
నీకుఁ జెప్పుటెల్ల మాకు నిపుడు
పరగ ముల్లు దీసి పద రడఁచినవిధం
బయ్యె నీదుపలుకు లాలకింక॥ 45

క॥ అని పల్కఁ గల్లిదేవుఁడు
వినిపల్కుచు విప్రులారవినుఁడాగమముల్
ఘనభక్తులిండ్ల కుక్కలు
కును రోఁకటిపాటయట్లు కుంభిని ననుచున్॥ 46

సీ॥ తమయింట వేదపితామహ యనుకుక్క జిట్టవిడుచుఁ బిలి చిట్టులనుచు
నుచ్చచ్చి రేశంకరోచ్ఛిష్టమయభోగేయుచ్చచ్చి రేప్రణవోపయోగె
యుచ్చచ్చి రేయాగమోత్కృష్టసంచారముచ్చచ్చి రేమహాంహోవిదూర
యుచ్చచ్చి రేవేదసచ్చరిత్రసహితయుచ్చచ్చి రేజనుర్యోగరహిత॥

తే॥ యని యెలుం గిచ్చు మాత్రలోననె కదంగి
వచ్చి శునకంబు తనపాదవనజమునకు
మ్రొక్కుటయు దానిఁ గరుణాసముదితవారి
నోలలార్చుకఁ బలికె విప్రాళి వినఁగ॥ 48

మ॥ ఏవేదం బయినన్ స్వరత్రితయభూయిష్ఠంబుగా నెత్తుమా
యీవిప్రావళిమ్రోల నన్న విని యో యింతే కదా! యట్లువే
గావింతున్ వినుఁ డంచు దంభశునకాకారుండు రుద్రుండునే
తా వేద్కాంగమలాసనస్థుఁ డయి హృత్పద్మంబుర న్నిల్వఁగన్॥ 49

సీ॥ ఆదికుండలిశక్తి నాకుంచనముఁ జేసి సూర్యచంద్రుల వెలిసుడియనీక
నాసాగ్రమున దృష్టినాటినిల్పఁగఁ జేసి మేరుశృంగారంబు మెట్టునిల్పి
జీవుని బ్రహ్మరంధ్రమునఁ జిక్కఁ జొక్కఁగఁ జేసి భిన్నభావంబుల బిలుకుమార్గఁ
దానును దానయై తన్మయావస్థఁ దై యానందబాష్పాంచితాత్ముఁ డగుచు॥

తే॥ మృదులమధురస్వరంబులఁ జెదరకుండఁ
ద్ర్యక్షరము నాదబిందుకళాత్మకంబు
నౌ నలంకారసంస్కార మాచరింప
నంతలోనన యావిప్రు లంత నంత॥ 51

క॥ కృతదండనమస్కృతులై
స్తుతియింపుచు నుండ ఋగ్యజుస్సామముఖ్యసతు
శ్రుతితతి ప్రాతి పదక్రమ
గతుల ననుష్ఠించెఁ గరుణకౌతుక మెసఁగన్॥ 52

తే॥ అప్పు డాకల్లిదేవయ్య యతిమునమునఁ
దగును దగు నీకు వేదపితామహాఖ్య
యనిరి విప్రులు చాలించు వేదపాఠ
మనుడుఁ జాలించి మ్రొక్కెఁ దదంఘ్రులకును॥ 53

క॥ ధరణీశ యిట్లు ధరణీ
సురులయెదుట వేదచయము శునకముచేతం
బరగఁ జదివించి నిజమం
దిరమునకుం జనియెఁ గల్లిదేవయమునియున్॥ 54

సీ॥ అఘవైరిసిద్ధరామయగారిమఠమున ఘోరాళిఁ గలదొక్క కుక్క
దానికి గురువిదిదీనిమహత్త్వ మేమని చెప్పవచ్చునో జనవరేణ్య
యదియును గాక మహాకాళయాఖ్యుండు జంబూరనుందు తత్సమయమునను
సారమేయసుమేయసారమేయము వేదరాశి దానికిని లాలాజలంబు॥ 55

ఆ॥ ఆత్మభర్తవాద మన్యులతోఁ జేయు
నప్పు డుచితసూక్తు లదియ కదిసి
చదివెఁగాన భక్తసదనకుక్కలతోటి
పోటిసేయు టెట్లు మేటిద్విజులు॥ 56

వ॥ వెండియు శివత్తుం డన నొక్కభక్తుండు సకలవేదపురాణశాస్త్రపారీణు
లయినవి ప్రపుంగవు లొక్కొక్కకోటియు ముక్కంటిభక్తునకుం బ్రతి
రా రని యనేక హేతుదృష్టాంతవాక్యంబులం బ్రతిష్ఠించి మించిన నత
నికిం బ్రత్యుత్తరం బిచ్చుతెఱం గచ్చుపడకయున్నఁ జిన్నవోయియుం
బాయనిమచ్చరంబునం బెచ్చుపెఱుగుచు నిట్లనిరి॥ 57

తే॥ చదువుగలవారు తమతమశక్తి నిజము
గల్ల యందురు గల్ల నిక్కం బటందు
రదియు నిక్కంబయేని కోవిదత గాక
దృష్టములుగాని మాటలఁ దెగదు వాదు॥ 58

క॥ అని పలుకు విప్రులంగను
గొని శివచిత్తుండు నియ్యకొనియొకకడఁ బ్రా
సునఁ బెద్దభక్తుచెప్పిడి
ఘనవీరులు దీనియెత్తు గలిగితిరేనిన్॥ 59

క॥ అన విని యప్పురివిప్రులు
చని యొకకడ నెక్కుదాని సరిగా లేరై
రన భక్తపాదరక్షల
కెన యనఁగా నెట్లువచ్చు సీభూసురులన్॥ 60

బిబ్బ బాచయ్యగారి కథ

క॥ మనుజేశ మటియు గొబ్బూ
రనుపురమున బిబ్బబాచయాఖ్యుఁడు మనుఁ
ద్ఘనతరచారుచరిత్రము
నను బోఁటులు చెప్పఁబోక నగుబాటరయన్॥ 61

క॥ ఐనను బ్రస్తుత మొదవిన
మానంగారాదు కొంతమాత్రం బైనన్
నానేర్చినట్లు చెప్పెద
భూనాయక సావధానబుద్ధిన్ వినుమా॥ 62

క॥ జంగమహాప్రసాదమ
యంగముప్రాణంబుః దనకునైయ్యేప్రొద్దున్
లింగవిలీనమనస్కృత
సంగదఁ జను నగ్రహారమం దధికుండై॥ 63

క॥ అల్పమనుష్యులకై విధి
కల్పితవర్ణాశ్రమాదిగతిఁ బాసి త్రయీ
జల్పితభక్తిస్థితిసం
కల్పవికల్పములఁ బాసి కడుఁగడు నిష్ఠన్॥ 64

క॥ ఆమడ రెండామడ మూఁ
డామడ పదియామడందు నైనను భక్త
గ్రామణ్యర్చాకృత్యము
లేమేఁ గలిగినను విని మహీయఃప్రీతిన్॥ 65

చ॥ అవిరళభక్తి భస్మము నిజాంగములం గలయంగఁ బూసి క
ర్ణవివరవక్షకంధరశిరఃకర బాహుముఖస్థలంబులన్
శివపదభక్తపుంగవుల చెప్పులబిల్లలు దాల్చి బందిపైఁ
బవదపుదాల్పదిల్పుచు బచ్చెనగాదెయుఁ బొట్టె యందులన్॥ 66

క॥ గొడుగులునుసందిముద్రలు
పడగలుగలయంగ నిలిపిబలిమికలిమి నా
మ్రుదుఁదెక్కెండునందీశ్వరు
దరఁబఱపఁగవచ్చెననఁగఁదగుకోడెలకున్॥ 67

సీ॥ ఘంటలు మువ్వలు ఘల్లుఘల్లని మ్రోయఁ
గంధరాంతరమునఁ గలయఁ గట్టి
యంఘ్రుల నందియ లందఁగఁ బెట్టిన
పదరము ల్క్రొమ్ముల సదవరించి
చిఱుతగజ్జియలపే రఱుతఁ దాలిచికొనఁ
గొమ్ముల నపరంజి కుప్పె లునిచి
రుద్రాక్షమాలికారూపితసౌవర్ణ
పటముల్ నొసళను బదిలపఱిచి॥ 68

తే॥ యుగ్రవాహనవినిమయయోగ్యమైన
యట్టి కుఱ్ఱలగమి బండి గట్టి బండి
మ్రోలఁ జాంగుభళార్భటుల్ మ్రోయఁజేసి
యాటపాటలు సొగయింప నచటి కరిగి॥ 69

చ॥ హరచరణాబ్జరేణువు నిజాలక మంటఁగ మ్రొక్కి తత్పదాం
బురుహజలామృతంబు మదిఁ బొంగుచుఁ గుత్తుకబంటి గ్రోలి త
త్పరవశచిత్తవృత్తి వరతాత్త్విక శ్రీగురుతుల్యజంగమో
త్కరపరిభక్తశేతిగత కౌతుకజాతముభూతలింపఁడన్॥ 70

తే॥ శుద్ధసిద్ధప్రసిద్ధసమిద్ధసుప్ర
సాదసంఘంబుఁ గాంచి యాహ్లాద మొదవ
త్రివిధలింగప్రసాదనతిస్తవాప్త!
త్రిమలసంహార 'నతి రస్తు తే' యటంచు॥ 71

క॥ ఒలికిన డించిన యుంచిన
సలలితనుతజంగప్రసాదాన్నము గం
పలముంచిముంచి బండిం
గొలఁదికిమీఱంగఁబోసి కుతుకముతోడన్॥ 72

ఉ॥ ఎప్పటి వాద్యఘోషములు నెప్పటి నేమిరవంబులుఁ యుగాం
తాపతిఘోషభీషణములై చెలరేఁగఁగ వందిబృందముల్
ఒప్పఁగ నప్పటికప్పటికి హోయనఁ బాయని వేడ్క వెల్లిలోఁ
దెప్పలఁదేలి కొంచుఁ జనుఁ దీవ్రత గొబ్బుని కప్పురంబునన్॥ 73

వ॥ అట్లు దెచ్చిన ప్రసాదంబు సంబరంబునందు ముప్పొద్దు నుపయోగించు
కింపచులైన మహీనిలింపులు తమతలంపులం దమ్ముల సుమ్మలికంబుల
ముమ్మరంబు బుడిబుళ్ళలోవు సమయంబున॥ 74

క॥ అయ్యూరి పెద్దభక్తుని
గయ్యముస మహోత్సవంబు కరపుటనటబా
చయ్యరతి నెప్పటట్టులఁ
జయ్యననచ్చటికి నేఁగి సంభ్రమయుతుఁడై॥ 75

క॥ చరళింగ మంగళశ్రీ
చరణసరోరుహ పరాగసంవాసితబా
సురమస్తకస్థలుండై
సరసం బగుతద్గణప్రసాదం బెల్లన్॥ 76

ఆ॥ అవనిఁ బడఁగనీక యలవరించియ ముంచి
బండిలోముసువని నిండఁబోసి
ముందటట్ల బండిముందట బిట్టుబా
చయ్యె నటస మీఱనరుగుదేర॥ 77

క॥ గొడుగులు గొడుగుల సందడి
పడగలుపడగలును మిగులఁ బలుమాఱు [illegible]
మెఁడిపడ మంగళవాద్యము
లుడుమార్గము బోరుమనుచునుండఁగ నపుడున్॥ 78

క॥ పాయకయెడనెచఁ జాగుభ
కాయసురావములు తాళలలితధ్వనులుఁ
హేయనురవమునుసట్టుల
ఘోయను శబ్దములు వార్థిక్రియ బ్రమోయంగన్॥ 79

క॥ బొబ్బలునార్పులు చెలఁగగ
నుబ్బులుగొబ్బూరినడుమ నుత్సవములతో
గబ్బియగుబిబ్బి బాచయ
నిబ్బరముననేఁగఁ గాంచినీచులు విప్రుల్॥ 80

చ॥ వినుఁ డిల వీరిదుర్జనత పీనులు చిల్లులు వోవ నేఁడు గ
న్గొనఁబడియెఁ బళీ యనుచు గుంపులు గట్టిసభూసురాలి యా
ఘనయశుఁ జేరఁబోయి మును కందుమొవిందుమొ యిట్టినిష్ఠ నీ
యనువు దలంపఁ జిత్రమగునట్టుల నున్నది నిల్వుఁ దంతటన్॥ 81

ఉ॥ పెండిలి సేయఁబోయెదరొ పెక్కు తెఱంగుల బల్లెటూళ్ళపై
దండులు వత్తురొ జనులు తల్లడమందఁగ; నిందుమౌళిభ
క్తుం డొగిఁ జచ్చెనో మొఱలు కూఁతలు బొబ్బలి మబ్బఁజేతురో
బండనమా? యిదేమగును? బ్రల్లదవృత్తియ కాక యంతాయున్॥ 82

వ॥ అట్లునుంగాక గొంగనిం బొడిచినంగని బ్రాలం దిగిచినవారి తెఱంగునం బొంగినింగి నెలుంగులు చెలంగఁగూఁతలు సేయబనియేమి? విచ్చల విడిమీరమిమ్ము మెచ్చుకొనుచుం బెచ్చుపెఱిగి విఱుఁగఁబడుచు గొడు గులుంబడగలుందడఁబడం బుడమిపడ వడవడంకం గడంకనడ తేరం గాఁణం బేమి? చరమచక్రవర్తిచండంబున నిందుధరమందిరంబున కందఱుంగనుంగొనఁజనఁగలవారమో! దిక్కుమాలినభంగి మాయగ్రగ హారంబు చొచ్చివచ్చుటకు మీకుఁజనవిచ్చినవారెవ్వరు? కులభ్రష్టుల యెంగిళ్ళును గులహీనులయెంగిళ్లును గలయంగఁ దేల్చిబండిపైనిండఁ బోసి పట్టుపుట్టంబు పైఁజుట్టి వట్టిగు ట్టిడికొనియెదరుగాక ముట్టంబెట్టి చూచిన నందొక్క విశేషంబైనం జూప నోపుదురె! విద్దెలాడి పెద్దతీ కంబు పోనాడికొనక యూరక మాయూరువెడలుం డన విని॥

క॥ బాకారు లుఱపనేటికి?
మీఁకొలదియెమ్ముమ్మనిట్లు మీఱిపలుకఁగా
శ్రీకంఠభక్తతతికిని
మీకుఁ జమ్మున్నెన్నిచాళ్ళు మేర దలంపన్॥ 84

క॥ నోరికిఁ దగినకడిఁ గొసరు
వీరులరై కండ్లగ్రుడ్లు వెలికుఱకరొకో
మీరెక్కడ? మేమెక్కడ?
కారణమొగి మీకుమాకుఁగలదే? తలఁపన్॥ 85

క॥ జంగమవరుల ప్రసాదం
బెంగిలి యని పల్కు ద్రుళ్ళ నేటికి? నకటా
జంగమదూషణగలవా
రిం గాలుఁడు నరకవహ్ని ద్రేల్చుట వినరే! 86

క॥ ఆటమీఁదిచేటు దప్పదు
నిటవచ్చెడిచావు దప్ప దెఱుఁగరు మీర
క్కటభక్తభక్తశేషము
స్ఫుటముగ గనుతింపరాయెఁ జూడఁగవశమే? 86

తే॥ అశివభక్తుల కది పరమామృతంబు
భక్తిహీనులకును నది ప్రళయవహ్ని
వలదు కార్చిచ్చులోపల ప్రాలి యాలిఁ
బోలియు మిడుతలగతి కాక నిలువఁగలరె? 88

ఉ॥ గడుసుగఁ బల్కు టల్లఁ గొఱగాదని ప్రీతిఁగాను దీని నె
క్కడమయు మాకుఁ గల్గటులఁ గాదని విప్రవరుమ్ము జంపె నె
క్కుడుగనెమత్ప్రభావమని కొంకక పల్కెడు వాచవాచ్యుతో
నుడుగక పల్కె నాద్విజగణం బపు డిప్పల ముచ్చరింపఁగన్॥ 89

క॥ యెంగిలిపులియొభుజంగమొ
శృంగియొయబ్బాచిగొంగ చేసెపరను
ఎంగిలివిప్రులుదలపం
పంగలవారనుచుఁ దెగువఁబల్కిరిదమలోఁ॥ 90

సీ॥ భట్టులపిన్న! యప్పనగారి మంచన!
చట్టన! పెద్దదిశస్తుకూచి!
దుష్టదామోదర! ధూర్తులభాస్కర!
శిష్టులబలభద్ర! చిమ్మ రేత!
దర్భలు కట్టెలు తడిదోవతులు గడఁ
బెట్టుఁడు పట్టుఁడు బెగడ కెల్ల
పలుపులు దెగఁగొట్టుఁ డిలఁ గూల ముట్టుండు
మొగములు పగులంగ మోఁదు డుర్విఁ 91

తే॥ బడఁగ మొత్తుఁడు త్రుంపుఁడు బడి పోవ
కుండ నిలుపుఁడు లెండు చూతండు కాని
యనుచు సందడిపడు బాదబాధములను
గాంచి మణి బిబ్బ బాచయ్య కనలిపలికె॥ 92

సీ॥ ఉడుగుఁడీ యేటికి నుత్తలపడ మీకుఁ
జూడ వేడుకయేనిఁ జూడుఁ డనుచుఁ
దోలుతోలుం దని ద్విజన్ముల వదలించి ప్ర
సాదంబు మీఁది వస్త్రంబు నూకి
కరముల నంజలి గదియించి యెత్తిన
మాత్రలో దేదివ్యమాన మగుచుఁ
గెంజాయలను మించి కేరలింపుచును సం
ధ్యారాగసంపత్తి నగుచు మెఱుఁగుఁ॥ 93

తే॥ దీఁగెవెలుఁగులకునుదరితీవుఁజూపు
నిప్పుకలయొప్పులతో నెటునిలు నేయ
జాలి కిలిశిఖావళినేలియాగ్ర
సౌధ మొప్పె లయుజ్వలజ్వాలుములీల॥ 94

క॥ కాకోలముఁ గన్నసురా
నీకంబులజాడ నోడి నిర్వేణత నా
లోకింపుచున్న భూసుర
లోకముపైఁ జల్లె నెల్లలోకులుచూడన్॥ 95

ఉ॥ చల్లినమాత్రఁ దత్పరమపంజములింగవిశేషభక్త మా
కల్లరిప్రవర్ణమునికాయ్యము కాయము చేర రంసటి
ద్భల్లసముల్ల సద్విశిఖపావకిలలు మంట లేచి ము
వ్వల్లెలు చీల్చునట్టిక్రియ భగ్గున గాల్చె నిమేషమాత్రలోన్॥ 96

క॥ అప్పుడు పీడినకచ్చులు
దప్పంగా దోఁపికొనుచుఁ దల ముడిచికొనం
జొప్పడక పాఱిదూరపుఁ
దిప్పలపై నిలిచి రవనిదేవత లెల్లన్॥ 97

వ॥ నిలిచి నిలయంబులు నిక్కినిక్కి నిరీక్షించి నిట్టూర్పులు దట్టంబుగా
నిగిడించి కించిదాకుంచితముఖపంకజులై తమలోనం దా రిట్లని శిఖర
ఘోషంబుల భాషించిరి॥ 98

సీ॥ శ్రీధరభట్టిల్లు చిచ్చు పుచ్చుముడించె
మాధవప్పనయిల్లు మంటఁగలసె
గ్రుడ్డిగోవిందుని గుడిసె కమలిపోయె
దొడ్డభాస్కరునిల్లు తొలుత మండెఁ
గొమ్మనగడెశాస్త్రి కొంప బూడిదఁ జెక్కె
బొమ్మనభట్టిల్లు బుగ్గిగలసె
వామనప్పన యిల్లు వాసములే చిక్కె
సోమయాజులయిండ్లు సొంపు దఱిఁగ॥ 99

తే॥ ద్రేవు లప్పనయిల్లు ధరిత్రిఁ గలిపెఁ
ద్రిపుట నాదిత్యకూచి మందిరము వొలిచె
మాచ్చతాడన గేహంబు మాయమయ్యెఁ
బచ్చబచ్చలికేశవు పాక కాలె॥ 100

ఉ॥ వాసవుభట్టునింటఁ బరివర్ధన మొందిన వహ్ని మాన కా
వాసమువాసముల్ మొనసి వాయువశంబున వచ్చివచ్చి స
న్న్యాసుల వామనాఖ్యనిలయంబునుఁ బొందఁ జేసి త
ద్వాసితమంటస్థలము భస్మము చేసెను విస్మయంబుగన్॥ 101

క॥ అశనమువారి గృహంబులు
కుశదర్భలవన్న యొజ్జకొంపయును ధరా
దశఁ బొందఁజేసె ననలము
వశమే వర్ణింప నెట్టివారలకైనన్॥ 102

క॥ ఈడాదసనఁగనేటికి
బాడబవర్గంబువాడ భస్మం బైసఁ
గోడలు చిక్కెను దూషకు
లేదేరం గలరెభక్తు లిచ్చం గినియన్॥ 103

క॥ అనిభక్తులు ప్రళయానల
ఘనకీలలుగాంచి యాఱుగణములపగిదిఁ
పుసమునసనలయుచు సింహ
ధ్వనులొనర్పంజేసి రపుడుతద్ద్విజులెల్లన్॥ 104

చ॥ ఇలు వెడలంగలేక తమయిండులలోన చన్పువారు ని
ల్వెలలియుఁ బొఱలేక నడువీథిని జచ్చెడువారు నగ్నియొ
దలలకు డాయఁగన్మిగులఁ దల్లడమందుచు గుఱ్ఱు చొచ్చువా
రకు బలుగడ్డముల్ గమర గ్రక్కునఁ బావులు చొచ్చువారలున్॥

క॥ చేలములు గాలిశివభ
క్తాలిమెలఁగఁజొచ్చువారు నట్లవయవముల్
గాలకయమున్న శివభ
క్తాలయముల పంచఁబొంచియలరెడివారున్॥ 106

క॥ తనువులు దఱికొనికాలం
జనిభక్తుల శరణుఁజొచ్చి జరిగెడివారున్
మునుమునుపటిబ్బ బాచయ
వెనుకదెసన్నిలిచి శరణువేఁడెడివారున్॥ 107

క॥ చిచ్చున వెడవెడవెచ్చుచుఁ
జచ్చియు నట్బంగి సగముచావకయావి
ర్భోచ్చయము భక్తతతితో
మచ్చరమిచ్చలఁద్యజించి మంజులనుతులై॥ 108

సీ॥ పప్పుకొమ్మనటట్లు బొవ్వన ప్రేదియుఁ ఉప్పకంటాదెన దొప్ప పెద్ది
మంగళాసన గడియంగ పిన్ననయును జెప్పసకూచియు సింగరాజు
అబ్బనమంచియు గబ్బుమైలారుండు దబ్బరాదిత్యుండు సబ్బనయును
బొద్దురాఘవుఁడును గద్దము పెద్దియు నద్దగారాదె సదొద్దకూచి 109

ఆ॥ వీర లాదియగుచు వెలసినగొబ్బూరి
ద్విజులు భక్తజనులె దిక్కు మాకు
ననుచు దీను లగుచు సమరస బ్రహ్మణ్య
వచను లగుచు భక్తవరులఁ జూచి॥ 110

క॥ దిక్కులకు నోళ్ళు దెఱచుచు
నక్కటకట పలుఁగావుమంచునువగతో
వెక్కుచు నేడ్చుచు స్రుక్కుచు
మ్రొక్కుచునిట్లనిరి రొదలురోదసినిండన్॥ 111

క॥ దీనుల నపగతసమ్య
జ్ఞానుల దుర్జనుల నధికజాడ్యుల శ్రేయో
హీనులన సత్యులదురభి
మానులనపరాధయుతులమముఁ గావఁగదే॥ 212

క॥ శిష్టసమష్టి విదూర
భ్రష్టులఁ గష్టులను సుగతిబాహ్యులఁ గోపా
విష్టుల నష్టవివేకుల
దుష్టాత్ముల మమ్ముఁ గావు దురితవిదూరా॥ 113

తే॥ ఊరు జనమేజయక్షితిపోత్తముండు
నాఁడు ధారవోయుట కల్లనేఁడు నీవు
కరుణ మా కగ్రహారంబు గాఁగ నొసఁగఁ
బరగువారము మీబ్రహ్మపురుల మనుచు॥ 114

తే॥ అనుచు నావిప్రజనులు సాష్టాంగవినతు
లర్థిఁ గావించి లేవక యట్ల యున్నఁ
జూచి లేలెం డనుచు బిబ్బబాచశౌరి
యాప్రసాదంబు కంజలి యాచరించె॥ 115

తే॥ సుప్రసన్నాత్ముఁడై యటఁ జూడఁ దదవ
కాప్రసాదాగ్ని గ్రక్కున నాఱితొంటి
యట్లయై వచ్చి బిబ్బబాచయ్యగారి
హస్తములయందు నిలిచెఁ బ్రశస్తలీల॥ 116

క॥ అపాటుల నిలయంబులు
చూపట్టెం దొంటియట్ల చూడరె విప్రుల్
భూపాలకయిది మొన్నటి
వ్యాపారం బేండ్లుపూండ్లునగవలదుసుమీ॥ 117

ఉ॥ మాలఁడు మాల గాఁడు పురమర్దనుఁ గొల్చిన మాల రెంటికిన్
మాలఁడు పెంపు మాలఁ దఘమర్దనుఁ గొల్వని విప్రులైనఁ బెం-
మాలలు భక్తి మాలఁ దనుమాలల యిద్దఱఁ దాటిమాలలుం
మాలలు మాలలుం బవిసు మాలిన మాలలు పచ్చిమాలలుం॥ 118

క॥ మాదరచెన్నయ పొత్తునఁ
జేదియ్యకయంబకళము శివుఁడుగొనఁడె యీ
భూదేవాధము బోధల
మాదేవుని కటులఁజన్నె మాల లనంగన్॥ 119

క॥ భూదయిత మఱియు వినుభువి
మాదర దూదయ్యయనఁగ మహివెలయుఁ దచి
యోదారచరిత మెట్లన
భూదేవుం డొకఁడు కుష్ఠభూయిష్ఠుండై॥ 120

క॥ పరగుచు నొకదినమున న
ర్ధరాత్రమునఁ బశుపువెనుకఁ దాఁ జను నది మా
తరదూద విభునిగేహము
చొరఁబాఱుడు నతఁడు దాని చొప్పునఁ జనుచో॥ 121

ఆ॥ అమ్మహాత్ముఁ దర్థి నాడిన జలకము
రొంపి తొడలు మునుఁగఁ ద్రొక్కి వెడలి
యావుఁ ద్రిప్పికొని నిజావాసమున కేఁగి
యడుసు గడిగికొనఁగ నాక్షణంబ॥ 122

ఉ॥ కుష్ఠ వడంగి పాదములు కోమలకాంతి వహింప నాద్విజ
శ్రేష్ఠుఁడు విస్మయిల్లి కడు శీఘ్రమునం జని తద్దిశాంతనే
దిష్ఠవరిష్ఠబంధమునఁ దేలు పురాతనమానవప్రభా
ధిష్ఠితుఁడై ముదంబునఁ దదీయపదద్వితయాంకెకంబునన్॥ 123

క॥ తనమేను గెడపనతఁడుఁ
ఘనకృపఁగనఁజనియె దానిఁగని మనపినయ
ప్పనమాదరదూడయయ్యా
డిఁజలములుఁ గ్రుంకఁ గుష్ఠుడి గెపూర్వమునన్॥ 124

క॥ ఆవిత్న్యనకు మనోహర
పాదాంబువుస్స్పృష్టిఁ గుష్ఠు వాసె ననఁగా
మేదినివింటిమిగంటిమి
మాదరదూడయ్యమహిమమహనీయముగన్॥ 125

క॥ అని జనులు వినుతి సేయఁగ
వినిచని తద్వాపిఁ గ్రుంకివిగతామయులై
మనిరని యేన్నూర్వ్వరభూ
దనుజారుల మఱియు వినరె ధరణీనాథా॥ 126

తే॥ పృథ్వీలోపల బానసభీమనాఖ్యఁ
దంగములుబెద్ద విప్రుల కంగకంబు
లిచ్చు ననుమాట వినరాకో మచ్చరంపుఁ
గర్మ చండాలు లైరి యీకర్మభూమి॥ 127

సీ॥ సామవేదులు నాగఁ బరగు విప్రోత్తముం
డాకాశపథమున నరుగునపుడు
శ్వపచయ్య నా నొప్పు శంభుభక్తుఁ డొకండు
విపినమధ్యంబున విధియుతముగ
శంభునైవేద్యంబు సద్భక్తిఁ జేయుచు
వినుపీఠిఁ జను సామవేదిఁ గాంచి
తద్దుష్టదృష్టులు దాని సంధిలకుండఁ
జెప్పిన నైవేద్య మొప్ప మాయ॥ 128

తే॥ నది గనుంగొని కలుషించి యాద్విజుండు
శ్వపచుఁ డఁట యట మాంసంబు వండినదిఁయు
మమ్ముఁ బొడఁగని చెప్పిన మాటుఁజేసె
నిట్టి కపటాత్మకుం డసనేఁ యింతండు॥ 129

క॥ అనితలఁచునంత మాత్రన
తనమాంత్రికశక్తి యుడిగి తడిదోవతిఁ దా
వినువీథినిలువకిలఁదొ
వ్పనఁబడఁగాఁగాంచిమిగులనాశ్చర్యముతోఁ॥ 130

సీ॥ సామవేదియువచ్చి శ్వపచయ్యగారి శ్రీచరణాంబుజములకు శరణార్చి
శిష్యుఁడై వారిచేసిన దీక్ష వడసి తత్పరమప్రసాదప్రభావమునను
నర్థితోముప్పదియాఱుశ్వవారలఁగొనిపోవఁదేయాశుకొల్పునడును
నాఁడులేనిదినేఁడు నావిర్భవించునె హరభక్తిగతివిను మవనినాథ॥

తే॥ శ్వపచుఁడేనియు శివభక్తిసహితుఁడైన
బ్రాహ్మణోత్తముఁ; డీశ్వరోపాస్తిలేని
సద్విజుండైన శ్వపచుని సాటిరాఁడు
చర్చ సేయంగ నిదిశాస్త్రసమ్మతంబు॥ 132

వ॥ మఱియును॥ 133

ఉద్భటారాధ్యుని కథ

క॥ ఉద్భటదేవుం డనఁగ స
ముద్భవదూరుండు గౌరనోద్భాసిచుఁ డు
ద్యద్భూతదయోదయుఁ ద
త్యద్భుతమయుఁ డతనిమహిమ మవనిప వినుమా॥

క॥ బల్లకియనుపురమునకును
వల్లభుఁ డగుభోజమనుజవల్లభు శివదీ
క్షోల్లాసితుఁ జేసియుఁద
దాల్లభ్యమువలన నందవసియించుఁ దగన్॥ 135

క॥ ఆదేశంబునఁ గల పర
వాదుల వేదాగమాదివాదంబులఁ టో
నూఁదుచు మేదినిసకలజ
నాదృతుఁడై యుండుచుండు నవసరమందున్॥ 136

క॥ బాణిసబొమ్మవయనుసతి
క్షోణీశ్వర యుబుసుపోకకుంబాడునువి
న్నాణ మగుదానములకుం
గాణబుదలలూఁపనిర్వికారాకృతియై॥ 137

క॥ ఆపొలఁతిపూర్వభవమున
నేపుణ్యముచేసియిట్టు లిలఁబుట్టెనొ దు
ర్వ్యాపార మెఱుఁగదెన్నఁడు
శ్రీపతిసాయకునిపాదసేవయదక్కన్॥ 138

ఉ॥ భస్మము నక్షమాలికలు పాయఁగనీయదు మేనులోన శం
భుస్మరణంబునం దెరలిపోవఁగనీయదు చిత్తవృత్తి దో
షస్మ యముఖ్యదుర్గుణవశంవదతం జననీయదట్టిమం
దస్మితవక్త్రి యుద్భటుని దత్పురవీథినిఁ గాంచె వేడుకన్॥ 139

క॥ పరమేశభక్తిరతి య
య్యురుపురకును సరియకాఁగ నీహితగోష్ఠిం
బరవశ లగుచుఁ బరస్పర
విరహాసహచిత్తవృత్తి విహరింపంగన్॥ 140

ఉ॥ వారలవృత్తిఁ గాంచి పరవాదులు హీన నొకర్తుఁ గూడి సం
సారము సేయుచు న్మఱచె సంధ్యఁ జపంబులఁ దా ద్విజన్ముఁడే?
యయ్యారెకిఁ దాఁప పెద్ద మన మూరకయున్నట్టి బమోది భూ
దారునిఁ గాంచి తేటపడఁ దత్సకలంబును జెప్పి రీసునన్॥ 141

చ॥ చని పతి కేలుఁదామరలు పీనులఁ జేర్చి నమస్కృవాయి యి
ట్లనుఁ జనుసే? మహాత్ముఁ డతఁ డారమజీవుటె తొంటిమేఁ ష
సినఘనషణ్మ మెట్టిదియొ శ్రీగురుసన్నిధి శైవధర్మముల్
వినఁ గలిగెఁగా వివేకరతి పీనులపాపము విచ్చి పొఱఁగన్॥ 142

తే॥ వారి నారీతి వారించి వసుమతీశుఁ
డాత్మగురువుల నెప్పటియట్ల పూజ
సేయుచుండంగ నంతట శివుఁడు దెస్సు
గలిపికొన నుద్భటుండు నైక్యంబు నొందె॥ 143

సీ॥ భోజుండునప్పురిభూసురులాయయ్యెకగ్ని సత్క్రియ సేయునవసరము
నాపొంతవట భూరుహము పంతచక్కటున్గాచుకొనున్న పిశాచులందు
నొక్కటాహారార్థ మెక్కడేనియునేఁగ నదిపక్కనేష్టుబు నెషణంబు
శవధూమసంస్పృష్టి శివలోకమును నేఁగునంత నాహారార్థ మటఁగన్ద్రి॥

తే॥ భూత మేతెంచి వటమహీజాతమందు
నుండు భూతాశిఁ గానక యున్సు రసుచు
నేలఁ బడి యేడ్చె నేలయు నింగి యద్రువ 145
సమ్మహాక్రందనము విని యవనివిభుఁడు॥

క॥ పటుభటసహితుండై యా
వటవిటపినికటమునకును వచ్చి నిలిచి యు
త్కటగతినేడ్చిన యోజన
మెటకేఁగెనుదానియేడు పెట్టు లుడిగెనో॥ 146

చ॥ అన విని యప్డు భూతము నరాధిపుతో నను రాజ యీవటం
బున నలుమూఁడు వేలు సమము ల్వసియించితి ముద్భటార్యుఁ డే
దినమునఁ జెల్లునో తమకు దివ్యపదంబును నెన్నఁ డబ్బునో
యనుచును నిన్న నే నొకఁడ నాఁకటిచిచ్చున వ్రచ్చి వేఁగుచున్॥

మహాస్రగ్ధర॥ నిలుపోపక్ యెందేనియుఁ జని పిదపన్నేఁడునే వచ్చుమాత్రం
గళితత్వద్దేశికేంద్రాంగజపరిమళ సద్గంధధూమప్రవేశ క్రీక్
దలితాఘధ్వాంతతం జింత లుడిగియొకనేఁ దక్క నేణ్బుబుభూతం
బులకుక్ గైలాసవాసంబు గలిగెఁ దనకుక్ బోక లేదయ్యెఁ దంద్రీ।

సీ॥ దరఁగూటి పేదకూ డప్పిన విధమయ్యెఁ గడనీనఁగాచి కుక్కలకునిచ్చి
నట్టితెఱంగయ్యె నారంగఁబండించి యరపడిగ్గినయనువయ్యె మఱియు
నిండఁబిదికికుండ నేల వైచినవానిజాఁ డయ్యె రాత్రి నల్లాలు తినికి
చావుబిడ్డనుగన్నసంత నాకయ్యెనో యవనీశతిలక యీయవనిమీఁద॥

తే॥ నెట్లు ధరియింతు నేద్వక యేట్టులుందు
నింతకాలము నుండుట యిట్టులయ్యె
నేమి సేయుదుఁ దోడివారెల్ల శివునిఁ
జేరఁబోయిరినాకిట్లుచివుక వలసె॥ 150

క॥ నరనాథ నీవు నాకొక
పురుషార్థము సేయు మేను బోయెదఁబురఘ
స్మరుపాలికిఁ గాష్ఠంబులు
దఱికొల్పుము గౌరవాస్థిదట్టముమీఁదన్॥ 151

క॥ అపొగవెంబడి సురగిరి
చావు సమీపమున కేను జనఁగల నృప హృ
త్తాపము పాయఁగ వ్రేళ్ళకుఁ
బాపివటముఁ బెఱికికొనుచుఁ బ్రాఁకెదనభమున్॥ 152

చ॥ అన విని భోజరాజు మహితాంబరచంపకఖండ చాంపకముల్
తనగురుశల్యముల్ పొదివి దగ్గముగా శిఖఁ గూర్చి మట్టిఁ ద్రొఁ
కెను దనవారుఁ దాను; లొగ ద్రేవలు ముంచుక పాఱె ద్రేళ్ళతో
దన పెకలించుకొన్చును దటాలున; భూతము భూతనాథునిన్॥ 153

ఉ॥ చేరి భజించుచుండ నృపసింహము పుత్రకళత్ర పూర్తిగా
భూరుహశాఖలం దవిలి పోయి మహేశ్వరుఁ గాంచి మొక్కె నప
త్సారకృపన్ గణేశపదసంగతిఁ గైకొనె నుద్భటయ్యవి
స్తారమహత్త్వముం విననె పాండుజనావళివీత భూభుజా॥ 154

డోహర కక్కయ్య కథ

క॥ నిక్కముమఱియును డోహర
కక్కయయనవెలయుకాలకంధరు భక్తుం
డొక్కఁడుగలఁ డవనీవర
యిక్కపటద్విజుల కాతఁడే వైరిసుమీ॥ 155

క॥ విద్వాంసుఁ డొక్కఁడానగ
రద్వారమునందుఁ దాఁ బురాణము నెతన
సద్విధిఁ బట్టుకచదువుచు
యద్వాతద్వములుపలుకు నిదియెట్లన్నన్॥ 156

సీ॥ విధికపాలముఁ బట్టి విధుమౌళి భిక్షంబు సేసినదనపట్టు చప్పఁగాని
శాతశూలమునవిష్వక్సేనుఁ బొడిచి త్రిహరుని [illegible] చెప్పఁ
దంబుజాక్షుఁడుబలినణఁ చనింగికిఁ [illegible] గాని
యతనికంకాళంబుహరుఁడుది త్రిగఁ [illegible] పట్టుట [illegible]॥

తే॥ కాశి వ్యాసుండు హరిసరి గాదఁ [illegible]
హస్తయుగ మెత్తి నని [illegible]యాడుఁగాని
తద్భుజాస్తంభ మైనట్టి యద్భుతం...
హరునికృత్యంబుగాఁ జెప్పఁ డాద్విజుండు॥ 157

సీ॥ యజ్ఞమయుండు శ్రీహరియనియెడు; వాసిశిరము దెంచిన శివుఁ జెప్పఁ దెపు
నరసింహుఁడై హిరణ్యకశిపుఁడను వానిఁ గాఱించుటయ చెప్పఁ గాని యతని
శరభరూపము దాల్చి హరుఁ డొత్తి చెండివైచిన సుద్ది చెప్పండు జనులు వినఁగ
విసువక సర్వంబు విష్ణుమయంబనుఁ గాని విష్ణుసహస్రకల్పకర్త॥

తే॥ హరుఁ డనండు జగత్తుల కచ్యుతుండు
కర్త యనుఁగాని యతనికిఁ గర్త శంభుఁ
డనఁడు విశ్వాభిధానుం డనంతుఁడ యనుఁ
గాని విశ్వేశ్వరుఁడు కాలకంఠుఁ డనఁడు॥ 160

క॥ హరియ మహామాయునా
హరియ పరమశక్తినుయుఁడు ననుఁగాని రతీ
శ్వరవైరి మాయనునా
పరశక్తికిఁ బురుషుఁ గాఁగఁ బలుకఁడు మతియున్॥ 161

తే॥ హరి హరుం డన నొకఁడ కా నాడుఁ గాని
హరిని హరియింప హరుఁ డయ్యె ననఁ డొకపుడు
పక్షపాతము పలుమారుఁ బలుకుఁ గాని
నిశ్చితార్థము పలుకఁ డానిందకుండు॥ 162

సీ॥ విడువక యీరీతి విధమౌళి నిందించు విప్రు వెల్లఱపులు విని సహింపఁ
జాలక కక్కయ్య చయ్యనఁ గదిసి యా విప్రునిఁ జంపుట విహితబుద్ధి
పుస్తకంబు దహింపఁ బొలియుఁ బాపములని కృతనిశ్చయుండ యికినిసి వానిఁ
గొంకక తన చేతి దొంకెనఁ బొడిచి రాఁ దిగిచి తచ్ఛిర్షంబు దెంచి కడుపు॥

తే॥ చించి తలయందు లోనఁ గీలించి నగుచు
సరిగెః నా విప్రుమై పూవు లగుచు వెలసె
నిది మహీసురు లెఱుఁగరే యెలమి వేయు
జనుల భక్తుల నొండాడ మనుజనాథ॥ 164

తే॥ మఱియు మనుజేశ వినుము కెంబావి యనెడు
పురములోఁ గాఁపురం బుండు భూసురుండు
భోగిదేవయ్య యన శేషభోగిభూష
భక్తపదభక్తిభావనాసక్తుఁ డగుచు॥ 165

మ॥ అతఁ డారీతిని లింగజంగమసపర్యాసక్తి వర్తింపఁగా
శితికంఠుండు తదీయాహార్ద్రతరిమ వీక్షింప న్విచారించి వం
చత బ్రాపించిన లింగమూర్తి మెడపై సంధించి రుద్రాక్షముల్
శితభస్మంబును దాల్చి యంత్యజాగతిం [illegible] నేతేరఁగన్॥ 166

మ॥ కని యాభోగని భక్తితో బహునమస్కారంబు లర్పించి యా
యన యంసంబున మోయుచున్న శవపిష్యంబుఁ వెసం దా ధరిం
చి నిజావాసములోనికిం బిలిచి తచ్ఛ్రీపాదాంభోరుహా
ర్చన వేగం జరిపెం దదీయమశలఃపశ్వాదికొచిత్యముల్॥ 167

క॥ ఆదిసందుగ నాదాంబిక
మదనాంతకుఁడని కనియె మాహేశుఁడై
ప్పెదవిను మిఁకనభిమతమై
న దమ్మమాంసంబుగానిసమలములసుములకీ॥ 168

తే॥ నిన్న దేవరదాసయ్యనిలయమునకుఁ
బెయ్యఁ గొనిపోయి వధించి పెట్టు మనిన
నడిగివచ్చెద దుగ్గళ ననియెఁగాని
యట్లి కాకని వధింపఁదయ్యె నతఁడు॥ 169

ఉ॥ దేహము దూలుచున్నయది దీసితవహ్ని శరీరం[illegible] తన
ద్గేహనికేత సీక్షణము గ్రేపుఁ బడింపఁగ, జసి పెట్టి యు
త్సాహ మొనర్పవయ్య యనఁ జయ్యన నప్పు హసావ యుంచు నం
దేహము మాని యంతనిజభిష్టము దొచ్చియుఁ గిల్పెసంగనన్॥

చ॥ పిలిచినమాత్రలోన విభుబింబముఖాంగిన వచ్చి ముందట
న్నిలిచినఁ జూచి యేమిటికి నివ్వెఱగందెదు? భక్తుఁ డాఁకటన్
మలమల మాడెడున్ మఱచనారగహింగుపలాండుజీర కా
దిలవణసంగతిం బలము తీవ్రమ వండుము నిండువేడుకన్॥ 171

ఉ॥ నా విని తద్వధూమణి మనంబున సందియ ముజ్జగించి నా
నావిధపాకభేదముల నవ్యరుచుల్ దళుకొత్త వండి యా
దైవతసార్వభౌమునకుఁ దత్పరతన్ భుజియింపఁ బెట్టుచో
నావిపులాగ్రహారముమహాజను లందఱు సందడించుచున్॥ 172

క॥ గుండును బడితయుఁ గొని వా
రొండొరుఁ గడవంగఁ బాఱి యుద్ధతిఁ దలుపుల్
రెండును బొడువుఁడు లోనఁ జొ
రుండు గుడుసు వెఱికి వాని రోయుఁడు డాయన్॥ 173

తే॥ వెదకి గోసంగి పోసిక పిఱిచికట్టి
పచ్చిబడితెలు కొని నెత్తి పగులఁగొట్టుఁ
డీపురవరంబు చెడుమ భోగయ్య యున్న
బరువుఁ దన్న విప్రవర్గంబు పలుకఁ దొడఁగె॥ 174

సీ॥ అంత్యజాకృతి నున్న యంతకమూర్తి యం
తర్ధి నొంద గృహాంతరమున నున్న
కెంబావి భోగయ్య కెరలి విప్రులఁ జూచి
యంత్యజుం డంత్యజుం డనుచు నఱవఁ
బాడియె మీయట్టి బ్రాహ్మణులకు భక్త
నిలయము ల్చొరరామి నిజ మసంగ
సంత్యజాలకును భక్తాలయంబులు వోప
వచ్చునే సద్భక్తవరమహత్త్వ॥ 175

తే॥ మెఱుఁగ కిరీతి నిందించి యిద్దనరక
శఖిశిఖాతతిఁ గాలెడి వేఁదు దలఁప
నేర కూరక చెడిపోవు నీచమతుల
దోషకుల మిమ్ముఁ జూడంగ దోష మరయ॥ 176

క॥ మీతోడ మాటలాడిన
మీతనువులు ముట్టుకొనిన మితిలేనియఘ
వ్రాతమగునిండ్లు వృత్తులు
మీతలలంబొడిచికొండు మీదొసఁగొల్లన్॥ 177

క॥ ఏపట్టును జేపట్టరు
చేపట్టిన వదల రెండు శివభక్తులు మీ
ప్రాపులు వారెన్నేమును
వేపోయెదమనుచునూరు వెడలినడుచుచున్॥ 178

ఉ॥ శైవులు సజ్జలింగములు శార్ఙ్గధరాంబుజగర్భముఖ్య దే
వావళిసంప్రతిష్ఠితములై చనులింగములున్ ధునిన్ స్వయం
భూవరలింగమూర్తులును భోగయవెంబడి పోఁబుచుండె నెం
తే వడితోడ భక్తులకు దేవుఁడు బేదియుఁ గాక యుండియున్॥ 179

ఉ॥ తమతమపీఠముల్ వెడలి తల్పులు మూయుఁగ [illegible] లిం
గములును సోమసూత్రముల గ్రంతల దాఁటుచు లింగమూర్తులున్
గ్రమమునఁ బూవురాశులఁ బెకల్చుక పోయెను లింగమూర్తులున్
హిమనగజాత్మజన్ విడిచి యేకత నేఁగెడి లింగమూర్తులున్॥ 180

ఉ॥ తామరతంపరల్ జగదద్భుతగతిం జను లింగమూర్తులున్
ప్రేమముతోడ నాడుచు గభీరగతిన్ జను లింగమూర్తులున్
వేమరు నొండొరుల్ గదియ వేగమ పోఁజను లింగమూర్తులున్
భూమికి నెల్లెడల్ బొదివి బోరన నేఁగెడి లింగమూర్తులున్॥ 181

ఉ॥ భూచరఖేచరంబులయి పొంగుచు నేఁగెడి లింగమూర్తులుఁ
వే చనువేడుకం బవనవేగమునఁ జనులింగమూర్తులుఁ
వే చన లేక యొయ్యన నపేనగతిం జనులింగమూర్తులుఁ
లోచనగమ్యలై ంగికమనోహరపరతభంగి నేగఁగఁన్॥ 182

క॥ భోగివిభూషణ భక్తులు
భోగయ్యయు లింగములును బురి వెల్వడి స్వే
చ్ఛాగతిఁ బేఁసగుచుఁ జనియెఁ
భోగిపురం బిట్లు పాడుపోవుచు నుండన్॥ 183

సీ॥ వెండియు మేదినిమండని కంపించె
వాడె సస్యము లీల వ్రాలెఁ దరులు
పగలు చుక్కలు పుట్టెఁ బాపు లెల్లను బట్టెఁ
దిమిరముల్ హెచ్చె నన్నమును బుచ్చె
వనములు నుద్యానవనములు నీఱయ్యె
మృగపశుపక్షులు మేఁత లుడిగె
నేల గాలఁగఁ నెందు గాలూన రాదయ్యె
గాలియు ధూళియుఁ గలయ నెగసె॥ 184

తే॥ భోగిదేవయ్య వెంట కెంబాగి వెడలి
లింగమూర్తులు పోవ నీలీల నధిక
దారుణోత్పాతములు పుట్టెఁ దివిరి యతనీ
కరుణ వడయక యివి చక్క గావటంచు॥ 185

క॥ వసుధామర్త్యులు మర్త్యులు
వెస గవిభోగయ్యఁగాంచి విశ్రుతయుష్మ
ద్బిసకుసుమములకు సాష్టాంగ
గసహస్రనతుల్ రచించి కరములు తలలన్॥ 186

క॥ నెలకొల్పి శరణు చొచ్చితి
మనఘుకృపాదృష్టి మమ్ము సజ్జాల ఖలులఁ
గలయం గనుఁగొని మాయా
యలజడి మానుపుము జట్టి నయ్యోగి ఘనుఁడున॥ 187

క॥ సీదాసుల దాసులమగు
మాదోసములెన్నియైన మఱవు మనుచుఁ దా
న్మేదినినాడఙ్లగెదపి మ
హాదైన్యముతోడఁబలుక నాభోగయ యుదయమున॥ 188

క॥ సభయులగుచుండు విప్రుల
కభయ మొసఁగి భోగతన్వియాక్షణము మహా
విభవమును దన్నులైంగిక
సభతన్నుంబొదివిరాఁగజనులునుతింపన్॥ 189

క॥ ఆలింగము లన్యోన్యని
జాలయముల నిలిచె సతసి యంచితభక్తి
శ్రీలనసమసదియుం
బాలోకమునందు దృష్టమయి వెలుఁగొందున్॥ 190

సీ॥ పెద్దపీఠంబునఁ జిన్నలింగంబును జెద్దలింగము జిన్న పీఠమునను
భీమలింగంబుపై రామలింగంబును భీమలింగము రామపీఠమునను
స్ఫటికపీఠిక బాణసంగలింగంబును స్ఫటికలింగంబును బాణపీఠి
రజతపీఠిక మహారజతలింగంబును రజతలింగము మహారజతపీఠి॥

తే॥ వేయుపడ సిల్పి భోగయ్యవెంట మరలి
వచ్చి లింగంబు లివియుఁగా వసుమతీశ
సాక్షి గాదె మహేశ్వరు శరణు లెందు
సత్కులజు లంట కిచటనే సందియంబు॥ 192

గుడ్డవ్వ కథ

క॥ జగదీశ మఱియు నావిం
దిగెయనుపురి నంత్యజాత్యుదీర్ణత్రివృగ్భ
క్తగరిష్ఠగుడ్డవ యనం
బొగదొందునుదన్మతోత్తమును వినుమెల్లన్॥ 193

క॥ ఆయమ్మ చరిత మద్భుత
మీయిల నెట్లన్నఁ జరమహేశ్వరత్వే
వాయతవృత్తిఁ దననగ
రాయతవీథిఁ జనంగ నాపురి విప్రుల్॥ 494

చ॥ కనుఁగొని కుష్ఠరోగమునఁ గాళ్లను జేతులు నింతలింతలై
తునిసిపడంగ భూసురులు ద్రొక్కుడి సంసరణంబునం జనీఁ
బని దన కేమి గల్దొ కొఱమాలిన మాలిత కన్న గబ్బిపా
పిని తనయింటికి న్మరలి వేగమె యేఁగి తలంచె నీక్రియన్॥ 105

క॥ సౌరాష్ట్రసోమశేఖర
పారకృపాక్షీరవారిపారావారో
చ్చారిక కుష్ఠరుజాసం
సారింగా కిటకు మరలి చను దే ననుచున్॥ 196

క॥ మది నిశ్చయించి కతిపయ
పదములు చనునెడను బోయి పగిలిన ధరణిం
దుదిఁ బ్రేళ్లు మోపి మఱికొ
తదదవు నడిచెను మనోతిదార్ఢ్యము బలిమిన్॥ 197

తే॥ అట్లు చనఁజనఁ బాదంబు లవని నిల్వ
కున్నఁ గరములు మోఁకాళ్లు నూఁది నిలిపి
కొంతద వేఁగ నదియును గుదియఁబడినఁ
బుడమిఁ బన మేను వీఁయఁగఁ బొరలసాగె॥ 198

వ॥ అంత॥

శా॥ స్రష్ట్రంభోరుహనేత్రముఖ్యు లిల సత్సంపూజ్యుఁ డాత్మాంఘ్రిసం
దష్టాద్రిస్థితము క్తివైభవుఁడు మాద్యద్దక్షయజ్ఞక్రియా
యష్టాదిష్టజనాద్యనిష్టఫలదుం డామ్నాయమౌన్యుం డసౌ సౌ
రాష్ట్రాధీశుఁడు సోమనాథుఁడు కృపామూర్త్యాయుతుం డాంచెఁ దత్॥ 199

చ॥ ఎదురుగ నేఁగుదెంచి తరళేక్షణమేనిగఁ దంబు మాన్పి సు
మ్మదవతి లేచి మ్రొక్కి నిజమౌళిఁ గరాంబుజముల్ సంఘటించి యో
మదనవిరోధి భర్గ యని మంజులభాషలఁ బ్రస్తుతింపఁగా
మదిఁ గృప పుట్టి యాత్రిపురమర్ది కపర్ది మృగాక్షి నిట్లనున్॥ 200

తే॥ తన్వి భవదీయసద్భక్తిదార్ఢ్యమునకు
నాత్మ మెచ్చితి నిష్టార్థ మడుగు మనిన
దేవ మీకృప నా మేని తెలుపు మాసెఁ
గంటి మీమూర్తి వర మింతకంటెఁ గలదె॥ 201

క॥ పెన్నిధిఁ జూచిన పాట్ల
మన్నగదుగఁ బోవు సిద్ధమునులకు నగలరే
పన్నగధరమీపదములు
గన్న పిదప నొండు వేఁడుకరఁ డెయుఁ గలఁడే॥ 202

క॥ ఏవరములు నే నొల్లఁ
నావిందిగ నీవు నిలిచి నాచేదినముం
సేవలు గైకొను మనవుడు
నావటనాహరుఁడు లింగమయి నెలకొనియెన్॥ 203

క॥ ధరలో [illegible]డ్డవ మాహే
శ్వరభక్తికి నెల్ల యగుచు వర్ధిల్లెడుఁ ద
త్తరుణిని నిందించిన భూ
సురులకె యెల్లకుష్ఠు చొప్పడెమెసన్॥ 204

క॥ కాన శివభక్తులం గుల
హీను లనం జన్నె కుంభినీశ్వర లింగం
బైనపిదప శివలింగము
పూనుక శిల యన్ననోరుప్రువ్వదె? చెపుమా॥ 205

చ॥ అనుపమలింగసన్మహితుఁడైన మహాత్ముని నంత్యజాతివాఁ
డనుటయు లింగమూర్తి శిల యంచుఁ దలంచుటయున్ సమంబ మే
రునగము సోఁకి కాకమును రుక్మమయం బగుఁగాన నంతక
న్నను గదమన్ మహేశ్వరుని నమ్మిన భక్తులయుక్తి చూడఁగన్॥

సీ॥ భృంగంబుచేఁ బడ్డపిదపఁ బతంగంబు భృంగంబుగాక పతంగమగునె
వార్ధిఁగూడునదీప్రవాహంబులును వార్ధియగుఁగాక కేవలమనులయెట్లు
రసవేధచే సువర్ణం బగురాగి తామ్రం సువర్ణంబు గాక
గురునిసన్నిధిఁ బూర్వమదమలంచిన భక్తకులజులకునువేఱె కులము
గలదె॥

తే॥ యెల్లవారికిఁ బార్వతి తల్లి దండ్రి
శంభుఁ డిది వేదశాస్త్రప్రశస్త మిట్టు
లొక్క తలిదండ్రులకు దగ నుద్భవించి
నట్టి ప్రజలకుఁ గులము వే ఱరయఁ గలదె॥ 208

క॥ మాసిన బట్టం గట్టిన
భాసురరత్నంబుభాతి భక్తుఁ డధమజా
త్యాసక్తుం డయినం దన
చేసినసన్నైజప్రశక్తి చెడునే? పుడమిన్॥ 209

కII అడుసునఁ బుట్టిన తామిర
మృదుపూజకు ముఖ్య మగుచు మెఱయునుగాదే
పుడకలఁ బుట్టిన యనలము
కడుఁ బూజ్యము కాదె పూజకర్మల కెల్లన్II 210

కII ఇట్టిద కాదే భక్తుం
డెట్టికులోద్భూతుఁడైన నేమగు వ్యాసుం
డట్టిమనుఁడు బోయతకుం
బుట్టియతఁడు భూసురులకుఁ బూజ్యుండయ్యెన్II 211

కII అంతేకాక వసిష్ఠుం
డెంతటిఘనుఁ డతనిజన్మ మెన్నఁడు వినరే
చింతింపఁగ నూర్వసియను
జంతకుఁబుట్టినది వారసతి గాదొకో? 212

కII మాతంగుం డనుమునిపతి
మాతంగికిఁ బుట్టి యతఁడు మహాదిపితత్సం
భూతుండు గాఁడె వెండియు
భూతలమునఁ దొంటిమునుల పుట్టువు లరయన్II 213

కII దర్దురశునకవనేచర
గార్దభశుకముఖ్యజంతుగర్భము లయ్యుం
దుర్దమశక్తులుగాదె క
పర్దిపదారాధన ప్రభావముకతనన్II 214

వII అని యిట్లు బసవన్న పన్నగధరభక్తుల ప్రాశస్త్యంబు సవిస్తారంబుగాఁ బ్రస్తరించిన విని బిజ్జలుండు చంద్రోపాటోపవ్యాపితయానసం దీప్యమానమానసుం డయి బసవన్న కిట్లనియెII 215

చ॥ చదువులు శాస్త్రముల్ కథలు చర్చలు నేటికి? నన్యమార్గులం
జిదిమిన నెత్తురుల్ ఘనశిష్టభవచ్చివభక్త దేహముల్
చిదిమినఁ బాలుఁ గాఱెడిన? చెప్పెడి దేమన? మానవేంద్రుతో
వదలని నిష్ఠఁ బల్కె బసవప్రభుఁ డాద్విజు లందఱున్ వినన్॥

సీ॥ మనువు భర్గు దదైవ మను పెదమతముల
త్రోవలఁ జను శివద్రోహిమతులు
వేదభారంబులు విత్తాశమై మోచి
క్రాలు బ్రాహ్మణనామగార్దభములు
నుహితదివ్య ప్రణవమంత్రోపదేశవి
రహితులై చను వ్రతభ్రష్టమతులు
నాది దధీచిశాపాగ్ని శిఖలచేతఁ
గాలిన కర్మచండాలతములు॥ 217

తే॥ పట్టి ప్రాణములతోడన పశువుఁ జంపు
జడులు కమ్మగఁ దొరకినఁ జాగఁ బెట్టు
మను దురాత్ములు విసమునకైనఁ గడచి
పాతకములైనఁ జేకొంద్రు ప్రీతి మఱియు॥ 218

క॥ భూనాయక వినుము సురా
పానసముగ సోమపానము సేయం
గానొదఁబడుదురు హీన
జ్ఞానులు పాపులును బుద్ధిజాడ్యులు ధూర్తుల్॥ 219

క॥ ఇట్టినికృష్టులతో నా
కిట్టుల ప్రతి నిల్పి యాద నింపగు ననియే
గుట్టుననో యన్నంబిడఁ
బట్టినశివభక్తియుక్తిపంతము చెడదా? 220

చ॥ అని శివనాగమయ్య విమలాంగము ... సద్గుణుల్
జననము నొందఁ జేయుదు ... మహా
జనము ... ములు సద్విధిఁ జేసి ...
గానకాని మీరు ... గొల్చి ... పటంబు నయ్యెడన్॥

మ॥ ఘనభక్తిన్ శివనాగమయ్య ... గాంచి లే
చి నిజోల్లింగనసాయితాయు ... సంధించి యు
య్యన మా నయ్యవరాబ్జము ... మహాప్రాంతస్థ్సమునం ... యి
త్రిసమ్మాత్ర స్నవమగ్ధార ... రుమన్॥ 222

క॥ శివభక్తిసురభి పుపిఁ జ
న్న పిసి పిడికె బసవవిభుని ... చూచి
శివుఁడు కిరికాలునకు న్వ
ర్ణవృష్టి గురియించినట్లు రంజిత మయ్యెన్॥ 223

చ॥ మలములు మూఁటినిన్ గురునమక్షమునం దెగఁ గోసి ని ...
ర్మలతరభవ్యదేహు లయి మర్త్యమున ... శివభక్త ...
కులమునఁ బుట్టియున్న శివగోత్రజాత్రి ... దు
ర్మలినవసానిరారుధిరమాంసము ... సురుల్॥ 224

క॥ అని జనులు పొగడ దృష్టం
బునబసవఁడు గెలుప భక్తపుంగవులెల్లన్
మనమున నలరఁగ బిజ్జల
జనపతి శివనాగమయ్య చరణం ... ॥ 225

ఉ॥ గ్రక్కున మ్రొక్కి లేచి కరకంజము ... మా
టి క్కిటు చూడుమా ... శివ ...
మ్రొక్కినఁ గాచు మీరలు మముం దలపోయుఁడు ...
దెక్కడినద్గుణం బనుచు నెంతయు దైన్యముతోడఁ బల్క ...॥

తే॥ శరణు వేఁడుచున్న యాచండివిప్రుఁ
గరుణతోఁ గావ నవ్వుచు గజముమీఁద
నాగులేవయ్య నెక్కించి నమ్రలీల
వెనుకఁ దా నెక్కి కొని తనవీటి కరిగె॥ 227

క॥ శివనాగమయ్యచరితము
నవిరళగతిఁ జదువ విన్న నట్లు లిఖింపఁగా
బ్రవిమలశివపదభక్తియు
నవలఁజతుర్వర్గములు రయంబునఁబొందున్॥ 228

కళ్యాణపురీభక్తులు బిజ్జలరాజుసభకుం బోవుట

క॥ రుద్రాపరావతారులు
భద్రేభహరప్రతిములు భద్రావాసుల్
క్షుద్రేతరవృత్తులు ని 229
ర్నిద్రులు కాళ్యాణకటకనిలయులు భక్తుల్॥

క॥ పరవాదిపద్మపద్మలు
పరవాదిపలాహకప్రభంజనులు మహా
పురుషులు దృష్టప్రత్యయ
కరు లాకల్యాణపురినికాయులు భక్తుల్॥ 230

వ॥ వా రెవ్వరనిన॥

సీ॥ మడివాలుమాచయ్య మాదిరాజయ్యయు
బడవరబ్రహ్మయ్య బాచిరాజు
కిన్నరబ్రహ్మయ్య కేశిరాజయ్యయుఁ
గన్నదబ్రహ్మయ్య కల్లనయ్య
మోళిగమారయ్య ముసిడిఁచౌడయ్యయుఁ
గలకేతబ్రహ్మయ్య కక్కయయును
ఘాలదబ్రహ్మయ్య సురియచౌడయ్యయు
శాంతదేవయ్యయు బొమ్మయయును॥ 231

తే॥ యుత్తమాంగదకేశవ [illegible]
గదిరెరెమ్మయ్యయును [illegible]
[illegible] యు [illegible]
యోగిదేవయ్య నెంచి [illegible] 232

క॥ డింగరిగెల్లయయు [illegible]
పుంగవుండై వెలయుశృంగి [illegible]
సంగమనాథుండు హెమ్మె [illegible]
సంగయదేవుండు [illegible] ఖ్యుండుం॥ 233

సీ॥ తెలుగేసుమన [illegible] తెలు [illegible]
గాలాగ్ని రుద్రయ్యగా [illegible]
గత్తెరనాచయ్యగారు సుదయమల్ల
రనగారు నేకాంతరామితంది
యుదరదరామయ్యయును నిశ్శంకసైవుడు
మైలియు గోడ మల్లవిభుండు
ధవళయ్యగారు బొండాదేవిగారు
సవరదనాచయ్య సామినాథు 234

తే॥ డమృతదేవయ్య మధువయ్య [illegible] యును
గోణిమల్లయ మఱియును గొగ్గ [illegible] యును
భాస్కరయ్యయు ఫణిహారి బాచ [illegible] యును
గవిలెబ్రహ్మయ్య హొల్లయ్యగారు [illegible]॥ 235

క॥ శివనాగమయ్యగారును
శివరాత్రి యసంగ [illegible] యును [illegible]
శివముద్దుండునుగపిలే
శు విస్సయాఖ్యుండు [illegible] మిమ్ముండు [illegible] యున్॥ 236

సీ॥ నౌణువేశుచిక్కయ్య పలుకుచండయ్యయు
గణదాశిమాయన్న కంటెకల్లి
యాభిధానుఁడు మురుహట్టి కేతయ్యయు
బాణిసభీమయ్య భండికార
కల్లయయుఁ గురుపకాళవ్వ గిరిగిట
శివయయుఁ గురుపకాళవ్వ గిరిగిట
బోలెబ్రహ్మయ్యయు బాలబ్రహ్మయ్యయు
నలిముగుతయ్య మహాబలుఁడు॥ 237

తే॥ హటకేశ్వరమల్లయ్య యరిదిహేల్ల
యాభిధుండు గరహలబ్రహ్మయ్య ముండ
బ్రహ్మయయు నట్టు దుమ్మనబ్రహ్మయయును
వంకబ్రహ్మయ్య బంకేశు బంకయయును॥

క॥ చండేశుభామ నాఖ్యుఁడు
బొండియదేవణ్ణయుండు బ్రహ్మాఖ్యుండున్
హిండియసోమణనిజభా
వండును నిర్లజ్జశాంతి వరనాముండున్॥ 238

వ॥ వెండియుఁ బురాణమాయయు బట్టకోట్టేశు సోమయ్యయు నొగ్గవ్వయు
నౌకరుల కేతయ్య యంగబ్రహ్మయ్య హాలబ్రహ్మయ్య యేలేశు
బ్రహ్మయ్య మైలినబ్రహ్మయ్య మాయిదేవయ్య చిక్కదబ్రహ్మయ్య
శ్రీగిరయ్య పీర్లనాగయ్య పీరకల్లయ్య పీరలింగయ్య పీరమాదయ్య
యనిమిషకేశియు నాదిగాఁగల సకలవీరమాహేశ్వరులు నీశ్వరభక్తి
ప్రభావం బుచ్చలిపోవ ముట్టినట్టిపట్టుల దృష్టప్రత్యయంబులుచూ
పుమైఁ బుణ్యంబును భక్తమహత్త్వంబును భక్తాభివర్ధనంబును భక్త
సచ్చారిత్రంబును భక్తవైభవంబునుం గన్నులారం గనియుఁ గన్న
వారిచే వినియు భక్తిరసంబు తలకెక్కి దేవలవశైవ పాశుపతమంత్ర
దీక్షితజటాభారశాసనధరులు లింగధారులం జూచి తారును వారువారు

లింగసంయుతులై సంతతవీరశైవాచారపరాయణత్వంబున ననూన పరమ
పావనప్రసాదోపభోగులై యనుసమయంబును॥ 239

బోయలు ప్రసాదభాగం బిచ్చుట

ఉ॥ బోయలు మూఁకగూడుకొని భూవర! సన్నుని మ్రొక్కి దేవ నీ
వీయిల నీతి నేలఁగ మహీసురముఖ్యులు తృప్తిఁబొంది పెం
జేయని విందు మేటి కొలువున్ గ్రుడుమున్ ముదిసిరో
పాయము లెత్తిపోయె శివభక్తులు సర్వము సంతసింపరే॥ 240

సీ॥ శ్రీకంఠశివులు గౌరీనాథశివులును శ్రీపరమానందశివులు శాంత
శివులును లోకేశశివులుఁ ద్రిలోచనశివులును నీలకంఠశివులు విమల
శివులు పాపచ్ఛేదశివులును బరమాత్మశివులును శాశ్వతశివులును హరను
శివులు విశ్వేశ్వర శివులుగణేశ్వరశివులును ప్రభురామశివులు ధర్మ

తే॥ శివులునిష్కళ మానసశివులుత్ర్యంబ
కశివులుగ్రాక్షశివులు శంకరశివులు
మహేశ్వరశివులు విద్యాధరేశశివులు
ననఘురులింగశివులు నాదియైన॥ 242

వ॥ పూర్వశైవాచారులందఱు నైకమత్యంబు బొంది మున్ను వచ్చింగి శివ
ప్రసాదభోగంబునకుం జొరనివ్వ నంత॥ 243

చ॥ ఇల నిది క్రొత్తగాదె పరమేశ్వర చియ్యంబున సద్భక్తి ద
కస్తుల నపవర్గ దూరఁ దముకు స్మరణ లెత్తి పో కూడఁ బంపం
తుల మనుచుం ప్రసాదములు దొప్పలుపట్టుచు వెంగలించ మా
సలిగిన శేషభాగములఁ గన్నులకైనను జూపరి దాసు॥ 244

తే॥ వీర లీకీతి నేమేని వీటిమల్ల
జియ్యయునుబోలజియ్యయు శేషభాగ
మిత్తురేవేళ మానవాధీశ భూమి
చెల్లునేతమకిటువంటి ప్రల్లదములు॥ 245

మ॥ మనుజాధీశ్వర శాంభవం బయిన నిర్మాల్యంబు మా కాదిఁ గ
ల్గినలా గావులఁ గాచుబాలుఁ డిసుకన్ లింగంబు గావించి పై
ననయంబున్ నవదుగ్ధముల్ పిదుకఁగా నాలింగమున్ గాలద
న్నిన నబ్బాలుఁడు తండ్రి కాళ్ళఁ దునిమెన్ నిష్ఠాగరిష్ఠాత్ముఁడై॥

తే॥ దానికీశుఁడు మెచ్చితద్బాలకునకు
చండలింగంబు కృపసేసె జగతినెల్ల
నాఁటనుండియు నడచును నేఁటివఱకు
నీపురంబునఁ జెల్లకనిలచె నిపుడు॥ 247

తే॥ బసవరాజయ్య మతకముల్ వన్నినట్టి
వీరమాహేశ్వరుల మంచు నూరఁ గొంద
ఱీరు మాయంశములు మాకు ధారుణీశ
చెప్పి యిప్పించు; నీవిట్లు చేయవేని॥ 248

క॥ నీవాకిట సొద వేర్చుక
మావంశమువార మెల్లమడియుదు మన్నన్
భూవరుఁడు నిండుకోపము
తోవెస బసవయ్యఁబిలువ దూతలఁబంపన్॥ 249

తే॥ పచ్చి నిల్చిన బసవయ్యవలనుజూచి
పుడమిఱేఁడిట్టులనివల్కె బోయలకును
శివప్రసాదంబును భువిఁ జెల్లనీకఁ
మీరగుడిచెదిరిదియేమి మోరయోయి॥ 251

క॥ ఇది వైదికమో బల్మియొ
చదువుమి వైదిక మదేదిసాహ[illegible]
వదలుము వాటల[illegible]ంశం
బిది మొదల[illegible] బసవ[illegible]ట్లని [illegible]॥ 251

తే॥ అది చండీశునకు సిరు[illegible]ాత్మ [illegible]
భాగమిచ్చినలా[illegible] కృపాలవిసుము
భాణబాణస్ఫటికరత్న [illegible]ష్యముల
లింగ[illegible]ంశ మిచ్చుటలేదు [illegible]॥ 252

క॥ ధరమానవమాత్రుల కీ
శ్వరుని ప్రసాదంబు [illegible] గొ[illegible]ం
గరముల ముట్టి[illegible]
నరకం బని శ్రుతులలో [illegible]ంబ[illegible]గాదె॥ 253

వ॥ వెండియు శ్రీగురుకృపాలబ్ధంబును [illegible] ప్రసా
దంబు [illegible]లయమాయాబద్ధ[illegible]ద్ధ[illegible] [illegible] [illegible] [illegible]గింప[illegible]
[illegible]గుబాటుగాక [illegible] [illegible]ంబు [illegible] [illegible]ట్టు[illegible]
పట్టరట్టున కొడిగట్టుకొని [illegible] [illegible] [illegible] [illegible] [illegible]
ప్రసాదం బిచ్చి[illegible] బుచ్చు[illegible] [illegible] [illegible] [illegible] [illegible]ముతే[illegible]
మూతభాషంబున నుండు [illegible] [illegible] [illegible]
లిట్లని[illegible]॥ 254

క॥ వారాణసి శ్రీగిరిగయ
సౌరాష్ట్రం బాదియైన శైవస్థలులం
దారూఢిగ జెల్లంగా
మీ రేటికి [illegible]ల్లసిరు మీపదములలో॥ 255

క॥ కడుబల్లిదులై మీ [illegible]
నడుమ[illegible] మమ్మెంత [illegible]డిన [illegible]
గూఢాచారము[illegible]డుపము
విడుతుము[illegible]సువులనిపి[illegible]ంచ[illegible]॥ 256

క॥ ప్రల్లదములువల్కెడునా
భిల్లులఁగనుగొనలనసుచుఁ బెనుగాలిఁదరుల్
పెల్లగిలుఁగాకగట్టులు
పెల్లగిలునె? మీకు పట్టిబింకము లేలా? 257

తే॥ తెలియదానీళ్ళఁజేణులుతేలుఁగాక
గుండ్లుదేలు నెయ్యెన్నునుసుమతులార
బలిమిభక్తులశ్రీహరి బ్రహ్మలైన
మార్కొనఁగలేరనంగమీమాటలేల॥ 258

క॥ చల ముడిగి చనుఁడు శైవ
స్థలులం డక్కంగ వీరశైవులు మీ కీ
యిల నెన్నఁడైన నిచ్చిన
వలనుదెలుపుతొత్తులకును వాదము లేలా॥ 259

ఆ॥ మొదలశైవమార్గముసంజరించుచునిష్ఠ
వీరశైవప్రవృత్తివలయువారు
ప్రాణలింగ శేషభాగంబుమీకిత్తు
రే దురాత్ములార పేదవోలె॥ 260

క॥ ఏలను గోసరకంచము
గూలం బడుసట్లు చేసికొనియెద రస్మ
ద్బృహిలింగదేహశేషము
వాలాయముమీకుఁగొనఁగవాంఛితమేనిన్॥ 261

చ॥ వినుఁడు కిరాతులార విధివిశ్రుతమూర్తికిఁ గాలగర్వభం
జమునకు సర్వభూషునకు సర్వసుధీజనసంగసంగమే
శునకును గాలకూటముఖశుద్ధవిషాళి నివేదితంబు సే
సినెరయ నిత్తు, ముం దదియ చేకొనుఁ డోపరయేని పొందనన్॥ 262

మ॥ విని యబ్బోయిలు మేలుమేలు [illegible] [illegible]
నిను బోలంగఁ బ్రధాను [illegible] [illegible]
ప నుపాయం [illegible] [illegible] గాని మే
లు కాసిం [illegible] [illegible] 263

తే॥ ప్రాణ మొకటి గలుగ బలు [illegible]
దినుచు బ్రతుక [illegible]
పదయు [illegible] ఫల ము [illegible]
దొడ్డబసవరాజుతో డివారు॥ 264

తే॥ కొఱగు [illegible] యిన [illegible]
నావసరములా [illegible]
గొల్లఁగనిబోయి పై [illegible]
జాదమాకయ్యెఁగాఁ జాచిచా [illegible]॥ 265

క॥ ఈమహిఁగనక [illegible] ములు
తాముతమకు వ్రేల్చి కొనిన తద్విధ [illegible]
బ్రేమం బలరఁగ [illegible]
వేమారును నరులు చంపు పిడ [illegible] గదా॥ 266

ఆ॥ ఈరసమున మీర లేమేని పలికిన
వెఱ్ఱి గలదె మాకు విషముఁ ద్రావ
హాలహలము మున్ను [illegible]
వాడు గలడు కొన్నవాడు గలఁడె॥ 267

క॥ కలిగినఁ దెలుపుఁడు కొని [illegible]
ములమేలిపదార్థ [illegible]
బలు [illegible] షములు మాపాలును
ఫళిభళి యన్నట్టి [illegible]॥ 268

క॥ మా కిచ్చునట్టిపెష మీ
రేకొనుఁ డీపసకు నిచ్చి యీల్లకయున్నఁ
మాకిదకుముమాభాగము
మాపను మీకును బ్రతిజ్ఞమహానిదియనఁగన్॥ 269

క॥ వినిబిజ్జలుండునుభయుల
యనుమతమున దేవదేవునాలయమునకున్
జన నతనివెంటబోయలుఁ
జనిరచటికి వాయసధ్వజంబులు గ్రాలన్॥ 270

వ॥ బసవండును ససంఖ్యాతభక్తయుక్తుం డయి పరమహర్షంబునం జని యచ్చట॥

క॥ కాకోలకాలకూట
ప్రాకటహాలాహలాదిబహుళవిషంబుల్
వేకూర్చి నుఱఁగాఁద,
ద్భీకరగంధాశుగంబు దిక్కుల నెల్లన్॥ 272

ఉ॥ మంచఁగ దానియావిరియు ముక్కున కెక్కిన జీవులెల్ల వే
పంచత నొంది నీదెసలఁ బర్వినగాలిని గ్రోలఁగా నభ
స్సంచరదండజవ్రజము చచ్చి ధరాతలిఁ గూలఁ జూచి యొ
క్కించుక శంక లేక విష మెక్కినఁ గూలిరి దార్ఢ్యవంతులున్॥ 273

క॥ మనబోంట్లకైనఁ బ్రేవులు
దునియుంన్నూజినను ద్రావదు స్తరమగుఁగో
దనివేఱచెప్ప నేటికి?
సని బోయలుమెల్లమెల్లనందఱు జాఱన్॥ 274

చ॥ అలయక యస్త్ర వన్నిషము ... ప్రపాటిగాఁ
గలిపి పసింత కొప్పైరల ... దొసి శంభుశ
క్తులమహనీయ మైనసభ ... త్రి
శ్చలమతి ...॥

తే॥ దివ్యపంచ ...
సహజస ...
యువని మనిచ ...
భక్తవర్యుల కెల్లను ... ॥ 276

శా॥ భద్రాకారుల ... శ్రీ ...
ముద్రోల్లాసవిశేష ...
రుద్రాభీలలలాటమారుత ...
ద్రోద్రేకంబుసఁ జూచఁగాఁ ... ॥

ఉ॥ ఆ విషవహ్ని ...
కావలి తల్లడిల్లెఁ ...
ల్లావిషమాపర స్మర ...
ట్లవిపులాతలిం బడయె నె ... ॥ 278

క॥ పొగలు భుగుల్లు భుగుల్లన
నెగసిన బ్రహ్మాండ ...
నగములు కాటుక నగముల
పగిదిం గసుపట్ట ... ॥ 279

క॥ బడబానల మిడి ...
జడనిధు లేడు ...
బొదమిన మిడుఁగురుల ...
పడవణఁకె విధాత ... ॥ 280

క॥ బంగారుపంటిదేహము
సింగారము చెరిచి శల్ల చేసినవిష మం
చుం గడుభయంపడుచు మురః
భంగుఁడు తనతొంటిభంగపాటుఁదలంచెన్॥ 281

తే॥ అపుడు రుద్రుఁడు వెఱఁగందె నాత్మకంఠ
గరళ మెప్పుడు వెడలెను! ధరణి కనుచుఁ
దేవదేవుండు నొసటికఁ దెఱచె ననుచు
బ్రమథపుంగవు లానందభరితు లయిరి॥ 282

ఉ॥ ఆయన నింగి నేలయును నాక్రమణం బొనరించి కాలకూ
టాయితవహ్ని దానిఁ గని యాబసవన్న ప్రసన్నవక్త్రుఁడై
బోయల జూచి మీదు బుడిబు ల్గింకఁ జెల్లవు నేలకో వినుం
డాయెడకంటివారి వినమైతిమి వింటిమి నాఁగ నందఱున్॥ 283

ఉ॥ భర్గునిభక్తులే పరమపావనమూర్తులు భర్గుఁడే జగ
ద్వర్గలయాదికక్రియల బత్తుగఁ జేయఁగ నాదికర్త లొ
స్వర్గిభల్లదేవుని బ్రసాదము మాయది గాని యన్యదు
ర్మార్గులు తత్ప్రసాదము కరంబుననైనను ముట్ట యోగ్యులే॥ 284

క॥ అదియవుఁగాదను ద్రోహుల
వదిగొనినిర్జింతు గరళవహ్నిముఖమునం
బిదప నటికింతు సందులు
ప్రిదుల సధోగతులఁ జేతు భీకరభంగిన్॥ 285

వ॥ అని యనేకప్రతిజ్ఞావచనపూర్వకంబుగా నలుకు పలికి బసవదండాధీశుండు చండేశవరదుండును గుండెలేశుండునున సంగమేశ్వరునకుఁ గొంత వేఱ సంతరించుకొని యర్పించి యించికేనియుం గొంచక కొనుచుండం గని మనసిజాతభక్తు లుప్పొంగి నింగి యద్రువ నార్చి వేర్చి విసవిస నవ్వసిండికొ ప్పెరలం గై కొన కరిగి జుష్టంబు 'బహ్వాప్తి

స్తోక మే వాపశిష్ట మన్నవిమిశ్రితం' అనునాగమోక్తిం బాటించి స్వర్ణమయగలంతి కాస్పురచ్చషకప్రముఖాఖిల పాత్రంబుల నతిమాత్రంబుగా వడ్డిపించుకొని తమతము యిష్టలింగములకు నర్పించి హెచ్చి సావధానంబునఁ దత్ప్రసాదంబు సాదరంబునం గొన్చుకొనుచుఁ దమలోఁ దారు వినోదాలాపంబు లాదం బొపంగి రచ్చటనిట్లు॥ 286

సీసమాలిక

సందడి సేయకు సంగమేశ్వరదేవ
చిందక గ్రోలుము చిట్టిదేవ
తెచ్చెద జామ్మయ్య త్రిపురాంతదేవయ్య
విచ్చేసి కూర్చుండు విమలదేవ
కాలకంఠయ్యకుఁ జాల డింపుర చండు
చాలునా? నీకు నిరాలదేవ
వేగమ తేవయ్య విరూపాక్షదేవయ్య
యీగదిగెడు పాలు భోగయ్యగారు
జాలగాఁ దెత్తునా? శంకరదేవయ్య
ఫాలలోచన పట్టుపట్టు మింక
నెంతైన నాస్వాదమే పురాతనుఁడ
జింతింపవలదు రోశిపుడ నీకు
మిగిలిన నాఁకతో జగదేవనాహ్వయు
నగవులఁ బోపుపో గగననాథ
కొంకకు కొంకకు శంకరనాథయ్య
యింకను దెత్తునే? అప్పయ్యమంచి
పొడియే? వల దనఁ బర్వతదేవయ్య
కూడ వడ్డింపుఁడీ గురుస్వామికి
శివశివ తనియఁ డీపన్న దేవుండును
బ్రవిమలదేవుండు బాగ నడిపె
ముద్దులాడక పట్టు మూర్తిదేవయగారు

దొడ్డయే యెంతైన ధూర్జటయ్య
సంబరపడకయ్య సర్వజ్ఞ దేవయ్య
కెంబాగి భోగయ్య గేలి యేల
నీకొలఁ దెఱుఁగవే నిజభావ దేవయ్య
మా కేమి మహదేవ మఱియుఁ బట్టు
సంతోషమే నీకుఁ జంద్రశేఖర దేవ
మంతనం బేల నిర్మలుఁడ నీకు
మసులకును సులకు కుసుమేశ్వరుఁడ నీకు
కసిమసంగెద వేల? కల్లినాథ
సడ్డ లింతేలయ్య షోడ్డల దేవయ్య
పడ్డింతునే; నీకు దొడ్డలింగ॥ 287

తే॥ మిండ సంగయ్య త్రిప్పకు మీస లుఱక
బాస లేటికిఁ బలికెదు బల్లఁడయ్య
యర్థిఁ గడుపారఁ గ్రోలు కల్యాణదేవ
కుడికై దైనను దెత్తునా? గొల్లనాఖ్య॥ 288

సీ స మా లి క

మొక్కలం బేటికి? ముదునూరుసంగయ్య
చిక్కంగ నీకుమీ సిరిగిరయ్య
దుగ్గళవ్వయును సద్యోజాతదేవియు
గొగ్గవ్వ మహదేవి గుడ్డవయును
నమ్మవ్వ సకలవ్వ యయిచెలదేవియు
నిమ్మవ్వ సొంతవ్వ బ్రహ్మవయును
గాళవ్వ కేతవ్వ కామలదేవియు
షోడసిబసవమ్మ సోమలవ్వ
అక్క చోడవ్వయు నాసందదేవియు
జిక్కవ్వ రామవ్వ సిద్ధలవ్వ

హేలవ్వ కల్లవ్వ హేడిలదేవియు
నల్లవ్వ మల్లవ్వ యనిమిషవ్వ
కేతలదేవి పురాతవ్వగారు మీ
రేతెంచి కూర్చుండుఁ డెలుఁగ భక్తి॥

తే॥ అనుచు నందఱుఁ దమలోన హర్ష మొంది
యిట్టిసందడి మున్నెందు నెఱుఁగ మనుచు
బసవమంత్రికిఁ దెలియు నీభావ మనుచు
మఱియు నిట్లును దద్భక్తిమగ్నలైరి॥

రగడ

ధర్మయఁ బాలింకఁ దలఁచుము మనుచును
కర్మములకుఁ గాని కిదే యనుచును
గొల్లన నదలుపు మేదె మనుచును
గొల్లగ నిప్పుడు కుందుకో యనుచుఁ
గడుపు పెరుఁగు నల్లకు మీ దనుచును
గడుపు పెరిగిఁనను గఱపే యనుచును
అయ్యకుఁ దలమును తెయ్యఁబోమ్మనుచు
నియ్యవె యింక నేమయ్యె ననుచును
నిది యెక్కడు గాదీయ కనుచును
మానుఁడు సరసము మాతో ననుచును
హాయయ చూడుఁ డాహ్వాపమనుచును
నీయంద మేనియు నెట్లు పోవనుచు
అని నోరెత్తిన నట్లు గాదనుచుఁ
దనమదికోర్కెయ దాని పొమ్మనుచుఁ
దలఁ యూఁపకు మిఁకఁ దంద్రి నీ వనుచు
వలెనఁట మాతో వాగ్వాద మనుచు

కడువడిగారమ్ము ఘనముగా ననుచు
వడిఁ జెడుమాటలా భక్తిలో ననుచు
దుప్పిపోఁ బాత్రలఁ దోమకు మనుచుఁ
గొప్పెరలకు నుఱుకుదుగాక యనుచుఁ
గెల్లు లారంగఁ గార్గింతు రమ్మను
సల్లవొ పిలిచెవ నాయయ్య యనుచుఁ
ద్రెళ్ళక పోదునె దేవ యే ననుచుఁ
బొల్లుగఁ బోయెడుఁ బుచ్చుకో మనుచు
బశ్లెర మలుగులు పాఱెడు ననుచుఁ
బెల్లుగ సిండెను బ్రేలెద వనుచు
నొలుకకు మొలుకకు మోయయ్యయనుచు
నొలికిన బసవని కుండుఁ గా కనుచుఁ
దెఱఁగుగఁ గొప్పెరఁ దెండు తెం దనుచు
హర హర భేదమె యయ్యెనిఁ కనుచు
నవఃవగరళము నాకుఁ దెమ్మనుచు
శివునకు నిచ్చుచు శివశివ యనుచు
జుట్టువారిని గని జుట్టి చూపుచును
గట్టునఁ ద్రేఁపుచుఁ గాళ్లు చాఁపుచును
నిక్కుచు నీల్గుచు నక్కలింపుచును
బొక్కుచుఁ బొలుచుచుఁ బుక్కలింపుచును
రెక్కించుక కనుఱెప్పలు మూయుచు
గ్రక్కున మ్రింగుచు గంతులు వేయుచుఁ
గ్రాలుచుఁ గ్రోలుచుఁ గడుఁగడుఁ గూలుచు
వ్రాలుచు సుఖమయవారధిఁ దేలుచు
సురముఁ బశ్యెర మూఁదుక లేచుచు
సొరిదివించుకించుక చవి చూచుచు
సాడుచుఁ గొప్పెర లరచేఁ బట్టుచుఁ
బాడుచు నుఱుకుచుఁ బరువులు వెట్టుచు

మఱియుచుఁ గునియుచు ముదవశింపుచును
నొరిగా లిలపయి మాఁదియాడుచును
మ్రొక్కుచుఁ జేఁలు మోడ్చి ప్రసాదము
గ్రక్కునఁ బుచ్చుక గంతులు వేయుచు
హెచ్చుగఁ బుచ్చుక యిలపై నడచుచు
మచ్చికఁ బొత్తుల మానక కుడుచుచుఁ
బెక్కు తెఱంగులఁ బ్రియములు గూర్చుచు
గ్రక్కునఁ బలుమఱుఁ గౌగిటఁ జేర్చుచు
నొండొరుముందర నుండెడు పాత్రము
లొండొరు నాడియుచు నురుతరగాత్రము
నొనపరి నుబ్బుగ నో యని యార్చుచు
ననమశరారిమహత్త్వము దీర్చుచు
నుల్బణమతి నిట్లు సునిభక్తుల
కిల్బిషమతి విషరేశి నల్వఁగను
క్షితిభక్తులు విషరేశిరచించిరి
గతి చెడ బోయలగర్వ మడంచిరి॥ 291

క॥ వెండియు బసవం దహిరా
ణ్మండనునిప్రసాదసేవ్యసవ్యసువిషముఁ-
మండలపతియాప్తులసం
దండిగఁబోయింపసనుచుఁదలఁ[illegible] ॥ 292

సీ॥ కొట్టరుపులవానిఁ గంబెవారల [illegible]పట్టించువారల గొ[illegible]
జుట్టాలపక్కల నుపులను [illegible]లఁ బట్టువీవ్వ [illegible]హితుల
బండారులను నవబాళ్ళ బెగ్గసులను [illegible] [illegible]లను [illegible]పతుల
దాసటపములపిశ్వాసుల బంట్లను దాసి[illegible]ముల విలాసినులను॥ 293

తే॥ వాద్యములవారి గాయక వంది నర్త
కులను బరిహాసకులఁ బండితులను గవుల
సకలజనములఁ బంక్తులు సాగఁజేసి
విషము వారికిఁ బోయించె విశ్వ మెఱుఁగ॥ 294

తే॥ అట్లు పోయంగ నవ్విషం బవనినాథు
తంత్రముల కెల్లఁ బాలు ఘృతంబు నగుచు
నుండఁగాఁ జూచి బసవండు నిండువేడ్కఁ
దనగణంబులఁ దేఁ బంచె దక్షిణంబ॥ 295

వ॥ అట్లు పంచిన మావంతు లేతెంచి॥

సీ॥ కాలాగ్నిరుద్రుని గణనాథు దంతికులవతంసురాయ కోలాహలంబు
గంగాధర ప్రియసంగరవిజయుని లింగసన్నాహంబు మంగళయశు
భద్రేభసంహారు ఖరవాదివీరవిద్రావణు వీరభద్రావతారు॥
జౌదంతితిలకంబు జగదేకవీరుని బంచాస్యు ణలభవభంగుచెంగు॥

తే॥ నరకాంతకు సూర్ద్వప్రదంతభగ్ను
నప్రమత్తుని ద్రిపురాంతకాఖ్యజంగ
మప్రసాదిని మొదలుగా మత్తకరులఁ
దెచ్చి ముందఱ నిలిపిన బెచ్చుపెరిఁగి॥ 297

క॥ తనలాయంబునఁ గలిగిన
ఘనవాజుల నెల్లఁదెండు ద్రక్కున ననవె
మ్మనమున నలరుచు వాహకు
లును బటుగతినేఁగి మందిరాంతర్గతులై॥ 298

సీ॥ హయరాజు నిర్మలు నప్రతిహతబలుఁ దపరాజు సుభంగుని ధర్మకీర్తిఁ
దత్వజ్ఞు వరదుని దాయరంపమును ప్రసన్ను నిదుష్కర్మసంహారునిని
శిష్టపాలునిమదదుష్టమర్దనుని జిత్రాంగుఁ దుర్దాంతుఁ జంద్రాతవంబు
శృంగారిచారాణసినింజరమ ప్రియవాయు వేగంబు నింద్రాయుధంబు॥

తే॥ శాశ్వతీశానముఖ్యాశ్వసమితి దేవ
వాజిరాజి గజావళి వరుస నిలిపి
కాల్పె రవులుట్ల రస్నలిం గూడి నింప
నున్న విషమెల్ల నని చల్ల మాటు కొనిరి॥ 299

చ॥ వెరవిడి బోయి లప్డు వెరపేది బొండి పపంచమున్న
శ్వరగణ సంఘముల్ క్షణ సమునమోచి దృష్టి ముంప సం
బరమునుండి రుద్రు లతిభక్తిగ నుంగొ విష్ణుదుంమము
మొఱయుగ బిడ్డలుండు ప్రాణమెచ్చి కాంచయుఘాయి ॥

వ॥ మఱియు సతనిమహత్త్వంబు గాంచి యుచితోక్తుల శ్రీశాసనం బిట్లని
సన్నుతించె॥ 301

సీ॥ సదమలగాత్రసహోద్రైకసత్పాత్ర సజ్జనమిత్ర విజ్ఞానవేత్ర
ప్రవిమలచారిత్ర భవలతాళిలవిత్ర పరమపవిత్ర సద్భక్తిగోత్ర
పాంచితసూత్రమహద్గురుసత్పుత్ర పరబంగమస్తోత్ర పదక్షేత్ర
సద్గుణైకచ్ఛత్రజనవాంబుధిపవిత్ర భక్తిపవిత్ర సుప్రభాతమిత్ర॥ 302

తే॥ భక్తివర్ధన బసవన్న బాపుబాపు
భవ్యతరశౌర్య బసవన్న బాపుబాపు
నల్లవో బసవేశ్వరసద్భక్తి
నల్లవో బసవేశ్వర నందిమూర్తి॥ 303

చ॥ హరుఁడు జగద్ధితార్థముగ నంబుధిలోపల పుట్టిన
గరళము మ్రింగనోపు నొక్కంతపదంబున గొంచ
ద్వరమహిమం బసంత బసవం డొగి భక్తిహితార్థమై వనుం
కరగళోత్పలంబు వసంతము బంటిని మెలగు॥ 304

క॥ అమృతము గ్రోలియు దేవత
లు మృతిఁబొందుదురు తమదు క్లప్తదినములన్
దెమలకఁ బసవేశుండు వి
షముఁ ద్రావియు దివ్యదేహసంయుతుఁ డయ్యెన్॥ 205

చ॥ అని కొనియాడ బోయలు మహాభయ మందుచుఁ గంది కుందుచు
న్వినుతులఁ బ్రీతిఁజేయు చవనిస్థలిఁ జాఁగిలిమ్రొక్కుచుం గృపా
వననిధి మమ్ముఁ గావు బసవప్రభువర్య శరణ్య దేవ మా
కు నభయదాన మిచ్చి మముఁ గూడుక రమ్ము శతాపరాధులన్॥

తే॥ వనములో మేము నీసరివారమయ్య
మమ్ముఁ బఱచుట నీవు శౌర్యమ్మె తలఁప
మహిని దుష్టజనులతోడి మైత్రికంటె
శిష్టుతో వైరమైనను శిష్టతరము॥ 307

వ॥ కావున దేవ యేవిధంబునైన మమ్ముఁ గాచి రక్షించి దీవెనం బొందుము
నీవు దక్క దిక్కు మాకె నెవ్వారు లేరని వేవేలువిధంబుల విన్న
వించుడు విని॥ 308

క॥ చూచె దయామయదృష్టిం
గాచెన్ గిడ్పడినమాత్ర ఘనవాంఛలనున్
ద్రోచెన్ మూలకు ధరణిం
ద్రోచెం బ్రఖ్యాతి యశము దంభప్రతిభల్॥ 309

క॥ మాపెన్ బోయలగర్వము
చూపెఁ బ్రసాదంబు మహిని శ్రుతదృష్టములున్
మోపెన్ సందేహములకుఁ
బాపెన్ వారములవారి భక్తి గొనంగన్॥ 310

క॥ నిలిచెం జలనము నొందక
గెలిచెఁ బ్రస్తవము జనులు కీర్తింపంగాఁ
దలఁచెఁ సద్భక్తిమెయిఁ
బొలిచెఁ వీర్యమున నిట్టి పుణ్యులుగలరే॥ 311

క॥ ఆలేలఁ బసవఁడు విష
కేళి న్విషమునఁ బ్రసాదకృత్యము సరిగా
భూలోకమునకుఁ దెలిపె
న్నాలీలనువిన్నఁ జదువనగుబహుకులముల్॥ 312

జగదేవుని కథ

క॥ వెండియు జగదేవుం డను
దండాధీశుండు చంద్రధరపద సేవా
మండనుఁడు కర్మయోగర
తుండయిమనుచుండు దుష్టదూరుండగుచున్॥ 313

చ॥ అతఁ డతివైభవంబున శుభావహకార్యము సేయుచు న్మనో
రతి బసవన్నఁ జేరఁ జని రాజతభస్మము ముందఁ బెట్టి ప
శ్రుతగుణ సిద్ధ మద్గృహముఁ గొంచు వేంచేయుమనంతనే కృతా
ర్థత వహియింతు నా బసవరాజు పరిస్మితచారు వక్త్రుఁడై॥ 314

క॥ వినుము జగదేవధీమణి
మనసిజహరుభక్తజనసమాగమమున నే
ర్చినఁ జాలు నేమి చెప్పెద
వన విని వార్షంబుతోనిజాలయమునకున్॥ 315

చ॥ వెసఁ జని యాత్మసంపదను వెగ్గలమైన [illegible]
ద్రసపరిపాకశాకములు [illegible]
య[illegible] మాదిగల యెల్లపదార్థము [illegible]
స్తుసమితి వంచి వార్చి తగ దొంతులు [illegible]॥

తే॥ రమణ బసవన్న యచటికి రాకమున్న
యర్చనంబును గావింత మనుచు భక్తి
బా గెలుంగఁగ జాలమిఁ బట్టు చమరి
కడుభయంబున బాఁపల కాళ్లఁ గడుగ॥ 317

క॥ బసవఁడు తనపరిచారక
విసరముచే నవ్విధంబు విని యాతని యా
వసథమునకుఁబోవుటమా
నిసమగ్రాగ్రహము బెగడినెగడఁగనంతన్॥ 318

క॥ జగదేవుఁడు చనుదెంచిన
భుగభుగకోపాగ్నిశిఖలుఁ బొంగ నతని నె
మ్మొగ మీక్షింపక రామిస
రుగఁబట్టించెమఱి తత్పురోభాగమునన్॥ 319

వ॥ అట పట్టించి తెరమఱుంగందయుండి యా దండనాధుతోడి మొగ
మోట వీడుకొల్పి మృడుభక్తసభాభ్యంతరంబు వెలువడి పొమ్ముకుల
దైవంబు నిలువేల్పు నైన మలహరుం డుండఁ బలుత్రోవలుం బోవం
బాడియె యర్ధేందుకోటీరు శుద్ధనిష్కళభక్తిప్రకారంబు మీబోటియశుద్ధ
బుద్ధుల కేల సమకూరు నట్లునుం గాక॥ 320

చ॥ హరిముఖదేవతాధిపతి నాది భజించియు లోకజీవి దు
ర్నరునెడ దైవభావన మనంబునఁ బూనుట యెట్టులో మహే
శ్వరు జలకంబు లార్చు కరవారిజయుగ్మముచేత దుర్గుణా
కరులగు విప్రకింపచులకాళ్లు రతిం గడుగంగ వచ్చునే॥ 321

సీ॥ తలమీఁదశివుపాదజలములకుఁచితులుభవులకాళ్ళనుసీళ్లపట్టఁదగునె
శ్రీమహాదేవుఁబూజించుభక్తులకునామాలకుక్కలఁబూన్పమార్గమగునె
మురహరార్చితునకుమున్నెత్తుకేల్దోయినిలఁద్రాటిమాలలకెత్తదగునె
సదమలలింగప్రసాదోపభోగికి పదుమౌశిసద్భక్తివిముఖులైన॥ 322

తే॥ కర్మచండాలవిప్రులఁ గలసి నడుప
మోహకర్మంబు; గుడుచుట గాక యుంట
విను మిదియె యోగమార్గంబు; మనసిజారి
భక్తపుంగవమంది రాభ్యంతరమున॥ 323

చ॥ మెలఁగెడు పుత్రదారభటమిత్రసగోత్రుల నాప్తులాదిగాఁ
గల జను లెల్ల లింగయుతకాయులు గామిఁ దపస్విసంగతిం
దలఁకొనుచుంత్యజన్ములను దారును [illegible]
బు లను [illegible] సంగభక్తులకు [illegible]॥

వ॥ వెండియు 'చర్మనా దపి పావనా' [illegible] చర్మ[illegible]లో
ఁ నసంపర్క భోజనాసనదానంబు లితనుల [illegible] బహు
పతిభక్తివధంబు [illegible] భక్తిముక్తులం [illegible]॥

ఏలేశ్వర కేతయ కథ

కం॥ ధర వెలయు మఱియు నేలే
శ్వరకేతయ నాఁగ శంభుభక్తుఁడు త
చ్చరితం బాశ్చర్యం బని
తరసులభం బతనిస్తవితం బెట్టిదనిన॥ 326

తే॥ పుత్రమిత్రకళత్రస్వగోత్రజనులు
బంటుదాసిసపసులుగోపాలకులును
ఘనకమార్గాలమాదిగాఁ [illegible]
గలిగి [illegible] లింగసంగ [illegible]॥ [illegible]

ఉ॥ తా నొప్పి యుప్పుఁ [illegible]
హీనుల [illegible] ర్మలోఁ [illegible]
హీనులఁ జేర్చఁ బాఱుదుల [illegible] ముక్తి [illegible]
ద్దానముఁ దాఁ గొంచ వటుల [illegible]

క॥ హరభక్తిరహిత జనులకు
నరుగం జెరువిడగఁ బోఁడపాంగముసందుం
బొరయం దంతటి కేమని
బెరయం దేపట్టులందుఁ బృథుతరనిష్ఠన్॥ 329

క॥ ఈరీతిఁ భవిసహసం
చారరహితుఁ డగుచుమెలఁగి సద్భక్తులు భ
క్త్యారూఢిమెచ్చి పొగడఁగ
నారీతిన్మనుచునున్న యాసమయమునన్॥ 330

తే॥ పాపులాతని మహిమచూపోవలేక
యెగ్గులెన్ని యొనర్చుననించుకైనఁ
దెమలి ఏమేలిగొనఁడుడాఁదిరుగనీఁడు
భక్తిదార్ఢ్యంబుకలిమి నాభక్తవరుఁడు॥ 331

వ॥ అట్లు భవులాభక్తుని చిత్తం బెత్తెఱంగునను మెత్తంబడమి కుత్తల
పడి యతని విత్తులగాదె లన్నియు గాల్పింప మంచివెడపదను చెడ
కుండ నేమి విత్తుకొనునో చూతము కాకని యేతులువలు గాదియలనుం
జిచ్చులుపెట్టి రట్టియెడ॥ 332

క॥ ఏలేశుకేతనాహ్వయుఁ
డాలోకులద్రోహ మెఱిఁగి యల్లన నగుచుం
గాలుంగా కేమని తన
చేలఁ-విత్తించె నీరు చెన్నారంగన్॥ 333

క॥ తత్తరపడ కదఁ డాగతి
విత్తించినచేలు కోండ్ర వేలకు మిగులం
గ్రొత్తగను బండెనాతని
చిత్తములోభక్తిసేవ శివుఁదేయెఱుఁగున్॥ 334

తే॥ అవనలో హాహాహాః బ్రహ్మ... ఏలు
విత్తకయు పండు ... ముస్సు పిండు మెపుకు
కన్నులారంగఁగంటిమి కాం ... చేస
శరణులకు ... బోమ్మమే! ... ... ॥ 335

క॥ హరభక్తులు పొగడ ... యు
హరసమయాఘముల ... పించు ... ం
కరభక్తులకు కు...ం
భరులగుటయు ... భక్తి ... లఁ గలదే? 336

క॥ చూతముగా కనుచుం బడు
వ్రాతంబులఁ బట్టఁబోపసర్గముఁ బంపం
బ్రీతిం జని యా...ంచను
వే తొలఁగం బోలిరందు ...ంచన॥ 337

తే॥ అట్లు తొలుకపోవంగ నా పటువులు
ప్రాణలింగంబు తనదొడ్డిపట్టునందుఁ
జిక్కియున్న కతంబునఁ జెసి త్రోవ
నిరశనవ్రతయుతుఁ డిట్లు ... ॥ 338

సీ॥ మొలవయు బదువయు మొలిచిన ... ఁ
బండినపొలములపజ్జఁ దేట
జలముల నిండారు ... లఁ ... లఁ ...
నిలిచినప్పుడు నదిజలము ... యు
సమయంబునందు విస్మరణంబులంత్ర ...
బులుకిబవపు ... పుది ... ...
ద్రావ మంతియ కాదు తజ్జలంబులు ...
జొచ్చునో యని ... ... ॥ 339

తే॥ ప్రోథములు మీఁది కెత్తుక పోవునట్టి
నిష్ఠ నేడుదినంబులు నెగడుచుండఁ
దస్కరులు చూచి మిగులఁ జోద్యంబు నొంది
తమ మనంబుల నిట్లని దలఁచి రవుడు 340

తే॥ ఇట్టు లేడుదినంబు లయ్యెను బశువులు
కసవు మెసపవు నీళ్ళున్న కడకుఁ జనవు
నిలుపుకొని యుండ నిందేమి ఫలము గలదే?
చచ్చు నేఁడెల్లి నన్నియు ముచ్చముడిగి॥ 341

క॥ కడుఁగడుఁ బాప మేటి కిఁకఁ గట్టుకొనంగ నటంచుఁ దస్కరుల్
విడిచిన నాపశువ్రజము వేడుకతోడుత హీను లంపఁగాఁ
దొడితొడి దాఁట్లుగొంచు నిడుతోఁకలు వీఁపులఁ గ్రాల నేడునా
ళ్ళుడువక చన్న త్రోవఁగడ లెళ్ళను ద్రిమెరె వేడుజాలలోన్॥ 342

వ॥ అట్లు మరలి చనుదెంచిన పశునిసరంబు నేలేశుకేతయ్య దవ్వుదవ్వు లఁగాంచి కోపించుకొని వ్రతభ్రష్టుల గోష్ఠంబుఁజొరనీరా దని దొడ్ల వాకిండ్లకడ్డంబుగాఁ బలుగాండ్లువెచి చొరనీకపోనూకి పలికినం జూచి నం బాపంబని యారకుండె నప్పురంబు జనంబు లిట్లుండనెట్లు చూడ వచ్చునని కసవుందెచ్చివైన వవియూకసవుం గన్నులనైనం జూడక మఱియు మఱియు నేలేశుకేతయ్య మహనీయముఖాభోజం బవలో కింపుచుఁ దాము తమవ్రతయు దప్పమయ్యాయని చెప్పిమాడ్కినంబా యని యఱచుచుఁదలయెత్తిచూచుచు నాల్కలు వెడలింపుచు దొడ్డి చుట్టు చుట్టుక తిరుగుచుం దొడ్డిపై మూతులు పెట్టి మున్ను తాము సమున్నతిం గొలుచు లింగంబుఁ దొంగితొంగి చూచుచులోనికి లంఘింప నగ్గలించి కేతయ్యకు వెఱచి నిలుచుచు నాపశువు లీపగిది దిటఁబడునప్పుడు॥ 343

క॥ ఆపసుల క్షేపులన్నియు
లోపలికేతయ్యకడస లోఁగితినసుచుఁ
వాపోయెడులమతల్లులఁ
జేపట్టకయుండ బ్రతిము [illegible]॥ 344

క॥ ఆలేఁగలదృఢనిష్ఠను
నేలేశ్వర కేతనార్యుఁ డిష్టపు [illegible]
వాలారుగోళ్ళదుప్పుచు
నాలదెసకుదృష్టిపొలప [illegible]॥ 345

క॥ ఆఱుచుఁగవుపులనోళ్ళం
గఱవక సిర్గొనక ప్రేతులగతి నుండంగా
మఱిబ్రతము చమిగులనే
డైఱఁబుల్లులనిడఁబుబుపులతిత్పరతము [illegible]॥ 346

సీ॥ ఒండొండు చొచ్చుచు నూరియల్ గొట్టుచు
నుత్తలపడుచు నత్యుత్సవముస
నేలేశు కేతయ్య నోలి పీడించుచుఁ
దలలు లింగంబుతోఁ దాఁకఁ జేసి
కొనుచు మూర్ఛనుచు గ్రక్కున బ్రొక్కి నలిగొంచు
నీలింగదేవుని నేము వాని
పోయిన దాదిగాఁ బుల్లు సీరుసు ముట్ట
మని ప్రమాణము సేయుననుపు చోఁప॥ 347

తే॥ నిత్యనియమమయిననిజలింగ సంస్పృష్టి
యాచరించి కేతనార్యునకును
వంగిశరణుఁజొచ్చి త్వరితంబుతోఁజాఱి
కడుపుదేరమేసెఁగనవుఁజొప్ప॥ 348

క॥ ఎడనెడనుదకము ద్రావుచు
బడమిపయింజాగబడుచుబొరలంబడుచుం
గడవలగతిఁబొదుఁగులఁజేఁ
పదరఁగదుగ్ధముధరించియంబాయనుచున్॥ 349

క॥ ఆలేఁగలు తమతల్లుల
నేలేశ్వరకేతనార్యుఁ డీడితకరుణం॥
బాలించు టెఱిఁగి యఱవఁగ
నోలిందీపింపఁ దల్లు లుల్లములలరన్॥ 350

క॥ చేఁపికుడుపఁగాఁ గ్రేవులు
నేపారనఱువులు హెచ్చులెచ్చవెధాత్రిం
రూపింపఁగఁ గేతయగృహ
గోపంక్తుల శంభుభక్తికోవిదు లనఁగన్॥ 351

సవరదనాచయ్య కథ

క॥ ఇతరులఁగూడిమనంగా
వ్రతులకుఁదగవగునె వారవనితగతిఁ బతి
వ్రతకునునడవఁగవచ్చునె
మదిలోఁజర్చించుమాకుమార్గమెయిదియున్॥ 352

వ॥ వెండియు సవరదనాచయ్యయను కుండలికుండలునిభక్తుండు తన ముద్దియకనుఁబ్రొద్దుల నెలసొచ్చునప్పుడాలింగంబును గ్రహించుకొని యుండి యర్ధోదయకాలంబున నాలింగంబును ధరియించె నయ్యది యుదరంబుసంగపలవా రుండుటంజేసి యనంతరంబ తోడిబాలుం డుదయించె నని చేడియ చెప్ప విని వీనికి మున్న లింగంబు సంగ్రహింపంబడమి వీఁడు పదహీనుండు గావునం బాఱవైవుండు వీని మొగంబు చూడఁగాగాఁగాదుశరణోక్తసరణి నర్ధోదయకాలంబునంద

గురులింగసాంగత్యంబు సంభవింపదని ...చిదేవియ్య ...యఖిలంబు
నెఱుంగఁ దనతనయు విసర్జించి ... విదియు వేదోక్తసన్మార్గం బుజ్జ
గించి దుర్మార్గం బవలంబించి పంచశరచరణము శివ్రమూలం బెఱుం
గని త్రాటమాలలం గలయువన్నువి యుని వెంచియు॥ 353

సీ॥ పశుపాశపతియను భర్గుడుంచఁగఁ బంచపశుపీష్ఠలఁ బెట్టుపశుజనములఁ
బట్టి ముక్కులు మొదల్కట్టం గఁగోయించియుఁ గిరిలఁ ద్రామింపరెదపు దెట్లు
కాలకంధరుఁ డిట్టికష్టకర్మల యుద్ధ మందుచె దప్పల యొద్దఁ గాక
యతులితశుద్ధశైవాచారమర్మంబు ... గానవచ్చు?॥

తే॥ దృష్టి హీనుఁడు గాంచునె? దీపశిఖ
బధిరునకు వినవచ్చునె? మధురరవము
జ్వరయుతుఁడు స్నిగ్ధదుగ్ధంబునవి యుఱుఁగునె?
గప్పగోఁ దెఱుఁగునె? యెందు రంధిలోఁగు॥ 355

క॥ ధరలో వాసర మెఱుఁగునె?
వరరత్న పరీక్ష కుక్క నేర్పగ మెఱుఁగునె?
యెఱుగునె వూఁదేనియ నీఁ
గరవిటఘూకవ్రజంబు గానంగలదే?॥ 356

క॥ అజ్ఞుల కతులితశివభ
క్తిజ్ఞానంబెల తేటతెల్లనఁ దలియ
బ్రాజ్ఞులగుభక్తులకును
ర్వజ్ఞశివునిమహిమగానవచ్చుడుభంగిను॥ 357

క॥ ముంగిట నున్ననిధానము
తంగెటిజున్నుగనుగాదె? తలపోయంగా
నంగిట నూరెడియమృతము
సంగాఁ జను నేకలింగనైష్ఠికత ధరను॥ 358

తే॥ అట్టి సద్భక్తిమార్గంబు సవతరించి
కానిపదములఁ జరియించి కడఁగు టెల్ల
ఖండశర్కర యుండ నాకాంక్ష దవుడు
బొక్కలాడెడినర పశుఁబోలెఁ గాదె?॥ 359

సీ॥ చర్చింపఁజంద్రహాసంబుండఁగా మొక్కసురియకాసించెడిచొప్పుగాదె
చేరువననుదల్పభూరుహంబుండ నెండినమ్రాను పెంచెడుననువుగాదె
యుదధిఁదాటఁగనోడయొద్దనుండఁగఁజేతిపడవూతఁగొనువానివడువుగాదె
రమణీయమగురత్న రాజముండఁగగాజువెంకులేరెడివానివిధముగాదె॥

తే॥ దొడ్డిలోసురధేనువుదొంగియుండ
గొడ్డుచేపట్టఁబోయెడికొలదిగాదె
మంగళంబగుశివభక్తిమార్గముండ
దుష్టకర్మకలాపంబుదొడుకఁబోవ॥ 361

క॥ 'తేన సహ సంపసే' త్తని
మానుగ శ్రుతిమోయుచుండ మతిహీననరు
ల్వీనులవినియును భక్తికి
లోనై చరియింప రెట్టి లోలాత్ములొకో॥ 362

క॥ అది యిట్టిదగోరుపడం
బుదకములో ముంచిముంచి యుదికినఁదెలుపై
నది గలదె? కుర్కురముతోఁ
కదబ్బలిడి కట్టఁజక్కఁగానగునొక్కో? 363

చ॥ జలములలోన నెన్నిదివసంబులు నానిన రాలు మెత్తనై
పొలుచునె? పాలు కొల్లలుగఁ బోసిరయేనియుఁ గ్రూరభోగికిఁ
దలవిష మించుకేఁ జెడునె? చాలఁగఁ దేనెయుఁ బోసి నూతినం
దలఁగునె? వేముచేఁదు ధర ధౌతముచేసిన మన్నుపోవునే? 364

వ॥ అట్లుగుంగాక పసిండిసాఁగెటం గసుపుగ్రంథం బిత్తుకుంఠం జెక్కు-
చాక్కు దుస్సిముల కపత్తులు పడిపస్తు గఫములపిధమునను సారఘన
సార భూరుహంబులు ఖండించి చెమికినట్టులచుట్టును వెలుఁగవెట్టుదిక్క
కూళపాళంబునను బవిత్రపవిహోత్రవసిద్ధంబును బవిత్రమాత్రంబు
పోసి కొల్వం బొదంగు పెంగలిపిప్రపవృత్తంబునను సర్వపాద్యాద్యుప
చారంబు లొదఁగూర్చి మరిన్నిలకాళ్ళ గమగంగఁ బొనంగు చదుగుల
వదువునను మృదలింగపరాఙ్ముఖానేకాంగ ద్వైపపిటకంబులు నొక్క-
రూపంబ వెందియు॥ 365

ఆ॥ ఒంటికడవఁ బోసి యున్నజలంబులు
నీడలేని ధారుణీరుహములు
రాజరాజసఖపరాఙ్ముఖపూజలు
నిష్ఫలం బటంద్రు సిగమవిదులు॥ 366

క॥ త్ర్యక్షపరాఙ్ముఖుఁడై మును
దక్షుఁడు క్రతువాచరించి తలగోల్పడఁడె
పక్షముసఁబరపు రాముం
దీక్షితి భూసురులకొసఁగి యేమయ్యెఁ జుమీ॥ 367

క॥ ఇలనెల్ల రెఱుఁగద్విజులను
బలి మునుపటియుంచిపదఁ జెలంపఁగమునిపి
ప్రఫలకన్న మిడఁగ గౌతముఁ
గలఁచదె గోహత్యబహుళ కాలము దాఁపన॥ 368

ఉ॥ వేదరహస్యవేదిపృథివీసురకోటికి నన్నదానము
త్యాదరబుద్ధిఁ జేయ నగునట్టి ఫలం బగు శంభుభక్తిసం
పాదకుఁ డైనభక్తునకుఁ బెట్టుడుభిక్షము పెట్టినంతనే
తాదృశవైదికోక్తులకుఁ దప్పి చరించిన నేమి పన్నుగన్ 369

చ॥ అని బహుభంగులం బసవఁ డానతి యిచ్చినఁ దత్పిదుక్తులన్
విని జగదేవుఁ డశ్రుయుతనేత్రయుగుండయి రెండుచేతులన్
దవతలఁ దావుకొల్పి ప్రమథప్రతిమానుల భక్తవర్యులన్
వినుతు లొనర్చుచున్ స్వగుణనిహ్నవపూర్వకముగాఁగ నిట్లనున్॥

తే॥ కర్మబంధుఁడఁ గష్టుండ ఖలుఁడ దుర్మ
దాంధతోపేతుఁడను దుష్కృతాలయుంతఁ
బ్రజ్ఞమాలినయజ్ఞానిఁ బాతకుండ
శంకలేని యనాచారసంగతుండ॥ 371

తే॥ అనియు, వేయేల యేను సర్వాపరాధి
నాయొనర్చిన పాపంబు పాయ దెందు
విడుతుఁ బ్రాణంబు లాజ్ఞప్తి వేగ నొసఁగుఁ
డనుడు బసవన్న పలికె భక్తానుమతిని॥ 372

ఉ॥ సాహస మిప్పు డేమిటికిఁ జ్వాలిను చెప్పెద నిప్పురిన్ శివ
ద్రోహము పుట్టఁగాఁ గలదు దూకొని కొన్నిదినాలమీఁదఁ ద
ద్ద్రోహినిధానమానవుని ద్రుంపఁగ నిన్ను ననుగ్రహింతు ను
త్సాహిగ నుండు భక్తతతి శంభుఁడు నప్డు ప్రసన్నుఁడయ్యెడిన్॥

క॥ ఈనియతికి హరుని శరణు
లానందమునొంది నిన్ను నందఱుమాలో
వానింగాఁ గరుణించిరి
మానుము ముమ్మాటికి ననుమానంబింపన్॥ 374

క॥ లేలెమ్ము లేమ్ము నా విని
కేలుందమ్ములు శిరమునఁ గీల్కొలిపి కృపా
హేలుండై విక్రమఖాం
ఖూలముఁగ్గై కొన్నియె మేనుపొంగి చెలంగన్॥ 375

ఉ॥ బసవమంత్రి యప్డు శివభక్తులు దానును వేడ్కతోడ నా
వసథముదాఁకఁ బోయి ఘనవైభవ దాఁగదేవమంత్రి సం
తసమునఁ జేయఁ సత్క్రియ యుదారతఁ గైకొన వచ్చుసర్వభ
క్తసముదయేష్టగోష్ఠిమెయిఁ గాలము పుచ్చుచు నుండె వేడుకన్॥

తే॥ మఱియు సంతత నెల్లయ మదువయ లం
బరగుచుందురు కంఱకంఠభక్తవర్యు
లతులలింగైకనిష్ఠానియతులు జంగి
మార్చనాసక్తచేతస్కు లఘరహితులు॥ 377

క॥ వారలు ధరఁ బరమశివా
చారప్రతిపాలనీయసత్కీర్తి యసం
గా రూఢి కెక్కఁబసవఁడు
తారును నధికానురాగత నెప్పుడు గంగగను॥ 378

వ॥ బిడ్డలుండు తనకుఁ జెటునాద్దీంకాలం బానవ్వం బంటంజేసి బసవ
దండాధీశభాసుర ప్రభావంబును భక్తిసామర్థ్యంబును నెఱింగియు
నెఱుంగనియట్ల నిర్నిమిత్తం బీయుల్లయం మదునయ్యగారల రప్పించి
తప్పేమియుం జెప్పం జొప్పగాకుండయుం గండిప్రాపున్నం గన్నులు
పుచ్చించె నది గాంచి సకలజనంబులు కటకటా నిటలతట కృపీట
సంభవుండగు శంభుభక్తుల ద్రోహంబొనరింపం దగునె యో వార
లిరిగినం దనపట్టణంబు పట్టపగలు బయల్పడ పోవకుండునే తన పట్ట
ణంబు కమలునటంప్రై తానునం బొట్టుపాలై పోవకుండునే యనుచు
బుడిబుళ్ళం బోవుచుండి రప్పుడు॥ 379

చ॥ బసవఁడు మున్నుగా సకలభక్తులు కోపసమేతచిత్తు
యసదృశలీల నిద్దఱకు నప్పుడు నేత్రము లిచ్చి యుప్పుడు
మసలుచు జోక నుండుటను మా నిను నామము గా పటింప భ
క్తసమితి యిట్లు పల్కె వరుసన్ జగదేవచమూవరేణ్యుతోన్॥ 380

క॥ తొల్లిటి బాసను నిప్పుడు
చెల్లింపుము ద్రుంపు మనుచుఁ జెప్పి నృపతి బా
గ్యోల్లసితాలికలెక్కలు
కల్లలు గాఁ దుడిచి రీఁకవిలలయందున్॥ 381

సీ॥ అట్లు చేసిన వార లంతఁ బోవక యపు బల్లహుకటకంబు పాడుచేసి
యిఁకమీఁద నీపురమెన్నంగ నెన్నఁడుపాడగుననుచు శాపంబులిచ్చి
మడివాలు మాచయ్య మాదిరాజయ్యయు కేశరాజయ్యయు కిన్నరయును
గన్నద బ్రహ్మయ్య కక్కయగారును ముసిఁడిచౌడయ్యయు మసణ
యయ్యయును

తే॥ నాదిగాఁ గల భక్తులు నావురంబు
చరవరేణ్యులు నాదిగా సంభ్రమమున
బసవదండాధినాథుండు భక్తినిష్ఠఁ
జనియెఁ గప్పడిసంగమేశ్వరునికడకు॥ 383

వ॥ వార లట్లూరు వెడలుమాత్ర నాధాత్రీకళత్రు విచిత్రతరవైభవంబు
నుం బురంబును సౌఖ్యగ్యంబునుందఱుంగుపడి పోయె నప్పుడు॥

సీ॥ ధాత్రి పడఁకె నర్ధరాత్రి కాకులు గూసె
వంటకంబులు పుచ్చె వసుధమీఁదఁ
బిడుగులు వడి రాలె బెడిదంపువానలై;
భాస్కరచంద్రులు పరిధిఁ గట్టె
మందువేసవినాఁటి మధ్యాహ్నమున మంచు
మంచు సంభోనిధి ముంచుకొనియెఁ
గాలుఁడు కడు నుగ్రకాయుఁడై కాఁనంగ
బడియెఁ దత్పట్టణప్రాంతములను 385

తే॥ గవిసెఁ గావిరి దిక్కులఁ గలయ సవని
జాని గాంచె నుడు లడలు లేనిపీడ
సూర్యుఁ డుదయించెఁ బ్రతిసూర్యు...
గలదు విపరీతముగ నిట్టి గాఁబడియు॥ 388

వ॥ ఇట్టి యుత్పాతంబులు పుట్టుటకు ననంతంబులగు భయంబులు సంభవించుచుండె నట జగదీశ్వరుఁడు ... మంత్రితుండై నిజ మందిరంబునకుం జనుదెంచి దేవిని తనయుని రప్పించి యిట్లనియె॥

సీ॥ శివగణ ద్రోహంబు చెవిఁబడినప్పుడు ... యును
నటు సేయనోపదే ... యరయ
నీ రెంటిలోపల నేదియుఁ జేయుంగఁ ... ప్రాణపంచకము ...
కుటిలాత్మునకు నవగుణికిఁ బండిత ద్వేషి కిన్నిచే మెచ్చి మహిష్ఠకీర్తి॥

తే॥ కూర్చునే యేల యిట్లని కొసర మున్న
నీవు ప్రాణపరిత్యాగనియతి వేఁడ
నిప్పు డియ్యవసరము ... కిచ్చి చనిరి
గాక యీవని తలంచితఁ గాదె ...॥ 389

ఉ॥ వారలలో నొకండు దలుగ వారిజసంభవ ...
బోరన నీలుగాచె ముసు ... దీర్ఘ ...
నోరఁ గొలంది లాడి ...
గౌరి నిజాంగ మాహుతులుగా ...॥

క॥ ఇల నువమన్యుం డనుముని
కులపతి సాక్షాత్తు హేమ ... ప్ర
తులు చెప్పఁ జేర్చియప్పుడు
నిలువునఁ బీలచ్చెఁ గాదె ...॥ 391

సీ॥ కావుననీవు శంకరభక్తగణహింస వినియూరకుండంగవిహితమగునె
ద్రోహినప్పుడె తలఁదునుమక యింటికిఁగుడువంగవత్తువెకుమతివగుచు
నిస్సిరో కళ్ళట్లు నింపగుః నోటికి ఛీ కుక్క! చేసేత శివప్రసాద
మెల్లఁగిఁగుడిచెద వేనెట్లుపెట్టెద గతుకుదుర మ్మలర్కాంబవగుచు॥

ఆ॥ నొనర జిట్టమిడిచి యుచ్చిచ్చెరే యని
పెరటివాకిటికిని బిల్చి మృడుని
సత్ప్రసాద మవనిఁ జల్లినఁ దల పగు
లనుచుఁ గుక్కఛాతి నారగింప॥ 393

క॥ వార్త నడికిరేయి జ
నావళిచే మల్లబ్రహ్మయ యనవెలయు వీ
రావేశభక్తినిష్ఠులు
వే వచ్చిరి విన్నమాత్ర వేడుకతోడన్॥ 394

తే॥ అట్లు చనుదెంచి జగదేవుఁ డారగించు
నాప్రసాదంబు పొత్తున నారగించి
యాదినమురాత్రి కొలువున కరిగి బిజ్జ
లక్ష్మాపాలుఁ బొడగాంచి లావు బొఱసి॥ 395

చ॥ అలుఁగులు చీకినంతటనె యాసభ తల్లడ మంద ముప్వురుం
గలఁగక డాసి ద్రోహిఁ గసికండలు సేసి పొకాలు మంచు నా
తులువశిరంబు తున్మి ఘనతుండము నం దిడి మేము శంభుభ
క్తులవిహితాజ్ఞ నీఖలునిఁ గొట్టినదిట్టల మంచు వెండియున్॥ 396

సీ॥ శివభక్తులకునెగ్గు సేయునధములకందఱకునీవిధియెందుఁదప్పదనుచుఁ
గాయంబులునుబంగగతులకుఁదొక్కుచుదాయంబుచూపుచుందండలిడుచు
బొంగిబొబ్బిడుచుఁ జెలంగిబిట్టార్చుచు లింగభక్తులకెదుర్లేదటంచు
దారలు బిజ్జలుతంగుండుగండా యటంచు ఘూర్ణిలుచుండనర్థితోడ॥

తే॥ నగరు వెల్వడి వెసఁ దన నగరికడకు
మల్ల బ్రహ్మయయును దాను మగుడి వచ్చి
తల్లిపాదాబ్జములకు నత్యర్థి మ్రొక్కి
నిరతభయభక్తి నాయమ్మ కరుణ వడిసె॥ 398

వ॥ అట్లు వడసియును జగదేవుండు పరితోషం[illegible]ను
భక్తనిగుహుండ నగు జగతీపతిం [illegible] భక్తిప్రా
పాత్రుండ నగుదునె? ద్రోహంబు విన్న య[illegible]హం దెప్పిన
నొప్పింపక యపుదెంచిన గొప్పతప్పు[illegible]ం [illegible]త్రంబు గలదే?
యని తనతల తలుగ సలికలోచనుం[illegible] మెచ్చి
వరం బిచ్చిన నాజగదేవమంత్రికి [illegible]త్రగోత్రంబులతో[illegible] విచిత్ర
విమానంబులపై నెక్కి ముక్తి[illegible]లోకంబు [illegible] జగ
దేవుండు ఖండపరశుపురంబు[illegible] [illegible]
బులు బెదరిబెదరి [illegible]
బు గన్న భక్తులం గన్నవారల[illegible]
కుం జని మనుచుండి రంత॥ 399

క॥ సంగరముఖమున బిజ్జలు
వంగడమునఁ జిక్కి[illegible] భూమి
గ్రుంగిరిలాయంబులతో
దంగూలెఁదురంగములు [illegible] 400

క॥ ఒండొంటితోడదగ్గఱి
కొండలగతిఁదాఁకివచ్చి [illegible]
దండాదినాథభటజన
మండలి తమలోఁ [illegible] 401

చ॥ బసవఁడు భక్తశాపమున బల్లహు[illegible]
బసచెడి పాటివార[illegible]
[illegible]
గుసుమశరారి నిత్యమును [illegible] 402

చ॥ అతులితనాథపూజ మొదలైన విభాసురసత్క్రియాదులుఀ
మతి ఘటియింపరాని రతి నచ్చి భజించి మతించి మించి యం
చితమతి నిట్లు విన్నపముఁ జేసి గురూద్వహ! నీదు భక్తసం
తతివిమలప్రసాదము సదా గలుగంగ భజించి తత్కృపన్॥ 403

తే॥ బ్రతుకు నొందితిఁ గావున భవభవముల
వారి యిలుపుట్టు బన్ననై వారిగుణము
నంద పోయిరి యెందైన నడిగె నిన్ను
గొన్నచోటును నేఁబుచ్చుకొన్న చోటు॥ 404

క॥ తోదు గలదేనిఁ జెప్పుము
ప్రోదిం బుట్టినది మొదలు పోకయు నీచే
నీదినమునకుం బొరయని
పావంబులు వెట్టిముట్టభక్తిం గొల్తున్॥ 405

ఆ॥ వెట్టి నీకు నిట్లు వెయ్యేండ్లు చేసిన
మిన్నకుందురయ్య మేలటంచు
నన్ను నిట్టు లూర కెన్నినా ళ్లైనను
నుచితమయ్య నీకు ననిచియుండ॥ 406

క॥ ఓవృషవాహ నీవుఀ
నీవాహనవృషము విడువ నీకుం దగునే
నావిన్నపంబు విను మని
నీవిచ్చెడునట్టివరము లే నొండొల్లన్॥ 407

క॥ నీకొడుకు నీవు లోఁగాని
ప్రాకటముగ నున్న దాక పంతము చెడునే
గైకొనకున్న నుబ్రమదా
నీలంబులయాన నీకు నీయానసుమీ॥ 408

మ॥ పరమానందమయానుభూతి విలసద్భావత... చిత్తా త్తి...
స్ఫురణాధిక్యవశీభవత్తను మనోబుద్ధ్యాది... నేంద్రి...
చరణోపేతుఁడఁ ద్వత్పదాబ్జయుగ భా... ... ...దైౖ
మరల న్వచ్చితి నన్నుఁ జేకొనమి ధర్మంబె ... ...గన్॥

చ॥ అని బసవన్న యిట్లు వినయంబున విన్నప మాచరించుచు...
విని గురుమూర్తి సాత్త్వికవిశేషమునం ... ...
శునిగుడి వెల్వడంగ రతిఁ జా... త... ... ...
ట నతుల భక్తి బోరనఁ గ... ... ...॥

శా॥ ఆనందాశ్రుపయోధి వ్య... నడుమ... ... ...
శ్రీ నెమ్మేనికి భూషణంబుగ లసద్దీ... ...
ధ్యానమ్ముల్ గురుకర్ణసత్త్వము... ... ...
లోనం గీల్కొ...నియుస్న ... ...

క॥ అక్కున జేర్చి ప్రసాదము
దక్కఁగ దయ నొసఁగి తనయుఁ దాలో... ...
గ్రక్కున గుడిలోనికిఁ జని
యక్కడన యదృశ్య... ...॥ 412

క॥ సంగయదేవుఁడు సద్గురు
లింగిం జనుదెంచి యిట్లు బసవని... ...
నం గలిపికొనుట కచ్చెరు
జంగమసంఘంబు సంతసం... ...॥ 413

సీ॥ లింగతూర్యంబులు నింగిఁ జెలఁగ...
బుష్పవృష్టులు మీఁద... ... ...
గో యని భక్తనికాయంబు... ...
...షి యనుకీర్తనల గి...ంగ
జయజయరావముల్ సందడి ...ంగ
విని కుల్యకేశనల్ వెల... ...ంగ
మాదిరాజయ్యయు మడివాలు... ...
యాదిగాఁ గలభక్తు ల...మున... 414

తే॥ బలికి తీరీతి బండారుబసవనికును
గలవె సర్గస్థితిలయాదిక లను నెందు
భక్తహితబుద్ధి మర్త్యరూపంబు దాల్చి
నిజవదబంద యేకమై నెగడెఁగాక॥ 415

సీ॥ గాలిలోనన సుడిగాలి నాఁ బ్రభవించి
గాలిలో వెండియుఁ గలసినట్లు
జలములో వడగండ్లు సంభవం బంది త
జ్జలములోనన మెఱి సమయునట్లు
జలధిలోఁ దరఁగలు పొడమి క్రమ్మఱఁగ నా
జలధిలో నేకమై పరగునట్లు
నుడువీథియందవిద్యుల్లత జనియించి
యుడువీథియంద తా నడఁగునట్లు॥ 416

తే॥ సద్గురూరుకృపాశక్తి సంభవించి
సద్గురూరుకృపాభూతిఁ జాల మెఱిసి
సద్గురుస్వామి గర్భవిశ్రాంతి నిపుడు
తద్గతుం డయ్యె లింగతత్త్వంబునందు॥ 417

ఉ॥ కావున దేశికేంద్రపదకంజములన్ నెలకొల్పినట్టి భ
క్తావళి హృత్పయోజముల నాబసవయ్య తొలంగ కెప్పుడున్
బూవును దాని వోలెఁ బొరపొచ్చెము లేక వసించియున్న వాఁ
డీవిపులాస్థలిం బసవఁ డీల్గునె? భక్తులు గల్గునంతకున్॥ 418

చ॥ అని కొనియాడుచున్ మనసిజాంతరు భక్తవరేణ్యు లెల్ల హృ
జ్జనితసుఖామృతాంబునిధిఁ జాలఁగ వేడుక నోలలాడుచున్
జనిమృతిభీతిదూరు లయి జంగమకోటుల కర్చ లిచ్చుచున్
గొనకొని కొంతకాల మిలఁ గోరి భజింపుచు నుండి రీశ్వరున్॥ 419

చ॥ వసుమతిలోన భక్తి యభివర్ధన మొందఁగఁ జేయుచుండ శ్రీ
బసవపురాణముం ద్విపదపద్ధతిఁ జెప్పెను పాలకుర్కిసో
మనుకవి యామహామహుఁడు మత్కులదేశికుఁ డౌట దానిఁ బెం
పెసఁగఁగఁ బద్యభారతి రచించితి నేను విశంకితంబుగన్॥ 420

ఉ॥ ఏ రచియించినాఁడ నన నెంతటివాఁడ ప్రశాంతగాత్రియా
పారగుఁడైన మద్గురుఁడు పాల్కురికిసోమనాథుఁడే
దారి రచించె నాక్రమము దప్పక యుండఁగ దత్కృపారస
ప్రేరణఁ దత్పదాబ్జములు ప్రీతి భజించుటగాక యిడ్డియున్॥ 421

చ॥ బసవపురాణ మర్థి శివభక్తసభాస్థలులం బఠింపఁగా
వినుచుక విన్న ధన్యులకు వేగము గల్గును శంభుభక్తి యీ
బసవపురాణముం బరమభక్తి లిఖించి సమంచితార్చి ని
త్యసదృశభంగి గాను భవనాఖ్యసుఖం బగుఁ జెందుదురున్॥ 422

చ॥ బసవపురాణముం వినిన భక్తులసత్కృప లెల్ల గల్గు నీ
బసవపురాణముం వినినఁ బాయు నఘౌఘము లక్షణంబ యీ
బసవపురాణము న్వినిన భర్గుప్రసాదసుఖైకసిద్ధి యీ
బసవపురాణము న్వినినఁ బాయక కల్గు సకలార్థముల్॥ 423

క॥ ఈమాహి బసవపురాణము
ప్రేమఁగ వ్రాయించి తమదు శ్రీమందిరమం
దేమర్త్యులు పూజింతురు
రామహనీయులను జెంద వాపద లెందున్॥ 424

క॥ అవి యివి యననేటికిఁ
బ్రవిమలసద్భక్తియుక్తి బసవపురాణం
బువదింప విన్నమాత్రన
శివకృపచే నిహపరార్థసిద్ధులు గలుగున్॥ 425

మహాస్రగ్ధర :—

గురుపాదాంభోజభృంగా గురువరకరుణాకుంభహస్తోదితాంగా
హరలింగాయత్తచిత్తా హరసమయపురాగమాద్యంత వేత్తా
చరలింగార్చానురక్తా చరహరగుశేషప్రసాదానుభోక్తా
పరిపూర్ణానందమూర్తీ భరితదశదిశాప్రాంతవిశ్రాంతకీర్తి॥ 426

క॥ దళితాంతశ్శాత్రవని
ర్గళితమదవ్యసనవిసర రాజత్పేశ్రీశా
హాళహాళితభవనిబర్హణ
విలసితభపితాంకదేహ విరహితమోహా॥ 427

మాలిని॥ జితభవిమలదోషా శిష్టసద్భక్తిభాషా
సితభసితవిలేపా శిక్షితాత్మానలేపా
శ్రుతమహితచర్యా శుద్ధసద్భక్తవర్యా
వితతసుగుణశీలా వీరశైవాతిలోల॥ 428

గద్య॥ ఇది శ్రీమత్పాలకురికి సోమేశ్వర గురుప్రసాదలబ్ధ ప్రబంధ నిబంధన
శక్తియుక్త శ్రీపిడుపర్తి బసవనాచార్యసత్పుత్ర కులపవిత్ర సోమయ
నామధేయ శివకవిప్రణీతం బైన శ్రీబసవపురాణం బను మహాప్రబంధం
బునందు సర్వంబును సప్తమాశ్వాసము॥ 429

బసవపురాణము సంపూర్ణము

శ్రీ

1



తేది 5–7–1988–89న జరిగిన గురుపూజోత్సవ సందర్భమున
ఉత్తమ సీనియర్ గ్రేడు 1 తెలుగు పండితుని గుర్తించి సన్మానించి
అవార్డు నొసంగిన చిత్రము




తమకు చిరకాల మిత్రులైన శ్రీ డా॥ సి. నారాయణరెడ్డిగారితో
ముచ్చటిస్తున్న చిత్రము




12–మె–1994న శ్రీ బసవజయంతి సందర్భము
ఆంధ్ర ప్రదేశ్ వీరశైవమహా సభవారు వే. పం.
శ్రీరాచవీర దేవరగారిని "వీరశైవ సాహిత్యసార్వభౌమ
అను బిరుదమొసఁగి సత్కరించిన ప్రశస్తి పత్రముతో




తెలుగు విశ్వవిద్యాలయం [illegible]
శ్రీపాలు [illegible]
[illegible]



పాల్కురికి గ్రామ ఉత్సవం [illegible]
విశ్వవిద్యాలయం వారు [illegible]



ఆంధ్ర సారస్వత పరిషత్తువారు జరుపిన స్వర్ణోత్సవాల
సందర్భంలో దేవరగారి అధ్యక్షతన పూర్వవిద్యార్థుల
సభ జరిగిన దృశ్యం



బసవపురాణము 1 వ ఆశ్వాసము

పద్యము	సంఖ్య	శబ్దము అర్థములు
సీ.	22	ఆరూఢ = [illegible]
చం.	128	తెమలక = చలింపక
		తేరువ = ధైర్యము
వ.	126	కొఱిమె = పాపము
సీ.	151	గ్రిందుకొను = అతిశయించు, [illegible]
తే.	—	ఉల్బణము = [illegible], అతిశయించు
వ.	154	జోకలు = [illegible], చందములు
		సొబగ = తిలతండులన్యాయము
ఉ.	155	చొక్కు = [illegible], మూర్ఛ, మద్యము, వస్త్రవిశేషము
కం.	163	ఉక్కివము = [illegible], అధికము
ఉ.	171	ప్రల్లదుడు = దుష్టుడు
కం.	—	పొరిగొను = చంపు
కం.	180	పొలపు = విధము
తే.	—	నల్లటి = [illegible]

బసవ పురాణము 2 వ ఆశ్వాసము

తే.	21	[illegible] = [illegible], [illegible], పూఁటవడు
కం.	29	మేదుర = [illegible], దట్టమైన
సీ.	30	[illegible] = ఉత్సాహముతో
మ.	38	గాసిసల = [illegible], హింసించుచుండు
కం.	43	[illegible] = [illegible]
చం.	45	గ్రాలుచు = [illegible], [illegible], [illegible]

ఉ.	50	ఆయతి = నిడుపు, ప్రభావము, రాగకాలము, వచ్చుబడి
వ.	51	దొడుకు = వడకంబు, హేళాకరత్వంబు, సంతోషము
		పూన్చి = వహించి
కం.	62	సరవరత్రై = సగము, అధైర్యము, సంకోచము
		ఓలకరుగ = జలక్రీడను ప్రోత్సహించుట
కం.	78	ప్రస్పమర = పుడిసిలి, [illegible]ర
వ.	82	జంగలా = మాంసము
చం.	89	పొలచు = మాంసము
ఉ.	89	పోకుతి = మంచుకవిసినగడ్డ
		వసవు = కోటరము, తుడుపు
చం.	90	గళ్ళు = చౌకముగదులు (ఖానాలు)
చం.	97	నారక = నరకము, నిరయము
ఉ.	105	జాగులి = కవచము
కం.	107	పరువుళ్ళ = గౌరవమున్న, ప్రతిష్ఠగల
తే.	146	వడి = వేగము
సీ.	148	అడపంబు = అడపము (సంచి–రెండువైపుల సామానులు సమానముగ ఉంచేది)
వ.	176	ప్రాగ్భాగంబు = తూర్పుదిక్కు
తే.	182	కరటి = ఏనుఁగు
ఉ.	195	జానుగ = ముదిమి, మోకాలు
కం.	197	అటిముటి = కలతజెందు
ఉ.	198	ఉజ్జగింపు = తొలగించు
కం.	203	ఒగి = క్రమముగా
కం.	208	నడియాలము = నడికట్టు, నడిప్రేలు

బసవపురాణము 3 వ ఆశ్వాసము

వ.	124	బెగడకుండ = భయపడకుండ
		క్రొందిన = దుఃఖించిన

చం.	138	అట్టెము = అటక [illegible]
		అంగిటిముల్లు = [illegible]
		[illegible] = భయము
వ.	142	[illegible] = [illegible]
తే.	145	[illegible] = [illegible]
వ.	170	[illegible] = [illegible]
కం	171	[illegible] = [illegible]
		నెట్టవియు = [illegible]
వ.	175	[illegible]
ఉ.	181	[illegible] = [illegible]
ఉ.	192	[illegible] = [illegible]
చం.	193	[illegible] = [illegible]ము
వ.	197	కొత్త[illegible]ంబు = [illegible]
		టెంకిణీ = హంస, [illegible]ము
చం.	199	లగ్గటింపులు = [illegible] బొయ్యి పెదగుంగు
		[illegible] = [illegible]
		[illegible] = [illegible]
ఉ॥	201	[illegible]
		గాదరి [illegible]
ఉ.	202	[illegible]
ఉ.	205	[illegible]ము = [illegible]
చం.	206	[illegible]
		[illegible]
ఉ.	210	[illegible]
కం.	245	[illegible]
చం.	249	[illegible]
		ఉరిక్కి = మెత్త[illegible]

ఉ.	257	అచ్చుగ = ముద్రణ, స్వచ్ఛము, విధము
		త్రెళ్ళుగ = పడు, చచ్చు
కం.	261	ఒడియలు = పొందుటకు
		బడిపిలి = ఆహారవిశేషము
వ.	262	గరకుట్లు = కర్ణకట్టు
		కంతు = గాడె
		మిసిమింతుఁడు = అలసినవాడు, శ్రాంతుడు
ఉ.	263	బన్నము = అవమానము, కష్టము
		సారెకుఁ = మాటిమాటికి
		సన్నెలుపోవ = సన్నెకల్లు. పట్టము
తే.	275	దివ్వటి = దిగుట
వ.	280	ఘంటవేది = బోధకుడు, రాజులను మేల్కొల్పువాడు
		సోరణగండ్లు = గవాక్షము
మ.	281	పొదుత్రి = చెట్టుకు నీరుపోసె గుంట
కం.	285	దందరసుతుడు = మాయావి
వ.	287	పిశంగ = కపిలవర్ణము
చం.	293	అప్పుట = ఆకాలము
కం.	297	గానకాని = యత్నించి
		కీలాలంబు = నెత్తురుసీళ్ళు

బసవపురాణము 4 వ అశ్వాసము

చం.	4	నివ్వెఱత = మఱుగుపుచ్చుట
ఉ.	26	ఏవాకువ = ఓర్వలేనివాడు
ఉ.	29	యామికవరము = తలారి, అరక్షుఁడు
చం.	34	చివ్వగాగ = కలహముగాగ
క.క	42	పాడ్చెము = న్యూనత
ఉ.	46	గోనల = గోనెసంచుల
		లుంగయు = వస్త్రభారము

కం.	47	నలినలి = సంతసించి
వ.	48	నిశాలు = రాక్షసుడు, ద్రిమ్మరి
		గొరగరికిఁ = మాదిగవాఁడు
కం.	121	బాదలు = బ్రాహ్మణుడు
ఉ.	124	జడిముడి = జంగము
వ.	129	ముమ్వెట్లుం = పరిచర్యను
చం.	135	వందుచు = దుఃఖించుచు
తే.	140	ఓసరిల్లి = తొలగి, అపసరిల్లు
చం.	141	నక్కులు = బంగారుబిళ్ళలు
కం.	141	పెరికలు = ఎద్దుపైవేయు సగెలు, సంచులు, బరువుధాన్యపు మూటలు
కం.	142	ఓలిం = వరుసగ
సీ.	143	ఉముక = పొట్టు
కం.	144	నూల్కొన్న = ఒప్పుకొన్న
ఉ.	155	హేతి = ఆయుధము
కం.	177	హేళి = సూర్యుడు
		జనుర్జాల = పుట్టినవి
సీ.	179	గులుకరింప = రంజింపఁజేయు, రమ్యముగ
		గ్రాల = ఒప్పునట్లు
		గ్రక్కఁదల = మిక్కిలికదలు
తే.	193	సొరది = క్రమము
కం.	122	బూమేలిపి = మారువేషము
		ప్రామిడిమై = ప్రోడురాలు
		మేడిపడు = అజ్ఞాతపడు
తే.	129	వేదబములు = మాయలు
శా.	187	అన్నునగ = వరవశముతో
కం.	148	ప్రోదియు = పోషించియు
సీ.	149	(నా) ఒడికముగను = ఉపాయముతో

సీ.	154	ఒడిసి = లేకుండ, బడిసెగద్ద
సీ.	159	అంకిలిలేక = కలతలేకుండ
ఉ.	160	జోక = బాగుగా
మ.	165	దండ్రి = బలిసిన
తే.	166	నలిఁ = అత్యంతము
		నలువున = నేర్పున
		జుణిగెఁ = దాగెను
సీ.	172	జమిలిగా = జంటగా
కం.	175	తెమలక = చలించక, ఎటుతేలక
కం.	196	ఆవసథము = నివాసగృహము, గూడు
చ.	200	గ్రేణిసేయగఁ = పరిహాసముచేయగఁ
సీ.	202	అంకిఁపుచు = ఆడించు, ఉల్లసిల్లు, జళిపించు
తే.	203	చిట్టకంబులు = శృంగారపు చేష్టలు
చం.	204	తనవడి = చల్లఁబడు
కం.	209	వదవనికాడు = తీర్పుకాడు దార్పుకాడు
చం.	216	పెడకచ్చ = కత్తివెనుకభాగము (పిడి)
ఉ.	217	క్రేవ = ప్రక్కన
		కీలిత = కట్టబడిన
		సాధ్వసుడు = భయముగలవాఁడు
తే.	218	సుక్కి = స్త్రీ, పిక్క, స్పర్శము, దుఃఖించి. ముడుతపడు, తగ్గు, చింతించు, వెనుదీయు
		సుకనాసి = సుఖముగానుండువాఁడు
కం.	220	బెగడి = భయపడి
ఉ.	234	ఆలవట్టముల్ = విసనగఱ్ఱలు
		మచ్చరికింప = ద్వేషము
కం.	244	వ్యాపృతి = వ్యాస్థునిలీలన్
వ.	245	వేరిగట్టి = విరోధము
ఆ వె.	246	కసిమసంగు = విజృంభించు

వ.	248	ఆయది = కందాయము
		నెరపరికంబు = పృథ్వియందునేర్పు
కం.	249	స్మయము = అహంకారము, గర్వము, ఆశ్చర్యము
చం.	255	అరదిపుచ్చిన = ఉత్సాహపరచిన
తే.	267	నెరియపాల్త్రైన = [illegible]
కం.	269	బిగిది = [illegible]

బసవపురాణము 6 వ ఆశ్వాసము

చం.	18	చదుకము = [illegible]
తే.	19	దున్ని = [illegible]
ఉ.	21	ఒచ్చెము = అవమానము
		నలి = [illegible]
తే.	26	ఒఱపులు = సౌందర్యము,
		గొణిగె = అస్పష్టముగా మాట్లాడుట
కం.	47	బొగాములు = యుద్ధాయుక్తములు
వ.	58	కుంచెకోల = కుంచిక
ఉ.	64	త్రెవ్వక = [illegible], సౌందర్యము, తోట
కం.	71	ఉల్లసిల్లె = సంతోషించు, ప్రకాశించు, విలసించు
తే.	83	మిర్సి = రెండు [illegible]ములు
సీ.	100	పొదవల = [illegible]
కం.	101	గోమెల = [illegible]
కం.	102	జిలిబిలి = అల్పము
		వడదు = భస్మము
ఆ.	109	[illegible]
తే.	125	[illegible]
కం.	129	ప్రోవటి = [illegible]
చం	130	సొలయంగి = వైరస్యము పొందుట
తే.	142	సొత్తెంచి = సొమ్మునివలచి

తే.	144	నాఁజా = శత్రువు
కం.	146	జేటెత్తె = మట్టిపెద్దలు, మట్టిపెళ్ళలు
ఉ.	187	వీఁకమై = పరాక్రమము, ఉత్సాహము, విజృంభణము, గర్వము, విధము
ఆ.	190	వడయు = పొందు
		పెడవేళ = వెనుకటివేళ
సీ.	193	చిఱు = చిన్న
		చెరలు = విహరించు, వ్యాపించు
కం.	194	తోము = యుద్ధము

బసవపురాణము 6 వ ఆశ్వాసము

సీ.	201	వెడపంత = వికృతము, నది
వ.	207	త్రుళ్ళడంగి = గర్వముతగ్గి
		యాజుషీయమార్గంబు = యజుర్వేదములో చెప్పబడి నట్లుగా
ఉ.	208	దఱియంగ = సమీపింపగా
కం.	218	తొడసూడు _ ఊరువు
చం.	220	వెడఁద = విశాలమైన
తే.	221	అరివొత్త = కప్పము, చక్రము, శత్రువు
కం.	222	తమకపు = సంభ్రమము
కం.	227	నెఱి = గొప్ప
మ.	230	బిట్టార్చి = శీఘ్రముగా
వ	131	దండు = సమూహము
ఉ.	242	అస్పృత = చరచు
సీ.	246	గడి = ఎల్ల
		కళ్ళు = నేత్రములు
కం.	251	కందర = కందుకము
కం.	256	ఖర్వుని = పొట్టివానిని

ఉడువడగు = పోఁగొట్టఁబడగు

వ. 261 గాదనేసి = సంచయముజేసి

ఆడియాలంబు = గురుతు

కం. 264 ఒగిని = క్రమమున

సీ. 265 అల్లంటనల్లంట = ప్రసిద్ధినితెలుపు

సీ. 264 దొనలచె = అమ్ములపొది, కొండమీదినీటివల్లము

లావుకలు = ఒకపక్షి

ధీర = ధైర్యము

ఉ. 271 దంతశఠ = పులిచింత, నిమ్మ, వెలఁగ, చింత, నారదము

కొండాడు = రాపిడి, మునుఁగపి

తే. 275 పెఱియలుఁగు = పెద్ద

చం. 277 శ్రుతి = కీర్తి

బసవపురాణము - లోని పదములు

బిలబిలపోవు = అతిశయించు

వేడ్కకాడు = విటుడు

అతఁగలు = అల్లుండ్లు, దుర్బలులు

దారవోకుండ = స్పష్టముగానుండ

కొత్తడి = పతివ్రతలు

ఎరిపు = బాధ

జంగమలింగము = చరలింగము

అలుకువ = తక్కువ

ఇల్ల = ఇచట

పాఁగెము = ప్రతి, పొంకము

అగపడి = లోనయి

మఱపడ్డ = మఱుఁగుపడ్డ, తాల్మారయిన

క్రొటిమాలలు = కర్మపాశబద్ధులైన నీచులు

త్రాటికి = కర్మపాశమునకు

పడకవాదము = వ్యర్థవాదము

మండుదు = బ్రతుకుదురు

కన్నాకు = మిన్న

పరస = యాత్రికులు

ఒడయలు = మాహేశ్వర్లు

బయలు = శూన్యము

జెంగులు = నీచులు

ఏట్ర = గొట్టె

ఏతరి = దుర్నియపరుడు

ముక్కుస = మూఁడుకుంబాలు

పెఱికలు = గోనెమూటలు

అడబాల = వంటవాఁడు

వెండీడు = బొమ్మలాడించువాడు

సుంకీడు = పన్ను వసూలుచేయువాఁడు

హేళగీడు = కథలు చెప్పువాడు

కిలారి = పసులకాపరి

పడవలి = మేలుజాతివస్త్రము

బల్లహుడు = బళ్ళాణరాజు

గణము = ప్రమథగణులు, మాహేశ్వరులు

ప్రస్తవం = సందర్భము

తూపాద్వదందవ = ఉమ్మి వేయగనే (నోటితో ఊంగా)

తొంగిళ్ళు = తొడలపైభాగము

సితగుండు = మంకుబిడ్డడు

ఒడరునకు = ఈశ్వరునకు

గట్టిగొట్టి = తటుగుడు

బిడంగనో = తెల్లగాదోచునో

బొదండు = పోవుదము

ఎదమదుగు = ప్రైషమ్యము

గోద = వృషభము (నంది)

అడుపరి = చుట్టుగోడ, వప్రము

నిక్కాల = వెంటనే యనువదమునకువచ్చున[illegible]ల

వెడ్డువెట్టి = ఆశపెట్టి, వంచించి

గొరగలు = భక్తులు

పాదొట్రు = సాతె[illegible]

పరిచ్ఛేది = చం[illegible]పు[illegible]డి

పిగుర్వాణము = [illegible]

గామిడి = గడు[illegible]

గొలుపదము = [illegible]ంబళి

ఇబ్బంది = అజ్ఞాని

మణు[illegible]ంగులు = [illegible]

కట్టము = వస్త్రము

పిలుసనండు = లెక్క[illegible] జే[illegible]

గ్రద్దలు = ఔద్ధత్యము[illegible]

పురులువో[illegible] = [illegible]

కొల్చు = ధాన్యము

లవసిధి - [illegible]

బులుసంతనము = [illegible]

అంకకాండు = వాదనమునను డీకొనువాడు

ఫణము = [illegible]

తపరాజా = తపసి

కదయించిపొదుప = వ్యామోహముగల [illegible]

పువ్వులవడుగు = పూజారిబాలుడు

కింగాణ సేయు = సరకు సేయు

పశువరించు = బాధించు, వధించు

అరగలి = సందేహము

సూనెగాడు = హంతకుడు

సంబవులు = చెప్పులు

వాలంబు = వాడికత్తి (వాలు-అంబు)

పంచముద్రలు = భస్మము, కంథ, దండము, కమండలము, భిక్షాపాత్ర

శాసనధరులు = భస్మరుద్రాక్షాది శైవలాంఛనధారులు

జడతలు = జడలుగట్టినతల

ఒమ్మదు = సరిపడదు

అంగదన = ఉత్సాహముతో

సంటాదురె = వెనుకాడుదురే

ఆఱగొడ్డైతలము = బింకము, ధైర్యము

మోహనము = పిడి

పిమ్మటి = స్పృహతప్పట

కలికేశుడు = ఇంద్రజాలికుడు

ఇరుస = రెండు కుంచములు

బుడిబుట్టువోవు = అబ్బురపడు, భయపడు

లింగావసరము = శివపూజ, భోజనము (వైష్ణవులలో సాపాటు) శబ్దము వలె వీరశైవులీపదములు వాడుదురు.

ఆడకి = ఇచ్ఛించి

కడుపునీరు = బియ్యముకడిగిన నీరు

ఉనుపరి = సహాయుడు

అలంబు = అబద్ధము

మేడెముపొడువ = యుద్ధముసేయ

ఇక్కంటితో = రెండుకన్నులతో

కుతగులు = కుచ్చితులు

ప్రెట్లు = దద్దుడు

పసమూలు = కూళ్ళు

ఇడుగాలిపసులు = ద్విపాదపశువులు

వలిపేగము = వాయువేగము

బోళవాళి = బోళ (పేదప్రకృతి) వివరించినది, [illegible]

వేగవాళి = జీవితావసానమునకు [illegible]

కరి = సొమ్ము

తెలసము = పని

సంత = గొడవ

వయ్యాడే = వైనడె

గదుగదుపు = సందేహము, [illegible]

కొత్తి = నిచురాలు

పదరు = సూది

పాణసి = చండాలస్త్రీ

ఉలిపిజంగెత = నిచురాలు [illegible]

దేవకులు = తంబళులు

ఏనుగుపన్ను = ఏనుగునుపైగట్టు [illegible]

మదిగూటివృత్తి = ప్రసాదము [illegible]

బడిగల్లు = పందికొక్కులు [illegible]

కనకసాములు = శత్రువును బంపుటకు [illegible]
యందుద్భవించిన [illegible]
బచ్చినవారు.

పదువ; మొలస = తృణ[illegible]

సోదము = నానాపూజలము

తవరాజము = [illegible]

పొట్టపొర్వు = మిక్కిలి [illegible]

కావిరి = నల్లనిరంగు

ఓం

ఆంధ్రప్రదేశ్ వీరశైవ ధర్మ గ్రంథమాల

హైదరాబాదు - 500 027 (ఆం. ప్ర.)

అమృత అపార్టుమెంటు (ప్రభాత్ టాకీసు) వెనుక భాగము
గది సంఖ్య 10 మరియు 11 గలవి.

వీరశైవ సాహిత్య భాండారు

గ్రంథముల సూచి ప్రకటన

1.	వీరశైవ భావ ధర్మ గీతికలు (నూతన పద్ధతిలో తెలుగు, కన్నడ, హిందీ - సంస్కృతముల గేయాలున్నవి)	15.00
2*	శ్రీ బసవేశ్వర తత్త్వములు సంపాదకీయ వ్యాసములు	5.00
3*	వీరశైవ ధర్మాన్వేషణము (కన్నడకు దెనుగు సేత)	3.00
4.	నేనెవరు? (వీరశైవ సమాజోద్యమము, జి॥ మెదక్) గ్రంథకర్త జీవిత చరిత్ర 1వ భాగము	5.00
5	రత్న త్రయము (నీతిబోధక వ్యాసాలు)	6.00
6*	మహాజ్ఞాని చెన్న బసవన్న (కన్నడకు దెనుగు సేత)	2.50
7.	అల్లమ ప్రభువిజయము (నాటిక)	
8.	వీరవిరాగిణి అక్కమహాదేవి నాటిక	15.00
9.	ప్రతిజ్ఞా పూర్తి (నాటిక)	
10.	షష్టిపూర్తి విశేష సంచిక. ఇందులో పై నాటికలు మరియు శ్రీ బసవేశ్వర కన్నడ వచనములకు దెనుగు సేత మరియు సూక్తి సుధా సంస్కృత శ్లోకములకు దెనుగు సేత.	15.00
11.	ఇష్ట లింగార్చనావిధిః. (సంక్షిప్తము మరియు విశేషోపచారములతో నున్నది)	6.00

12* జగద్గురు శ్రీ రేణుకాచార్యుల వారి [illegible]
శ్రీ స్వామి [illegible]
ఉపన్యాసములు [illegible] 3.00

13. జగద్గురు శ్రీ రేణుకాచార్యుల వారి [illegible]
(ఇది వచన కావ్యము) 25.00

14. ప్రాచీన వీరశైవము [illegible]
వలసినది. [illegible]
గలదు) 25.00

15. వీరశైవులా [illegible] 1.00

16. వీరశైవుల గోత్ర సూత్ర [illegible] 3.00

17. జగద్గురు పంచాచార్యుల [illegible] 15.00

18. స్వయం పురోహితము ([illegible]) [illegible]
వివాహాది [illegible] శాస్త్ర[illegible]
జ్యోతిష ముహూర్తములు [illegible] 30.00

19. గ్రంథకర్త జీవిత చరిత్ర 2వ భాగము 30.00

20. గ్రంథకర్త జీవిత చరిత్ర 3వ భాగము 30.00

21. ఆంధ్రప్రదేశ్ వీర మహేశ్వర [illegible]
నియమావళి (బైలాను) 5.00

22. వీరశైవ పురోహితుల [illegible] 3.00

ఇవే గాకుండ : జగద్గురు శ్రీ రేణుకా[illegible] పంచాచార్యుల [illegible] శ్రీ బస
వేశ్వరుల వారి పటములు, శ్రేష్ఠమైన [illegible], [illegible], శివ సూత్ర
ములు (శివ దారములు) మొదలగునవి [illegible]
లందరు అభిమానంతో పైన గనుబరచిన [illegible] (అనుసరించి) [illegible]
అతి వాస్యయముగా వచ్చిగాని ఉచితవెలకు [illegible]
గలరు.

—: సంగ్రహకర్త పరిచయము :—

పండిత పెద్దమఠము రాచవీరదేవర

జననము	:	16—7—1925
తండ్రి	:	శ్రీ పి. యం. వీరయ్యగారు
తల్లి	:	శ్రీమతి పి. యం. నాగమ్మగారు
విద్యాభ్యాసము	:	శంకర సంస్కృత కాలేజి, యాదగిరి, జిల్లా గుల్బర్గా (కర్నాటక ప్రదేశము)
యోగ్యతలు	:	సంస్కృతమున 'తీర్థ' (కలకత్తా) 'భాషా ప్రవీణ' సంస్కృతము 'యం ఓ. ఎల్' తెలుగు ఉస్మానియా యూనివర్సిటీ, హిందీ "భూషణ" కన్నడ "జాణ".

శ్రీ షడక్షరి (గొల్లాళప్ప) మహాస్వాములవారి యనుగ్రహపు శిష్యుడు మరియు న్యాయ, వేదాంత, సాంఖ్య యోగ, మీమాంసశాస్త్ర పారంగదులైన శ్రీ స్వామి విరూపాక్షానంద మహాస్వాములవారు కొడంగలుగారి ప్రియశిష్యుడు "సాహిత్యాలంకార" బిరుదాంకితులు వీర మహేశ్వర మహోపాధ్యాయులు "వీరశైవతత్త్వ ప్రకాశిక" పత్రిక సంపాదకులు. మరియు

జన్మభూమి:— మెదక్ జిల్లా అందోల్ తాలూకా యందలి జోగిపేట పెద్దమఠము.

ఇప్పటినివాసము:— ఇంటి నం. 3—3—139,
కాచిగూడ, హైదరాబాదు-27

వృత్తి:— సంస్కృతాంధ్ర సీనియర్ పండితుడు, వైశ్య చంపల్‌గూడ ప్రభుత్వ జూనియర్ కాలేజి, హైదరాబాదు, ఆంధ్రప్రదేశ్.

శివాజీ ఆర్ట్ ప్రింటర్స్, ఇం. నెం. 3—2—508, చప్పల్ బజార్, Hyd.